16 ర ౪ | శు పా శు ౨౪-౧౭ సా 4-21 ఉ షా ౪-౫౧ ప 8-34 శ్రవ ౫౩-౨౪ తె 5-56 వజ్ర ౩౨-౫౪ బ ౨౪-౧౭ పవ ౧౩-౪౫ త్యా ౩-౩౪
(ప12-8 ల1-34 కు) దిన ౨౭-౫౫ ఉ షా ౩ ర్కః ౫౨-౫౩ శ్రవణా క్రాంతి తిథి గపత్ యోగః చంద్రదర్శనం భు ౦-౨౩

17 ౫ | విది శ ౧౫-౫౨ ప 12-59 ధని ౫౧-౪౬ రా 3-21 సిద్ధి ౨౨-౫౬ కౌ ౧౫-౫౨ పవ ౭-౧౦ త్యా ౩-౩౪ (ప 9-30
ల 10-56 కు) దిన ౨౭-౫౭ ధని కేవే పంచతిథి ద్వయం భు ౦-౩౨

18 ౬ | తది ఆ ౭-౪౦ ప 9-42 చవితి ౫౨-౯ తె 6-38 శత ౪౫-౪౫ రా 12-56 వ్య ౧౩-౧౦ గర ౭-౪౦ పవ ౭-౫౮
త్యా ౩-౩౬ (ప 9-49 ల 11-15 కు) దిన ౨౭-౫౮ పూభా కుక్రాంశవే తిథి వర్జీ పాతార్క యో॥ భు ౦-౪౧

19 ౭ | పం సో ౫౩-౧౫ రా 3-56 పూభా ౪౦-౩౧ రా 10-50 వరీ ౩-౫౩ పరి ౫౧-౩౧ బ ౨౬-౩౭ పవ ౦-౨౧ త్యా
౩-౩౯ (ఉ 6-46 ల 8-14 కు) దిన ౨౭-౫౯ శ్రీ ౫ మీ భు ౦-౫౧

20 ర ౮ | షష్ఠి మం ౪౭-౩౪ రా 1-40 ఉభా ౩౬-౨౦ రా 9-10 శివ ౪౭-౪౨ కౌ ౨౦-౨౪ పవ ౨-౫౧ త్యా ౩-౪౩ (ఉ 7-
46 ల 9-15 కు) దిన ౨౮-౧ ఉ షా ౪ ర్కః ౯-౨౧ కుంభాయనం ౧౮-౩ హరిపదపు॥ కా॥ భు ౧-౦

21 ౯ | సప్త బు ౪౩-౯ రా 11-54 రేవ ౩౩-౨౨ సా 7-59 సిద్ధ ౪౧-౫ గర ౧౫-౨౧ పవ ౪-౫౧ త్యా ౩-౪౮ (ప8-34 ల10-5 కు)
దిన ౨౮-౨ జై వస్వతమన్వాదిః రథ ౭ మీ భు ౧-౧౦

22 ౧౦ | అష్ట గు ౪౦-౧౩ రా 10-48 అశ్వి ౩౧-౪౬ సా 7-30 సాధ్య ౩౫-౩౩ విష్టి ౧౧-౪౧ పవ ౨౨-౨ త్యా ౩-౫౪ (ప
3-27 ల5-1 కు) తాన ౨౭-౩౯ త్యా ౩-౫౯ (తె 4-55 ల6-31 కు) వైపా ౩౭ ల౫౨ కు దిన ౨౮-౪ భీష్మా మీ భు ౧-౧౯

23 ర ౧౧ | నవ శు ౩౮-౪౧ రా 10-6 భర ౩౧-౩౭ సా 7-17 శుభ ౩౧-౧౨ బా ౯-౨౭ వర్జ్యం లేదు దిన ౨౮-౬ శ్రవణర్కః
౨౫-౫౪ కృత్తిరావే సప్త భు ౧-౨౯

24 ౧౨ | దశ శ ౩౮-౩౯ రా 10-6 కృత్తి ౩౨-౫౧ సా 7-46 శుక్ల ౨౭-౫౮ తై ౮-౪౦ పవ ౨-౪౧ త్యా ౪-౫ (ఉ 7-32 ల
[9-10 కు) దిన ౨౮-౭ రవే సప్త ౧౮ ఊ ౩౩ ప భు ౧-౩౮

25 ౧౩ | ఏకా ఆ ౩౯-౫౯ రా 10-38 రోహి ౩౫-౩౨ రా 8-51 బ్ర ౨౫-౫౪ వణి ౯-౧౯ పవ ౧౪-౩౮ త్యా ౪-౧౧ (ప12-29
ల 2-9 కు) రావ ౨౨-౧౭ త్యా ౪-౧౫ (రా 2-48 ల 4-30 కు) దిన ౨౮-౯ సర్వ ౧౧ శీ భీష్మ ౧౧ శీ భు ౧-౪౮

1862 ఫసలీ పుష్యమాసం (కుంభమాసం)

26 ౧౪ | ద్వాద సో ౪౨-౩౪ రా 11-40 మృ ౩౯-౨౨ రా 10-23 ఐం ౨౪-౪౬ బ ౧౧-౧౬ వర్జ్యం లేదు దిన ౨౮-౧౧
శ్రీ౨ ర్కః ౪౨-౩౮ భు ౧-౫౭

27 ౧౫ | త్రయో మం ౪౬-౯ రా 1-9 ఆర్ద్ర ౪౪-౧౮ రా 12-20 వై ౨౪-౩౦ కౌ ౧౪-౨౬ పవ ౨-౬ త్యా ౪-౨౦ (ఉ 7
[28 ల 9-12 కు) దిన ౨౮-౧౨ భు ౨-౬

28 ౧౬ | చతు బు ౫౧-౩ రా ౩-౨ పున ౫౦-౧౦ రా 2-41 విష్క ౨౫-౩ గ ౧౮-౪౧ పవ ౧౭-౧౪ త్యా ౪-౨౩ (ప1-
31 ల 3-16 కు) దిన ౨౮-౧౪ భు ౨-౧౬

29 ర ౧౭ | పూ ○ గు ౫౬-౩౪ తె 5-15 పుష్య ౫౬-౪౯ తె 5-21 ప్రీ ౨౬-౧౪ విష్టి ౨౩-౪౮ పవ ౧౨-౨౩ త్యా ౪-౨౭ (ప 11-34 ల
1-21 కు) దిన ౨౮-౬ శ్రవ ౩ ర్కః ౫౯-౩౦ అన్వాధానం గురు ౧౫ మా, మహామాఘీ చంద్రగ్రహణం భు ౨-౨౫

30 ౧౮ | బ పా శు ౬౦-౦ (24-0) ఆశ్లే ౬౦-౦ (24.0) ఆయు ౨౭-౫౮ బా ౨౯-౩౯ రావ ౪-౨౪ త్యా ౪-౨౯ (సా 7-42 ల9-30
కు) దిన ౨౮-౧౮ ఆశ్లే కేక్రాం యోగః భు ౨-౩౫

31 ౧౯ | పా శ ౨-౪౫ ఉ 7-43 ఆశ్లే ౪-౬ ప 8-15 సౌ ౩౦-౬ కౌ ౨-౪౫ రావ ౯-౩౫ త్యా ౪-౩౧ (రా 9-46 ల 11-
[34 కు) దిన ౨౮-౨౦ మఘరవే పంచరా వేపంచ భు ౨-౪౪

1958 సంవత్సరం ఫిబ్రవరి నెల

1 ౨౦ | విది ఆ ౯-౨౧ ప 10-21 మఘ ౧౧-౪౪ ప 11-19 శో ౩౨-౨౯ గర ౯-౨౧ రావ ౫-౫౯ త్యా ౪-౩౧ (రా 8-21
ల 10-9 కు) దిన ౨౮-౨౧ భు ౨-౫౪
[12-20 కు) దిన ౨౮-౨౩ శ్రీ ర్కః ౧౬-౩౫ తి వర్జీ భు ౩-౩

2 ర ౨౧ | తది సో ౧౬-౭ ప 1-3 పూఫ ౧౯-౩౩ ప 2-25 అతి ౩౪-౫౪ భ ౧౬-౭ రావ ౧౧-౨౭ త్యా ౪-౩౦ (రా 10-32 ల
[దిన ౨౮-౨౭ చిత్ర శక్రాంతిథి ౫ మీ భు ౩-౨౨

3 ౨౨ | చవి మం ౨౨-౪౦ ప 3-40 ఉఫ ౨౭-౯ సా 5-28 సుక ౩౭-౬ బా ౨౨-౪౦ రావ ౨౨-౯ త్యా ౪-౨౮ (రా2-50 ల4-37 కు)
దిన ౨౮-౨౫ హస్తకు వే కూ. తి. భోమ వర్జీ భు ౩-౧౨

4 ౨౩ | పం బు ౨౮-౩౩ సా 7-57 హస్త ౩౪-౩ రా 8-18 ధృ ౩౮-౪౧ తై ౨౮-౩౩ రావ ౧౭-౩౪ త్యా ౪-౨౪ (తె5-0 ల)

5 ర ౨౪ | షష్ఠి గు ౩౩-౨౪ సా 7-57 చిత్ర ౩౯-౫౮ రా 10-34 శూల ౩౯-౩౦ గర ౦-౫౮ శేవ ౦-౨౫ (ఉ 6-45 కు) రావ
౨౬-౩౨ త్యా ౪-౧౮ (తె 4-35 ల 6-18 కు) వ్యపా ౨౮ ల౪౨ కు దిన ౨౮-౨౯ ధని ౧ ర్కః ౩౩-౫౨ భు ౩-౩౧

1862 ఫసలీ ... (మకరమాసం)

6 ౨౫ | సప్త శు ౩౬-౪౭ రా 9-18 స్వా ౪౪-౨౮ రా 10-22 గండ ౩౯-౧౦ విష్టి ౫-౫౮ రావ ౩౦-౩౫ త్యా ౪-౧౧ (తె6-18 ల) దిన ౨౮-
౩౧ విశాఖ వే సప్త భు ౩-౪౧ [౨౮-౪౬ త్యా ౪-౩ (తె5-31 ల) దిన ౨౮-౩౩ అనూ కే వే సప్త తిప్రోష్ఠ కాః భు ౩-౫౦

7 ౨౬ | అష్ట శ ౩౮-౨౦ రా 9-55 విశా ౪౭-౧౧ రా 1-27 వృ ౩౭-౨౯ బా ౭-౩౩ శేవ ౩-౧౭ (ఉ 7-54 కు) రావ

8 ర ౨౭ | నవ ఆ ౩౭-౫౯ రా 9-46 అనూ ౪౮-౧ రా 1-46 ధ్రు ౩౪-౧౭ తై ౮-౯ శేవ ౧-౨౨ (ఉ 7-7 కు) దిన ౨౮-
౩౫ ధని ౨ ర్కః ౫౧-౨౧ భు ౪-౦
[16 ల 8-50 కు) దిన ౨౮-౩౭ భు ౪-౯

9 ౨౮ | దశ సో ౩౫-౩౫ రా 8-48 జ్యే ౪౬-౫౩ రా 1-19 వ్యా ౨౯-౩౧ వణి ౬-౪౭ పవ ౧-౪౫ త్యా ౩-౫౫ (ఉ 7-

కుంభ నెల

10 ౨౯ | ఏకా మం ౩౧-౧౮ సా 7-4 మూ ౪౩-౫౬ రా 12-7 హర్ష ౨౩-౧౩ బ ౩-౨౬ పవ ౫-౫౪ త్యా ౩-౪౮ (ప8-
55 ల 10-26 కు) రావ ౧౧-౨౮ (రా 10-36 ల 12-7 కు) దిన ౨౮-౪౦ సర్వ ౧౧ శీ భు ౪-౧౯

(1862 ఫసలీ ఫాల్గుణ నెల)

11 ౩౦ | ద్వా బు ౨౫-౧౬ సా 4-29 పూషా ౩౯-౧౮ రా 10-16 వజ్ర ౧౫-౩౦ తై ౨౫-౧౬ పవ ౬-౫ త్యా ౩-౪౧
(ప 8-59 ల 10-27 కు) రావ ౨౮-౩౭ త్యా ౩-౩౬ (తె 5-29 ల) దిన ౨౮-౪౨ తిథి ౧౨ శీ భు ౪-౨౮

12 ర ౧ | త్రయో గు ౧౭-౫౦ ప 1-41 ఉషా ౩౩-౨౨ సా 7-54 సిద్ధి ౬-౩౮ వ్యతి ౫౦-౧౧ వణి ౧౭-౫౦ శేవ ౦-౫౫
(ఉ 6-55 కు రావ ౧౩-౨౯ త్యా ౩-౩౩ (రా 11-26 ల 12-51 కు) దిన ౨౮-౪౪ ధని ౩ కుంభేర్కః
౯-౭ శివరాత్రాం తిథిద్వయం మహాశివరాత్రిః కుంభసం॥ పు॥ కలియుగాంతః భు ౪-౩౮

13 ౨ | చతు శు ౯-౨౨ ఉ 10-17 శ్ర ౨౬-౩౧ సా 5-8 వరీ ౪౬-౨౬ శకు ౯-౨౨ రావ ౬-౩౧ త్యా ౩-౩౧ (రా8-39
ల 10-8 కు) దిన ౨౮-౪౬ ధని రక్రాం కేవే పంచ సర్వ ౩౦ మా అన్వాధానం భు ౦-౭

14 ౩ | అమా ● శ ౦-౧౬ ఉ 6-38 శు పా ౫౦-౪౧ రా 2-54 ధని ౧౯-౯ ప 2-12 పరి ౩౫-౪౨ నా ౦-౧౬ రావ ౬-౭
త్యా ౩-౩౦ (రా 8-30 ల 9-54 కు) దిన ౨౮-౪౮ పిండపితృయజ్ఞః యోగః భు ౦-౧౫

శ్రీనందన సంవత్సరఫాల్గునమాసః(మధుఃవసంతః ఉత్తరాయణం)శకః౧౮౭౪ క్రీ.శ.1953 కలిః౫౦౫౩ ఫసలీ౧౩౬౨

15 ర ౪ | శు విది ఆ ౪౧-౪౬ రా 11-18 శత ౧౧-౪౪ ప 11-18 శివ ౨౫-౩ బా ౧౬-౨౧ పవ ౨౫-౫౧ త్యా ౩-౩౨ (సా 4-51 ల 6-16 కు) దిన ౨౯-౫౦ ధని ౪ ర్కః ౨౭-౪ పూభా శవేచంద్రదర్శనం భు ౦-౨౪

16 ౫ | తది సో ౩౩-౧౫ సా 7-49 పూభా ౪-౪౨ ప 8-24 ఉభా ౫౩-౪౬ తె 5-54 సిద్ధ ౧౪-౪౯ తై ౭-౩౦ పవ ౨౬-౧౨ త్యా ౩-౩౫ (సా 5-0 ల 6-26 కు) దిన ౨౯-౫౩ ఉభాద్రక్రాం భు ౦-౩౨

17 ౬ | చవి మం ౨౫-౪౭ సా 4-49 రేవ ౫౩-౨౮ రా 8-53 సాధ్య ౫-౨౧ శుభ ౫౧-౩౧ భ ౨౫-౪౭ పవ౨౫-౫౮ త్యా ౩-౪౦ (సా 4-53 ల 6-21 కు) వైపా ౩౧ల౪౨కు దిన౨౮-౫౫ తిథిరర్ధి ధామ ర్ధి భుం-౪౦ [భుం-౪౯

18 ర ౭ | పం బు ౧౯-౩౯ ప 2-22 అశ్వి౪౯-౫౫ రా2-28 శుక్ల౪౯-౩౭ బా౧౯-౩౯ రావ౧౧-౩౩ త్యా౩-౪౬ (రా10-42ల 12-12కు)దిన ౨౮-౫౭ శత ౧ర్కః౪౫-౧౯ మీనాయనం౫౪-౩ తిథిద్వయం పశేహ్ని మడశతి పు॥ సా॥ వ॥ ప్రా॥

19 ౮ | షష్ఠి గు ౧౫-౧౨ ప 12-34 భర౪౮-౧౧ రా 1-45 బ్రహ్మ౩-౫౦ తై౧౫-౧౨ పవ౧౩-౧౩ త్యా ౩-౫౪ (ప11-46ల 1-20కు) దిన౨౮-౫౯ తి ౭ మి భుం-౫౭ [దిన౨౯-౨ కృత్తి రావే సప్తఉభయానవత్యా॥భు౧-౫

20 ౯ | సప్త శు ౧౨-౩౬ ప 11-31 కృత్తి౪౮-౧౬ రా1-47 ఐం౩౯-౨౯ వణి౧౨-౩౬ పవ౧౮-౧౩ త్యా౪-౦(ప1-46ల3-22కు)

21 ౧౦ | అష్ట శ ౧౧-౫౫ ప 11-14 రోహి ౫౦-౧౬ రా 2-34 వై ౩౬-౪౩ బ ౧౧-౫౫రావ౦-౩౨ త్యా౪-౮ (సా 6-18 ల 7-57 కు) దిన ౨౯-౪ భు ౧-౧౩

22 ర ౧౧ | నవ ఆ ౧౩-౯ ప 11-43 మృ ౫౪-౦ తె 4-4 విష్కం ౩౫-౨౩ కౌ ౧౩-౯ పవ ౫-౮ త్యా ౪-౧౫ (ప 8-30 ల 10-12 కు) దిన ౨౯-౬ శత ౨ర్కః ౩-౫౫ భు ౧-౨౨ [ల2-55కు)దిన౨౯-౯తిథి౧౧శి భు ౧-౩౦

23 ౧౨ | దశ సో ౧౬-౬ ప 12-53 ఆర్ద్ర ౫౯-౧౪ తె 6-10 ప్రీ ౩౫-౧౬ గర ౧౬-౬ పవ ౧౬-౫౦ త్యా ౪-౨౧(ప 1-11

24 ౧౩ | ఏకా మం ౨౦-౩౦ ప2-39 పునః౦-౦(24-0)ఆయు౩౬-౧౦భ౨౦-౩౦రావ౩-౧౩ త్యా౪-౨౫ (సా7-25ల9-11 కు) దిన ౨౯-౧౧ సర్వ౧౧శి శూన్యాతిథిః భు౧-౩౮ [దిన౨౯-౧౩శత౩ర్కః౨౨-౪౫ తిథి ౧౨శి భు౧-౪౭

25 ర ౧౪ | ద్వా బు ౨౫-౫౨ సా4-47 పున౫-౩౪ ప8-40సౌ౩౭-౪౫బా౨౫-౫౨పవ౨౭-౫౭త్యా౪-౨౯ (సా5-37ల7-25కు)

26 ౧౫ | త్రయో గు ౩౨-౨ సా 7-14 పుష్య ౧౨-౪౨ ప 11-30శో౩౯-౫౩ తై౩౨-౨ రావ ౧౯-౨౮ త్యా౪-౩౦ (రా1-54ల 3-42కు) దిన ౨౯-౧౫ ఆశ్లేక్రాం కామదహనం భు ౧-౫౫ [దిన ౨౯-౧౮ మఘరావే పంచ భు ౨-౩

27 ౧౬ | చతు శు ౩౮-౩౩ రా 9-50ఆశ్లే౨౦-౧౫ప 2-31అతి౪౨-౧౪గర౫-౧౭రావ౨౪-౪౯త్యా౪-౩౧(తె4-4ల5-53కు)

28 ర ౧౭ | పూ ○ శ ౪౫-౧౪ రా 12-30 మఘ ౨౮-౦సా5-36 సుక ౪౪-౪౪విష్టి౧౧-౫౩రావ౨౧-౧౫త్యా౪-౩౧(రా2-37 ల 4-25 కు)దిన౨౯-౨౦ శత ౪ ర్కః ౪౧-౫౫అన్వాధానంబ్రహ్మసావర్ణిమన్వాదిఃహోళికా౧౫ మాఘ౨-౧౨

1 ౧౮ | బ పా ఆ ౫౧-౪౬ రా ౩-౫ పూఫ ౩౫-౪౪ రా8-41 ధృతి ౭-౫ బా ౧౮-౩౦ రావ౨౬-౩౪ త్యా౪-౨౯(తె4-45ల) దిన ౨౯-౨౨ ఉఫకు వేయూగః భు ౨-౨౦

2 ౧౯ | విది సో ౫౭-౪౮ తె 5-30ఉఫ౪౩-౩ రా11-36శూల౪౯-౭ తై ౨౪-౪౭ కేవ ౦-౨౫(ఉ 6-33కు)దిన౨౯-౨౫భు౨-౨౮

3 ౨౦ | తది మం ౬౦-౦ (24-0) హస్త౪౯-౫౨ రా 2-19 గండ ౫౦-౪౬ వణి ౩౦-౩౪ పవ ౬-౨౬ త్యా౪-౨౭(ప8-56ల 10-43కు)వ్యతీపాం౦-౭ల౧౨ కు దిన ౨౯-౨౭భు౨-౩౬ [౨౯-౩౦పూభా ౧ర్కః౧-౨౮చిత్రక్రాం భు౨-౪౫

4 ర ౨౧ | తది బు ౩-౨౦ ఉ7-41 చిత్ర౫౫-౫౮ తె4-44వృ౫౧-౪౯భ౩-౨౦ పవ ౧౧-౫౪ త్యా౪-౨౪(ప 11-7ల12-58కు) దిన

5 ౨౨ | చవి గు ౭-౫౯ ప 9-32 స్వా ౬౦-౦ (24-0) ధ్రు ౫౨-౬ బా ౭-౫౯ పవ ౧౧-౯ త్యా౪-౨౦(ప10-48ల12-33కు) దిన ౨౯-౩౨ భు ౨-౫౩ [25కు) దిన ౨౯-౩౪భు౩-౧

6 ౨౩ | పంచ శు ౧౧-౩౩ ప 10-57స్వా౧-౩ ఉ 6-45వ్యా౫౧-౨౮ తై ౧౧-౩౩ పవ ౧౫-౫౮త్యా౪-౧౬ (ప12-48ల2-

7 ర ౨౪ | షష్ఠి శ ౧౩-౫౦ ప 11-51 విశా ౪-౫౮ ప 8-12 హర్ష ౪౯-౫౧ వణి ౧౩-౫౦ పవ ౧౫-౨౨ త్యా ౪-౧౦(ప 12-28 ల 2-8 కు) దిన ౨౯-౩౭ పూభా ౨ర్కః౨౧-౧౮ అనూకేవే సప్త భు ౩-౧౦

8 ౨౫ | సప్త ఆ ౧౪-౩౨ ప 12-7 అనూ ౭-౨౨ ప 9-15 వజ్ర ౪౬-౩౭బ ౧౪-౩౨పవ౨౧-౩౨త్యా౪-౩(ప2.55ల4-32కు) దిన ౨౯-౩౯ భాను ౭ మి తిస్రోష్టకాః భు ౩-౧౮ . [6-59 కు) దిన ౨౯-౪౧ భు ౩-౨౬

9 ౨౬ | అష్ట సో ౧౩-౩౦ ప 11-42 జ్యే ౮-౬ ప 9-32 సిద్ధి ౪౨-౧౩ కౌ ౧౩-౩౦ పవ ౨౭-౪౮ త్యా ౩-౫౬ (సా5-25ల

10 ర ౨౭ | నవ మం ౧౦-౪౯ ప 10-37 మూ ౭-౧౯ ప 9-10 వ్యతి ౩౬-౨౭ గ ౧౦-౪౯ పవ ౩-౧౭ త్యా ౩-౫౬ (ఉ7-36ల 9-10కు) రావ ౦-౨౭ త్యా ౩-౫౦ (సా 6-21 ల 7-53కు) దిన ౨౯-౪౪ పూభా ౩ర్కః౪౧-౨౯ భు౩-౩౫

11 ౨౮ | దశ బు ౬-౨౧ ప 8-48 పూషా ౪-౩౭ ప 8-7 వరీ ౨౯-౨౧ భ ౬-౨౧ పవ ౨౩-౧౩ త్యా ౩-౪౩ (ప 8-33ల5-2 కు) దిన ౨౯-౪౬ స్మార్త ౧౧ శి భు ౩-౪౩

12 ౨౯ | ఏకా గు ౦-౧౮ ఉ 6-22 గార్గ ౫౨-౩౪ రా 8-24 ఉషా ౦-౨౫ ఉ 6-25 శ్రవ ౫౪-౨౬ తె 4-11 పరి ౨౧-౩బా ౦-౧౮ పవ ౯-౨౯ త్యా ౩-౩౮(ప10-3ల11-30కు)దిన౨౯-౪౯ శ్రవణక్రాం వైష్ణవ౧౧శి. ప్రదోషః భు౩-౫౧

13 ౩౦ | త్రయో శు ౪౪-౨౬ రా 12-1 ధని ౪౮-౧౪ రా 1-33 శివ ౧౧-౪౨ గర ౧౮-౩౯ పవ ౩-౪౫ త్యా౩-౩౪ (ఉ7-45 ల 9-11 కు) దిన౨౯-౫౧ ధనిశేవే పంచ మాసశివరాత్రిః భు౩-౫౯

14 ర ౧ | చతు శ ౩౫-౧౭ రా 8-21 శత ౪౧-౫౮ రా 10-37 సిద్ధ ౧-౩౨ సాధ్య ౪౯-౨౨ విష్టి ౫౨ పవ౪-౩ త్యా౩-౩౧ (ఉ7-51 ల 9-15కు) రావ ౨౫-౫ త్యా ౩-౩౦ (తె 4-14ల5-38కు) దిన౨౯-౫౪ పూభార మీనే ర్కః ౨౬ పూభా రక్రాం శవే వాజసనేయ్యమావాసం॥పు॥భు ౪-౮

15 ౨ | అమా ● ఆ ౨౫-౫౫ సా 4-35 పూభా ౩౩-౩౧ రా 7-37 శుభ ౪౦-౧౪ చతు ౦-౩౬ రావ ౨౪-౪౨త్యా౩-౩౧ (తె4-4 ల 5-28కు) వైపా ౩౧ ల ౪౦కు దిన ౨౯-౫౬ తిథి ౩౦ మా అన్వాధానంపిండపితృయజ్ఞ॥ భు౦-౮

శ్రీవిజయ సం॥చైత్రమాసః (మాధవఃవసంతః ఉత్తరాయణం) శకః౧౮౭౫ క్రీ. 1953 కలిః ౫౦౫౪ ఫసలీ౧౩౬౨ హిజరీ ౧౩౭౨

16 ౩ | శు పా సో ౧౬-౩౬ ప 12-50 ఉభా ౨౬-౧౯ సా 4-44 శుక్ల ౨౯-౪౯ బ ౧౬-౩౬ రావ ౨౩-౬ త్యా ౩-౪౪ (రా3-26 ల 4-52 కు) దిన ౨౯-౫౮ తిథిద్వయం యోగః చంద్రదర్శనం భు ౦-౧౬ శ్రీః శ్రీః శ్రీః

(పూర్వపద్ధతి పంచాంగే) శ్రీ నందన సంవత్సర మాఘమాసః శకః ౧౮౭౩ క్రీ. శ. 1953 సం. కలిః ౫౦౫౩

1953 సంవత్సరం జనవరి

16 శు పా శు ౨౯-౫౩ ఉషా౯-౨౦ పవ౧౯-౪౩ త్యా౩-౪౫
దిన౨౭-౩౯ యాగః [౨౭-౪౧ తిథి ౨ యా
17 విది శ ౨౪-౨౦ శ్ర వ౫-౩౭ పవ౧౪-౫౭ త్యా౩-౪౪ దిన
18 తది ఆ ౧౯-౩౦ ధని ౧-౩౬ శత౫౫-౪౯పవ౧౯-౨౧త్యా
౩-౪౩ దిన ౨౭-౪౨ తిథిద్వయం [దిన ౨౭-౪
19 చవి సో ౧౨-౩౬పూభా౫౩-౧౩పవ౧౨-౧౯త్యా ౩-౪౩
20 పం మం ౬-౫౦ ఉభా ౪౯-౨౪పవ౧౫-౪౧ త్యా౩-౪౫
దిన ౨౭-౪౫
21 షష్ఠి బు ౨-౨౫ సప్త౫౪-౪౭రేవ ౪౬-౦పవ౭-౪౨త్యా
౩-౪౬ దిన౨౭-౪౬ రథ ౭ మి [౨౭-౪౯
22 అష్ట గు ౫౨-౭ అశ్వ ౪౩-౨౪ రావ౬-౨త్యా౩-౫౦ దిన
23 నవ శు ౪౯-౪౫ భర౪౧-౩౩పవ ౬-౪౦ త్యా౩-౫౩దిన
౨౭-౪౯ అనంత తీ|| పు|| [౨౭-౫౧
24 దశ శ ౪౬-౪౦కృ౪౦-౫౧ పవ౧౧-౧౨ త్యా౩-౫౭ దిన
25 ఏకా ఆ ౪౫-౩౨రోహి ౪౧-౯పవ౨౧-౨ త్యా౪-౧రావ
౨౭-౩౯ త్యా౪-౭ దిన ౨౭-౫౩ మత్త్రయ౧౧ శీ
భీష్మ౧౧ శీ సత్యజ్ఞాన తీ|| పు||
26 ద్వా సో ౪౫-౫౫మృ౪౨-౫౦త్యాజ్యాభావఃదిన౨౭-౫౫
ద్వాదశీ హరివాసరః ౨-౩౭ [౧౧ దిన ౨౭-౫౭
27 త్రయో మం ౪౭-౧౬ ఆర్ద్ర౪౫-౩౦పవ ౪-౪౬త్యా౪-
28 చతు బు ౫౦-౧౦ పున ౪౯-౪౦పవ౧౭-౩౫ త్యా౪-౧౭
దిన ౨౭-౫౯ ఎంబార్ తీ|| స||
29 పూ ○ గు ౫౪-౦పుష్య౫౪-౪౦ పవ౧౧-౨౦-త్యా౪-౨౦
దిన౨౯-౦ అన్వా|| చంద్రగ్రహణం [౨౯-౨యాగః
30 బ పా శు ౫౯-౫౪ శ్లే౬౦-౦రావ ౧-౫౫త్యా౪-౨౪దిన
31 విది శ ౬౦-౦ ఆశ్లే ౦-౫౨ రావ ౬-౧త్యా౪-౨౬ దిన

1953 సంవత్సరం ఫిబ్రవరి

౨౯-౪ తిరుమడిశయాళ్వార్ తి|| [దిన ౨౯-౬
1 విది ఆ ౪-౨౦ మఘ ౭-౧౯ రావ ౧-౨౩ త్యా౪-౨౬
2 తది సో ౯-౪౭పూఫ ౧౩-౫౨ రావ ౫-౩౬ త్యా౪-౨౫
దిన ౨౯-౯ [దిన ౨౯-౧౦ తిథి ౫ మి
3 చవి మం ౧౪-౫౪ ఉఫ ౨౦ ౪౯రావ౧౪-౫౧ త్యా౪-౨౨
4 పం బు ౧౯-౨౦ హస్త ౨౫-౩౭రావ౧౯-౫౬త్యా౪-౧౯
దిన ౨౯-౧౨ శూన్యతిథిః కూరత్తాళ్వార్ తి||
5 షష్ఠి గు ౨౨-౪౪చిత్ర౩౦-౧౧ రావ ౧౬-౪౬త్యా౪-౧౪
దిన౨౯-౧౪తిథి౬ షీ [దిన౨౯-౧౬ స్వాధ్యాయః
6 సప్త శు ౨౪-౫౯స్వా౩౩-౪౧ రావ౧౯-౫౫ త్యా౪-౯
7 అష్ట శ ౨౫-౫౫ విశా౩౫-౪౯రావ౧౭-౪౦ త్యా౪-౪దిన
౨౯-౧౯
8 నవ ఆ ౨౫-౩౭ అనూ ౩౬-౪౯ రావ ౨౨-౨౪త్యా౩-
౫౯ దిన ౨౯-౨౦ [దిన ౨౯-౨౨
9 దశ సో ౨౩-౫౯ జ్యే౩౬-౨౭ రావ౨౭-౪౦ త్యా౩-౫౫
10 ఏకా మం ౨౧ ౧౭మూ౩౫-౧౧రావ ౨-౫౨ త్యా౩-౫౫
పునారావ ౨౯-౫౧ త్యా౩-౫౧ దిన ౨౯-౨౪ తిథి
ద్వయం మత్త్రయ ౧౧ శీ
11 ద్వా బు ౧౭-౨౨ పూషా ౩౨-౫౧శ్రవ౨-౬రావ౨౩-౨౫
త్యా ౩-౪౯ దిన ౨౯-౨౬తిథి ౧౩శ
12 త్రయో గు౧౩-౩ఉషా౨౯-౫౦రావ౧౦ ౪౫త్యా౩-౪౬
౨౯-౨౯కుం|| ర్థ ౯-౨౪మహాశివరాత్రికుంభ సం|| పు||
13 చతు శు ౭-౫౫శ్రవ౨౬-౧౪రావ౭-౪త్యా౩-౪౪దిన౨౯-
౩౧సర్వ౩౦మాఅన్వాధానం విష్ణుచిత్తరామానుజ|| తీ||
14 అమా ● శ ౨-౨౧ ధ పా౫౪-౫ధని౨౨-౧౯రావ ౧౦-
౩౧ త్యా ౩-౪౪ దిన౨౯-౩౩పిండపితృయజ్ఞః యాగః

(పూర్వపద్ధతి పంచాంగే) శ్రీనందనసంవత్సర ఫాల్గునమాసః శకః ౧౮౭౮ క్రీ. శ. 1953 సం. కలిః ౫౦౫౩

1953 సంవత్సరం ఫిబ్రవరి

15 శు వి ఆ ౫౦-౩౨శత ౧౯-౧౨ రావ ౪-౩౦త్యా౩-౪౩
దిన ౨౯-౩౫ [దిన ౨౯-౩౯
16 తది సో ౪౪-౩౭ పూభా ౧౪-౦ రావ ౭-౫౦త్యా౩-౪౫
17 చవి మం ౩౯-౧౧ ఉభా ౧౦-౯రావ౯-౪౬ త్యా౩-౫౬
దిన ౨౯-౪౦ [దిన ౨౯-౪౨
18 పం బు ౩౪-౨౨ రేవ ౬-౪౩ రావ ౨౫-౪౨ త్యా ౩-౪౯
19 షష్ఠి గు ౩౦-౧౩ అశ్వ ౩-౫౬ పవ ౨౭-౯త్యా౩-౫౨దిన
౨౯-౪౪ [౪౭స్వాధ్యాయః సత్యవ్రత తీ||పు||
20 సప్త శు ౨౭-౩భర ౧-౫౫రావ౨-౩౯త్యా౩-౫౬దిన౨౯-
21 అష్ట శ ౨౪-౫౨కృ౦-౫౬రావ౧౨-౯త్యా౪-౦దిన౨౯-౪౯
22 నవ ఆ ౨౩-౫౩ రో ౦-౫౯ పవ ౧౫-౧౭ త్యా౪-౫ దిన
౨౯-౫౧ తిరుక్కచ్చినంబి తి|| [౨౯-౫౪
23 దశ సో ౨౪-౯ మృ ౨-౨౦ పవ ౨౪-౧౩త్యా౪-౧౦ దిన
24 ఏకా మం ౨౫-౪౫ ఆర్ద్ర౪-౫౨రావ ౭-౫౦ త్యా౪-౧౫
దిన ౨౯-౫౬ మత్త్రయ ౧౧శీ కులశేఖరాళ్వార్ తి||
25 ద్వా బు ౨౯-౩౧పున ౯-౪౦ రావ ౧-౧౯త్యా౪-౧౯
దిన ౨౯-౫౯ [౪-౨౩ దిన ౨౯-౧
26 త్రయో గు ౩౨-౨౨ పుష్య ౧౩-౩౨ రావ ౧౯-౩౬త్యా
27 చతు శు ౩౭-౧౧ ఆశ్లే౧౯-౧౯రావ౨౩-౨౬త్యా౪-౨౫
దిన ౨౯-౩
28 పూ ○ శ ౪౨-౨౭మఘ౨౫-౪౦రావ౧౯-౪౬త్యా౪-౨౬
దిన ౨౯-౬ అన్వాధానం హోళికా ౧౫ మా
1 బ పా ఆ ౪౭-౫౩ పూఫ ౩౨-౧౫రావ౨౩-౧త్యా౪ ౨౫
దిన ౨౯-౯ యాగః సత్యబోధ తీ|| పు||
2 విది సో ౫౨-౫౬ఉఫ౩౯-౩౪త్యాజ్యాభావఃదిన౨౯-౧౧
3 తది మం ౫౭-౨౬ హస్త ౪౪-౨౫ పవ ౧ ౩౭త్యా౪-౨౩

1953 సంవత్సరం మార్చి

దిన ౨౯-౧౩ [౨౯-౧౫
4 చవి బు ౬౦-౦ చిత్ర ౪౯-౧౪ పవ ౬-౧ త్యా౪-౧౯ దిన
5 చవి గు ౦-౨౩స్వా౫౩-౬పవ౪-౯త్యా౪-౧౫దిన ౨౯-౧౯
6 పం శు ౨-౩౩ విశా ౫౫-౩౦ పవ ౭-౪౦త్యా౪-౧౦ దిన
౨౯-౨౦ [౨౯-౨౩
7 షష్ఠి శ ౩-౧౫ అనూ ౫౬-౫౩ పవ౫-౪౪త్యా ౪-౬ దిన
8 సప్త ఆ ౨-౫౦జ్యే౫౬-౪౪పవ౧౦-౫౧త్యా౩-౫౯దిన౨౯-
౨౫భాను ౭ మి
9 అష్ట సో ౦-౫౭ నవ ౫౭-౩౩మూ ౫౫-౩౫పవ౧౬-౨౧
త్యా ౩-౫౫ రావ ౨౨-౧౨ దిన ౨౯-౨౯
10 దశ మం ౫౪-౩౨ పూషా ౫౩-౫౦ పవ ౧౯-౪౫త్యా
౩-౫౨ దిన ౨౯-౩౦
11 ఏకా బు ౫౦-౦ ఉషా ౫౦-౩౯పవ౧౨-౩౩త్యా ౩-౪౯
దిన ౨౯-౩౩ పాల్గుర్తరామానుజ ౧౧ శీ
12 ద్వా గు ౪౪-౩౯ శ్ర ౪౭-౭ పవ ౦-౪ త్యా౩-౪౬ రావ
౨౬-౫౩త్యా ౩-౪౪ మాధ్వ ౧౧ శీ
13 త్ర శు ౩౯-౦ ధని ౪౩-౧౩ శత౦-౧౨రావ౩౦-౨౦త్యా
౩-౪౩దిన౨౯-౩౯మీ శేర్థ ౫౯-౨౬మీన సం|| పు||
14 చతు శ ౩౩-౧౮ శత ౩౯-౪ శత౩-౪౧రావ ౨౪-౧౭ త్యా
౩-౪౩ దిన ౨౯-౪౦ వాజసనేయ్యమా
15 అమా ● ఆ ౨౬-౫౯ పూభా ౩౪-౫౨రావ౨౭-౩౪త్యా
౩-౪౪ దిన౨౯-౪౩ అన్వా|| పిండ|| పితృయజ్ఞః

శ్రీ విజయ సం|| చైత్రః శకః ౧౯-౭౫ క్రీ. శ 1953 కలిః ౫౦౫౪

16 శు పా సో ౨౧-౨౨ఉభా౩౦-౫౫రేవ ౧-౧౯రావ౨౯-౨౨
త్యా ౩-౪౬ దిన ౨౯-౪౫ తిథిద్వయం యాగః

విషయము	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
గృహారంభం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	అశ్వి రో మృ పుష ఉత్తర త్రయం హ చి స్వా అనూ శ్ర ధ శత రే	వృ. మి. కన్య. ధ. కుం మీ. (సిం. వృశ్చి)	అష్టమ శుద్ధి. కర్కరీమీనమిధున ధనుర్గ్రాసములు నింద్యములు
గృహప్రవేశం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	రో మృ ఉత్తర త్రయం చి అనూ ధ శత రే (పుష్య)	వృ. మి. సిం. క. వృ ధ. కుం. మీ.	అష్టమ శుద్ధి కలశ చక్రశుద్ధి (చతుర్థ శుద్ధి)
నిషేకము	౨-౩-౫-౧౦	సో-బు-గు శు (శ)	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి స్వా అనూ మూ శ్ర ధ శత రే	శీర్షోదయ పృష్ఠ ములు.	సంధ్యాపర్వ ప్రదోష ప్రతి శ్రాద్ధదినములు నింద్యములు
గర్భాధానము	౨-౩-౫-౭-౧౦-౧౩	[illegible]-సో-బు గు-శు	రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి స్వా అనూ శ్ర [illegible] పూర్వా త్రయం విశా	,,	సంధ్యాపర్వ ప్రతి శ్రాద్ధదినములు నింద్యములు
పుంసవనం సీమంతములు	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	[illegible]-సం-బు గు-శు	మృ పుష పు హ అనూ శ్ర ధ శత రే (అశ్వి రో చి స్వా ఉత్తర త్రయం)	మే. వృష. మి. తు. ధ. కుం. మీ	పుంసవనమునకు ౩ మాసం. సీమంతంకు ౬, ౮ మాసములు
జాతకర్మ నామకరణములు	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	[illegible]-సో-బు గు-శు	అశ్వి రో మృ పుష పు హ చి స్వా అనూ ఉత్తరా త్రయం శ్ర ధ శత రే	శుభలగ్నములు	అష్టమశుద్ధి.
డోలారోహణము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	[illegible]-సో-బు గు-శు	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి అనూ రే స్వా శ్ర	,,	,,
నిష్క్రమణం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	సో-బు-గు	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి స్వా అనూ శ్ర రే	మే. వృష. కర్క ధ. [illegible] మీ.	౪ మాసం శుభం ౩ మాసము మన్న శుభము
అన్నప్రాశనం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు [illegible]	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి స్వా అనూ శ్ర ధ శత రే	మిధు. మే. వృశ్చి మీన	సరిమాసముల్ పురుషులకు బేసినెలలు, స్త్రీలకు
కర్ణవేధ	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	సో-బు-గు [illegible]	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి శ్ర ధ అనూ రే ([illegible])	వృ. మి. క. క. తు. ధ మీ. (మే. ము)	బేసి ౬-౭-౮ మాసములు అష్టమ శుద్ధి
కేశఖండనం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు శు	అశ్వి మృ పుష పు హ చి స్వా శ్ర ధ శత రే (జ్యే)	శుభలగ్నములు	ఉత్తరాయణం పూర్వార్ధం విషమవర్షములు అష్టమశుద్ధి
అక్షరాభ్యాసము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౨-౧౩	సో-బు-గు	అశ్వి పుష పు హ చి స్వా అనూ శ్ర ర ([illegible])	మి. కన్యా. ధ. మీ.	అష్టమశుద్ధి ఉత్తరాయణం ౫-వ సంవత్సరము శుభము
విద్యారంభం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౨	బు-గు-శు	అశ్వి మృ [illegible] పుష పు [illegible] పూర్వా త్రయం హ చి స్వా శ్ర ([illegible])	మే. మి. క. క. తు. ధ. మ. మీ.	[illegible]
ఉపనయనం	౨-౩-౫-౭-౧౦-౧౧ (౬-౧౨)	బు-గు-శు సో	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి స్వా అనూ శ్ర ధ శ రే	శుభలగ్నములు	అష్టమశుద్ధి మీన చైత్రము శుభం
వివాహం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౨-౧౩-౧౫	బు-గు-శు	రో మృ మ ఉత్తరా త్రయం హ స్వా అనూ మూ రే (అశ్వి శ్ర ధ [illegible])	శుభలగ్నములు	జామిత్ర శుద్ధి. మీన చైత్రము నింద్యము
నవవస్త్రప్రవేశము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	సో-బు-గు శు	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి స్వా అనూ మూ శ్ర ధ శత రే	,,	వ్యాపార శుద్ధి విషమవర్ష మాసములు
నవవస్త్రాభరణ ధారణం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	బు-గు-శు	అశ్వి హ చి స్వా వి అనూ ధ రే (పున ర్వసు, రో పు పు ఉత్తరా త్రయం)	వృ. మి. క. క. ధ. ధ. మీ.	తృతీయశుద్ధి
వాస్తుకూపాది కము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సో బు-గు శు	అశ్వి రో మృ పుష మృ మ ఉత్తరా త్రయం హ అనూ మూ శ్ర ధ శ రే (జ్యే)	కర్క. మ. కుం. మీ.	అగ్ని, దక్షిణ, నిరృతి, వాయు దిక్కులు గృహమున్యం కూడదు
బీజావాపనం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	రో పుష్య మ ఉత్తరా త్రయం హ స్వా అనూ మూ శ్ర శ రే అశ్వి మృ పునర్వసు	వృ. కర్క. సిం. మి. (ధ. మ. కుం)	అష్టమశుద్ధి ౩-౬ లగ్నశుభులు కూడదు
వృక్షలతాది స్థాపనం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	అశ్వి రో మృ పుష్య మ ఉత్తరా త్రయం హ చి వి అనూ మూ శ్ర శత రే	శుభలగ్నములు.	చతుర్థమునకు శుభదృష్టి వలయును
దేవతా ప్రతిష్ఠ	౨-౩-౫-౭-౮-౧౦-౧౧-౧౨-౧౩	[illegible]-సో-బు గు-శు	అశ్వి రో మృ పుష పు ఉత్తరా త్రయం హ చి స్వా అనూ శ్ర ధ శ రే (దేవనక్షత్రం)	వృష. వృ. సిం. మి. కన్యా. ధ. కుం. మీ.	సౌమ్య దేవతలకు ఉత్తరాయణం ఉగ్రదేవతలకు దక్షిణాయనం
యాత్ర	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	బు-గు-శు	అశ్వి మృ పున పు హ అనూ ధ శ్ర రే (రో ఉత్తరా త్రయం మూ శ)	మే. వృష. కర్క. తు. ధ. మ. మీ.	పంచమశుద్ధి సుశకునం
హలకర్మ	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	[illegible]-సం-బు గు-శు	అశ్వి రో మృ పున పు ఉత్తరా త్రయం హ చి స్వా వి అనూ మూ శ్ర ధ శ రే	వృ. మి. కన్యా. వృశ్చి. కర్క మీ.	కర్కరి కూడదు.

౩ యోనికూటము

అశ్వినీ శతతారలు అశ్వములు. భరణీ రేవతులు గజములు. కృత్తికా పుష్యలు మేకలు. రోహిణీ మృగశిరలు సర్పములు. ఆర్ద్రా మూలలు శునకములు. పునర్వసు ఆశ్లేషలు మార్జాలములు. మఖ పుబ్బలు ఎలుకలు. ఉత్తర ఉత్తరాభాద్రలు గోవులు. హస్త స్వాతు లెనుబోతులు. చిత్రా విశాఖలు పెద్దపులులు, అనూరాధ జ్యేష్ఠలు లేళ్ళు, పూర్వాషాఢ శ్రవణములు కోతులు. ధనిష్ఠా పూర్వాభాద్రలు సింహములు. ఉషా, అభిజిత్తులు ముంగిసలు. ఇట్లు పరిశీలించి విరోధి జంతు నక్షత్రములు లేని స్త్రీ పురుషులకు వివాహము చేయవలయును. విరోధజంతువులు: కుక్కలు లేళ్ళు, పాములు ముంగిసలు, సింహ గజములు, వ్యాఘ్రము, ఎనుబోతులు గోవ్యాఘ్రములు, పిల్లులెలుకలు విరోధజంతువులు.

ఇంకను వధూవరులనక్షత్రములు రెండును ఒకే గణమందున్నచో అత్యంతానుకూలమై యుండును. ఒకటి దేవగణములోనిది, రెండవది మనుష్యగణములోనిది అయినయెడల సామాన్యమైన అనుకూలము గలదని యెరుగునది. ఒకటి రాక్షసగణములోనిదై, రెండవది మనుష్యగణము లోనిదైనను, దేవగణములోనిదైనను అశుభము.

ఉపయుక్తవిషయములు

1. రజస్వలవిషయమై దుష్టతిథి వార నక్షత్రములు

శుక్లపక్షమందును, కృష్ణపక్షమందును పాడ్యమి, చవితి, నవమి ద్వాదశి, చతుర్దశులును, అమావాస్య, ఆది, మంగళ, శనివారములును భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పుబ్బ, పున, జ్యేష్ఠ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర ఈ నక్షత్రములును దుష్టములు. వీటియందు ప్రథమ రజస్వల అయినచో శాస్త్రోక్తశాంతిచేసి, తిరుగ మంచికాలమందు రజస్వలయగువరకు గర్భాధానము చేయింపజనదు. నక్షత్రము దుష్టమయినచో హోమపూర్వకముగ శాంతి చేయవలయును. నక్షత్రము మంచిదై, తక్కినవి చెడ్డవైనచో సామాన్యశాంతి చేయవలయును. మరియు వ్యతీపాత, వైధృతి, పరిఘపూర్వార్ధమును, సంక్రాంతి, గ్రహణకాలము, నిద్రాసమయమును ఇవియును శుభమయినవి కావు. మరియు ప్రాతఃకాలమున సౌభాగ్యవతి, పూర్వాహ్ణమందు యాత్రలు చేయునది, మధ్యాహ్నమున పుత్రవతియు ధనవతియు, సాయంకాలమున [illegible], సంధ్యలయందు [illegible], అర్ధరాత్రియందు విధవయును, ఉషఃకాలమున సౌభాగ్యరహితయు నగును.

2. జననవిషయమై దుష్టతిథి వారనక్షత్రాదులు

అశ్విని ౧ పాదము, మఖ ౧ పాదము, రేవతి ౪ పాదము ఇవి [illegible]. భరణి ౩ పాదము, కృత్తిక ౩ పాదము, పుష్య ౨-౩ పాదములు, మఖ ౩ పాదము, ఉత్తర ౧ పాదము(కొందరు త్తరాషాఢ యందురు) హస్త ౩ పాదము, చిత్ర ౧, ౨ పాదములు, పూర్వాషాఢ ౩ పాదము, ఇవి పురుషులకైన పితృగండము, స్త్రీలకైనచో మాతృగండము.

రోహిణి ౧, ౨ పాదములు తల్లికిని, మేనమామకును, ౩-౪ పాదములు కేవలం మేనమామకును గండములు. ఆశ్లేష ౨పా॥ ధనహాని. ౩ పా॥ [illegible]. ౪ పా॥ తండ్రికినిష్టము. ౧పా॥ దోషము కాదు. మూల ౧ పా॥ తండ్రికినిష్టము. ౨పా॥ తల్లిగండము. ౪పా॥ దోషము గాదు. ౩పా॥ [illegible]. [illegible] మూల౧పాదములో మొదటిపదిగడియలు మిక్కిలి దోషము. జ్యేష్ఠయొక్క నక్షత్రాంత్యము ౧౧ చే భాగింపవలయును. ఏయే భాగమైనచో ఆ భాగముయొక్క ఫలమును తెలుసుకొనవలయును. ౧భా॥మాతామహగండం॥ ౨భా॥మాతామహగం॥ ౩భా॥ మేనమామగం॥ ౪భా॥ తల్లిగం॥ ౫భా॥ శిశుగం॥ ౬భా॥ గోత్రనాశనం॥ ౭॥భా॥ [illegible]కులనాశనం॥ ౮భా॥సోదరగం॥ ౯భా॥ శ్వశురగం॥ ౧౦ భా॥ సర్వనాశనమును చేయును. ౧౧భా॥ మిక్కిలి శుభమయినది. విశాఖ పురుషుడైన భార్యానుజగం॥ స్త్రీశిశువైనచో భర్తయొక్క సోదరునకు గండము.

మీన మేషములకును, కర్కటసింహములకును, వృశ్చిక ధనుస్సులకును సంధి అరఘడియ ప్రబల శిశుగండము.

పంచమి షష్ఠులకును, దశమ్యేకాదశులకును, పూర్ణిమా ప్రతిపత్తులకును, అమావాస్యా ప్రతిపత్తులకును సంధిఘడియలును బహుళ ౧౪ శీల మొదటి ౬ఘ వంతుగాక తక్కిన భాగములును దుష్టములైనవి. వ్యతీపాత, వైధృతి, పరిఘ, వజ్ర, [illegible]లను మహాపాతలును, సంధ్యాకాలము, అమావాస్య, తల్లి తండ్రి సోదరులకు గల నక్షత్రములైనను గ్రహణకాలమయినను గూడ శాంతి జేయవలయును.

పైన చెప్పబడిన నక్షత్రములందు ఆయా పాదములయందు జననమయినచో మహాదోషము గాన దోషములు, సమారాధనము మొదలగు సంపూర్ణశాంతి చేయవలయును. చెప్పబడిన పాదములు గాక తక్కినపాదములయినను సామాన్యశాంతి చేసికొనుట యుక్తము. నక్షత్రము మంచిదై తక్కిన తిథి మొదలగునవి చెడువైనను సామాన్యశాంతి చేసికొనవలయును.

మరియు మృగశిర ౧ పా॥ విశాఖ ౪ పా॥ అనూరాధ ౩పా॥ ధనిష్ఠ ౨ పా॥ శతతార ౧పా॥ ఉత్తరాభాద్ర ౪ పా॥ ఇవైనను సామాన్యశాంతి చేసికొనుట యుక్తము.

తిర్యఙ్ముఖ నక్షత్రములు

అశ్వి, పున, హస్త, చిత్ర, స్వాతి, అనూ, జ్యేష్ఠ, రేవతులు, స్తంభప్రతిష్ఠాదులకు శుభములు.

ఊర్ధ్వముఖ నక్షత్రములు

రోహిణి, ఆర్ద్ర, పుష్య, ఉత్తరాత్రయం, శ్రవణం, ధనిష్ఠ, శతతారలు వృక్షలతా స్థాపనాదులకు శుభములు.

మృతివిషయమై చెడునక్షత్రములు మొదలగునవి

౧-౨-౬-౮-౧౧-౧౨-౧౩-౧౪ ఈ తిథులు; ఆది మంగళ శుక్ర శని వారములు; కృత్తిక రోహిణి మృగశిర పున మఖ ఉఫ చిత్ర విశా ఉషా ధని శత పూభా ఉభా రేవతి ఈ నక్షత్రములును దోషములు. వీటియందు మృతి సంభవించినచో గృహమునకు దోషము. నక్షత్రము చెడుగయినచో అధికదోషము నక్షత్రము మంచిదై మిగిలినవి చెడువైనచో స్వల్పదోషము.

వృషభ చక్రము

గృహారంభ గృహప్రవేశముల విషయమై వృషభ కలశచక్రములు గమనింపదగినవి. వృషభ చక్రమునకు సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని చంద్రనక్షత్రమువరకు అభిజిత్తులు గలిపి లెక్కించి ఈ ఫలము తెలియవలయును.

౩ మృత్యువు	౪ స్థైర్యం	౪ ధనలాభం	౨ సంస్థు
౪ దుర్దశ	౩ శ్రీమాణం	౪ ధాన్యం	౩ పుత్రవృద్ధి

కలశ చక్రము

ఇందభిజిత్తులు కలుపనక్కరలేదు. తక్కినది వృషభచక్రమువలె.

౧ హాని	౪ అభియం	౪ నిర్ధనం	౩ లక్ష్మీ
౪ ప్రవాసం	౪ ధాన్యం	౪ గర్భస్రావం	౩ ఆయుర్వృద్ధి





భరణి పిక్చర్స్ వారి

"ప్రేమ" ("Love") పాటలు

N. 69005
పి. భానుమతి

N. 69006
పి. భానుమతి & పార్టీ

N. 69007

N. 69008
ఘంటసాల
నా ప్రేమ నావ
పి. భానుమతి

N. 69015

N. 69016

N. 69017

విజయా ప్రొడక్షన్స్ వారి

"పెళ్ళి చేసి చూడు" పాటలు

N. 69011
ఘంటసాల

N. 69012
అమ్మా! నొప్పులే
ఘంటసాల & పి. లీల

N. 69013
ఘంటసాల

N. 69014

N. 69021
2 భాగములు

N. 69022
ఘంటసాల

N. 69023
ఘంటసాల
ఆర్. వరలక్ష్మి & పార్టీ







"హిస్ మాస్టర్స్ వాయ్స్"

ది గ్రామఫోన్ కంపెనీ లిమిటెడ్.

కలకత్తా - బొంబాయి - మద్రాసు - ఢిల్లీ.



అన్నిరకముల బీమాకు

మమ్ము సంప్రదించండి



వాన్‌గార్డు

★ సరసమైన ప్రీమియం రేట్లు
★ పట్టాదారులకు ఆలస్యం లేని సమర్థమైన సర్వీసు
★ సరళమైన పట్టా షరతులు

ఇవి మా సాంకేతికములు

వాన్‌గార్డు ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్


వాన్‌గార్డు ఫైర్ & జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్



హెడ్డాఫీసులు : "వాన్‌గార్డు హౌస్"

11 & 12, సెకండ్‌లైన్‌బీచి, మద్రాసు-1





మద్రాసు సిటీకి, స్టేటుకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు :

శ్రీ పి. ఎల్. మల్‌హోత్రా

"మల్‌హోత్రా బిల్డింగ్సు", 3/127, మౌంట్‌రోడ్డు,

తేయిదీపాం, మద్రాసు - 6.

దిగువచోట్ల వెంటనే డెలివరి యివ్వబడును.

శ్రీ సాయిబాబా జనరల్ ట్రేడింగ్ కంపెనీ,
మెయిన్‌రోడ్డు, విజయనగరం.

డి. వి. రమణరావు,
చిన్నబజారు వీధి, శ్రీకాకుళం.

కాసా వెంకటస్వామి,
.కె.యిలర్, బజార్ వీధి, బొబ్బిలి.

జనరల్ ఏజన్సీస్ (సర్కారుస్) లిమిటెడ్,
మెయిన్‌రోడ్డు, రాజమండ్రి.

గాదం అప్పారావు. కేవాడ వీధి, తుని.

మహమ్మద్ యాకుబ్.
షా సాహెబ్ వీధి, కాకినాడ.

శరత్ ఏజన్సీస్ మెయిన్‌రోడ్,అమలాపురం.

సింహాద్రి సత్యనారాయణమూర్తి. పాలకొల్లు.

ఆంధ్ర టెయిలరింగ్ హౌస్. భీమవరం.

పాకలపాటి నారాయణరాజు.
మెయిన్‌రోడ్డు, ఏలూరు.


హరిమాణిక్యం వెంకోజిరావు.
శామారంగం చౌక్, విజయవాడ. &
మెయిన్‌రోడ్డు, గుంటూరు.

మహమ్మద్ అహమ్మద్ బాషా.
పెద్దమసీదు వీధి, ఒంగోలు.

మహమ్మద్ హనీఫ్.
414, మునిసిపల్ మార్కెట్ రోడ్డు, నెల్లూరు.

గుండురావు అండ్ సన్సు. కర్నూలు.

ఎస్. ఆర్. & సన్సు, బళ్లారి, & అనంతపురం.



ఆంధ్రపత్రిక

(నలువది మూడవ
ఉగాది సంచిక)

నందన సంవత్సరాది సంచిక

(1952-53)

*

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

[వెల రూ. 2]

చెన్నపురి:
ఆంధ్రపత్రికా ముద్రాలయమున
ముద్రితము.

43
సంచిక

ఆంధ్రపత్రిక

సంవత్సరము
1952-53

నందన ఉగాది సంచిక

విషయానుక్రమణిక

ముఖ చిత్రము - ఉమామహేశ్వరులు

ఈ చిత్రము, కార్వేటినగర సంస్థానమునుండి సంపాదితమైన నూరేండ్లనాటి ఒకచిత్రపట గ్రంథములోనిది. ఈ గ్రంథములో అశ్వశాస్త్ర లక్షణరీత్యా చిత్రించబడ్డ వివిధ అశ్వముల త్రివర్ణచిత్రములు గలవు. వీనిలో వర్ణములు చిత్రకారులు స్వయముగా తయారుచేసికొన్నవిగాను తెలుసునాట,

పూర్వము వాడుకలో నున్నదిగను కనుపించును. శాస్త్రలక్షణములతోపాటు, వాస్తవికతనుగూడ చక్కగా పాటింపబడి, చిత్రములు బహురమ్యముగా నున్నవి. ఆగ్రంథములో దేవతాస్తవ భాగముగ చిత్రింపబడ్డ చిత్రమీ గౌరీశంకరుల చిత్రము.

త్రివర్ణ చిత్రములు

౧. 'అత్తవారింటికి'; ౨. 'ప్రత్యాఖ్యానము'.

సాధారణ చిత్రములు

సాలార్‌జంగ్ పురావస్తు ప్రదర్శనశాలలోని కొన్ని చిత్రములు (వ్యాసాంతముల నున్న సిల్హౌట్ ఖండములు, శ్రీ ఎ. వి. యస్. ఆర్. జోస్యులుగారు రచించినవి.

పంచాంగం

ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ
(మద్రాసు) లిమిటెడ్,

379, నేతాజీ రోడ్డు, మద్రాసు-1.

డిస్ట్రిబ్యూటర్లు — రాబ్సన్ ఆయిల్ ఇంజన్లు.
స్టాకిస్టులు: — ఇండియా సిమెంట్స్ లిమిటెడ్.
డీలర్లు: — ఎల్నా కుట్టుమిషనులు, రొలెక్స్ వాచీలు.

పట్టాభిరామ్ అండ్ కో.,

డిస్ట్రిబ్యూటర్లు:

పెట్టర్, పెట్టర్ - ఫీల్డింగ్ ఇంజన్లు

బ్రాంచీలు:

ఆత్తూర్ రోడ్డు, రాశిపురం. (సేలంజిల్లా)	379, నేతాజీ రోడ్డు, మద్రాసు 1.	హైరోడ్డు, చిత్తూరు.



'అత్తవారింటికి'

—శ్రీ ఆర్. కొండ్రాజ్

శ్రీ

ప్రస్తావన

నందన సంవత్సరమునకు స్వాగతము. ఖర సంవత్సరమునకు వీడ్కోలు.

గత సంవత్సరమున ప్రపంచ ప్రతిష్టంభన కొంతకొంత సడలుచూవచ్చి, నూతన వత్సరారంభ కాలమునకు, శాంతిముఖముగా ప్రపంచము పురోగమించగల సూచనలను ఇతోధికముగా వెలువరుచు చున్నది. కొరియా రాయబారములలో అంతకంతకూ సామరస్యము చిక్కు నాస్కారము కనుపించుచున్నది. పర్షియన్, ఈజిప్షియన్ సమస్యా పరిష్కారములకు ఆ దేశములు, సామవిధానములనే అవలంబించుచున్నవి. కాశ్మీర్ సమస్యకూడా ఇండియా - పాకిస్తాన్‌లకు క్షేమకరముగ పరిష్కారముకాగల అవకాశము కన్పించుచున్నది. ఐక్యరాజ్యసమితిలో రెండు రాజ్యకూటముల దృష్ట్యా కాక ఏ సమస్యకాసమస్యను న్యాయ దృష్టితో పరిష్కరించవలెనను భారతీయ దృక్పథము ఇతర చిన్న రాజ్యములతోపాటు అగ్ర రాజ్యములపైకూడ ప్రభావము పరపించుకొన్న చిహ్నములు కన్పించుట ప్రపంచశాంతికి శుభసూచకముగ నున్నది. ప్రతిదేశమును కొంత కాలూది నిలిచి స్వప్రజాక్షేమమునకై, దేశాభివృద్ధికై, పాటుపడగల ఆస్కారములు సమిష్టిగను, విడివిడిగను కూడ కొంత హెచ్చినవి.

ఈసమయములో భారతదేశము శ్రేయోరాజ్య నిర్మాణాదర్శముతో, ఉత్తమ ప్రజాస్వామ్య విధానములో తన భవిష్యత్తుకై గట్టి పునాదులు నిర్మించుకొనుట గమనార్హము. ఈ సంవత్సరము భారతప్రభుత్వము దేశవ్యాప్తముగా వయోజన వోటింగ్ హక్కు ప్రాతిపదికపై అతివిస్తృత పరిణితిలో ఎన్నికలను జరిపినది.

ఈ ఎన్నికలు నూతన రాజ్యాంగ ప్రాతిపదికపై జరిగినవి. స్త్రీ, పురుష, కుల, మత, వర్గ విచక్షణ లేమియుపాటించక రాజ్యాంగము వయోజనులైన సర్వ ప్రజలెల్లరకు వోటింగ్ హక్కు ప్రతిపాదించినది. ఈ ప్రాతిపదికపై 17 కోట్ల భారతీయులకు తమ ప్రభుత్వమును తామే నిర్ణయించుకొను హక్కు కలిగినది. ఈ హక్కును భారతప్రజ సంపూర్ణ రాజకీయ చైతన్యముతో వినియోగపరచుకొనుట, ఇంతటి బ్రహ్మాండమైన ఎన్నిక, ఏ అసమరికలు అల్లరులు లేకుండ ప్రశాంతిముగ జరుగుట, సర్వ ప్రపంచప్రజలను విస్మిత మొనర్చినది. ప్రజాస్వామ్యపద్ధతిని ఇంత విస్తృత భూభాగమున రాష్ట్ర కేంద్ర శాసనసభల కెన్నికలు జరుగుటకు ప్రపంచమున ఇదే ప్రథమమని చెప్పవచ్చును.

ఈ ఎన్నికలలో రెండుమూడు రాష్ట్రములలో తప్ప, తక్కిన రాష్ట్రములలోను, కేంద్రములోనూ కూడ కాంగ్రెస్ పక్షమున కఖండ విజయము చేకూరినది. కాంగ్రెస్ పక్షమునకు విడిగా సంఖ్యాధిక్యత లభించినను ప్రభుత్వ మేర్పరచ గలిగినంత సంఖ్యాబలము రాని రాష్ట్రములలో కూడా కాంగ్రెస్‌పక్షములోని అంతఃకలహముల వల్లను కాంగ్రెస్ పక్షము ప్రజాసాన్నిహిత్యమును కొంత పోగొట్టుకొనుట వలనను, ప్రజలు కాంగ్రెసుపై తాత్కాలిక నిరసనమును మాత్రమే వ్యక్తపరచిరి గాని, పట్టుమని ఏ ఒక్క ఇతరపక్షము పైనను సంపూర్ణాభిమానము చూపలేదు.

ఈ ఎన్నికలను సింహావలోకనముచేస్తూ నందవత్సరాంతమున జరిగిన కలకత్తా ఏ. ఐ. సి. సి. సమావేశములో పండిట్ నెహ్రూ కాంగ్రెస్ ప్రతినిధులు ప్రజలతో కలిసిమెలసి పనిచేసినచోట్లనెల్ల సంపూర్ణ

విజయమును సాధించిరనియు, ఎచ్చటెచ్చట సభలతో సమావేశాలలో [illegible] అచ్చటచ్చట ఓడిపోయిరనియు, దేశక్షేమార్థమై జాతీయసంస్థ యయిన కాంగ్రెసు ప్రజలతో సన్నిహితముగ కృషి చేయవలెననియు ఉపన్యసించిరి. ఈపునరుత్తేజముతో, గాంధీయ ఆదర్శములుగల కాంగ్రెస్‌సంస్థ, సుస్థిర ప్రజాస్వామ్యమును-శ్రేయోరాజ్యమును, భారతదేశమున నెలకొల్పగలదని భారత ప్రజలలో విశ్వాసమును గడించగలదు.

ఇంతేకాక దేశవిస్తృతముగ ఎన్నికలను, ప్రభుత్వములో నుండి, నిష్పాక్షికముగ ప్రశాంతముగ కాంగ్రెసు నడుపగలుగుటలోనే ప్రజావిశ్వాసాన్నితను, ప్రపంచ ప్రజల అభిమానమును కాంగ్రెసు సంపాదించుకొన గలిగినది.

గడచిన ఐదేండ్లలో కేవలము తాత్కాలిక ఆవసరదృష్టితో కాక, పంచవర్ష ప్రణాళిక ప్రాతిపదికతో, దేశ స్వయంసమృద్ధి, ఆర్థిక స్తోమతను, సాంఘిక స్వాతంత్ర్యమును, శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యము కలిగి, ప్రభుత్వ స్థానములో కాంగ్రెసు ఈ సంవత్సరమున కార్యకలాపమున కుపక్రమించుటకూడ భారతచరిత్రలో ముఖ్యగమనీయాంశము. భారతదేశము సర్వప్రజలకు రాజకీయ, సామాజిక, ఆర్థికాధికారాలను స్వీయాభివృద్ధికి సమానావకాశాలనుకల నూతన ప్రజాస్వామ్యమును పండించుకొనుట కున్ముఖమైయున్నది. ఈ ఆదర్శములకు కట్టుబడియున్న కాంగ్రెస్ వయోజన వోటింగ్ ప్రాతిపదికపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములలోనికి వచ్చుటను భారతదేశ సౌభాగ్యమునకే సూచితమగుచున్నది.

ఏ కారణముగ మద్రాసు రాష్ట్రములో కాంగ్రెసు సంపూర్ణ ప్రాబల్యము సంపాదించుకొనలేక పోయినదో, దాదాపు ఆకారణముననే ఆంధ్ర దేశము స్వరాష్ట్రమును సిద్ధించుకొనలేక పోయినది. కేంద్ర ప్రభుత్వమీ విషయమున కొంత ఔదాసీన్యము చూపియుండవచ్చును. కాని ముఖ్యముగా నేటి మద్రాసురాష్ట్రములో కాంగ్రెస్‌ప్రభుత్వమేర్పడజాలని క్లిష్టమైన పరిస్థితికిని, ఆంధ్రరాష్ట్రమేర్పడజాలని స్థితికినికూడ ఆంధ్రనాయకులలో ఏకమత్యము లేకపోవుటయే కారణమని ఋజువయినది. ఆంధ్రకాంగ్రెస్ సంఘములో కొన్ని సంవత్సరములుగా రాజుతూ రాజుతూ వచ్చి, గత సంవత్సరములో సుస్పష్టముగా విడిపోయిన నాయకుల చీలికలే, రాష్ట్రసిద్ధి కభ్యంతరములుగా పరిణమించినవి. కేంద్రప్రభుత్వము తన కిష్టమున్నను లేకున్నను ఆంధ్రరాష్ట్రము విషయమై యవసరము తాను గుర్తించినట్లే ఎప్పటికప్పుడు చెప్పుచున్నది. అట్టితరి 'ఆంధ్రనాయకులలో అభిప్రాయభేదములు' అను "సాకును"ను కేంద్రప్రభుత్వము చూపించలేనంత మాత్రముగానైన ఆంధ్రనాయకులు తమలో తాము సామరస్యమునకు వచ్చుట రాష్ట్రసిద్ధికి అత్యవసరము. ఆ కృషిలో సఫలులు కాగలిగిన, అనైకమత్యతా దోషమును ఉటంకించి, కేంద్రప్రభుత్వము రాష్ట్రనిర్మాణమును వాయిదావేయు అవకాశము సన్నగిలగలదు.

ఆంధ్రసాహిత్యము స్తబ్ధతలో నున్నదనుకొని నిస్పృహ చెందువారి కందరికీ, ఈ సంవత్సరము తెలుగు కథానిక ప్రపంచబహుమాన మందుకొన్నదన్న విషయము, మన సాహిత్యము ప్రగతిముఖముగనే ప్రపంచముతోపాటు పురోగమించుచున్నదన్న ఉత్సాహము కల్పించకతప్పదు. తెలుగు కథానికలు ప్రపంచ కథానికలకు తీసిపోవన్న విశ్వాసముతో "ఆంధ్రపత్రిక" ప్రపంచ కథానికలపోటీలో పాల్గొనుటకు తెలుగు కథకుల నాహ్వానించినది. మా ఆశయమున కనుగుణ్యముగ శ్రీ పాలగుమ్మి పద్మరాజుగారి "గాలివాన" కథ, ప్రపంచ గౌరవమునందుకొనుట మాకును తెలుగు సాహితీపరులకుకూడా గర్వకారణమైనది. శ్రీ పద్మరాజుగారికి మా అభినందనములు.

ఈ ఉగాది సంచికకు, తమ అమూల్య వ్యాసములను, కథలను, చిత్రములను ఒసగి, సంచికకు విశిష్టత తెచ్చి, మా కృషికి తోడ్పడిన రచయితల కెల్లరకును మా నమోవాకములు.

మధుమాధురి



శ్రీ దాశరథి

ఇంటికొక్క వేప ఇవురువెట్టినదేల!
శిశిరవాతఘాత జీర్ణమైన
నగ్న తనువులందు అగ్ని చేలమ్ములు
కట్టుకొనె పలాశగణ మదేల!

మంచుతో నరాలు కుంచించుకొనుచుండ
వేడి నెత్తురు పరుగువెట్ట నేల!
తరతరాల పాత బరువులు పడద్రోసి
మెడలు పైకి సాచి నడచుటేల!

బండవోని మంచు పర్వత శిఖరాల
నుండి దిగ్గరాక మొండికెత్తె
చైత్ర చిత్రభాను సాధుహస్తమ్ములు
కొండక్రింది దాక గుంజనేల!

మంచు కరగినట్లు మనసులు ద్రవియించి
ప్రేమ జలలుగా స్రవింపనేల!
పడతి చూపులోన బాణాలు పదునొత్తి
మరుడు మనల గాయపరచుటేల!

అరుణసుమజటాలమై పలాశద్రువు
తరుగణమ్ము నీతు పరచుటేల!
హిమ భరమ్ము వలని చెమరింపజాలని
గుండెలందుగాది మండనేల!

నుండన ఈ ఉగాది పువ్వుమంటలు వేపలనుండి మల్లికా
మండపిదాక ప్రాకినవి; మంచులు పేరినగుండెలందు కూ
ర్చుండిన స్తబ్ధతాభరము చొక్కుచు సోలుచు పారిపోవకై
దండలనెత్తి వచ్చిన దుదార మధూదయలక్ష్మి ఆమనిన్

ఎన్ని శిశిరరుతువు లెన్ని హేమంతాలు
నా మనోవనాన నాట్యమాడి
పుష్ప శిల్పమెల్ల పోద్రోలి శాఖాళి
విరిచి బ్రదుకు నగ్నపరుపలేదు!

ఎన్నిమారు లిట్టులేను కంపింపలే
దెన్నిమార్లు మ్రోడు లెత్తలేదు!
శిశిర శీతవాత శీర్యదాశాలత
ఎన్నిసార్లు వేరు తన్నలేదు!

పూవులు రాలిపోవ, పసిమొగ్గలు వాకులు తూలిపోవ ల
జ్జావలమాన శాఖలను సాచుచు మాధవమూర్తికోసమై
శోనలుసూచు కానన వధూమణి ద్రౌపదికన్న వేయిరె
ట్లావడి నంది కుందె శిశిరాహతి దిగ్వసనాధివాసయై

నేను వలవంత యేతెంచి కీడుసేయ
రేపు రాకుండునే హాసరేఖ యొకడు!
ఆకు రాల్చెడి కాగు నే డగుగుదేర
వెనుకపడియుండ నోపునే విగుల కాగు?

ఒంటరివాడనై బ్రదుకు నూరక కుంటిపదాల గెంటితిన్
కంటకితాధ్వమందు; పువ్వుకారుల దారుల కానరాని నా
కంటికి ఇంద్రజాలమటు కన్పడి నందనమై ఉగాది గో
రంటల చాటునుండి ఒక యవ్వని నవ్వినయట్లు వచ్చెడిన్

గుమగుమలాడి నా మనసుగొన్న నవాబ్దసఖీముఖానురా
గమున సుమించె చంపకము; కౌగిలిలో ప్రసవించె
[గోరటల్;
సుమనమణీయమైతగ నశోకము తచ్చరణాహతిన్ ప్రహా
సమున సుమించె పొన్నలు పసందగు నందనదివ్యవాటిలో

కానగ అందరాని జిగికై తల తియ్యదనాల లోతుల
స్త్రైననలూని యవ్వనపు టగ్గిని పుక్కిటబట్టి కాంచనో
ద్యాన విరాజమాన కటినై అరువెంచిన మా నవాబ్దల
క్ష్మీనవహాసముల్ బ్రతుకు మేడల పువ్వులదవ్వలెత్తెడిన్

కుంద మధూకసూన పరిగుంఫిత గుచ్ఛకజాలతోరణ
స్యంది మధుద్రవంబు రసనాగ్రమునన్ బడినంత నే రసా
నందనిమై కవుంగిట పెనంగి నవాబ్దరమా నవాశిమం
బంది ఉగాది పాటలను పాడెను నా జవరాలు వేకువన్

మాడిపోయిన మాని మ్రోముపై ఇవురించె
అరుణప్రవాళ సుందరరసమ్ము
చేదుగారెడి వేపచెట్టు మట్టలపైన
ముత్యాల ముగ్గులు మురిసిపోయె
బెత్తాలవలె సాగి బెత్తికలెత్తిన
మల్లెలు వజ్రాల ముల్లెలయ్యె
పాదులో రాలిన పండుటాకులనేడు
కేసంగి బంగారుగాదె యయ్యె

పొగడగారాని పొగడలు పొగడబడియె
వెన్నెలలుకాసె మొల్లతీవియలమీద
వింతమందారములు ప్రసవించి మించె
నందనంబై నవాబ్దసౌందర్యమదరె.

మూతామూత సుశీతవాతలహరీ హల్లీసకప్రక్రియా
సితాభోగపరాగభోగమున వన్నెల్ దేరి ఆకాశమం
తో తారుణ్యమునందగా భువిన శాంతుల్ రేపిమాపి
ఁలా
శ్రీ తీక్ష్ణప్రసవాగ్రకాననము స్ఫీతాత్యుగ్రదావాగ్నియై

* మూప అనగా [illegible]

పూవుల శరాలతో తెగిపోయినట్టి
శిశిర రాక్షసి శీకర శిరములట్లు
అచ్చటచ్చట నల్లగా అద్రిశిఖలు
కానుపించెను కుసుమిత కాననముల

చలియనగలేదు మంచుల జాడలేదు
తలుపులను మూసికొని మోడి తలపులేదు
వెచ్చదనము నరాలలో పిచ్చలింప
కోష్ణరుధిరమ్ము గుండెలో కుస్తరింప

పూల వెచ్చదనము పాలిండ్ల వెచ్చంద
నమ్ముకలసి*మూప ఇమ్మడింప
మదనదాహతప్తమై ఊర్పులనుకూడ
పూవుబోండ్లు క్రాగిపోయినారు.

ఇం దుగాది పందిలిక్రింద నందనావ
తరణమయ్యెను కుంద, మందార, వకుళ
కేతకీ, మల్లికా, పారిజాతములను
త్రెంచుకొనిపోవ రండహో తెలుగువారు!



పురాణాలలో పురుషోత్తముడు



శ్రీ వేలూరి శివరామశాస్త్రి

ఈ జగత్తుకు ఏదో కారణం ఉంది అని తోచటం సహజం. లోకంలో కార్యకారణ సంబంధం అనేక విధాలుగా కనిపిస్తూంది. తలిదండ్రులకూ సంతానానికీ ఉండే సంబంధం, కుండకూ మట్టికీ ఉండే సంబంధం, కుండకూ కుమ్మరవానికీ ఉండే సంబంధం, పాలకూ చల్లకూ ఉండే సంబంధం, తాడు పాముగా కనబడేటప్పుడు ఆ రెంటికీ కల సంబంధం.: ఈ రీతిగా ఎన్నో సంబంధాలు. ఈలాటి సంబంధాలలో ఈ జగత్తుకూ దాని కారణానికీ ఉండే సంబంధం ఏమిటి?

లోకంలో ఉండే కార్యాలూ వాని కారణాలూ మన ఇంద్రియాలకు గోచరాలు. పొగ అనే కార్యానికి నిప్పూ వ్యాప్తీ నీరూ గాలీ మొదలయినవి కారణాలు. మనకు నిప్పూ కనబడుతుంది, పొగా కనబడుతుంది. ఇంకొకటి, ఎక్కడయినా ఒక ధ్వని పుడితే, అది ఏ ధ్వనో, అది ఏ మూలనుంచి వచ్చిందో, అది మనిషి మాటో పక్షి మాటో చెప్పగలం. అనేక లోకభాషలు ఎన్నడూ వినని వింత వాద్యపు మాట అయితే 'ఇది ఫలానా మాట' అని చెప్పలేం. కాబట్టి కార్యకారణాలను రెంటినీ ఎరిగిఉంటేనే వాని సంబంధం కొంత కాకపోయినా కొంత నిర్ణయించగలం.

ఇట్టి స్థితిలో మనం జగత్తును ఎరుగుదుం కాని జగత్కారణాన్ని ఎరగం. జగత్తూ దాని కారణమూ ఈ రెంటినీ చూచిన వాళ్ళే ఆ రెంటికీ కల సంబంధం చెప్పగలరు.

అయితే ఎవరయినా ఆ రెంటినీ చూచినవారున్నారా?

ఆఁ. చూచినవారున్నట్టు మనకు వేదవేదాంతాలలో కనబడుతుంది. 'నే నీ మహాపురుషుణ్ణి ఎరుగుదును' అని ఒకరంటారు. 'అది నీవూను' అని ఇంకొకరంటారు. 'నేనూ బ్రహ్మమును' అని వేరొకరంటారు. 'ఇదంతా బ్రహ్మమే' అని మరొకరంటారు. ఈలాగా ఎరిగినవారున్నట్టు అక్కడా అక్కడా సాక్ష్యం ఉంది.

సరే ఈ యెరిగినవారు ఆ కారణాన్ని ఆ మహాపురుషుణ్ణి, ఆ ఆత్మను ఆ బ్రహ్మమును ఆ భూమను సంపూర్ణంగా చెప్పారా అంటే చెప్పలేదు, సరికదా చెప్పడానికి వీలులేదన్నారు, యోగవాసిష్ఠంలో ఒక కథ ఉన్నది: ఉప్పుబొమ్మ ఒకటి సముద్రం లోతు చూచి వస్తానని ఎగిరి దుమికి సముద్రంలోకి దూకిందట, దూకీ దూకడంతోనే కరిగి సముద్రంలో కలిసిపోయింది. సముద్రం ఎంత లోతుందో ఇక చూడడమెక్కడ? తెలిసి రావడమెక్కడ? మనకు చెప్పడమెక్కడ? అలాగే నిర్వికల్ప సమాధిలోకి వెళ్ళినవారిలో ఒక రిద్దరు తప్ప తక్కినవారందరూ ఆ పరమకారణంలో కలిసిపోయేవారే. ఈ వచ్చిన ఒక రిద్దరూ కూడా ఎంగిలి కానివా డొక్కడే దేవుడే అని చెప్తారు. అనగా ఆయన్ను చెప్పడానికి నాలుక పెగలదు, ఆయన ఇట్టివాడు అని చెప్పలేము అని. అయితే ఏ కొంచెమో చెప్పడానికీ వీలులేదా? వీలు లేకపోలేదు. ఎలా అంటే—పది మంది గుడ్డివాళ్లు ఏనుగును తడిమి చూచారట. వారిలో ఒక గుడ్డి వానికి తోక దొరికింది. ఏను గెల్లా ఉంది? అని అడిగితే 'గరిటెలా ఉంది' అని అతడు సమాధానం చెప్పాట్ట. చెవి తడిమి చూచినవాడు 'ఏనుగు చేటలాఉంది' అని అన్నాట్ట. కాలట్టుకుని చూచినవాడు 'స్తంభంలా' అని అన్నాట్ట. తొండం తాకినవాడు 'రోకలి' అన్నాట్ట. ఏనుగుయొక్క స్వరూపం నిరూపించడానికి ఈ వర్ణనలలో ఏ ఒకటీ సత్యమూ కాదు, కాకా పోదు. వీరు చేసిన వర్ణనలన్నీ విని ఏనుగు నెన్నడూ ఎరగని కన్నుగలవాడెవడైనా ఏనుగును చూస్తే అప్పుడు అతడు—'ఆహా ఎంత బాగా చెప్పార్రా! తోక సరిగ్గా గరిటెలా ఉంది, ఆ చెవి చేటను చంపి పుట్టింది, ఆ తొండం, మూడు రోకలా రోకలే' అని సంతోషపడతాడు. మరి ఏనుగును చూస్తూ, చూడకపోతేనో? ఉప్పు కుప్పూ ప్రసాదానికి ప్రసాదమూ.

అలాగా ఆ చూచినవారు ఆ పరమకారణాన్ని 'ఉత్తముడైన పురుషుడు' అనీ అక్షరుడనీ కూటస్థుడనీ[1] సత్యమనీ జ్ఞానమనీ ఆనందమనీ ఎన్నో విధాలుగా వర్ణించారు.

పురాణాలు కూడా, శివుణ్ణి చెప్పేవే కానివ్వండి, విష్ణువును చెప్పేవే కానివ్వండి, ముఖ్యమైనవి ఈ జగత్తుకు మూలకారణం ఏదో అది సన్మాత్రం అని నిరూపిస్తున్నవి. అనగా 'అది అలాటిది, లేక ఈలాటిది' అని చెప్పము కాని 'ఉన్నది' అని మాత్రమే చెప్ప దగినది' అని అర్థం! ఆ సన్మాత్రాన్నే బ్రహ్మమనీ ప్రధాన

---

1. ఈ పదాలకు సరి అయిన అర్థాలు ప్రకరణాలనుబట్టి నిర్ణయించాలి. అక్షర—అవ్యక్త—కూటస్థాది పదాలు శాస్త్రజ్ఞులనుకూడా చిక్కు పెడతాయేమో. బహుశా శాస్త్రజ్ఞులనే చిక్కు పెడతాయేమో.

2. నాహో న రాత్రిర్న నభో న భూమి
ర్నాసీ త్తమో జ్యోతి రభూచ్చ నాన్యత్
శ్రోత్రాది బుద్ధ్యానుపలభ్య మేకం
ప్రాధానికం బ్రహ్మపుమాం స్తదాసీత్. విష్ణు-౧-౨-౨౩.

3. స ఏవ క్షోభకో బ్రహ్మన్ క్షోభ్యశ్చ పురుషోత్తమః
స సంకోచవికాసాభ్యాం ప్రధానత్వేఽపి చ స్థితః ౧-౨-౩౧.

పురుషుడనిన్నీ పురుషోత్తముడనిన్నీ ఇంకా ఎన్నో పేర్లతో వ్యవహరించిరి.

ఈ బ్రహ్మానికి మున్ను ముఖ్యమైనరూపం పురుషుడు. వ్యక్తమూ అవ్యక్తమూ కాలమూ ఆ పిమ్మటిరూపాలు. వెనుకటి పురుషుడు రూపంలేని పురుషుడు. ఈ పురుషుడో రూపంలేని ఆ పురుషుని మొదటిరూపం. వెనుకటి పురుషుడు పురుషోత్తముడనీ ఈ పురుషుడు హిరణ్యగర్భుడూ లేక ప్రథమశరీరీ అని విస్పష్టం. ఈ హిరణ్యగర్భుణ్ణే అపరబ్రహ్మమనీ మొదటి సన్మాత్రాన్నే పరబ్రహ్మమనీ అంటారు.

'హిరణ్యగర్భుడు మొదట పుట్టాడు. పుట్టుతూ భూతాల కేకాధిపతి అయాడు. అతడు ఈ ద్యావాభూములను ధరించాడు. అతణ్ణి హోమద్రవ్యంతో సేవిద్దాం5.

ఆ హిరణ్యగర్భుడే మొదటి మనిషి. అతణ్ణి పురుషుడనిన్నీ అంటారు6.

'భూతాలను తొలిగా సృజించే బ్రహ్మ మొదట పుట్టాడు7.'

అని శ్రుతిస్మృతులు చెపుతున్నై.

ఈ రీతిగా ఇద్దరు పురుషులు శ్రుతులలోనూ పురాణాలలోనూ మనకు కనబడతారు. భారతం మోక్షధర్మపర్వంలో యోగ సాంఖ్య వివరణంలో క్షరాక్షర విభాగమూ అక్షరునికి పురుషోత్తమత్వమూ 8 చెప్పింది. ఆ భారతమే గీతలలో మూవురు పురుషులున్నారని ఒక క్రొత్తతోవ తొక్కింది—

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ
క్షర స్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే
ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః
యో లోకత్రయ మావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః
యస్మాత్ క్షర మతీతోఽహ మక్షరా దపి చోత్తమః
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః 9

లోకంలో క్షరుడనీ అక్షరుడనీ ఈ ఇద్దరు పురుషులున్నారు. భూతాలన్నీ క్షరపురుషుడు. కూటస్థుడు అక్షర పురుషుడు.10 ఉత్తముడైన పురుషుడు వేరే. అతడు పరమాత్మ. ముల్లోకాల్లోనూ చొచ్చి వానిని భరిస్తున్నాడు. అతడు అవ్యయుడు, ఈశ్వరుడు. నేను క్షరునికంటె గొప్పవాణ్ణి కావడానా అక్షరుడి కంటె కూడా ఉత్తముణ్ణి కావడానా లోకంలోనూ వేదంలోనూ నాకు పురుషోత్తము 11 డనే ప్రశస్తి ఉంది.'

ఉత్తముడైన ఈ పురుషుడు లేక పురుషోత్తముడు అందరి కంటెనూ అధికుడు కాబట్టి అతడు సన్మాత్రం. పురాణభావంలోనే చెప్పుతుందాం—పరబ్రహ్మం అజం అక్షయం అవ్యయం ఏకరూపం—

'తదేవ సర్వ మేవైతత్
వ్యక్తావ్యక్త స్వరూపవత్.'

---

4 పరస్య బ్రహ్మణో రూపం పురుషః ప్రథమం ద్విజ
వ్యక్తావ్యక్తే తథైవాన్యే రూపే కాలస్తథా పరమ్. ౧౫.

5. హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే
భూతస్య జాతః పతిరేక ఆసీత్
స దాధార పృథివీం ద్యా ముతేమాం
కస్మై దేవాయ హవిషా విధేమ.

6. స వై శరీరీ ప్రథమ స్స వై పురుష ఉచ్యతే.

7. ఆదికర్తా స భూతానాం బ్రహ్మాగ్రే సమవర్తత.

8. 'ఉత్తమ శ్చాసౌ పురుషశ్చ పురుషోత్తమః' అని ఉత్తమ శబ్దానికి పరనిపాత—మూ. 'పురుషోత్తమ ఇత్యత్ర త్రితయసన్నిధానాభావా న్న నిర్ధారణవిభక్తిః కింతు సంబంధసామాన్యే షష్ఠీతి తయోః సమాసః అత ఏవ పూరణాదిః శేష ఇతి సూత్రే కిమయం హలా మాది రితి షష్ఠీసమాస ఇతి భాష్యే ఉక్తం. గుణవచనేన నిషేధ స్త్వనిత్య ఇతి తరప్ సూత్రే కైయటః. ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృత ఇత్యాది గీతావాక్యా ద్రీతి కర్మధారయ ఇతి లభ్యతే. రాజదంతాదిత్వా త్పరనిపాతః' (శబ్దేందు శేఖరే).

9. కూటస్థ పదానికి వాడుకలో లేని కొత్త అర్థం చెప్పి అక్షరుణ్ణి కిందిమెట్టుకు దింపి 'వేదంలో ఉంద'ని చెబుతూ వేదంలో లేని పురుషోత్తమతత్త్వం ఏ విష్ణువాదో గీతలలో ఇరికించాడు. ఛాందోగ్యంలోని 'ఉత్తమః పురుషః' పరమాత్మ కాదు. శరీరంకల ఆత్మ దేహంలోంచి లేచి పరంజ్యోతిగా ఐపోతే అతడుత్తముడైన పురుషుడవుతాడని దాని కర్థం. ఏ వేదంలోగాని ఏ శాఖలోగాని 'పురుషోత్తమ' పదం లేదు. వైష్ణవుల పురుషోత్తముడు ఔపనిషదం అయిన బ్రహ్మముకంటె గొప్ప అని చెప్పడానికి ప్రయత్నం. ఎనిమిదీ పన్నెండూ అధ్యాయాలలో పరమాత్మగా చెప్పబడ్డ అక్షరుణ్ణి ఇక్కడ ఎందుకు కిందికి తోసెయ్యడం ? ఇలా కిందికి తోసేయడానికి సంబంధించిన శ్లోకాలింకా కొన్ని ప్రక్షిప్తాలు. క్షరాక్షర సంక్రాంత శ్లోకసమూహం ఈ రకంలోదే. ఈ అంశం తీసేస్తే గీతల మూలమతానికి వ్యత్యయం కలుగదు, అంగహీనమూ కాదు. గీతలలో ఏ యితరమతానికీ ఇది ఆధారం కాదు. గీతలలో మరి ఎచ్చటా దీని కనురూపమతం లేదు. పైగా విరుద్ధమతాలే ఉన్నవి. ఈ పురుషోత్తమపదం బౌద్ధవాఙ్మయంలోని 'పురిసుత్తమో' 'సంపృతం' అని బ్రాహ్మధర్మావలంబులు మహేశనంద్రులు వ్రాశారు. కాని 'అక్షరాత్ పరతః పరః' అను శ్రుతే అక్షరుణ్ణి కిందిమెట్టుకు దింపింది. భారతంలోనే పరమాత్మకు పురుషోత్తమత్వం మోక్షధర్మపర్వంలో ఉంది. ఛాందోగ్యంలో 'ఉత్తమః పురుషః' అనేది పురుషోత్తముడే అని అద్వైతులంటారు - చూ - ఉత్తరాధికరణం, సు.

10. సగుణబ్రహ్మ.

11. ఈ ప్రకరణం యావత్తూ 'ఊర్ధ్వమూలం' అనే వేదలుగా సకారణమైన ప్రపంచాన్ని వర్ణించి క్షరాక్షరుల కతీతమైన తత్త్వం పురుషోత్తమరూపంగా నిర్గుణబ్రహ్మన్నే నిరూపిస్తూ అద్వైతాన్నే బోధించడం చేస్తూంది. అలా కాకపోతే క్షరాక్షరులకు పైవాడు పురుషోత్తముడని చెప్పి భగవానుడూ మనన్ను క్షరాక్షరాతీతుడు కాబట్టి పురుషోత్తముడని అనడం వ్యర్థమేను. ఇచట పురుషోత్తముడు వేరని మొదట చెప్పి, అతడీశ్వరుడు కాబట్టి అతని కంటె వేరైనవాడే బద్ధముక్త జీవులకంటె భిన్నుడని తెలిపించి, అధికారిక పురుషుడైన తాను క్షరాక్షరాతీతవల్లనే పురుషోత్తముడు కాని స్వతహాగా కాదని నిరూపితమయ్యే నిర్గుణరూపమే పురుషోత్తమ స్వరూపాన్ని తోపజేస్తుంది. కాబట్టే...'స సర్వవిద్భజతి మాం సర్వభావేన' అని 'సంవిన్మాత్రరూపమైన బ్రహ్మజ్ఞానంచే సర్వాత్మనా బ్రహ్మభావం చెప్పబడుతూందని ఉత్తర శ్లోకంలో అనడం చక్కగా ఉందని అద్వైతులంటారు.

అరవిందుల అభిప్రాయం *Essays on the Githas* లో చూచేది.

నవ్య మానవ వాదము

(Radical Humanisam)

శ్రీ యమ్. యన్. రాయ్

పదిఏనవ శతాబ్దంలో శాస్త్ర జిజ్ఞాస పునరుజ్జీవనమందుకొంది. తదనుయాయంగా సంభవించిన సత్ఫలితాలలో కెల్లా సుదీర్ఘ ప్రాభవం గలిగిన విషయం, మానవ సాధికృతను సమర్థించటానికై బయలుదేరిన "మానవ వాదం."

పదిఏనవ శతాబ్దంనాటినుంచీ కూడా, ప్రసిద్ధ కళాకారులు, వేదాంతులు, న్యాయవేత్తలు, (ఈ న్యాయవేత్తలలో ఎక్కువమంది చర్చి ప్రాభవంలోని, మతస్థులు, సన్యాసులూను!) మొదలైన మహా మేధావులందరూ కూడా, ఒక సత్యాన్ని, నిరంతర చారిత్రక సత్యాన్ని గుర్తిస్తూవచ్చారు. "మానవుడే, స్వజీవితసంగ్రామాన్ని విజయవంతంగా కొనసాగించుకోగలందుకై, తన జ్ఞానదాహంలో, సంఘాన్ని సృష్టించుకొన్నాడు. అందుచేత, ఐహికంగాగాని ఆముష్మికంగాగాని మానవుడు సృష్టించుకొన్న దేదైనా, మానవజీవిత సమస్యలకు పరిష్కార ప్రయోజనం గలదైయే ఉండాలి" అన్న మహత్తర సత్యాన్ని గుర్తించారు.

మానవ సమస్యలనుంచి దూరగులమై పారిపోవటంవల్ల దేన్నీ పరిష్కరించలేము. ఈ ప్రపంచం దుఃఖభూయిష్టం. మానవుడు మారబోని మూర్ఖుడు. అందుచేత సత్పురుషులైన వారు సర్వసంగ పరిత్యాగంచేసి, దివ్య ఏకాంతంలో మునివృత్తిగొని జీవితాలు సఫలంచేసికో వలసిందే—అని చెప్పతే కాదు.

ఈ నూతన వేదాంతం మానవునికూడా ప్రకృతిలో భాగస్థమైన ప్రకృతిధర్మంక్రింద పరిగణించింది. నాగరికత పుట్టిన నాటినుంచి ఈనాటిదాకా వికాసమందుకొంటూన్న ప్రకృతి విజ్ఞానం అంతా మానవుని సమస్యలను అవగాహన చేసుకొనేందుకే ఉపయోగించుకోవాలని ఉద్ఘాటించింది. వేదాంతానికీ శాస్త్రవిజ్ఞానానికీ ఒక సన్నిహిత సంబంధాన్ని ఏర్పాటు చేసింది. వివిధ విజ్ఞానశాఖలలో ప్రకృతి పరిశోధనలలో, సంలబ్ధమైన విజ్ఞానాన్నంతా జీర్ణం చేసుకొని సక్రమబద్ధం చేసుకొన్ననాడే 'వేదాంతం' వేదాంతమన్న పేరుకు తగిఉంటుంది.

సంకల్పగతం, సృష్టిగతం—ఆముష్మికం, ఐహికం—ఆదర్శం, సాంఘికం—గా ఉంటూన్న మానవ చైతన్యశాఖా ద్వయాన్ని రెంటినీ సమన్వయ పరుచుకోవటమే, నేటి సంస్కృతికి, నేటి నాగరికతకు ప్రాతిపదికమైంది. ఆదిలో ఈ నాగరికతా, సంస్కృతీ కూడా, మానవ మాత్రునికి అపారమైన ప్రాముఖ్యాన్నిచ్చి, సర్వ మానవ సమస్యలను, మానవ విమోచన దృష్ట్యా ఆలోచించటంవల్ల, మానవ వాద ప్రోద్ధితాలుగానే ఉంటూ వచ్చాయి.

జీవితంలోని వివిధ కామనలను విమోహాలను ఎంతెంతవరకు మానవుడు జయించ గలుగుతాడో అంతంత మేరకు అతను ఆత్మ విముక్తుడుగానే ఔతాడు. మానవ వాద సారాంశమంతా యిదే. కేవలం విముక్తుడను కావాలని కోరుకోవటమే కాదు. మానవుడు, కేవలం ఊహా ప్రపంచంలో కాక యథార్థ జీవితంలోకూడా విముక్తుడు కాగల శక్తి సామర్థ్యాలు మానవున ఉన్నాయి. ఈ వేదాంతాన్ని "మానవ వాదం" అన్నారు. కారణం, ఈరీత్యా మానవునిదే అపార ప్రాముఖ్యం—అతడే ఈ ప్రపంచానికి, అతని సృష్టి సర్వస్వానికి, కేంద్రం! ఈ ప్రపంచం అతని సృష్టే కాబట్టి, అతనికి కావలసినవిధాన దాన్ని అతనే పునర్నిర్మించుకోగలడు. నవీన విజ్ఞానానికీ సంస్కృతికీ, ఈ మానవవాదం ఇచ్చిన దోహదం మరే వేదాంతమూ ఇయ్యలేదు.

అయినా, నేటి ప్రపంచంమాత్రం, మళ్లీ రోమక సామ్రాజ్యం చితికిపోయిననాటి పరిస్థితిపైకే కదులుతూ, పతనమయి పోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనబడుతూంది. అసలు నాగరికత సమూలంగా నాశనమై పోగలదని నష్టజాతకం గుణిస్తున్నారు కొందరు వేదాంతులు. పరిస్థితి మహానైరాశ్యజనకంగా ఉంది.

మానవతా సాంప్రదాయాలు మరుగు పడిపోవటమే ఈ శైథిల్యానికంతకూ కారణం. ఏనాడు మానవతా సాంప్రదాయాల నుంచి వేరుపడి పోయిందో—'సంఘ'కన్నా మానవుని హీనునిగా చేసేసిందో; వాస్తవికమైన మానవవిజ్ఞానాన్ని, మానవుని బుద్ధినీ, 'సంఘ ఆత్మ' అన్న ఊహా దేవతను సృష్టించి దానికి బలిచేయ ప్రారంభించిందో; ఏనాడు జాతిలోని విడివ్యక్తుల సంకలిత సమూహంకన్నా "జాతి" ఎక్కువ అని తీర్మానించిందో, యథార్థమైన మానవ వ్యక్తులను వదలి, అగమ్యగోచరమైన 'సంఘ' భావాన్ని సృష్టించి, వ్యక్తులకన్నా పైస్థాయిలో నిలిపిందో—ఆనాటినుంచే నేటి నాగరికత అధోముఖంగా వాలు బట్టి జారిపోతూవచ్చింది. ఈ తప్పుడు భావాల ఫలితంగా అనేక విధాల రాజకీయ మతాలు బయలుదేరాయి. అవి మానవతా సాంప్రదాయాలకు ఎదురునడవటమే కాకుండా, వ్యక్తి విమాత్రపు విలువనూ ఇయ్యటానికి నిరాకరించాయి. తన ప్రాభవానికంతకూ మూలకందమైన మానుషానికే విద్రోహం తలపెట్టటంవల్లనే నవీన నాగరికతకు వినాశకాలం దాపురించింది.

ప్రపంచం మారుమూలల వేదాంతులు తత్వవిదులూ, విజ్ఞులూ అయినవారంతా ఈ పాఠాన్ని గ్రహించి, మానవవాద పునరుద్ధారణ అవసరమని భావిస్తున్నారు. జాతులు, దేశాలు, రాజ్యాలు, సామ్రాజ్యాలు, సంఘం, వర్గం —ఇవి నవీన రాజకీయాలకు ఆరాధ్య దేవతలై కూర్చున్నాయి. మానవుడు విస్మరింపబడ్డాడు. సంఘ భావుకతలోనూ, సంఘయంత్రాంగంలోనూ,

మానవుడు కనబడకుండా రూపుమాసిపోయాడు. కాని, వ్యక్తుల కన్న ఉత్కృష్టస్థానంలో స్థాపింపబడిన ఈ సంస్థలన్నీ కూడా, మానవ స్వాతంత్ర్యంకోసం జరుపుకొన్న సంగ్రామంలో, తనకు సేవకమాత్రాలుగా ఉండగలందులకు మానవుడు సృష్టించుకొన్న సంస్థలే. మానవుడు జాతికోసం తన్ను త్యాగం చేసుకోవాలి; ఉత్పత్తిశక్తులకు నిస్సహాయుడై బలిఅయిపోవాలి.—సంఘం స్వతంత్రంగా ఉండగలందుకు మానవుడు తన స్వాతంత్ర్యాన్ని వదులుకోవాలి. ఇంతటి దుఃస్థితికి మానవుడు హీనపరచబడ్డప్పుడు, మానవుడు సహజంగానే తన ఆత్మవిశ్వాసం కోల్పోతాడు.

ఈ ప్రకృతి భౌతికవాతావరణమధ్యంలో సృష్టికి తలమానికంగా, "సృష్టి రాడ్యేవ ధాతుః" అన్నట్లుగా మానవుడు నిలుస్తాడు. ప్రకృతిలో సృజనాశక్తి అంటూ ఏదన్నా ఉంటే అది మానవునిలోనే ఉంది. మానవుని ద్వారానే ప్రకృతిలో ఆ శక్తి వినియమనానికి రాగలుగుతుంది. మానవుడు దుష్టుడు, నీతిరహితుడు, అజ్ఞాని, అందుచేత శాసనపడతాడన్న ఎక్కడా ఏ ఆస్కారమూ లేదు. అంటూ చాలామంది వాదిస్తారు. కాని మానవునిగూర్చి, మనకు తెలిసినంతమటుకూ చూసుకొన్నా మానవునికి ముఖ్యంగా "బుద్ధి" అనేది ఉందని నిర్ధారించుకోటం సులభమేకదా. మానవుని ప్రతి ఒక్క కర్మా ఎంత అసంగతంగా అప్పటికి కనుపడ్డా సుదీర్ఘంగా అన్వయించుకొని చూస్తే తర్కసహమే అవుతుంది. తన పరిసరాలు మానవునిలో కల్పించే జ్ఞానసంచలనమే—నీతిగా రూపొందుతుంది. 'బుద్ధి' అనేది మానవునిలో ఉండుట వల్ల కల్గిన ఫలితమే అది. వస్తుతః మానవుడు బుద్ధియుతుడు. తత్కారణంగా నీతివంతుడు. ఇదే మానవుని జీవాంశమైతే, ఇది మళ్ళీ మానవునికి జ్ఞప్తికి తెస్తే చాలు. మళ్ళీ ఆత్మవిశ్వాసం కోలుకొని, తనకు జరిగిన హానినుంచి తేరుకొని వృద్ధి పొందగలుగుతాడు. భూతకాలంలో జరిగిన దోషాలను గుర్తించి, నేటిప్రపంచ అస్తవ్యస్తాన్నంతా సరిచేసుకొని, పూర్వం తాను సాధించిన మహత్తర విజయాలకన్నా కూడా ప్రశస్తతరమైన మహాకార్యాలను సాధించేందుకు మానవుడు పురోగమించగలుగుతాడు.

ఒకప్పుడు నైతికసమస్యలను వ్యక్తిగత సమస్యలనుగా పాటించేవారు, దానిస్థానే నేడు సంఘనీతి మనను ఎదుర్కొంటూంది. "నైతిక శక్తి, అంతరాత్మప్రేరితమే" అనేటట్టయితే ఒకే పరిస్థితిలోనున్న, ఇద్దరు వ్యక్తులు ఎల్లా ప్రవర్తిస్తారో మనం చెప్పలేము. కారణం అంతరాత్మ ప్రేరణంగాని, ఇంద్రియజ్ఞానంగాని ఎల్లా పనిచేస్తుందో, మనకు తెలియదు. అంటే ఒక సర్వసాధారణప్రమాణం అనేది మనకు అందదు. అందుచేత, సేంద్రియవ్యాపారమూలకమైన నైతికత్వానికి, ప్రామాణికత ఏర్పడదు. ఇతర బాహ్య ప్రమాణాలు లేనివాడు నైతిక విలువల నన్నిటినీ స్వాప్నిక ప్రపంచానికి దొర్లించవలసిందే.

తర్కసహంగా నిలబడగల ఆనవాయితీ అంటూ ఒకటుండాలి. మానవుడు, జనుశ్శాస్త్రము, శారీరిక మనశ్శాస్త్రిలూ ఇన్నిటి విజ్ఞానమూ కూడా, మానవుడు 'ఉపపన్న జీవి" (*Rational Being*) అని ముక్తకంఠంతో ఉద్ఘోషిస్తున్నాయి. అందుచేత, నీతిని మానవునిలో వస్తుతః ఉన్న ఉపపత్తికి సంబంధీకం చేయగలిగినట్లయితే కర్మలకు గుణ విశేషాలను సాధించుకోగలుగుతాము. ఈ విధంగా సార్వత్రికమైన నీతి విలువలను ప్రమాణాలను మనం ఏర్పరుచుకోవచ్చును. "మంచి" ని సోపపత్తికంగా సంభావించుకో గలిగినప్పుడే, మంచి తనానికి, సార్వత్రికమైన కొలమానం అంటూ ఏర్పడుతుంది. ఈనాడు మన నెక్కువగా అలయిస్తున్న ఉజ్జ్వలసమస్య నైతిక సమస్య—ముఖ్యంగా "సాంఘిక నీతి" విషయిక సమస్య! మానవత్వ 'సారాంశ' మేమిటో, తెలుసుకో గలిగితే, మానవుడు వస్తుతః ఉపపన్నజీవి అని కనుక్కోగలిగితే, ఈ సమస్యకు పరిష్కారం కుదురుతుంది. ఏకప్రాణి కోటికి చెందినవారవటం వల్ల, మానవులంతా ఒకేవిధంగా నిర్మింపబడి ఉన్నారు. కాబట్టి ఒక కనిష్ఠ ప్రమాణ మాత్రంగానైనా మానవప్రవృత్తికి విజ్ఞానం భూమికగా అమర్చగల్గినవాడు, ఒకే పరిస్థితిలో ఉన్న మానవులందరూ దాదాపు ఒకేమాదిరిగా ప్రవర్తించే అవకాశం చాలా ఉంది. ఇదే, ప్రజాజీవనంలోనూ, రాజకీయాలలోనూ, "నీతి" ని ప్రవేశపెట్టాలన్న అతి వాంఛనీయ ప్రకామనలకున్న ఆశారేఖ.

లౌకిక, సోపపత్తిక 'నైతిక చరితం,' సాధ్యమని చూపించుతున్న కారణంచేత, నేటి ముఖ్యావసరాన్ని ఎదుర్కోగలవని నవ్యమానవ వాదం అభియమిస్తోంది. ఈ సాధ్యస్థితిని సాధించుకోవటంలో మానవ జీవితానికి ఒక నూతన దృక్పథం ఉత్పన్నమవుతుంది. మానవ ఉత్కృష్టత, వ్యక్తిత్వము, సార్వాధికృతి, సృజనాశక్తి, ఆదికాలంనుంచి గౌరవనుందు కొంటూ వస్తున్న ఈ భావాలన్నీ అర్థవంతమై భాసిస్తాయి.

ఈ గుణవిశేషాలన్నీ కలిగివుండేందుకు, తన్ను మించిన ఒక మహాధిపత్యానికి మానవుడు దాసానుదాసుడై పోవలసిన అగత్యమేమీ లేదు. స్వతహాగా మానవుడు "మంచి" గా ఉండలేడన్న భావము కల్గినవాడు మానవుడు అసహాయుడని భావించుకొంటూ నిస్పృహుడైపోతాడు. ఆత్మస్వాతంత్ర్యం కలిగితే గాని సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యాలు చేకూరటానికి ప్రాతిపదిక ఉండదు. ఈ "విముక్తి" సందేశాన్ని చాటంచేదే నవ్యమానవ వాదము. మానవ జీవితం స్వయం భరితమూ, స్వయంసమృద్ధమూ, అని ఈ వాదం చెపుతుంది. ఈ ఆత్మవిజ్ఞానంతో, తన్ను తాను తెలిసికోవటంతో, మానవునిలో ఆత్మవిశ్వాసం ప్రబలి నేటి నాగరికత యొక్క నైతికపతనాన్ని తప్పించుకొని నైతిక సమస్యను పరిష్కరించుకోనేందుకు ఆస్కారం కలుగుతుంది.

వ్యక్తిలో కార్యకారణ సంబంధమైన నైతికజ్ఞానాన్ని బుద్ధిమంతతనము అంటాం. వ్యక్తులు బుద్ధి గలిగి ప్రవర్తించటం సంఘం నీతిమంతంగా ఉండటానికి పునాది. ఈ ప్రవర్తన బలవంతంవల్ల రావలసినదిగాదు. స్వతహాగా కలిగేది. 'బుద్ధి' వర్తనులైన వ్యక్తుల మధ్య సాంఘిక సంబంధాలు నీతియుతంగా ఉండి, తత్ఫలితంగా సామరస్యం చేకూర్చేవిగా ఉంటవి. అప్పుడు రాజకీయాలు కేవలం అధికారదాహపూరితాలు కాక, స్వతంత్ర వ్యక్తుల సభ్యజీవన కర్మకాండ యావత్తుకూ సహకారక్షేత్రాలవుతాయి.

నవ్యమానవవాదం రాజకీయాలనుంచి విరమించుకోమని బోధించదు! ఒక నూతన ఆదరణ విధానం అవలంబించమనిమాత్రం

బోధిస్తుంది. మానవుని చెప్పుకొంటూన్న ఆదర్శాలకూ, నమ్మకాలకూ, చేసే చేతలకూ ఏమాత్రం పొందిక లేకపోవటమే నేటి ప్రపంచ దుస్థితికి మూలకారణం. మహా అయితే క్రియాకలాపం అంతా ఉద్రేకాలు తెచ్చిన స్థాయిలో మాత్రం జరుగుతూ ఉండవచ్చును. కాని సద్యః ఫలితాల నాశించి మాత్రమే ఈ పని జరుగుతోంది. ప్రపంచం పాడైపోయింది. ఒక విప్లవం వచ్చితీరాలి. సంఘాన్ని పునర్నిర్మించుకోవాలి. కాని ఎల్లా? ఒక కొత్త పార్టీ స్థాపించు, జనాన్ని దాని అనుసరించి దానిలో కలవమను. ఆ పార్టీ అధికారంలోకి వచ్చేటప్పటికి ఒక విప్లవం వస్తుంది. యథార్థ రాజకీయాల ఈ సకామ ప్రణాళికలో ఒక్క లోటు ఉంది. ఏ విధానమైనా ఆచరించవలసినది మనుష్యులే అని ఈ ప్రణాళిక విస్మరిస్తోంది. ప్రపంచం చెడిపోయింది కాబట్టి మనుష్యులూ చెడిపోయారు అంటారు. సాంఘికవిప్లవం వస్తే మంచికి అవకాశమున్న వాతావరణం వస్తుందంటారు. ఇల్లాగే అయేటట్లయితే ఎంత విప్లవవాద పక్షమైనా అందులో ఉండే మనుష్యులు చెడ్డవాళ్ళేకదా! అథవా మంచివాళ్ళు కారు అల్లాంటప్పుడు మంచివాళ్ళు కాని వాళ్ళతో—(మరి విప్లవం సంభవం అయేదాకా 'మంచి'కి ఆస్కారం లేదుకదా) "మంచి"కి దోహదమిచ్చే వాతావరణాన్ని సృష్టించుకోటం సాధ్యమా? ఇది ఏమాత్రం యుక్తియుతంగా కనబడదే! చెడ్డవాళ్ళ కృషివల్ల మంచి సంఘం సృష్టి కాబోదు అని విదితమే. ఇంక మంచివాళ్ళు లేనిలోటు గొప్పవాళ్ళున్నంత మాత్రాన తీరదు. ఇది చరిత్ర నేర్పిన పాఠము.

సంఘం సంస్కరించదలచుకొన్నవానికి ముందు అధికారం (*Power*) ఉండాలంటారు. ఏ రాజ్యాంగపద్ధతైనా ఒకపక్షం అధికారంలో కొన్ని సంవత్సరాలు మాత్రమే ఉండగలదు. ఆ పార్టీ తన ప్రణాళిక నెరవేర్చుకొనేందుకు ఆ కొద్ది కాలం ఎల్లాగూ చాలదు. అప్పుడా పక్షం తన కింకో అవకాశం ఇమ్మంటూ తను చెయ్యగల పనులు తన ఆదర్శాలు అన్నీ మళ్ళీ ఏకరువు పెట్టి ప్రజలను ఆకర్షింప చూస్తుంది. అల్లా ఒక ఎలక్షనుకు తర్వాత ఒక ఎలక్షనుకు నిరంతరం మునుపటికన్నా పెద్ద అబద్ధాలు ఎప్పటికప్పుడు చెప్పుకొంటూ పోవాలి.

ఇక, తీవ్రవిప్లవంద్వారా పైనుంచే అధికారాన్ని స్వహస్తగతం చేసుకొని మూలవిషయకమైన మార్పులను పైనుంచే సంఘం మీద రుద్దుకొంటూ వచ్చే మార్గాంతరమొకటుంది. కాని అదైనా ఇంతకన్నా సత్ఫలితాల నియ్యలేదు. కాబట్టి కొత్తమార్గం ఒకటి కావాలి. నవ్యమానవవాదం ఈ కొత్త పంథా సూచిస్తుంది. అది సుదీర్ఘమార్గంగా కనబడవచ్చునుగాని నిజానికి అది అంత దీర్ఘం కాదు. లేక ఒకవేళ దీర్ఘమే అయినా అంతకన్నా గత్యంతరమూ లేదు. అటు అధికార దాహంతోటి జరుగుతూన్న ఉన్మత్త కలాపంలో అన్నా కలిసిపోవాలి. లేదా కొత్తదారులు వేయటం ప్రారంభించి ఫలితాలను ముందు తరాలవారైనా అనుభవించేందుకు పాటుపడాలి. కాని ఇన్నిఏళ్ళబట్టి నిరంతరంగా సాగివస్తూన్న దాంట్లో పాల్గొని ఇక లాభం లేదని భావించినవారు ఇక సహజంగానే ఈ కొత్త మార్గం అవలంబిస్తారు.

రాజకీయవేత్తలు సాంఘిక ప్రవక్తలూ కూడా, మానవుడిని మూకగా జమకట్టి, కేవలం లోభమద మాత్సర్యాది ఉద్రేకపూరితమైన నినాదాలను మాత్రమే అందుకొని విజృంభించగల రాక్షస స్వరూపాన్ని తయారుచేశారు. రాజకీయాధికార వాంఛాయుతంత్రాలను కొనసాగించుకొనేందుకు మానవుని అడవిమృగంకన్నా ఎద్దు మొద్దు స్వరూపంగా చేసి నీచపరిచారు. అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకైనా వోట్లు కావాలి. ఆ వోట్లు తెచ్చుకొనేందుకు మానవునిలో "బుద్ధి"ని ప్రేరేపించటానికి బదులు "ఉద్రేకాలను" "ద్వేషాలను" పురిగొల్పి వోట్లు తెచ్చుకోటం తేలికయింది. జనం ఎంత వెనకబడిఉంటే, అంత ఎక్కువగా ఈ ఉద్రేకాలను ద్వేషాలను రెచ్చగొట్టి వోట్లు తెచ్చుకోవచ్చు. అందుచేత నేటి ప్రజాస్వామ్య రాజకీయాలకు, రాజకీయంగా ఎంతటి అజ్ఞానంలో ప్రజనట్టే పెట్టి ఉంచితే అంత లాభమని తేలి, ఆ ఫలితమే సంభవించింది. దీనికి తిరుగుడల్లా, ప్రజాబాహుళ్యాన్ని విద్యావంతులుగా చేయటమే. అప్పుడు మూకలుగా జనం లెఖ్ఖకు వచ్చే పద్ధతి మొదలంట నశిస్తుంది. నినాద డంబాచారాల పార్టీ పద్ధతులు నశిస్తాయి. ప్రజాజీవితంలో "నైతిక వర్తనం" ప్రవేశిస్తుంది.

ఒక్కసారి ఆరంభం అంటూ జరిగితే ఈ ఉద్యమం వృద్ధి పొంది తీరుతుంది. ఇది తప్ప వేరు మార్గం ఉండదు. అధికారవాంఛా రాజకీయాల కశ్మలంలో మునిగిపోకుండా ప్రజలతో సంచరిస్తూ, నిత్యం వారితో ఉంటూ, విషయాలోచన చేస్తూ, స్వయం నిర్ణయ శక్తి వారిలో కలిగేందుకు దోహదం చేస్తూ, వాళ్ళ విజ్ఞాన సాంస్కృతిక ప్రమాణాలను వృద్ధిచేసేందుకు, ప్రతి ఒక్కరూ కృషి చేయవచ్చును. అంటే ప్రజలందరినీ బళ్ళలోకి తోలమని కాదు. సామాన్య పాఠశాలలు ప్రభుత్వమో, లేక ప్రభుత్వ సహాయాన్నో ఇతరులో స్థాపిస్తారు. అక్కడి క్లాసులకు లోనయిన ప్రవర్తన అవి నేర్పుతారు. కాని ప్రజాస్వామ్యానికి పునాది కాగల విద్య—మానవునికి తన సహజశక్తిని, సృజనాశక్తిని జ్ఞప్తికి తెచ్చి అతన్ని పునరుజ్జీవితుని చెయ్యగల విద్య, స్కూళ్ళలో మాస్టర్లు కాక ఇతర గురువులు గరపవలసిన విద్య. అది ఏదో ఒక పద్ధతి మాత్రానికి పరిమితమైన శిక్షణ విద్య కాదు. ప్రజల నిత్యజీవిత చర్యలలో, వాళ్ళతో కలిసి జీవిస్తూ వాళ్ళ జీవితకృషిలో పాల్గొంటూ నేర్పవలసిన విద్య. తమతో కలిసి పాల్గొంటూ బోధ ఆచరణలను సమన్వయపరుచుకొంటూ తమకు నేర్పుతూ మంత్రిత్వ నాయకత్వాది అధికారాలు వాంఛించని గురువులంటేనే ప్రజకు భక్తిప్రపత్తులుంటాయి. ఇది ఒకటే మార్గము. సరిగ్గా ఫలితాలియ్యగల విధానం. ఈమార్గం ప్రతివారూ అనుసరించవచ్చును. అన్ని జీవితరంగాలలోనూ నిత్యం బహుళ సంఖ్యాకులతో పరిచయంలోకి వస్తాం. నిరాడంబరంగా ఈ "మానవ" బోధను ఎవరి గమనికలోకీ రానక్కరలేనంత సూక్ష్మంగానే ప్రారంభించవచ్చును. దాని ప్రభావము మాత్రం ఎప్పటికప్పుడు పొంగుతూ, అంతకంతకూ ప్రజలపై విరివిగా ప్రసారితమౌతూ వస్తుంది. వాళ్ళు కూడా "నవ్యమానవ వాదులు"గా మారి ఈ కృషి కొనసాగిస్తే, ప్రజలలో సరియైన ప్రజాస్వామ్యభావాలు విస్తరించవచ్చును. ఇంతవరకూ అవలంబింపబడి ప్రపంచానికి ఈషణ్మాత్రం మేలుచేయలేకుండా ఉన్న ఇతర ఉద్యమాల వేటికన్నా కూడా నవ్యమానవవాదం శీఘ్రఫలితాలను సాధించగల్గుతుంది. రాజకీయ చాణక్యులు, రాజకీయ మహాపురుషులూ జిత్తోస్త్రి అన్నచోట 'మానవవాద మార్గము' సత్పురుష గ్రథితమై విజయం సాధించి తీరుతుంది. అప్పుడు కలిగే ఫలితాలు ఎల్లాటివయినా సత్ఫలితాలు మాత్రమే అవుతాయి.

లీలావతి



తిమ్మావజ్ఝల కోదండరామయ్య

శాస్త్రము లోకుల కక్షి. అది యగోచరార్థ విజ్ఞానమును గల యించి సందియములఁ గొలఁచును. అది యలవడనివాఁడు కన్నులుండియు లేనివాఁడు. చిన్నయసూరి.

> పలుసందియములఁ దొలఁచును
> వెలయించు నగోచరార్థ విజ్ఞానము లో
> కుల కక్షి శాస్త్ర, మయ్యది
> యలవడ దెవ్వనికి వాఁడె యంధుఁడు జగతిన్.

అని శాస్త్రప్రాశస్త్యము నుగ్గడించినాఁడు. తర్కవ్యాకరణాది శాస్త్ర నిచయమున బహుప్రయోజక మగుట గణితశాస్త్రము శాస్త్రములలోఁ బ్రథమగణ్యమై వెలయుచున్నది. ఈ విషయము నిరుపమ మేలుకాంచినవి మొదలు గణితముతో నవసరము లేనివాఁ డుండుట యరిది. మానవుఁడు తోడఁగు ప్రతికార్యమునకును గణితము ప్రయోజనకారి. గణిత శాస్త్రముయొక్క బహుప్రయోజకతను మహావీరాచార్యుఁడు తన గణిత సారసంగ్రహమున నిట్లు చెప్పినాఁడు.

> 'లౌకికే వైదికే వాపి తథా సామాయికేఽపి యః
> వ్యాపారస్తత్ర సర్వత్ర సంఖ్యాన ముపయుజ్యతే
> కామతంత్రేఽర్థశాస్త్రే చ గాంధర్వే నాటకేఽపి వా
> సూపశాస్త్రే తథా వైద్యే వాస్తు విద్యాదివస్తుషు
> ఛందోఽలంకార కావ్యేషు తర్కవ్యాకరణాదిషు
> కలాగుణేషు సర్వేషు ప్రస్తుతం గణితం పరం
> సూర్యాది గ్రహచారేషు గ్రహణే గ్రహసంయుతౌ
> త్రిప్రశ్నే చంద్రవృత్తౌ చ సర్వత్రాంగీకృతం హి తత్
> ద్వీపసాగరశైలానాం సంఖ్యావ్యాస పరిక్షిపః
> భవనవ్యంతరజ్యోతి ర్లోకకల్పాధివాసినామ్
> నారకాణాం చ సర్వేషాం శ్రేణీ బంధేంద్ర కోత్కరాః
> ప్రకీర్ణకప్రమాణాద్యా బుధ్యంతే గణితేన తే
> ప్రాణినాం తత్ర సంస్థాన మాయు రష్ట గుణాదయః
> యాత్రాద్యా స్సంహితాద్యాశ్చ సర్వే తే గణితాశ్రయాః
> బహుభి ర్విప్రలాపైః కిం త్రైలోక్యే సచరాచరే
> యత్కించి ద్వస్తు తత్సర్వం గణితేన వినా నహి
>
> —గణితసంగ్రహము.

గణితశాస్త్ర ప్రశస్తికి సంబంధించిన యీ శ్లోకార్థమునే పావులూరి మల్లన యొక్క పద్యములో నతిసంగ్రహముగా దెలిపినాడు—చూడుడు.

> అర్కాదిగ్రహసంచార గ్రహణకాలాన్వేషణోపాయమున్
> దర్కవ్యాకరణాగమాది బహుశాస్త్రప్రోక్త నానార్థసం
> పర్కాదివ్యవహారముల్ భువనకోశద్వీపవిస్తారముల్
> దర్కింపన్ గణితప్రవృత్తి వలెగాం దర్కింప నింగించునే
>
> —పావులూరి గణితము.

జ్యోతిషము వేదమునకు లోచనము. అట్టి జ్యోతిషమునకు గణితశాస్త్రము మూలము. జ్యోతిషమునకంగమయి నేఁ భాగలీలా వ్యము గణితశాస్త్రమును చేర్చుచుండె ననుట సత్యదూరము కాదు. చూడుడు—

> " వేద ముఖిలక్రియా ప్రతిపాదకంబు
> జ్యోతిషము వేదమునకు లోచనము సందు
> గణితభాగము తారకల్ గాగ వలయు
> నిది యవశ్యంబు దగువ మహీసురులకు"
>
> —లీలావతి

> " వేదమునకుఁ జక్షు వన్న జ్యోతిష మంద్రు
> దాని కాద్యముగుచుఁ దనరు నిదియె
> గాన గణిత మఖిలకారణం బనుటకు
> సంశయంబు లేదు జగతియందు"
>
> —ఆంధ్ర లీలావతి

గణితశాస్త్రాధ్యయనము జైనపండితులకు నొక పవిత్ర కార్యము! మోక్షప్రాప్తికి సాధనభూతములయిన నాలుగు 'అనుయోగము'లలో గణితశాస్త్రాధ్యయనము ప్రధానమయినదని వారి విశ్వాసము!

మహావీరాచార్యుఁడు గణితశాస్త్రము నొక మహోదధిగా సందర్శించినాడు. వివిధగణితములును నామహోదధి కంగములుగనే యతని కనులకు బ్రతిభాసించినవి. అందలి సంఖ్యానమణిగణముల నుద్ధరించుట కజునకును సాధ్యముగానిపని యని యాతి వను భవపూర్వకముగా దెలిపినాడు చూడుడు.

> "భాసురసంజ్ఞ ప్రపంచాది వేదిక
> సకలార్థ పరికర్మ జలసమృద్ధి
> భిన్నాధికార గంభీరాంతరాళంబు
> గాఢప్రకీర్ణక గ్రాహవితతి
> త్రైరాశికోర్మి సంతానంబు మిశ్రిత
> సూత్రమణి ప్రభాశోభితంబు

వర్తితక్షేత్ర విస్తీర్ణ ప్రభావంబు
లాలిత ఖాతపాతాళతలము
కరణ సంశ్రిత ఛాయాధికార జాల
గణక కవి గణ కలకల ఘనరవంబు
గణితవారిధి సంఖ్యాన మణిగణంబు
లుద్ధరింపంగ నజునకు నోపనగు నె."

—పావులూరి గణితము.

గణితశాస్త్రమున భారతీయవిజ్ఞాన మతిప్రాచీనము, అపారమును. గణితవ్యవహారమున కంతకును బీజభూతమయిన యంకసంజ్ఞ భారతీయోపజ్ఞము! దశాంకపద్ధతి భారతీయసృష్టి. సంఖ్యానిర్దేశమున నంకెకు నిజమూల్యముతోబాటు స్థానికమూల్యముగూడ నుండునని తొలుత కనుగొనిన కీర్తి భారతీయులది. అంకహీనస్థానమును శూన్యముచే నిర్దేశించు విధానము భారతీయ ప్రతిభాజన్యము. ఋణసంఖ్యల కల్పనమును, రెండు ఋణరాసుల గుణితలబ్ధము ధనరాశి యనుసిద్ధాంతమును స్థాపించినవారు భారతీయులు. ధనఋణసంజ్ఞల గల్పించి, యా రెంటికి దారతమ్యము గలదని నిరూపించిన గౌరవము భారతీయులకే దక్కవలసి యున్నది. ఇక బీజగణితము కేవలము భారతీయసృష్టి. బీజగణితమున భారతీయులు గ్రీకుశాస్త్రవేత్తలకంటె ముందంజవేసి యా శాస్త్రమున నొక యున్నతస్థానము నందియుండిరని పలువురు పరిశోధకుల యభిప్రాయము.

ప్రాచీనకాలమున నింత మహోన్నతముగా నభివృద్ధి గాంచి ప్రపంచ గణితశాస్త్ర చరిత్రమున నొక ప్రధానస్థానము నాక్రమించుచున్న భారతీయ గణితశాస్త్రము తరువాతి కాలమున నంతగా నభివృద్ధి గాంచలేదు. గ్రీకుదేశమునందువలె భారతదేశమున గణితశాస్త్ర మభివృద్ధినొందకపోవుటకు ప్రత్యేకములయిన కొన్ని కారణములు కలవు. పూర్వకాలమున శాస్త్రాధ్యయనాధికారము ఎక్కువ బ్రాహ్మణవర్గమునకే యుండుటచేత దక్కిన వర్ణములవారు శాస్త్రముల విషయమున నంత శ్రద్ధ చూపరయిరి. గ్రీకుదేశమున వలె గాక గణితము నేర్చు నధికారము ప్రతి సామాన్య మానవునకు నుండెను. భారతీయులు సాధారణముగా దమ శాస్త్రగ్రంథములను ఛందోబద్ధము గావించుటయు నొక ప్రధాన కారణము. పండితులును గణకులు గణితసూత్రముల జ్ఞాపకముంచుకొనుటకు నీ ఛందోబద్ధములగు శాస్త్రగ్రంథములు తోడ్పడుచుండినను నివి సామాన్య మానవున కర్థము కాకపోవుచుండుటవలన వారి కందుబాటులో లేకుండెను. అందుచే సహజముగనే యీ శాస్త్ర మంతరితప్రాయము కావలసివచ్చెను. గ్రీకుదేశములో నట్లు గాక గణితశాస్త్ర సంబంధములగు సూత్రము లన్నియు సామాన్య మానవునకును నందుబాటులో నుండుటచే గణితశాస్త్రాధ్యయనమున నేమాత్ర మాసక్తి కలవాడును నందు ప్రవేశము మాత్రమే గాక ప్రావీణ్యమును గూడ సంపాదించుట కక్కడ అవకాశముండెను. గ్రీకుదేశీయ గణకులు గణితమును గణితముకొఱ కయియే నేర్వగా భారతీయులు గణితమును జ్యోతిషము నేర్చుట కొక యుపకరణముగా మాత్రమే తలచి నేర్చుటయు నిందుల కొక ప్రబల కారణము. ఇది గాక గ్రీకుశాస్త్రజ్ఞులు తమ నిరంతర పరిశోధన ఫలితముగా జేకూడిన కొన్ని సిద్ధాంతములను, వాని యుపపత్తులను గ్రంథస్థములు గావింపగా భారతీయులు వానిని సూత్రమాత్రబద్ధములు గావించి తమ పరిశోధన విధానములను దరువాతి తరములవారికి దెలుపకుండుటయు నొక కారణమే! ఇట్టి కారణములచే భారతదేశమున గణితశాస్త్రము గ్రీకుదేశమునందువలె నంత యభివృద్ధి గాంచకుండె నని తలపవలసియున్నది. కాని యార్యభటుడు, వరాహమిహిరుడు, బ్రహ్మగుప్తుడు, శ్రీధరుడు, మహావీరాచార్యుడు, భాస్కరాచార్యుడు మొదలగు భారతీయ గణితశాస్త్రవేత్తల మహత్తరకృషి ఫలితముగా జేకూడిన గణితశాస్త్ర వాఙ్మయము చాలును భారతీయ గణితవిజ్ఞానప్రభావమును చాటుటకు! కజోరి మహాశయుడు తన గణితశాస్త్రచరిత్రమున భారతీయ గణితశాస్త్రమునుగూర్చి గావించిన ప్రశంస యిది చూడుడు—

"Both the form and the spirit of the Arithmetic and Algebra of modern times are essentially Indian and not Grecian. Think of that most perfect of mathematical symbolisms—the Hindu notation, think of the Indian Arithmetical operations nearly as perfect as our own, think of their elegant algebraical methods, and then judge whether the brahmins on the banks of the Ganges are not entitled to some credit. Unfortunately some of the most brilliant of Hindu discoveries in indeterminate analysis reached Europe too late to exert the influence they would have exerted, had they come two or three Centuries earlier.

—Cajori—History of mathematics.

సంస్కృత వాఙ్మయమున వెలసిన శాస్త్ర గ్రంథజాల మాజానుబాహునివలె నన్నులవిూదికెత్తి చూపవలసి యుండగా తెలుగున వెలసిన శాస్త్రసాహిత్య మా యాజానుబాహుని ప్రక్క నిలుచుండిన మరుగుజ్జువలె దోపకమానదు. నిజమునకు తెలుగున శాస్త్రగ్రంథములు వెలయవలసినంతగా వెలయలేదనియే చెప్పవలెను. ఆ శాస్త్రగ్రంథము లయినను స్వతంత్ర రచనములు కావు. ఆయా శాస్త్రములలో సంస్కృతమున వెలసిన శాస్త్రగ్రంథముల కవి యనువాదములు. కొన్ని యనువాదప్రాయములు. తెలుగున శాస్త్రగ్రంథములు విరివిగా రచింపబడకుండుటకు బలు కారణములు కలవు.

తెలుగున వెలసిన తొలిగ్రంథము మహాభారతముయొక్క యవతరణమే కొన్ని ప్రత్యేక రాజకీయ కారణములవలన జరిగినది. నాటివఱకు దెలుగునాట వ్యాపించియుండిన జైనమతప్రాబల్యమును దగ్గించుటకును, తిరిగి వైదికమత ప్రాశస్త్యమును బునరుద్ధరించి దాని కాంధ్రావనిలో ప్రచార ప్రాబల్యములు కలిగించుటకును నని యుద్దేశించియే రాజరాజనరేంద్రుడు నన్నయభట్టారకునిచే భారతాంధ్రీకరణము గావింపజేసినాడు. ఇట్టి రాజకీయ కారణముతో నవతరించిన మహాభారతగ్రంథమునకు దరువాతి

వెలసిన వాఙ్మయ మంతయు నించుమించుగా నట్టి యుద్దేశముల తోనే యవతరించుచు వచ్చినది. అందుచే నాటి కవిలోకము మన ప్రాతిపదికను గొనియే భారత, భాగవత, రామాయణాది కావ్యములను దెలుగులో నలయించుచు వచ్చిరి. తెలుగున గవిత్వము వెలసిన పిదప నా కవిత్వము నీ ప్రయోజనమును సాధించుట కను వగు కావ్యముల యాంధ్రీకరణమునకే వినియోగింప దెలుగు కవి లోకము మొగ్గుచూపసాగినది. శాస్త్రవిద్యకై యెల్లరును గీర్వాణ సంస్కృతిని దిక్కుగ నెంచసాగిరి. ఆయా శాస్త్రగ్రంథములను సంస్కృతముననే నేర్వవలయును గాని వాని దెలుగు చేయరాదను నభిప్రాయము గూడ నానాటివారిలో నుండుట యాశ్చర్యము కాదు. శాస్త్రపఠనమునకు సంస్కృతము తగినంతగా తెలుగు తగదేమో యను నభిప్రాయము గూడ వారిలో నుండియుండును. అందుచేతనే సంస్కృతమునందలి తర్క మీమాంసాది శాస్త్రములకు సంబంధించిన గ్రంథములలో ననేకములు నేటికిని తెలుగున ననువదింపబడలేదు. ఇదిగాక కవిత్రయము నకు దరువాతి వెలసిన కావ్యవాఙ్మయమును, ప్రబంధవాఙ్మయ మునుగూడ జాలవఱకు తెలుగున శాస్త్రవాఙ్మయము విరివిగా నవ తరింపకుండుటకు హేతుభూతములయియుండు నని తలచుట దోషము కాదు. శృంగారప్రధానములగు ప్రబంధాది రచనమునకు దెలుగుకవులు మొగ్గుచూపుచుండుటయు, నాటి కవితాపోషణ కంకణబద్ధులగు మహారాజులు, మంత్రులు మున్నగువా రట్టి రచన ములయెడలనే యాదరము చూపుచుండుటయు నిందులకు ముఖ్య కారణములు. ఈ కారణములవలననే కాబోలు తెలుగున వెలసిన శాస్త్రగ్రంథములు చాల తక్కువ. అందును గణితశాస్త్రగ్రంథ ములు మిక్కిలి తక్కువ. ఆంధ్రసాహిత్యమున వెలసిన యితర శాఖాసాహిత్యములతో బోల్చినపుడు తెలుగున వెలసిన శాస్త్ర సాహిత్యము చాల తక్కువ యని యొప్పుకొనక తప్పదు.

తెలుగున వెలసిన గణితశాస్త్రగ్రంథములు తక్కువే యయి నను దెలుగుదేశమున గణితశాస్త్రమున కాదరము లేకపోలేదు. భూమికొలతలు మొదలగు గణితసంబంధ కార్యములు నిర్వర్తింప వలసియుండుటచే నందులకై యాశాస్త్రమున నిష్ణాతుడయిన యొకకరణము ప్రతిగ్రామమునందును నుండెడివాడు. అతడు సాధారణముగా నియోగి యయి యుండును. తెలుగునాటనుండిన యీ నియోగికరణముల వేష మిట్లుండెడిదని 'హంసవింశతి' యను కావ్యమునం జెప్పబడియున్నది.

పసకలలగుడ్డ యొకవాటి పచ్చడము
ముదుక నీర్కావి దోవతి మొలను పంచి
తత్తి సంపుంగరము వ్రేలఁ దత్తి యొప్ప
నుండు కరణము పేద నియోగి యొకడు—

ఇట్టి వేషముతో నియోగికరణము గ్రామస్థుల యవసరముల దీర్చువాడు. ఈ కరణములు సాధారణముగా గణిత సంబంధములగు నెల్ల విషయముల నెఱిగియుండెడివారు. 'హంసవింశతి' లో వర్ణింపబడిన నియోగికరణమునకు గణితశాస్త్రమున నెట్టి ప్రవే శము, పాండిత్యము నుండెనో యీ క్రింది పద్యములవలన దెలియ గలదు.

"క్షేత్ర ఘాతంబుల స్థితులు లక్కాణించి
సౌవర్ణగణితోక్త సంఖ్య దెలిసి
మిశ్రిత గణితార్థ మిళితమునకునై
గాఢప్రకీర్ణక గణిత మెఱిగి
త్రైరాశికావ్యంత సారాంశము గ్రహించి
సూత్రగణితములు సొచ్చి కలచి
మఱి భిన్న గణితంబు మార్గ మెల్లను గాంచి
పరగణితంబులు పాఱఁజూచి
నిఖిలసిద్ధాంత సూత్రముల్ నేర్చి జగతి
గణకుల సార్వభౌమత్వ గణనకుఁ దగి
గణితమర్మజ్ఞుడితఁ డని ఘనులు మెచ్చ
దెలిసె యతఁ డెంత లెక్కైన దేటపఱుచు."

"త్రైరాశిక ప్రకీర్ణ సువర్ణ పంచరా
శిక మేరుపార్శ్వ రాశిక సమాధి
కాంచీరాచార ఘాతకుంటావ్యాయ
చ్ఛాయార్థ ఘటబ్రహ్మజ్ఞాతికోత్క
లిత సప్తరాశిక లీలావతీ వర్గ
వర్గమూల క్షేత్ర వాస్తుభాగ
గణితసార చతురంగ ప్రశంసాధిక
నాద్వయబీజ భిన్న నవరాశి
ఘనఘనామూల శల్ప సంకలిత సూర్య
సోమసిద్ధాంత యుగలబర్హోధ రత్న
ఘుట్టి త్రైలోక్యనాశ్యాది గణితగతులు
తెలిసి యతఁ డెట్టి లెక్కైన దేటపఱుచు."

"పరవి గుడికట్టుగా నెంగ వరసి వ్రాసి
యంతకము వేసి కులవర్గు లాయకట్లు
దీర్చి దినవహి నపరగతి ప్రతీర
వారవణి నిర్ణయింప శేషాహి యతఁడు."

ఇట్టి గణితశాస్త్రపాండిత్యము గల కరణములు తెలుగునాట ప్రతిగ్రామమునందును నుండెడివారు! గ్రామవ్యవహారములన్నియు వారి తీర్పునకు లోనుగుచుండెడివి! ఇట్టిచో దెలుగునాట గణిత శాస్త్రమున కాదరము లేకపోవుట యేమి? అయినను నాయాయి కరణములకు దెలియవలసిన గణితశాస్త్రవిషయములు చాల బరిమిత ములే యయి యుండుటచే వారు తమ కావశ్యక మయినంత పరి జ్ఞానమును మాత్రమే సంపాదించుకొనుటకు బ్రయత్నించెడివారు. గణితమును గణితముకొఱకు గాక గ్రామవ్యవహార నిర్వహణమునకై వారు నేర్చుచుండుటచే వారు పూర్వగణితాధ్యయనముతోనే తృప్తి నొందుచుండిరి. గాని క్రొత్తగా గణితశాస్త్ర పరిశ్రమను గావించుటకును, తత్సంబంధములగు గ్రంథములు రచించుటకును వారు ప్రయత్నింపరయిరి. తత్ఫలితముగా దెలుగున గణితశాస్త్ర గ్రంథములు చెప్పుకొనదగినంతగా వెలయలేదు.

తెలుగున వెలసిన గణితశాస్త్రగ్రంథములలో దొలుతటిది పావులూరి గణితము. ఇది క్రీస్తుశకము తొమ్మిదవ శతాబ్దమున వెల సిన మహావీరాచార్యుని 'గణితసారసంగ్రహము'నకు దెలుగుసేత.

రాజరాజనరేంద్రునిచే 'నవఖండవాడ' యను గ్రామము నగ్రహార
ముగా బడసిన మల్లనకు మనుమ డగు పావులూరి మల్లన దీనికి కర్త.
ఏతద్విషయము పావులూరి గణితములోని యీ క్రింది పద్యముల
వలన దెలియనగుచున్నది.

"శ్రీలల నేపఁ డంగ్రనృపశేఖరుఁడై చను రాజరాజ భూ
పాలకుచేతఁ బీఠపురి పార్శ్వమునన్ నవఖండవాడ యన్
ప్రోలు విభూతితోఁ బడసి భూరిజనస్తుతుఁడైన సత్కళా
శీలుఁడు రాజపూజితుఁడు సిద్ధన పుత్రుఁడు మల్లఁడున్నతిన్."

"శ్రీ నిలయుండు సిద్ధనయుఁ
జిమ్మనయున్ గుణనూర్య దేవుఁడున్
ధీనిధి ప్రోలనార్యుఁడును
దేజమునన్ రవితుల్యులైన యా
నూనుల నల్వురం బడసె
నూరిజనస్తుత సత్యభారతీ
జ్ఞానులఁ బద్మగర్భవదనంబుల
నాలుగుఁ బోల వారిలోన్".

"గోత్రపవిత్రుఁడు సద్గుణ
పాత్రుం డగు సిద్ధనకును బతిహిత శుభ చా
రిత్రాయం బతి గౌరమ
ధాత్రీసతి కిద్దరకును దనయుఁడ జగతిన్."

నన్నయభట్టారకునకు దరువాత యించుమించుగా నేబది యేండ్లకు తెలుగున వెలసిన ప్రథమశాస్త్రగ్రంథ మిది! మహావీరాచార్యుని గణితసారసంగ్రహమున (1) పరికర్మగణితము (2) భిన్నగణితము (3) ప్రకీర్ణగణితము (4) త్రైరాశికగణితము (5) మిశ్రగణితము (6) క్షేత్రగణితము (7) ఖాతగణితము (8) ఛాయాగణితము నని యష్టవిధగణితములు వివరింపబడియున్నవి. కాని తెలుగున పావులూరిగణితములో నం దయిదవ దగు మిశ్రగణితమే సూత్రసువర్ణగణితము లని రెండుగా విభక్తమయినది. ఇంతకు బూర్వ ముదాహరింపఁడిన 'భాసురసంజ్ఞ ప్రపంచాదివేదిత' యను పద్యరూపప్రతిజ్ఞలో నుల్లన 'మిశ్రితసూత్ర మణిప్రభాశోభితంబు' అని పేర్కొనియే గాని సువర్ణగణితమును ప్రత్యేకముగా జెప్పకున్నను (?) తేను. కాగా సంస్కృతమున నెనిమిదివ్యవహారములలో నున్న గణితసారసంగ్రహము తెలుగున మిశ్రవ్యవహారము సువర్ణసూత్రగణితములుగా విభక్తమగుటచే దొమ్మిది గణితములు గల దయినది.

పావులూరి గణితము విషయమున నింకను దెలియదగు నంశము లనేకములు గలవు. అవి యెల్ల వివరించుట కిది తావు కాదు. తెలుగున వెలసిన తొలి గణితశాస్త్రగ్రంథ మిది ఇంకను బ్రకటనభాగ్య మందకుండుట నిజముగా ననుశోచనీయము! శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయమువారికై యీ ప్రథమ గణితశాస్త్ర గ్రంథమును శ్రీ గుండవరపు (?) వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకశాలలో లభ్యము లగుచున్న వ్రాతప్రతులను, కాకినాడ యాంధ్రసాహిత్య పరిషత్పుస్తక భాండాగారమునందలి వ్రాతప్రతులను, మహామహోపాధ్యాయ శ్రీ పరవస్తు రంగాచార్యులుగారి యార్షపుస్తకాలయములోని ప్రతులను సంపాదించి, సంశోధించి, పరిష్కరించి యుంచిరి. అందు [illegible] ములను తొలి రెండు వ్యవహారములు [illegible] ముద్రణభాగ్య మందినవి. ఇది త్వరలో [illegible] తక్కిన గ్రంథభాగము గూడ పత్రికయందు ముద్రింపబడును. [illegible] గాని పావులూరి గణితముయొక్క స్వరూపము [illegible] మల్లన రచనములోని తప్పు నిప్పుల దెల్పుటకును, తెలుగున గణితశాస్త్ర పరిశ్రమ నిజస్వరూపము తెలియుటకును నది సహాయకారి కాగలదు. వావిళ్ల ముద్రణాలయమువారు కూడ పావులూరి గణితమును దానికి మూలమగు మహావీరాచార్యుని గణితసారసంగ్రహముతో గూడ ముద్రించుచున్నారని వింటిమి. వారి ప్రకటనమునకై పాఠకలోక మెదురుచూచుచున్నది.

పావులూరి గణితమునకు దరువాత కవికాలాదికము తెలియవచ్చుచున్న గణితశాస్త్రగ్రంథము లీలావతీగణితము. ఇయ్యది సంస్కృతమున భాస్కరాచార్యుడు రచించిన సిద్ధాంతశిరోమణి యను గ్రంథములోని ప్రథమఖండమగు లీలావతికి ననువాదము.

భాస్కరాచార్యుని సిద్ధాంతశిరోమణి జ్యోతిషగ్రంథము. అందు నాలుగుఖండములు కలవు. తొలిది లీలావతి. రెండవది బీజగణితము. మూడవది సిద్ధాంతశిరోమణి యను జ్యోతిర్గణితభాగము.

సిద్ధాంతశిరోమణిలోని గోళాధ్యాయమందలి ప్రశ్నాధ్యాయమున—

'రసగుణపూర్ణమహీసమ శకనృపసమయేఽభవన్మమోత్పత్తిః
రసగుణవర్షేణ మయా సిద్ధాంతశిరోమణీ రచితః'

అని యున్నది. దీనింబట్టి సిద్ధాంతశిరోమణి రచనాకాలము శాలివాహనశకము 1072 వ సంవత్సరమనియు, భాస్కరాచార్యుని జన్మకాలము శాలివాహనశకము 1036 అనియు దెలియుచున్నది. గోళాధ్యాయాంతమున—

'ఆసీత్సహ్యకులాచలాశ్రితపురే త్రైవిద్యవిద్వజ్జనే
నానాసజ్జనధామ్ని విజ్జడవిడే శాండిల్యగోత్రో ద్విజః
శ్రౌతస్మార్తవిచారసారచతురో నిశ్శేషవిద్యానిధిః
సాధూనామవధిర్మహేశ్వరకృతీ దైవజ్ఞచూడామణిః'

అని యుండుటచే నితడు శాండిల్యగోత్రోద్భవు డనియు, మహేశ్వరోపాధ్యాయుని పుత్రు డనియు విశదమగును. ఈయన యుజ్జయినీనగరమున జ్యోతిషకోశాధ్యక్షుడై ప్రసిద్ధినంది యుండెను.

భాస్కరాచార్యుని లీలావతికి సంస్కృతమున రచింపబడినవి క్రీస్తుశకము 1420 వ సంవత్సరమునుండి సుమారు పది వ్యాఖ్యానములు తెలియవచ్చుచున్నవి. క్రీస్తుశకము 1587 లో నిది యక్బరు పాదుషాగారి యాజ్ఞచేఁ బారసీకభాషలోనికి గూడ బరివర్తిత మయ్యెను.

కన్నడద్రావిడభాషలలోనికి నైతమిది పరివర్తితము. ద్రావిడమున నొక్కయనువాదము మాత్రము, అదియు నసంపూర్ణముగ నే కానవచ్చుచున్నది. తెలుగున నీ లీలావతికి రెం డనువాదములు వెలసినవి. అందు దొలుతటిది ప్రస్తుతి ప్రశంసలో నున్న లీలావతి. రెండవది శ్రీ తిపిరిమల్లి (?) కృష్ణరావుగారు గావించిన యనువాదము. *

భాస్కరాచార్యుని లీలావతికి దెలుగున వెలసిన తొలి యనువాదమును† గావించినకవి వల్లభామాత్యుడు. ఇతడు అప్పరంబ (?)

---

* శ్రీ శ్రీ వావిళ్లవారిచే బ్రకటితము. పరిష్కర్త శ్రీ వేదము లక్ష్మీనారాయణశాస్త్రిగారు.

† ఇది ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమునందు గలదు. చూడుడు గ్రంథసంఖ్యలు *D* 2280, *R* 185.

వ్రాసెను. కోదూరి వల్లభామాత్యు డితనికి శిష్యుడు. కోదూరి రాఘవనాథ యితని తండ్రి. కృత్యాదిని వల్లభామాత్యుడు స్వవిషయము నిట్లు చెప్పుకొనినాడు.

> "(సుమతి కోదూరి రామయమాత్యసు)తుండ
> సుజనహితుండ నాపస్తంబ సూత్ర కలిత
> హరితగోత్ర పవిత్రచరిత్రుడగు
> ... వల్లభామాత్యుండ నేను."

అతనికి సద్గురువు ... పరమహంస పరివ్రాజకాచార్య ప్రబోధానంద యతీంద్రు లితనికి గురువులు. సంగ్రహాధికారము ... గద్య యిట్లున్నది—

"ఇది శ్రీపరమహంస పరివ్రాజకాచార్య ప్రబోధానంద శ్రీచరణ సద్గురు సూత్ర హరితగోత్ర కోదూరు వల్లభామాత్య పౌత్ర రాఘవనాథపుత్ర కవి దేవేంద్రాపరనామధేయ సుజనవిధేయ సకలవిద్యా వల్లభామాత్య ప్రణీతంబైన లీలావతియను పాటిగణితంబునందు సంఖ్యాధికారము"—

శ్రీకృష్ణదేవరాయల వారియు, నచ్యుతదేవరాయల వారియు నాస్థానముల నున్నట్టి యాయిద్దరి నాటి కథ కొఱకై కొలువు చుండిన బొమ్మలాట కాళయ్యదే తత్కృతి ప్రేరకుడు. అతని ప్రేరణమున నా లీలావతిని రచించినట్లితడే చెప్పికొని నాడు. చూడుడు—

> "శ్రీనరసింహ నందను నరిందము
> విక్రమ కృష్ణరాయనృపా
> లుని సంశ్రయుండ వనుజన్ముని
> నచ్యుత దేవరాయని
> దా సభకాప్తుడై కొలిచి
> తద్దయు మన్ననగాంచి మించు వి
> ద్యానిధి బొమ్మలాట విరుపాక్షుని
> కాళని బ్రార్థనంబునన్"

బొమ్మలాట విరుపాక్షుని కుమారుడును, తత్కృతి ప్రేరకుడును నగు బొమ్మలాట కాళయ శ్రీకృష్ణదేవరాయలవారి యొక్కయు, నాతని యనుజన్ముడగు నచ్యుతదేవరాయలవారి యొక్కయు నాంతరంగికసేవకు డని యిందు చెప్పబడియుండుటచే తత్కృతికర్త యగు వల్లభామాత్యుడును నా కాలమునందే వర్ధిల్లియుండునని తెలియవగియున్నది. కనుక వల్లభామాత్యుడు క్రీస్తుశకము పదునాఱవ శతాబ్దివా డనియు, లీలావతీగణితమునకు తెలుగున వెలసిన యీ కృతి యనువాదము పదునాఱవ శతాబ్దినాటి దనియు తెల్లమగుచున్నది. బొమ్మలాట కాళయ యీతత్కృతిప్రేరకు డని పయి పద్యమునుబట్టియే కాక గ్రంథస్థోదాహరణములచే గూడ తెలియవచ్చుచున్నది. భాస్కరాచార్యుడు తన లీలావతీగణితమునందు వత్స, బాలే, కాంతే, సఖే యిత్యాది సంబోధనముల గూర్చి గణితపరికర్మములను మనోహరములనుగా జేసినట్లే యీతడును సూత్రోదాహరణములయందు కృతిప్రేరకుడగు బొమ్మలాట కాళని పేర్కొని తన గణితగ్రంథమునకు మనోహరత్వమును జేకూర్చినాడు—కాళయ యనునది కాళహస్తి యను పదమునకు సంగ్రహరూపము. సూత్రోదాహరణములం దిట్లని బొమ్మలాట కాళని నితని పేర్కొనినాడు— చూడుడు.

> "ఘనవనాలంబులు మునుపటి
> ఘనరాసుల వలన గొని జగద్విదితముగా
> నొనరింపుము సకలకళా
> ఘనుడను మన బొమ్మలాట కాళుడు మెచ్చన్"

> "కణగి రెండు పాదికయు పాదవిరహిత
> త్రయము నిట సవర్ణితమ్ము సేయ
> నేమి యగు గణితమహేంద్ర! చెప్పుము బొమ్మ
> లాట కాళహస్తి యాత్మ మెచ్చ."

> "తిన పగవాని యేనుగుల దాను హరింపగబూని రెండు నూ
> ఱనములు వోయి నాటి దివసంబున నెవ్వ డితని సంఖ్య నూ
> ఱనములు రెండుసంఖ్య దివసంబుల నిట్టిది మార్గవృద్ధిగా
> ఇని కవిరాజ విరోధిపురి సయ్యన గాళను మెచ్చ చెప్పవూ."

ఈ కాళయ యింటిపేరునుబట్టి యా కాలమున నీ బొమ్మలాట బహుళ ప్రచారమున నుండెడి దనియు, నితని పూర్వీకు లిద్దే జీవనవృత్తిగా గలిగియుండు రనియు చరిత్ర పరిశోధకులు తలచుచున్నారు. చూడుడు—

"The Bommalata or Shadow play appears to have been popular. One of Krishnaraya's confidential servants was Kala, the son of certain Bommalata Virupaksha. Now the Sir name or family name of Kala, probably derived from the profession which his father followed is of considerable interest as to indicates that the people of the sixteenth century were familiar with Bommalata or the Shadow play"

—*Studies in the History of Vijianagara.*

అతని తండ్రి విరూపాక్షుడు పెనుగొండ విరుపాక్షునకంటె భిన్నుడు. ఇతడు బొమ్మలాట విరూపాక్షుడు. అతడు పెనుగొండ విరుపన్న. బొమ్మలాట కాళయ భార్య పేరు కోనాంబ. ఆ విషయ మీ క్రింది పద్యములవలన దెలియుచున్నది.

> అంబుజహారియతాక్షీ విరుపాక్షుని కాళని యాత్మపత్ని కో
> నాంబ పతివ్రతాతిలక మంబుజనాభుని గామవల్లి ప
> ద్యంబుల నాది... దయమానము రెండుగ బూజసేయ ద
> ద్దినములు నాటికైన దివసంబుల దొంతరిక చెప్పవా.

గణితశాస్త్ర విషయమునుగూర్చి యింత చక్కని కవితలో చెప్పిన వల్లభామాత్యుడు ప్రశంసాపాత్రుడు! ఇందు బొమ్మలాట కాళని యాత్మపత్ని కోనాంబ యనియు, నామె కామవల్లి భక్తురాలనియు దెలియుచున్నది. దీనిబట్టి బొమ్మలాట కాళనికి 'కామేశ్వరి' (అక్కలు) యిలువేల్పని తెలియుచున్నది. ఈ కామేశ్వరికే కామవల్లి యనియు పేరు. ఈమె గోకులు చక్కలలో గనబడునది. శ్రీడాక్షారామములో నీ కామవల్లి ప్రస్తావము గలదు.

> 'కామవల్లి మహాలక్ష్మి కైటభారి
> వలపు పాడుచు వచ్చె జక్కులపురంధ్రి'

యని జక్కులవాండ్రు కామేశ్వరి పాటను పాడుచు వచ్చినట్టులందు చెప్పబడినది. ఆంధ్రదేశమున బ్రాహ్మణాది వర్ణముల వారి కిలువేలుపగు నీ కామేశ్వరియే బొమ్మలాట కాళని యాత్మపత్ని కోనాంబకును నిష్టదైవము!

కాళ యిందు విద్యానిధి యనియు, సకల కళా ఘనుడనియు గొప్పలసిద్ధి యనియు; కవికులభూషణుడని పేర్కొనబడి యున్నాడు. కాళయాచార్యుడు భాస్కరాచార్యునకు లీలావతీగణితాను వాద రచనమునకు ప్రతిఫలముగా వేయు నూట పదాలు లిచ్చి నాడు కాబోలు! ఆ విషయ మిందు గెందు మాడు వేయింట నితనిచేతనే పేర్కొనబడినది. అంక యోగమున గుణాహారణము జొనగుచు నతడీ క్రింది పద్యమును రచించినాడు.

"కరులును రాజులు రదములు
కరివర్గము రాజమహలు ఖగశేథములున్
గరిమా లెరుపయ కాళకు
సరసుడు నిచ్చెనిది వెసం గూడవె వసా!"

ఒక్క—

కరులు	౮
రాజులు	౧౬
రదములు	౩౨
కరివర్గము	౬౪
రాజమహలు	౧౧౮
ఖగశేథములు	౮౭౦

౧౧౦౮ మొత్తము.

ఆశ్చర్యము! బొమ్మలాటకాళయ తనకు బహూకరించిన వేయు నూటపదాలుల నెంత సమత్కారముగా పేర్కొనినాడు! మరియొకచోట సంకలియోగమున గుణాహారణము జేయుచు బొమ్మలాట కాళయ తనకు వేయునూట పదాలుల నొసగ నట్లు పేర్కొనినాడు మరియు.

"పంచసహస్రంబులలో
గాంచనములు బొమ్మలాట కాళయ సుక
విం చే స్వపశేంకరుల శే
షించిన యవి కవిమహేంద్ర! చెప్పుము వడిగా."

ఒక్క—౫౦౦౦
౧౧౦౮ తీయగా
౩౮౯౨

ఇతనికి మాత్రమే కాక కాళయ కవుల కెందరికో బహూ కృతులు గావించి సత్కారములు చేసినాడు—

"కవులు సన్నిధికి మాత్రికంబు లిచ్చి
వేయు నాల్గూటయిరువది విరుపవిభుని
కాళ డొక్కొక్క సుకవిభాగమున కెన్ని
యిచ్చెనని కవిసవేంద్ర! తలయుఁ దెలియ."

అచ్యుతదేవరాయలవా రితని కొండొక కొండొక వెనకి సత్కరించినాడు. అయా విషయ మీ క్రింద పద్యమువలన దెలియుచున్నది.

"సరస వరేంద్రవనంపనుఁడైన యచ్యుత
దేవరాయని కృపాదృష్టిఁ జేసి
యాందోళికారూఢుఁ డగుచును నా బొమ్మ
లాటకాళఁడు పెద్ద వర్ధరాశి
లో నాత్మ గురునాథుఁ డైన కుమారతా
తాచార్యవర్యున కర్ధ మిచ్చె
ద్విజాలకు శేషత్రితీయము గెండికి
శేషపాదము కవిశ్రేణి కొసఁగ
సన్మానమున వన సెలులకు శేషసమ
భాగపంచక మంతియుఁ బంచిపెట్టె
కవిమహేంద్రమున కర్పించె మిగిలినట్టి
వేయునూట పదాలెంతొ విత్తరాశి."

అచ్యుతదేవరాయలవారు ప్రతి సంవత్సరమును వసంతో త్సవమును జరిపించెడివారు. ఆ యుత్సవమునకు నార్థులై యరుదెంచిన యర్థిజనుల నాతడు సత్కరించుట సంప్రదాయము. అచ్యుతదేవ రాయలవారి వసంతోత్సవమునకై వచ్చియుండిన యర్థిజనులకై జరుపబడుచుండిన విందునకు బొమ్మలాటకాళయ తండులములను సమర్పించి తోడ్పడుచుండెడువాడు. అంతా విషయ మీ క్రిందిపద్యమున పేర్కొనబడినది—

"అచ్యుతదేవరాయల వసంతోత్సవ
మునకు వచ్చిన యర్థిజనుల కిడిన
యాహారమునకై బొమ్మలాట కాళవిభుండు
తాను దెచ్చించిన తండులములు
పలువదియేను పుట్లమీఁదఁ బరువైన
మాంధుముఁ బదియేను మానికలకు
నెవ్వరు కుంచెకు నెకు సోలలన గె
స్వంటికి వర్షి పుట్టెంటి లెక్క
"సతని కరణంబు గొలిపించె నగరి బియ్య
మిచ్చి బేహారులకు నవి యెన్ని యయ్యెఁ
దెలిసి వస్తకు సరి చూపవలయు మాకు
నంచెయును గెండు దొరఁగుల తండులములు."

బొమ్మలాట కాళయకు కుమారతాతాచార్యులు గురునాథు డని పూర్వోక్త పద్యమున పేర్కొనబడియున్నది. కుమార తాతా చార్యులు సుప్రసిద్ధ శ్రీవైష్ణవాచార్యులు. ఎట్టూర్ తిరుమల కుమార తాతాచార్యులని యాతని సంపూర్ణ నామధేయము. ఇత డాపస్తంబ సూత్రుడు. శఠమర్షణ గోత్రుడు. యజుశ్శాఖకు జెందిన వాడు. ఇతని తండ్రి అయ్యావయ్యంగారు. శ్రీశైలాచార్యులితని పితామహుడు. వీరు శ్రీశైలనాథుడని పిలువబడు తిరుమల నంబి వంశీయులు. కుమారతాతాచార్యులు వెంకటపతి దేవరాయలకు నాచార్యులై యుండి యాతని పట్టాభిషేకమును నిర్వర్తించినట్లు తెలియుచున్నది. అతడు తన గురుదేవునిమీది భక్తి విశేషముచే గిన సామ్రాజ్యము నంతను దన గురునాథున కొసగినాడట! రాజ సత్కారముల విశేషముగా పొందియుండిన యీ యాచార్యవర్యుడు దేవాలయ ధార్మికములకు విశేషముగా దానాదికములు గావించినట్లు తెలియుచున్నది.

క్రీస్తుశకము 1583 వ సంవత్సరములో నితడు శ్రీవేంకటే శ్వరస్వామివారికి నాలుగుగ్రామముల నొసగెను. తిరుమలయందు క్రీ. శ. 1630 లో నొకవిమానమును గట్టించెను. పుణ్యకోటి విమాన మునకు బంగారు మలాము చేయించెను. కాంచీనగరమున నమ్మ వారికి కల్యాణకోటి విమానము గట్టించెను. తవయెత్తు తులాభారము

తూగి యాంధ్రీకృతమునంతయు వరదరాజస్వామిసేవకై వినియోగించెను. బ్రాహ్మణులకు నగ్రహారముల నొసంగెను. వరదరాజస్వామివారికి వాహనాదికములం జేయించెను. 'తాతాసముద్ర' మను నొక చెరువునుగూడ త్రవ్వించెను. కాంచీనగరమున వరదరాజస్వామిదేవాలయమునకు గార్యకర్తగాను, శ్రీకార్యధురంధరుడుగాను నుండుటమాత్రమే కాక యాతడు చెంగల్పట్టు మండలములోని పెక్కు దేవాలయములకు ధర్మకర్తగాను గూడ నుండెను. జీవిత చరమభాగమున నీతడు కాంచీనగరమున రాజభోగము లనుభవించినట్లు తెలియవచ్చుచున్నది.* 'ప్రపన్నామృత' మను గ్రంథమున వీరి వంశాదికము కానవచ్చును.

కుమార తాతాచార్యులకు శిష్యుడగు నీబొమ్మలాట కొండయ యనువృద్ధుడు. వల్లభాచార్య డీవిషయమును జక్కగ నెఱింగించిరే ప్రద్యోతనమును మిక్కిలి జాగ్రత్తతో నిర్వర్తించినట్లు తెలియుచున్నది. సంస్కృతమూలమును దానికి వల్లభాచార్యుడు గావించిన యనువాదమును గాంచినచో నీవిషయమం దితడెంత జాగరూకత వహించెనో తెలియగలదు. చూడుడు—

'జలజ కమలరాశే స్త్ర్యంశ పఞ్చాంశషష్ఠైః
త్రిణయనహరి సూర్యా యేన తుర్యేణ చార్యా
గురుపదమపి షడ్భిః పూజితం శేషపద్మైః
సకల కమల సంఖ్యాం క్షిప్ర మాఖ్యాహి తస్య.'

“అంబుజరాశిలోపల మూడంశపురాలయ పంచమాంశము
ర్త్యంశముల బొమ్మలాట విరూపాక్షుకొక్క హర్యర్కు లా
రంబుల బూజ సేసి గురురాజపదాబ్జము శేషపద్మష
ట్కంబున బూజ సేసె నిక్కముగా సకలాంబుజసంఖ్య చెప్పుమా”

మూలమున త్రినయనుడు, హరి, సూర్యుడు, ఆర్యాదేవి యనువారికి బూజించినట్లు తెలుపబడెగా నాంధ్రీకరణమున త్రినయనుడు, ఆర్యాదేవి, యనువారిని బరిహరించి యజహరంబులను జేకొనుటలో వల్లభాచార్యుడు తన కృతికర్తయగు బొమ్మలాట కొండయ వైష్ణవమతాభిమానమును సంరక్షించుట కెంతగా జాగరూకుడయ్యెనో తెలియవచ్చుచున్నది.

ఏ తత్కృతికర్తయగు నీ వల్లభాచార్యుని గూర్చి మఱికొంత విషయము తెలుపదగియున్నది. మహావీరాచార్యుడు సంస్కృతమున రచించిన గణితసారసంగ్రహమునకు మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమున దైవజ్ఞవల్లభ విరచిత మగు నొక కర్ణాటక వ్యాఖ్యాన ముపలబ్ధమగుచున్నది. గణితసారసంగ్రహమునకు పీఠిక వ్రాయుచు నీ విషయమును రావుబహదూరు శ్రీ యమ్. రంగాచార్యులుగా రిట్లు పేర్కొనిరి.

"The manuscript is a transcription on paper in Kanerese characters of an original palm leaf manuscript belonging to a Jaina Pandit and contains the whole of the work with a short commentary in the Kanerese language by one Vallabha, who claims to be the author of also a Telugu commentary on the same work. Although incorrect in many places it proved to be of great value on account of its being complete and containing the Kanerese commentery"

* వివరములకు చూడుడు:—*Tirupati Devasthanam Epigraphical Report-By Sri Sadhu Subrahmanya Sastry Pages 310-314*

దీనిబట్టి వల్లభు డను నొక్క దైవజ్ఞుడు మహావీరాచార్య విరచిత మగు గణితసారసంగ్రహమునకు కర్ణాటకభాషయం దొక లఘుటీకను, దెలుగున నొక లఘుటీకను రచించినట్లు తెలియవచ్చుచున్నది. కాని యతడు రచించిన తెలుగుటీక లభించుట లేదు. గణితసారసంగ్రహమునకు కర్ణాటాంధ్ర భాషలలో టీకలను రచించిన వల్లభుడును, నీ లీలావతీకర్త యగు వల్లభాచార్యుడును నొక్కరే యయి యుందురని తలచుటలో దోష ముండ దనుకొందును. గణితసార సంగ్రహ టీకాకారుడు దైవజ్ఞవల్లభుడు. లీలావతీకర్త వల్లభాచార్యుడు. గణిత సారసంగ్రహమును, లీలావతియు రెండును గణిత గ్రంథములు. కాగా, అచ్యుతదేవరాయలవారి కాలమున ననగా బదునారవ శతాబ్దియం దుండిన యీ వల్లభకవి పూర్వగ్రంథ మగు గణితసార సంగ్రహమునకు బద్యానువాదము వెలయింపక టీకలు మాత్రమే రచియించి, లీలావతికి మాత్ర మనువాదము వెలయించుటకు గారణ మేమని సందేహము కలుగక మానదు. దానికి సమాధానము లేకపోలేదు. వల్లభుని నాటికి క్రీస్తుశకము పదునొకండవ శతాబ్దియందే పావులూరి మల్లనచే గణితసారసంగ్రహ మనువదింపబడి ప్రచారమున నుండుటచే దాని దిరిగి తా ననువదించుట వ్యర్థ మని తలచి వల్లభుడు తనకు గణితశాస్త్రమునందు గల మక్కువచే నా గ్రంథమునకు కర్ణాటకాంధ్ర భాషలలో టీకలను మాత్రమే వెలయించె ననియు, తన నాటికి బహుళప్రచారమున నుండియు దెలుగున ననువాదము లేనందున ననేకుల కందుబాటులో లేకుండుటచే నా మనోహర గణితశాస్త్రగ్రంథమునకు మాత్రము తాను దొలిసారిగా ననువాదము వెలయించె ననియు మనము తలపదగియున్నది. ఇంతకును గణితసారసంగ్రహ టీకాకారు డగు దైవజ్ఞవల్లభుని కాలాదికము మనకు దెలియవచ్చుట లేదు. ఇది కేవల మొక యూహ మాత్రమే! దైవజ్ఞవల్లభుని గద్య యిది కొంత యతని విషయమును తెలుపుచున్నది. చూడుడు—

“ఇతి కరణానుయోగ శాస్త్రవ్యాపార పారావార పారంగత మహావీరాచార్యకృతౌ సారసంగ్రహాఖ్య గణితశాస్త్రే క్షేత్రాఖ్యస్య షష్ఠస్య వ్యవహారగణితస్య బాలబోధార్థం ఆంధ్ర భాషామయవ్యాఖ్యానకర్త్రా శ్రీమత్సర్వజ్ఞ సిద్ధమంత్ర ప్రసాదాసాదిత గణితశాస్త్రతత్త్వజ్ఞేన దైవజ్ఞవల్లభాఖ్యేన విరచితా క్షేత్రగణితే జన్యవ్యవహారస్య కర్ణాటక దేశీయ భాషామయటీకా బాలబోధాఖ్యా సమాప్తా.”

ఇందు దైవజ్ఞవల్లభుడు శ్రీమత్సర్వజ్ఞ సిద్ధమంత్ర ప్రసాదాసాదిత గణితశాస్త్రతత్త్వజ్ఞు డని పేర్కొనబడియున్నది. ఈ సర్వజ్ఞు డెవ్వరో తెలియరాదు. లీలావతిగద్యలో 'శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య ప్రబోధానంద శ్రీచరణ సద్గురుచ్ఛాత్ర' యని వల్లభాచార్యుడు పేర్కొనబడియున్నాడు. సర్వజ్ఞుడును, ప్రబోధానందుడును నొక్కరో లేక భిన్నులో తెలియరాదు. ఈ విషయమున నింకను బరిశోధనము జరగవలసియున్నది. ఇది తాత్కాలికమగు నొక నిర్ణయము మాత్రమే! దైవజ్ఞవల్లభుడు భిన్నుడని ప్రమాణాంతరములచే నిరూపింపబడుదాక నీ నిర్ణయమును సముచితమనియే భావించుట న్యాయము కాకపోదు.

వల్లభాచార్యుని లీలావతి యాంధ్రీకరణమునుగూర్చి యించుకంత దెలిసికొందము. సంస్కృతమున నీ గ్రంథము మూడుఖండములు గలది యని యింతకుముందు తెలిపియుంటిని. ఆ విషయమునే వల్లభాచార్యు డిట్లు పేర్కొనినాడు.

“గణితం బిది త్రివిధము గ్రహ
గణితంబును మఱియు బీజగణితముఁ బాటీ .

గణితంబును; తత్పాటీ
గణితము పరికర్మ పూర్వకంబై యొప్పున్."

పయి జెప్పఁబడిన త్రివిధగణితములలో వల్లభాచార్యుడు పాటీగణితమును మాత్రమే తెలిగించెనని తెలియుచున్నది. చూడుడు—

"అని పొగడ గణుతి కెక్కిన
వని సంస్కృతభాష భాస్కరాచార్యులు చె
ప్పిన పాటిగ లీలావతి
యొనర్తుఁ దెనుఁగున......"

భాస్కరాచార్యుడు తన లీలావతిలోని యంకగణిత భాగమునకు పాటీగణితమని పేరిడి యున్నాడు. అది మహారాష్ట్ర శబ్దము. దాని కిసుక చల్లినపలక యని యర్థము. పూర్వము మనవా రట్టి పలకలమీదనే గణితపరికర్మలను గావించుచుండిరి. కనుక యీ గణితమునకు పాటీగణితమని పేరు వచ్చినది.

ప్రస్తుతప్రతిలో నున్న యీ లీలావతి యసమగ్రముగా లభించుట మిక్కిలి శోచనీయము. ఇందు సంజ్ఞాధికారము, పరికర్మాష్టకము, భిన్నజాతి, శూన్యపరికర్మాష్టకము నను విభాగములతోడి పరికర్మగణితము, ప్రకీర్ణగణితము, త్రైరాశికగణితము, మిశ్రవ్యవహారము, శ్రేఢీవ్యవహారము నను నధ్యాయములు కలవు. శ్రేఢీవ్యవహార మసమగ్రముగా గలదు. గ్రంథ మంతటితో ముగియుచున్నది. కాని సంస్కృతమున వీనికి దరువాత నున్న క్షేత్రవ్యవహారమును కుట్టకవ్యవహారమును, అంకపాశవ్యవహారమును నింకు గానరావు. వల్లభాచార్యు డీవ్యవహారముల ననువదించెనో లేదో తెలియరాదు. అంకగణితభాగమగు పాటీగణితమును మాత్రమే యితడు తెలిగించి యుండుననియు, క్షేత్రాదివ్యవహారముల నతడనువదింపనే లేదనియు దలపదగును.

వల్లభాచార్యుడు గణితగ్రంథము ననువదించినను నా యనువాదముకూడ ప్రబంధరచనమునకు వలెనే చక్కని శయ్యావైశద్యము గలిగి మెఱయునట్లు రచించెనని చెప్పుట కావంతయు సందియము లేదు. ఈతని పద్యము లనువాదములే యయ్యు జక్కని ధారాశుద్ధి గలిగి స్వకపోలకల్పితములవలెనే తోచుచున్నవి. అనువాదమునందును నితడు మూలమునకు కేవలము దాసుడుగా నుండి మక్కికి మక్కి యనువాదము సేయక యొకకొంత స్వాతంత్ర్యము వహించి సరసముగా ననువాదము గావించినాడు. సంజ్ఞాధికారమునందు సంస్కృత లీలావతిలో దెలుపబడిన సంజ్ఞలను మాత్రమే గాక తననాట దెలుగునాట వ్యవహారమున నుండిన కొలధాన్యాదిమానములను గూడ చేర్చి తన స్వతంత్రతను వెల్లడించెను. ఇదిగాక యీతడు సంస్కృతమున నున్న సూత్రోదాహరణములను, సరసములయిన వానిని ననువదించుటమాత్రమే గాక స్వీయోదాహృతులను గూడ నొసగి తన గణితశాస్త్ర పరిజ్ఞానమును, స్వాతంత్ర్యమును చాటెను. మూలభిన్నములయిన యీయాయి యుదాహృతులవలన నచ్యుతదేవరాయలకాలమునాటి వ్యాపారాదికముల వేరసారములు, సాంఘికాచారములు కొన్ని మనకు దెలియవచ్చుచున్నవి. ఇతని యాంధ్రీకరణమునకు నిదర్శనములుగా భాస్కరాచార్యుని లీలావతిలోని శ్లోకములను, వానికి వల్లభాచార్యుడు గావించిన యనువాదములను మచ్చునకు జూపుచున్నాడను.

లీలాగళసల్లులోల కాలవ్యాల విలాసినే
గణేశాయ నమో నీలకమలామలకాంతయే.

"లీలా లలిత గళస్థల
దోలోలకరాళ బలవదవిరళ కాల
వ్యాలవిలాసి వినాయకు
నీలకమల విమలకాంతి నెమ్మదిఁ దలఁతున్."

"పంచాంశోఽలికులాత్ కదంబ మగమ
త్ర్యంశం శిలీంధ్రం తయో
ర్విశ్లేష స్త్రిగుణో మృగాక్షి కుటజం
దోలాయమానోఽపరః
కాంతే కేతక మాలతీ పరిమళ
ప్రాప్తైక కాలప్రియా
దూతాహూత ఇతస్తతో భ్రమతి ఖే
భృంగోఽలి సంఖ్యాం వద ॥"

"అలియూథంబున బంచమాంశము విహా
రార్థంబు నీపద్రుమం
బులకై యేగె శిలీంధ్ర గంధములకై
హారాంత్రిభాగంబు జా
ములకై తద్వివర త్రిఘాత మరిగెం
ద్దోషైన కేతక్కపు
ష్పలిహం బొకటుండె వేడ్క కెపుడా
సర్వాళి సంఖ్యాననున్."

"శాంతం హంసకులస్య మూలదశకం
మేఘాగమే మానసం
ప్రోడ్డీయ స్థలపద్మినీవన గతా
ద్విష్టాంశకోంఽశో జలే
బాలే బాల మృణాలశాలిని జలే
కేళీ క్రియాలాలసం
దృష్టం హంసయుగత్రయం చ సకలం
యూథస్య సంఖ్యాం వద."

"యిదియున హంసయూథపద
ముల్ పది వర్గ దిక్షమాంశ మిం
పొదవక వెట్టతామసల
పాంతకు దగ్గఁ లేచిపోయె న
య్యుదికమునందు నల్వురికి
యుండె రమింపుచు హంస లాఱు నె
మ్మది చెలఁగింప హంసకుల
మానము గాకొను సంతసింపఁగన్."

"పార్థః కర్ణవధాయ మార్గణగణం క్రుద్ధో రణే సందధే
తస్యార్ధేన నివార్య తచ్ఛరగణం మూలైశ్చతుర్భిర్హయాన్
శల్యం షడ్భిరథేషుభిస్త్రిభిరపి ఛత్రం ధ్వజం కార్ముకం
చిచ్ఛేదాస్య శిరశ్శరేణ కతి తే యానర్జునః సందధే"

"అనిలో బార్థుఁ డిషుప్రజాతమున ద్రు
త్యస్త్రవజం బార్జ
య్యాది దినార్ధ్ల చతుష్టయంబున రథా
శ్వానీకముం జంపె శ
ల్యుని నాఱమ్ముల నొంచి మూఁట బలువి
ల్లున్ ఛత్రముం గేతువున్

దునిమెం గర్ణుని గూల్చె బన్నొకటి ద్రో
    ణ్ణో నెన్ని యమ్బాణముల్."

"అళికుల దళిమూలం మాలతీం యాత మష్టౌ
నిఖిల నవమభాగా శ్చాళినీ భృంగమేకమ్
నిశి పరిమళలుబ్ధం పద్మమధ్యే నిరుద్ధం
ప్రతిరణతి రణంతం బ్రూహి కాంతేఽళిసంఖ్యాం."

"అళికులార్ధఫలము నఖిల నవాష్టాంశ
కమును గూడి మాల్లికములు సేరి
భ్రమర యుగము తనలుపడియుండె పద్మిలో
రాత్రి యెల్ల మధుకరంబు లెన్ని?"

ఇతని సూత్రరచన యెంత బిగువుగా, సమగ్రముగా సరసముగా నుండెనో చూడుడు—

అసులోమాఖండాంబును, విసులోమాఖండాంబును, ఖండాంబును వర్గరాశిజంబును నవం జతుర్విధంబైన ఘనంబునకుం గరణసూత్రము మూడుపద్యములు—

"అరుదుగ నిల్పి యంత్యఘన
    మంత్యకృతి త్రిపదాహతాది వా
క్కెర మటమీఁదఁ గూడి కడ
    కట్ త్రిజగత్సమనిఘ్నమా పదాం
తరగ మిలాదివర్గ వుచి
    తంబుగఁ జేరిచి యాది వెండియున్
వర మిడి యంత్యభావనఁ బ
    దంపడి యిట్లు యొనర్పఁగాఁదగున్."

"బంతేని రాశి దృఢమతి
ఖండద్వితయమునఁ బెంచి గ్రక్కున నూటన్
పెండియు గుణించి మఱియును
ఖండఘనైక్యంబుఁ గూడ ఘన మద్ది యగున్."

"కణఁగి వర్గమూలఘనము వర్గించిన
వర్గరాశి ఘనము వచ్చు నిక్క
మరయఁ గృతిఘనంబు లాద్యంకమున నుండి
యొన్నిటికిని నైన నేఁగుదెంచు."

*   *   *   *

తెలుగున వెలసిన శాస్త్రగ్రంథములు తక్కువ. అందును గణితశాస్త్రగ్రంథములు మిక్కిలి తక్కువ అందు గవికాలాదిక వివరములు తెలియవచ్చుచున్న గణితశాస్త్రగ్రంథములు పావులూరి గణితమును, నీ లీలావతియు. ఉపలబ్ధము లగుచున్న యీ రెండు గణితశాస్త్ర గ్రంథములయినను నింకను వెలుగుమొగము చూడకపోవుట మిక్కిలి శోచనీయము. లీలావతిని మాత్ర ముపలబ్ధ మగుచున్నంతవఱకు సంపాదించి, మూలముతో సరిచూచి, యుందలి లెక్కల గుణించి, పరిష్కరించి ముద్రణమునకు సిద్ధపఱచి యున్నాను. త్వరలో దాని ప్రకటింపఁజేయవలయునని సంకల్పము. ఇదియు పావులూరి గణితమును ప్రకటింపబడెనేచో దెలుగున శాస్త్రగ్రంథములు లేవన్న కొఱత కొంతవఱకు దీర గలదు. ఈ గ్రంథముల పరిశోధనము సరిగా జరిగినచో బూర్వకాలమున తెలుగునాట గణితశాస్త్రపరిశ్రమ యెంతగా జరిగెనో తెలియఁగలదు.



బజారులో మంచివి

తాజ్ మహల్

టీ

కాఫీ

సయ్యద్ బ్రదర్స్ 39. టి. హెచ్. రోడ్.
మదరాసు 21.

ది మెట్రోపాలిటన్ ఇన్సూరెన్సు కంపెనీ. లిమిటెడ్.

(హెడ్డాఫీసు: కలకత్తా)

1951 లో పూర్తిచేసిన నూతన వ్యాపారము } రు. 7 కోట్లు 51 లక్షల 91 వేలు మించినది.

అన్ని జిల్లాలలోను ప్రతినిధులు కావలెను.

విజయవాడ బ్రాంచి:
నం. 17/167 ఠాకూర్ స్వామివీధి
గాంధినగర్, విజయవా



మద్రాసు బ్రాంచి:
నం. 52/53 తంబుచెట్టి వీధి,
జి. టి., మద్రాసు 1.

ట్రేడ్ మార్కు నోటీసు



మేము గత అనేక సంవత్సరములుగా, ఒక నిర్దిష్టమగు బెలూన్ ట్రేడ్ మార్కుతో "కొలంబియా" పేరుక్రింద, గొడుగులను తయారుచేసి విక్రయించు చున్నాము. సదరు ట్రేడ్‌మార్కు ఇచట మార్జినులో చూపిన ప్రకారం 1940 ట్రేడ్‌మార్కుల చట్టక్రింద 1942 లో రిజిష్టరు చేయబడినది.

కొందరు వర్తకులు అదే పేరు, మార్కు క్రింద గొడుగులను తయారుచేసి విక్రయించిన సంఘటనలు యిటీవల మా దృష్టికి తేబడినవి. సదరు మార్కుకు పేరుకు మాకుమాత్రమే ప్రత్యేకంగా హక్కు కలదను విషయము తమకు తెలియదని చెప్పి వారు పశ్చాత్తాపమును వెలిబుచ్చినారు. ఇందుమూలమున తెలియ పరచున దేమనగా, సదరు పేరు, ట్రేడ్‌మార్కు గాని వాటిని పోలిన అనుకరణమును గాని ఏ వ్యక్తియైనను ఉల్లంఘించినయెడల వారిపైన అవసరమగు చర్య తీసుకొనబడును.

ఇబ్రహిం కరీం అండ్ సన్సు

గొడుగులు తయారుచేయువారు, మర్చంట్లు

బొంబాయి - మద్రాసు - కాలికట్.



Tata Products of Quality

TOMCO SALES DEPARTMENT

టాంకో సేల్సు డిపార్టుమెంటు

19 - ఎ, వానియర్ వీధి : : మద్రాసు 1.

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.,

(స్థాపితము - 1908)

అనుమతిపొందిన మూలధనం	రు.	2,40,00,000
జారీచేసి, చందావేసిన మూలధనం	,,	2,00,00,000
చెల్లించబడిన మూలధనం	,,	1,00,00,000
రిజర్వు నిధులు	,,	1,28,00,000

హెడ్ ఆఫీసు—బరోడా

మద్రాసు బ్రాంచి: 8, [illegible] చెట్టిస్ట్రీటు, జి. టి.

కోయంబత్తూరు బ్రాంచి: 55, పెద్దబజారు వీధి

హైదరాబాదు (దక్కన్) బ్రాంచి: మహారాజ ఉస్మాని, రెసిడెన్సీరోడ్డు.

భారతదేశములో అన్ని కేంద్రములలోను బ్రాంచీలు, ఏజెన్సీలు ఉన్నవి.

అధ్యక్షుడు: శ్రీ తుల్సీదాస్ కిలాచంద్ (తుల్సీదాస్ కిలాచంద్ & కం. లి. బొంబాయి).

మద్రాసు లోకల్ కమిటీ

1. శ్రీ కె. ఎస్. కృష్ణస్వామి అయ్యంగారు (రిటైర్డు చీఫ్ జస్టిసు, కొచ్చిన్)
2. శ్రీ కేశవ్‌లాల్ కె. షహా (మైసూరు ప్రీమియర్ మెటల్ ఫేక్టరీ)
3. శ్రీ ఎ. ఎమ్. ఎమ్. అరుణాచలం (స్వస్తిక్ అండ్ కంపెనీ)

దేశీయ - విదేశీయ వ్యాపారమునకు అన్ని వసతులు ఇవ్వబడును. అంగీకరింపబడిన కాతాలను, స్టెర్లింగ్. డాలర్ తదితర విదేశీయ క్రెడిట్లు ఏర్పాటు చేయబడును.

అన్ని విధములైన బ్యాంకింగు వ్యాపారము జరుపబడును.

1 నుంచి 12 నెలలవరకు డిపాజిట్లు అంగీకరించబడును. రేట్లువివరములు అడిగి తెలుసుకొనవచ్చును.

కల్లూరి గోపాలరావు
మద్రాసు బ్రాంచి మేనేజరు



డబ్ల్యు. జి. గ్రౌండ్‌వాటర్
జనరల్ మేనేజరు.

భారత

విద్య, పరిశోధన, పారిశ్రామిక, ఇంజనీరింగుల యభివృద్ధికై గత 25 సంవత్సరములు శక్తివంచనలేక కృషిచేసి త్వరలో తన

రజతోత్సవమును జరుపనున్నది



ది ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు:
కర్మాగారము: } **మచిలీపట్టణము.**

బ్రాంచీలు:
- 4 బ్లాకర్సు రోడ్, మౌంట్ రోడ్, మద్రాసు
- ఏషియన్ బిల్డింగ్స్, నికోల్ రోడ్, బల్లార్డ్ ఎస్టేట్, ఫోర్టు, బొంబాయి.

ప్రతినిధులు వున్న చోట్లు:

న్యూఢిల్లీ - హైదరాబాదు - కటకం - విశాఖపట్నం - కొలంబో.

పరిపూర్ణత్వము


శ్రీపో హేరాయిల్

ప్రశాంతము మరియు ప్రథమశ్రేణి

GANGA WORKS • ADYAR • MADRAS • 20

INSIST ON

"BUTTERFLY"



BRAND PAPERS

MANUFACTURED BY:

M/s. SAMUEL JONES & Co., (EXPORT) Ltd., LONDON

We solicit indents for all kinds of Papers including their specialities.

Coated Papers, Gummed Papers, Gummed Tapes, Self Adhesive Tapes etc., for all Industries.



We hold stocks of Printing Inks manufactured by:

M/S. COATES BROS. (INKS) LTD.

LONDON & CALCUTTA.

And other printer's sundries.

Phone: 3519 | Tel: "PRESUNDRY"

K. ORR & COMPANY,

40, Chinnathambi Street, MADRAS-1



కిర్లోస్కర్ పంపుసెట్లు


2000 మంది రైతులు ఆంధ్ర దేశంలో ఉపయోగిస్తున్నారు!



- చెరకు గానుగలు

గుంటూరు - కృష్ణ - ఉభయగోదావరి జిల్లాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లమయిన మాకు వ్రాయండి.





డీసెల్ - కోల్డు స్టార్టింగ్

ట్రాక్టర్లు

●

కెరొసిన్ ట్రాక్టర్లు

●

వ్యవసాయ పనిముట్లు

●

స్పేరు సామానులు - సర్వీసింగు

గ్యారంటీ!

పోస్టు బాక్సు : 77

పార్కు రోడ్డు ★ విజయవాడ.

తంతి: "Magnet"

ధాతువర్ధని

[illegible] కాళ్లనొప్పులు బలహీనత, [illegible], [illegible], అతిమూత్రము [illegible] శక్తి నిచ్చును. [illegible] రు. 4-12-0, వి. పి. రు. 0-14-0.

అబలసుధ

స్త్రీల [illegible] రోగములు, [illegible], [illegible], తలనొప్పి, [illegible], [illegible], నిద్రపట్టకుండుట, [illegible], బలహీనత, [illegible] పోగొట్టును.

[illegible] రు. 5-0-0. వి. పి. రు. 0-14-0

అమృతప్రాస

[illegible], [illegible], [illegible] నొప్పులు, నడుము నొప్పులు, [illegible], [illegible] వృద్ధిచేయును.

[illegible] రు. 3-8-0, వి. పి. రు. 0-14-0.

ఇండియన్ మెడికల్ హాల్

[illegible] : : విజయవాడ-2.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్,

విజయవాడ.

సీజను డిపాజిట్లు

పోస్టాఫీసులలోను, బ్యాంకు బ్రాంచీలలోను, సీజను డిపాజిట్లు మూడు నుండి తొమ్మిదినెలల వరకు రూ. 100/- అంతకుపైన అంగీకరించబడును. సంవత్సరమునకు నూటికి రూ. 4-8-0 లు చొ॥ వడ్డీ ఇయ్యబడును.

మం. సూర్యనారాయణ,

మేనేజింగ్ డైరక్టరు.

శ్రీ లక్ష్మీ విలాస్

మోడరన్ కేఫ్

(రిజిష్టర్డు)

బెజవాడ (విజయవాడ)

బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ హోటల్

హెడ్డాఫీసు:
గాంధినగర్
ఫోన్: 174-A



బ్రాంచి:
సాహారంగంచౌక్
ఫోన్: 174

క్రొత్తగా నిర్మింపబడినది.

పుష్కలముగ గాలి వెల్తురు కలది.

కుర్చీలు మొదలగునవి చక్కగా అమర్చబడిన సింగిల్, డబుల్ రూములు. స్నానపుగదులు చేర్చబడినవి. ఫ్లష్ఔట్, శానిటరీ ఫిట్టింగులు. భోజనముకు, టిఫినుకు, స్త్రీలకు కుటుంబములకు విడి ఏర్పాట్లు. సరసమైన ఛార్జీలకు ఎల్లరకు రుచికరమైన ఉత్తమమైన భోజనము, టిఫిను.

శుచి - శుభ్రత - నాణ్యత - సర్వీసు - మా లక్ష్యము

పద్యకథావాఙ్మయము



శ్రీ నేలటూరి వెంకటరమణయ్య

ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో కథా వాఙ్మయము క్రొత్తదని పలువుర యభిప్రాయము. మన కథా వాఙ్మయము రెండు విధములైనది, పద్యకథావాఙ్మయము, గద్య లేక వచన కథావాఙ్మయము అని. ఈ నవీనత్వము రెండవతరగతి కథావాఙ్మయమునకు చెల్లును గాని మొదటిదానికి చెల్లదు. కథలుచెప్పుటయు ఆధునికులు నూతనముగ కల్పించిన విద్యకాదు; వినియుంగాని చదివి యానందించుటయు గాని ఆంధ్రులకు నేడు నూతనముగ సంప్రాప్తమైన గుణము కాదు. ఈ రెండును ఆంధ్రజాతితో కూడా పుట్టినవి. ఈ యంశమునే ఎఱ్ఱాప్రెగ్గడగారు 'గాసటబీసటే చదివి గాథలు త్రవ్వ తెనుంగువారికిన్' అను మాటలతో వ్యక్తపఱచియున్నారు.

పద్యకథల యుత్పత్తికి కారణము:—

కథలు ప్రజావాఙ్మయమునకు జెందినవి. విద్యావంతులకంటె పామరజనుల నిమిత్తమే యవి బయలుదేరినవని నా యభిప్రాయము. కథకులెల్లరొకప్పుడు జనసామాన్యమునకు సుబోధమగు వాడుకభాష యందు పాడిమాటలతో కథలు చెప్పుట సహజము. కాని యవి లిఖితరూపముగ బరివర్తన మందినపుడు వ్యాకరణవిరుద్ధముగాని పలుకుబడిభాషయందు వ్రాయబడుచువచ్చినవి. ఇట్టి వచన కథలు మన ప్రాచీన వాఙ్మయమున గానరావు. అన్యభాషలయందు గలవు. దీనికి కారణము లేకపోలేదు. ఛందోబద్ధముగాని వ్రాత వ్రాత కాదని మన పూర్వికులు దలచిరి. కావున పదునాఱవశతాబ్దము వఱకును మన వాఙ్మయమున వచన రచన పొడచూపలేదు. ఏ విషయమునుగూర్చి గ్రంథము రచింపఁబడినను నది పద్యరూపమున బయలువెడలెడిది. ఒక కథలేకాదు, వ్యాకరణములు నిఘంటువులు వైద్యగ్రంథములు ఇవి అవి అననేల అన్నియు పద్యగ్రంథములే. గణితము వ్రాయువారుకూడ ఈ మార్గమునె యవలంబించి బాలురు చేయుటకై యిచ్చెడి లెక్కలు సైతము 'ఖర్జూరఫలములు గణికుండు కొనివచ్చి సగపాలు మోహంపు సతికినిచ్చె' యని పద్యరూపమున వ్రాసిరి. ఇందువలన వచనరచనకు ఆదరము లేకపోయినది.

మన పద్యకథావాఙ్మయమును మూఁడు భాగములుగ విభజింపవచ్చును. (౧) భాషాంతరీకరణములు. (౨) అనుకరణములు. (3) స్వతంత్ర రచనలు.

(౧) ఈ తరగతికి జెందినవి రెండు లభ్యమైనవి. ఇందొకటి కేతన కృత దశకుమారచరిత్రము[1]: ఇది దండ్యాచార్యుని సంస్కృత గద్య దశకుమారచరిత్రమునకు ఆంధ్రీకరణము. ఇందువల్లనే యితనికి 'అభినవదండి' యను పేరు కలిగినది. ఇతఁడు తన కవిత్వమువలన తిక్కనను మెప్పించెనట. దశకుమారచరిత్ర తిక్కనకే యంకితమీయబడినది. కవిత్వము చక్కనిదే; కానియంత ప్రశస్తమైనది కాదు. "కేతన రసోచితముగఁ బద్యములు వ్రాయుటలో మిగుల నేర్పుగలవాఁడు. శృంగారరసమున నీకవి మిగుల మెలకువ జూపును. స్త్రీవర్ణనమున నీకవి కచకుచాదివర్ణనముల కెడమీయఁడు. సంభోగశృంగారముగూడఁ గొన్నితావుల మనోహరముగ సభ్యముగ వ్రాసియున్నాఁడు. కేతన స్త్రీవర్ణనము మనోజ్ఞముగ నుండును. పాకడయుఁ జవిగొలుపుచుఁ గ్రొత్త తీరుతీయములతో బింకముగ నుండును" అని యొకానొకరు వ్రాసియున్నారు. దీనిఁబట్టి చూడగా కేతన మహా మడికట్టుకొనియుండిన కవియనియుఁ, గచకుచాదులను ఒల్లనివాడనియు, సంభోగాది వర్ణనలను మక్కువబట్టుకొని నియమనిష్ఠలతో చేయువాడనియుఁ దోఁచవచ్చును. ఇది విచారణీయము. కేతనకు ఈ విమర్శకు లిచ్చిన యోగ్యతాపత్రములో నెక్కువభాగము దండికి జెందవలసియున్నది. అచ్చటచ్చట మార్పులల్పములు గానవచ్చుచున్నను దండిగ్రంథమున కిది యాంధ్రీకరణమనుట మఱువరాని విషయము. కథకునికి ముఖ్యముగ నుండవలసిన గుణములు రెండు, కల్పనాకౌశల్యము, కథనపు నేర్పు. కేతనయం దీ గుణము లెంతమాత్రము కలవో కనుగొనుటకు సాధ్యము కాదు. ఆంధ్రీకృత దశకుమారచరిత్ర మూలమున వీని గనుటకు వీలు కాదు; అందు వ్యక్తమగు గుణములు దండ్యాచార్యునికిఁ జెల్లును గాని కేతనకు చెల్లవు.

ఈ తరగతికి చేరిన గ్రంథము మఱియొకటి కలదు; ఇది కొఱవి గోపరాజ కృత సింహాసన ద్వాత్రింశిక. దీని మాతృక యెద్దియో తెలియదు; కాని యిది స్వతంత్ర గ్రంథము గాదనియు సంస్కృతమున కాంధ్రీకరణమనియుఁ గవియే చెప్పియున్నాఁడు—

> ఈసరసోక్తి కావ్యమొకఁ డిమ్ములఁ సంస్కృతభాష నచ్చుగాఁ
> జేసిన నట్ల వీఁడు మఱి చేయుట యేటికి యంచుఁ జెప్పఁగాఁ
> జేసి యనావరంబురక చేయుఁడు డీ విలుకానికి తూటుగా
> నేసిన నందె పాఱ మఱి యేసినవానిద నూటిగావునన్.

కావున మాతృకయత్కృతియో తెలియరాకున్నను, సింహాసన ద్వాత్రింశిక యనుపేరుగల యొక సంస్కృత గ్రంథమున కాంధ్రీకరణమని నిశ్చయమగుచున్నది.

కొఱవి గోపరాజు క్రీ. శ. ౧౫ వ శతాబ్దారంభమున నుండెను. శ్రీనాథుని సమకాలికుఁడు. ఇతని పెదతాతయగు అబ్బయ పుత్రులగు చాచయసింగయలు రాచకొండప్రభువైన యనపోత కుమార సింగయకు మంత్రులు. ఈ సింగయయే రసార్ణవసుధాకర కర్తయైన సర్వజ్ఞసింగనృపతి. ఇతఁడు క్రీ. శ. ౧౩౭౫ నకు దరు

1. దశకుమారచరిత్రము (వావిళ్లముద్రణము) పుట. 8.

వారి రాజ్యాభిషిక్తుఁ డాయెను. ఇతని మంత్రులగు బాచయసింగన లప్పటివారే కావలయును. వారి పినతాత గోపయామాత్యుఁడు గోపరాజు క్రీ. శ. ౧౫ వ శతాబ్దారంభమున నుండెననుట యొప్పును.2

ఆ భారతపర్వత్రయము, మీ భారతవర్షమెల్ల దెలుఁగ దెనుఁగునన్
శ్రీభారతిగతిఁ జెప్పిన, నాభావుకమును దలంతు నన్నయభట్టున్
వేములవాడకవిచిర్యై, వేములవాడం జరించు వేములవాడం
డామెఱసిన భీమునినుతి, భీముని బలభీము విమతభీమునిఁదలతున్.

అనఘుహుళక్కిభాస్కరు, మహామతిపిల్లలమఱ్ఱి వీరరా
జును ఘను నాగరాజు, గవిసోమునిఁ దిక్కనసోమయాజిఁ, గే
తనకవి, రంగనాథు, సుచితజ్ఞుని కొల్లన, నాచిరాజసో
మన, నమరేశ్వరుం, దలఁతు మల్లులచంద్రుల సత్కవీంద్రులన్

ఈ కడపటి పద్యమున పేర్కొనఁబడిన పిల్లలమఱ్ఱి వీరరాజే జైమిని భారతాది బహుకావ్యకర్తయైన పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడని భ్రమించి శ్రీ శాస్త్రిలవారితఁడు పినవీరభద్రుని సమకాలికుఁడనియు ౧౪౫౦ వఱకును జీవించియుండెననియు వ్రాసినట్లు తోఁచుచున్నది. ఇచట పేర్కొనబడిన పిల్లలమఱ్ఱి వీరరాజు పినవీరభద్రుఁడు. కాఁడు ఇతఁడు పెదవీరరాజు, శ్రీనాథునికి గురువు. ప్రోలయ వేమారెడ్డి సమకాలికుఁడు; క్రీ. శ. ౧౪ వ శతాబ్ద మధ్యమున నుండెను. శ్రీనాథుఁడు దన హరవిలాసకృతికలో దన 'బాలసఖుఁ'డగు నవచింతయత్రిపురాంతకుని ప్రశంసించుచు—

చిన్నటనాఁడు సత్కరుణ పిల్లలమఱ్ఱి మహాప్రధాని పె
ద్దన్న గురూత్తముండు దగనక్షరశిక్షయు శైవమార్గమున్
పన్నతియుం వివేక పరిపాటియునుం గృపచేసె నట్టి నే
యన్నకు నట్టి సెట్టి త్రిపురాంతకునిం దగు బ్రస్తుతించెదన్

అని వ్రాసియున్నాఁడు. కావున గోపరాజుచే పేర్కొనఁబడిన పిల్లలమఱ్ఱి వీరరాజే పిల్లలమఱ్ఱి పెద్దన్నయగునుగాని క్రీ. శ. ౧౫ వ శతాబ్దాంతమున సాళువ నరసింహరాయల యాస్థానమందుండిన పినవీరభద్రుఁడు కాఁజాలఁడు. కందుకూరి వీరేశలింగం పంతులుగారు పిల్లలమఱ్ఱి పినవీరన్నకు పెదవీరన్నయను అన్న యొకఁడుండెనని వ్రాసిరి. 'తాతయుఁ దండ్రియు నగ్రభ్రాతయునుం దాను భువనభాసురకృతినిర్మాతలు' అను జైమినీభారత పద్యమువల్ల నీతనికి గవియైన యన్నయొక్కఁడుండెనని నిశ్చయమగుచున్నది. అతనిపేరు పెదవీరభద్రుఁ డనుట కే యాధారమును గానరాదు. తాతపేరు మనుమనికి పెట్టు నాచారమును బట్టి చూడఁగా నితని తాతపేరు వీరభద్రుఁడనియు నతఁడే హరవిలాసమున పేర్కొనబడియుండు పిల్లలమఱ్ఱి మహాప్రధాని పెద్దన్న యనియు నూహించుట కవకాశము గలదు.

2. బ్ర. శ్రీ. వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు (సింహాసనద్వాత్రింశిక, పీఠిక,—ఆం. సా. ప. ముద్రణ, పుటలు ౪౫-) క్రీ. శ. ౧౪౨౦, ౧౪౪౦ మధ్య గోపరాజుండెనని వ్రాసినారు. వీరి కాలనిర్ణయమున కాధారము సింహాసన ద్వాత్రింశికలోని యాంధ్రకవి స్తోత్రము.

సంస్కృత సింహాసనద్వాత్రింశతి తత్పూర్వము విరచింపఁబడియుండవలయును. కాకతీయయుగమున రుద్రదేవుని యనంతరము రచింపఁబడెనని తెలుపుటకు గ్రంథాంతర్గతమైన సాక్ష్యము కొంత కానవచ్చుచున్నది. ఇరువదియొకటవ కథయందు గ్రహీలుని యుదంతమున నతఁడు—

“..................యోగవిద్యతోఁ
గాకతిమూలశక్తి గని గావరించిన పైడిచట్టునా
నేకశిలాభిధానమున నెన్నికకెక్కు ధరిత్రిలోన నే
పోకలఁబోనియట్టి సిరిపుట్టినయింటికి నొగ్గకంటికిన్!

నందనగంధులున్విటులు నాణెలు దానవినోదులున్ ప్రభా
సుందరమూర్తులుం గవులు శూరులు పెద్దలు మల్లసిల్ల సం
క్రందన వైభవాఢ్యుఁడగు కాకతిభూపతి రాజ్యలక్ష్మిఁ జెం
పొందెడు నప్పురంబున మహోత్సవలీలలనుండె నేర్పునన్.

అని కాకతిభూపతి రాజ్యలక్ష్మిఁ జెంపొందెడు ఏకశిలాభిధానమున నెన్నికగన్న యోరుగల్లు పేర్కొనఁబడియున్నది. ఓరుగల్లు కాకతీయులకు గణపతిదేవుని కాలమున నఁగా క్రీ. శ. ౧౨౦౦ ప్రాంతమున రాజధాని యాయెను. క్రీ. శ. ౧౩౨౩ లో ప్రతాపరుద్రదేవుని పతనముతో గాకతీయుల యేలుబడి సమాప్తినందెను. కావున సంస్కృతసింహాసన ద్వాత్రింశిక కాకతీయయుగమున క్రీ. శ. ౧౨౦౦–౧౩౨౩ ల మధ్య రచియింపఁబడెనని నిశ్చయమగుచున్నది. ఇంతదూరము ఈ కాలనిర్ణయచర్చ కిచట నావశ్యకత యేమి? యను ప్రశ్న యొకటి బయలుదేరవచ్చును. మొదట దీని మూలమున కాకతీయయుగమున నాంధ్రదేశమున విద్వజ్జనులకు గథావాఙ్మయముపై నభిరుచి హెచ్చినదని యూహింపఁదగుచున్నది. మఱియుఁ బ్రథమాంధ్ర పద్యకథానికాయమనదగు కేతనకృతాంధ్రీకృత దశకుమారచరిత్రయును సంస్కృత సింహాసన ద్వాత్రింశతియు గొంచెమించుమించుగ నేకకాలమున విరచింపఁబడినవగుటచేత, సంస్కృతకథాగ్రంథముల నెన్నిటినో చూచి సంస్కృతమెఱుంగని యాంధ్రప్రజలకొఱకు కేతన దశకుమారచరిత్రను తెనుఁగుఁ జేసెనను తలపున కెడము గల్గుచున్నది.

పైవిషయముల సత్యాసత్యము లెట్లున్నను గోపరాజకృత సింహాసన ద్వాత్రింశిక మన పద్యకథావాఙ్మయమున నత్యున్నత స్థానమున కర్హమైనది. అనర్గళమైన కవితాధార, కథారచన కనువైన శైలి, మధురమైన భాష, వర్ణనల పొందిక ఈ గ్రంథమున సర్వత్ర కానవచ్చెడు గుణములు. కథాసరణిని యవిచ్ఛిన్నముగ నడుపుట యందుగాని గోపరాజు నేర్పిట్టిదియని నిశ్చయించి చెప్పుటకు వీలుగాదు. ఇందలి కథాసరణి నిరాఘాటముగ సాగునదియైనను అందందు అడ్డంకులు లేకపోలేదు. ఒక యుదాహరణము. ౧౪ వ కథయందు కమలాకరుని దేశాటనవర్ణనవ్యాజమున కవి యాంధ్ర ఛందస్సునుగూర్చి ౨౨ పద్యముల ఉపన్యాసమును కథయందు చొప్పించియున్నాఁడు. ఇట్టి వింకను గలవు. కాని దశకుమారచరిత్రవలె సింహాసన ద్వాత్రింశికయు సంస్కృతగ్రంథమున కాంధ్రీకరణము. కావున యందలి గుణలోపములు మాతృకారచయితలకు జెందునుగాని అనువాదకులకు జెందవు. కాని యీ యమూల్య కథాగ్రంథము

సాంధ్రీకరించి యాంధ్రలోకమునకు ప్రసాదించిన గోపరాజు మిక్కిలియు ప్రశంసాపాత్రుఁడు. కళాభిమాని యొక్క నాదరమునకు పాత్రమేగాదు గోపరాజు సింహాసన ద్వాత్రింశికపాత్రము—చరిత్రకాఁడఁతని నోడిభాగస్వామి—అట్లనుటచే సింహాసనద్వాత్రింశికయొక చరిత్రగ్రంథమని యెంచరాదు. కాకతిరాజుల చరిత్రకాని, వారి రాజ్యాంగ వర్ణనకాని, దండయాత్రలుగాని యందులేవు; కాని యప్పటి యాంధ్రుల జాతీయజీవనము నందు ప్రతిబింబితమైనది. అందలి కథలన్నియు నాదినుండి పరంపరగ ప్రచారమునందుండినవే. కాని యందలి పాత్రలన్నియు గాకతీయుల నాటి యాంధ్రుల రూపుధరించినవి; వేషభాషలును నాచారవ్యవహారములును అప్పటివే. ఒక యుదాహరణము. తృతీయాఖ్యానమున ఆఱవ బొమ్మకథయందు వసంతోత్సవసందర్భమున విక్రమార్కుఁడు జలక్రీడ యొనర్చిన తరువాత యతని యంతఃపురకాంతలు వస్త్రములు ధరించిరని తెలుపుచు నలువదియొనిమిది పేర్లుగల చీరలను పేర్కొన్నాడు. ఈ పట్టికవలన నప్పటి యాంధ్రస్త్రీ లెట్టి చీరల గట్టుకొనువారో తెలియవచ్చుచున్నది. ఇందు కామవరంబులును మారవరంబులును ముఖ్యముగ గమనింపఁదగినవి. ఇవి రెండును వేంగిమండలములోని రెండు గ్రామముల పేర్లు. ఈ గ్రామములు రెండును నాకాలమున చీరల నేతయందు ప్రఖ్యాతి కెక్కియుండెనని తెల్లమగుచున్నది. కావున గోపరాజ కృత సింహాసనద్వాత్రింశిక కాకతీయయుగ చరిత్ర రచన కమూల్యమగు నాధారముగ నున్నది.

ఈ తరగతికి చేరినవే యాంధ్రీకృత పంచతంత్రగ్రంథములు. మనకు దొరియవచ్చినవి తెనుగు పంచతంత్రములు నాలుగు కలవు. ఇందు ప్రాచీనతమమైనది నష్టమైపోయినది; మడికిసింగనకృతమైన సకలనీతిసమ్మతమునందు పేర్కొనబడినది. రచయిత యెవ్వరో తెలియదు. ఉదాహృతములైన పద్యములనుబట్టి చూడగా రచయిత కవిత్వము చక్కఁగ జెప్పగలవాఁడని తోఁచుచున్నది. 'ఈకవి లభించుచున్న పంచతంత్రముల కర్తలకంటె ప్రౌఢుఁడని వెంకటనాథాదుల పద్యములఁ బోల్చిచూచిన నెఱుంగవచ్చును' అని శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారనుచున్నారు[3]. అందందు గానవచ్చు పద్యముల నాధారపఱచుకొని కవిత్వ గుణవిశేషములను నిర్ణయింపఁదలపెట్టుట సమంజసము గాదు; కావున రామకృష్ణకవిగారి యభిప్రాయముతో నేకీభవించుటకు మనసొప్పకున్నది. ఇదిగాక ఇప్పుడు మనకు లభ్యములైన పంచతంత్రగ్రంథములు మఱి మూఁడు కలవు. అందు మొదట పేర్కొనదగినది నారాయణ కవికృతము; ఇతఁడు కపిలేశ్వర పురుషోత్తమ గజపతులకాలమువాఁడు; కవిత్వము రసవంతమైనదే. ఇతని కవిత్వము సలక్షణమైనదయి చక్కని తెలుగు పదములతో గూడి యున్నది' అని వీరేశలింగముగారి యభిప్రాయము[4]. రెండవ పంచతంత్ర రచయిత భానయ; ఇతఁడు కృష్ణరాయల సమకాలికుఁడు; ఇతని గ్రంథ మిప్పుడె ముద్రితమైనది; ఇంకను ప్రకటితము గాలేదు. కవిత్వాతిశయమున నితఁడు నారాయణకవికి దీసిపోవువాఁడు గాడు. మూడవవాఁడు దైచరాజు వెంకటనాథుఁడు. ఇతనిది నారాయణకవిగ్రంథముకంటె రసవంతమైనదని విమర్శకులందఱు దలఁచు లభిప్రాయపడుచున్నారు; కాని అభిప్రాయభేదమున కెడమున్నది. నారాయణకవి వర్ణనల నతిశయముగ పెంపక కథయొక్క నడకను కుంటుపడనీయక గ్రంథరచనను సాగించినాడు; భానయ గూడ నితనిమార్గమునే పట్టినాఁడు; కాని వెంకటనాథుని పద్ధతి వేఱు; ఇతని గ్రంథమున వర్ణన లెక్కువ. ప్రబంధఫక్కియం దెల్లయెడలను ప్రతిబింబించుచున్నది; ప్రబంధధోరణి నచ్చినవారికి అతని కవిత్వమె మెఱుగెక్కినదిగ దోచును; వర్ణనాడంబరము లేని కవిత్వమునం దభిమానముగలవారికి నారాయణకవియే యధికుఁడను నభిప్రాయము గలుగుట సహజమే; కథను నడుపుటయందు ఒక్కొక చో ఒక్కొక దారినిబట్టినను అందఱును సమర్థులె. వెంకటనాథ నారాయణ కవులనుగూర్చి కీ. శే. కళాప్రపూర్ణ డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు చెప్పినమాటలు స్మరింపదగినవి: 'కథానిర్వహణంగురించి ఆలోచిస్తే మాత్ర మొకరి కొకరు తీసిపోరు. కొన్నిచోట్ల వెంకటనాథునిది పైచేయి అవుతుంది; కొన్నియెడల నారాయణకవిదే అవుతుంది. పంచతంత్రము నీత్యుపదేశానికి పుట్టినది గనుక, ఆ నీతులు చెప్పడములో సంస్కృతశ్లోకాలకున్న పాకము, బింకము తెనుగు పద్యాలలోని కెవరు ఎక్కువ సాగా తెచ్చినారో ఆలోచిస్తే ఇద్దరినీన్ని మనము మెచ్చుకోవలసినదే. సంస్కృత పంచతంత్రశ్లోకాలను కంఠస్థముచేసి ప్రాస్తావికముగా పఠించవచ్చును. అట్లె పాకముగా, బింకముగా, సుత్తముగా ఉన్న తెలుగు పద్యములను అనేకములను ఇద్దరు కవుల గ్రంథాలనుంచిన్ని ఉదాహరించవచ్చును."[5] నారాయణరావుగారి వాక్యము లన్నియు భానయకును అన్వయించును.

వెంకటనాథుని కవిత్వమున ఇతర పంచతంత్రకర్తలయందు గానరాని విశేషగుణము ఒకటి యగపడుచున్నది. తరువాతి యుగ కథాకావ్యయుగమున దానికి ప్రాధాన్యత గలుగుటవలన దాని నిచ్చట ఇంచుక ప్రస్తావించుట యుక్తమని తోఁచెను. కథాకావ్యయుగమున నితఁడు 'వాస్తవికపద్ధతి'కి దారి చూపెను. కవిత్వమునకు నవీన గుణ ప్రదాతుఁడైన నాచనసోమనాథుని మేలుబంతిగ గొని యతఁడాంధ్ర కవిత్వమున నూతనముగ ప్రవేశపెట్టినపద్ధతి నవలంబించెను. ఏ వస్తువును గాని వర్ణింపవలసినపుడు ఆ వస్తువునకు సహజములగు వంగములను జాలవిశదముగ యది వాచకుల చక్షువులకు గోడకట్టినట్లుగ వర్ణించుట నాచనసోముని కవనమందలి నవీనగుణములలో నొక్కటి. దీనిని వాస్తవికపద్ధతి యనవచ్చును. వెంకటనాథుఁడు తన గ్రంథమందు పెక్కుతావుల నీ పద్ధతి నవలంబించినాడు. ఈపద్ధతి మన పద్యకథానికయం దెట్టిమార్పునకు గారణభూతమాయెనో ముందు వివరింపఁబడును. వెంకటనాథుని కవిత్వమున గానవచ్చు మఱియొక విశేషము కల్పనాచాతుర్యము. నారాయణకవియు భానయయు సంస్కృత పంచతంత్రములోని కథలనుమార్పక యథారీతిని చెప్పుటతో దృప్తినందిరి. వెంకటనాథుఁ డట్లు గాదు; బంగారమునకు వెలిగారమట్లు సంస్కృతమున లేని కథాంశములఁ జేర్చి హృదయాహ్లాదముగ కథానిర్మాణము గావించెను. ఒక యుదాహరణము చాలును. మేకు తోకకు ముడిచిన కోతికథకు సంస్కృతమున లేని

3. మా. సకల నీతిసమ్మతము—ఉపోద్ఘాతము, పుట ౮.
4. ఆంధ్ర కవులచరిత్ర. పుట 33౭.
5. భారతి సం. ౧౯ పుట. ౬౩౨ (వృష, జ్యేష్ఠము)

యుపోద్ఘాతమును దగిల్చి శృంగారయుక్తముగా నుండుటచే స్వీయుక ధర్మము ననుసరించి తన కబ్బమున శృంగారమునకు ప్రాధాన్య మొసంగి భోగినీస్త్రీని ప్రస్తుత కథకు కథానాయికఁ గావించెను. కథకుడగుటచే గథయందు నూతనాంశములఁ జేర్చి పెంపొందించెను. వాస్తవికకవియగుటచేఁ దనకాలమందలి భోగినుల ప్రవర్తనలను, విషచికిత్సాపద్ధతులను వాస్తవముగాఁ జెప్పన వివరించెను. కాని ఈవర్ణనలు కొన్నితావులయందు కథనవేగమును సాగనీయక నష్టపరుచుచున్నవి; కథాశిల్పదృష్టిని చూచిన నిది దోషముగాని గుణము గాఁజాలదు.

అనుకరణములు:

అనుకరణము లనఁగా పాతకథలను గ్రహించి నూతనమార్గమున రచించుట. ఇట్టివి పెక్కుగలవు. వానియందు ముఖ్యమైనవానిని ఇచట పేర్కొనుచున్నాను. (౧) వెన్నెలకంటి యన్నయ్యవిరచిత షోడశకుమార చరిత్ర. (౨) జక్కన విక్రమార్క చరిత్ర. (౩) అనంతుని భోజరాజీయము. (౪) [illegible]కృతి [illegible] నీతి కథానిధానము.

(౧) వెన్నెలకంటి యన్నయ్య కాలమిది యని నిర్ణయించుటకు తగు సాధనములు లేవు. ఇతని షోడశకుమార చరిత్ర సంపూర్ణగ్రంథముగ లభ్యము కాలేదు. కృత్యాది లేకపోవుటచే గ్రంథకర్త చరిత్రను నిర్ణయించుటకు తగు సాధనములు లేకపోయినవి. అశ్వాసాద్యంతములనుబట్టి మాత్రమే యితఁడు వెన్నెలకంటి [illegible] సూరామాత్యుని పుత్రుఁడనియు [illegible]. ఇతని కాలమును నిర్ణయించుటకు [illegible]

"సరసాంగిన సత్కా[illegible] పరీక్ష కృష్ణకంధరాఖ్యా
స్వర నారాచ భావవిరచిత భోజనృప విద్యానిసం
[illegible] శాస్త్రగ్రంథ సిద్ధాంత వి
[illegible]విజ్ఞాన కవిత్వ [illegible] సర్వజ్ఞ సోమేశ్వరా."

ఇందు పేర్కొనఁబడిన [illegible]యందును కృష్ణకంధర నామము గలవారు [illegible]. ఒకఁడు రాష్ట్రకూటవంశజుఁడగు ముమ్మడి కృష్ణసేనాపతి. ఇతఁడు క్రీ. శ. ౯౩౯ మొదలు ౯౬౮ వఱకును మాన్యఖేటపురము రాజధానిగ దక్షిణాపథము నేలెను. రెండవ వాఁడు దేవగిరి యాదవవంశజుఁడు సింఘణుని మనుమఁడును జైతుగి పుత్రుఁడును నగు కృష్ణుఁడు. ఇతఁడు క్రీ. శ. ౧౨౪౭ మొదలు ౧౨౬౦ వఱకును రాజ్యము నేలెను. ఈ పద్యమునందు జెప్పఁబడిన కృష్ణకంధరుఁడు రాష్ట్రకూట ముమ్మడి కృష్ణుడే కాని యాదవకృష్ణుఁడు కాఁడని నా యభిప్రాయము. ఏలనఁగా నితనితో కూడ పేర్కొనిన భోజుని (క్రీ. శ. ౧౦౧౦—౧౦౫౦), జగదేకమల్లుని (౧౦౧౮—౧౦౪౨), సర్వజ్ఞ సోమేశ్వరుని (౧౧౨౬—౧౧౩౮) కాలక్రమము దప్పక చెప్పియున్నాఁడు. మఱియు కృష్ణకంధరుఁడు సత్కావ్యపరీక్షయందు నిపుణుఁడని పైపద్యమున జెప్పియున్నది. రాష్ట్రకూట కృష్ణకంధరుఁడు కవిజనపోషకుఁడు. పొన్నకవి భువనైకరామాభ్యుదయ గతప్రత్యాగతములను కన్నడకావ్యములను జెప్పి యతని మెప్పునకు పాత్రుఁడై యతనిచే ఉభయకవి చక్రవర్తి యను బిరుదుబడసెను; యాదవకృష్ణకంధరుఁడు కళాపోషకుఁడనుట కాధారము గానరాదు. కావున ఈ పద్యమున కృష్ణకంధరుని యాద్యమున జెప్పియుండుటవల్లను నతఁడు సత్కావ్యరాగము పరీక్షకుఁడనియు వచించుటవల్లను నతఁడు రాష్ట్రకూట కృష్ణుఁడే కావలయును. కడపటివాఁడగు సర్వజ్ఞ సోమేశ్వరుఁడు క్రీ. శ. ౧౨ వ శతాబ్దిమధ్యనుండినవాఁడగుటచే వెన్నెలకంటి సూరామాత్యుఁడును నితని పుత్రుఁడగు యన్నయయును తరువాతివారగుదురు. మఱియు షష్ఠాశ్వాస ప్రారంభమున—

"శ్రీహర్ష ముఖ్యసుకవి స
దాహిత కావ్యప్రపంచ మాధుర్య సుధా
గాహన ధీరరసిక
వ్యాహారవిహార మంత్రియన్నయసూరా."

యను పద్యమున శ్రీహర్షుని కావ్యము పేర్కొనబడినది. కావ్యకర్తయగు శ్రీహర్షుఁడు క్రీ. శ. ౧౨ వ శతాబ్దమునన్నయున కాన్యకుబ్జప్రభువగు జయంతిచంద్రుని యాస్థానమున నుండెను. ఇతనిచే రచింపఁబడిన నైషధము సంస్కృత పంచకావ్యములలో నొకటి. వెన్నెలకంటి సూరయకాలమున నీ శ్రీహర్షకావ్యము ప్రఖ్యాతమై యుండుటవలన నతఁడు క్రీ. శ. ౧౩ వ శతాబ్దమున నుండెనని మన మనుకొనవచ్చును. ఇంకొక విషయము గూడ నీ సందర్భమున మనము విచారింపవలసి యున్నది. అన్నయ పుస్తకనామము 'షోడశకుమార చరిత్ర' దశకుమారచరిత్రను స్మరణకు దెచ్చుచున్నది. దండ్యాచార్యుని దశకుమార చరిత్ర కొంత [illegible] డిన గ్రంథమునకు పేరుపెట్టెను. షోడశకుమార చరిత్ర యను గ్రంథ మొకటి సంస్కృతమునగాని ప్రాకృతమున గాని యున్నట్లు తెలియదు. కేతన గ్రంథమునకు గల్గిన జనాదరణను గని యట్టి గ్రంథమునే యన్నయ రచియించి దానికి షోడశకుమార చరిత్ర యని పేరుపెట్టినట్లు తోచుచున్నది. ఈ యూహ సరియేని, కేతన క్రీ. శ. ౧౩ వ శతాబ్దపు టుత్తరార్ధమున నుండినవాఁడగుటచేత అన్నయ యటు తరువాతివాఁడని చెప్పవలసియున్నది. జక్కన తన విక్రమార్క చరిత్ర పీఠికయందు కృతిపతి యగు జన్నయసిద్ధుని పెదతండ్రి యగు వెన్నెలకంటి సూర్యుఁడొకఁడు రెడ్డివేమ నరపాలకునిచే మహాగ్రహారములు వడసెనని చెప్పియున్నాఁడు. క్రీ. శ. ౧౬ వ శతాబ్ద ప్రారంభమున నుండిన విష్ణుపురాణకర్త వెన్నెలకంటి సూరన వెన్నెలకంటివారిలో పెక్కురు వేమయాయన్న భూతిభూజానికి సత్ప్రబంధము లొసఁగిరనియు దన తాత యొక్క వెన్నెలకంటి సూర్యుఁడనియుఁ జెప్పియున్నాఁడు. తాతయన వంశకర్తయని యర్థము జేసుకొన్నచో విష్ణుపురాణకర్త రెడ్డివేమనరపాలకునిచే మహాగ్రహారములు వడసిన వెన్నెలకంటి సూరన సంతతివాఁడు కావచ్చును. షోడశకుమారచరిత్ర కర్తయగు వెన్నెలకంటి యన్నయయు నతని తండ్రియగు సూరనయు క్రీ. శ. ౧౩ వ శతాబ్దపు టుత్తరార్ధమున నుండిన కేతనకు దరువాతివా రగుటచేతను, క్రీ. శ. ౧౩౨౪ మొదలు ౧౩౫౫ పర్యంతము ప్రజాపాలనము జేసిన రెడ్డివేమనరపాలకుని యాస్థానమున నొక వెన్నెలకంటి సూర్య

యుండుటచేతను, కొంచె మించుమించు నీ లేక కాలముగా రచుట చేతను నీ రోళ్లకే యని తలంచెదను. అనుచేని వేమయగారికి నర్పింపను లిచ్చిన వస్త్రాలకంటెవారిలో అన్నయ్య యొక్కడై యుండవచ్చును.

కాలనిర్ణయచర్చ చాల పెరిగినది. ఇది యనావశ్యకమైన ప్రసంగము గాదు. కాలానుక్రమణిక చరిత్రకు కక్ష్యపంజరము వంటిది. దేశచరిత్రకెట్లో యట్లే వాఙ్మయచరిత్రకును నిది ప్రధానము. అన్నయ్యకాలము నిశ్చయము గాకపోయిన, షోడశకుమారచరిత్ర గానవలన మన పద్య కథావాఙ్మయ మెట్లభివృద్ధి నందెనో యెట్టి పరిణామమును బొందెనో కనుగొనుట సులభసాధ్యము గాదు. అన్నయ్యకు కేతన దశకుమారచరిత్ర మూలగ్రంథమని చెప్పితిని; ఇది కేవలము గ్రంథనామముల పోలికనుబట్టి చెప్పిన మాట కాదు. కథావిన్యాసమున గూడ నీ పోలిక గానవచ్చుచున్నది. దశకుమారచరిత్రయందు మగధరాజైన రాజహంసుని పుత్రుడగు రాజవాహనునియొక్కయు, రాజహంసుని మంత్రుల పుత్రులగు ప్రమతి, మిత్రగుప్త, మంత్రగుప్త, ఉపహారవర్మ, అపహారవర్మ, పుష్పోద్భవ, అర్థపాల, సోమదత్తుల యొక్కయు నాటి సాహస కృత్యములను వర్ణింపబడియున్న షోడశకుమారచరిత్రయందు ఉజ్జయిని భోజుని పుత్రుడగు కమలాకరుని యొక్కయు, మంత్రి తనయులగు బుద్ధిసాగర, వివేకనిధి, కాంతిసింధు, గుణాకర, కరుణాకర, ప్రభాకర, చిత్రకర, సుధాకరుల యొక్కయు; భీమ బల, దీర్ఘబాహు, దృఢముష్టి, విక్రమకేసరి యను దండనాయక తనయుల యొక్కయు; మతిమంతు, కళానిధి సంతతులను పురోహిత పుత్రులయొక్కయు ధీరకృత్యములును వర్ణింపబడినవి. దశకుమారచరిత్రయందు దిగ్విజయార్థము బయలువెడలి రాజవాహనుడు మతంగుడను బ్రాహ్మణుని తోడి కుమారవర్గంబును వింధ్యాటవీ మధ్యంబున బోవుచుండగా నొక బ్రాహ్మణుడు బోయిలకు నున్నవాని గాపాడించి తన పూర్వోత్తరమును దెలిపి పంచకోణ్యమునందొక పాలయేటి యొద్దన ప్రతిష్ఠించియుండు స్ఫటికలింగము నంతిని యుద్ధమై యుండిన సాధన తాంత్రికాచరణమును గాని పాతాళాధిపత్యము వడయుట కతని సహాయము వేడెను. రాజవాహనుడు మిత్రులకు దెలుపక యతనివెంట జనెను. మిత్రులును అతని గానక వెదకుచు నొకరియొక మార్గమునుబట్టి పోయిరి. షోడశకుమారచరిత్రయందును కమలాకరునికిని అతని తోడికుమారులకును నీ తీరున వియోగము కలిగినది. ఇట్టి పోలికలు మఱియు గొన్ని కలవు.

షోడశకుమార చరిత్రలోని కథలు కొంచె మించుగ నన్నియు కథాసరిత్సాగరమునుండి గ్రహింపబడినవే. మృగాంకదత్తుని కథ ముఖ్యమైనది; ఇది షోడశకుమారచరిత్రకు పునాదివంటిది. ఈమూల బంధముమీదనే కావ్యనిర్మాణము సాగినది. కథా సరిత్సాగరము నుండి యన్నయ గ్రహించినది యొక్క మృగాంకదత్తుని కథ మాత్రముగాదు. భేతాళ పంచవింశతిని గూడ నాతడు యథేష్ట ముగ వాడుకొనియున్నాడు. తృతీయ చతుర్థాశ్వాస ములు నష్టమైపోవుటవలన నెన్ని కథలను గొనెనో నిశ్చయించి చెప్పుటకు వీలులేదు. పంచమాశ్వాస ప్రారంభమున భోజనశాలా వనితాచంద్రుల కథయు, జ్ఞానవిజ్ఞానకుమారుల కథయు, చాకిత మదనమంజరికథయు, దేవసేనచరిత్రయు, వైశ్యకన్యకథయు, ధర్మరాజుకథయు గానవచ్చుచున్నవి. మచ్చున కివి చాలును; కథాసరిత్సాగరములో గానరాని కథలును నిందు కొన్ని కలవు. అవియు సంస్కృతి కథావాఙ్మయమునుండి యేర్చికొన్నవే.

కథలు సంస్కృతవాఙ్మయమునుండి సంగ్రహించినవే యైనను అన్నయకథలు చెప్పుటయందు దనకు గల యసామాన్య ప్రజ్ఞను వెల్లడిచేసినాడు. మాతృక యొద్దియైనను కథకుని గొప్పతనము అతడు కథను చెప్పు నేర్పుపై నాధారపడియుండును. కథ యెంతటి సామాన్యమైనది యైనను కథకుడు చతురుడయ్యె నేని శ్రోతలకు సర్వ పర్వము సేయగలడు; నేర్పరికానిని చేతబెట్టి యద్భుతమైన కథ యైనను పాడుచేసి విసుగుపుట్టించగలడు; కథ చెప్పు నేర్పు అభ్యాసమాత్రమున చేకూరునది కాదు; అది సహజము; దైవదత్త ప్రసాదమున పుట్టునది. ఈ నేర్పు అన్నయయందు విశేషముగ గన్పట్టుచున్నది. తియ్యనిమాటలతో తేటతెల్లముగ స్ఫుటము గూర్చినవి; మన అష్టమాకలేక నిరాఘాట వాగ్ధాటిని కథ చెప్ప శక్తియందన్నయకు సమాను లాకాలమున మఱెవ్వరును లేరని నిస్సంశయముగ బలుకవచ్చును. శైలి కథ నడుపుటకనువైన దౌట; సంస్కృతపదభూయిష్ఠము కాదు; నాటుల మాధుర్యము సంస్కృతపదబహుళము గాదు; ప్రక్కతిగుని దీర్ఘసమాసములు లేవు; శబ్దాలంకారములు తక్కువ. అర్థాలంకారములు పాఠకుల దృష్టి మునకు ప్రాసికొనిగావు; వర్ణనాడంబర మెచటను బొడకట్టదు; కాని నవీనల కవిత్వము—ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికాకారులు చెప్పినట్లు 'కవిత్వము నిర్దుష్టము. ఉభయభాషాప్రౌఢి మెండుగ నున్నది.' 'పద్యములు హృద్యములై ధారాశుద్ధిగలవిగా నున్నవి.' కాని 'శైలి మంచన కేయూరబాహుచరిత్రము వంటి విక్రమార్కచరిత్రను, కేతన దశకుమారచరిత్రము బోలియుండును' అని వారు చెప్పు వాక్యమును సంపూర్ణముగ నంగీకరించుటకు వీలులేదు. మంచన అన్నయ్యల శైలి యొక్కతీరైనదే. కేతన శైలియు నాలుగరకిట్టిదేయైనను, మంచన అన్నయ్యల శైలిదనమును శాంకమును సహజసౌష్ఠవమును నందు గానరాదు; ఇక్కడది ప్రబంధశైలి.

విక్రమార్కుని కథలను—మన తెలుగు పసినంతవఱకు— ఆంధ్రవాఙ్మయమున మొదల ప్రవేశపెట్టినవాడు అన్నయ్య. సాహసాంకుని చరిత్ర యప్పటి యాంధ్రలోకమున కత్యంత మాదరణీయ మాయె. శక్కెంద్రాదుల చరిత్రమును అతివృత్తముగ గ్రహించి గ్రంథములు రచింపగడగుటయే దీనికి నిదర్శనము. శౌర్యప్రదర్శన మప్పటివారికి నచ్చినది; రణము ప్రియతమము. ఉప్పెనవలె పొంగి వచ్చి దేశమును ముంచనున్న తురుష్కసేనాసాగరమును తెలియాలి కట్టవలె నడ్డగించి హిందూ స్వాతంత్ర్య మతధర్మములను ఆంధ్రులు సంరక్షించిన కాలమది; వారికి శౌర్యోద్రేకమును గలిగించి రణము నకు బురికొల్ప ననువైన సాహసము విక్రమార్కుని యందంతము. కావున నప్పటి యాంధ్రప్రపంచమున వది గణ్యతనందెను.

అప్పుడు బయలువెడలిన విక్రమార్క కథానకగ్రంథములు మూడు మనకు లభించినవి. వానియందు భేతాళ పంచవింశతి యొకటి. ఇది యెవ్వరిచే నెప్పుడు రచియింపబడెనో తెలియదు. గ్రంథము సంపూర్ణముగ దొరకినను కవి స్వవిషయము చెప్పుకొను గ్రంథాద్యంతములు లేకపోవుటచే నది దెవ్వరిదైనదియు గనుగొనుటకు సాధ్యపడక యున్నది. ఆంధ్రసాహిత్యపరిషత్ గ్రంథాలయ మందలి సంకలన గ్రంథమున పోతిరాజను నతను రచించిన భేతాళపంచవింశతినుండి పద్యములు కొన్ని యుదాహరింపబడి యున్నవి.6 అందొక్కటియు నీ భేతాళపంచవింశతియందు గానరాదు. మఱియు నాంధ్ర సాహిత్య పరిషద్గ్రంథమునం దుదాహరింపబడిన వన్నియు బుర వర్ణనకు జెందినవి. కవిత్వశైలి మన భేతాళపంచవింశతికంటె భిన్నమైనది. కావున దీని కర్త పోతరాజని తలచుటకు వీలులేదు. కాని కస్తూరిరంగకవి విరచితమైన యానందరంగరాట్ఛందమున వికల్ప యతి కుదాహరణముగ భేతాళపంచవింశతిలోనిదని

"చోరగ్రాహ్య సుజాంపశంబు నలినీసంబంధవ్యతీతంబు ది
క్పారీమార్తికదర్పణంబు రజనీకాంతా మనోహారి వి
స్ఫారాంభోధితరంగకారి గిరిజాప్రాణేశ భాస్వజ్జటా
శ్రీరమ్యాభరణంబు చంద్రు డుదయించెన్ సుప్రభాభాసియై."7

అను పద్యముదాహరింపబడియున్నది. ఈ భేతాళవింశతి యచ్చుప్రతియందు చెప్పియుండలేదు; కాని పై పద్యము ప్రస్తుతము అచ్చుయందున్న భేతాళవింశతిలోని పదునాలవ కథ యగు జీమూతవాహనుని కథయందు గానవచ్చుచున్నది. ఇట్టె కవి లాక్షణికుడైనను అతని యపపాఠ తెలియరాకపోవుట శోచనీయము.

భేతాళపంచవింశతికి మూలాధారము సోమదేవుని కథాసరిత్సాగరము. అందలి కథలే కొంచెమించుమించుగ నాక్రమము ననుసరించియే ఇందును చెప్పబడినవి.

కాని భేతాళపంచవింశతియందు సూత్రకథ యధికము— పరమేశ్వరుడు పార్వతీదేవికి రహస్యముగ జెప్పుచుండ గోడమీద పసిడిబల్లియై యుండి పుష్పదంతు డా కథల నెల్లను విని తన భార్యకు దెలుప అది పార్వతీదేవికి కథల నే మరల జెప్పెనట. 7 (a)

కవిత్వము చక్కనిదె; ధారయు నిరాటంకముగ ప్రవహించు నదియె; శైలియు గథలుచెప్ప ననుకూలించునదియె; కాని కల్పనాశక్తి తక్కువ; మాతృక ననుసరించి పథము దప్పక కథలను వ్రాయ దలకొనుటయె దీనికి ప్రధాన కారణము; కవి యెందును స్వాతంత్ర్యమును జూప గడగలేదు. ఇందలి కథ లన్నిటియందును పదునాలవదగు జీమూతవాహనుని కథ రసవత్తరమైనది. కవి యీ కథారచనయందు దన శక్తి నంతటిని వినియోగపెట్టినట్లున్నది.

విక్రమార్కుని కథలను వివరించు కథానకకావ్యములలో మఱియొకటి కొఱవిగోపరాజు సింహాసన ద్వాత్రింశిక. ఇది భాషాంతరీకరణ కథానకములందు చేరిన దగుటచే ఇంతకు పూర్వమె పరామర్శింపబడినది. కావున దాని విషయమును నిట మరల ప్రస్తావింపక,నట్టిదియగు జక్కన విక్రమార్కచరిత్రమును గూర్చి విచారింతము. ఇతడు ౧౫ వ శతాబ్దప్రథమపాదమున వెలసెను. కొంచ మించుమించుగ కొఱవి గోపరాజునకు సమకాలికుడగును. గోపరాజువలెను, భేతాళపంచవింశతి రచయిత వలెను కథలన్నిటిని సూత్రకథయం దితడు గ్రుచ్చలేదు; స్వయముగనె కథలను జెప్పెను. ఇతడు రచించిన విక్రమార్కుని జన్మ రాజ్యప్రాప్తులకథ క్రొత్తదారి ద్రొక్కినది; సింహాసనద్వాత్రింశికలోని కథ ఇది: అవంతిపురమును చంద్రగుప్తుని కుమారుడగు భర్తృహరి యేలుచుండ నతని సవతి తల్లికొడుకు విక్రమార్కుడు యువరాజుగను భట్టి మంత్రిగను అతనికి ప్రజాపాలనయందు తోడ్పడుచుండిరి. అతనికి భార్యలు మున్నూర్గురు. అతడు జారయైన ప్రియాకాంతికతమున సంసారముపై రోసి భార్యలను త్యజించి రాజ్యమును తమ్ముడగు విక్రమార్కుని కొసగి తపోవనమున కరిగెను. విక్రమార్కచరిత్రలో మధురానగరమునకు చంద్రగుప్తుని గాంచిన వివాహ సంతాన ప్రాప్తులతో కథ ప్రారంభమగుచున్నది. అతడు బ్రాహ్మణక్షత్రియవైశ్య శూద్రవర్ణములలో నాల్గుజాతికి జెందిన యువతీమణి నాల్గురను ద్వాహము చేసికొనెను. బ్రాహ్మణస్త్రీయందు వరరుచిని క్షత్రియ యువతి యందు విక్రమాదిత్యుని, వైశ్యనారియందు భట్టిని, శూద్రకాంత యందు భర్తృహరిని పుత్రులుగ బడసెను. చంద్రగుప్తుడు తపోవనమునకు బోవుచు వరరుచిని వంశకర్తగ నియమించెను; విక్రమార్కునికి రాజ్యము నొసగెను; భట్టికి నియోగిత్వ మిచ్చెను; భర్తృహరికి ధనమంతయు నొప్పజెప్పెను. విక్రమార్కుని జన్మాదికములందువలెనే జక్కన కథలు చెప్పుటయందు గూడ భిన్నమార్గము నవలంబించెను. కథలయందు పై కవులకు సామాన్యములే; కాని వాని క్రమము వేఱు పద్ధతి వేఱు. కవిత్వమందును వారిద్దరికిని జాల వ్యత్యాసముగలదు. గోపరాజు శైలి కథానకరచన కనుకూలమైనది; అష్టాదశవర్ణనలతోడను శబ్దార్థాలంకారముల తోడను ఒప్పిదమై హృదయంగమముగనున్నది; కాని ప్రతిభ యందుగాని, వైదుష్యమందుగాని, చమత్కారమందుగాని గోపరాజు జక్కనకు సమానుడుగాడు. జక్కనది కావ్యశక్తి, కథాశక్తి గాదు. గోపరాజువలెనే కథ చెప్పుటయే యతని యుద్దేశమైనను దానిని చెప్పుటయందు దన నేర్పంతయు వినియోగపఱచి రసికుల కబ్బురముగలిగింపగలయునని యాతని పూనిక.

"చక్కన నీ వైదుష్యము
జక్కన నీ కావ్యరచన చాతుర్యంబుల్
చక్కన నీ వాగ్వైఖరి
జక్కన నీ వంశమహిమ జక్కన సుకవీ."

---

6. చూ. ప్రబంధ రత్నావళి. పుటలు 88-9

7. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము— *R. No.* 594 పుట 109.

7 (a) భేతాళపంచవింశతియందు కొన్ని కథలు కథాసరిత్సాగరములోని వరుసను దప్పి భిన్నముగ గాన్పించుచున్నది. భోజనచుంగ నారీచుంగ శయ్యాచుంగుల కథ కథాసరిత్సాగర వరుసప్రకారము 8 వది; ఇందది 4 వ కథ; 10 వది 7 వదిగ గాన్పించుచున్నవి. మొత్తముమీద కథలవరుస రెంటియందు నొక్కటిగనె యున్నది.

అని జన్నయ సిద్ధమంత్రి తన్ను సంబోధించినట్లు జక్కన చెప్పుకొనియున్నాడు. ఇవి కేవల స్తోత్రాత్మక వాక్యములు గావు. విక్రమార్క చరిత్ర వీని యాదార్థ్యమును రుజువుసేయుచున్నది. కవి శిల్పమునం దిట్లు అసామాన్య నైపుణ్యముగలవాఁడైనను కథా నిర్వహణమున నితఁడు గోపరాజునకు దీసికట్టువాఁడే. ఇందులకు గారణ మతని వర్ణనాలాలసతయు, చతురకావ్య రచనావిధానమును, ముఖ్యకారణములు. అవకాశ మున్నను లేకపోయినను దన యద్భుత వర్ణనాకౌశలమును బ్రదర్శింపఁగడగుటవలన కథ కొండ చాయలవలె దృగ్గోచరము గాకపోవుచున్నది. ఒక యుదాహరణము. ద్వితీయాశ్వాసములోని పురందరుని కథఁ జూతము. ఆరంభ దశయం దతఁడు ఘనసంపన్నుఁడైన వైశ్యుఁడు. దానములందును, విద్వత్పారితోషికములందును, కళాపోషణయందును, భోగములందును దన ధనము నంతటిని తోడి వైశ్యులు వలదని హితము చెప్పినను వారి మాట చెవినిడక వెచ్చపెట్టెను. లేమి కడకతని పీడింపఁ గడగినది. తీర్థయాత్ర వెడలి యాతఁడు మధురకు బోయెను; అచట రాత్రి యొక బ్రాహ్మణుని యింటబసచేసియుండ నిశాసమయమున నప్పురోపకంఠంబునందు ఒక కాంత యార్తనాదము వినవచ్చెను; ఇంటివారి నడుగగా వారు ప్రతినిశాసమయమందును నట్టి యార్తనాదము వినవచ్చుననియు నందుకు గారణము దెలియదనియు జెప్పిరి. అచటినుండి యా వైశ్యుఁడు కాశికిఁ బోయెను; అచటినుండి గయా ప్రయాగలకును నచటినుండి ఏలేశ్వరనివృత్తిసంగమ శ్రీపర్వతాహోబిల సిద్ధపట్టణ కాళహస్తి వేంకటాచలాదులను వరుసతో సేవించి యచటనుండి బయలుదేఱి కాంచీపుర శ్రీరంగ కుంభఘోణ సేతు రామేశ్వరానంతశయన విరూపాక్షాది తీర్థముల సందర్శించి తుదకు ఉజ్జయినికి దిరిగివచ్చి విక్రమార్క నరపాలుని గాంచి మధురాపురమునందు రాత్రులందు నిశాసమయమున వినవచ్చు స్త్రీయాక్రందన వృత్తాంతమును విన్నవించెను. విక్రమార్కుడంతట నా వైశ్యునితో గూడ మధురానగరమునకు జని యర్ధరాత్రి సమయమున నా స్త్రీ యేడ్పు వినవచ్చినంతట నటకే పోయి కశాఘాతలచే నొక నారీమణి నొవ్వజేయుచున్న రాక్షసలను సంహరించెను. ఆమె యొక యప్సర; శాపగ్రస్తురాలు; విక్రమాదిత్య భూపాలుని మూలమున శాపవిమోచన మగునని ఋషిశాసనము. శాపవిమోచనమైన పిమ్మట నామె కృతజ్ఞతాసూచకముగ నొక మణిని రాజునకు సమర్పించి స్వర్గసీమ జేరబోయెను. విక్రమాదిత్యుఁ డంతట ఉజ్జయినికి మరలివచ్చి, వైశ్యుని వదాన్యతను బొగడి యప్సర యొసగిన రత్నము నాతని కొసఁగెను.

జక్కన చెప్పఁబూనినది విక్రమార్కుని సాహసౌదార్యముల కథ కాని వైశ్యకుమారుని తీర్థయాత్ర చరిత్ర కాదు. నిశీథియందు వినవచ్చెడి స్త్రీయాక్రందన ధ్వని విని దానిని విక్రమార్కునికి దెలుపుటయే వైశ్యుని కథయందు ప్రవేశపెట్టుటకు ముఖ్యకార్యము. అతని తీర్థయాత్రయందు మొదటిస్థలమే మధురానగరము. నిశీథియం దాక్రందన స్వరము వినినదియు నచటనే. తరువాతి వతఁడేగిన తీర్థములకును, వాని వర్ణనలకును గథయందు తావులేదు; కథనడక కది యనావశ్యము. అయినను జక్కన తీర్థముల వర్ణనకు గడగినాఁడు. మధుర కాశి గయా ప్రయాగలతో నుత్తరాపథమునకు స్వస్తిచెప్పినాడు. ప్రయాగనుండి వైశ్య యాత్రికుని దక్షిణదేశమున కర్ణాటసామ్రాజ్యమునకు దోడ్కొని వచ్చినాడు; ఏలేశ్వర శ్రీశైలాహోబిల సిద్ధపట్టణ కాళహస్తి వేంకటాచలముల జూపి కాంచీపుర కుంభఘోణ శ్రీరంగ రామేశ్వరానంతశయనముల ద్రిప్పి, యచటినుండి మరుదిరిగి హేమకూట సానువునందలి విరూపాక్షునకు గొంపోయి యచటినుండి యుజ్జయినికి విక్రమార్కుని సభాస్థానమునకు మధురానగరవృత్తాంతమును దెల్పుట కంపినాఁడు. మధురానగరమునుండి యాతని నుజ్జయినికి మరల్చియుండినను కథనడక కభ్యంతరముండదు; కాని యన్ని పుణ్యస్థల వర్ణనల కవకాశము గలిగియుండదు. పుణ్యస్థలములందును కర్ణాటసామ్రాజ్యములోని—అందును ముఖ్యముగ పశ్చిమ దక్షిణాంధ్ర భూములలోని క్షేత్రములు జక్కనకు సుపరిచితములు. కావున ఏలేశ్వరములో ప్రారంభించి వెంకటాచలమువఱకు గల స్థలమాహాత్మ్యములను గొనియాడెను. నివృత్తిసంగమము నొక పద్యముతో దీర్చెను. శ్రీశైలమున కెనిమిది పద్యములు; అహోబలమున కైదు; పెన్నకొక్కటి; సిద్ధవటమునకు మూడు; కాళహస్తి వేంకటాచలములకును దక్షిణ దాక్షిణాత్య క్షేత్రములకన్నిటికిని జేర్చి యొక్క వచనము; హేమకూట విరూపాక్షులకేడు; అందొక చిన్న వచనమును 'విరూపాక్షలిఙ్గమ్' అను మకుటముగల సంస్కృత శ్లోకములు మూడును గలవు. ఇట్లు కథాసరణి నవిచ్ఛిన్నముగ సాగనీయక వస్తువును వర్ణనలతో నింపియున్నను విక్రమార్క చరిత్ర పాఠకులకు విసుగు బుట్టింపక హృదయాహ్లాదకరమై యొప్పుచున్నది చదువఁ జదువ హెచ్చుచుండును. జక్కన యద్భుతకల్పనా ప్రతిభయు వాక్చాతుర్యమును రచనాచమత్కృతియు గంగాప్రవాహమును బోలిన శైలియు దీనికి ముఖ్యకారణములు.

జక్కన తరువాతి పదునైదవ శతాబ్దమున మఱియిద్దఱు దొడ్డ కవులు కథాత్మకగ్రంథములను రచియించిరి. ఇందు మొదటివాఁడు అనంతామాత్యుఁడు. ఇతఁడు శకాబ్దము ౧౩౫౬ నకు సరియైన క్రీ. శ. ౧౪౩౪ వ సంవత్సరమున రసాభరణ మను లక్షణగ్రంథమును వ్రాసి ముగించియుండుటచేత నతఁడు క్రీస్తుశకము ౧౫ వ శతాబ్దమున నుండెనని నిశ్చయముగ జెప్పవచ్చును. ఇతఁడు రచించిన కథాత్మక గ్రంథము భోజరాజీయము. 'ఈతని కవిత్వము రసవంతమై విస్పష్టమయి మృదుపదకలితమయి హృదయరంజకముగా నున్నది... భోజరాజీయము వింతకథలనుగలిగి చమత్కారముగానే యుండు'నని వీరేశలింగము పంతులుగారు మెచ్చుకొనియున్నారు.[8] ఈ అభిప్రాయమునే పెంచుక విపులముగ భోజరాజీయ పీఠికయందు విశదపఱచియున్నారు: 'ఈతని కవిత్వము సలక్షణమయి యనర్గళధార గలదియు మనోహరముగ నుండును. కవిత్వము మాత్రమే కాక భోజరాజీయమందలి కథలును యింపుగ నుండును. కవిత్రయమువారి ప్రయోగములకంటె భిన్నములైన ప్రయోగము లీ భోజరాజీయమునందు గొన్ని కానవచ్చుచున్నను మొత్తముమీద నిందలి కవిత్వము విస్పష్టమయి శ్లాఘ్యముగా నున్నది.'

8. ఆంధ్రకవుల చరిత్రము. పుటలు 160.

అనంతామాత్యుఁడు ధైర్యసాహస పరాక్రమాది శూరగుణ ప్రతిపాదనకొఱకే కథానక గ్రంథమును రచియింపలేదు. అతఁడు వైష్ణవుఁడు; అహోబల నరసింహస్వామి భక్తుఁడు. ప్రజలకు నీతిని బోధించి వారికి సన్మార్గ ముపదేశించుటకే గ్రంథము నతఁడు రచియించెను.

"సూత్రకథ భోజరాజ చ
రిత్ర మనఁగ నిట్టి సత్కృతులు నీతుల్
చిత్రకథలై తలిర్పఁగ
శ్రోత్ర సుఖముగా నొనర్పు సుఖమై యుండున్."

"అదియును దత్తాత్రేయ మునీంద్రుఁడు వక్తయు మహాసేను కాంభోజ మహీశుండు శ్రోతయుగా...భోజుండు పూర్వజన్మంబున బ్రాహ్మణుండై యుండి దారిద్ర్యభారంబు తోరంబగుట వలన...ప్రయాగయందు నిష్టకామ్యసిద్ధి వొంది శరీరవిసర్జనంబు చేసి సజ్జనప్రియుండై పుట్టి లాటదేశంబున ధారానగరంబున కధీశ్వరుండై రాజ్యంబు చేయుచు నొక్కనాఁడు మృగయా వినోదార్థంబు వనంబునకుం జని యందు సర్పటి యను నొక్క సిద్ధపుంగవుం గని తన పట్టణంబునకుఁ దోడ్కొనివచ్చుటయు...తదనంతరంబ భోజ నిమిత్తంబున భోజ సర్పటులకు సంవాద వశంబున వివిధ పుణ్యకథా ప్రసంగంబులు పుట్టుటయు నను వృత్తాంతంబులం గలిగి యీకావ్యంబు సర్వజనాకర్షణీయంబై భోజరాజీయం బను పేర బరఁగు."[9] ఇందువలన ననంతామాత్యుఁడు పూర్వకథానకరచయితల ననుసరింపక క్రొత్తదారిని త్రొక్కెను; సాహసపరాక్రమాద్యాత్మక కథలను పాటింపక నీతిప్రచారము కొఱకే గ్రంథము రచించెను.

అనంతామాత్యుఁడు చెప్పినట్లు భోజరాజీయము సర్వజనాకర్షణీయమే. కవిత్వ మహత్త్వము వీరేశలింగముగారు తగురీతిని ప్రశంసించియున్నారు. అనంతామాత్యుఁడు చెప్పినకథలయం దనేకములు పాతవే; వానిని ప్రాచీనకథానక గ్రంథములలో గుర్తింపవచ్చును; కాని దాని కిది సమయము గాదు. కథలు పాతవైనను చెప్పుటయందు తన నేర్పంతటిని వినియోగించి అనంతామాత్యుఁడు వానిని హృదయాహ్లాదకరములుగ నొనర్చినాఁడు. శైలి మృదుమధురపదబహుళమై దీర్ఘసంస్కృతసమాస భూయిష్ఠము గాక, సులభగ్రాహ్యమై కథాప్రవచనమునకు గడు ననుకూలమైనదై యొప్పారుచున్నది. సందర్భోచితములు గాని వర్ణనలును వాచకుల దృక్పథమున కష్టపడు శబ్దార్థాలంకారములును గానరావు. ఐనను అనంతామాత్యుని కథాసరణి నిర్నిరోధమైనది కాదు; కథయందుపిల్లకథలు బుట్టుటవలన దానినడక యవిచ్ఛిన్నముగ సాగదు. మార్గమున కష్టపడు దుర్లంఘ్యములగు కొండలవలె ఉపకథ లడ్డువచ్చును. ఇది బృహత్కథమున్నగు ప్రాచీనకథానక గ్రంథములపద్ధతి. కథ నడకను సూటిగ సాగనీయకపోవుటచే నిది యంతటి యుత్కృష్టమైన పద్ధతి కాదు.

రెండవవాఁడు ఎఱ్ఱన. ఇతఁడు రచించిన గ్రంథములు మూఁడు. పురాణసారము, కాశ్లోకము, సకలకథానిధానము— ఇందు మొదటిది లభ్యముగాలేదు; తక్కినవి రెండును ముద్రితములైనవి. మూఁడవది కథానకగ్రంథము. ఎఱ్ఱయ కథారచనావిశేషమును గూర్చి విచారించుటకు పూర్వ మతని కాలమెద్దియో నిర్ణయించుట యావశ్యకము. వీరేశలింగముగారు 'ఎఱ్ఱన క్రీ. శ. ౧౫౬౦-౮౦ సంవత్సరప్రాంతములయందుండె'నని చెప్పుచున్నారు[10]. ఈ యభిప్రాయమున కాధారముగ రెండు కారణములు వారు చూపియున్నారు; ఒకటి కాశ్లోకపీఠికయందు కృతిపతియైన కుంటముక్కల భైరవమల్లనామాత్యుని వర్ణించుచు చెప్పిన ఈ క్రింది సీసపద్యము.

"హరిపదధ్యానతత్పరుఁడు చంపెలమహా
లక్ష్మీప్రసాదైకలబ్ధ వరుఁడు,
కళింగగజపతిమహారాయలిచ్చిన సమం
చిత మహాపాత్ర ప్రసిద్ధయశుఁడు
శా జమాఖానరాయని చేత నొడయఁడై
వినుకొండ దుర్గ మేలిన ఘనుండు
కృతివనితాక్షేప పృథుతటాకాలయ
తనయాది సప్తసంతానఘనుఁడు
ముని పరాశరగోత్ర సంజనితుఁ డార్య
సేవ్యతిరువేంగళాచార్య శిష్యుఁ డనఘు
మంత్రి పెరుమాళ్ళ కొమ్మయామనుమ కూచ
మంత్రి తెలగయ భైరవ మల్లమంత్రి."

రెండవది, కవిస్తోత్రమందు 'రావిపాటి తిప్పరాజాది ముఖ్య శృంగార కవుల' చేర్కొనుట. 'ఈ రావిపాటి తిప్పరాజు—

"సరిలే రైరిపురేల భాస్కరులు భా
భానాథపుత్రా! వసుం
ధరయం దొక్కఁడు మంత్రియయ్యె వినుకొం
డకా; రామయామాత్య భా
స్కరుఁడా! యౌ, నతఁడే. సహస్రకర శా
ఖల్లైవడే యున్న డే
తిరమై దానము చేయుచో రిపుల పై
తిర్వేయుచో వ్రాయుచో."

పయి పద్యమును రామయామాత్య రావిపాటితిప్పన భాస్కరునిమీఁద జెప్పినట్లప్పకవీయములో నుదాహరింపఁబడి యున్నది. ఈ రామయభాస్కరుఁ డచ్యుతదేవరాయని కాలములో నుండినట్లు కొండవీటిలోని గోపినాథస్వామివారి దేవాలయద్వారశాఖయందు వ్రాయబడియున్న శాసనములవలన దెలియుచున్నది[11].

పై రెండు కారణముల నాధారపరచుకొని వీరేశలింగముగా రేర్పర్చిన కాలనిర్ణయము సరియైనది కాదు. కుంటముక్కల భైరవమల్లనకు మహాపాత్ర బిరుదిచ్చిన గజపతిమహారాయలు పురుషోత్తముఁడు; కపిలేశ్వరగజపతి పుత్రుఁడు. క్రీ. శ. ౧౪౬౭లో దండ్రిచే రాజ్యాధిపత్యమునకు నియుక్తుఁడాయెను. ౧౪౭౦ వ సంవత్సరమున

---

9. భోజ 1 : 86–87

10. ఆంధ్రకవులచరిత్ర, పుట 327

11. డిటో. పుటలు 326–7.

కపిలేశ్వరుని మరణానంతరము రాజకుటుంబమున గలిగిన కలహముల కారణమున ఆంధ్రదేశమున గజపతుల యధికారము నాశమాయెను; ౧౪౭౦ తరువాత పురుషోత్తమ గజపతి మరల యాంధ్రదేశమును జయించెను. అతని పక్షమున కృష్ణానదికి దక్షిణమున నున్న సీమలను పాలించుచుండిన సామంతరాయ మహాపాత్రుఁడే అజముఖానుఁడు. ఇతఁడు శ. ౧౪౦౬ క్రోధి, కార్తిక శు. ౧౫ కు సరియైన క్రీ. శ. ౧౪౮౪ వ సంవత్సరమున వినుకొండసీమకు జెల్లుచుండిన పుణుకుమల్లి గ్రామమున చేసిన భూదానమును దెలుపుశాసనమొకటి యచట గలదు12. కావున నాయజముఖానున కాశ్రితుఁడై కుంటముక్కుల భైరవమల్లనయు నతనికి గోకర్ణకము నంకితముజేసిన ఎల్లనయు నప్పటివారే కావలయును.

ఇంక రావిపాటి తిప్పన విషయము విచారింతము. అతఁడు ఎల్లనకు జాలపూర్వుడుగాని సమకాలికుడు గాడు. అప్పకవి యొక గ్రంథములోని పద్యమును మఱియొక దానిలోనిదిగను ఒకరు రచించినపద్యము మఱియొకరిదిగను నుదాహరించుట సామాన్యము. కావున నీచాటువుపై ఆధారపడి తిప్పనయొక్క కాలము నిశ్చయించుట తగవుగాదు. ఇందలి సత్యమెట్లున్నను అప్పకవి పేర్కొను రామయామాత్య భాస్కరుఁడు అచ్యుతరాయలనాటి రామభాస్కరుఁడు కాఁడు. అతఁ డేలినది వినుకొండ; ఇతఁడు పాలించినది కొండవీడు. ఇంతియకాక, క్రీ. శ. 1378 మొదలు 1404 వఱకు విజయనగర సామ్రాజ్యమును పాలించిన ఇమ్మడి హరిహరరాజుల పక్షమున వినుకొండను పాలించిన వల్లభరాయఁడు 'రావిపాటి త్రిపురాంతక దేవుండను కవీశ్వరుం డొనరించిన ప్రేమాభిరామం బను నాటకము ననుసరించి క్రీడాభిరామం బను రూపకంబు తెనుంగు బాస రచియించినవాఁడు' అని చెప్పి

'నన్నయభట్టతిక్క కవి నాయకులన్న హుళక్కి భాస్కరుం
డన్నను జిమ్మపూడి యమరాధిపు డన్నను సత్కవీశ్వరుల్
వెన్నుదుటం గరాంజలులు నింతురు జేయని రావిపాటి తి
ప్పన్నయు నంతవాఁడె తగునా యిటు దోసపు మాటలాడగన్.'

అని యాతని కవిత్వ మహాత్వమును బొగడియున్నాడు.13 కావున ఎల్లన ఇందువలన క్రీ. శ. ౧౫౬౦–౭౦ సంవత్సరముల ప్రాంతముల వాఁడు కాఁడని తేలదు; క్రీ. శ. ౧౫ వ శతాబ్ద ప్రారంభము గాక పూర్వమే ౧౪ వ శతాబ్దముననో అంతకుముందో అతఁడు వెలసెనని చెప్పవలసివచ్చును. ఇట్లు వీరేశలింగముగారిచే జెప్పబడిన కారణములు రెండును వారు చేసిన కాలనిర్ణయమును నిరూపింపదగిన సాధకములు గాజాలవు. గోకర్ణకపీఠికయం దతఁ డుదాహరించిన చరిత్రాంశము లతఁడు క్రీ. శ. ౧౫ వ శతాబ్దాంతమ దశయందుండెనని స్పష్టము సేయుచున్నవి.

సకలకథానిధానమున చిక్కుకథలు గలవు. ద్వాత్రింశత్సాలభంజికలు జెప్పు విక్రమాదిత్యుని సాహసకథలు, బేతాళపంచవింశతి, పంచతంత్ర కథలు మున్నగునవి యందు జేరియున్నవి. ఇన్ని కథల కాకరమగుటవలన ఎల్లనకు గథలను పెంచి తన కథానిర్మాణకౌశలమును జూపుట కవకాశము చిక్కదాయె. కొన్ని యెడల పది పండ్రెండుపద్యములతో గథను ముగింపవలసియుండెను; కావుననందలి కథలన్నియు గనుచిన్నవై కథకుని చాతుర్యమును దగినట్లు ప్రకటముసేయ ననుకూలింపవాయె. రసవంతమైన చక్కని కవిత్వము; అనర్గళమైనధార; మృదుమధురవాక్యములు; తేటతెనుఁగు నుడికారము; కథాప్రవచనమునకు సరియైన, సులభమైనశైలి; చదువ జదువ జవులు బుట్టుచుండును.

ఎల్లనతో బదునైదవ శతాబ్దము సమాప్తము. పదునాఱవ శతాబ్దమాంధ్రవాఙ్మయచరిత్రయందు అమూల్యమైనట్టిది. వాఙ్మయము బహుళముగ నభివృద్ధిచెందెను; కవులందఱును ప్రబంధరచనా నిమగ్నులైయుండుటవలన నేమొ పదునైదవశతాబ్దమునందువలె కేవల కథానక గ్రంథములు బయలువెడలలేదు; పాండురంగమాహాత్మ్యము కళాపూర్ణోదయము మున్నగు గ్రంథములందు చక్కని కథలున్నను వానిని కథానక గ్రంథములుగ బరిగణించుట తగవుగాదు. కాని కథానకముల క్రింద రాగలవి రెండు గ్రంథములు గలవు. రెండును కృష్ణరాయలయుగమునకు జెందినవే; రెండును పురాణగాథలను వర్ణించునవే. అందొకటి యయ్యలరాజు రామభద్రుని సకలకథాసారసంగ్రహము. కృష్ణరాయల యాజ్ఞానుసారమితఁ డీగ్రంథమును రచియింపఁబూనెనట; గ్రంథము పూర్తికాకమునుపే రాయలవారి యవతారము సమాప్తమగుటవలన వారి కంకితము సేయు భాగ్యమతనికి లేకపోయెను. పురాణములందు సుప్రసిద్ధులైన రాజుల చక్రవర్తుల చరిత్రలు ఇందు వర్ణింపబడినవి. దీని సంస్కరించి శుద్ధప్రతిని వ్రాయించిన బ్రౌన్ దొరగారు దీని నిరసించిరి. కథాకల్పనయందుగాని రచనావిధానమునగాని కవి స్వాతంత్ర్యమును జూపక పూర్వులు జెప్పిన విషయము నంత రసవంతముగ జెప్పకపోవుటయే బ్రౌన్ గారి యభిప్రాయమునకు గారణము; కవిత్వము రామాభ్యుదయమువంటిదే; కాని యంత పరిపక్వమైనది కాదు. రెండవది చింతలపూడి యెల్లనార్యకృత విష్ణుమాయానాటకము. ఇతఁడు దొడ్డకవి. కృష్ణరాయలను రాధామాధవమను కావ్యము జెప్పి మెప్పించి 'నా నాధాత్ప్రతిమాన సత్కవుల లోనన్ భూషణ శ్రేణితో రాధామాధవనామ మొందిన జగత్ప్రఖ్యాతచారిత్రుఁ' డీతఁడు. కృష్ణరాయల యనంతర మీతఁ డచ్యుతరాయలయాస్థానమందుండి 'నిజస్వామియగు నచ్యుతరాయలు ప్రతిసంవత్సరంబు శ్రీవేంకటేశ్వరునకు సమర్పించు సత్కావ్యపుష్పాంజలికై' గ్రంథకుసుమములను గూర్చువాఁడు. అట్టి కుసుమములలో నతఁడు రచించిన తారకబ్రహ్మరాజీయమును బోలి విదియు నొకటియై యుండును.

ఎల్లనార్యుఁ డీ కథానకగ్రంథమును రచించినది విష్ణుమాయాప్రభావమును బ్రకటించుటకొఱకు. ఇందలి సూత్రకథ పురాణపద్ధతి ననుసరించి శుకయోగి పరీక్షిన్నరేంద్రుల సంవాదముతో ప్రారంభమగుచున్నది; పరీక్షిత్తు శుకయోగిని విష్ణుమాయాప్రభావమును వివరింప గోరెను; అతడు పూర్వము వ్యాసుఁడు ధర్మరాజు కోరిక నీడేర్చుటకు విష్ణుమాయను వర్ణింప నారంభించెననియు, నప్పుడు శ్రీకృష్ణుని యాజ్ఞచే నతని నర్మసఖుఁడు గోవిందశర్మ ద్వారక

12. *ARE* 226 *of* 1935—6.
13. క్రీడాభిరామము, 84, 87

యుండి నారదాది మునులతో నదటికి వచ్చి స్వవిరచితములైన కృష్ణుని విచిత్ర కేళీరతముల కథలను చెప్పుమనియు, నా కథలనే తాను చెప్పుమనియు ప్రారంభించెను. గోవిందశర్మ సత్యభామకు కోపోపశమనార్థమై విష్ణుని మాయావిలాసకథలను చెప్ప దొడఁగెను. అతడు చెప్పిన కథలు నాలుగు, లక్ష్మీ గర్వభంగము, బ్రహ్మగర్వభంగము, శివ గర్వభంగము, నారద గర్వభంగము. ఇవి గాక బ్రహ్మ గర్వభంగమందు పుంశ్చలీసునికథయు నారద గర్వభంగమున చంపెదమని కథయు అను ఉపకథలు రెండు గలవు. మొత్తముమీఁద నిందుగల కథలసంఖ్య యాఱు; ఇట్లు కథల సంఖ్య యల్పమైనను విష్ణుమాయా నాటకము ఆంధ్రవాఙ్మయములో నికథానక కావ్యములలో నగ్రగణ్యతకు చెందినదని నిస్సంశయముగ చెప్పవచ్చును. కథానిర్వహణమునందు రామామాత్యుని శక్తి యద్భుతమైనది. కథాప్రసంగమునందు చక్కని సన్నివేశములను గల్పించి సహజమైన వర్ణనలతో శోభాయమానముగ కథను నడిపెటియం దతని కీడుతోడైనవారు లేరు; కథలు పురాణములలోనివైనను అపూర్వ రచనా కౌశల్యమువలన నవీనతగల్గించి వానిని సొంతము చేసికొని వానిపై తన స్వామ్యమును ప్రకటించు ముద్రయిడినాడు. ఈతని కథాప్రసంగసరణిని శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారిట్లు కొనియాడియున్నారు:

"ఈ కవి వర్ణనందన సభాసకుల చిత్తంబులు కరఁగెనే మన చిత్తంబుల నాశ్చర్యకౌతూహలంబులచేఁ దహతిహాయను చుండునట్లు చేసెను...గోవిందశర్మగమున కోపమును నవాంతిని గాఢ శోకదావినిఁ దెచ్చిపెట్టి...చదువరులకు గాఢమైన చిత్తవ్యాక్షేపమును (*mental suspense*) గల్పించినాఁడు. ఈ నూతన గాథ యీ కథా సన్నివేశమునకు వింత సొంపు నాపాదింపఁ జేసినది." ఇట్టి కథనములో నిట్టి చిత్తవ్యాక్షేపమును గల్గించుటలో నీ కవి కసాధారణప్రజ్ఞ కలదు. లక్ష్మీదేవి మాయా లక్ష్మీ రూపప్రకారమును నారదుని నారదుండు పట్టినను ఆకాశవాణి చంపెదమని కథ చెప్పవచ్చునని చూపి యిట్టి చిత్తవ్యాక్షేపమును గల్పించి యద్భుతరీతిని మన కౌతూహలమును పురికొలుపుచున్నాఁడు. ఇతఁడు కథల కద్భుతమైన నూతనసన్నివేశమును గల్పించుటచేతను వర్ణనాంశములను విశేషముగఁ బెంచి కథాభాగములను కుంటుపడునట్లు సేయక దాని కనువుగ సహజసారాంశము శ్రవ్యమధురమగు నొక శైలిలో నీ గ్రంథమును రచించుటచేతను ఈ కవి యాంధ్ర ప్రబంధ రచనాపద్ధతిలో నొక క్రొత్త త్రోవ త్రొక్కినాఁడని చెప్పవలయును. మఱియు నవరస శృంగారాంబరము తొంటిప్రబంధ సాంకేత్యప్రకరణములైన దీర్ఘవర్ణన గూఢాలంకార కల్పనాదులయందు దృష్టి నిడక చమత్కారసన్నివేశములతో గూడిన కథా సందర్భములచేఁ జదువరుల కుతూహలమును వర్ధిల్లఁ బురికొల్పుచు సహజసుందరమగు శైలిని రచించుటలో నీతఁడు పింగళి సూరనార్యునికి దారిచూపినవాఁ డనవచ్చును[14]."

రామకృష్ణయ్యగారి వాగర్థ మొప్పిదమైనదే. ఎల్లనార్యుని ప్రతిభ కిది యన్నివిధములకు దగియున్నది; కాని చెప్పవలసిన యంశమింకొక్కటి కలదు. ఎల్లనార్యునిది జీవంతమైన కళ. ఇతని కథలయందు వచ్చు పాత్రలు చైతన్యరహితములు గావు; పాఠకుల మనోవీధిని బొమ్మగట్టి కథాంశముల నంతఃచక్షువులకు విస్పష్టములగునట్లు ప్రదర్శించును. మఱియు మాటలకూర్పు తీర్పుచే చిత్రనిర్మాణము సేయుటయం దతని ప్రజ్ఞ యద్భుతమైనది. మాయా లక్ష్మీ సరస్వతీ మోహినుల వర్ణనలిందులకు తార్కాణము. పురాణ కథల నింత సొంపుగను హృదయాహ్లాదకరముగను వ్రాసిన కవి మఱియొకఁడు గానరాఁడు.

స్వతంత్రకథానక కావ్యములు

ఎల్లనార్యునితో పదునాలవ శతాబ్దమందలి కథానక వాఙ్మయచరిత్రము సరి. తరువాత పదునేనవ శతాబ్దముపూర్వమునను కథానకగ్రంథముల నెవ్వరును రచియించినట్లు కానరాదు. కావున ఎల్లనార్యుని యనంతరము పేర్కొనదగిన కథకుడు పాలవేకరి కదిరీపతి. ఇతడు క్రీ. శ. ౧౬౫౦ ప్రాంతమున మైసూరురాష్ట్రమందలి కోలారు సీమయందు నెలసెను. ఆంధ్ర పద్యకథానకవాఙ్మయమున నితఁడు నూతన మార్గము నవలంబించెను. అతనికి ముందు కథానక కావ్యకర్తలందఱును దాము చెప్పిన కథల నన్నిటిని సంస్కృతప్రాకృత వాఙ్మయమునుండి సంగ్రహించిరి. కాదాచిత్కముగ కొందఱు తమ కథలోని పాత్రల నాంధ్రదేశము దొడ్డనివచ్చి యందలి భాషావిశేషములను, పుణ్యక్షేత్రములను కొనకు ఆచారవ్యవహారములను వారిచే వర్ణింపజేసినను వారాంధ్రులు గారు. ఆంధ్రజాతీయ జీవనముతో వారి కట్టి సంబంధమును లేదు. పదునేనవ శతాబ్దమునందీ పద్ధతి మారిపోయినది. కదిరీపతి ఈపద్ధతిని విసర్జించి కథారంగము నాంధ్రభూమికి మార్చెను. ఈ శతాబ్దమున నెన్ని కథానకగ్రంథములు బయలువెడలెనో తెలియదు. మనకు లభించినది కదిరీపతి శుకసప్తతి యొక్కటియే; ఇదియైనను సమగ్రము కాదు. లభించిన గ్రంథభాగము మొదటి మూడాశ్వాసములును నాల్గవయాశ్వాసములో కొంతభాగమును మాత్రమే; అందు అవాంతరకథలతో నిరువది కథలు సంపూర్ణముగను నిరువదియొకటవ కథయందు కొంతయు గలవు. ఇది ఖిలమైనను కథానకవాఙ్మయమున శుకసప్తతి యత్యున్నతస్థానము నలంకరించుచున్నది. ఇతడు స్వతంత్రుడు: పూర్వకథకులమార్గము ననుసరించి ఇందలి కథలను గోరెంకకుఁ జిలుకయును రహస్యముగా చెప్పినట్లు ధర్మరాజునకు ధౌమ్యమహర్షి వచించినట్లొక సూత్రకథతో ప్రారంభించినను ఇందు పురాణగాథయొక్కటియైన గానరాదు. అన్నియు నాంధ్రదేశపు గాథలే; అందు వచ్చువారందఱును తెనుగువారే; రాజులును వారి దేవేరులును గారు; రాయల సామ్రాజ్యమున కవికాలమున నలసిన పల్లెటూరి యాంధ్ర ప్రజలే; కథాంశము లన్నియు సామాన్య జనజీవనమునకు చెందినవే. కథానాయక నాయికలును సామాన్యులు. గ్రామపురోహితులు, సెట్లు, రెడ్లు, మాదపేంద్రులు మున్నగువారు; వర్ణింపబడిన విషయము వారి సామాన్యానుభవములే. మఱియుఁ గదిరీపతి

14. విష్ణుమాయా నాటకము. (మదరాసు విశ్వవిద్యాలయాంధ్రశాఖ ప్రకటనము. సం ౪ రు) ఉపోద్ఘాతము. పుటలు XI—XXII.

వేంకటనాథుఁడు చూపిన మార్గము ననుసరించి [illegible] నీకపద్ధతి జేకూర్చి కథాపాత్రల జాతివ్యక్తిత్వ [illegible] వర్ణించి వానిని పాఠకుల లోకానుభవమునకు సాన్నిహిత్యము [illegible] వాడు. కావున పూర్వకథానక గ్రంథములందు [illegible] శుకసప్తతియందు కదిరీపతి [illegible] జీవనము ప్రతిబింబించుచున్నది. [illegible] ఇందలి కథలన్నియు శృంగారాత్మకములు; [illegible] మావి కొత్తపల్లి [illegible] 15 శృంగారమున తమ యభిప్రాయ [illegible] నీచజనుల శృంగారమును [illegible] కము జీవజంతువుల కన్నిటికిని కలుగు [illegible] వర్ణవిభేదములకును నది మారదు; కాని వ్యక్తి [illegible] జరించి కొంత వ్యత్యాసము [illegible] నది వర్ణింపబడినది; [illegible] లేదా [illegible] విడిగ్రిక్కు [illegible] మందు నికృష్టవముగ [illegible] చుండును; కదిరీపతి కాలమున [illegible] ననుసరించి యతడు [illegible] శృంగారమును వర్ణించు [illegible] కొనుచున్నది. [illegible] చెప్పిన కథలు [illegible] నిజప్రజ్ఞాబలముచే నిర్మించు [illegible] [illegible] పాత్రలు నిర్జీవములు కావు; [illegible] ములందు [illegible] శైలి సులభము; [illegible] ముగ చెప్పగలవారి [illegible] గూర్చి [illegible] ములు.

'[illegible] జాతీయములకు [illegible] [illegible] వాడిమెప్టిన [illegible] [illegible] [illegible] ప్రయోగించెను. ఇంగిలీసు ముద్రా [illegible] పదములు గలవు. సంస్కృత వాక్యములు '[illegible] 'విపది ధైర్యమథాభ్యుదయే [illegible] ములు సందర్భోచితముగ [illegible] 16.'

[illegible] సహస్రాఖ్యుఁ డని యొక రనిరి. ఈ కవికున్న ప్రపంచజ్ఞాన మితర కవులకు పలువురకు లేదన్న [illegible] [illegible] విపరించుచున్నది. సమ కాలీన [illegible] యంతగను లరుగు. [illegible] [illegible] ఖ్యాదయ కవిత [illegible] చినది. [illegible] [illegible] సంప్రదాయానుసారము [illegible] [illegible] గ్రంథ [illegible]; కావున ఇతని [illegible] విలసిల్లినది.

[illegible] గాపరాని పోకస్యము [illegible] [illegible] కొన్ని యెడల [illegible] నిగూఢమై రసిక [illegible] పాత్రల జాతివృత్తులకు సహజమైన [illegible] మూలమున కొన్ని పట్టుల [illegible] పురోహితుడు తనప్రియు [illegible] వలచున్నలను, పుణ్యాహ [illegible] కొనలుగల్గిన పద్యకోటి [illegible] [illegible] గ్రంథమునకు [illegible] వ్యతిరించి, [illegible] 17. [illegible]

'[illegible] [illegible] [illegible] [illegible] [illegible] యాండ్రప్రోక్ష్య [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] 18.

[illegible] చెప్పుచున్నదో [illegible]:

[illegible]

[illegible] నీచదళకు [illegible]

'[illegible] నిర్దయలీపనుల గావింగట్టుడు.'

15. శుకసప్తతి, ద్వితీయ [illegible]

16. శుకసప్తతి, ద్వితీయ [illegible]

17. డి[illegible]—(సరస్వతీ [illegible] ప్రతి) పుట 40

18. " పుట [illegible].

'కొంటెజని వానియుప్పటు
తంటెఁగువా యింతిపాటుఁ దెచ్చుకొనుటకై
కంటికిఁ గూరుకురాదాఁ
కంటికిఁ దుకిలేదు చిక్కకయ యెట్లుందుగా.'


యని తెన గోపికను వివరించు పెతికసుబ్బను యొక యుదంతమును విన్నవారెవ్వరు కడుపుబ్బెక్కలగునట్లు నవ్వకుందురు?

శుకసప్తతికిదరువాతి వన్నెకెక్కిన కథానకగ్రంథ మయ్యలరాజు నారాయణకవి కృతియగు హంసవింశతి. నారాయణకవి క్రీ. శ. 1800 వ సంవత్సర ప్రాంతమునందుండెనని కందుకూరి వీరేశలింగముగారు వ్రాసిరి. కాని ఈ కాలనిర్ణయమునకు వారు చూపిన కారణము లంగీకరింపదగినవి కావు. నారాయణకవి యర్వాచీనుఁడే; కాని యతని కాలమును సూక్ష్మముగ నిర్ణయింపగల సాక్ష్యము లభించలేదు; ఇతఁడు కదిరీపతికి దరువాతివాఁడని తోచుచున్నది. శుకసప్తతి హంసవింశతుల రచనాప్రణాళికలకు సన్నిహితసాదృశ్యము గలదు; కథలకును పోలికలు గలవు. చాల పద్యములు రెంటియందును నొక్కవిధముగనే యున్నది. కావున నీ రెండు కథానకగ్రంథముల నొండొంటితో సరిపోల్చిచూచితిమేని ఒకొకదానిని జూచి రెండవదానిని వ్రాసినట్లున్నది. ఈ పోలికల మూలమున వీని పూర్వాపరములను నిశ్చయించుటకు వీలుకాదు; కాని వీనియందు వర్ణింపబడియుండు రాజకీయార్థికాంశములనుబట్టి చూచినచో కదిరీపతికంటె నారాయణకవి యర్వాచీనుఁడని తెల్లము గాకపోదు.

నారాయణకవియు దోషైకపక్షుఁడే; కవిత్వమున నితఁడు కదిరీపతిని మీరిపోడు. వీరేశలింగముగా రభిప్రాయపడినట్లు ఇతని 'కవిత్వము ప్రౌఢమయి రసవంతమయినదిగా నున్నది.' తేట తెనుఁగు మాటలు, నిరాఘాటమైన కవిత్వధార, యింపైన వర్ణనలు, నాటకీయకథను నడిపించుటకు దగిన శైలి, యసాధారణమైన లోకజ్ఞానము ఇవియన్నియు నితఁడు కదిరీపతికి సరియుదియని చాటుచున్నవి. కాని కథ నడపుటయందు కదిరీపతి కితఁడు దీటు గాఁడు. ఇది శక్తి చాలమివలన గలిగిన లోపము గాదు. తన యపార లోకజ్ఞానమును ప్రకటించి కీర్తిసంపాదింపవలెనన్న పూనికయే ఇతని కథాసరణిని కుంటుపఱచినది. వీరేశలింగముగారన్నట్లు 'అనూజాతులవారిని వర్ణింపవలసివచ్చినప్పుడు మిక్కిలి కష్టపడి వారివారి కుచితములయిన యుపకరణాదుల నామములన్నిటిని వివరించియున్నాఁడు. ఒక యుదాహరణము. ఎనిమిదవ కథయందు చిత్రఘనుఁడను రంగాజీవుని వర్ణించుచు, అతఁడు వాడిన వర్ణములు, వానినిగూర్చిన చిప్పలను చేకొని యింతటితో దృప్తినందక గుళ్లలో నతఁడు చిత్రించిన, 'సురవిద్యాధరకిన్నర గరుడోరగసిద్ధసాధ్యగంధర్వ హరిద్వరయక్షాసురప్లవగజ హరిహరమర్త్యర్షిపసుల'ను, యేబదికి మించిన జలస్థలజంతువర్గమును, నూటికి మించిన పక్షుల నామధేయములుగల జాబితాను చూపించినాఁడు. ఇట్లే ప్రతి కథయందును విసుగుపుట్టించు దీర్ఘములుగ జాబితాలు ఒకటియో రెండో కానవచ్చును. అప్పటి యార్థికసాంఘికాచారములను దెలుపుటకీ జాబితాలు విలువగల సాధనములైనను, కోశములనుగూర్చు వారి కత్యంతోపయుక్తములైనను కథను సాగనీయక అడ్డుపడుచున్నవి. కావున కథాప్రసంగవిషయమున నారాయణకవి కదిరీపతికంటె క్రిందవాఁడని చెప్పకతప్పదు.

దుర్నీతిబోధకమగుటచేత హంసవింశతి 'నీతిపరులకు బాల యోగ్యము కానిదయి యున్నది' యని వీరేశలింగముగారు ఖండించిరి. శుకసప్తతిగూడ ఈతిరగతికే చేరినది; కాని దానిని పండితులవా రేల ఖండించక విడిచిరో తెలియదు. కొద్దికాలపువాటి వేంకటరంగకవి ప్రభృతు లివి దుర్నీతిబోధకములు గావనియు, అందు కథలమూలమున నీతినే బోధించుచున్నారని వాదించిరి; కాని ఇవి యెన్నఁడును నీతిబోధకములు గావు; నీతిదూరములని నిస్సంకోచముగ చెప్పవచ్చును. కాని యిట్టి గ్రంథము లన్ని వాఙ్మయములందును గలవు. పరోక్షపదేశము వాని ప్రధానోద్దేశము గాదు; రసికులకు ఆనందముగలుగఁజేయుటకొరకె రచింపబడుచున్నవి; కావున నవి నీతిమార్గములని త్రోసిపుచ్చుట సమంజసముగాదు.

హంసవింశతితో మన పద్యకథావాఙ్మయచరిత్ర ముగియుచున్నది. నారాయణకవి యనంతరము కేవల కథానకకావ్యములను రచించిన కవులెవ్వరును లేరు. పురాణం పిచ్చయ్యగారి విజయాశ్వచరిత్రమున హృద్యమైన కథలు పెక్కుకలవు; కాని దీనిని కథానకకావ్యమనుటకంటె కళాపూర్ణోదయమువంటి ప్రబంధమనుట యొప్పు. కాలస్థితి ననుసరించి జనుల యభిరుచులును మారినవి; కథలను వ్రాయువారును జదువువారును నేఁడును ఆంధ్రదేశమున గలరు. కాని వారికి పద్యరచనయందును గానమందును అభిరుచి సన్నగిలినది. ఇప్పటి కథావాఙ్మయము వచనమయము. కాలప్రవాహమున నెవ్వారు నీదలరు?



మధురాంకితము



శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రి

కలమును దాల్చినే మధుర కావ్యమునొండు రచింపఁ బూనఁగా
గలుగలు గల్లు గల్లురని కాళులయందలి యందె మ్రోత లిం
పులుగులుకన్ శ్రవోయుగళిఁ బొల్చి, హృదంతరసీమ, మోహనో
జ్జ్వలమగు నీదమూర్తి యటచాటుగ నిల్చినయట్టు లయ్యెడున్—

> ఏయనిర్వాచ్య పథము వహించి, మించి
> ఆర్ద్రమై, ఆర్ద్రమై మానసాంబురుహము
> సంతతానంద వీచికా స్నాతమగును
> చెవిని బడినంత నూపుర శింజితములు.

నాతండ్రి! ఇటులేలవచ్చితి? నితాంతానంద కల్లోలినీ
స్నానంబుం జేయఁదలంపు పుట్టగదె! చంచద్రాగ సమ్మర్దముల్
చేతోంభోరుహగంధ సంతతులు నేఁ జెల్లించుకాన్కల్ ప్రభూ!
జోతల్ వెట్టెద స్వీకరింపుము ముఖజ్యోతుల్ ప్రసారింపఁగన్

> మురళి నీయది మ్రోయింప! ముగ్ధగోపి
> కానమునయం బపుడపుడె, కానవచ్చు,
> తరళ చంద్రికాచకిత సౌందర్య, యమున,
> కనుల పండువై కనవచ్చుఁ గన్నతండ్రి!

ఒక నిముసమ్ములోపల సమాన మహావిభవాత్తమైనకా
వక మధుమూర్తి దర్శనము భద్రము సేసితిఁ బో యశోదయున్,
జకచక నందుఁడున్ వ్రజము సర్వమువచ్చును, వచ్చురాధ వి
ఠికి నపరాధమేమి యొనరించితి నింతటి స్వార్థమే ప్రభూ!

మీరా! మీరు మహానుభావులరు, మీ మీనంగతుల్, మీరె గా
క్కైరె యందెలియం గలారలె! మిముల్ గీర్తింపఁగా వచ్చునే!
ధారా వాహవినీలకోమలతనూ తారళ్యమీపాట నా
పై రానిచ్చునో! త్వత్కృపామృత మహావర్షమ్ము ధారాగతిన్—

మీ యాకారము జూచి మోహపడి, తామేయేమొ, నృత్యమ్ములన్
జేయం జూచియు నీలకంఠములు, వంశీనాద ధారాతరం
గాయత్తమ్ములు, మీదు భంగిమలు నృత్యన్మేఘ విస్ఫూర్తిమై
దాయన్ వచ్చిన నీయ నృత్యరచనా దర్పంబు వీడున్ ప్రభూ!

ఓయి! ఘనశ్యామ! మన్మథు కోటి [illegible]
మంజుమూర్తి! [illegible] పురశోభితములు
గద్దెనలుగాక! వర్షింపు కరుణ; [illegible]
రంబయిన యీ యెడంద [illegible] రాజనములు.

ఓయి! గిరిధర! నీకు గానొక్క రీతి
మానము [illegible] [illegible]! మాన్యచరిత
మీరా! ఆమె భక్తిరసము [illegible]
తానము [illegible] [illegible] [illegible] లేదా!

అంకితము నీకు! [illegible] [illegible]
[illegible] మోహాన [illegible] తంబు నేను,
అంకితము [illegible] [illegible] [illegible] మునను
మీర మున్నె [illegible] హృదయ [illegible] ములు.

(అంగీకృతి)

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] —
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] —

[illegible] [illegible]
[illegible] [illegible] [illegible], [illegible]
[illegible], కృష్ణుని [illegible]
[illegible] [illegible], [illegible] —

నాలో [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible], సుధామాధురుల్ —

దొంగలు



శ్రీ బలివాడ కాంతారావు

రాత్రి పన్నెండు గంటల పది నిముషాలయ్యింది. రైలు వచ్చిన గోలాహాలమేమీ లేదు. ఆ స్టేషనులో దిగింది ఒక్క బాబూరావే. స్టేషనులో కూలీల మాట అటుంచి దీపాలు కూడా లేవు. ప్లాటుఫారం మీదనుంచి పెట్టె హోల్డాలు రెండంచులమీద మోసుకవెళ్లి స్టేషనుకు ఆనుకొని వున్న చిన్న షెడ్‌లో పెట్టాడు. ఇటూ అటూ చూశాడు. కారు చీకటి. చలివేస్తోంది. ఏ బండీ లేదు. ఈ నాలుగు మైళ్లు దూరం నడిచేలేనా అనుకున్నాడు కానీ భయమౌతుంది.

స్టేషను గదిలో దీపం వెలుగుతోంది. రైలు వెళ్లిపోవటంవల్ల కునుకుతున్న స్టేషనుమాస్టరు దగ్గరకు వెళ్లాడు. టికెట్ యిచ్చి "యెవరైనా కూలీ దొరుకుతాడా?" అన్నాడు. మాస్టరు కళ్లద్దాలు పెట్టుకొని తనను గురించి ప్రశ్నలు కురిపించాడు. బాబూరావు క్లుప్తంగానే సమాధానాలిచ్చి అసలు ప్రశ్న మళ్లీ వేస్తేనేగాని సమాధానం రాలేదు. "ఎంత మీ నాన్నకు సీరియస్‌గా వున్నా యీ రాత్రి మీద వెళ్లటం యేం మంచిపని కాదు. ఈ రోజుల్లో యిటువేపు దొంగలు యెక్కువైపోయారు."

"కూలీ వుంటే అంత భయం లేదనుకుంటాను"

"నమ్మినవాళ్లే ద్రోహం చేస్తున్న రోజులివి. రాజూ కూలీ యేకమైతే రాజ్యాలే లేలేటట్టే వుంది" వ్యాఖ్యానించాడు మాస్టరు.

దొంగ భయాలవలన యీ రాత్రి మీద యే మంచి మనిషీ రాడని యెవడూ బండి తీసుకరాడని, తెల్లవారేసరికి యీ చుట్టుపట్ల గ్రామాలనుంచి అద్దెబండ్లు వస్తాయని అప్పుడే క్షేమంగా పోవచ్చుని మాస్టారు నొక్కి చెప్పటంవల్ల గత్యంతరం లేక షెడ్‌లోనికి వెళ్లాడు. నాలుగు అగ్గిపుల్లలు వెలిగించి పరుపు పరుచుకున్నాడు. సిగరెట్ ముట్టించాడు. నిద్దరపట్టక తల ఆలోచనలతో నిండిపోయింది. రెండేళ్లైంది—ఢిల్లీ వుద్యోగరీత్యా వెళ్లిపోయాక తన గ్రామం మళ్లీ చూడబోవటం. ఈ లోగా యెన్ని మార్పులు వచ్చాయో!

ఇంతలో స్టేషను మాస్టరు చేతిలో లైటుతో వచ్చాడు. "స్టేషను గదిలోనికి వచ్చి పడుకోండి. ఇక్కడే వుంటే తెల్లవారేసరికి మీరు కూడా మిగలరు."

"ఫరవాలేదండి. ఇంటికి వెళ్లేవరకు నాకు నిద్దర పట్టదు."

"మొన్న మా యింట్లో అందరం మేలుకొని వుండగానే దీపాలు వెలిగించే వేళకే అన్నంకుండ కాజేసేశారు. అలాంటప్పుడు"—బాబూరావు కలుగజేసుకొని "ఇంకేమైనా పోలేదు కదా?"

మాస్టరు సగం పండిన మీసాలు మెలివేసి సహజమైన కుతూహలంతో అన్నాడు "ధాన్యపుగాదెలే ఎగిరిపోతున్నాయ్. పొలాల్లో చేనే మాయమైపోతోంది. యెందుకులెండి. బాగా ఆలోచించు. దేశం యిలా దొంగలమయమైతే యేం బాగుపడుతుందో?"

బాబూరావు మాటాడకుండా పరుపు చుట్టాడు. స్టేషను గదిలో ప్రక్కవేశాక "రెండేళ్ల క్రితం యిలాంటి దొంగతనాలేవీ వుండేవి కావు. మీ మాటలనుబట్టి పరిస్థితులు చాలా మారిపోయాయన్నమాట!"

"బాగానూ!!" మాస్టరు చుట్ట వెలిగించి కిటికీతలుపు మూస్తూనే అన్నాడు.

పరుపుమీద వాలి రగ్గుకప్పుకుంటూనే "పెళ్ళయిందా?" అన్నాడు. లేదన్న బాబూరావు సమాధానంవిని స్వీయచరిత్ర ప్రారంభించాడు.

"ఈ యేడు చిన్న కూతురి పెళ్ళి ఘనంగా చేశాను."

"అల్లుడుగారేం చేస్తున్నారు?"

"రెవిన్యూ యిన్‌స్పెక్టరు"

"కట్నమెంత యిచ్చారు?"

"మూడువేలుగానీ—ఖర్చులు చాలావరకు ఆదాయ్యాయి."

బాబూరావింకే ప్రశ్నా వెయ్యలేదు. అలసటగా వుండటంవల్ల ఆయన చెప్తున్నమాటలకు వూ కొడుతూనే నిద్రపోయాడు.

మాస్టరు వేకువఝామునే లేపి "ఓ వూరుబండి ఒకటి వచ్చింది. రూపాయికంటే హెచ్చు యివ్వకండి" అన్నాడు.

బాబూరావును చూడగానే బండివాడు "దండం బాబూ" అన్నాడు. తండ్రి ఒంట్లో కొంచెం నయంగా వుందని విన్నాక తొందరపాటు తగ్గింది. మాస్టరువద్ద శెలవు తీసుకొని, అ, బాగా ధూళి అంటుకున్న బట్టలు చెదిరిపోయిన జుత్తు, వాలిపోయిన తోనే బండి యెక్కాడు.

పొలాల్లో పెసర చేనువుంది. యెద్దుల బండి గంటల చప్పుడుతో పొలాల ప్రోవనుంచే పోతోంది. ఒక దగ్గర బండి ఆపించాడు. మిరపచేనుకు గోతాం సహాయంతో నీరు పోస్తున్నారు. పళ్లు తోముకొని చేల కొన్ని పెసరకాయలు పట్టుకొని పరగడుపునే తినటం మొదలు పెట్టాడు. లింగాలపాడు దాటాడు. తన

గ్రామం బుచ్చిపేట కనిపిస్తోంది. బండి వాడిని లోనికి పంపించి తెరదాపట్టుకొని ముఖంమీద కూర్చొని యెద్దులను వడిగా అదురుతున్నాడు. అప్పన్నా యేదీ పాట అన్నాడు. పాడమంటేను— మళ్లీ గసిరాడు. వాడు గొంతుక సవరించుకొని సమయానికే యెదరగా వస్తున్న మనిషిని తొద్దిగా గుర్తుపట్టినా వాడవునో కాదనో సంశయిస్తుంటే అప్పన్న అన్నాడు. "అడుగో బాబూ—మీ చిన్న తాత—బుద్ధు లేవీ బాగలేవు."

"ఏం ఏం?"

"దొంగ బాబూ; దేనికైనా మీ తాత ముకం మీ మామ ముకం నాసి వూరోలు యిడిచిపెట్టేసినారు"

సీతయ్య కొంకుగా వచ్చి బండి ఆపి "నా నాయనా వచ్చావురా? కళ్లు కాయలుకాసి పోయినట్లు చూస్తున్నాం. పెద్ద నర్సయ్యగుర్ని పట్నం నుంచి తెప్పించారు. ఇప్పుడు మీ నాన్న తేరాడు లే!"

ఎదురుగా పొడుగు మనిషి—మూతి నిండుగా మీసాలు—లోతు కళ్లు. గెడ్డం బాగా మాసివుంది. జుత్తు చిప్ప కత్తిరింపు. శరీరచ్ఛాయా నలుపే గానీ కారు నలుపు కాదు. మీసాలు అక్కడక్కడ పండు వెంట్రుకలతో వున్నాయ్. మాసిపోయిన పంచె కట్టుకున్నాడు. మీద చింకి గుడ్డ కప్పుకొని కొంచం చలికి వణుకుతున్నాడు.

"ఇంత ప్రొద్దున్న యెక్కడికిరా తాతా?" అన్నాడు బాబురావు.

"మీ అవ్వ ఒంట్లో బాగాలేదు. లింగాలపాడు వైదుగుడు మందిస్తున్నాడు" ప్రక్కకు తప్పుకొని "వెళ్లు నాయనా! మరి వుంటావుకదా?" బండి మెల్లగా వెళ్తోంది. బాబురావు వెనుకకు తిరిగి చూచి "తాత బాగా యెండిపోయాడే" అనుకొని అప్పన్నతో అన్నాడు. "మా చిన్నతాతని దొంగని చేసేస్తున్నారేమోయ్. వాడికి దొంగతనం చేసే ఖర్మమే వొచ్చింది?"

"ఏమీ లేకపోతే వూరోలు వూరకనే అంటారా బాబూ? పొలాల్లో గాతిరిమీద సేనిమాసినప్పుడు పెట్టుకి కట్టేసి వాతలేసి పోదురు. మరి మీ తాత ముకంనూసి..."

అప్పుడే పొలాలు దాటి బండి మామిడి తోటలోనికి పోయింది. అప్పన్న ముఖంమీదకు వచ్చాడు. బాబురావు బండి దిగి వెనుక మెల్లగా తల వంచుకొని నడుస్తున్నాడు. తాటి చెట్ల పెండె దగ్గర నిల్చున్నాడు. అక్కడకు తను లెక్కలేనన్ని సార్లు చిన్న తాతయ్యతో వచ్చాడు. పదేళ్ల క్రితం జరిగిన సంఘటనలవి. వేసవి సెలవుల్లో తను వచ్చేసరికి చిన్నతాత తన కోసం యెన్నో కబుర్లు వస్తువులు దాచిపెట్టేవాడు. భుజంమీద యెక్కించుకొని హనుమంతు నిలా గెంతులేసుకొని జీడితోటకు తీసుకపోయేవాడు. వచ్చి పిక్కలు తీసి చేతికి జీడి అంటుకున్నా వలిచి చేతపెట్టి పలుకులను తినిపించేవాడు. పదునైన కత్తి పట్టుకొని యీ తాటి పెండెకే తీసుకవచ్చి గెలకు గెలా తెగసరికి కాయక్కాయాకోసి తాటి ముంజలను తినిపించేవాడు. మొదటిసారి "ఒక తాతా! తోట మనిషి వస్తే తాత"– మనుమని భయానికి నవ్వి "దొంగ నను కున్నావురా నాయనా! అడిగే వచ్చాను.మా మనమడు వస్తే యిదిగో యీ నాలుగు గిర్లకాయలున్న తాటి చెట్లూ వాడివి అని ముందే చెప్పాను. వన్ను కాదన్నవాడు యీ వూర్లో లేడనుకో."

అప్పన్న కేక వేశాడు. బాబూరావు ముందుకు సాగాడు. గుడ్డమీద చెఱుకు పంట—అ ప్రక్కనుంచే వది గట్టు వెంబడిబండి పోతోంది. చలికాలం ప్రవేశించగానే యేటి ఒడ్డున తొయ్యాలు పాతి నీటిలో నక్కతులసి, వెంపలి కంపలతో పెచ్చులు వేసేవాడు. చిన్నవల పట్టుకొని తెకువఝామున, సాయంత్రం ఆ పెచ్చులు యెత్తి చేపలు తెచ్చేవాడు. మంచివన్నీ మనుమడికే. మారుపు పడిందంటే తను దగ్గర కూర్చోవాలి. మనుమడు నవ్వుతూ తృప్తిగా తినాలి. ఒకసారి తగువు తీసుక వచ్చాడు. తన పెచ్చులు దొంగతనంగా యెత్తి చేపలు అపహరించాడని ఒక కుర్రాడ్ని చావ మోదాడు. ఆ కుర్రాడి తల్లిదండ్రులు యేడుస్తూ ఆ సమిష్టి కుటుంబపు యింటి పెద్దవద్దకు వస్తే ఆయన తమ్ముని చీవాట్లు పెట్టాడు. అరుగుమీద కూర్చున్న బాబురావిదంతా చూస్తున్నాడు. చిన్న తాత చివరకు విజృంభించాడు. 'దొంగబతుకూ ఒక బతుకే—కడుపు కక్కుర్తి తీరకపోతే చచ్చిపోవాలి గానీ—దొంగతనం చెయ్యటమా?"


"నయాన్నో భయాన్నో బుద్ధి చెప్పాలి గానీ అలా చావ మోదుతావటరా?" బాబురావు తల్లితండ్రిగ్గైన యింటి పెద్ద విరుచుక పడ్డాడు. దానితో చలించి మనుమడి దగ్గరకు వచ్చేస్తూ "నడు నాయనా." అంతదూరం తీసుకపోయి "తల్లైనా తోబుట్టువైనా న్యాయం దగ్గర వొకటేనరా! నా కొడుకు దొంగతనం చేసినా వదిలేస్తావా? యెముకలు యిరిచేనూ?"

ఊరు దగ్గర పడింది. గోర్జ (వుంత) నుండివీధి వేపు బండి పోతోంది. బాబూరావు అగపడ్డ వాళ్ల పలకరింపులకు సమాధానాలిస్తూనే యింటికి చేరుకున్నాడు.

రాత్రంతా నిద్రలేక పోవటంవల్ల ప్రయాణ బడలికవలన నిద్రనుంచి లేచేసరికి సాయంత్రం నాలుగు గంటలైంది. సీతయ్య నడవ అరుగుమీద స్తంభంచాటున కూర్చున్నాడు. కిటికీనుంచి చూచి "రారా తాతా లోపలికి" అన్నాడు. సీతయ్య జంకుతూనే వచ్చి గొణగడం ప్రారంభించాడు. "నా నాయనా వచ్చావురా! నా సంతోషం అలా వుంచు. మీ అవ్వకి జ్వరం పోయిందనుకో. నే వచ్చాను అన్నం పెట్టేవాళ్లకి అడగాలటే—పలికాలంకదా-యీ చింకి గుడ్డ పాత మూసి మనమడు వూరుకుంటాడటే."

బాబూరావు నిశ్చేష్టుడయ్యాడు. ఇలాంటి మాట లిదివరకు వినలేదు. తను గడిస్తున్న యీ నాలుగేళ్లలోనూ రెండేసార్లు రెండురూపాయ లిచ్చాడు. ఇచ్చేవరకూ యెప్పుడూ అడగలేదు యిలా నిరాశా వాక్యాలు యెప్పుడు వెళ్లగక్కలేదు. అంతలోనే చప్పున "వస్తాను నాయనా" అంటూ గొణుక్కునే గదినుంచి వెళిపోయాడు.





Hearty Greetings from **The India Electric Works Ltd.,**
Chatnath Buildings · Mount Road · MADRAS-2.




త్వరగాను చవుకగాను

పనికావలెననిన




షోవెల్లులు:

మూడు రకములు. మన్నికగల కర్ర పిడులు అమర్చ బడియున్నవి- సమ తూకముగా చేయబడుటచే పనికి సులువుగా యుండును. లోతుగల పళ్లెముండుటచే ఎక్కువ బరువును తీయును.



సమ్మెటలు:

పలు రకముల దృఢమయిన సమ్మెటలు. మఱియు రాతి సమ్మెటలు, చీల సమ్మెటలు, తాకపు చెవి సమ్మెటలును గలవు. ప్రత్యేక తాపగ్రహణము పొందిన ఉక్కుతో చేయబడినవి.



పికాసిలు మఱియు బీటర్లు:

నాలుగు సామాన్య రకములలో గలవు. ప్రత్యేకముగా బాటలు వేయుటకును, గనుల త్రవ్వుటకును ఉపయోగింతురు. విశేష బలమగు సూచి మొనలు కలిగియుండుట వలన పని బాగుగా జరుగును.

దృఢమగు, చాల మన్నికగల
తాతా అగ్రికో
పనిముట్లును వాడుడు

ది తాతా ఐరన్ అండు స్టీల్ కంపెనీ లి.

సేల్సు ఆఫీసు:

23 బి, నేతాజీ సుభాస్ రోడ్డు, కలకత్తా.

బ్రాంచీలు:— బొంబాయి, మద్రాసు, నాగపూరు, అహమ్మదాబాదు, కాన్పూరు, సికిందరాబాదు.

విజయనగరం కాంటోన్‌మెంటు, జలందర్ కాంటోన్‌మెంటు.

రూబీ జనరల్

ఇన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్,

హెడ్డాఫీసు: కలకత్తా.

★

చైర్మన్: **శ్రీ బి. యం. బిర్లా**

★

జీవిత, అగ్ని, ప్రమాద, నౌకా మొదలగు అన్ని రకముల భీమా అవసరములకు దినదినాభి వృద్ధి నొందుచున్న దేశీయసంస్థ.

★

వివరములకు:

సదరన్ సర్కిల్ ఆఫీసు	ఆంధ్ర బ్రాంచి ఆఫీసు
"ఫిరోజ్ మహాల్"	(జనరల్)
32/38, లింగిచెట్టి వీధి, జి. టి. మద్రాసు.	N. B. 34, కాశేశ్వరరావు మార్కెటు, విజయవాడ 1.
ఫోను నెం: 2337	ఫోను నెం: 249.

హారిజాంటలు - స్లో స్పీడు - జర్మనీ తయారు

★ లానజ్ బుల్‌డాగ ★

క్రూడాయిలు ట్రాక్టర్లు - పనిముట్లు

★

1925 వ సంవత్సరంలో తొలిసారి ఇండియాకు దిగుమతి అయినాయి. అప్పటినుంచీ ఇంకా పనిచేస్తూనే వున్నాయి. ఎటువంటి బరువైన పనికైనా ఇవి వెనుదీయవు.

మన ఆంధ్రదేశంలో లానజ్ ట్రాక్టర్లు ఉపయోగిస్తున్న ఆసాముల చిరునామాలకు వ్రాయండి. మంచి చెడ్డలు వారే మీకు చెప్పగలరు!

★

ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు - సర్వీసింగు ఏజంట్లు

పోవూరి సన్స్

కాన్వెంటువీధి - విజయవాడ.

బ్రాంచి - ఒంగోలు.

ఓం తత్ సత్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

మేల్ మాయిల్ మందు



ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్ఠురోగ నివారిణి
భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి
మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

సల్లమేహ, గొల్లమేహ, సెగలు, మేహరణములు, తిమ్మిర్లు, మదమూత్రము, కుష్ఠములు, పిత్తకారికము, నూతికవ్యాధులు, వాతము, ఉబ్బసము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్లుచేతులు మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్నివిధ దుర్నిరు వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

40 రోజులు (1 మండలము) నూనె లేహ్యము **5-0-0** తపాల్ ఖర్చు వేరు. వివరములకు కేటలాగులో చూడవచ్చును.

శ్రీ పరమాత్మ తైలము

(స్నానమునకు శ్రేష్ఠమైనది)

కండ్లుమంట, కండ్లు మస్యం, మెదడువుష్ణం, కామాల పుష్టదగ్గు క్షయరోగమునకు సంబంధించిన వ్యాధులన్నియూ నివర్తించును.



K. T. KRISHNAMOORTHI ACHARI'S
MELMAYIL MARUNDHU
—For:—
Blood - Purification, Constipation, Gleet, Gonorrhoea, Leprosy, Venereal, and all kinds of Skin Diseases.

నేటివ్ డాక్టర్ K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు. 5/22 మేల్‌మాయిల్ P. O. N. A.

★ రైల్వేలు ★

భారతదేశపు మిక్కిలి గొప్ప ఆస్తి



ఏ దేశంయొక్క అభ్యున్నతిగాని చాలవరకు ఆ దేశపు రవాణా పద్ధతియొక్క ప్రాశస్త్యం మీద ఆధారపడి ఉంటుంది. దేశంయొక్క ప్రధాన రక్తనాళాలుగా రైల్వేలు నేడు జాతీయాభ్యున్నతికి తోడ్పడ సర్వశక్తులా కృషిచేస్తున్నవి. రైల్వేలు దేశానికి సేవచెయ్యటానికి వాటికి మీరు తోడ్పడవచ్చును. ఆ మార్గాలు ఇవి:

★ టికెట్లు లేకుండా ప్రయాణం చెయ్యటాన్ని నిరుత్సాహపరచండి. టికెట్లు లేకుండా ప్రయాణంచెయ్యటం ఒక సంఘ విద్రోహచర్య, ఇందువల్ల రాబడి నష్టం మాత్రమే కాదు, ప్రయాణంలో అసౌకర్యం కూడ కలుగుతున్నది.

★ వాగన్లలో సరుకులు ఎక్కించటం, దింపటం నిరాలస్యంగా చెయ్యండి. ఆహార పదార్థాలు, అత్యవసరమైన ఇతర సరుకులు చేరవెయ్యవలసిన పని వీటికి ఎప్పుడూ బహు ఒత్తిడిగా ఉంటుంది.

★ రైలుపెట్టెలు, ప్లాట్‌ఫారములు, వెయిటింగ్ హాల్సు మొదలైన వాటిని సవ్యంగాను, వాటి పరిశుద్ధానికి భంగం కలుగకుండునట్లును ఉపయోగించండి.

★ రైలుమీద పంపవలసిన మీ బంగీలను గట్టిగా బంగీకట్టి, సీటుగా లేబిల్ అంటించి, స్పష్టంగా గుర్తువేసి పంపండి. ఇందువల్ల క్లెయిములు తగ్గగలవు.

దక్షిణ రైల్వే


పీపుల్సు ఆర్టు ప్రొడక్షన్సు వారి
పల్లెటూరు
డైరెక్షన్: ప్రకాశరావు
రచన: వాసిరెడ్డి, సుంకర, సంగీతం: ఘంటసాల
నిర్మాత: పి. శివరామయ్య. నిర్వాహకులు: M.S. చౌదరి, R.D. ప్రసాద్.

సంవత్సరాది సంతోష సమయాన

బాలబాలికలకు

మా

మధురవార్త



తియ్యటి పిప్పరమెంట్లు, అతి తియ్యటి పంచదార బిళ్లలు, శ్రేష్టమైన చాకిలెట్లు

★ యం. ఏ. పి. స్వీట్స్ ★

సరసమైన ధరలకు అందజేస్తున్నాము.

సంవత్సరాదినాడు తినండి.

సంవత్సరం పొడుగునా తినండి.



ఎం. ఏ. పి. ఇండస్ట్రీస్

(పి. యాలీ కర్ ఫెక్షనరీ ఉజారాదార్లు)

362-364, తిరువత్తియూర్ హైరోడ్డు,

తండియార్‌పేట : : మద్రాసు - 21.

తంతి : "Mapindus" టెలిఫోన్ : 2583.

సేల్సు డిపోలు :

విజయవాడ — బెంగుళూరు సిటీ.


శుభోదయ వారి...
జానకి, జగ్గయ్య...
"ఆదర్శం"
డైరెక్షన్...హెచ్. వి. బాబు
CH.E. PRASAD

బాబూరావు ముఖంలో సంశయం తాండవ మాడింది. గదిలోనికి కాఫీగ్లాసుతో వచ్చిన తల్లి "యేం అడుగుతున్నాడు" అంది. కొంత సేపటికిగానీ "యేమీ లేదని" చెప్పలేక పోయాడు.

కాఫీ త్రాగాక గదిబయటకు వచ్చాడు. ఇంటిచుట్టూ తిరిగాడు. సీతయ్య కనిపించలేదు. బట్టలు మార్చి తాతగారింటివేపు వెళ్లాడు.

తాత కొట్టుపక్షి. గొంతుక యెత్తాడంటే చిన్నపిల్లలు జడుస్తారు. ఆ చుట్టుపట్ల వూర్లలో యే తగవులైనా పరిష్కారానికి తన వద్దకు రావలసిందే. రెండువేపులా కాని డబ్బు చేసుకోవటం పరిపాటి. ఇంటికి పెద్ద అయినందుకు గడించాడంతో. యింటిపేరు కూడా అలానే నిలబెట్టాడు. తమ్ముళ్లు ముగ్గురు. పెద్దవాడికి ఒక కూతురు, రెండోవాడికి పిల్లలు లేరు. చిన్నవాడైన సీతయ్యకు నలుగురు ఆడపిల్లలు, యిద్దరు మొగపిల్లలు. పెద్దవాడు పదహారేళ్లవాడు. చదువు సంధ్యా లేదు. ఇంట్లో వ్యవసాయపుపనీ చేతకాదు. ఊర్లో కుర్రాళ్ళకి పెద్ద. కుర్రాడు చూపుకి దద్దమ్మ, తెలివికి మొద్దు.

ఇక యింటిపెద్దకు ఒక కొడుకు ఒక కూతురు. కొడుకు మైనరు తరపున గ్రామ మునసబు పనిచేస్తున్నాడు. కూతుర్ని వూర్లోనే యిచ్చారు. స్కూలుమాస్టరు భార్య, బాబురావు తల్లి.

అమ్మమ్మ, తాత మనుమణ్ని కుశల ప్రశ్నలు అడగటం మొదలుపెట్టారు. బాబురావు యీ సంవత్సరం యేమాత్రం పండిందన్నాడు, నాకర్లు కొట్టులో ధాన్యం పొయ్యటం చూసి. తాత అన్నాడు. "నాలుగు గరిసెల వరకూ వుంటాయి. అయినా దానికి మదుపులు తక్కువయ్యా యంటావా? ఇదివరలో రేయిపుడుపుకి అలా అంటే వచ్చేవారు యిప్పుడు అర్ధరూపాయి ముందిస్తే గానీరారు. ఐదువందలకు పైగా మదుపులే అయ్యాయి యింకేం తింటాం?"

ఈ మాటలు వింటుండగానే మనసులో తిరిగిన ప్రశ్న వెయ్యకుండా వుండలేక పోయాడు. "విడిపోయారుకదా వాళ్లకే మిచ్చారు?"

"ఇచ్చామురా! ఆ వెధవలు కృతఘ్నులు. పెద్దలు వదిలిన ఆస్తిపాస్తి ఎంతో తెలుసునుగా! మరి వాళ్ళ పెళ్లిళ్ళకీ, వాటికీ వీటికీ తక్కువ తగలేశానా? ఎన్ని అప్పులయ్యాయో నీకేం తెలుసు? వినా నాకు అన్యాయం యెందుకు? నలుగురు పెద్దమనుష్యులు ఖేద్ అన్నట్టే యిచ్చాను. ఏం యిచ్చినా యేముంది? మా యింటా వంటా లేనిపని ఆ సీతిగాడు చేస్తున్నాడు. తలెత్తుక తిరగలేక పోతున్నాం."

బాబూరావా విషయం తరచి ప్రయోజనం లేదని వూరుకున్నాడు. ఆయన నోటిలో నోరు పెట్టేశక్తి ఆ చుట్టుపట్ల గ్రామాలలో యెవరికీ లేనప్పుడు తన కెక్కడుంటుంది?

ముసలాడు అన్నాడు "నివ్వు రెండేళ్లక్రితం యిచ్చావే— ఆ కమీజా కొన్నానే చిరిగిపోయిందిరా. కుట్టిద్దామన్నా అలాంటి చిట్టమైన బట్టలు యిటు లేవులేవు"

బాబురావు "మళ్లీ వస్తానుతాతా" అంటూ లేచిపోయాడు.

"కమీజా అడుగుతున్నానని గాని లేచిపోతున్నావురా?"

"అబ్బే! ఇంకొకటి తీసుక వచ్చానులే తాతా!" అన్నాడు.

వీధిలో వచ్చేసరికి చింతచెట్టు చాటుగ నిల్చున్న సీతయ్య దగ్గరకు వచ్చాడు. "అంత భయమెందుకురా తాతా" అంటే "నీకు తెలీదు నాయనా! ఎవరైనా చూస్తే నిన్ను కష్టపెట్టున్నానని అన్నతో చెప్తే కేకలు వేస్తాడు. తిట్టాడు!"

"విడిపోయారుగా—ఇంకా తిడ్తాడా?"

"పెద్దాడు. తిడితే వూరుకుంటాను గానీ తిరగబడ్తానా?"

కొన్ని సంవత్సరాలు గొడ్డులా కష్టపడి యెద్దులా తినే మనిషి. యెందరి యెదరగానైనా నాకేం అన్నట్టు మెసలిమీసాలు మెలివేసిన మనిషి. యీ నాడు నక్కి నక్కి మెసలినా అర్థాకలితో వున్నా, యెండిపోయినా యిద్దర్ని కొట్టే బలం లేకపోలేదు. బాబూరావు యీ తాతవేపు చూసి తృప్తితో నవ్వాడు.

నాలుగడుగులు వేశాక గొణిగాడు. "రాత్తిరి మా అవ్వ వుపాష్టంతోనే అంబలి వండిందిరా! ఈ వేళ నివ్వు వచ్చావు. మా మనమడు వచ్చాడు—యీ రాత్తిరికే యిచ్చేస్తానురా అని కోమటి నాగేశం దగ్గర రూపాయి బియ్యం అరువు తెచ్చాను. నీ యిష్టం నాయనా!"

బాబురావు వెనుకకు తిరిగేసరికి మనిషి అప్పటికే యెక్కడో నక్కిపోయాడు. ముందుకు చూచేసరికి తాలూకాఫీసుకు వెళ్ళిన మునసబు తిరిగివస్తున్నాడు. అంతదూరం నుంచే "యేమోయ్ అల్లుడా? ఢిల్లీ భోగట్టాలేమీ చెప్పావు కాదు—యింటికి నడు."

"మళ్లీ వస్తాను మావా" అన్నా బలవంతం చేసి యింటికి తీసుకుపోయాడు. ఈ కబురూ ఆ కబురూ చెప్పకొనేసరికి సాయంత్రమైంది. రెండో వీధిలో వున్న తన యింటివరకూ సాగనంపాడు. కోమటి తాత చూస్తానంటున్నాడురా అలా ఒకసారి వెళ్ళమని అమ్మ చెప్పటంవల్ల వెళ్లాడు. ఇదివరకున్న గడ్డి యిల్లు యిప్పుడు పెంకుటిల్లుగా మారింది. వీధి వరండాలో కిరాణాకొట్టు వుంది. కోమటి తాత విధవ చెల్లెలు దుకాణంమీద వుంది. చిన్న బల్లమీద కూర్చొబెట్టి కోమటితాత అన్నాడు "సిగరెట్లు లేవు—బీడీ తేనా?"

"ఏదీ వద్దులే తాతా" అన్నాడు.

"నీకేం మహాపట్నంలో వున్నావ్—అక్కడ ధరవరలెలా వున్నయ్ తాతా?"

"ఏదో వున్నాయ్" అన్నాడు మాటల్లో తింటున్న తన కేమీ తెలియదని చెప్పేబదులు.

"ఏంటో కాలమాన మేమీ బాగులేదు. దొంగతనాలకి అడ్డూ అపూ లేదు. మరి కరువు సంగతా చెప్పలేం—చిన్నపిల్లాడి దగ్గర నుంచి నావరకూ కష్టపడినా చాలకండా వుంది. ఈ కాలంలో వుద్యోగంచేసుకున్నంత మంచిపని యింకేమీ లేదు. ఆలేమి సంసారానికి నీ చెయ్యి వేగం కలిసొచ్చినందుకు మా బాబు అదృష్టవంతుడు"

హారికేన్ లాంతరు వెలిగించారు. ఆ వెలుగులో బొగ్గు నలుపు, పొట్టి కుబ్జు మనిషి వేపు ఎగాదిగా చూశాడు. పెద్ద బొజ్జకు చుట్టిన గావంచా జారిపోతోంటే సర్దుకుంటూనే "చిన్నప్పుడు మా యింట్లో బెల్లం అంతా నువ్వే తిన్నావు తాతా! ఆ పట్నం నుంచి యేం తెచ్చావో యేంటో?"

బాబురావు నవ్వేశాడు. ఇంట్లో తోడికోడండ్రు పోరు చెయ్యటంవల్ల తాత లోపలకు అరుచుకుంటూ వెళ్ళాడు. బాబురావు ఆ స్తంభంచాటున కూర్చొని కొనటానికొచ్చిన మనుషుల వేపు చూస్తున్నాడు.

మాసిపోయిన చింకిబట్టలు. ముక్కిడొంకల్లాంటి జుత్తులు. పేదరికం కళావిహీనంచేసిన ఆశలేని ముఖాలు. బ్రతుకుభారం మోయలేని మానవులు! అర్ధనగ్నంగా, అర్ధాకలితో వున్నా అమానుషంగా ప్రవర్తించలేని అమాయిక వ్యవసాయపు కూలిజనం— చేతుల్లోవున్న చేటల్లో, బుట్టల్లో, చీరకొంగుల్లో—చెమటకార్చి గడించిన ధాన్యభాగాలు మహాప్రీతితో ఒకరి తరువాత ఒకరు వేస్తున్నారు. షావుకారిణి పెద్దసోలతో ధాన్యం కొలుస్తోంది. చిన్నసోలతో వుప్పయిస్తోంది. ఒక మహాత్ముడు యిటువంటి పేదజనానికి చౌకగా వుప్పు లభ్యంకావాలని సత్యాగ్రహం చేశాడు!

ఒకరితరువాత ఒకరు వెళిపోతున్నారు. కొసర వేసి వంగుకు సంతోషాన్ని కలిగించిన వాళ్లుకూడా లేకపోలేదు.

ఒక మూలనుంచి తలమీద బట్ట కప్పుకొని "నారాయణమ్మా! యింట్లో దీపంలేదు. కొంచంగా కిరసనాయిలుయిచ్చే" అంటూ సీతయ్య ప్రవేశించాడు. "ఇస్తాను, బయటేవుండు బయటే వుండు" అని కసిరిందావిడ. లేచి ముందుకువెళ్లి ధాన్యం అందుకొని చప్పున కొలిచి సీసాలో కిరసనాయిలు పోసింది. కసిరాడు సీతయ్య. "నీ తల్లీదండ్రికి దండం పెట్టాను, వెళిపోతండ్రీ" అంటూ కొంచెం పోసింది. సీతయ్య వెళిపోతూ "నివ్వు కొసర వేస్తావన్నా—చెప్పుకోవాలి" అని గొణుక్కోవటం విన్న మనుమడు సగానికి సగం దోపిడీచేసిన నారాయణమ్మ యెదురుగా వుండలేకపోయాడు.

మరుచటిరోజు తండ్రిదగ్గర కూర్చొని మాటల్లోమాటగా "సీతయ్య తాతని దొంగంటున్నారే" అన్నాడు బాబురావు.

"నిజమే" అన్న క్లుప్తమైన సమాధానం తప్పించి యింకే విషయం బయటపడలేదు. బహుశః నీరసంవల్ల మాటాడలేక పోతున్నారేమోనని తరచి అడుగలేదు. ఇంతలో యిద్దరు రైతులు రావటంవల్లకూడా అప్పటికి యీ విషయం ఆపుచెయ్యవలసి వచ్చింది.

ఆవేళ సాయంత్రమే యేటిఒడ్డున చిన్నతాతను కలుసుకున్నాడు. కాల్చిన పెసరకాయలు చేతనిస్తూ "యిది ఒంటికెంతబలమంటావ్—వున్నన్నాళ్ళు రోజూ తెస్తానులే" అన్నాడు. నిన్ను అందరూ దొంగ అంటున్నారే, యెంతవరకు నిజం, అన్న ప్రశ్న బయటకు అనే సాహసం లేకపోయింది. ఇద్దరూ నడుస్తూ—తోటను దాటిపోయారు.

సీతయ్యతాతకు యీ రోజుల్లో యే మాటకూ గొణుక్కోవటమే అలవాటైపోయింది. "తిండిలేదంటే మహాపాపంనాయనా! ఆనాడూ రెండుపాళ్లు రెండు రూపాయలిచ్చారు. నీతల్లికడుపు చల్లగుండాల. రాసిర రూపాయి యిచ్చబట్టే మాట నిల్చింది. ఈ వేళ అన్నమాట నిలబెట్టకపోతే ఏపెద్దైనా నమ్ముతారా?"

ఊరంతా దొంగన్న మనిషి యీ వాక్యాలు అంటుంటే బాబురావు యేం మాటాడలేకపోయాడు. చిన్నప్పటినుంచీ తనకూ యీతాతకూ వున్న బంధం అలాంటిది. సమిష్టి కుటుంబంలో పశువులకీ పాలాలకీ పెద్దతను—తను చెమట కార్చి భూమిపండాలి—తను ఆవులను మేపాలి—అన్నరాత్రి తేరుపాలు త్రాగాలి. పేరాగోరికి చేనుమోసులిచ్చి "అన్నా! యిది వాళ్లకిచ్చాపురా" అని చెప్పి పాలుకు చీవాట్లు తిన్నరోజులు కూడా లేకపోలేదు.

ఒకసారి మనుమడితో చెప్తున్నాడు "మాదరానాయనా! మా అవ్వ యెంత పాపం చెయ్యబుంటోందో? నాకేక తెగాలి గానీ వాళ్ళకట్లు కప్పి ధాన్యం అమ్మి పబ్బు చేసుకుంటూనా? పిల్లలున్నారు. ఉన్న పాటున వాళ్లు యిలా యింటినుంచి తగిలేస్తే మనగతేం కానంటుంది. మా అన్నలాంటి పెద్దమనిషిమీద అంటావే అని ఒక్క కేకవేశాను. ఛా ఛా! పాపం చేస్తే అదిపాపై యేనాడో కరవదా? ధర్మం గొడుగై కాస్తుందని పెద్దలంటారు నాయనా!"

అప్పుడే ప్రొద్దుక్రుంకుతోంది. ఏటి ఒడ్డున యిసుకతిన్నె మీద యిద్దరూ కూర్చున్నారు. బాబురావు పెసరకాయలు గిల్లుతూ తొక్కలు నీళ్లో విసురుతున్నాడు. కొంచెం చలివేస్తోంది. ఈ ఆలోచనలు తలలో తిరుగుతున్నప్పుడే తాత మళ్ళీ గొణగడం ప్రారంభించాడు.

"కాలమానం యెలాగుందో పట్నంలో వున్నావ్ నీకు తెలీదు నాయనా! ఈ యేడు రూపాయి! శేరుబియ్యం అమ్మారు. పిల్లలుమాడిపోయారు. మా అవ్వసెత్తి బాదుకొని యేడుస్తుంది. నామాట విన్నావు కాదంటుంది. నేను చేతకానివాడి నంటుంది. ఏమన్నా పడాలి మరి—దాని ఒళ్లు కప్పలేకపోయాను. అదలా వుంచు—పిల్లలు గిజగిజ గింజుకొని గిన్నెపట్టుకొని మా అమ్మ దగ్గర కెళ్తే—యిచ్చింది చెప్పుకోవాలి—ఇంత అన్నం గంజి పోసేది. సముద్రమైనా నిండుతుందిగానీ కడుపునిండుతుందా? తెల్లారేసరికి పరగడుపే!!"

ఈమాటలతో బాబురావు "చలివేస్తోందిరా తాతా" అంటూ లేచిపోయాడు.

ఆరాత్రి భోజనం దగ్గర అమ్మ తినమని బలవంతంచేస్తోంది. సరియైనతిండీ, పనుపాయంలేక యిలాగైపోయినందుకు చింత పెలబోస్తోంది. ఇంకా యెదురుగావున్న అన్నంలో వలభైరైయిజెల్ల చిన్నతాత దైన్యంగా కనిపిస్తున్నాడు. అమ్మ అన్నమాటలకు తలెత్తకుండానే "పాపం! సీతయ్య తాత యెలా యెండిపోయాడో?" అన్నాడు.

కన్నతండ్రిని సమర్థిస్తూ పినతండ్రి మీద యింత చెప్పింది తల్లి. ఇంట్లో అందరికీ గాదె కడుపులనీ పినతల్లి నాలుగురోజులు చెయ్యవలసింది ఒకపూటలో లేదనిపిస్తుందని యింకా ఆమె చేస్తున్న దానాన్ని కూడ చెప్పకుంది.

బాబురావు లేచిపోతూ "మూడుపూటలు అంబలిజాత్రితే కడుపులు గుర్లజేరవా అమ్మా! నాన్నేవుంటే యిలా జరగనిచ్చేదా? అన్నాడు.

తల్లి యింకేదో అంటున్నా వినిపించుకోకండా అంగటి గదిలోనికి వెళ్లి కర్ర పెట్టి మీదకూర్చొని తొందరగా మంచంమీద నీరసంగాపడున్న తండ్రితో మాటలు కలిపాడు.

"సీతయ్యతాతని వూరంతా దొంగంటున్నారే!" అన్నాడు మళ్లీ.

"నిజం!"

గోడకున్న దీపం మసగ్గా వెలుగుతోంది.

"విడిపోయారు కదా యే మాత్రం పొలంయిచ్చారు?"

కొంతసేపటికి గానీ సమాధానంగా లేదు. ఆగి ఆగి చెప్పకొచ్చాడు "ముసలమ్మ చావుకు సిద్ధంగా వుండగా మీ తాత వీలు వ్రాయించాడు స్వార్జితం లేనప్పుడు మంచిరాత్రిగాద మామ్మ బొటనవ్రేలి ముద్దర వీలుమీద వేసుకున్నారు. తాతలు గడించిన ఎకరా యిర్వైరెండ్లే నలుగురికీ చెల్లుతుంది. సమిష్టిగా వున్నప్పుడు గడించిన అరువైయకరాలపొలం అప్పులతో సహా పెద్దవాడు గడించాడు కాబట్టి వాడికే చెల్లుతుంది"

"ఇదెక్కడి న్యాయం?"

"వాళ్లకదే న్యాయం! మామ్మ కాలంచేసిన సంవత్సరానికే వేళ్లుపెట్టి మిగతా ముగ్గిరికీ చెరో ముప్పయి కుంట్లు యిచ్చారు"

"ఊరంతా యేం చేస్తున్నారు?

"మీతాత నాకళ్లేకప్పుతోతే వూరి కళ్లు కప్పలేడా? వీలు మీద సాక్షి సంతకం పెట్టమంటే కాదన్నానని నాతో యీనాటికీ మాటాడతాడనా? ఎవరో ఒకరు అడిగితే ఫలానప్పుడు యింత అప్పుతెచ్చాను అంత అప్పుతెచ్చానని దొంగపత్రాలు నాలుగువేలు వరకూ చూపించాడు."

"నమ్మారా?"

"నమ్మక యేం చేస్తారురా నోరున్నోళ్లదే వూరైతే! నీకూ నాకూ అబద్ధం కానీ కోర్టులో నిలిచేపత్రాలు కనిపిస్తున్నాయిగా. అందులో నాలుగూళ్లలో పెద్దమనిషని పేరుపొందాడుగా! నేనూ నలుగురితో యీ అన్యాయం చెప్పాను. అన్యాయమని ఒప్పుకొనేవాళ్లే గానీ అడిగి సాధించేవాళ్లెవరూ లేరు!"

బాబురావు పెట్టెమీద కూర్చోలేక పోతున్నాడు. పెదాలు నొక్కుకుంటున్న కొడుకువేపు చూసి మళ్లీ మెల్లగా అన్నాడు:

"నిరుడు బాగా పండిందంతో కరువంత హెచ్చింది. మీ సీతయ్యతాత అన్నదగ్గరే భూమిమీద మూడువందలు తెచ్చాడు అన్నదగ్గర కూడాపాయింకా తెలబియ్యం కొన్నాడు. ఈయేడు పంట వడ్డీగాకట్టి అప్పునే అడుక్కుంటున్నాడు. తప్పలేదు లే."

బాబురావు యీ చివర వాక్యానికి సంశయంగా చూశాడు. "నే చెప్పాను "అప్పుతీసుకరాకు. అమ్మివేస్తే ఆరు వందలొస్తుంది. ఆ డబ్బుపెట్టి యేదో వర్తకం చేసుకుంటే యిటు కడుపుకీ గడుస్తుంది. వాడి అదృష్టం బాగుంటే నాలుగుపైసాలు గడించుకుంటా"డని. నామాట విన్నాడు కాదు. కూలికా వెళ్లలేడు నాకేమని రెండేళ్లక్రితం వరకూ బ్రతికాడుగా. ఇప్పుడిప్పుడూ వెళ్తున్నా అందరికీ భయమే!"

కష్టసమయంలో వంద సలహాలు చెప్పేవాళ్లుంటారుగానీ కొంత బాధ పంచుకొనేవాళ్లరుదు. ఈ ఆలోచనలతో బాబూరావు అక్కడ వుండలేక వెళిపోయాడు.

మళ్లీ చీకటిరాత్రులు వచ్చాయి. కాలేజీల శెలవు పూర్తి కావస్తోంది. ఎల్లుండి ప్రయాణమనగా యీ వేళ చీకటిపడ్డ సమయానికి తాతగారింటికి వెళ్లాడు. తాత వాకిట్లో నిల్చొని కేకలు వేస్తున్నాడు. మునసబు అప్పుడే పిలిపించి వస్తుంటే తాత అరచాడు. "ఆ వెధవనుంచే వూళ్లో వుండలేకపోతున్నామా, ఇక యీ సుంటవెధవ తయారయ్యాడు. వెధవల్ని వూరినుంచి తరిమేస్తేనే గానీ తలెత్తుక తిరగలేమురా?"

ఎదురుగా నిల్చున్న సాయన్నని జరిగినసంగతేమిటని అడిగాడు. అంతావిని వెధవ యింటికిగానీ కాళ్లు విరగగొట్టే మళ్ళీ ఆపని చెయ్యలేడని మునసబు హామీ యివ్వగానే సాయన్న వెళిపోయాడు.

అక్కడే నిల్చున్న బాబురావు తెలుసుకున్న విషయమిది: ఆవూరికి తూర్పుదిక్కున శివాలయంవుంది. ఆ ఆలయం యెదురుగా ఒక పెద్ద మామిడితోట, తోటచుట్టూ యెత్తైన ముళ్లడొంకలున్నాయ్. ఆ వూళ్లో దొంగసారా అమ్ముతున్న సాయన్న మట్టికూజాతో ప్రొద్దుగ్రుంకే వేళకు సారా తెచ్చి ఆ తోటలో ఒక సీతాఅక్షింతాల పొదక్రింద గొయ్యిత్రవ్వి దాచాడు. సీతయ్య పెద్దకొడుకు యెలాచూశాడో యేమో వెళ్లి కూజా బయటకు తీశాడు. దూరంనుంచి చూస్తున్న సాయన్న మాసిన కాకీకోటు వేసుకొన్న వాడినిచూసి యే పోలీసుజవానో అనుకొని భయపడి చెట్టు చాటున దాగుండిపోయాడు. కూజా పట్టుకొని ఆలయం వేపు పరుగెత్తుతుండగా పోల్చివెంటతరిమాడు. చేతిలో కూజా జారి బ్రద్దలై సారాఅంతా నేలపాలైంది. కుర్రాడు దౌడుతీసిమాయమైపోయాడు. ఆలయం దగ్గరగానే వున్న పాకలో సాధును సాక్షిగా వేశాడు సాయన్న. ఊరంతా గౌరవించే ఆసాధు, కుర్రవాని దొంగతనాన్ని వివరించి మునసబు గారితో వెళ్లి చెప్పరా అని మరీ పంపించాడు.

ఈ లాభంలో భాగస్వామియైన మునసబు వేపు చూసి జాలి పడ్డాడు బాబురావు. పెరటివేపు సీతయ్యతాత యిల్లు వుంది. ఇంకా ఆ పెరటకు చింతచెట్టు—ఆ చెట్టు దగ్గరగానే పాడు నుయ్యి వుంది. గగ్గోలు వినిపించటంవల్ల బాబూరావు పెరటకు వెళ్లాడు.

సీతయ్య తాత వాకిట వుగ్రనరసింహరూపం దాల్చి వున్నాడు. పులి మేకమీదకు వురికినట్లు కొడుకుమీదకు వురికి వళ్లంతా పచ్చడి చేస్తున్నాడు. కుర్రాడి చింకి వదులు మిలటరీ కాకీ కోటు భుజాలు బాగా చిరిగిపోయాయ్. "అమ్మో! బాబో! చచ్చానురో—రంపరో అమ్మో—అమ్మో!" ఒకటే గోల—ఒకటే అరుపు—ఆ గోలతో గట్టింపు దెబ్బలు పడుతున్నాయ్. సీతయ్య తాత పళ్లు బిగబట్టి "చచ్చిపోరా యెధవా" అని హుంకరించాడు. నేల కొరిగి వాడిని కాళ్ళతో కూడా తన్నటం మొదలు పెట్టాడు. ఇప్పుడు గడపదాటి వాకిటకు వచ్చి పెళ్ళాం అడ్డుపడింది. పెళ్ళాన్ని ప్రక్కకు నెట్టి మళ్ళీ గొడ్డును బాదినట్లు బాదుతున్నాడు. పెద్దవాళ్లు కూడా భరించలేని శిక్ష అది. అడ్డుకోడానికి శక్తిలేని భార్య నోరుజేసుకుంది. "నివ్వా దొంగవే—నిన్నెదకు కొడ్తాడు?"

ఒకనాడు, తాత అన్న మాటలు యీ నాటికి దొంగైనా ఆచరణలో పెట్టడం చూసి అలా దూరంగా నిల్చొనే ప్రారంభించి పోయాడు బాబురావు. తల్లి తప్పించి మిగతా వాళ్లంతా మరి నాలుగు చాటీలు వేస్తున్నారే గాని అడ్డుపడలేదు.

ఈసారి అడ్డుపడ్డ భార్య జెబ్బమీద కొట్టాడు. జెబ్బ పట్టుకొని అడ్డగా నిల్చొనే అనరాని మాటలుకూడా అంటోంది. బాబురావు దగ్గరగా వెళ్ళి తాత చెయ్యి పట్టుకొని పెరటకు త్రోసుక వెళ్ళాడు. వెనుకకు రాబోతూనే అరుస్తున్నాడు "నివ్వెందుకు నాయనా! యెముకలు విరిచేస్తేనే గానీ మళ్లి దొంగతనానికి వెళ్లడు!"

లేవనెత్తినా లేవలేని పరిస్థితిలో కొడుకు వున్నాడు. తల్లి ఏడుస్తోంది. ఐనా తల్లికి కొడుకుని మోసుకొని వాకిట్లోకి తీసుకపోయే శక్తి వచ్చింది.

బాబూరావు తాతను పెరటకు త్రోసుకపోయాడు. చింతచెట్టుక్రింద యిద్దరూ యెదురెదురుగా నిల్చున్నారు. చింత గిరుగిమంటోంది. చల్లనిగాలి వీస్తోంది. బాబురావు చెట్టుకు ఒక చేతిని ఆన్చి నిల్చొని "తాతా! అవ్వయేమందో వినుపించుకున్నావురా?"

పశుబలమంతా శక్తి చేసిన తర్వాత పొందిన నిస్త్రాణ కళ్లల్లో నీటిని స్రవించింది. జవాబురాలేదు. నడుముకు కట్టిన చింకిపనగుడ్డ విప్పి కళ్లు ఒత్తుకుంటూ కొంచం వెక్కుతూ ఆగి ఆగి అన్నాడు "అంటారు నాయనా! నా... దినాలు—బాగులేనప్పుడు—యెవరైనా అంటారు—నేను దొంగనే. వూరంతా అన్నప్పుడు—మీ అవ్వ యెందుకు మిగలాలి?"

కమ్ముకొస్తున్న చీకటికి యెంత భీకరమైనదో యీశోకం అంతే. నోటిముందు గుడ్డ అడ్డుపెట్టుకొని శోకాన్ని విజృంభించనివ్వకండా తగ్గించి మనుమని వేపు గ్రుడ్లుపైకి తేల్చి చూసి గొణిగాడు "దొంగనని పేరు పడిపోయాను నాయనా! పిల్లలు కొనవూపిరిలో వుంటేయేం చెయ్యమంటావ్! చంపేమంటావా? నీతో చెప్పకేం? ఇప్పటికి నాలుగుసార్లే దొంగతనం చేశానురా! నాలుగుసార్లు దొరికిపోయానురా!"

వణికిస్తున్న చలికి గుడ్డ కప్పుకున్నాడు. అంతకంటే దారుణమైనది తన హృదయంలోవున్నా లేనట్లు తాత మెసలుతుండటం చూచి బాబూరావు విస్తుపోతున్నాడు. తాత ఈసారి మరీ దగ్గరగా వచ్చి గొణిగాడు "మాయిద్దరం పస్తుండి పిల్లలకు ముందు చూస్తున్నామా? ఆ గాడిదకి ఈ పాడుబుద్ధి యెందుకు పుట్టాలి? ఆ.సొగసు పాడాయిస్తాను కూడా తెచ్చిమంటే ఈ యెధవ తెచ్చిడమే!"

"అసాముని పోయి తన్న లేకపోయావ్రా?"

"ఉష్! యెవరితో చెప్పకు. అలాంటివాళ్ళని నేనిగా అన కూడదు పాపం!"

బాబురావుకు నవ్వాలో యేడవాలో యేమీ తోచలేదు. చిన్నతాత అన్నాడు "పురుగులుట్రా వుంటుంది నడు నాయనా" నడుస్తూనే "నాయనా వెళిపోతావురా! మళ్ళీ యెప్పుడో యేంటో? అపట్నం వెళిపోయినా యీ దొంగతాతని మరచిపోకేం?"

బాబురావు కళ్లయెదుట మళ్లీ స్టేషను—చీకటి—నల్లని కోటుతో సన్నని మనిషి స్టేషను మాష్టరు దొంగలు గురించి చెప్పటం—అప్పుడు భీకరంగా అగపడిన దొంగలు బహుశః యిలాంటి దొంగలే అన్న ఆలోచనతో యింటివేపు నడిచాడు.



ఉగాది కానుక



శ్రీ చింతలపాటి నరసింహదీక్షితశర్మ

శ్రీయుత నందనాబ్ద మధురీకృత మానవ భాగ్యరేఖతోఁ
జేయునిగల్పి; లోకముల జీవన మెల్ల సడల్చి మాయమై
పోయిన నీరసాబ్దముల ముచ్చటమాని; రసైకమాని!! యో
హో? యన యాత్ర సల్పు మదిగో! చనుదెంచెను నందనద్యుతుల్.

మందారంబులు చూతమంజరులు పద్మంబుల్ గదా? నీకు నా
నంద స్ఫూర్తులు చిందువంద మకరందంబిచ్చి లాలించు; నీ
వెందో చక్కని నోమునోచుకొనినా, విందిందిరా!! కాక; యా
మందారాంచిత నందనస్థితులు సామాన్యాప్త లాభంబులే??—

నిర్మలస్మిత మృదుపద్మినీ ముఖాబ్జమును సతంబును ముద్దిడుకొనుచుఁ బొంగి
పోయెదవుగాని? రాజుపైఁ బొంచియుంట-మాయు రే? యెఱుంగ వట్టి
యమాయకుఁడవా?

తుమ్మెదరాయ! పైపయినఁదోఁచెడు మెచ్చులఁ బెచ్చరిల్లి "ఝుం
ఝుమ్మని" పువ్వు పువ్వునకు సోయగముల్ ప్రకటింప నేగు నీ
కెమ్మెయి సాధురీతి ఘటియిల్లును-నందను జూచి యైన లో
పమ్ములు దిద్దికొమ్ము బుధవర్గము కన్నుల కింపునింపఁగన్.

ఒకటిగ సంచరింతురుగదోయి? సుఖస్థితి మీరు మాట మా
టకు సల లేనిపోని జగడాలకు లోఁబడి జట్టుపట్లకై
మొకము నిగుడ్చఁ బోక; సతమున్ విధిగాఁ గ్రమశిక్షణాలలో
నొకని కొకండు సాయపడుచుందురు నందనలక్ష్మిబంటులై

ఖరవిధానమ్ము లోకమూలఁ గట్టిపెట్టి మధుర మధురసనవపరిమళము లొలుక;
నందన శరత్సరోజ మందాలు జిందు. నందనవిహారి! అందు నానందమందు!!

శుకముఖ మందునో భ్రమరసోదర! వ్రాలకు మోయి నూత్న కిం
శుకముకుళభ్రమన్, దొలుత నుంత విచార మొనర్పు బుద్ధి చా
లక శుకమల్ల నేరెడుఫలంబని నిగ్గబళించు నేమొ? యూ
రక పొరపాటుచేఁ గలవరంపడబోకు వివేక వర్తనా.!

సంపెఁగపూలపై వలపునందడి దండడినేయ వ్రాలి నీ
కొంప మునుంగుటే తెలిసికోవేఁటి దుర్విషయ ప్రవృత్తు లీ
తంపులమారి జీవిత కథారచనం గొనసాగనీయ క
డ్డంపడు-నంత మాత్రసకటా? వికటార్భటు లేల? భృంగమా?

చిత్తరువందుఁ గల్గు సరసీజముఁగాంచి భ్రమించి భృంగ! నీ
చిత్తము పల్లవింప నటుజేరద వేటికి? మార్దవంబు గే
కొత్తదు? కమ్మతావులనలే ప్రసరింపవు, తేనెసోనజా
లెత్తదు—సిగ్గుపాటగు నిసీ! నసిలేని వృథాప్రయత్నముల్

అంతయు గాలితాకున నయారె? మరందము చిందిపోవు? నూ
రంతలు వాడి వత్తలయి యాదళముల్ చెదరేగఁ దాను నొ
క్కింతయుఁ దావిలేక కృశియించె, మధువ్రత! యింకనైన వా
సంతిక మాలతిన్ విడువఁజాల వదెక్కడి ఘాటుమోహమో??

భాస్కరుఁడు కేవలము పద్మబాంధవుండు
కుముదమాత్రైక మిత్రుండు హిమకరుండు
నందనవిలాసి! నీవెవో? నళినకుముద
సవ్యవాల్లభ్య దక్షిణ నాయకుఁడవు

మధుర(శ్రీ)లాలికించు నందనరమామందార మాధ్వీకముల్
మధుపా! కుతియారఁ గ్రోలి కురనంపన్మత్త చంచద్ద్యుతి
వ్యనితాంగ శ్రమ వీడి; సౌఖ్యసుమనఃపర్యంకడోలాస్థితిన్
విధిగా నొందుము; నందనాప్త సుమమావిఖ్యాతి సంతోషముల్.

బంధనంబగు కేల నబ్జగృహమందు
దానమునకేఁగ గజకర్ణ తాడనములు.
ప్రాణభంగంబు కాంచనసూనమందు
భ్రమర! సర్వత్ర నీకు నాపదలెకదర??

దూరమునుండి లెమ్మెర యెదో? లవమంత పరీమళంబు చే
కూరిచినంతఁ; జేటి! యటకుం బరుగెత్తెద వేటికి దురా
చారపిపాస! కోపన భుజంగ సుసంగత చందనాళి సే
వారతి మేలె? నందన నవప్రసవస్థితి మేలొ? యెన్నుమా??

విజయాగ్రేసరనంద నందన సమావేశంబె సౌభాగ్య మో
యి? జగత్త్యాలికి?-దివ్యనందన విలాసీంద్రా! జయోల్లాసముల్
నిజశక్తిం బ్రకటింప మన్మథుఁడు వెన్వెంటన్ ప్రయాణింప; వి
శ్వజనీనంబగు రాజకీయ రమ నీ జాడల్ విలోకింపఁగన్

నైజగుణాభిమాన కురనాయక దుర్మదవుల్ నశింపఁగా!
లేజిగురాకుఁ గొన్నలవలీలత ముద్దుల రాచపూఁబొదల్
రాజిల; విజ్ఞహృత్కమల రాజి మరంద రసంబు లూర; ని
ర్వ్యాజపదాప్తి "నందనవిహారి" విహార మొనర్చుఁ గావుతన్.

ప్రాచీనాంధ్ర చారిత్రికభూగోళము

శ్రీ పందూరి ఈశ్వరదత్తు

భారతఖండమునందే భూమండల మాంధ్రదేశమని వ్యవహరింపబడుచున్నదో, యాధారణీతలము శ్రీమద్రామాయణ మహాభారతములనాఁ డెట్టి పరిస్థితులలో నుండెనో తెలిసికొనుట యాంధ్రచరిత్ర పరిశోధకుల కత్యంతావశ్యకము. శ్రీమద్రామాయణ మహాభారతములం దాంధ్రుల యొక్కయు, నాంధ్రదేశము యొక్కయు ప్రశంస గలదు.

శ్రీమద్రామాయణము - ఆంధ్రులు

శ్రీమద్రామాయణమునందు నదీతీరములు, పర్వతములు, పట్టణములు, దేశములు కథాసందర్భానుసారముగ వర్ణింపబడినను, ముఖ్యముగా నాలుగు తావుల వివిధదేశముల యునికిపట్టు విపులముగా జెప్పబడినది.

1. శ్రీరామభద్రుఁడు సౌమిత్రిసమేతుఁడై విశ్వామిత్రుని యాగరక్షణార్థము కౌశికుని వెంట బోయి, మిథిలానగరము చేరు మార్గము.
2. భగీరథుఁడు గంగను భూమికి దెచ్చు సందర్భము.
3. భరతుఁడు గిరివ్రజమునుండి అయోధ్యకు వచ్చుమార్గము.
4. శ్రీరామచంద్రుని దండకారణ్య గమనము.

రామాయణములో కిష్కింధాకాండమున ఆంధ్రుల ప్రశంస గలదు.

"సహస్ర శిరసం వింధ్యం నానాద్రుమలతాయుతం।
నర్మదాం చ నదీం దుర్గాం మహోరగనిషేవితాం॥ శ్లో. 8
తతో గోదావరీం రమ్యాం కృష్ణవేణీం మహానదీం।
వరదాం చ మహాభాగాం మహోరగ నిషేవితాం॥ శ్లో. 9
మేఖలానుత్కలాంశ్చైవ దశార్ణ నగరాణ్యపి।
అశ్వవంతీ మవంతీం చ సర్వమేవానుపశ్యత॥ శ్లో. 10
విదర్భా నృషికాంశ్చైవ రమ్యాన్మాహిషకానపి।
తథా వంగాన్కళింగాంశ్చ కౌశికాంశ్చ సమంతతః॥ శ్లో. 11
అన్వీక్ష్య దండకారణ్యం సపర్వత నదీం గుహాం।
నదీం గోదావరీం చైవ సర్వమేవానుపశ్యత॥ శ్లో. 12
తథైవాంధ్రాంశ్చ పుండ్రాంశ్చ చోళాన్ పాండ్యాన్ కేరళాన్."

కిష్కింధాకాండ, ఏకచత్వారింశస్సర్గ.

'హనుమంతుఁడు మొదలగు వానరుల దక్షిణ దిక్కునకుఁ బుచ్చుట.'

"కపివరులారా, మీరు దక్షిణ దిగ్భాగంబున కరిగి యచట నచట సీతారావణుల వెదకుచు సహస్ర శృంగంబగు వింధ్యంబున కేఁగి నర్మదా వేత్రవతీ తీరంబుల నానావింధ్య సారవన దుర్గగుహాల జానకిని వెదకి వేగవతీ కృష్ణవేణీ దేవికా మేఖలోత్కలా కంబుతింధ్రవతీ సమీపంబుల విదర్భర్షికా మహిష్మతీ పట్టణంబుల శక్రపరింద నిషధ దశార్ణకుకురాది దేశవనగిరి కందరంబుల సీతను వెదకుచు దండకారణ్యంబున కరిగి యచట గిరివనదుర్గంబుల గోదావరీతీరంబుల నంధ్రపుండ్ర కేరళ కురుకోశంబులఁ బరికించుచు జిత్రపుష్పిత పాదచందనవనశోభితంబైన మలయపర్వతంబున కుంజరియా పర్వత కందర చందన కుండలీమూలవనంబులం జూడుము నటమీఁద*

శ్రీమద్రామాయణములో పైన వివరింపబడిన ఆంధ్రదేశ ప్రశంస ప్రక్షిప్తమనియు, రామాయణ కాలమునాటికి ఆంధ్రులు లేరనియు, ఆంధ్ర ఆంధ్రేతర చరిత్ర పరిశోధకుల యభిప్రాయము. శ్రీ కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రిలుగారు, ప్రాచీనాంధ్రదేశ చరిత్రనుగూర్చి వ్రాయుచు, తమచే రచింపబడిన 'నన్నయభట్టారక చరిత్రమునం దీవిధముగ వ్రాసియున్నారు.

"రామాయణము మనకు మిగుల పురాతన గ్రంథముగాను పూర్వులచరిత్రను తెల్పునదిగా నున్నది. శ్రీరాముఁడు కైకకొసఁగిన వరముల దీర్చి తండ్రి యాడినమాట నిలుపుటకై దేశములందును గ్రామములందును బ్రవేశింపక వట్టి యరణ్యములందే పదునాల్గు వత్సరములు నివసింప శపథముపట్టివచ్చి యీప్రాంతములందు సంచరించినట్లును, ఈ భూమి ఘోరారణ్య ప్రదేశమైనట్లును, శ్రీమద్రామాయణమునందు దెల్పబడియున్నది. మఱియును సీతను రావణుం డెత్తికొనిపోవుచున్నప్పు డామె మొరనాలించి రక్షింపవచ్చుటకు గాని, యామె యిడు ఆనవాలును భద్రముచేయుటకు గాని గోదావరి మొదలు పంపానదివఱకును నా మహాసాధ్వి కెవరును గాన్పించి యుండలేదు. ఆ పైనమాత్రము సుగ్రీవాదులు గాన్పించిరి. దీనిచేత తెలియవచ్చునది యేదనగా రామాయణము నాటికి మన హిందూదేశముయొక్క యుత్తరపు కొనయును దక్షిణపు కొనయును జనాకీర్ణములైన దేశములుగా నుండెననియు మధ్య భాగమంతయు వట్టి ఘోరారణ్యమనియు

---

*శ్రీమద్రామాయణము నాధారముగా జేసికొని తెలుగున రామాయణము లనేకములు వెలువడినవి. ఆంధ్ర రామాయణములలో సుప్రసిద్ధమైన భాస్కర రామాయణమునుండి మూలమునుండి తెనిగింపబడిన భాగముల పైనైన పట్టుల నుట్టంకించియున్నాను.

భాస్కర రామాయణము కిష్కింధా కాండము పుట 281-282.

తెలుటయే. ఈ రామాయణమునందే కిష్కింధా కాండములో నాంధ్రాదిదేశముల ప్రశంస కలదు. కాని యది ప్రక్షిప్తముగా గ్రహింపవలసియున్నది. ఏమనగా మన మీ భూభాగమును ఆంధ్ర దేశముగా గ్రహించుచున్నామో, యా ప్రదేశము జనరహితమగు మహాదండకారణ్యమని హేతుసహితముగా గూడ నుత్తరకాండమున విస్పష్టముగా జెప్పబడియున్నది. ప్రక్షిప్తభాగములను గ్రంథములను జేర్చువారు తాము నూతనముగా జేర్చుదానికి తను తావేదియని చూచుకొని సంవర్ధ్యముగల చోట వతుకుదురేగాని కథాభాగము నంతేయు దిద్దజాలరు. దేశముల పేర్లున్నచోట నీ యాంధ్రదేశము మొదలగు నవీన దేశములనుగూడ మనవారు జేర్చిరికాని, కథాభాగమువలన దేలుచున్న భావమేమో తెలిసికొనలేకపోయిరి. దొంగతనము బయలుపడుమార్గ మిదియేకదా." *

పై యభిప్రాయమునే 'నవీన చంద్రదాసు' అను వంగదేశీయ చారిత్రక పరిశోధకుడు తెలియపరచియున్నాడు. ఈతడు వాల్మీకి రామాయణమునందలి భూగోళవిషయమునుగూర్చిన గ్రంథమునందు రామాయణములోని, ఆంధ్ర, చోళ, పాండ్య కేరళ దేశ ప్రశంస ప్రక్షిప్తమనియు, పండితమ్మన్యు లెవరో తర్వాతి కాలమున ఆంధ్ర చోళ పాండ్య కేరళరాజ్యవంశజుల స్తుతిపాఠము వలె పై శ్లోకముల జొన్పించియుందురనియు వ్రాసియున్నాడు. విమర్శకాగ్రేసరుడగు బ్రహ్మయ్యశాస్త్రిగారి నిర్వచనమును, వంగదేశపండితుని వాక్యములును సమంజసముగ తోచుచున్నది.† కాని ఆంధ్రచరిత్రకారుడీ వాదము నంగీకరింపడు. శ్రీ వీరభద్ర రావుగారు తమ ఆంధ్రుల చరిత్రము ప్రథమభాగము, మూడవ ప్రకరణమునందు బ్రహ్మయ్యశాస్త్రిగారి వాదము విశ్వసనీయము గాదని యీ క్రిందివిధమున వ్రాసియున్నారు. "పై నుదాహరింపఁబడిన యైతరేయ బ్రాహ్మణ వచనమునుబట్టి యాంధ్రులను నవాగరిక అరణ్యకజాతివారొకరు కలరని తేటపడినది. ఆ యనాగరికాంధ్రులు నివసించుదేశమే యాంధ్రదేశ మనంబడుచున్నది. నాగరికులు వసియింప శక్యముగాని యంధకారబంధురమైన మహారణ్యప్రదేశమునందు నివసించువారగుటచేతనే యార్యులు వీరి దేశము నాంధ్రదేశమనియు, వీరి నాంధ్రులనియు వాడుచువచ్చిరి. అనాగరికులయిన యాంధ్రులు నివసించుదేశమున మిద్దెలు, మేడలు నెట్లు గానవచ్చును?

అనాగరిక దేశమునందుఁ బుణ్యతీర్థము లెట్లు గానవచ్చును?... ....కాబట్టి రామాయణ మహాభారతములనాటికి దక్షిణాపథమున నాంధ్రులు లేరని ఆంధ్రదేశము లేదని చెప్పుట సాహసము." ‡

శ్రీమద్రామాయణములోని కిష్కింధాకాండలోని దక్షిణదేశముల వర్ణన ప్రక్షిప్తములే యని యొక చరిత్రకారుడు వ్రాసియున్నాడు.

ఈ దేశములు మూలములో లేవనియు, క్రీ. శ. పూర్వము, ఆరవ శతాబ్దమునకు తర్వాత కాలమున నున్న దేశవిభాగమును సంకల్పించుకొని, యిమిడ్చిన ప్రక్షిప్తభాగములే యనియు, శ్రీ శేషయ్యంగారు వ్రాసియున్నారు. *

దండకారణ్య గాథ

రామాయణకాలమున వింధ్యపర్వత దక్షిణ దిగ్భాగమంతయు నొక మహారణ్యముగానుండి, యచ్చటచ్చట తాపసవరేణ్యుల పుణ్య తపోవనములతో విలసిల్లుచుండెను. ఈ మహారణ్యమునకు దండకారణ్యమని పేరు. దీని కానామ మేలగల్గెనో రామాయణమునందలి యుత్తరకాండలో కడపటి సర్గలయందు వివరింపబడెను. ఇక్ష్వాకుని కుమారుడగు దండుడనువాడు వింధ్యాటవి దక్షిణప్రాంత భూముల పాలించుచుండెను. ఒకనాడీతడు తద్వనప్రదేశముల సంచారము చేయుచుండ రాక్షసకుల గురువగు భార్గవుని కూతు నరజ యను దానినిజూచి కామోద్దీపితుడై, యామెను బలాత్కరించి యామెతో సంగమించెను. ఈవిషయము కుమార్తెవలన శుక్రుడు తెలిసికొని, దండుని రాజ్యమునం దేడుదినములు మృద్వర్షము గురియునట్లు శాపమిచ్చెను. ఆ శాపము విని అరజ యామె తపము చేయుచోట దశయోజనపర్యంతభూమి పాంసువర్షముచే బాధింపకుండునట్లు తండ్రిని వేడగా నత డట్లనుగ్రహించెను. ఈ శాపకారణమున నా దక్షిణ భూభాగమంతయును దండకారణ్యమయ్యెను. దండకారణ్య మన్యప్రదేశమైన దశయోజనవిస్తీర్ణమైన భూమండలము జనులకు వాసయోగ్యమగుటచే దానికి జనస్థానమని పేరు వచ్చెను.

"నామతస్యతు దండేతిపితా చక్రేఽల్పమేధసః
అవశ్యం దండపతనం శరీరేఽస్య భవిష్యతి॥ శ్లో. 15
అపశ్యమానస్తం దేశం ఘోరం ప్రత్యస్యరాఘవ
వింధ్యశైవలయోర్మధ్యే రాజ్యం ప్రాదాదరిందమ॥ శ్లో. 16
సదండస్తత్రరాజాభూ ద్రమ్యే పర్వతరోధసి
పురం చాప్రతిమం రామ న్యవేశ దనుత్తమం॥ శ్లో. 17
పురస్య చాకరోన్నామ మధుమంత మితిప్రభో
పురోధసం చౌశన సం వర్తయామాస సువ్రతమ్॥ శ్లో. 18
ఏవం సరాజా తద్రాజ్యం చకార సపురోహితః
ప్రహృష్టమనుజాకీర్ణం దేవరాజ్యం యథా దివి॥ శ్లో. 19

---

* నన్నయభట్టారక చరిత్రము. పుటలు 85-86.

† "The passage within verse 12 is evidently the work of unskilled hand inserted in much latter times to suit the vanity of the comparatively modern dynasties of Andhra, Chola, Pandya and Kerala" Page 61 and also 71. A note a to Ancient Geography of Asia - Compiled from Valmiki Ramayana with Map and Index by Nobin Chandra Das.

‡ ఆంధ్రుల చరిత్ర ప్రథమ భాగము పుట 19.

* The four Cantos in Book IV of the original Ramayana which in describing Sugrivas instructions to the moukey chief represent Dandakaranya as ocaupying only a limited portion of South India and make copius illustrations to the flourishing kingdom of South India, are here taken to be interpolations belonging to an epoch later than 6th century. B. C. Dravidian India. Vol. I Page 17-18.

అథ కాలేతు కస్మింశ్చి ద్రాజా భార్గవమాశ్రమం
రమణీయముపాక్రామచ్చైత్రే మాసి మనోరమే॥ శ్లో. 3
తత్రభార్గవ కన్యాం స రూపేణాప్రతిమాం భువి
విచరంతీం వనోద్దేశే దండోపశ్యదనుత్తమాం॥ శ్లో. 4
దృష్ట్వా తాం స సుదుర్మేధా అనంగశరపీడితః
అభిగమ్య సుసంవిగ్నాం కన్యాం వచనమబ్రవీత్॥ శ్లో. 5

ఏవముక్త్వాతు తాం కన్యాం దోర్భ్యాం గృహ్య బలాద్బలీ
విస్ఫురంతీం యథాకామం మైథునాయోపచక్రమే॥ శ్లో. 16
అరజాపి రుదంతీసా ఆశ్రమ స్యావిదూరతః
ప్రతీక్షతే స్మ సంత్రస్తా పితరం దేవసన్నిభం॥ శ్లో. 18
పశ్యధ్వం విపరీతస్య దండస్యావిజితాత్మనః॥
విపత్తిం ఘోరసంకాశాం క్రుద్ధా దగ్నిశిఖామివ॥ శ్లో. 4
యస్మాత్సకృతవానేవం పాపమీదృశం ఘోరసంహితం
తస్మాత్ప్రాప్స్యతి దుర్మేధాః ఫలం పాపస్య కర్మణః॥
శ్లో. 6

సర్వసత్త్వాని యానీహ స్థావరాణి చరాణిచ
మహతా పాంసువర్షేణ విలయం సర్వతో గమన్॥ శ్లో. 9
సతథోక్త్వా మునిజన మరజా మిద మబ్రవీత్
ఇహైవ వసదుర్మేధే ఆశ్రమే సుసమాహితా॥ శ్లో. 13
ఇదం యోజన పర్యంతం సరస్సురుచిరప్రభం
అరజే విజ్వరా భుంక్ష్వ కాలశ్చాత్ర ప్రతీక్ష్యతామ్॥ శ్లో. 14
త్వత్సమీపేచయే సత్త్వావాస మేష్యంతితాం నిశాం
అవధ్యాః పాంసువర్షేణ తే భవిష్యంతి నిత్యశః॥ శ్లో. 15
శ్రుత్వానియోగం బ్రహ్మర్షే స్సారజా భార్గవీ తదా
తథేతి పితరం ప్రాహ భార్గవం భృశదుఃఖితా॥ శ్లో. 16
ఇత్యుక్త్వా భార్గవోవాస మన్యత్ర సమకారయత్
తస్య రాజ్యం నరేంద్రస్య సభృత్యబలవాహనం॥ శ్లో. 17
సప్తాహాద్భస్మసాద్భూతం యథోక్తం బ్రహ్మవాదినా
తస్య దండస్య విషయో వింధ్యశైవల యోర్నృప॥ శ్లో. 18
శప్తో బ్రహ్మర్షిణా తేన వైధర్మ్యే సహితే కృతే
తతః ప్రభృతి కాకుత్స్థ దండకారణ్య ముచ్యతే॥ శ్లో. 19

కం॥ మనవంశ రాజశేఖర
మనువను వార తొల్లి గగనమణి కులమణియై
మను వతనికి నిక్ష్వాకుఁడు
మనుజస్తుతుఁ డుద్భవించె మహనీయ రుచిన్.

చం॥ మనుసుతుఁడుం దదుక్తమునుమార్గమునం
బ్రజ నెల్లఁ బ్రోచుచున్
దనమతి పుత్త్రికాంక్షలకుఁ
దావలమూటయు దానధర్మముల్
మునుకొని యాచరించి మఖముల్
నతతంబును సంఘటించి యం
తునఁ గవియున్ కుమారకుల
దుర్గుర బాంధవు లుత్సహింపఁగన్.

తే. వారికెల్ల ను గడఁ గొట్టువాఁడు
దండుఁడను దుర్మార్గుఁడన్నల యటులుగాక
శ్రుతులు చదువక సాధుసంగతుల మనక
హితులమాటలు వినక యహెచ్చు మెలఁగు.

చం॥ అతఁడొక చైత్రమాసమున
హర్షముతోఁ జని భార్గవాశ్రమ
క్షితి నొకచోఁ గనుంగొనియెఁ
జిత్తజ మోహన రాజ్యలక్ష్మితోఁ
బ్రతియగుదాని శేఁ గొమరుఁ
బ్రాయమునన్ జెలువొందుదాని, తే
జతమున నున్నదాని నొక
కామిని నుత్తమరాజగామినిన్.

చం॥ కరము భయంబునొంది మలకన్నియ యిట్లను నోయి రాజ! ని
యుఁ జనమించు శుక్రు కోలిబాలుర నయ్యనఘుండు మాకృతి
న్నరజ యటంచుబిల్చు నతఁడెంపగ దాపస విప్రు నవ్వనాం
తరమున నున్నదానఁ దగు ధర్మముదప్పఁ దలంపఁ జేటికిన్.

కం॥ ఆక్రోశింపఁగ నిటువలె
శుక్రాత్మజ బలిమిఁబట్టి సురతవిలాస
ప్రక్రమముఁ జూపి యాపా
పక్రీడాపరుఁడు పనియెఁ బట్టణమునకున్.

చం॥ ఈసుగళ యొల్ల లోకములు
నొక్కటబ్రమింగెడు రుద్రుపోలికన్
బసిబసిఁ గోపముప్పతిల
బండులదీటుచు శుక్రుఁడుగ్రుఁడై
దిసిముసిపాటుతో నెదుటి శిష్యులఁ
గన్గొని వింటిరే భయం
పడక మదీయ పుత్త్రిఁగని
బల్మి రమించిన క్రించు చెయ్దముల్.

ఉ॥ మంటకుఁజేరికా మికుతమాన్కి వశింపక మత్కుమారిచే
నంటియు నింటికేఁగి వదలంటిన దుర్మతిసేనతోడఁ గ్రిం
దంటఁగ మంటివానఁ గురియన్ గల దేశ వనంబు లింక నే
మంటినొ యంచు చెంచవలదప్పుడె యప్పురి నేల పాలుగన్.

తే॥ అప్పురంబు రజోవృష్టి నడఁగి యడవి
యగుట నది దండకారణ్య మనఁగ బరఁగెఁ
గావునని మహోగ్రశాపంబు కతన నాఁట
నుండియుఁ బ్రాణిశూన్యమై యుండు నదిప.

ఉ॥ తాను సురూక్తినయ్యరజ దారుణమైన తపంబొనర్చిన
ట్టానన మున్న సీమమునుగల్గ రజోమయవృష్టి కోర్వక
య్యానిని జేరి రెల్ల మునుమంతము పొరులువానిచే జన
స్థానమనంగ నన్నెలవు ఖ్యాతిఁ బ్రసిద్ధవహించె రాఘవా.

(కంకంటి పాపరాజు ఉత్తర రామాయణము సప్తమాశ్వాసము. దండకారణ్య వృత్తాంతము.)

తిక్కన సోమయాజి దండకారణ్య వృత్తాంతములో నిర్వ చనోత్తర రామాయణమునందు వదలి వేసెను.

ఈ దండకారణ్యమున కుత్తరమున జాహ్నవీనదియు, దక్షిణమున కృష్ణవేణియు, పశ్చిమమున మలయాద్రియు, తూర్పున మహేంద్రగిరులును గలవు. శ్రీరామభద్రుడు అయోధ్యనుండి వెడలి సీతా లక్ష్మణ సమేతుడై భరద్వాజాశ్రమమునకు వచ్చి, యచ్చట నొక రాత్రిగడపి చిత్రకూటాద్రిని చేరెను. చిత్రకూటమునుండి అత్రి మహర్షి యాశ్రమమునకు వచ్చెను. ఈ చిత్రకూటము ప్రయాగకు డెబ్బదియైదుమైళ్లదూరమున మందాకినీ నది సమీపమున గలదు. అత్ర్యాశ్రమమునుండియే రాముడు దండకారణ్యము ప్రవేశించెను. ఈ దండకారణ్యము రామాయణమునందలి యరణ్యకాండ ప్రథమ సర్గలో సవిస్తరముగ వర్ణింపబడెను.

"ప్రవిశ్యతు మహారణ్యం దండకారణ్య మాత్మవాన్
దదర్శ రామో దుర్ధర్షం తాపసాశ్రమమండలమ్॥
కుశచీరపరిక్షిప్తం బ్రాహ్మ్యాలక్ష్మ్యా సమావృతమ్
యథాప్రదీప్తం దుర్దర్శం గగనే సూర్యమండలమ్॥
శరణ్యం సర్వభూతానాం సుసమ్మృష్టాజిరం తథా
మృగైర్బహుభిరాకీర్ణం పక్షిసంఘైః సమావృతమ్॥
పూజితం చ ప్రనృత్తం చ నిత్యమప్సరసాం గణైః
విశాలైరగ్నిశరణైః స్రుగ్భాండై రజినైః కుశైః॥
సమిద్భిస్తోయకలశైః ఫలమూలైశ్చ శోభితమ్
ఆరణ్యైశ్చ మహావృక్షైః పుణ్యైః స్వాదుఫలైర్వృతమ్॥
బలిహోమార్చితం పుణ్యం బ్రహ్మఘోష నినాదితం
పుష్పైర్వన్యైః పరిక్షిప్తం పద్మిన్యా చ సపద్మయా॥
ఫలమూలాశనైర్దాంతైశ్చీరకృష్ణాజినాంబరైః
సూర్యవైశ్వానరాభైశ్చ పురాణైర్మునిభిర్వృతమ్॥
పుణ్యైశ్చ నియతాహారైః శోభితం పరమర్షిభిః
తద్బ్రహ్మభవనప్రఖ్యం బ్రహ్మఘోష నినాదితమ్॥
బ్రహ్మవిద్భిః మహాభాగైః బ్రాహ్మణైరుపశోభితమ్"

"పుణ్యచరిత్రుఁడత్రిమునిపుంగవు వీడ్కొని రాముఁడంచితా గణ్యగుణాభిరాముఁడుపకంఠమునంజని కాంచె దండకా రణ్యము సిద్ధసంయమి విరాజిత చారుతపోనుజాత స త్పుణ్యము నిర్మలాంబువర పుష్కరపూర్ణ సరోవరేణ్యముల్."

(భాస్కర రామాయణము, అరణ్యకాండము ప్రథమాశ్వసము ప. 2)

ఈ యత్రియాశ్రమము ఇప్పటి మధ్యపరగణాలలోని యుత్తరముననున్న సిరగుజమండల మధ్యమున నుండెను. శ్రీరామభద్రుడిచ్చోటనుండియే దండకారణ్యము ప్రవేశించెను. దండకారణ్యమున గొంతదూరము జరిగినపిమ్మట విరాధువనము ప్రవేశించెను. ఈ విరాధవనము ఇప్పటి మధ్యప్రదేశము (*Central province*) నందలి బిలాసపూరు మండలమునందీశాన్యదిక్కునం దుండెను. శోణానదికి దక్షిణమున, బిలాసపూరున కుత్తరమునవున్న అమర కంటకపర్వతప్రాంతమే విరాధుని నిలయము. శ్రీరామచంద్రుడిచ్చటనుండి శరభంగమహాముని యాశ్రమమును చేరెను. విరాధుని వధించి, శ్రీరామచంద్రమూర్తి సీతాలక్ష్మణులతో శరభంగాశ్రమమునకు ప్రయాణముచేసెనని, వాల్మీకములో నిట్లు వ్రాయబడినది.

"హత్వాతు తం భీమబలం విరాధం రాక్షసం వనే
తతస్సీతాం పరిష్వజ్య సమాశ్వాస్య చ వీర్యవాన్
అబ్రవీత్ లక్ష్మణం రామో భ్రాతరం దీప్తతేజసమ్॥ శ్లో. 1
కష్టం వన మిదం దుర్గం నచస్మ వనగోచరాః
అభిగచ్ఛామహే శీఘ్రం శరభంగం తపోధనమ్॥ శ్లో. 2
ఆశ్రమం శరభంగస్య రాఘవోఽభిజగామహ
తస్య దేవప్రభావస్య తపసా భావితాత్మనః॥ శ్లో. 3
(అరణ్యకాండము పంచమసర్గ.)

క॥ తదనంతరంబ రఘువరుండు జనకనందం దేర్చి లక్ష్మణుం గనుంగొని

చ॥ ఇది కడుఘోరమైన వన మిక్కడ నక్కడ దాపసోత్తముల్
మెదలరు దుష్టరాక్షస సమీపముగావున నింకనిందు ని
ల్చెదమనరాదు కుంభజుడు సెప్పిన యీ శరభంగునాశ్రమం
బది మనకున్ నివాసమగు నందుల కేఁదు వసింత మిమ్ములన్.

తే॥ అంత శరభంగుఁ జేరంగ నరిగి రామ
చంద్రుఁ డమ్ముని పుంగవు చరణములకుఁ
బ్రణతుఁడై సన్మునీంద్రుండు ప్రణుతి తోడ
నర్ఘ్యమిడియఁ గైకొని యతని గొలిచి.

(భాస్కర రామాయణము, అరణ్యకాండము ప్ర. ఆ. ప. 39-42.)

ఈ శరభంగాశ్రమము మధ్యపరగణాలలో శరంగపూరని పిలువబడుచున్నది. బిలాసపూరు మండలములో నుత్తరమున సీతాపుపూరు నున్నది. శరభంగాశ్రమమునుండి రామభద్రుడు చాల దూరముపోయి నదీనదములను పర్వతములను దాటివచ్చి సుతీక్ష్ణాశ్రమమును చేరెను. ఈ సుతీక్ష్ణాశ్రమము బస్తరుసంస్థానమున ఇంద్రావతీ నదికి దక్షిణపుటొడ్డున నుండెను. అనగా విశాలాంధ్రదేశమున నుత్తరపు టెల్లయనదగు బస్తరుమండలమున శ్రీ సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణాశ్రమమును చేరి యాంధ్రభూమండలమున ప్రవేశించిరని చెప్పవచ్చును. ఈ సుతీక్ష్ణాశ్రమప్రాంతమే యిప్పుడు కాంతిస్పూరనునామముచే పిలువబడుచున్నది. తరువాత సుతీక్ష్ణాశ్రమమును వీడి బహుదూరము గడిచిపోయి పంచాప్సరస్సరోవరమును గాంచెను. ఈ సరోవరము పహిలిము మధ్యపరగణాల లోనిదే.

"ఇత్యేవముక్త్వా వచనం మహాత్మా
సీతాం ప్రియాం మైథిల రాజపుత్రీమ్
రామో ధనుష్మాన్ సహలక్ష్మణేన
జగామ రమ్యాణి తపోవనాని.
తౌ పశ్యమానౌ వివిధాన్ శైలప్రస్థాన్ వనాని చ
నదీశ్చ వివిధా రమ్యా జగ్మతు స్సహసీతయా
పంచాప్సర తటాకస్య శ్రుణ్వంతో మధురాం ధ్వనిం
ప్రవిశ్య సహ వైదేహ్యా లక్ష్మణేన చ రాఘవః

సుతీక్ష్ణాశ్రమమును వీడి దానికి దక్షిణముగా అగస్త్య మహాముని సోదరు నాశ్రమమునకు వచ్చి, యచ్చట విశ్రమించి, పిమ్మట రామభద్రుడు కుంభసంభవానుజు తపోవనమునకు యోజనదూరమున నున్న అగస్త్యాశ్రమమును జేరెను. ఈ యాశ్రమము బస్తరుమండలములో దక్షిణపుదెస నుండెను.

యోజనాన్యాశ్రమా ద స్మాత్తథా చత్వారి వై తతః
దక్షిణేన మహా౯ శ్రీమానగస్త్యభ్రాతురాశ్రమః॥ శ్లో. 38
దక్షిణం దిశ మాస్థాయ వన షండస్య పార్శ్వతః
తత్రాగస్త్యాశ్రమ పదం గత్వా యోజనమంతరమ్॥ శ్లో. 42
అరణ్యకాండ 11 వ సర్గ.

శ్రీరామచంద్రుడు అగస్త్యుని యాశ్రమమున నా మహాముని గూతిథ్యమునొంది, క్రమముగా పంచవటిని జేరెను. అదియే నేడు పర్ణశాల యని పిలువబడుచున్నది.

జనస్థానము-పంచవటి-పర్ణశాల

ఈ జనస్థానము దండకారణ్య మధ్యమున తూర్పుదెస యందుండెను. ఇది బస్తరుమండలములో గొంత భాగమును, గోదావరీ నదీ యుత్తర దక్షిణ దిగ్భాగమును, హైదరాబాదు రాజ్యములో నుత్తరప్రాంతమునై యున్నది. రామాయణకాలమున రావణుని సోదరుడగు ఖరుడీ జనస్థానమున పాలకుడై యుండెను. అగస్త్య మహామునిని వీడ్కొని, శ్రీరామభద్రుడాయన యాజ్ఞానుసారముగ

---

* (1) ఆంధ్రులచరిత్ర ప్రథమభాగము పుట 14.

(2) శ్రీరామాయణ సారోద్ధారము. అరణ్యకాండము పుట 123. (ఈ గ్రంథము బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానులు గారిచే సమకూర్పబడినది.)

"శ్రీరామచంద్రుఁ డగస్త్యాశ్రమమునకు రెండు యోజనముల దూరముననున్న గోదావరినది కుత్తరపుటొడ్డునఁగల పంచవటియందుండెనని తెలియుచున్నది. పంచవటి యను నిప్పటి ప్రస్తుతము తూర్పుగోదావరిజిల్లాలోని భద్రాచలమను ప్రసిద్ధ పుణ్యక్షేత్రమునకు మూఁడు యోజనముల దూరముననున్న 'పర్ణశాల'యని నేఁడు పిలువఁబడు ప్రదేశమనియే తోచుచున్నది. ఈ పంచవటీ నిర్ణయమున మహారాష్ట్రదేశస్థులు కొందఱు మహారాష్ట్రదేశమునందుఁ గల నాసికాపట్టణ సమీప ప్రదేశమని నిర్ణయించిరిగాని, యాదేశస్థులలోనే కొందఱు విమర్శకాగ్రేసరులు వినాయకవైద్య మొదలగువారు మహారాష్ట్రభాషయందు ఆంధ్రదేశమందున్న పర్ణశాలయే పంచవటి యని నిర్ణయించిరి, సౌకర్యమునకు మన మీ రెండువాదముల వింకను సులభమొనరించుటకై కొంతవఱకు విమర్శించిన యెడల శ్రీమద్రామాయణమునందుఁ జిత్రకూటమునుండి పంచవటి వఱకుఁగల శ్రీరామచంద్రుని యరణ్యమార్గము విచారించిన నాసికాపట్టణమందే పంచవటియున్నచో మార్గమధ్యమున శ్రీరామచంద్రునకు సర్వపురాణ ప్రసిద్ధములగు వింధ్యపర్వతము, నర్మదానదియు తప్పక కనంబడి తీరవలెను. శ్రీమద్రామాయణమునందు వాని వర్ణనము మందునకైనను లేకపోవుటచేతను, ముందొనర్పబోయెడు జనస్థానప్రదేశ నిర్ణయమువలనను, తెలుగు రామాయణమునందు పేర్కొ

పంచవటమునకు బయలుదేరెను. మార్గమధ్యమున జటాయుదర్శనము లభించెను. ఆ విహంగపతిని బూజించి, యాతని వెడుకొని పంచవటము చెంతకు వచ్చెను.

"సతత్రసీతాం పరిధాయ మైథిలీం సహైవ తే నాతిబలేన పక్షిణా
జగామ తాం పంచవటీం సలక్ష్మణా రిపూ౯ దిధక్షు౯శలభాని
వానలః." శ్లో. 35

(అరణ్యకాండ 14 వ సర్గ.)

ఉ॥ శాంభవ మొప్పనిట్లు తగఁ బల్కిన పక్షిపతిం బ్రియోక్తిసం
బంధములర్పి వీడుకొని బాహుబలోద్భట శక్తిశౌర్యగ
ర్వాంధ విరోధి భూభ్రదభిదురాయుధుఁడా విభుఁ డేఁగెసల్లతా
గ్రంథిల కుంజపుంజములఁగల్గిన పంచవటంబు చెంతకు౯.

శ్రీరామభద్రుడా ప్రదేశమునకు వచ్చినతర్వాత లక్ష్మణుని చూచి యచ్చట పర్ణశాల నిర్మింపుమని యాజ్ఞాపించెను.

"ఏవముక్తస్తు రామేణ లక్ష్మణః పరవీరహా
అచిరేణాశ్రమం భ్రాతుశ్చకార సుమహాబలః॥ శ్లో. 20
పర్ణశాలాం సువిశాలాం తత్ర సంఘాత మృత్తికామ్
సుస్తంభాం మస్కరై ర్దీర్ఘైః కృతవంశాం సుశోభనామ్॥ శ్లో. 21
స గత్వా లక్ష్మణ శ్రీమా న్నదీం గోదావరీంత దా
స్నాత్వా పద్మాని చాదాయ సఫలః పునరాగతః॥ శ్లో. 24
(అరణ్యకాండ 15 వ సర్గ.)

క౦॥ చని యచ్చట వమజన్మునిఁ
గమఁగొని యొకపర్ణశాలఁ గావింపుమనా
మన మిచ్చట నిట మీఁదట
వనవాసదినంబు లుంపవలయుం బ్రీతి౯.

మ॥ అనిన౯ వాస్తువిధిజ్ఞతం బరశుదాశ్రాదిద్రుమశ్చేద సా
ధనముల్ గైకొని భూరిపర్ణతృణ సంతానంబు ఛేదించి, చ
య్యన సంధించి యమర్చికట్టిన తదీయాగారమున్నంతఁ జూ
చిన రేంద్రుండు నిజానుజుం గౌఁగిలిచేర్చెం గౌఁగిటం జిక్కఁగ౯॥

(భాస్కర రామాయణము అరణ్యకాండము, ప్రథమాశ్వసము ప. 113-114.)

ఈ పంచవటి, తూర్పుగోదావరి జిల్లాలోని భద్రాచలమున కుత్తరముగా ఇరువదిరెండుమైళ్ల దూరమువనున్న పర్ణశాల యను గ్రామపరిసరములలో నుండెను. సీతాపహరణానంతరము రామభద్రుడు భద్రాచలప్రాంతముల గొంతకాలము నివసించెను. ఈ ప్రాంతములనుండియే గోదావరిని దాటి సైకుతిమూలగా వచ్చి కిష్కింధకు వచ్చెను. ఈ పర్ణశాల బొంబాయిరాజధానిలో నాసికపట్టణమున నిర్మింపఁబడెనని మహారాష్ట్ర, పాశ్చాత్యచరిత్రకారుల యభిప్రాయము. కాని, శ్రీరాముని దండకారణ్య గమనవర్ణనము ననుసరించియు, జనస్థానస్థలనిర్దేశముబట్టియు, పర్ణశాల యిప్పటి భద్రాచలమున కుత్తరమునవున్న పర్ణశాలయేనని, నిస్సంశయముగా చెప్పవచ్చును. మహారాష్ట్ర చరిత్రకారులలో పేర్గాంచిన వైద్య పండితుడు, మహారాష్ట్రభాషలో నిట్టి నిర్ణయమే గావించెనని తెలియుచున్నది. *

శ్రవాచల సమీపముననున్న పర్ణశాలయే పంచవటియని నిర్ణయించుటకు భవభూతి మహాకవి విరచిత ఉత్తర రామాయణ నాటకము ప్రబలసాక్ష్యముగా నున్నది. ఆ నాటకములోని ద్వితీయాంకమున శ్రీరామచంద్రునకును, శంబూకునకును జరిగిన సంభాషణములో దండకారణ్య, జనస్థాన, పంచవటీ ప్రశంసల పరస్పర స్థల నిర్దేశములు గమనింపనగును.

రామః — కిం నామ దండకేయం (సర్వతోఽవలోక్య) హా, కష్టమ్ —

"స్నిగ్ధశ్యామాః క్వచిదపరతో భీషణాభోగరూక్షాః
స్థానే స్థానే ముఖరకకుభో ఝాంకృతైర్నిర్ఝరాణామ్
ఏతే తీర్థాశ్రమ గిరిసరిద్గర్త కాంతారమిశ్రాః
సందృశ్యంతే పరిచితభువో దండకా వింధ్య భాగాః."

శంబూకః — దండకైవైషా అత్రకిలపూర్వం నివసతా దేవేన
"చతుర్దశ సహస్రాణి చతుర్దశ చ రాక్షసాః
త్రయశ్చ దూషణఖర త్రిమూర్ధానో రణే హతాః
యేన చ సిద్ధక్షేత్రే జనస్థానేఽస్మిన్నాత్తదృశామపి జనపదానాముతో భయః సంచారః సంవృత్తః.
రామః — న కేవలం దండకైవ జనస్థానమపి.

శంబూకః — బాఢమ్। ఏతాని ఖలు సర్వభూతరోమహర్షణాన్యున్మత్త చండశ్వాపదకులాక్రాంత వికటగిరి గహ్వరాణి జనస్థాన పర్యంత దీర్ఘారణ్యాని దక్షిణాం దిశ మభిప్రవర్తంతే।............
రామః —

పశ్యామిచ జనస్థానం భూతపూర్వ ఖరాలయమ్
ప్రత్యక్షమివ వృత్తాంతా న్పూర్వాననుభవామిచ॥
....
అపిచ।

ఏతేత ఏవ గిరయో విరువన్మయూరా —
స్తాన్యేవ మత్తహరిణాని వనస్థలాని
ఆమంజువంజులతా నిచితాన్యమూని
నీరంధ్రనీరనిచులాని సరిత్తటాని॥
మేఘమాలేవ యశ్చాయ మారాదివ విభావ్యతే।
గిరిః ప్రస్రవణః సోఽయం యత్రగోదావరీనదీ॥
తథాహి
అస్యైవాసీన్మహతి శిఖరే గృధ్రరాజస్య వాస
స్తస్యాధస్తాద్వయమపి రతాస్తేషు పర్ణోటజేషు।
గోదావర్యాః పయసి వితతానోకహ శ్యామలశ్రీ —
రంతః కూజన్ముఖరశకునో యత్ర రమ్యో వనాంతః॥
అత్రైవసా పంచవటీ యత్ర..................

పై సంభాషణమువల్ల దండకారణ్య మధ్యభాగమున జనస్థానముగలదనియు, నదియే ఖరదూషణాదుల వాసస్థలమనియు, దానికి దక్షిణమున గోదావరీ తీరమున ప్రస్రవణపర్వతమును, దాని సమీపముననే పంచవటియుగలదని స్పష్టమగుచున్నది. కాబట్టి ఈ పంచవటి యొక్కడనో జనస్థానమునకు పశ్చిమదిశను, ఇప్పటి బొంబాయి రాజధానిలో నాసికాపట్టణము సమీపమున గలదని చెప్పుట కాధారము మృగ్యము.

శ్రీరామచంద్రుడు, సీతాపహరణమైన తరువాత సుమిత్రానందనునితో, పంచవటీసమీపముననే గోదావరిని దాటి దక్షిణాభిముఖముగా గొంతదూరము నడచి, తరువాత నైరృతిమూలగా పంపాసరోవరమునకును, కిష్కింధకును వచ్చి చేరిరి. ఆమార్గము పటములో చూపింపబడినది.

పంపాసరోవరము - పంపానది - కిష్కింధ

శ్రీరామచంద్రుడు గోదావరినిదాటి, యిప్పటి నైజాము రాష్ట్రము దక్షిణమున గొంతదూరము నడచి, తర్వాత తూర్పు ముఖముగా వరిగి, నైరృతిమూలగా సీతాన్వేషణముగావించి, క్రౌంచారణ్యమును సమీపించెను. మార్గమధ్యమున జటాయుసందర్శనమును అతని కగ్నిసంస్కారము లొనర్చుటయు సంభవించెను. క్రౌంచారణ్యముకడ దాశరథు లయోముఖియను నిశాటినిగాంచి, యామెను సంహరించిరి. తర్వాత వారు కబంధుని జూచిరి. అతడే దాశరథులకు రావణుని సీతాపహరణమునుగూర్చి చెప్పెను. అతడే ఋశ్యమూకశైలమున నివసించియున్న సుగ్రీవుడు వారికి సహాయుడై పంక్తిగ్రీవుని సంహరించుటయందు తోడ్పడగలడనియు, సీతను తెచ్చి సమర్పింపగలడనియు చెప్పెను. కబంధుడు రామలక్ష్మణుల చేత దహింపబడి, దివ్యరూపముదాల్చి నాకలోకమున కరిగెను, అంత సోదరులు కబంధుడుచెప్పిన మార్గమునుబట్టిపోయి పంపా తీరమును జేరిరి. మార్గమధ్యమున శబరినిజూచి, యామెను గరుణించి. మతంగాశ్రమమును గడచి, పంపాసరోవరమును జేరిరి.

"సౌమిత్రే శోభతే పంపా వైడూర్య విమలోదకా
ఫుల్లపద్మోత్పలవతీ శోభితా వివిధైర్ద్రుమైః శ్లో. 8

సంబంధిన ప్రదేశములబట్టియు నాంధ్రదేశమునం గల పర్ణశాలయే 'పంచవటి' యని నిశ్చయింపవచ్చును. అటులగానిచో సామాన్య ప్రదేశములను సహితము విశేషముగా వర్ణించు శ్రీ వాల్మీకి మహర్షికి ఇట్టి ప్రసిద్ధములగు వింధ్యపర్వతాదులను వర్ణించు నవసరమేల లేకపోయెను? మరియు శ్రీమద్రామాయణమునందు సీతాపహరణానంతరము శ్రీరామచంద్రుడు పంచవటిమొదలు పంపానదివరకును నడచిన మార్గప్రమాణము విమర్శించినను, నాసికవద్దనుండి పంపకున్నంతదూరము లేని కారణములవలనను ఇతరార్ష రామాయణముల యనుగ్రహమువలనను ఆంధ్రదేశమునందున్న పర్ణశాలయే పంచవటి యని స్పష్టముగ నిర్ణయింపవలసివచ్చును. అట్టి పంచవటియందు శ్రీరామచంద్రమూర్తి సీతాలక్ష్మణులతోఁ గూడ కొంతు సంవత్సరములుండెను.

(3) Madras District Gazeteers, Godavari, Page 263.

"It is widely believed in the district that this is the spot on the banks of Godavari described in the Ramayana where Ravana carried off Sita."

సౌమిత్రే పశ్యపంపాయాః కాననం శుభదర్శనమ్
యత్ర రాజంతి శైలాభా ద్రుమాస్సశిఖరా ఇవ॥ శ్లో. 4
కిష్కింధాకాండ, 1 సర్గ.

మ॥ ప్రవిలాసాంచిత సద్గభీర విమలాంభః పూర సంసేవ్యమా
న విహంగోత్కర సమ్మదావహమహానక్రశ్రితాభ్యంతరన్
సవిశేషోర్మితరంగసంకుల జనశ్లాఘ్య ప్రభావన్ సరః
ప్రవరంబుంగని రాన్నృపాత్మజులు పంపం దెంపుసొంపారగన్.

భాస్కర రామాయణము, అరణ్యకాండము ద్వి. ఆ. ప. 425.

శ్రీరామలక్ష్మణులు పంపాసరోవరమునుండి, ఋశ్యమూక పర్వతమును జేరిరి. తర్వాత శ్రీరామ సుగ్రీవులకు హనుమంతుడు సఖ్యము చేయుటయు, శ్రీరాముడు సప్తతాళముల గూల్చుటయు, వాలి సంహారణము, కిష్కింధానగరమున సుగ్రీవుని పట్టాభిషేకము మొదలగు విషయములు జరిగెను. సీతాన్వేషణమునకై హనుమదాదులు నాల్గు దెసలకు వెడలుటయు, హనుమంతుడు లంకకు బోయి, సీతను జూచి, యా వృత్తాంతము శ్రీరామభద్రునకు నివేదించుటయు, రావణు సంహారకార్యము కపిసైన్యము లంకకు దాడి వెడలుటయు, వానరులు సేతువును గట్టుటయు, రావణుని మరణము మొదలగు విషయములు రామాయణమున వర్ణింపబడినవి.

పంపానది - కిష్కింధ - విజయనగరము

రామాయణమున వర్ణింపబడిన పంపానదియే యిప్పటి తుంగభద్ర. పంపాసరోవరము, నైజాము రాష్ట్రమున నున్నది. కిష్కింధయే యిప్పటి హంపి విరూపాక్షమును, విద్యానగరము లేక విజయనగరము అను నామమున విరాజిలు పుణ్యస్థలము. ఇక్కడనే ఋశ్యమూకము, మాల్యవంతము, మొదలగు పర్వతములు గలవు. తుంగభద్రానది రామాయణములో వర్ణింపబడిన అంజనపర్వతము, మాల్యవంతము, మతంగపర్వతము, ఋష్యమూకము అను పర్వతముల నంటుకొని ప్రవహించుచున్నది. పంపకే కన్నడభాషలో హంప యను నామము కల్గినది. విరూపాక్ష మహేశ్వరుని దేవాలయముండుటచే ఈ క్షేత్రమునకు హంపీ విరూపాక్షమని పేరువచ్చినది. ఈ దేవాలయమున కెదురుగా మాతంగపర్వతమున్నది. ఋశ్యమూకపర్వతము నైజాము రాష్ట్రములో తుంగభద్రా ప్రవంతి కుత్తరమున నున్నది. ఈ కిష్కింధానగరస్థలముననే శ్రీ హరిహర బుక్కరాయలు, మాధవ విద్యారణ్యులు విద్యానగరమును నిర్మించిరి. ఈ చరిత్రాంశమునుగూర్చి హైందవచరిత్ర పరిశోధకులును, పాశ్చాత్య చరిత్ర పరిశోధకులు నేకగ్రీవముగా నంగీకరించిరి. *

శ్రీరామలక్ష్మణులు వానరబలముతో లంకకు బయనమై మార్గమధ్యమున సహ్యమలయాచలముల గడచి, మహేంద్రపర్వతము నెక్కి సముద్రతీరమును జేరిరి. ఈమార్గము పటములో నిరూపించితిని. తూర్పుతీరమునకున్న పర్వతపంక్తులకు మహేంద్రపర్వతము లని పేరు. వీనినే యిప్పుడు తూర్పుకనుమలని (*Eastern Ghats*) పిలుచుచున్నారు. ఈ పర్వతము లుత్తరమున ఓఢ్రదేశము లోని మహేంద్రపర్వతము మొదలుకొని, దక్షిణమున మధుర జిల్లా లోని పర్వత పంక్తులవరకును వ్యాపించియున్నవి.

శ్రీరామభద్రుని దక్షిణారణ్యమార్గము ప్రక్కనున్న పటములో జూపింపబడినది.

మహాభారతము - ఆంధ్రులు

మహాభారతములో సభాపర్వములో సభాక్రియాపర్వణాఖ్యాయములలోను, సహదేవకృత దక్షిణ దిగ్విజయసందర్భమునను, అశ్వమేధపర్వములో పాండవమధ్యముని దిగ్విజయ అశ్వానుసారము నందును ఆంధ్రుల ప్రశంసగలదు.

"జటాసురో మద్రకానాంచ రాజా కుంతిః
పుళిందశ్చ కిరాత రాజః
తథాంగవంగౌ సహపుండ్రకేణ
పాండ్యోడ్ర రాజౌచ సహాంధ్రకేణ॥
అంగో వంగస్సుమిత్రశ్చ శైబ్యశ్చామిత్రకర్శనః
కిరాతరాజ స్సుమనో యవనాధిపతి స్తథా॥
చాణూరో దేవరాతశ్చ భోజో భీమరథశ్చయః
శ్రుతాయుధశ్చ కాళింగో జయసేనస్య మాగధః
సభాపర్వము - సభాక్రియాపర్వణము.

"దూతైరేవవశే చక్రే కరంచైనా నదాపయత్
పాండ్యాంశ్చ ద్రవిడాంశ్చైవ సహితాం శ్చోడ్రకేరళైః॥
ఆంధ్రాంస్తాలవనాంశ్చైవ కళింగానుష్ట్రకర్ణికాన్
అటవీంచ పురీం రమ్యాం యవనానాంపురం తథా॥
సభాపర్వము - సహదేవకృత దక్షిణ దిగ్విజయము.

---

* (1) Bellary Gazet teer- Page 260.


"If legendary history and local troadition be credited there was a town at the site many centuries before the Kings of Vizianagar selected for its Capital. Some of the most dramatic scences in the great epic of Ramayana occured at a place called in the poem 'Kiskindha' and it is asserted by the local Brahmins and generally acknowledged by the learnedin such matters that the Kiskindha is close to Hampi."

(2) Rice. Mysore Gazetter. Vol I Page 277.


(3) Wicks History of Mysore. Vol I Chap I Page 9.

(4) Bombay Gazetter. Vol I Part II Page 142.

(5) కాని పండిత సింహాలు, విమర్శకాగ్రగణ్యులునగు శ్రీ వఝ్ఝల చిన సీతారామస్వామిశాస్త్రులుగారు "కాని విజయనగరము రామాయణ కాలమునఁ గిష్కింధ యను స్థలమునఁ గట్టఁబడినదను నిరాధారవిషయమును నిస్సందేహముగాఁ జెప్పుట సాహసమని తోఁచుచున్నది" అని శ్రీ లక్ష్మణరావుగారు 'మహమ్మదీయ మహాయుగము' పుట 299 లో విజయనగరము కిష్కింధ యను స్థలమునఁ గట్టఁబడెనని వ్రాసిన విషయమును ఖండించిరి. శ్రీ శాస్త్రిగారు వారి వాదమున కాధారము చూపలేదు.



రామాయణ కాలంలో
దక్షిణాపథం



భారత కాలంలో
దక్షిణాపథం

"పౌండ్రకో వాసుదేవశ్చ వంగః కాలింగక స్తథా
ద్రావిడాస్సింహళాశ్చైవ రాజా కాశ్మీరక స్తథా॥
"అకర్షం కుంతలశ్చైవ మాళవాశ్చాంధ్రకా స్తథా
కుంతిభోజో మహాతేజః పార్థివో గోరవాహనః
సభాపర్వము - నిమంత్రిత రాజానుగమనము.

ఆంధ్రమహాభారతమునుండి, పై భాగముల నాంధ్రీకరించిన పద్యముల నిచ్చుచున్నాము.

క॥ కాళవన పాండ్యకేరళ
కాళింగ ద్రవిడ యవన కరహాటకభూ
పాలకుల నోడిచి దక్షిణ
వేలావనభూములందు విడిసి కడంకన్. ప. 263

వ॥ మఱియు సహదేవానుశాసనంబున బుత్త్రమిత్త్రభ్రాతృ సహితులై విరాట ద్రుపద శిశుపాల గాంధార రాజులును, ప్రాగ్జ్యోతిషంబున భగదత్తుండును, శల్యసాల్వ బృహద్బలదేవ ప్రద్యుమ్న శూరసేనాది యదువృష్ణి భోజాంధకవరులును, వంగ అంగ కళింగ కాశ్మీర కాంభోజ గౌడాంధ్ర సింహళ కేరళ కుంతల ద్రవిడ మరు యవనపతులును......వచ్చి......284.
సభాపర్వము - ప్రథమాశ్వాసము.

వ॥ కురుకుమారోలూక కేకయ కాశ్మీర కాంభోజ గాంధార మద్ర ద్రవిడ మగధ మాళవ కళింగాంగ వంగ బంగాళ గౌడాంధ్ర కేరళ కోసలాది మహీపతులును......113.
సభాపర్వము - ద్వితీయాశ్వాసము.

వ॥ అ మ్లేచ్ఛకులవ్యవందనుం దనవశంబు సేసికొని ధనంజయుండు హయంబు ననుగమించి పదిమరలి మఱియును దక్షిణాభిముఖంబయి చని తిరుగఁ బౌండ్రాంధ్ర ద్రవిళ కేరళ కర్ణాటదేశాధీశుల ననాయాసంబున వశగతులం గావించికొనియె...118.
అశ్వమేధపర్వము - చతుర్థాశ్వాసము.

ఆదిపర్వములో నర్జున తీర్థయాత్రా సందర్భమునగాని, భీష్మపర్వములో భారతీయ నద్యాదినామ కథనములోగాని, ఆంధ్రుల ప్రశంస మూలములో లేదు. నన్నయభట్టు ఆదిపర్వములో నర్జున తీర్థాభిగమనములో వేంగీదేశమును వర్ణించెను. ఈ వర్ణన తన ప్రభువైన రాజరాజును ప్రశంసించుటకేగాని, మఱియొకటిగాదు. భారతీయ నద్యాదినామకథనములో, మూలమందాంధ్రుల ప్రశంస లేకపోయినను, సోమయాజి భాషాంతరీకరణములో నాంధ్ర జనపదమును మిగిలిన జనపదములతో జతకూర్చెను.

"ఉష్ట్రాః పౌండ్రాస్సి ఏకశాః పార్వతీయాశ్చమారిష
అథాపరే జనపదా దక్షిణా భరతర్షభ
ద్రావిడాః కేరళాః ప్రాచ్యా మూషికా వనవాసికాః
కర్ణాటకా మహిషకా వికల్పా మూషకా స్తథాః
ఝిల్లికాః కుంతలాశ్చైవ సౌహృదానల కాననాః
కౌకుట్టకా స్తథా చోళాః కొంకణాః మాళవానరాః॥
భీష్మపర్వము - తొమ్మిదవ అధ్యాయము.

వ॥ పాంచాల పాండ్య బర్బర వత్సమత్స్య మగధ మాళవ కళింగ కుకుర కొంకణ టెంకణ త్రిగర్త సాముద్రి సాళ్వశూరసేన మద్రేష్ట మహ్యకురు కరూశకాశ కోసలయవనయుగంధ రాంధ్ర సింధుచేది చోళ పుళింద పుండ్రక పాండ్యాభీర సౌవీరసౌరాష్ట్ర మహారాష్ట్ర విదేహ విదర్భ ద్రవిడ దశార్ణ కర్ణాటక గౌళాంగవంగ మరాటలాట బాహ్లీకబహుదానకిరాత కేకయాశ్మంతక కాశ్మీర గాంధార కాంభోజ కేరళ మాళవ నేపాళ ఘూర్జర కుంతలావంతి కానూపాది జనపదంబులును...
భీష్మపర్వము - ప్రథమాశ్వాసము 40.

ఆంధ్రులు కౌరవసైన్యమును జేరి పాండవులతో యుద్ధమొనర్చుట

మహాభారతమును జదివినచో ఆంధ్రులు యాదవ పాండవ విరోధులై, కౌరవపక్షమును జేరి నిహతులైనట్లు తెలియనగును. దాక్షిణాత్య జనపదవాసులలో, ఆంధ్ర, కేరళ, టెంకణ, కర్ణాట, కోసలులు, కాళింగులు, కుంతలవిదర్భదేశజులు, కౌరవపక్షమునను, చోళ పాండ్యరాజులు పాండవపక్షమునను బోరాడిరి.

భీష్మపర్వము - ద్వితీయాశ్వాసము ప. 21, 27, 59, 60, 67, 96, 98, 295.

ద్రోణపర్వము - ప్రథమాశ్వాసము ప. 220, 232, 318.
ద్వితీయాశ్వాసము ప. 64.

కర్ణపర్వము ద్వితీయాశ్వాసములోని క్రింది వచనము ననుసరించి, పుళింద బాహ్లీక, టెంకణ, ఆంధ్ర భోజానీకము కర్ణుని వాహినీ నివహమునందుండి పాండవులతో యుద్ధమొనర్చినట్లును, పాండ్యరాజైన మలయధ్వజునితో బోరాడినట్లును, ఆ సంకులసమరములో మలయధ్వజు డశ్వత్థామచేత జచ్చినట్లును వర్ణింపబడినది.

"పశ్చత్త్రప్రాప్త తూణీరానశ్వారోహాన్ హయానపి
పుళిందఖస బాహ్లీక నిషాదాంధ్ర కుంతలాన్
దాక్షిణాత్యాంశ్చ భోజాంశ్చశూరాన్ సంగ్రామకర్కశాన్
విశస్త్ర కవచాన్ బాణైః కృత్వా హ్యైవా కరోద్వ్యసూన్.
మహాభారతము-కర్ణపర్వము-పాండ్యవధ.

వ॥ అటమున్న కౌరవ్యుల మొనయును గర్ణుని మొగ్గరంబును రెంటను ముఖంబులం బెనంగుచుండి కయ్యంపు టుచితత్వంబునం గలసె నట్టియెడ రారాజు పురికొల్ప రాధేయునకుఁ బ్రాపయి పుళింద బాహ్లీక టెంకణాంధ్ర భోజానీకంబు గలిసినం గాంగేయు బలంబునకు భరంబగుటయు—
మహాభారతము - కర్ణపర్వము - ద్వితీయాశ్వాసము వ. 317.

ఆంధ్రులు - యాదవులు

శ్రీకృష్ణుడు చాణూరాంధ్ర నిషూదనుడని హరివంశ భాగవత పురాణములందు చెప్పబడినది. మహాభారత అనుశాసన పర్వాంతర్గత శ్రీ విష్ణు సహస్రనామస్తోత్రమునందు, శ్రీ విష్ణుమూర్తికి చాణూరాంధ్ర నిషూదను డనునామము సహస్రనామ సంకీర్తనములలో నొకటి.

"సులభ స్సువ్రతస్సిద్ధ శ్శత్రుజిచ్ఛత్రుతాపనః!
న్యగ్రోధోదుంబరో౽శ్వత్థ శ్చాణూరాన్ధ్ర నిషూదనః॥

శ్రీకృష్ణుడు పాండవ పక్షపాతి గనుక, ఆంధ్రులు పాండవ వ్యతిరేకులై కౌరవపక్షమున చేరియుండవచ్చును.

మహాభారతములో వర్ణింపబడిన దక్షిణదేశానుక్రమణిక ననుసరించి, ప్రక్కను సూచించిన పటము వ్రాయబడినది. ఈ పటములో సహదేవుని దక్షిణ దిగ్విజయయాత్రయు, కౌరవ, పాండవ పక్ష దేశములును సూచింపబడినవి. మహాభారత రచనాకాలము క్రీ. శ. పూర్వము పదవ శతాబ్దమనియు, ఆ తర్వాత మూడవ, ప్రథమ శతాబ్దములమధ్య క్రమక్రమముగా ఆదిగ్రంథమును పెంపొందించి, యా శతాబ్దములనాటి దేశకాలపరిస్థితుల ననుసరించి, శ్లోకములు పలువురిచే సంకలితమయ్యెననియు, ఆ శతాబ్దములనాటి దేశములే ముఖ్యముగ సందర్భానుసారము వర్ణింపబడెననియు, చరిత్ర పరిశోధకుల యభిప్రాయము. అట్లే క్రీ. శ. పూర్వము ఆరవ శతాబ్దమున వాల్మీకము వ్రాయబడియుండెననియు, దానిలోని దక్షిణదేశములోని ఆంధ్ర, పాండ్యదేశాదివర్ణనలు ప్రక్షిప్తములనియు చరిత్రకారుల నిశ్చితాభిప్రాయము. మహాభారత యుద్ధకాలమున దాక్షిణాత్యదేశములైన ఆంధ్ర, కర్ణాటక, కుంతలాది దేశములుగాని, ఆ దేశజులుగాని యుండిరా యనువిషయము సందేహమని, ఆ కాలమునకూడ దక్షిణాపథమంతయు విస్తారణ్యముగా నుండెనని పలువురి పండితుల యభిప్రాయము. *

అయినను, ఆంధ్ర చరిత్రకు, మన పురాతన గ్రంథములయిన రామాయణ మహాభారత గ్రంథములలో, దానినిగూర్చిన యంశములనుగూర్చి తెల్పుకొనుట మన కర్తవ్యమని, మహాభారతమునుండి పై యంశముల క్రోడీకరించితిని.

* సన్నయభట్టారక చరిత్రము, పుట 36, 37. ఆంధ్ర చరిత్రకారు లీవాదము నంగీకరింపరు.

Simpson's specialities
1. SACK TRUCK.
2. PORTABLE HIGH LEVEL FORGE WITH BLOWER.
3. PLATFORM TROLLEY.
4. WATER HAND CART.
5. DOUBLE WHEEL BARROW.
Enquiries Solicited.
SIMPSON & CO. LTD, MADRAS 2. Branches— BANGALORE OOTACAMUND TRICHINOPOLY HYDERABAD (Dn)



బృందావనము



శ్రీ ఎక్కిరాల రామకృష్ణాచార్య

అప్పటి భానూదయమ్ము విసూత్నమ్ము
యమునలో మణికాంతు లుమియుచుండు
అచటి పచ్చిక బీళ్ల యందమ్ములే వేరు
లేడిపిల్లలు దూకులాడుచుండు
అట స్ఫటికపడియల యమలత్వ మొకతీరు
హంసల పిల్ల లీదాడుచుండు
ఆ పొందు పట్టుల యపుడె చిక్కన వింత
కొమ్మ రెప్పల కగ్గికొసలు దేరు
కొండలా పొందు పట్టుల నుండు ప్రజకు
గాలివానల కష్టుగఁ గాపునిలచు
లూనబర్హిస్సు ఋషి చిన్నెలూని యచటఁ
పావనత నిల్చు పరిసర ప్రాంతములకు.

తీయని యామునాంబువులు తీయవు నెంతలనైన; నెన్నడున్
ఛాయవు శాద్వలంబులను బచ్చని చాయలఁ దారువృక్షముల్
ఛాయ నొసంగు సధ్వగుల సంతతికెన్నఁడు దాళవృక్షముల్
పాయని గోపురంబులటు బారులు తీరుచుఁ జుట్టుపట్టులన్

చెఱువుల నిండఁ గల్వలును జెల్వగు తామరపూలు; నీరముల్
బుడబుడలుగావు! వెన్నెలలు పోసిరి యన్నటు లుండు; నెల్లెడం
బఱువిడుచుండు మానవుల బారునఁ గొంగలు చెఱ్వునుండి తుం
పుఱులు విదిర్చుచున్ మురిసిపోవును జెట్టుననుండి చెట్టుకున్.

ఒకలేడి చూచి తా నున్న లేళ్లను బిల్చు
లూనాగ్ర బర్హిస్సు లున్న యెడకు
ఒక పిట్ట చూచి తానున్న పిట్టలఁ దెచ్చు
ఫల పుష్ప సంపత్తి వఱలు కడకు
ఒక యావు చూచి తానున్న యావులఁ బిల్చు
శాద్వల శ్యామల స్థలుల కడకు
ఒక గోపబాలకుఁ డున్న బాలురఁ బిల్చుఁ
దెచ్చిన ఫలములు తినుట కొఱకు
అచటి మందానిలమ్ములయందుఁ గూడ
గుంపులైవచ్చి విహరించు గుణమె కలదు

అనట నయిమిశారణ్యము నెల్లయుండుఁ దోచు
నాదు కానరా వెందు చేకొంత తుష్టి.

ఎంతో విశాలమ్ము పరిమళించుచుఁ దోటల దొమ్మనోప్ప చే
మంతులు బంతిపూలు గిరిమల్లెలు మల్లెలు సన్నజాజులున్
దొంతరమల్లె సంపెఁగలు తుందిరిపూవులు పొన్నపూవులున్
వంతులు దిద్ది నుల్కు డిగివచ్చిన యచ్చరలేములన్నటుల్.

యమునకుల్యల పాయల నాడియున్న
కోమలాంబుజ సద్గంధ తావు గ్రమింగ
నాపి దూరము పైనుండు నింగ దిగుగ
కిరణజాల గిన్నె చెలంగఁ గానుపించు.

ధమ్యులోపజ్ఞ [illegible] శిష్యులైరియు
[illegible] నిరాడు [illegible] నైన
[illegible] బంల్లె
[illegible] శ్రీనాట చేసినారి
[illegible] మాన్యత [illegible] గాయు
[illegible]
[illegible] నట [illegible]
[illegible] మానవో [illegible] ప్రజలు.

ఏం [illegible] యామున సీల
మానసాల [illegible] విన్యాసాలు సమితి
నెంచేని విహారా [illegible] ప్రసూనల్ వీన
నేడట విహారంబు లేగ దెంచు
మొకపులు నెందేని మొకపుల కడ నేర్పుఁ
గోనలు ద్రుంపక దర్భ్రోలకు వివ్వ
మ్మగశాబములువచ్చి మొసఁగి మానవులలో
నిర్భీతి జరుగ నెందేని నేర్పు
నగటఁ గనుమూపు మేరలో నార్యులైన
బ్రహ్మఋషులుండు నుటజముల్ బఅగి యుండఁ
బొసఁగి ముఫ్ఫాట నచ్చట పుణ్యహోమ
ధూమములు గోకులమువైపుఁ దూగుచుండు.

అభిమానాలు



శ్రీ కాళీపట్నం రామారావు

సాయంత్రం ఆఫీసునుంచి వచ్చిన భాస్కరం బట్టలు మార్చుకుని కాఫీ కూడా ముగించి తీరా షైర్ బయలుదేరే సమయానికి "అన్నట్టు ఒక్క నిముషం ఉండండి" అంటూ వంటయింటిలోనుండి అడ్డగించింది రాఘవి.

వీధి తలుపు తెరిచిన భాస్కరం అట్లాగే ఆగిపోయాడు.

ఆట్టే ఆలస్యం కాకుండానే రాఘవి ఒక పాత తువాలుతో చేతులు తుడుచుకుంటూ ప్రవేశించి తువాలు తలుపు మీదకు గిరవాటేస్తూ "అది చదవకుండానే ఎక్కడనుంచి వచ్చిందో తెల్సుకోవాలి!" అని పుస్తకాల అలమారవంక నడిచింది.

భాస్కరం వెనుదిరిగి రెండడుగులు వేస్తూ భార్య చేతిలోని ఉత్తరం అందుకోబోయాడు.

రాఘవి నవ్వుతూ "కాదు! దూరంనుంచే దాన్ని తెల్సుకోటానికి ప్రయత్నించాలి!" అంటూ కొద్ది ఎడంగా లాక్కుంది.

కాని భాస్కరం ఉత్సాహం కనబరిచే మనఃస్థితిలో ఉండకపోవటంవల్ల అతను వేడుకగా ఓటమికి అంగీకరించి ఊరుకున్నాడు. రాఘవి కూడా మామూలు సంపూర్ణవనిత కనుక భాస్కరం హృదయ స్థితిని ఒక్క చూపులో గ్రహించటం తెల్సుకొని ఉన్నది. అందుచేత ఆమె కూడా స్త్రీ సహజమైన మూర్ఖత్వానికి పోకుండా సరసమంతటితో అది కొద్దిగా అందిచ్చింది.

భాస్కరం ఉత్తరం చేత పడగానే ముందు దస్తూరీ గుర్తించటానికి ప్రయత్నించాడు. కాని అతడా దస్తూరీ చూడటం అదే మొదటిసారి! ఎవరో అతుకుల మాత్రాక్షరము వ్రాసినట్టుంది. వెనుక సంతకం కోసరం వెతికాడు.

'న్యా. చలపతి'

భాస్కరం గుండె మొదట గతుక్కుమంది. కాని వెంటనే రాఘవి ఆ ఉత్తరాన్ని సరసాలాడుతూ అందివ్వటం జ్ఞాపకం వచ్చింది. అందుచేత సులభంగానే ధైర్యాన్ని నిలువద్రొక్కుకొని నెమ్మదిగా చదవసాగాడు.

భాస్కరానికా ఉత్తరం చాలా తమాషాగా అగపడ్డది. మళ్లా చదివాడు. తారీఖూ స్థలం యథాశాస్త్రీయంగా ఉన్నాయి. తరువాత ఇట్లా ఉంది.

'మహారాజశ్రీ న్యా. భాస్కరం చిన్నాన్నగారికి ఇట్లు తమ కుమారుడు చలపతిరావు అనేక నమస్కారములు చేసి చేయగల విన్నపములు.

చిన్నాన్నగారూ! నేను క్షేమం. మన ఊరిలో మహారాజశ్రీ నాన్నగారూ మహాలక్ష్మీ సమానురాలైన అమ్మగారూ చిరంజీవి సౌభాగ్యవతి చెల్లెళ్లూ అంతా క్షేమం. అక్కడ మహారాజశ్రీ మీరూ మహాలక్ష్మీ సమానురాలైన పినతల్లిగారూ చిరంజీవి సౌభాగ్యవతి చిన్న చెల్లెలూ అందరూ క్షేమం అనుకుంటున్నా. ఇంకే సంగతులు. నా అడ్రసు—న్యా. చలపతి రెండవఫారం 'బి' మునిసిపల్ హైస్కూలు శ్రీకాకుళం.

చిత్తగించవలెను,
న్యా. చలపతి.

ఆ ఉత్తరంలో అడ్రసు మాత్రం ఇంగ్లీషులో ఉంది. దానికి కొట్టివేతలూ కొద్ది తప్పులూ పెట్టినా ఇంకా అక్కడక్కడ అక్షరాల తప్పులు మిగిలేపోయాయి.

భాస్కరం రెండవసారి కూడా ఉత్తరం పూర్తిగా చదివాక ఒకసారి క్రిందా మీదా తిరగవేసి దానిని ఎదురుగా ఉన్న రాఘవి చేతిలో పెట్టాడు. ఆమె ముఖంలో కుతూహలం స్పష్టంగా వ్యక్తీకరమౌతోంది. అయినా భాస్కరం ఏమైనా చెప్పకుండా బయటకు పోయాడు.

రాఘవికి ఒక విధంగా కోపమే వచ్చింది. ఆమె చేతిలో ఉత్తరాన్ని చట్‌న అల్మైరాలోకి విసిరికొట్టి ఇంట్లోకి పోయింది.

2

భాస్కరం ఆవాళ ఎనిమిదైనా ఇల్లు చేరుకోలేదు. అసలే కోపంగా ఉన్న రాఘవికి ఇది మరీ కోపకారణమయ్యింది. ఆ నాడు చిట్టి కూడా చాలా వేగంగానే నిద్రపోవటం పొరుగింటి పిల్లలైనా కాలక్షేపానికి లేకుండా ఆ నాడే సినిమాకు పోవటం—కూడా రాఘవి మరింత కోపానికి దోహదకారులే అయ్యాయి.

కాని తీరా భాస్కరం ఇంటికి వచ్చే సరికి—అంతకన్నా అతని ముఖం చూచేసరికి రాఘవి కోపమల్లా అతి విచిత్రంగా హరించుకపోయింది.

అసలాదినం ఆఫీసునుండి వచ్చేసరికే భాస్కరం మనసు బాగులేనట్టుంది. అప్పటప్పటా అతడికలా ఉండటం సహజం కూడా. అయితే అట్టి దినాలలో షైర్ నుంచి తిరిగి వచ్చేసరికి ఎప్పటి మనిషిగా తేరుకునేవాడు. కాని ఇవాళ అప్పుడు కూడా అతను ముఖం గంటు పెట్టుకునే వచ్చేసరికి—రాఘవి ఆలోచనలో పడ్డది.

రాత్రి వేళ భోజన సమయంలోనూ కూడా రఘుపతీ మౌనం గానే ఉన్నారు. చివరకు తన భోజనం ముగిసే ముందు భాస్కరం తల ఎత్తి అన్నాడు.

"ఆ ఉత్తరాన్ని గూర్చి నీ అభిప్రాయమేమిటి?"

రాఘవి వెంటనే ఏ ప్రత్యుత్తరమూ ఇయ్యలేదు. భాస్కరం ఉన్న స్థితికి కారణాన్ని గూర్చి తలుస్తూ ఆ సాయంకాలం వచ్చిన ఉత్తరాన్ని గూర్చి కూడా ఆమె పరామర్శించుకొన్నది. కాని ఆ కారణం కొంతవరకు అవకాశమున్నట్టు ఆమెకక్కడా స్ఫురించలేదు. అట్టిది ఇప్పుడు భాస్కరం అకస్మాత్తుగా యీ ప్రశ్నించేటప్పటికి రాఘవి కొంత విచలిత అయ్యింది. అయినా ఆమె అప్పటికి కూడా అది ఎట్లా కారణం కాగలదో ఊహించలేక పోయింది. అందుచేతనే అన్నది.

"నేనేమీ అనుకోలేదు. బహుశః క్రొత్తగా ఉత్తరం వ్రాయటం నేర్చుకొని ఉంటాడనుకొన్నాను......"

అయితే యిలా అంటూనే ఆమె అర్ధోక్తిలో ఆగిపోయింది. ఆ కారణం ఆమెకు స్ఫురించిన విషయమే ఆమె గొంతును మూసి వేసింది.

అన్యోన్యత్వం అన్నివిధాలా కేవలం కలిగి—ఏ విధాన చూచినా వంక లేకుండా సుఖజీవనం చేయడానికి సర్వావకాశాలూగల ఆ దంపతుల నడుమ ఒక సంశయం ఉంది—అది తీయని రాగంలో అపశ్రుతిలా తెల్లని దుస్తులపై వున్న మరకలా అమృత హృదయుని గొంతులో అపస్వరంలా—ఉండీ ఉడిగీ ఆ దంపతుల హృదయాలను కలచుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా రాఘవికి స్ఫురించిన విషయం ఈ సంతతి విషయాన్నే ఆమె దృష్టిలోకి తీసుకవచ్చింది. లోపలనే ఆమె మూగపోయింది.

భాస్కరానికి రాఘవి స్వభావం తెలుసు. రాఘవి అర్ధోక్తిలో అట్లా ఆగిపోగానే అతడామె పరిస్థితిని అర్థంచేసుకొన్నాడు. అంతటితో మరి పెదవి కదుపలేదు.

భర్త భోజనం పూర్తిచేసి లోనికి వచ్చిన పిదప రాఘవికూడా భోజనం ముగించింది. మరి ఒక అరగంటలో వంట యింటి చక్కబెట్టటా తలుపులు తాళాలు వేసుకోవటం, బట్టలు మార్చుకోవటం అయిందనిపించుకొని పడకటింట్లోకి పోయింది.

భాస్కరం పేపరైనా చూచినట్లు లేదు. అట్లా వెల్లకిల పండుకొని ఉన్నాడు.

రాఘవి గోడ చేరువనున్న తన మంచం వాల్చుకొని ప్రక్కవేసి ఉయ్యాలలోనున్న చిట్టినిలేపి పాలియ్య సాగింది. చిట్టి బద్ధకంగా ఒళ్లు విరుచుకొని పాలు త్రాగ సాగింది.

వాతావరణమంతా బహు నిశ్శబ్దంగా ఉన్నది. ఇంటి ఉనికి ఊరికి ఒక చివర వీధిలో అవటంవల్ల సాయంత్రం ఏడూ ఏడున్నరకే అక్కడ ఊరు మాటుమణిగినట్లుంటుంది. గదిలో హరికేన్ లాంతరు దీపశిఖ స్పష్టాస్పష్ట హృదయ స్పందనంవలె దీక్షగా గమనిస్తేగాని తెలియరాని రీతిని కొంచెం కొంచెం ఎగురుతూ నిర్విరామంగా వెలుతురులు విరజిమ్ముతోంది. చిట్టి పాలు త్రాగేటప్పటి గుట గుట శబ్దాలూ చిట్టి కదలికలూ చిన్ని నిట్టూర్పులూ తప్ప అంత వాతావరణంలోనూ కొంచెమైనా సంచలనం లేదు.

చిట్టి చివరకు ఎప్పుడు నిద్రపోయిందో పాలు త్రాగుతూ త్రాగుతూనే నిద్రపోయింది. రాఘవి ఆ పిల్లను వదిలంగా పట్టుక పోయి మంచంపై పరుంపబెట్టి తలుపులు గడియలు వేసింది. పిదప తన మంచ వంక పోయే ముందు కొంత కాలం సందేహంలో పడింది. తిరువాత నెమ్మదిగా భాస్కరం మంచాన్ని సమీపించి వారగా కూర్చుంది.

భాస్కరం కదిలనైనా లేదు. మోచేతితో రెండు కండ్లూ కప్పుకొని అట్లానే నిశ్చలంగా ఉన్నాడు.

రాఘవి కొంతసేపు అతని ముఖంలోకి చూసేసరికి అకస్మికంగా ఆమెకొక అనుమానం కలిగింది. కొంతసేపు ముందు వెనకల తూలాడి చివరకు చేతిని కదుపటానికి ప్రయత్నించింది. భాస్కరం చేతిని కదుపనీయలేదు.

రాఘవి మరి కొంతసేపు అట్లానే కూర్చొని కదలి పోయి తన ప్రక్కపై పండుకొన్నది. ఆమెకు చాలా సేపటివరకూ నిద్ర రాలేదు. ఆమె భాస్కరంవంక చూస్తూ గడిపిన ఆ అంతకాలం లోనూ అతడు ఒక్కసారిమాత్రం కదిలాడు. ఆ కదలికతో వెల్లకిల పరున్నవాడు మంచం చేరువనున్న గోడ కభిముఖుడయ్యాడు.

అంతే!

తెల్లవారుజామున భాస్కరం ఆవల నిద్రలేచి తాను ఇంటికి వెళ్లనున్నానని చెప్పాడు. రాఘవి ఎందుకని అడుగలేదు. ఎప్పుడు వస్తారనిమాత్రం అన్నది. అదికూడా అలవాటు ప్రకారం అడుగుతూ ఉంటే.

3

ఏదో గూఢార్థ గర్భితమైనదని సందేహింపబడ్డ వలపతి ఉత్తరం నిజానికి వడ్లగింజలో బియ్యపుగింజ. ఈ విషయం భాస్కరం ఇంకా ఇంటివరకూ పోకుండా దారిలోనే తెలుసుకున్నాడు. అసలు లేఖకుడే స్వయంగా ఆ రహస్యాన్ని వెల్లడించాడు. ఐతే అక్కడి వాడి పరిస్థితులన్నీ పరిశీలించాక భాస్కరం ఇంకొక క్రొత్తవిషయం తెలుసుకున్నాడు. వలపతి ఆ ఉత్తరం వ్రాయటంలో ప్రత్యేకార్థాన్ని దేనినీ ఉద్దేశించకపోయినా అది అర్థరహితంమాత్రం కాదు.

జరిగినసంగతి ఇది.

భాస్కరం ముందు తిన్నగా ఇంటికే తన ప్రయాణాన్ని ఉద్దేశించాడు. కాని తను దిగవలసి స్టేషనులో ఈ వరుస బస్సులు సరిగా దొరకటంలేదని విన్నాక విధిగా తన ప్రయాణాన్ని శ్రీకాకుళం వరకూ పొడిగించవలసి వచ్చింది. అందుకతడు విచారించలేదు కూడా.

శ్రీకాకుళం భాస్కరానికి కేవలం క్రొత్తకాదు. అతని విద్యార్థిదశలో అధికభాగం అక్కడే గడచింది. ప్రస్తుతం పను

కటి చుట్టా లక్కడ లేకపోయినా చాలామంది స్నేహితు లున్నారు. కాగా చలపతిని చూడటానికై ఎట్లాగూ అత డక్కడకు పోవలసిఉన్నది. ఐతే వాడి ఇంటియడ్రసు ఇప్పుడు తనకు తెలియదు. భాస్కరం ఆలోచించి ముందుగా చలపతిని పదిగంటలకు మార్కెటువద్ద పట్టుకోవటానికీ పిదప ఒకరిద్దరు స్నేహితులను కలుసుకొని రెండుగంటలకు శ్రీకాకుళం—విజయనగరం బస్సును అందుకొని సాయంత్రానికి ఇంటికి పోవటానికీ నిశ్చయించుకొన్నాడు. కాని ఈ నిర్ణయాన్ని ఆచరణలోకి తీసుకురాబోయేసరికి మాత్రం ఆదిలోనే హంసపాదు పడింది.

ఏవిధాన చూచినా పదిగంటలలోపునే స్టేషనునుంచి శ్రీకాకుళం చేరుకుంటుం దనుకున్న బస్సు తీరా చేరేసరికి పదన్నరగంట లయ్యింది. నిర్ణీతసమయం పదిగంటలే—కాని ఒక పోలీస్ ఆఫీసరుగారి రాకకై త్రోవలో ఒకచోట బస్సు అరగంటసేపైగా నిరీక్షించవలసి రావటంచేత యీ ఆలస్యం సంభవించింది. ఏతావాతా బస్సుదిగి గేటులో సందిట్లో కూలీలబారినుంచి ఎట్లాగో తప్పించుకొని బయటపడ్డ భాస్కరం—అక్కడినుండీ కర్తవ్య నిర్ణయంకై మథనపడవలసిన పరిస్థితు లేర్పడ్డాయి.

అయితే నిజానికి పరిస్థితులు ఒకసారి భాస్కరాన్ని తమాషా చేసి చూశాయి. అంతేగాని నిజంగా అవి అతణ్ణి వంచించటానికి ప్రయత్నించలేదు. అందుచేతే ఇంక ఆనాటికి తన ప్రయాణం ఆపుకోవటం తప్ప గత్యంతరం లేదనుకున్న భాస్కరానికి ఒక్క తమాషా సంఘటనలో ఆకస్మికంగా పరిస్థితులన్నీ సుముఖమై తేరుకున్నాయి. అంతేకాదు లాభదాయకం గాకూడా ననవచ్చు.

భాస్కరం అట్లా బస్సుస్టేండు వద్దనే నిలుచొని దిక్కు లేక తేరి పరికిస్తున్న సమయంలోనే ఆ తమాషా సంఘటన జరిగింది. పరధ్యానంగా ఉన్న భాస్కరాని కీవంకనుంచి ఒకడూ అవంకనుంచి ఒకడూగా ఇద్దరు కుర్రాళ్లు వరుసగా విసురుబట్టి రెండు తుపాకి గుళ్లలా భాస్కరాన్ని ఇంచుమించు దూసుకుంటూ రివ్వున పరుగులు తీశారు. వా రేవంకనుంచి వచ్చారో అతనికి తెలియదుగాని వరుసగా త్వరితం మాత్రం హాస్పిటల్ వంక పరుగెత్తు తున్నారు. భాస్కరం ఆ రేమిటా అని అటు తిరిగి చూస్తూ ఉండగానే ముందు పరుగెత్తుతున్న కుర్రవాడు అనతిదూరంలో ఆగి పోయాడు. వాడికి వళ్ళం దెబ్బలుంటాయి.

వాడు గిర్రున వెనుదిరిగి తరుముకవస్తున్నవానివంక చూచి "అన్నా!" అన్నాడు కుడిచేతి తర్జనితో నిర్దేశిస్తూ. వాడి ఎడమచేతిలో పుస్తకాల బొత్తి ఉన్నది. ముఖాన కొంటె నవ్వు తొణుకుతోంది. అంతవరకూ కుడిచేతి బిగువున ఒక రాయి ఎడంచేత పుస్తకాలు తీసుకొని వాడివెనుక తరుముకవస్తున్న చిన్నవాడు ఆ ఆజ్ఞతో—ప్రయోగోన్ముఖంగా ఎత్తిన చేతిని కూడా దించేశాడు. అయితే మొదటివాడికన్నా వయసులో కాస్త చిన్నగా, పీలగా సంస్కారహీనమైన తలకట్టుతో మాసిన గుడ్డలతో దిగజారిపోతున్న నిక్కరుతోనున్న ఆ రెండవ కుర్రవాడి రూపురేఖలు చూస్తే వాడి చర్యకు ఆశ్చర్యపోవలసిన పని ఉండదు.

అయినా వాడు ఆక్షణానికీ, మేకపోతు గాంభీర్యంగా మొదటివాడి మీదమీదకి పోతూ అన్నాడు—

"నన్నెందుకలా అన్నావ్?"
జవాబు సిద్ధంగానే వచ్చింది—
"నువ్వలా ఉన్నావు కాబట్టి!"

రెండవవాడు ఈ జవాబు విని క్షణకాలం అలానే నిలిచి పోయాడు. వాడి ముఖంలో ఏ భావాలు ప్రకటిత మౌతున్నాయో తెలుసుకోవటానికి వాడు వెనుదిరిగి ఉండటంవల్ల భాస్కరానికి వీలయ్యింది కాదు. వా డట్లానే కొంతసేపు నిలబడి నిలబడి అకస్మాత్తుగా రాయి పారవేస్తూ అన్నాడు—

"ఈసారి నన్నేమనా అన్నా!"

నిజానికి చేతిగాని బెదిరింపు మొదటివాడిని తప్పకుండా కదిలించి ఉండాలి. అయినా వాడు బెదిరించేవాడి ముఖంలో ఏం చూశాడో గాని దానికి జవాబివ్వలేదు. పైగా నవ్వుతూ వాడి కంఠాన్ని తన కుడిచేతితో పెనవైచి ఏదో అన్నాడు. రెండవ వాడు ఈ చర్యకు ముఖం ప్రక్కకు తిప్పుకున్నాడు.

అంతవరకూ కంఠస్వరం వినే సందేహిస్తున్న భాస్కరం ఆ కుర్రవాడిట్లా ముఖం ప్రక్కకు త్రిప్పుకోవటంతో సందేహం తీరిపోయింది. కాని ఆ పరిస్థితుల్లో వాడిని పలుకరించటానికి నోరు వచ్చిందికాదు. అందుచేత ముందుకు కదిలిపోతున్న వారిని నెమ్మదిగా అనుసరించసాగాడు.

కొంతదూరం పోయాక చలపతి అకస్మాత్తుగా తన భుజం మీద ఉన్న జట్టుగాడి చేతిని విదిలించుకుంటూ అన్నాడు.

"నేను నీకు ఏం చేశానురాయ్...నిన్నెప్పుడైనా ఒక్క మాటైనా అన్నానా!...నన్ను గసిగదితే......ఎందుకు పడికి పావ్!"

కోపం, దుఃఖం, అవమానం దుర్భలతో ముప్పిరిగొనగా దుఃఖాధిక్యతచే పట్టుకుపోయిన గొంతులోనుంచి మాటలు పెట్టుతూ పెట్టుతూ అన్న ఆ తీరు చూసి బహుశః ఆ స్నేహితుని నిర్దాక్షిణ్య స్వభావం కూడా కరిగిపోయినట్టుంది. వాడు కూడా జవాబివ్వ లేదు. మౌనంగా తలవంచుకు పోతున్నాడు.

చలపతి అదే ధోరణిలో అంటున్నాడు.

"నేను.........అందరికీ అలుసే!" దుఃఖాధిక్యతచే క్రమక్రమంగా వాడి మాట మాటకూ ఏడుపు హెచ్చు అవుతూ వచ్చింది. "ఉదయం...ఆనాడే...తెలుసు మేష్టరు కొట్టేశాడు...తప్పు...చేసింది...ఒకడూ! దెబ్బలు...నాకూ!"

చలపతి ఆగిపోయాడు. స్నేహితుడు మౌనంగానే మిగిలి పోయాడు.

ఒక ఫర్లాంగు దూరం నడిచాక వాళ్లు ఒక సందులోకి మళ్లారు. ఇంతసేపూ ఎవరూ మాట్లాడలేదు. వాళ్లి ననుసరిస్తున్న భాస్కరం కూడా సందులోకి మళ్లాడు.

పిదప వారు ఒక ఇంట్లో ప్రవేశించారు. అట్లా ఇంట్లోకి పోయే ముందు మాత్రం చలపతి తన చొక్కా ముందుభాగంతో దుఃఖమలినమైన తన ముఖాన్ని ఒకసారి పూర్తిగా తుడుచుకున్నాడు.

భాస్కరం కూడా కొంతసేపు కాలహరణం కావించి పిదప లోనికి వెళ్ళాడు.

* * * * *

భాస్కరం చలపతితో గడిపిన కాలం ఎంతో ఎక్కువ కాదు. ఒక్క గంటన్నరే. అయితే ఆ గంటన్నరలోనే అతడు ఎన్నో క్రొత్త విషయాలు తెలుసుకున్నాడు. అసలే రగులుతున్న అతని వేదనాహృదయం యీ నవవిషయ పరిజ్ఞానంతో మరీ మండిపోసాగింది.

అనుకొనని ఈ ప్రయాణంలో అతడు అప్రయత్నంగా తెలుసుకొన్న ఆ క్రొత్త విషయాలు—అతని ఎంతగా ఉద్విగ్నుణ్ణి చేశాయో చెప్పటానికి ఒక్క సంఘటన చాలు.

భాస్కరం బస్సుకు ప్రయాణమైనప్పుడు వెంట చలపతి కూడా వచ్చాడు. బస్సులో కూర్చున్న పిదప భాస్కరానికి ఆకస్మికంగా ఒక ఆలోచన కలిగింది. యుక్తాయుక్త విచక్షణ చేసే శక్తి చాలాసేపటి క్రితమే క్షీణించిపోయి ఉండటంచేత ఆలోచన కలగటమేమి అది వాగ్రూపాన బయటపడటమేమి రెండూ ఒకేసారి జరిగాయి.

"ఏం రా చలపతీ! నువ్వుకూడా నాతో ఇంటికి వస్తావేమిటి?" అన్నాడు.

సందర్భశుద్ధిలేని ఈ ప్రశ్న చలపతికి ఇంచుమించు అర్థమే కాలేదు. అందుచేత వాడు ఏ సమాధానానికీ తోచక అట్లా పినతండ్రి ముఖంలోకి చూస్తూ ఊరుకున్నాడు కాని పినతండ్రి అదే ప్రశ్నను రెట్టించి ఇంకొకరూపంలో అడిగేసరికి వాడికి అప్పుడు అర్థం అయ్యింది కాబోలు—అన్నాడు.

"మా మేష్టరుగారితో చెప్పలేదు." అన్నాడు నసుగుతూ. మేష్టరుగారంటే ప్రైవేటు మేష్టరుగారు, రూమ్ గార్డియన్ అన్నమాట. కాని భాస్కర మీ జవాబుతో అంతకన్నా ఆ జవాబిచ్చేటప్పుడి ఆ పిల్లవాడి ముఖంలో గొంతులో వ్యక్తమైన నిస్సహాయత నైరాశ్యం గమనించాక—మరీ ఉద్రిక్తుడయ్యాడు.

"చెప్పకపోతే ఏం?" అన్నాడు అతి నిర్లక్ష్యంగా! అతని కాక్షణంలో ఒకరి సంరక్షణలోనున్న కుర్రవాడు అనుసరించవలసిన విధులవిషయం గాని, సంరక్షణాభారం వహించిన పెద్దమనిషికి ఉండే యిబ్బందుల విషయం గాని కొస్త కూడా గుర్తున్నట్టులేదు. అతని ఆతరువాతి వాక్యాలు కూడా ఆవిషయాన్నే స్ఫురింపజేస్తాయి. తన సవాలుకు చలపతినుండి జవాబు రాకపోయేసరికి తానే ఆజవాబు నూహించి చెప్తూ అన్నాడు.

"కొడతాడా ఏం? ఈసారి కొట్టబోతే చెప్పు! నే చెప్తాను! అనవసరంగా కొడితే మర్యాద దక్కదను. నీకు మీనాన్న దగ్గర భయమైతే నాకు ఉత్తరం వ్రాయి. వెంటనే వచ్చి తీసుకుపోతాను!"

భాస్కరమిట్లాతను చెప్పదలచినది పూర్తిచేసి ఆపిదప సింహావలోకనం ఆరంభించాడు. సహజమే మరి! కడుపులో ఉన్న ఇముడని పదార్థమేదైతే ఉందో అది కాస్తా వాంతి చేసుకున్నాక మనిషికి స్థిమితత్వం స్వాస్థ్యం చిక్కది.

అయితే ఆసరికి అతను కోల్పోయిన విచక్షణాశక్తులను కొంత సమీకరించుకో గలిగినా జరిగినదానికి పశ్చాత్తాపపడే స్థితికి కోలుకోలేదు. అందుచేతే అతడు చలపతిని తనతో తీసుకపోయే ఉద్దేశం విరమించుకున్నా ఆ సందర్భంలో చలపతికిచ్చిన అమూల్యమైన తన సలహానుగాని అద్వితీయమైన తన హామీని గాని ఉపసంహరించుకోకుండానే చలపతినీ శ్రీకాకుళాన్నీ విడిచిపెట్టి స్వగ్రామాభిముఖుడై పోసాగాడు. అయితే యీ సందర్భంలో ఇంకొక్క విషయం చెప్పుకోవాలి.

నిజానికి భాస్కరం ఇట్లా ఆవేశంలో అనాలోచితంగా మాట్లాడినందువల్ల ఇంకొక కుర్రవాడైతే దానిని ఎట్లా ఉపయోగించుకొనేవాడో తెలియదు. కాని చలపతి మాత్రం దానిని దుర్వినియోగం చేసుకోలేదు. అయితే ఒకనాడు అవసరం పడినప్పుడు భాస్కరం ఇట్లా మాట్లాడటమే ఎంతో ఉపయోగకారి అయింది.

4

సాధారణంగా జీవితంలో మనుష్యులకు అనుకొనేది ఒకటీ జరిగేది వేరొకటీ అవుతూ ఉంటుంది. ఈవిషయం భాస్కరానికి బాగానే తెలుసు. అయినా అతడు ఈప్రయాణంలో క్షణక్షణం ఆశ్చర్యపోవటం తప్పటంలేదు. అదీగాక రెండేళ్ళ అనంతరం మళ్లా ఈనాడు స్వగ్రామం పోతున్న భాస్కరం తన ప్రయాణం అనేక విచిత్రసంఘటనలకు మూలకారణం అవుతుందనుకున్నాడు. ఆమాట కొంతవరకూ నిజమే అయింది. కాని అతడూహించినవిధంగా కాలేదు.

భాస్కరం ఇల్లు చేరుకునే సరికి దీపాలవేళ దాటిపోయింది. వేసుకున్న సూటూబూట్ల ప్రభావంవల్ల ఒకరిద్దరి దృష్టిలో పడ్డా అతనిని ఇంచుమించు గుర్తింపబడకుండానే ఇల్లు చేరుకున్నాడు. చూచినవాళ్లైనా "ఓహో చాలాకాలానికి!..." అని మాత్రమే అన్నారుగాని అతడూహించినట్లుగా అతడినేమీ దుయ్యబట్టుకోలేదు. చివరకు అన్నా వదినా కూడా భాస్కరానికి ఆశాభంగమే కలిగించారు.

బయట పిండారబోసినట్లు వెన్నెల, చీకటిగా ఉన్న వరండాలో చాప ఒకటి ప్రక్కగా పరచి లక్ష్మమ్మగారు చిన్నపిల్ల పార్వతిని జోకొడుతున్నారు. ఇంట్లో శారద ఘాటీగా కుమారీశతకంలో పద్యాలు ఎగరగొడుతోంది. జానకి పేర్లు కూడబలుకుతోంది. పద్మనాభంగారు ఇంకా ఇంటికి రాలేదు. ఇట్టి సమయంలో భాస్కరం ఆకస్మికంగా ఆకాశంనుండి ఊడిపడ్డట్టు టాక్ టీక్ మని బూట్లు చప్పుడు చేసుకుంటూ వచ్చి ఇంట్లో ప్రవేశించి అందరికీ చాలా ఆశ్చర్యం కలిగించాడు.

ఇట్టి ఆకస్మిక సమావేశాల అనంతరం సాధారణంగా వినవచ్చే తొలి సందడులూ వ్యాఖ్యానాలూ అయ్యాక లక్ష్మమ్మగారు నెమ్మది నెమ్మదిగా చిట్టీ రాఘవుల క్షేమ సమాచారాలూ విశాఖపట్నంలో ఉన్న భాస్కరం అత్తవారి క్షేమసమాచారాలు ఒకటొకటే ప్రశ్నలు వేస్తూ తెలుసుకోవనారంభించారు. చివరకు కొంత సేపటికి ఆమె ప్రశ్నలన్నీ పూర్తికాగా భాస్కరం తొలి ప్రశ్న వేశాడు.

"అన్నయ్య ఊరులో ఉన్నాడా వదినా?" అన్నాడు సందేహంగా.

ఉన్నాడని చెప్పగా భాస్కరం తాకీపడి బట్టలు మార్చుకోవటానికి లోనికి వెళ్లాడు.

తరువాత అచిరకాలంలోనే పద్మనాభంగారు [illegible] వచ్చేశారు. ఆయన వస్తూనే ఏదో చాలా పని [illegible] ఉన్నట్టు శారదను లైటూ కళ్లజోళ్లా మొదలైన వేవో [illegible] శారదకు పురమాయించారు. కాని భాస్కరం వచ్చాడని చెప్పగానే "భాస్కరమా? ఏడీ" అంటూ [illegible] వచ్చారు. భాస్కరం అప్పుడే లోనుంచి బయటకు వస్తున్నాడు. అతనిని చూస్తూనే అన్నగారు.

"ఏంరా ఎప్పుడొచ్చావ్" అంటూ అతనిని [illegible] నట్టింటఉన్న మంచంమీద కూర్చున్నారు.

భాస్కరం అప్పుడే వచ్చినట్టు చెప్పగా [illegible] గారూ ఆ రావడం ఎంత తమాషాగా వచ్చాడో [illegible] శారదైతే సాభినయంగా కూడా వర్ణించింది.

తరువాత పద్మనాభంగారి వంతు కుశలప్రశ్న[illegible] పూర్తయింది.

అక్కడనుంచే సంభాషణ క్రమంగా కుంటుపడసాగింది. కొంతసేపు ఖరగ్‌పూర్‌లో ఉన్న తమ యింకొక సోదరుని కుటుంబాన్ని గూర్చి స్థితిగతులగూర్చీ వారూ వదినా ఒకసారి ఇంటికి వచ్చి పోయినపుడు జరిగిన సంఘటనలగూర్చీ సంభాషణ సాగింది. పిదప ఒక స్థితికి వచ్చాక ఆ సంభాషణ మరి సాగలేదు. అంతట లక్ష్మమ్మగారు జ్ఞాపకం చేయగా భోజనాలకు లేచారు.

భోజనాలవద్దకూడా మొదటల్లా మౌనంగానే గడిచింది. కాని పద్మనాభంగారు చివరికి చివరకొక మంచివిషయాన్ని బయటకు లాగారు. ఆయన క్షణకాలం ఆ విషయాన్ని గూర్చి అప్పుడే ప్రస్తావించటంలోని ఔచిత్యాన్ని గూర్చి సందేహించిన పిదప, ఏమనుకున్నారో మళ్లా—ప్రారంభించేరు.

"చలపతిని శ్రీకాకుళం హైస్కూలులో ప్రవేశపెట్టావా?"

ఇట్లా ప్రశ్నను విడిచి పద్మనాభంగారు కొంతసేపు ఆగారు. కాని భాస్కరం ఎట్టిప్రశ్నా వేయలేదు. ఇంతవరకూ జరిగిన సంభాషణలో మితంగానే అయినా అతడు పాల్గొంటూనే ఉన్నాడు. కాని ఈ క్రొత్తవిషయం యెత్తుకునేసరికి అతను మౌనం వహించాడు. ఈ విషయాన్ని గుర్తిస్తూ పద్మనాభంగారు సందేహం తీర్చుకోవటానికి కాబోలు మరొక వాక్యం విడిచి చూశారు.

"ఇప్పుడు ఇక్కడే ఫారం చదువుతున్నాడు!"

కాని భాస్కరం ఈసారికూడా మాటాడకపోయేసరికి అతను ఒక నిర్ణయానికి వచ్చారు. తరువాత ఆ విషయంపై ఇంక మాట్లాడటమూ [illegible] అని మరల పడిపడి చివరకు ప్రారంభించారు. ఆయన ఒకసారి భార్యవంక తలఎత్తి చూచి "ఎప్పుడో కాని... గత దినాలనుంచు కదూ?" అంటూ ఆమె బలపరచకముందే చెప్పాక సాగారు "...అంతే దినాలమంతే. అగస్టు ఇరవై నాలుగవ తేదీన [illegible]. అక్కడ నారాయణగారని ఒక మునిసిపల్ స్కూలు [illegible] గారు ఒకరు ఉన్నారు. [illegible] వారియింట. [illegible] ఈ సంవత్సరం [illegible] ప్రవేశపెట్టవలసి [illegible]. తెలుసు పది [illegible] కావాలన్నారు. మంచిదే అన్నాను. [illegible] కాని పునాది కట్టం ఉండాలి [illegible]. [illegible] జాయిను చేశారు. [illegible] కావాలంటే [illegible] వాళ్లు [illegible] వచ్చిం [illegible] వాళ్లి [illegible] ఉంటాడు [illegible] — [illegible] వెళ్లా [illegible] అన్న [illegible] కొంతటూ [illegible] అనలేదు!" పద్మనాభంగారు ఆగిపో[illegible]. భాస్కరం [illegible] భార్య [illegible] పద్మనాభంగారు ఆమె [illegible] తనవంక [illegible] చేశారు. తరువాత మరి కొంతసేపు [illegible] తృప్తి [illegible] ఆరంభించారు.

"[illegible] ఏవో పరీక్షలయ్యాయి. కొన్నిట్లో [illegible] మార్కులు వచ్చాయి గాని కొన్నిట్లో సరిగా రాలేదు. [illegible] కూడా. [illegible] ఏర్పాట్లు చేసికూడా [illegible] రాకపోతే [illegible]. అదే అన్నాను." అంటూ [illegible] విరామంతో "కాగా అదీ మంచిదేలే అల్లా అయితే తెలుసు [illegible] చేయవచ్చు. అట్టే శ్రమ ఉండదు. [illegible] కూడా" అంటూ బయటికే ఒక వ్యంగ్యహాసం చేశారు.

భాస్కరం [illegible] ఏమీ మాటాడలేదు. అతను సాధ్యమైనంతగా [illegible] లేచి [illegible] పోతున్నాడు. అతను బయటకు పోయిన తరువాత లక్ష్మమ్మగారు [illegible] భోజనంలో అన్నారు.

"ఏమిటా మాటలు?"

కాని పద్మనాభంగారు ఈ ప్రశ్నకు కూడా తనకు అనుకూలమైన అర్థంతీసి అన్నారు. అది కూడా అనవసరంగా గొంతు పెంచుకొని—

"అప్పుడే పెద్ద చదువు చదువుతే పట్నాలంబడి ఉద్యోగాలకు పోతారు. అప్పుడు నీ గతేంకానూ?"

ఈ మాటలపై లక్ష్మమ్మగారు పెట్టిన ముఖభంగిమ చూసి చివరకు శారదకూడా ముసిముసినవ్వులు నవ్వుకొన్నది.

భోజనమయ్యాక హాల్లోకి పోయిన భాస్కరం తిరిగివచ్చేసరికి చాలా ఆలస్యమయ్యింది. అతను వచ్చేసరికి ఒక్క లక్ష్మమ్మగారు తప్ప అంతా గాఢనిద్రలో ఉన్నారు. ఆమె కూడా మగతకళ్లతో భాస్కరానికి కావలసినవి చూచాక వెంటనే నిద్రపోయారు.

భాస్కర మానాడు కూడా ఆలస్యంగా నిద్రపోయి లేవటం మాత్రం ప్రొద్దెక్కి లేచాడు. లేచేసరికి అది కలో నిజమో తెలియదు గాని నిద్రలో ఎవరో లేపినట్టు, వెళ్లివస్తాను. నువ్వు ఉంటావు కదూ అన్నట్టూ గుర్తుకు వచ్చింది. శారద వచ్చుగతే అది నిజమేననీ గతరాత్రి తెల్లవారుజామున తండ్రి ఊరుకు వెళ్లారనీ చెప్పింది.

5

భాస్కరం బడలికంగా స్నానాదులు ముగించేసరికి దగ్గరగా పది గంటలవేళ అయింది. నీడలు తిరిగి నిలువెత్తులకు చేరుకున్నాయి. పల్లె వీధులలో ఉదయపు జనసంచారం తగ్గి, ఉండీ ఉడిగీ పొలంనుంచి తిరిగివచ్చే ఒక రైతూ, దూరపు సంతలకు పరుగులుతీసే ఒక కావిటివాడూ, కోమటింటినుండి ఇంటికిపోయే ఒక కుటుంబినీ, కనిపిస్తున్నారు. పూరిఇండ్ల కప్పులలోనుండి మెల్లిదిమెల్లిగా పొగలు వెలువడటం ప్రారంభమయ్యింది.

లక్ష్మమ్మగారు పెరటి వరండాలో ఒక పెద్ద కత్తిపీటా కొన్ని దొండకాయలూ కవిన్ని నీళ్లతో ఒక గిన్నె ముందేసుకుని తీరికగా కూరలు తరుగుతూ ఉంటే, భాస్కరం మెల్లిదిగా ఫలహారం చేస్తున్నాడు. అతని ఫలహారం ముగిసేవేళకు శారద వేడివేడి కాఫీగ్లాసును తొందరగా తెచ్చి అతని ముందుంచి పరికిణీ చెంగులు ఒడిలోకి లాక్కుంటూ పొదికట్టు సుమ్మాన కూర్చున్నది. భాస్కరం కాఫీ త్రాగుతూ ఉంటే శారద అన్నది.

"అయితే చిన్నాన్నా రెండేళ్ళ కొకసారా రావటం!"

కూతురు ప్రశ్నకు లక్ష్మమ్మగారి ముఖాన చిరునవ్వు రేఖలంకురించాయి. ఆమె గత పది పదిహేను నిముషాల్లో యే ప్రశ్న అయినా వేయటానికై సాహసం చాలక ఊరుకున్నారో ఆ ప్రశ్న శారద వేసింది. కాని భాస్కరం జవాబిచ్చాడు.

"రెండేళ్ళ కొకసారైనా నేనే వచ్చాను కదమ్మా!"

ఆ గొంతు వినేసరికి తన నోట ఆ ప్రశ్న రాకపోవటం సుకృతమే అనుకున్నారు లక్ష్మమ్మగారు. కాని శారద కి తెలుసు గ్రహించే జ్ఞానం లేదు. ఆమె తన ప్రశ్నకు సదుత్తరం వచ్చినట్టే భావించుకొని ఆతరువాత ప్రశ్న వేసింది.

"అయితే మరి పిన్నినీ చెల్లినీ తీసుకరాలేదేం?"

భాస్కరం దీనికి కూడా జవాబిచ్చాడు.

"నువ్వు పొమ్మంటావని"

ఈ మాటలంటూ అతను శారద ముఖంలోకి చూచి నవ్వాడు కూడా. అయినా లక్ష్మమ్మగారు పొరపడలేదు.

శారద తన ధోరణిలో అన్నది

"నే నెందుకు పొమ్మంటానూ?"

భాస్కరం దీనికేమీ జవాబివ్వలేదు. అది చూచి లక్ష్మమ్మగారన్నారు. అయితే అది ఆమె ఏమీ దెబ్బకు దెబ్బగా అనలేదు. పరిస్థితిని రక్షించటానికి ఆడవాళ్లు సాధారణంగా ఉపయోగించే బ్రహ్మాస్త్రంగా వాడారు. ఆమె అన్నారు

"నువ్వు రాకపోతే వీరా నాన్నగారు."

కాని శారద వదలలే—

"మా నాన్నగారు ఎందుకు అంటారూ. ఆయనా అనరు."

ఎందుచేతో ఈసారి వదినా మరిదీ ఇద్దరూ మౌనం వహించారు. ఈలోగా భాస్కరం ముఖం క్రమక్రమంగా రంగులు మార్చుకుంటోంది. అయితే ఆ విషయం లక్ష్మమ్మగారి దృష్టిని దాటిపోలేదు. ఇంతలో శారద ఇంకొక ప్రశ్న వేసింది.

"చిట్టిచెల్లి ఎలా ఉంటుంది చిన్నాన్నగారూ?"

భాస్కరం ఎందుచేతో ఈప్రశ్నకు చప్పన ఉద్విగ్నుడయ్యాడు. కాని మెల్లగా దానిని గ్రహించుకోగలిగాడు.

శారద ఇంతవరకూ పరిస్థితిని కొంచెం కూడా గ్రహించలేదు. కాని ఈ కలవిలపాటులో ఆమె కూడా ఈ సంభాషణ వెనుక ఏదో అప్రియవిషయం దాగిఉందనీ అందుచేత ఇంతటితో తాను నోరుమూసుకోవటం ఉత్తమమనీ గ్రహించింది. గ్రహించటమే కాదు ఆచరణలో పెట్టింది కూడా. మరికాస్త సేపటిలోనే ఏదో పని కల్పించుకొని అక్కడనుండి కొద్దినిముషాలు ఆట్లాగే గడిచాయి—

తరువాత భాస్కరం మెల్లిదిగా అడిగాడు. అతను వదినగారి వంక తిరుగుతూ అన్నాడు.

"నువ్వు ఎప్పుడైనా చలపతి ఉంటున్న ఇంటికి వెళ్లావా వదినా?"

ఇది ఎంత అసంబద్ధమైన ప్రశ్నో బహుశా భాస్కరం అప్పుడు గుర్తించగలిగే స్థితిలో ఉండి ఉండడు. లేకపోతే చెప్పదలచుకొన్న విషయానికి ప్రవేశికగా అంతకన్న ఉత్తమమైన ప్రశ్న తోచలేదో—కాని అది ప్రశ్న కాదు. అయినా లక్ష్మమ్మగారన్నారు.

"లేదు. ఏం?"

"ఊహూం. రాత్రి అన్నయ్య వాడి ఉన్నగిరి గూర్చి చేసిన బందోబస్తు విషయం జ్ఞాపకం వస్తే అడుగుతున్నాను." అతనిమాటల

ధోరణి శాంతంగానే ఉన్నా అంతకన్నా గంభీరంగా కూడా ఉన్నది. అతడడిగాడు.

"పోనీ ఎట్లా ఉంటుందని వాడి నెప్పుడైనా అడిగావా?"

లక్ష్మమ్మగారికి ఏం జవాబు చెప్పాలో తెలియలేదు. నిజానికామె ఈవిషయమై కొడుకును ఒకసారి ప్రశ్నించడం వాడు ఏదో వచ్చువచ్చుగా చెప్పి మొత్తంమీద బాగానే ఉంటుందనే అభిప్రాయం వెలిబుచ్చటం జరిగింది. కాని భాస్కరం ధోరణి ఆమెను మూగదానిని చేసింది. ఆమె కన్నార్పకుండా మరింత శంకగా చూస్తూ "లేదు" అని మాత్రం అన్నారు.

భాస్కరం ఈసారి తలవంచి కొంతసేపు ఆలోచించి అన్నాడు.

"వాడిని ఈ ఉన్నపాటున ఇట్లా చదివించేకంటే చదువు మానిపించేయటం ఉత్తమం. ఈ దేశంలో నూటికిపదిమందే చదువుకున్న వాళ్లు. తక్కిన తొంభైమందీకూడా బ్రతుకుతూనే వున్నారు. వాడుకూడా బ్రతకలేకపోడు." అంటూ క్షణమాగి "ఆయనమాట ఎట్లా ఉన్నా బహుశః నీకు నామాటమీద పూర్తిగా నమ్మకంపోయి వుంటదనుకుంటున్నాను. అందుచేతే నీకు చెపుతున్నాను. నా మాటమీద ఏమాత్రం విశ్వాసం ఉన్నా ఈ ఉన్న పరిస్థితులలో చదువుమాన్పి ఇంట్లో ఉండటానికైనా ప్రయత్నించు. లేదా కనీసం ఆ స్కూలులోంచైనా వాణ్ణి తప్పించు"

భాస్కరం ఆగిపోయాడు. లక్ష్మమ్మగారు తను ఏం వింటున్నదీ తెలుసుకోలేక తెల్లబోయి చూస్తున్నారు. ఆమె గుండెలుమాత్రం దడదడ కొట్టుకో సాగాయి. భాస్కరం మళ్లా ఆరంభించాడు.

"మనుష్యులు—అందులో చిన్న పిల్లలు ఎప్పుడు ఏ అఘాయిత్యం చేస్తారో తెలుసుకోవటం కష్టం. ఇప్పటికి మా ముగ్గురు అన్నదమ్ముల బిడ్డలలోనూ వాడు ఒక్కడేమగపిల్లడు..."

భాస్కరం నవ్వు నోరుజారాక ఆగిపోయాడు. కాని సాహెత ఉండనే ఉన్నది. అందుచేత కొంతసేపు పోయాక ఇంకొక పద్ధతిని ఆరంభించాడు.

"వాని జీవితం ఎట్లా ఉంటుందో తెలుసా వదినా—జైలులో ఉండేవాడి జీవితం వెయ్యిరెట్లు నయం! ఆమేమైనా ఒక—అతనికి పెట్టడానికి ఒకపేరు నాకు దొరకకుండా వుంది. అటువంటి వాడాయన! లేక అతివట్టివాడు కాకపోయినా కొడుకు శ్రేయస్సుకై ఆయనగారు అతని నట్లా తయారుచేసి ఉండాలి!

ఆయనన్నట్లు నిజంగానే వాడు కనీసం సాయంత్రం వేళైనా ఆ దంతెల వాడు వీధిలోకి పోవటానికి వీలులేదు. వాడెట్టి ఆ స్వతంత్రుడో తెలుసా! వాడికి రోజుకి ఐదుగంటలు తిప్పతే ఆరుగంటలు కన్నా నిద్రపోవడానికి హక్కులేదు. వాడు రాత్రి ఎన్నిగంటలకు పడుకోవాలో తెలుసా. పదిగంటలకు. తెల్లవారుజామున ఎన్నిగంటలకు లేవాలో తెలుసా నాలుగు—నాలుగున్నర—మహా ఐతే నాలుగు దాటటానికి వల్లకాదు. జగములా గాఢసుషుప్తిని మునిగేవేళ ఈ పిల్లవాడొక్కడూ లైటుముందేసుకొని భగ భగమండేకళ్ళతో అర్థం తెలియని ఆ యింగ్లీషు పాఠాలు వల్లెవేస్తూ కూర్చోవాలి. నిద్రనాపలేక కునికి పాట్లు పడితే ఆనిద్రపోవడానికి వాడికి మందేమో తెలుసా. పేపరువ్వ దెబ్బలు, అంతేకాదు వాడికి సాయంత్రం ఆటకుపోదామనే దుర్బుద్ధిగాని, లేక తనవాళ్ళను తలచుకొని ఏడ్చే జబ్బుగాని పొడసూపినా—వాటికి కూడా పేపరువ్వేమందు. లెఖ్ఖలు బోధపడకపోయినా ఇంగ్లీషుపాఠం రాకపోయినా అవివచ్చేటట్లు చేయటానికి కూడా పేపరువ్వే ఉపయోగించబడుతుంది"

భాస్కరం ఇక్కడ కొంత ఆగాడు. లక్ష్మమ్మగారట్లా కొయ్యకట్టి కూర్చుని గ్రుడ్లప్పగించి వింటున్నారు. భాస్కరం మరలా ఆరంభించాడు.

"వాడివయసు పదకొండేండ్లు నిండాయో లేదో-వాని నెత్తిన వేసిన భారం మాత్రం సామాన్యంకాదు. వాడిని తీసుకపోయి రెండవఫారంలో జాయిన్ చేశారు. చిలకపలుకులుగా రెండుముక్కలు పరీక్షకు కావలసినవి కంఠస్థం చేయించి మేష్టరు తన బాధ్యత వదుల్చుకున్నాడు. స్కూల్లో చెప్పే పాఠాలు అయోమయంగా ఉంటాయి. చెప్పేవి బోధపరచుకోలేకపోతే విసుక్కొని అక్కడి స్కూల్లో మేష్టర్లూ కొడుతూనే ఉంటారు. మార్కులు తక్కువవస్తే యీయనేమో యిట్లా మాట్లాడితాడు. వాడెంతని పెట్టుకుంటాడూ?" భాస్కరం మరి కొంత విరామంతో "ఇక వాడీ భారాలన్నీ మోసే వయసేనా? ఈ సమస్యలన్నీ వాడెంతట వాడు పరిష్కరించుకుంటాడు? దుర్భరమైన జీవితం గడుపుతూ వాడికి ఏడవటానికైనా హక్కు నీయనక్కరలేదా? దానికి కూడా దెబ్బలే?" అని ప్రశ్నించి ఊరుకున్నాడు.

తరువాత మరికొంతసేపు మౌనంగా గడిచాక భాస్కరం అన్నాడు.

"ఈ వయసులో వాడికి వాడు సంరక్షణ చేసుకోవాలి! వాడికివాడు నీళ్లుపోసుకోవాలి! వాడి బట్టలు వాడు జాగ్రత్త పెట్టుకోవాలి! దుఃఖంవస్తే కష్టంవస్తే వాడినివాడు ఊరడించుకోవాలి! వాడు చేసినది చిన్నతప్పైనా పెద్దతప్పైనా క్షమ అన్నదిలేదు! జాలి అసలేలేదు!" అంటూ కొంత ఆగి "—వాడెలా ఉంటాడో తెలుసా—మొన్న నేను చూసినాను కలకు మాసలేదు. క్షవరం ఎన్నాళ్ళయి చేయించుకున్నాడో తెలియదు! మాసిన గుడ్డలతో, నిరామరకలతో గుండీలులేని లాల్చీతో జారిపోతున్న నిక్కరుతో ముఖాన అసహాయతా, భీతీ, అనాయకతా, తాండవిస్తుండగా ఒక వెర్రివానివలా ఉన్నాడు." అంటూ మళ్లా ఆగిపోయాడు.

లక్ష్మమ్మగారు అట్లానే కదలక మెదలక వింటున్నారు. ఆమె ముఖం క్షణక్షణం పాలిపోతూ ఉండటం భాస్కరం గమనించలేదు. అతడు అన్యాభిముఖుడుగానే మళ్లా కొంతసేపు పోయాక ఆరంభించాడు.

"పిల్లలు చిన్నతనంలో నా అన్నవాళ్ళను విడిచిఉండవలసి వస్తే అదెట్టి దురదృష్టమో—ఆ జీవితమెంత దుఃఖభాజనమో

ఆయనకు తెలియదు వదినా. దానికితోడు వాడికా నరకవాసం కూడా విధిస్తే ఎలా? దుఃఖభారాన్ని వాడు ఓపికగా భరిస్తే బాధ లేదు. కాని వాడి చిన్న హృదయం దానిని భరించలేక ఏ అఘాయిత్యమో చేస్తే!" భాస్కరం ఆగిపోయాడు. తరువాత కొంత సేపటివరకూ అతను మాటాడలేకపోయాడు. చివరకు లేచిపోతూ ముందు అన్నాడు.

"ఇదంతా ఎందుకో తెలుసా? నన్ను సాధించటానికి— నన్ను శిక్షించే ప్రయత్నంలో ఆ నిర్భాగ్యుడికీ నరకవాసం విధించాడు."

భాస్కరం ఇట్లా అంటునే అక్కడనుండి మెల్లిగా వెళ్లిపోయాడు.

లక్ష్మమ్మగారు మాత్రం అప్పటికీ కదలలేదు. చివరివరకూ చేష్టలు దక్కి అలానే కూర్చున్నారు. భాస్కరం గమనించలేదు గాని అతను వెళ్లేసరికే ఆమె గోడకు చేరగిలబడిపోయారు. పిదప అతడూ వెళ్లగానే ఆమె కూర్చున్న చోటనే అలాగా ఒరిగిపోయారు. కొంతసేపు పోయాక అక్కడికి వచ్చిన శారద ఆమె స్థితిని చూచి ఏమమ్మా అంటూ గాభరాపడ్డది. లక్ష్మమ్మగారు సైగలతోనే నివారించి మంచినీళ్లిమ్మన్నారు. తాగుకున్నాక శారద ఏమమ్మా అంటే "పైత్యంగా ఉందనీ కళ్లు తిరిగాయనీ" తేల్చేశారు.

6

నిజానికి లక్ష్మమ్మగారికి దళపతి స్థితినిగూర్చి కొంత తెలుసు కాని వాడి పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉన్నదని తెలి తెలియదు.

దానికి కారణం పిల్లలను ఇవ్వవలసిన శిక్షను గురించి ఆ ఇంట్లో పద్మనాభంగారికి ఉండే విచిత్రాభిప్రాయాలే. లక్ష్మమ్మగారి అభిప్రాయాలు భర్త అభిప్రాయాలకు ప్రతిబింబాలు.

ఆమె మాతృహృదయం ఒంటరిగా ఉన్న తన బిడ్డడి కష్టసుఖాలనుగూర్చి విచారించి తెలుసుకోవటానికి ఎప్పుడూ ఆత్రపడుతూనే ఉండేది.

కాని అందువల్ల పద్మనాభంగారు అన్నట్టు వాడికి ఈయరాని చనువిచ్చి చెరిపినట్టవుతుందేమోనని ఆమె భయం. అందుకు తగ్గట్టుగానే జరిగింది కూడా.

దళపతి శ్రీకాకుళం వెళ్లిన తొలి రోజుల్లో ఆమె అక్కడివాడి పరిస్థితులను గూర్చి తెలుసుకో ప్రయత్నించారు. వాడు వచ్చు వచ్చుగా జవాబు చెపుతూ చివరకొక స్థితికి వచ్చాక ఎక్కిళ్లు ఎక్కిళ్లు ఏడవటం ప్రారంభించాడు. లక్ష్మమ్మగారు ఎట్లాగో వాణ్ణి సముదాయించి ప్రశ్నిస్తే తను అక్కడ ఉండలేననీ ఎప్పుడూ తల్లీ మొదలైన వారు జ్ఞాపకం వస్తుంటారనీ చెప్పాడు.

లక్ష్మమ్మగారు అనేక విధాల బోధపరచి ధైర్యం అవలంబింప వలసిన ఆవశ్యకతను మరీ మరీ ఎత్తి చూపారు. కాని వాడు స్పష్టంగా నోటితో అనకపోయినా అది అసాధ్యమన్నట్టు జవాబిచ్చాడు. చివరకు కసురుకుంటే గాని వాడికి ధైర్యం కలిగించడం సాధ్యమయిందికాదు. అంతటితోనే ఆమె పిల్లలకు చనువివ్వటం మంచిది కాదనే భర్త సిద్ధాంతాన్ని పూర్తిగా అంగీకరించి ఊరుకున్నారు.

నాటినుంచీ ఆమె దళపతిని వాడి స్థితిగతులను గూర్చి ఎన్నడూ అడగలేదు. ఎప్పుడైనా వాడు స్పష్టాస్పష్టంగా సూచిస్తూ వచ్చినా "అవును గదుపుకోవాలి! లేకపోతే చదువు ఎలా వస్తుందీ" అనేవారు. దళపతి ఏమనుకునేవాడో మరి మాటాడేవాడు కాదు.

కాని ఈనాడు భాస్కరం వాడి నిజపరిస్థితిని వివరించేసరికి నోరు రాని తన బిడ్డడు ఎంత బడబాగ్నిని తన గర్భంలో దాచుకొని ఆనాడు అట్లా మాట్లాడాడో, ఈ సంవత్సరం తన దుఃఖభారాన్నంతా ఒంటరిగా తానే ఎట్లా మోస్తూ వచ్చాడో ఆమెకు తెలిసి వచ్చింది. ఆమె గుండె చెరువయ్యింది. కాని ఆలోచించగా భాస్కరం లేచేముందు అన్న మాటలుఆమెను మళ్లా సందేహంలో పడేశాయి.

భర్త ఒకప్పుడు ఏవో మాటలలో చెప్పారు "లోకంలో మనుష్యులు తమ అవసరాలను పట్టి గోరంతలు కొండంతలు చేస్తారు. కొండంతలు గోరంతలూ చేయవచ్చు. అంత మాత్రాన వాటి నిజస్వరూపం అదే అనుకొని భ్రమపడటం తెలివితక్కువ"

ఈ విషయం జ్ఞాపకం రాగా ఆమె ఇదమిత్థమని తేల్చుకొనలేని స్థితిలో అనేక సందేహాలతో అనేక ప్రశ్నలతో బాధపడసాగారు.

7

మధ్యాహ్నం భోజనాలవుతూ ఉంటే తను ఆదివారం ఒంటి గంటకే ప్రయాణం కానున్నట్టు ప్రకటించాడు భాస్కరం. అసలే ఆందోళిత చిత్తులై ఉన్న లక్ష్మమ్మగారు ఈ ప్రకటనతో మరీ తల్లక్రిందులయ్యారు. ఆమె అన్నారు—

"అది కాదయ్యా మరి మీ అన్నయ్యగారు రాకుండానే ఎలా వెళిపోతావ్?" అన్నారు సందేహంగా. భాస్కరం మౌనం వహించాడు. అది ఆసరాగా ఆమె అన్నారు "ఆయన మరీ మరీ చెప్పారు కూడా—ఉండమని చెప్పమని"

కాని భాస్కరం అన్నాడు.

"నేను రెండురోజులకే [illegible] పెట్టాను. వదినా! ఇవాళతో శెలవు సరి!"

దీనిపై లక్ష్మమ్మగారు కాస్త సేపు ఆగి అన్నారు. ఆమె గొంతు చప్పన అనునయం ధ్వనించేదిగా మారిపోయింది.

"చూడు భాస్కరం! నాకు ఆ శెలవులూ విషయాలూ అన్నీ తెలియవ్! అందుచేత నువ్వే ఆలోచించుకో. నీకు ఉండడానికి అసలే వీలులేకపోతే నే చెప్పలేను. కాని ఏమాత్రం వీలున్నా వెళ్ళకు!"

భాస్కరం ఏమీ అపార్థం చేసుకోలేదు. అయినా అతడు అవాళ వెళ్ళవలసిఉంటుందనే చెప్పాడు. దానితో లక్ష్మమ్మ

గారు మరేమీ బలవంతం చేయలేదు. ఆమె కొంతసేపు ఏదో ఆలోచించి

"బస్సు ఎన్ని గంటలకూ?" అన్నారు.

భాస్కరం చెప్పాడు. లక్ష్మమ్మగారు మరి కాస్త సేపు చూచి "నే నిప్పుడే వస్తాను" అంటూ శారదను వడ్డనకు పురమాయించి బయటకు వెళ్ళిపోయారు. భాస్కరానికి ఆమె చర్య ఏమీ బోధపడలేదు. అతడి భోజన మయ్యాక ఆమె తిరిగి వస్తూ "భాస్కరం ఇంకో అరగంట టైముంటుంది కదూ!" అన్నారు. భాస్కరమూ సరిగ్గా అప్పుడే బట్టలు వేసుకొని సిద్ధంగా ఉన్నాడు. అయినా ఆమె ముఖం చూసేసరికీ స్వరం వినేసరికీ ఆ తొందర ఎందుకో బోధపడకపోయినా శ్రీకాకుళాన్నీ రాత్రి రైలునూ జ్ఞాపకం తెచ్చుకొని ఉంటుందనుకున్నాడు. లక్ష్మమ్మగారు తృప్తిగా లోనికి వెళ్ళిపోయారు.

మరొక్క క్షణంలోనే శారద పరుగులు తీస్తూ ఎటో పోయింది. భాస్కరం గదిలో కూర్చుని జానకీ పార్వతులను దగ్గర కూర్చుండబెట్టుకొని వాళ్ల ప్రశ్నల కేవో సమాధానాలిస్తున్నాడు. అట్లానే ఒక్క పావుగంట గడిచాక వీధి వరండాలోంచే శారద ఉచ్చస్వరం వినిపించ సాగింది.

"అమ్మా! — జగన్నాథం ఇంకా రాలేదే. సూరమ్మ దగ్గరేమో వంద రూపాయలున్నాయట. కావలిస్తే ఇస్తానంటోంది..." అంటూ మధ్యలో ఏమయ్యిందో యింకా చెప్పవలసేది పూర్తికాకుండానే గొంతు నొక్కబడిన దానిలా ఆగిపోయింది.

భాస్కరం చాలా వరకూ గ్రహించాడు. కాని అంత డబ్బు నామె ఆ క్షణంలో ఎందుకోసం సంపాదింప ప్రయత్నిస్తున్నారో మాత్రం తెలియలేదు. అతను ఆలోచించి తెలుసుకునే లోగా లక్ష్మమ్మగారే అక్కడికి వచ్చారు.

8

లక్ష్మమ్మగారు ఆ యింటికి కాపురానికి వచ్చి సుమారు పదిహేనేళ్లు అయింది. ఆ సరికి భాస్కరం పదేండ్ల పిల్లవాడు. ఆ వదినా మరదుల మధ్యనుండే స్నేహ వాత్సల్య గౌరవాలు కూడా సామాన్యమైనవి కావు. అయినా నేడు మాత్రం ఏమో ఎంతో మాటాడదామని వచ్చినా ఆ వదినగారు మరిది ముందు పెదవి కదుపలేక పోయారు. సుమారు నాలుగైదు నిముషాలు అట్లాగే మౌనంగా గడిచిపోయాయి. వదినగారు పొదికట్టు గుమ్మానా భాస్కరం మంచంమీదా మూగగా కూర్చున్నారు.

చివరకు లక్ష్మమ్మగారే ప్రారంభించారు.

"నేనొక మాట అడుగుతాను — నువ్వు ఏమీ అనుకోవుగదా భాస్కరం!" అంటూ "నువ్వు యిప్పుడు ఇక్కడకు ఎల వచ్చినట్టూ?" అన్నారు సౌమ్యంగా.

భాస్కరం జవాబివ్వ లేదు. అతని ముఖం చూస్తే ఆ ప్రశ్నను ఎట్లా అర్థం చేసుకోవటమా అని తికమక పడుతున్నట్టుంది. అది గ్రహించి లక్ష్మమ్మగారన్నారు.

"అది కాదు నాయనా నువ్వు అపార్థం చేసుకోకు. నేను అనుకునేది ఏమంటే — నువ్వు మామూలుగా చూడటానికే వస్తే ఇంత తక్కువ వ్యవధిలో రావు. ఒకవేళ మీ అన్నయ్యగారితో ఏమైనా మాట్లాడటానికి వచ్చావేమోనని నా ఉద్దేశం. అందుచేత అట్లా అడిగాను."

ఈ వివరణతో భాస్కరం అర్థం చేసుకున్నట్టు అగపడ్డాడు. కాని అతడనుకున్నది వేరు. అతడు తన ధోరణిలో కొత్త క్రొత్త సందేహాలలో క్షణకాలం మునిగి తేలి చివరి కన్నాడు.

"లేదు. నేను బయలుదేరే టప్పుడు ఏ ఉద్దేశ్యంతో బయలుదేరానో నాకు జ్ఞాపకం లేదు. కాని ఇప్పుడు నే నతనితో ఇంకో మాటాడటానికి ఏమీ లేదు"

పాపం భాస్కరం తూచి తులమెత్తు ఏవంకా మొగ్గకుండా మాట్లాడాడు కాని ఈ మాటలు లక్ష్మమ్మగారికి ఆశాభంగం కలిగించటమే కాక కాస్త భయచకితను కూడా చేశాయి. అందుచేతే ఆమె క్షణకాలం వెనుక ముందు లాడి చివరకీవిధంగా ప్రశ్నించి చూచారు.

"చలపతి నీకెట్లా తారస పడ్డాడూ."

భాస్కరం ఆ సరికైనా గ్రహించలేదు. ఈ ప్రశ్నకు ఒక మామూలు ప్రశ్నకు ఎట్లా జవాబిస్తారో అట్లానే అదీ బహు సంక్షిప్తంగా చెప్పాడు.

"వస్తూ త్రోవలో శ్రీకాకుళంలో దిగాను"

లక్ష్మమ్మగారు ఇంకే మనుకున్నారో ఈ జవాబుతో తమ ఉద్యమం విరమించు కున్నారు. పిదప మళ్లా ఆమె ఆలోచనలో పడవలసి వచ్చింది. ఇంక ఉన్నది ఒక్క అంశమే. కాని ఆ విషయమై ప్రస్తావించటానికి ధైర్యం కూడదీసుకో వలసి వచ్చింది. చివరకు అన్నారు.

"అయితే చిట్టిని ఎప్పుడు చూపిస్తావ్ నాకూ?"

ఆమె ఏమో అనుకున్నారు గాని ఈ ప్రశ్నించే పద్ధతి ఆమె చెవులకు అప్రసుతిగానే వినవచ్చింది. భాస్కరం మౌనం వహించగా ఆమె అన్నారు.

"అది కాదయ్యా! యీ యాడాది సంవత్సరాదికి అక్కడకు వెళ్ళకండి. తిన్నగా ఇక్కడికు వచ్చేసేయండి. ఈసారి నా పురిటికీ మా అక్కయ్య రాగలుగుతుందను కోను. నీకు దయఉండి ఒక నెల్లాళ్లు ఉంచగలుగు నే ఆ బెడదకూడా ఒడ్డెక్కిపోతుంది. లేక వెంటనే వెళ్ళవలసి ఉన్నా బాధ లేదనుకో - నా తిప్పలు నేను పడతాను. ఊరికేనే నే చెప్పాను."

లక్ష్మమ్మగారిట్లా క్రిందపడి మీదపడి ఏదో చెప్పటం పూర్తిచేశారు. కాని భాస్కరం తన మౌనం వీడలేదు. పైగా క్షణక్షణం అతని ముఖం రంగులు మార్చుకొంటోంది. లక్ష్మమ్మగారు కొంతసేపాగి చివరకు విషయానికి వచ్చారు.

"మేం అప్పుడు రావడానికి సర్వ సన్నాహాలూ చేసుకున్నాం. తీరా బయలుదేరే వేళకు అతిహాసీళ్లా ఎవరో వచ్చి పడ్డారు."

పోనీ లేనైనా వద్దామంటే ఎన్నడూ ఒక్కరైనా ప్రయాణాలు చేసిన దాని కానారు. ఆకాడికీ పోనీ మర్నాటికైనా వస్తామన్నాను. కాని ఆయన సంగతి తెలుసుగా అంతా అయిన దానికి వచ్చేదేమిటి? వస్తారు! మన పిల్లను మనం ఇవాళ కాకపోతే ఇంకోనాడు చూస్తాం తొందరేం? అన్నారు." అంటూ లక్ష్మమ్మగారు క్షణకాలం ఆగి "ఏతావాతా మళ్లా కదలడమయ్యిందే కాదు. మూడవ నెలంటే ఐదవనెల విదియంటే అట్లా అయిపోయాయి. ఇప్పుడు ఆరో నెల కావొస్తు! ఇంత వరకూ రావడమయ్యిందే కాదూ..." అంటూ ఇంకా ఆమె ఏదో చెప్పబోతున్నారు. కాని భాస్కరం మధ్యలో అపవారిస్తూ అన్నాడు—

"అదంతా ఎందుకు వదినా! ఇప్పుడు మీరు రాదలచుకోక పోతేమాత్రం కాదనటానికి నాకేం హక్కు ఉంది!" భాస్కర ఇట్లా ప్రశ్నించేసరికి లక్ష్మమ్మగారు ఆగిపోయారు. తరువాత అతను ముఖాన కనిపిస్తున్న వికృతి హాసంకూడా క్రమక్రమంగా క్షీణిస్తుండగా చెప్పసాగాడు.

"ఎట్లాగైనా నేను అన్నదమ్ముడి వాడినికదా వదినా! నాకు మీరు చేసినది కూడా తక్కువకాదు... నాన్నగారు చిన్నప్పుడే పోయారు. అమ్మకూడా జ్ఞానం వచ్చాక పోయింది. మీరే పెంచి పెద్దను చేశారు. చదువు చెప్పించారు. పెండ్లికూడా చేశారు. ఇంకా మీనుంచి ఏదో ఆశించడం అన్యాయంకాదా వదినా..." అంటూ ఆవేశ ధోరణి దానంతటదే మారిపోగా "పెండ్లికాక ముందట్లా మీ బిడ్డవంటి వాడినే అయినా పెండ్లయిపోగానే అకస్మాత్తుగా పెరిగి ఒక్కసారి పెద్దవాడినయి పోయాను." అంటూ నిగ్రహంకోసరం వ్యర్థ ప్రయత్నాలు చేస్తూ "ఇప్పుడు పిల్లల తండ్రినికూడా అయినా నాతో మీరు ఘనంగా కక్షకట్టి సాధించవచ్చు" అంటూ కంఠం పూడుకుపోగా ఆగిపోయాడు. అతని కండ్లలో నీళ్లు సుడులు తిరగ నారంభించాయి.

మితభాషీ ధీరస్వభావుడూ అయిన భాస్కరంకు కన్నీటితో కార్యాలు సాధించటం అలవాటు లేదు. ఆ విషయం లక్ష్మమ్మగారికి బాగా తెలుసు. అట్టివాడు ఇట్లా కరిగి కన్నీరౌతూ ఉంటే ఆమె విస్మయ చిత్త కాసాగారు. భాస్కరం మరల ఆరంభించాడు.

"ఒకనాడు కాదు రెండునాళ్లు కాదు. నిండు రెండేండ్లు గడిచిపోయాయి. ఈలోగా ఒకసారికూడా నేను రాలేదు. మీరు గట్టిగా రమ్మనలేదు. రెండేండ్లు మీ రెప్పుడైనా నన్ను చూడకుండా ఉండగలిగారా వదినా! చివరకు ఈనాడు నా అంతట నేను వచ్చాకైనా ఏమిటీ ఇట్లా చేశావని మందలించలేదు! చివరకు నువ్వుకూడా—మా అమ్మ తరువాత అమ్మకన్నా ఎక్కువగా చూసుకున్న దానివి నువ్వుకూడా అడగలేదు. చిన్న పిల్లకాబట్టి—దానికి నేను చేసిన ఘోరపాప మేమిటో ఇంకా తెలియదు కాబట్టి అది అడిగింది"

భాస్కరం ఆగాడు. అయినా లక్ష్మమ్మగారు మాటాడలేదు. ఆమె కాస్థితిలో భాస్కరం అసత్యారోపణలను ఖండించటానికి ధైర్యం చాలింది కాదు. భాస్కరం క్షణకాలం తరువాత మళ్ళా ఆరంభించాడు. అత దాసరికి దుఃఖప్రవంతి తొలి పెల్లుబలు క్షీణించగా కొంత స్తిమితమైన ధోరణిలో చెప్ప సాగాడు.

"నాకు ఒక్క సందేహం ఉంది. నిజానికి నేను చేసినది పొరపాటు అవునో కాదో కాలమే ఋజువుచేయాలి. ఎందుచేతంటే అతను తనంత తాను పరీక్షించటానికి ప్రయత్నించటం లేదు కాబట్టి! కాదన్నా ఒకవేళ పొరపాటే అయితేమాత్రం—అది ఇంక మరి దిద్దుకోరానిదే కదా వదినా? కాగా ఆయన అభిప్రాయాన్ని ఒక్క ఈ పెండ్లివిషయంలో కాక ఇంకే విషయంలోనైనా ఎన్నడైనా ఎప్పుడైనా వ్యతిరేకించడం జరిగిందా? అదైనా అతను మనస్ఫూర్తిగానో, కాకనో చివరకు దిగిరావటం వల్లనే జరిగింది కాని అతను కాదూ కూడదూ అని పట్టుబడితే ఈ పెండ్లి చేసుకునేవాణ్ణా వదినా? అట్టి దానిని అతను క్షమించనక పోవటంలో ఉక్రోశ మేమిటీ? నేనూ మూర్ఖుణ్ణే అయితే.....ఆజన్మాంతం ఉండవలసిన మా బంధం తెగిపోవలసిందేనా?" అంటూ క్షణమాగి మళ్లా గిర్రున తిరిగే కన్నీటితో చెప్పసాగాడు.

"ఒక చిన్న దోషంకోసరం అతను తన రక్తంలో రక్తం తన జీవంతో జీవం—సమస్తం పంచుకుపుట్టిన నన్ను ఎప్పటికీ కూడా దూరం చేయడానికి వెనుకాడటం లేదు. లేక ఇది శిక్షించటమే అయినా ఇంత అన్యాయమైన శిక్ష తగదు. ఇది ఎంత ఘోరమైన శిక్షో తెలుసా వదినా?" భాస్కరం తిరిగి తాను సంబాళించుకోవటానికి క్షణకాలం ఆగాడు. కాని ఆ కాలం అతను మరీ దుర్బలుడవడానికే ఉపయోగపడింది. అతను స్పష్టాస్పష్టపు మాటలతో చెప్పసాగాడు.

"ఆనాడు బారసాలకు వాళ్ల అక్కలూ చెల్లెళ్ళూ బావలూ అన్నలూ తండ్రులూ తల్లులూ అంటూ పదిమందీ చేరితే వాళ్ళందరి నడుమా నేను ఒక్కడిని! వాళ్లు పదే పదే ప్రశ్నించేవారు. నేను ఏమని చెప్పగా? నేను నిజంగా చెపుతున్నాను. మీరు ఏమైనా చేయవచ్చేమో గాని అంతమంది ఉన్నా నన్ను చిన్నబుచ్చటానికి సాహసిస్తారనుకోలేదు. కనీసం నువ్వైనా నాకు తల్లీ తండ్రీ లేరన్న సంగతి అన్నయ్యకు జ్ఞాపకం చేస్తావనుకున్నాను." అంటూ గొంతు పెగలక కొంతసేపు ఆగి అది మరల స్వాధీనం కాగా మళ్ళా ఆరంభించాడు "ఆనాడు క్షణక్షణం మీ కోసరం ఎదురుచూశాను. మెట్లమీద కూర్చుని ఉన్నాకే కాని లేచేవరకూ ఉండీ ఉండీ ద్వారంవంక చూస్తునే ఉన్నాను. చివరికా వేళ దీపాలవేళ వరకూ కూడా నా ఆశ లుడిగిపోలేదు. వచ్చే త్రోవలో బస్సు పాడయ్యిందనో రైలు ఆలస్యమయ్యిందనో చెపుతారనుకున్నాను. కాని...కాని.....అట్టి దేమీ జరగలేదు."

భాస్కరం ఈసారి వచ్చిన దుఃఖపు వెల్లువను నిగ్రహించుకోవడానికి చాలా శ్రమపడవలసి వచ్చింది. అతని గుండెలూ, కంఠం, పెదవులూ, ముఖంలోని ప్రతి కండరం ఎంతో కష్టపడి

చివరకు సాధ్యంకాక పట్టు విడిచేశాయి. వెంటనే భాస్కరం ముఖం దాచేసుకున్నాడు. అతడు మళ్ళా తేరుకునేసరికి ఒక పావుగంట పైగా గడిచింది. ఇంతసేపూ ఆ గదిలో గాఢనిశ్శబ్దం వెలసింది.

భాస్కరం తలయెత్తి చూసేసరికి ఎప్పుడు వచ్చిందో శారద కూడా అక్కడనే ఉన్నది. ఆమె తల్లి వెనుక నిలుచుని చకిత నేత్రాలతో పినతండ్రివంక చూస్తున్నది. పిల్లలిద్దరూ బిక్కపోయి క్షణకాలం భాస్కరం వంకా క్షణకాలం తల్లివంకా చూస్తూవున్నారు. లక్ష్మమ్మగారి కళ్లు ఎఱ్ఱగా ఉన్నాయి. పరాయత్తచిత్తాన్ని ప్రతిఫలించే ఆమె ముఖంలో రోషంకోపం ఆవేదనా చిహ్నాలుగూడా సంకీర్ణంగా ప్రతిఫలిస్తున్నాయి.

భాస్కరం ఆ తరువాత మరికొంతసేపు కూడా మౌనంగానే మిగిలిపోయాడు. పిదప అన్నాడు. అతడి గొంతు ఆ వాతావరణంలో దట్టమైన వర్షానంతరం కాసే చక్కటి ఎండ కలిగించే అనుభూతిని కలిగిస్తోంది.

"నేను దీనినేమీ మనసులో పెట్టుకోలేదు వదినా! ఆయన ఈనాటికి కాకపోతే యింకొక నాటికైనా తన పట్ల పొరపాటును గుర్తిస్తాడనే ఆశిస్తూ వచ్చాను. కాని ఆయన ఇట్లా ప్రతివిషయంలోనూ మమ్మల్ని ఎడపెడుతూనే వస్తుంటే చివరకు అధైర్యపడవలసి వస్తోంది. దలపతిని నాతో మాటమాత్రమైనా అనకుండా ఇంకొక చోట పెట్టేసరికి పరిస్థితి నీ విధంగా అర్థంచేసుకోవలసి వచ్చింది. నాకు పెండ్లి కాకముందల్లా ఏమనేవాడూ, ఆ భాస్కరాన్ని కాదా వదినా?" భాస్కరం ప్రశ్నించి జవాబుకోసరంలా క్షణకాలం ఆగాడు. పిదప తానే జవాబును సూచిస్తూ అన్నాడు. "పోతే 'అమోఘ'గదూ వారింట్లి! కాని ఆమె తను అనుకున్న మనిషి అవునో కాదో తెలుసుకోవడానికి ఒక్కసారైనా ప్రయత్నించారా వదినా?" అంటూ కాస్త కాస్త వ్యవధతో "అన్ని విషయాలూ అందరకూ తెలియవు వదినా—కాని దురదృష్టవశాత్తు చాలామంది ఈ విషయాన్ని అంగీకరించరు. అందువల్లే తాము మోసపోయి నష్టపడటమే కాక ఇతరులను కూడా అందుకు గురిచేస్తూ ఉంటారు" అంటూ ఆగిపోయాడు.

కాని లక్ష్మమ్మగారు అప్పటికీ ఏమీ మాటాడలేదు.

మళ్లా కొంతసేపు పోయాక భాస్కరమన్నాడు. అతని గొంతు ఆ నిశ్శబ్ద వాతావరణంలో బహు మందరంగా కించిద్వేదనాస్ఫోరకంగా దీనంగా వినపడుతోంది.

"నేను ఎవరికైనా ఏమని సంజాయిషీ చెప్తానువదినా! 'నేను అయోగ్యుడను—అందుచే నా వారు నన్ను ఎడపెట్టారు' అని చెప్పుదునా లేక, 'నా వారు ప్రేమాభిమానాలు లేనివారు అందుచేత నన్ను ఎడపెట్టారు' అని చెబుదునా? ఏమని చెపితే బాగుంటుంది చెప్పూ?"

భాస్కరం ఆగిపోయాడు. గదిలో ఎప్పటి నిశ్శబ్దమే తాండవించ సాగింది.

కొంతసేపు పోయాక భాస్కరం చేతి గడియారం చూసుకొని ఇంకా కాస్తవ్యవధి ఉండగా ఓ దీర్ఘ నిశ్వాసం విడిచి అన్నాడు. అతడి దృష్టిశూన్యంలో ఏమో చూస్తోంది.

"మా తల్లి కన్న ముగ్గురిలో ఒకడు చాలాకాలం క్రితమే కుటుంబానికి దూరమయ్యాడు. అతడు ఉన్నాడనిపించే అవసరాలకు కాకుండా ఏ రెండుమూడేళ్ళకో ముఖం చూపి పోతూ ఉంటాడు. ఇంకనే నున్నాను. నా నుదుటను కూడా అదే వ్రాసి ఉందేమో!"

గడ్డంక్రిందచేయి చేర్చి అట్లా శూన్యంలోకి చూస్తూ భాస్కరం ఉండుండీ ఉడిగి చెప్తున్న మాటలన్నింటినీ వింటున్న లక్ష్మమ్మగారు ఒక్క ప్రశ్నకు గాని ఒక్క సందేహంకు గాని జవాబివ్వలేదు. ఆమె వింటున్నారా లేదా అన్నట్టు నిశ్చలలై కూర్చుని ఉన్నారు. కాని భాస్కరం చివరి మాటలకుమాత్రం ఆమె జవాబిచ్చారు. అయితే అది వెంటనే కాదు. భాస్కరం మాటాడి విడిచిన కొంతసేపు తరవాత ఆమె అన్నారు. ఒక్క కదలికతో కూర్చున్న పద్ధతి మార్చుకుంటూ ఆమె భాస్కరం వంక ఒకసారి చూసి పిదప క్రిందపడి ఉన్న ఏ చీపురుపుల్లనో విరుస్తూ అన్నారు.

"అది ఒక్కొక్కరి జాతక లక్షణం నాయనా! ఎంతచేసీ ఏమి చేసీ కూడా మాట దక్కించుకో లేకపోవటం వాళ్ల నైజం! ఏం చెప్తాం?"

లక్ష్మమ్మగారి మాటలని పిదప ఒక దీర్ఘోపన్యాసానికి ఉద్యుక్తులు కాసాగారు. అంతవరకూ లక్ష్మమ్మగారి మౌనాన్ని ఎట్లానో అర్థంచేసుకుంటున్న భాస్కరం ఆమె పర్యవసానాభిప్రాయం వింటూనే క్షణకాలం నీరవుడయ్యాడు. పిదపకొంత ఆలోచనానంతరం ఏదో చెప్ప నుద్యమించేసరికి లక్ష్మమ్మగారాపించారు. ఆమె అన్నారు.

"ఆయనకు కొన్ని విషయాలు తెలియవ్! చెపితే వినరు! అసలు ఎదుటివారిని మాటాడ నివ్వరు? ఏం చేస్తాం?"

లక్ష్మమ్మ గారాగారు. ఆ ప్రశ్నధోరణికూడా ఆమె దీర్ఘోపన్యాసాయత్తతనే సూచిస్తోంది. కాని అది సాగలేదు. లక్ష్మమ్మగారుమళ్ళా ప్రారంభించబోయేసరికి పెరటిద్వారంవద్ద నూరమ్మగొంతు వినిపించింది. అందుచేత ఆమె లేచి వెళ్లక తప్పిందికాదు. ఈలోగా భాస్కరం వాచీ ప్రయాణకాలాన్ని సూచించసాగింది. భాస్కరం లేచి వదినగారివద్దకు పోబోతూ ఉంటే ఆడవాళ్లిద్దరూ రహస్యం మాట్లాడుకున్నారు. భాస్కరం వెనక్కు వెళ్లిపోబోయాడు. నూరమ్మ అంటోంది.

"భాస్కరం బాబుకు కూతురా!... చెప్పావు గావు." భాస్కరంబుద్ధిని అణిచిపెట్టి అక్కడే నిలుచుండిపోయాడు ఇంతలో నూరమ్మ మళ్లాఅన్నది.

"అవును. అది బాగోదు కూడాను."

అంతే ఆరెండు వాక్యాలతోనూ లక్ష్మమ్మగారి ధన సంపాదనా యత్నాలను గూర్చికలిగిన భాస్కరం సందేహం పూర్తిగా తీరిపోయింది.

తరువాత లక్ష్మమ్మగారు సూరమ్మదగ్గరనుండి తెలిసి చేసికొని రాగానే భాస్కరం పైమయ్యిందని తెలుసుకున్నారు.

9

మరునాడు ప్రొద్దున ఊరునుండి వచ్చిన పద్మనాభం గారు గొందిల్లవాకిట కాళ్ళూచేతులు కడుక్కుంటూనే "భాస్కరం ఉన్నాడా" అన్నారు. వెనుకటింటి వరండాలో కాఫీపొయ్యి వెలిగిస్తున్న లక్ష్మమ్మగారు అతను గత దినమే వెళ్ళిపోయాడని చెప్పగా—

"నే ఊహిస్తున్నాను" అన్నారు ఎదురుగా ఉన్న శారద వంక చూస్తూ.

"శలవు లేదట" అన్నది శారద.

"అయితే ఆ కాడికి ఎందుకు వచ్చాడూ! మొహం చూపించి పోవడానికా?" అంటూ బట్టలు మార్చటానికి ఇంట్లోకి వెళ్లారు. వెంట శారద కూడా వెళ్లింది. తరువాత ఒక్క ఐదునిముషాల లోనే బట్టలు మార్చుకొని తిరిగివస్తూ—

"జానే మా మరిదీ నువ్వూ తీరికగా కూర్చుని ఏడిచారట ఎందుకూ" అంటూ వచ్చి కాఫీ పొయ్యకు ఎడంగా గోడను చారబడి కూర్చున్నారు.

లక్ష్మమ్మగారు మాటాడలేదు.

పద్మనాభంగారు తమ ప్రశ్నను రెట్టించగా ఉదాసీన స్వరంతో అన్నారు.

"ఆ చెప్పేవాళ్ళే అడగలేకపోయారా?"

పద్మనాభంగారు సమీపాన్నే స్తంభంవద్ద నిలుచునివున్న శారదవంక చూసి నవ్వుతూ "నువ్వు చెప్పరాదూ" అన్నారు భార్య నుద్దేశించి.

కాని లక్ష్మమ్మగారు అనుములనిగాని మినుములనిగాని అనలేదు. తరువాత పద్మనాభంగారు గొంతుమార్చి హాస్యం ధ్వనించే స్వరంతో.

"కాకే ఎందు కేడ్చారూ?" అన్నారు.

ఈసారి లక్ష్మమ్మగారు కొంత తాళి జవాబిచ్చారు.

"ఎందుకేడుస్తారూ? మనసు నొప్పెడితే ఏడ్చారు."

"అదిసరిలే ఎవరి మనసు నొప్పెట్టింది ఎందుకు నొప్పెట్టింది?"

ఈ ప్రశ్నకు చాలాసేపు ఊరుకొని పిదప జవాబిచ్చారు.

"తనకు తల్లీ తండ్రీలేని లోపము ఈనాడగపడిందా కుర్రాడికి."

"అంటే"

"బాలసారె పీటలమీదకు ఒంటరిగా పోవలసిన ఖర్మం పట్టి ఉండదు."

"అటంకాలొస్తే వాళ్లు మాత్రం రెక్కలుగట్టుక ఎగురుతారేమిటి."

"రెక్కలుగట్టుక ఎగరలేపోయినా బిడ్డపుట్టిన ఆరుమాసాల వరకూ పుట్టినబిడ్డను చూడబోవటానికి నిర్లక్ష్యం చేసిఉండరు."

ఇట్లా అంటూనే ఆమె కాఫీగ్లాసు ఎదుటనుంచి అక్కడ నుండి వీధియింటిలోకి వెళ్లిపోయారు.

లక్ష్మమ్మగారు ప్రయత్నపూర్వకంగానే చివరి జవాబును కొంత పదును పెట్టి విడిచారు. అంతవరకూ ప్రతి జవాబుకూ రంగులు మార్చుకుంటూ వచ్చిన పద్మనాభంగారి ముఖం ఆ చివరి జవాబుతో తేపురించి ఊరుకుంది. కాని లక్ష్మమ్మగారిచ్చిన విరామంతో కొంత స్వస్థితికి చేరుకోసాగింది. అంతలో లక్ష్మమ్మగారు తిరిగి వచ్చారు. ఆమెను చూస్తూనే పద్మనాభంగారు అడిగారు.

"అయితే ఏడ్చి ఎవరిని సాధిస్తారూ?"

ఈ సంభాషణ జరిగే అంతసేపట్లోనూ లక్ష్మమ్మగారు భర్త ముఖంవంక చూడలేదు: ఈ ప్రశ్న యిట్లా వేసేసరికి అంతకన్నా ఆ గొంతు వినేసరికి ఆమె ఒకసారి భర్తముఖంలోకి క్రీగంటను చూశారు. అంతే చివరివరకూ మరి మాటాడలేదు. పద్మనాభం గారు ఉత్తేజితస్వరంతో ప్రారంభించారు.

"చేసేవాడుంటే ప్రతివాడూ చివరివరకూ చేయించు కుంటాడు" అంటూ కొంత ఎడమిచ్చి మరికొంత వేడి హెచ్చగా "ఈనాడు తలపువచ్చి ఏడుస్తున్న అమ్మా నాన్నా వీడికి పదేళ్ళప్పుడు ఒకళ్లూ పదిహేనేళ్ళప్పుడు ఒకరూ పోయారు. ఆనాటి నుంచీ—వీడికి ఇప్పుడు పాతికేళ్లు పైబడ్డాయి ఈనాటివరకూ ఎవరు చేశారు. ఆ పెద్దవాడు కొంత సమర్థుడయ్యాడూ అనేసరికి పోయి ఖరగ్‌పూర్‌లో కూర్చున్నాడు. పదేళ్లయి ఉద్యోగం చేస్తున్నాడు ఒక్క దమ్మిడీ పంపాడా? ఇంకా చాలదని ఏడుస్తూ నావద్దనుంటే గుంజుకుపోతాడు.

మరి వీడికి ఇంటర్లూ బియ్యేలూ—ఆ చదువుల కాలంలో వేషాలూ వగైరా, పెండ్లీ ఎలా జరిగాయి? నాన్న మూటకట్టి ఉంచిన డబ్బేనా ఏమీ లేదుకదా? వీడికింత చేసినది చాలక ఇంకా వీడు పిల్లల్ని కంటే పిల్లలకూ—ఆ పిల్లలు మళ్లా పిల్లల్ని కంటే ఆ పిల్లలకూ కూడా నేనే చేయాలా? చేయకపోతే ఏడ్చి సాధిస్తాడూ?"

అంటూ క్షణమాగి ఈసారి కొంత వేడి తగ్గగా—

"నాకెవడు చేశాడు. నాకు మా నాన్న వీడికి నేను చేసిన దాంట్లో నవమాంశమైనా చేయలేదే. ఏదో గాలి కబ్బిన చదువు నాల్గవతరగతి వరకూ చదువుకున్నాను—అలాంటప్పుడు నేనెంత ఏడవాలి, ఎవరిమీదపడి ఏడవాలి?"

అంటూ మరొక విరామంతో ఈసారి పూర్తి చేశారు.

"చేసేవాడుంటే—పెట్టేవాడుంటే అందరూ ఏడుస్తారు! ఏడుపుల కేం భాగ్యం!!"

అంటూ పూర్తి చేశారు.

లక్ష్మమ్మగారు మాటాడలేదు. ఉదయం పది గంటలే అయినా, మబ్బులేని ఎండకాస్తున్నా, పద్మనాభంగారు మాటాడి విడిచిన పిదప ఆ వాతావరణం లక్ష్మమ్మగారి పాలిట ఎట్లా ఉన్న

దంటే, కారు మెయిళ్లు కుంభ వృష్టిగా కురిసి వెలిసిన సాయం సంధ్యలా ఉంది.

రెండు మూడు నాలుగు ఐదు నిముషాలు అట్లానే గడిచాయి. పద్మనాభంగారేమీ మాటాడలేదు.

కాని లక్ష్మమ్మగారు మాత్రం ప్రతిక్షణం ఏ క్షణాన అకస్మాత్తుగా పెళ పెళమంటూ ఉరుములు వినవస్తాయోనని ఎదురు చూస్తూనే ఉన్నారు.

పది నిముషాలు గడిచాయి. అంతటితో పద్మనాభంగారు ఏమనుకున్నారో ఏ విధమైన భరత వాక్యం పలకకుండానే అక్కడనుండి లేచి వెళ్లిపోయారు.

10

అది ఒక లోపమే ఐతే—లక్ష్మమ్మగారిలో మనుష్యులలో సాధారణంగా కనుపించే పాటి తార్కిక శక్తి కూడా లేదు. ఆ లోపాన్ని అంగీకరించవలసిందే. ఆమె సాధారణంగా చేసేపనులు చెప్పే మాటలూ జేనిని పరిశీలించినా ఈ విషయం స్పష్టమౌతూనే ఉంటుంది. శివరాత్రి ముందురోజు ఆనాడు ఏదో మాటలలో తనంత తానే మళ్లా గతాన్ని త్రవ్వటం చూసినా ఆ విషయమే స్ఫురిస్తుంది.

అది—నాడు భాస్కరం ఆమె ముందు హృదయం విప్పి గాయాలను ఒకటొకటే చూపటంవల్ల ఏర్పడ్డ హృదయార్ద్రతతో లేక ఇంకే ఆంతరంగికమైన భావాల పరిణతి ఫలమో తెలియదు. గత రెండేండ్లయి అందాందంగా మూకీభావం వహించిన భాస్కరం విషయాలను పురస్కరించుకొని అతని తరఫున భర్తతో వాదన ఆరంభించింది.

నిజానికి ఆమె పద్మనాభంగారి ధోరణిని, ఆయన మాటల వెనుక అనుక్షణం ప్రతిబింబించే అతని హృదయాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించి అర్థం చేసుకొని ఉంటే ఆ విషయమై ప్రస్తావించటం ఎంత నిష్ప్రయోజనమో తెలుసుకొని ఉండేవారు. కాని అట్లా జరగలేదు.

ఆ నాడు మాఘ మాసపు మేఘాలు ఆకాశాన్ని మూసి పట్టి ఉంచి ఉండి ఉడిగి పరసంలా అడపాతడపా కొద్ది కొద్దిగా వర్షిస్తున్నాయి. మధ్యాహ్నం మూడు గంటల వేళ భార్యా భర్తలిద్దరూ తీరికగా ఒకరు చాప చింకిపైనా వేరొకరు మంచంపైనా ముఖాముఖిగా కూర్చుని విచారణ ఆరంభించారు. పార్వతి లక్ష్మమ్మగారి ప్రక్కన చాపపై మధ్యాహ్నం నిద్ర తీస్తోంది. శారదా జానకులు మరికొందరి పిల్లలతో వెనుకటింటకూర్చుని ఏదో ఆడుకుంటున్నారు.

విచారణ నాంది ప్రస్తవనానంతరం ఇట్లా సాగింది. లక్ష్మమ్మగారు భర్త చేసిన ఆరోపణను ఖండిస్తూ అన్నారు.

"అన్యాయం మాటలాడకండి! అతనిని మీరెప్పుడడిగారూ! అతనితో మాట మాత్రమేనా అనకపోతే అతనికెలా తెలుస్తుంది."

ఈ సారి సుగుణమేమంటే లక్ష్మమ్మగారు వెనుకటిలా పద్మనాభంగారిని బోనులో నిలువబెట్టకుండా బోనులో నిలుచున్న మరిదిని రక్షించుకొనే ప్రయత్నంలో మాటాడుతున్నారు. అందుచేత సంభాషణ సాఫీగా సాగింది. పద్మనాభంగారు శాంతంగానే అడిగారు.

"అంటే నేను వెళ్లి వాడిని నోటితో యాచించాలనా?"

"పోనీ అతడితో మాటా మాటగానేనా అన్నారా?"

"అలా అనకేం అంతకన్నా బాగానే అన్నాను."

"ఎప్పుడూ?"

ఇది మరిది మాటలను తలచుకొని లక్ష్మమ్మగారు అనుమానిస్తూ అడిగారు. పద్మనాభంగారు కూడా విశదంగానే జవాబిచ్చారు.

చలపతి ఐదవ తరగతి పాసైన ఏడాది—అంటే వీడికి పెండ్లయి అప్పుడే అనకాపల్లిలో కాపురం ప్రారంభించిన రోజులలో—వాళ్ల ప్రమోషన్ల లిస్టులు ఇనస్పెక్టరుగారికి పంపకముందే అప్పలస్వామి మేష్టరువచ్చి వాడిని ఫేస్ చేస్తున్నట్టు చెప్పారు. నేను ఆ తరువాత రెండు మూడు రోజులలోనే వీడిపేర ఉత్తరం వ్రాస్తూ అందులో ఇలా చలపతి ఈ యాడాది ఐదవ తరగతి ప్యాసయ్యాడు. అని వ్రాశాను.

పద్మనాభంగారు ఆగారు. లక్ష్మమ్మగారు కొంత ఆలోచించి ఒక పాయింటు పట్టుకొని అడిగారు.

"అంతేనా?"

"కాకపోతే!" పద్మనాభంగారు అవ్యవధానంగా అంటున్నారు. "మరేమని వ్రాయమన్నావ్? అయ్యా నా కొడుకు ఇంక పట్నంలో చదువవలసి ఉన్నది! దయచేసి వాడిని నీ యింట పెట్టుకొని నన్ను కటాక్షించు అని వ్రాయాలా?"

ఇది ఎట్టి కుతర్కమో తర్క శాస్త్రంతో పరిచయం ఉన్నవాడు కాదు కదా దాని ముక్కు మొహం తెలియనివారు కూడా చెప్పవచ్చు. కాని ఇద్దరు అసమానుల మధ్య సాగే వాదం సాధారణంగా యిట్లానే ముగుస్తూంటుంది. దానితో బలహీనుల యుక్తులన్నీ ఎంత బలమైనవైనా గాలికీధూళికీ పోవటం వారు నిరుత్తరులై ఊరుకోవటం సర్వ సాధారణం.

లక్ష్మమ్మగారు కూడా ఇట్టి స్థితిలోనే నిరుత్తరులై ఊరుకున్నారు. కాని పద్మనాభంగారు కూడా మాటాడక పోయేసరికి అది ఒక ప్రశ్న కాకపోయినా వేసి చూశారు:

"అయితే దానికతనేం జవాబిచ్చారూ?"

"—అసలు జవాబే లేదు"

దానితో ఆమె మరి మాటాడలేదు. కొంతసేపు పోయాక పద్మనాభంగారే అన్నారు.

"కొందర్ని యాచించావనే కట్టు. అంత ముభావంగా ఉండటానికి ప్రయత్నించే వాడితో ప్రయోజన మేముంటుంది? ఉన్నా అదే మాత్రం సవ్యమైనది?"

అతనాగారు.

లక్ష్మమ్మగారికి ప్రత్యర్థి వాదంలో కొంత కూడా నమ్మకం లేదు. అయినా సర్వం అంగీకరిస్తున్నట్టు వింటూ ఊరుకున్నారు. తరువాత ఆమె ధోరణిలో ఆమె ఆలోచిస్తుండగా పద్మనాభం గారు కూడా అట్లానే తమ ధోరణిలో తాము ఆలోచిస్తూ చివరకొక దీర్ఘ నిశ్వాసం విడిచి అన్నారు.

"నీకు నువ్వూ నీ కుటుంబం తప్ప లోకం తెలియదు. మనుష్యులంతా నీ వంటి వారూ కాదు—లోకమంతటా ఇక్కడి నీ జీవితం లాగా ఉండదు.

పట్టణాలకూ పల్లెలకూ సహస్రాంతరం భేదం ఉంది. పల్లెటూరి వారివి కుటుంబాలు వేరైనా జాతులూ చివరకు మతాలూ వేరైనా వారిలో వారికి ఆత్మీయత ఉంటుంది. శుభాశుభాలకు ఒకరికొకరు అడ్డుపడతారు. వారిది పొయ్యిలు వేరైన ఒక పెద్ద సమిష్టి కుటుంబం. కాని పట్టణ వాసులు అలాకాదు. ఒంటరి జీవులు. పొరుగువాడింట దొంగలు పడ్డా చూస్తూ ఊరుకునే బాపతు. ఎవరికి వారే చిన్నినా పొట్టకు శ్రీరామ రక్ష అనుకునే స్వభావాలు వారివి. సమస్తం రూపాయలణా పైసలలో కొలుచుకోవటానికి అలవాటు పడ్డవాళ్ల స్వభావాలు చివరికట్లా తయారౌతాయి. వాళ్లే కాదు పదివాళ్లు నువ్వు అక్కడ ఉంటే నువ్వూ అట్లానే తయారౌతావు. అది వాళ్ల దోషం కాదు. వాళ్ల పరిస్థితుల దోషమనాలి" అంటూ కొంత ఆగి మళ్లా—

"ఇంత ఎందుకు భాస్కరాన్నే తీసుకో! వాడెన్నడైనా ఇట్లా మారుతాడని కలలోనైనా అనుకున్నామా! వాడూ ఆదిలో రెండేళ్లు మనను చూడకుండా ఉండగలిగే మనిషేనా? పట్టణ జీవితం వాడిని ఎలా మార్చేసిందో చూడు. పరీక్షలు పాసై తన ఇష్టం వచ్చిన ఉద్యోగం, తను ప్రేమించిన అమ్మాయి, తన భవిష్యత్తూ అంటూ స్వార్థమే చూసుకున్నాడుగాని వాడిని అంత వాడిని చేసిన నా ఇష్టా యిష్టాలేమో, వాడి మీద నేను పెట్టుకొన్న ఆశలేమో కనీసం ఊహించడానికైనా ఒక్కసారైనా ప్రయత్నం చేశాడా! నీతో నాకు ఇన్ని కబుర్లు చెబుతున్నాను. నేను కూడా వాడిలా నా స్వార్థమే చూసుకుంటే వాడెక్కడ ఉండేవాడు. ఏమై ఉండేవాడు!"

అని ప్రశ్నించి ఆగిపోయారు. లక్ష్మమ్మగారికి తమ స్వల్ప లోకజ్ఞానంతో పద్మనాభంగారు నిర్వచించిన సత్యాలను అర్థం చేసుకోవటమే శక్తికి మించిన పని. అట్టిది ఆమె అందలి నిజానిజాలను తర్కించుకోలేదంటే అందులో ఆశ్చర్యం లేదు. పోతే భాస్కరాన్ని గూర్చి ఆయన చిత్రణం మాత్రం బాగానే అర్థమయ్యింది. అంతతో ఆమె ఒక విచిత్రమైన అనుభూతిలో పడ్డారు. ఒక మనిషి తాను తెల్లగా చూస్తున్న లోకాన్ని చూస్తుండగానే పచ్చగానో ఎఱ్ఱగానో చూడవలసి వస్తే ఆ మనిషి ఎట్టి విచిత్రానుభూతిని పొందుతాడో ఆమె కూడా అట్టి చిత్రానుభూతినే పొందసాగారు.

కొంతసేపటి తరువాత పద్మనాభంగారు మరల ప్రారంభించారు. ఆయన మాట్లాడే ధోరణి అటు 'స్వగతమూ' కాక ఇటూ 'ప్రకాశమూ' కాక మధ్యస్థితిలో ఉన్నట్టుంది. అన్నారు.

"అసలిందరి మూలమంతా వీళ్లు చదువుకునే చదువులోనే ఉందనుకుంటాను. చదువుకున్న వాళ్లకు ఎలాగైనా లోకజ్ఞానం ఎక్కువ లభిస్తుంది. జ్ఞానం కలవాడెపుడూ దాని ప్రయోజనాన్ని అజ్ఞానిని మోసగించటంలోనే పొందుతుంటాడు. లోకంలో జరుగుతున్నదదే. ఈ పట్టణవాసులందరూ బ్రతుకుతున్నది పల్లెలను దోచుకునే! కష్టపడేదీ, గొడ్డుల్లా చాకిరీ చేసేదీ పల్లెవాసులు. దాని ఫలితాల్ని అనుభవించేది పట్టణవాసులు. మళ్ళా వీళ్లను చూస్తే తెగనీలుగుతారు. వాళ్లకు తెలియదు—ఆ మేడలూ ఆ కార్లూ ఆ వేషాలూ ఆ సినీమాలూ ఎక్కడినుండి వచ్చాయో వాళ్లు కనీసం తెలుసుకోవడానికైనా ప్రయత్నించరు!......"

పద్మనాభంగారు ఎందుచేత ఆగిపోయారో ఆగిపోయారు. బహుశః తన శ్రోతకు ఈ ఉపన్యాసమంతా అయోమయమనే విషయం అప్పటికి గ్రహించారేమో లేక తన అన్యాపదేశాన్ని ఆమె గ్రహించిపోతుందని సందేహమే పడ్డారో...

ఏమైనా ఆయన తన ఉపన్యాసాన్ని అంతటితో ఆపేశారు. అంతే కాదు. మరి కొంతసేపటికి ఒక చోటినుంచి అగ్గిపెట్టె ఇంకొక చోటినుండీ చుట్టా తీసి ఆ రెంటిటి ఉపయోగాన్ని సమష్టిగా పొందుతూ అవతలకు కూడా వెళ్లిపోయారు.

లక్ష్మమ్మగారు మాత్రం అక్కడే కూర్చున్నారు. ఆమెగారు తన ప్రయత్నాలు [illegible] గాలికి ధూళికీ ఎగిరిపోగా ఒక చిత్రమైన సందిగ్ధావస్థలో పడ్డారు.

వస్తుతః లక్ష్మమ్మగారు పద్మనాభంగారన్నట్టు నిజంగానే తన ఇల్లూ లోకమూ తప్ప లోకం ఎరగని మనిషి. అందుచేతే ఆమె ఎవరైనా వచ్చి ఒక ఆకారాన్ని చూసి 'ఏమమ్మా ఇది పంది కదూ?' అంటే 'ఔనూ' అంటుంది. తరువాత ఇంకొకరు వచ్చి "ఇది పంది కాదటమ్మా!" అంటే 'ఔను సుమీ' అంటుంది. కాని ఆ తరువాత అంతరంగంలో మాత్రం సందేహంలో పడేవారు.

ఈ కారణం చేతే ఆమె ఇప్పుడు తను విన్న రెండవ వాదాన్ని మొదటివాదంతో సరిపోల్చుకుంటూ అది వంకో పంకో తేల్చుకోలేక ఇరుకున పడి కొట్టుకోసాగారు.

11

తర్కమనేది ఎట్టిదంటే అది ఒక అద్భుతమైన విశేషం. అది తనను దూరంనుండి చూచేవారిని చకితులను చేస్తుంది. తన్ను దరిసిన అసమర్థులను ఎటు జూచినా తానై ఉక్కిరి బిక్కిరి చేసి ఒడ్డున విసరి నవ్వుతుంది. సమర్థులై తన్ను తరించగలవారికి రత్నరాసు లందిస్తుంది. దాని అంతులు తెలియ ప్రయత్నించేవారికది అపారమై అమేయమై మిగుల గంభీరమై బహుభాగ్య గర్భితమై సకల సమర్థమై కానవస్తుంది.

తర్కం అటు లక్ష్మీదేవికీ ఇటు జ్యేష్ఠాదేవికీ, అటు హాలాహలానికీ ఇటు అమృతానికీ, ఉత్పత్తిస్థానమైన మహాజలధి వంటిది. అంతే కాదు. దానిని తరచి ప్రయోజనాన్ని సాధించగలిగే సామర్థ్యంకూడా అటు దేవగణానికి చెందినవారికో ఇటు రాక్షసగణానికి చెందినవారికో మాత్రమే ఉంటుంది. మానవగణానికి చెందిన



ఉగాది కోరికలు

★ జీవితశకటం హాయిగా సాగిపోవాలి

—ఇది సామాన్యుని కోరిక

★ నా మోటారు హాయిగా సాగిపోవాలి

—ఇది శ్రీమంతుని కోరిక

ఉగాది కోరికలు యుగాంతాలుగా సాగేవి గనుక
అన్నితరగతులవారు సరియైన సాధనసామగ్రి సమకూర్చుకోవటం అవసరం

హాయిగా సాగిపోయే
మారిస్ మైనర్ మోటారు పైన
కుటుంబముతో సహా నేడే సరదాగా ప్రయాణం చేయండి



ఇండియాలో అమర్చువారు

అడిసన్ అండ్ కంపెనీ లిమిటెడ్,

మౌంట్ రోడ్ మదరాసు - 2

ADZ 31



ది ఏషియన్ ఎషూ్యరెన్సు కంపెనీ లిమిటెడ్,

స్థాపితము : 1910

మొత్తము ఆస్తులు ... రు. 3,30,000,00
చెల్లించిన క్లెయిముల మొత్తం రు. 1,80,000,00



హిందూ దేశమందలి మిక్కిలి పెద్ద
జీవిత భీమా సంస్థలలో నొకటి.



సమర్థులైన పనివారలకు ప్రోత్సాహ
కరమైన మంచి సదుపాయములు.

హెడ్డాఫీసు :
ఏషియాన్ బిల్డింగ్సు
బల్లార్డు ఎస్టేటు
బొంబాయి.



ఆంధ్రా బ్రాంచి :
పోస్టు బాక్సు నెం 34 గు;
బకింగ్ హామ్ పేట పోష్టు
విజయవాడ.

మెరిల్ బుష్

చాలా మంచి రేడియో!
బ్రిటన్సు బెస్టు రేడియో!
(కరెంటువి; బ్యాటరీ రేడియోలు).

మీరు రేడియో కొనేముందర ఈ పై రేడియోలను తప్పక చూడండి! విశేషం లాభించ గలదు !!


ఫ్రీ కేటలాగులకు, వివరములకు వ్రాయండి.

డిస్ట్రిబ్యూటర్లు :

నారాయణ్ రేడియో స్టోర్సు

గవర్నరుపేట :: విజయవాడ 2.

ఎవరెడి రేడియో బ్యాటరీలు నమ్మకమైనవి
ఎల్లప్పుడును దొరకును.



మైయర్సు పంపులు

జగత్ప్రసిద్ధిగాంచినవి



* బుల్ డోజర్, ఎజెక్టో పంపులు,
* విండ్ మిల్లులు
* స్ప్రే పంపులు కలవు.

వివరములకు నేడే వ్రాయండి:

అన్ని విడిభాగములు సదా సప్లై చేయగలము.

వాటర్ సప్లై స్పెషలిస్ట్సు లిమిటెడ్,

23/24, సెకండ్ లైన్ బీచి, మద్రాసు-1.

"వందన" అభినందనాలు

అవరిండియా ఫిలిమ్సు వారి

నాయిల్లు

డైరెక్షన్... నాగయ్య



సేడే శాంపిల్ చూడండి.

మీ శిరోజములకు గొప్ప వరప్రసాదము

కామినియా ఆయిల్ రిజిష్టర్డు.

కేశపోషణకు కావలసిన ప్రకృతి సిద్ధమైన దినుసులు కలిగిన తలనూనెను శ్రద్ధగా ఎంచుకొనటంలోనే ముఖ్యంగా మీ కేశసౌందర్యమాధారపడి యుంటుంది. సంస్రుకల పుష్టికి సాంపైన **కామినియా ఆయిల్** సాటిలేనిది. సంస్రుకలు రాలిపోవటం, నెరవటం, చిట్లెక్కటం, చుండు మొదలైన తల జబ్బులను, కేశముల సంబంధమైన అన్ని అనారోగ్యములను నివారించును. మెదడును చల్లబరిచి ఆరోగ్యవంతమైన నల్లని కేశముల వృద్ధిపొందించుటకు తోడ్పడును. దీని—మనోహర పరిమళము ఈరోజున కూడా అపూర్వమైనది.



పోస్టేజికి ఒకటిన్నర అణాబిళ్ల పంపి ఒక శాంపిల్ ఉచితముగా వాడిచూడండి.

పరిమళముల రాజు ఆటో దిల్బహార్

(రిజిష్టర్డు)

మహాగాఢంతో ఈ ప్రాచ్యదేశపు అత్తరుయొక్క ముగ్ధ పరిమళం జగత్ప్రసిద్ధము. ఇది ప్రశస్తమైన జాజి, మల్లెపూలసారము. "అత్తరులరాజు"గా ప్రజానీకంలో ప్రసిద్ధమైనది. ప్రతివారికి అందుబాటులో నుండు ధరలకు అనేక సైజులలో దొరకును. అన్నిచోట్లను అమ్మబడుచున్నది.

పోస్టేజికి నాల్గణాల బిళ్లలు పంపి శాంపిలు ఉచితముగ వాడిచూడండి.

కేటి వైట్ రోజ్ ఆయిల్



(రిజిష్టర్డు నం. 777)

ఇది లావణ్యమగు (తాజా) గులాబిపూల అద్భుత పరిమళము కలది. మెదడుకు చలవచేయును. కేశపోషణకు ఆదర్శప్రాయమైన నూనె.

మీరు అంగడికి వెళ్లినప్పుడు కేటి వైట్ రోజ్ హెయిరాయిల్ నెం. 777 ను మాత్రమే కోరండి. ప్రత్యామ్నాయ మేదీ అంగీకరించకండి.

అదే విధముగా పేరొందిన దిగువ నూనెలుగూడ ఒకసారి వాడండి.

కేటి పుష్పసేన తలనూనె నెం 777

కేటి పుష్పమాలతి తలనూనె నెం 777

కేటి ఆటోరోజ్ (రిజిష్టర్డు నం. 777)

మనోహరమైన నవ గులాబిపూల కమ్మటి సువాసనను స్వచ్ఛముగా నిరూపించును. మిక్కిలి నిగ్గుదేర్చినది గనుక విశేషకాలము నిలుచును. అత్తరు ప్రేమించేవారి కతి ప్రియమైన యీ సెంటు ఒక్కమారు వాడితే చాలు. మిమ్ముకు ముగ్ధపరచును.



ఆటో మధుకర్ (రిజిష్టర్డు)

అసదృశమైన యీ క్రొత్త అత్తరును ఒకసారి వాడిచూడండి.

పోస్టేజి మొదలగువాటికి నాలుగణాల బిళ్లలు పంపి ఉచితముగ శాంపిలుకు వ్రాయండి.

Sole Agents:

ANGLO INDIAN DRUG & CHEMICAL CO., BOMBAY, 2.

వారు దానిని తెరవబోవటంవల్ల సాధారణంగా భంగపాటును మాత్రమే పొందుతూ ఉంటారు.

పద్మనాభంగారితో కూడా చివరకు అంతే అయింది. ఈ లోగా అందుకు ప్రధానదోహదకారులైన సంఘటనల ఒక్కటి రెండు చెప్పాలి.

ఆ యేడాది శివరాత్రి మరీ మతిలేకండా మంగళవారం వస్తేది. చలపతి కేలండర్ అనుకూలంగా మారే అవకాశం ఎన్ని విధాల చూచినా కనుపించకపోవటం చేత తన గార్డియన్ మేష్టరు గారి మతిని అనుకూలంగా మార్చటానికే కృషి చేశాడు. ఎట్లా అయ్యాడో కాని కృతకృత్యుడు కూడా అయ్యాడు.

వాడు శనివారం ఉదయం మొట్టమొదటి బస్సులోనే బయలుదేరి చేత ఒక పెద్ద సంచితో యిల్లు చేరుకున్నాడు.

కాని వాడు తీరా ఇంటికి వచ్చేసరికి మొదట తల్లే "ఏంరా అప్పుడే వచ్చేశావ్?" అన్నారు.

వా డప్పుడే అనుకున్నాడు. అనుకున్నంతా అయ్యింది కూడా. అసలా పరిస్థితులన్నీ కూడా అది దురదృష్టమనండి గ్రహచారమనండి ఒక్కలా దాపురించాయి. జరిగిన దిదీ

వాడు ఇంటికి వచ్చినపిదప ఒక్క పది నిముషాలు ఎట్లా ఓపికపట్టాడో ఓపికపట్టి తల్లి ఆరోగ్యంను గురించి చేసిన ప్రశ్నంకలన్నిటికీ తగుటీతిని సమాధానాలిచ్చాడు. పిదప ఆమెచే సరి అనిపించుకోగానే ముగ్గురు చెల్లెండ్రనూ వెంటపెట్టుకొని వట్టింటోకి వచ్చాడు. ముందు జాగ్రతికోసరం వీధి తలుపులు మూయించేశాడు కూడా—

అతగువాత వాడు స్తిమితుడై చెల్లెళ్ళను చుట్టూ కూర్చుండ పెట్టుకొని వారికై తాను తెచ్చిన అమూల్య సంపదను ప్రదర్శించటం ఆరంభించాడు.

గారడివాడు తన సంచిలోంచి వింతలపై వింతలు తీస్తూ ఉంటే ప్రేక్షకులెట్లా విభ్రాంతులై హర్షధ్వానాలు చేస్తారో అల్లానే చెల్లెళ్లు అన్న బయటపెడు తున్న ఒక్కొక్క వస్తువే చూస్తూ" హోయ్‌హోయ్ ! హోయ్ హోయ్!" అంటూ అరవసాగారు.

సరిగా ఇట్టి సమయంలోనే పద్మనాభంగారు వీధిలోనుండి తిరిగివచ్చారు. కొడుకు వీధి తలుపు మూయించేస్తే తండ్రి పెరటి దారిన ప్రవేశించారు.

గదంతా ఒక్కసారి నిశ్శబ్దమయ్యింది. ఆయన అడుగుల చప్పుడు వింటునే చలపతి చెవులు రిక్కించుకొని—పోల్చుకొని "నాన్నగారు! ఇవన్నీ దాచేయ్" అంటూ ఒకభీతి సూచకం, ఒక చిన్న అర్డరూ వదలి ప్రక్కగదిలోకి దాటేశాడు. పాపం శారద—గుట్టుదాచటానికి శాయశక్తులా ప్రయత్నించింది. కాని అనవసరంగా దొరికిపోయింది.

పద్మనాభంగారు మెమ్మదిగా పెరటిద్వారాన ప్రవేశిస్తూ గదిలో పిల్లల్ని చూచి "వీధి తలుపులు మూసుకొని చీకట్లో ఏం చేస్తున్నార్రా" అంటూ దిక్కులు పరికించసాగారు.

అసరికి పిల్లలంతా దొంగ మొహాలేసుకొని నిలుచుండిపోయారు. అప్పుడే సామానంతా సంచీలోకి కుక్కినశారద-ఆయన నిజానికి చూడకపోయినా చూశారనుకొని- స్థబ్దురాలై నిలుచుండిపోయింది.

పద్మనాభంగారికి మొదట బోధపడలేదు. పిదప దిక్కులు పరికించి శారదచేతిలో సంచిని గమనించి సందేహిస్తూ"ఏమిటది!" అన్నారు. శారద మాటాడకుండా సంచీ అందిచ్చింది. తరువాత ఆయన అక్కడేవాల్చి ఉన్న మంచంమీద కూర్చుని ఒకటొకటే చొప్పున అందలి వస్తుజాలం బయటకు తీయసాగారు.

రంగురంగుల గుడ్డ పేలికలూ రెండుమూడు రిబ్బన్లూ, ఒక చిన్న అట్టము, రెండు క్రిమెన్నుపిన్నులు, ఇంకొక డజను సేఫ్టీ పిన్నులూ బయటపడ్డాయి.

"ఇవన్నీ ఎక్కడివర్రా"

అసగం చీకటిలో కూడా పద్మనాభంగారి మొఖంలో ఆశ్చర్యరేఖలు స్పష్టంగా కొనవస్తున్నాయి. కాని ఎవరూ మాటాడలేదు. చివరకు చిన్నపిల్ల పార్వతికూడా పులుకూ పులుకూమని చూస్తూన్నదేగాని దాని ధర్మమా అని పెదవి కదపలేదు. అయినా పద్మనాభంగారికి సంగతి తెలిసిపోయింది. ఆయన సంచీలోనుండి ఈసారి చలపతి నిక్కరు ఒకటి బయటకు లాగుతూ—

"అన్నయ్యవచ్చాడేమిటి?"—అన్నారు శారదవంక తిరిగి. శారద ఊఁకొట్టింది. వెంటనే ఆయన దిక్కులు చూస్తూ,

"ఏడీ" అన్నారు

అచిరకాలంలోనే చలపతి గదిలోనుండి బయటపడ్డాడు. నక్కుతూ నక్కుతూ వచ్చిన చలపతిని చూసేసరికి పద్మనాభం గారికి జాలివెయ్యడానికి బదులు ఎందుచేతో కోపం రాసాగింది. కొడుకుముఖంలోకి చూస్తూ—

"ఎప్పుడొచ్చావోయ్ ! అప్పుడే వచ్చావేం ?"అన్నారు ఆశ్చర్యాన్ని ధ్వనింపజేసే గొంతుకతో—

చలపతి చెప్పాడు. కాని ఆయన పూర్తిగా నైనా వినిపించుకోకుండానే అన్నారు.

"ఓప్ ప్రోగ్రెస్ కార్డు సంతకంకోసరం నువ్వు స్వయంగా వచ్చేయాలా ? ఎవరిచేత పంపినా సరిపోయేది కదూ ? అసలు సంగతి అది నెపంపెట్టుకొని వచ్చేశావు ! అంతేనా?"అన్నారు.

చలపతికి జవాబు చెప్పడానికి ధైర్యం చాలకుండా ఉన్నది. కాని వెంట వెంటనే జవాబులివ్వకపోతే తండ్రికి—ఎలానూ తప్పకపోయినా అవచ్చేకోసం చప్పన వచ్చేస్తుంది. అందుచేత అన్నాడు—

"మంగళవారం శలవు"

"ఎందుకూ"

"శివరాత్రి !"

"అదీ సంగతి !!" అంటూ ఆయనకొడుకును విలిచ్చేస్తూ "ఇదీ అప్రోగ్రస్ కార్డూ"అన్నారు.

చలపతి తత్తరపాటుతో జేబులోంచి తీసి ఇచ్చాడు. తండ్రి ప్రోగ్రెస్ కార్డువంక క్రిందామీదా చూస్తూ.

"ఒక్క లెక్కలూ తెలుగూనా పాసయ్యావ్!" అన్నారు. చలపతి జవాబివ్వలేదు. వాడిముఖం క్షణక్షణంకూ పాలిపోతూ ఉండటం కొస్త ఎడంగా ఉన్న వారదకు కూడా కనిపిస్తూనే ఉంది అంతేకాదు తండ్రి ముఖంలో కోపరేఖలు కూడా అదే నిష్పత్తిని దట్టమౌతున్నాయి.

పద్మనాభంగారు ప్రోగ్రెస్ కార్డువంక చూస్తూచూస్తూ చటన తలయెత్తి అంతకన్నా ఆకస్మికంగా ఉత్తేజితమౌతున్న స్వరంతో అడిగారు.

"ఇలా శెలవులు వచ్చాయనేసరికల్లా ఇంటికి పారిపో రాక పోతే—ఏం—?—అక్కడే ఉండి చేర్పుకోరాదూ?" అన్నారు.

చలపతికి ఆ స్వరం విన్నాక చెవులు గింగుర్లెత్త సాగాయి. అందుచేతే నీరసంగా అట్లానే నిలువుగ్రుడ్లతో చూస్తూ కొంతసేపు పోయాక గుక్కిళ్లు మ్రింగసాగాడు. తరువాత ఆకస్మికంగా అనుకోని ఇంకొక ప్రశ్న వచ్చిపడ్డది.

"ఇవన్నీ కొనడానికి నీకు డబ్బెక్కడిది?"

"చిన్నాన్న ఇచ్చారు"

చలపతి యీ జవాబు భరవాలేదు అనుకుంటూ చెప్పినది కాని తండ్రి ముఖంలో కోపరేఖలే జవాబుకు తగ్గవలసిందిపోయి దట్టం కాసాగాయి. ఆ మార్పు ఆయన గొంతులో కూడా వినిపిస్తుండగా అన్నారు.

"ఏ చిన్నాన్న"

"భాస్కరం చిన్నాన్న"

"ఎంత ఇచ్చాడు"

"ఐదురూపాయలు"

పద్మనాభంగారు ఎందుచేతో ఇక్కడ క్షణకాలం ఆగారు. ఈలోగా కోపం చటన పెరిగిపోగా అన్నారు.

"ఎవరే ఎవరేమిస్తే అది పుచ్చేసుకోవడమేనేమిటి"

చలపతికి అంతకుముందునుంచే గుండె దడదడలు ప్రారంభమయ్యాయి. క్రమక్రమంగా కాళ్లలో శక్తి సన్నగిలుతుండటం పిదప చెవులు గింగుర్లెత్తటం కూడా ఆరంభమయ్యాయి. ఈ చివరి ప్రశ్న వింటూ కన్నీరు కూడా విడువసాగాడు. పద్మనాభంగారి గొంతు ఎక్కడ్నుంచో వస్తున్నదానిలా వినిపిస్తోంది. ఎదురుగా ఆ ముఖంమాత్రం రౌద్రం తాండవిస్తుండగా అతి సమీపాన్నే ఉన్నట్టు స్ఫురింపజేస్తోంది.

"చెప్పు! మాటాడవేం?"

వాడు మాటాడగలిగే స్థితిలో లేడు. అందుచేతే మాటాడటం లేదు. కాని కోపానికి రోచనకూ చుక్కెదురు పద్మనాభం గారు—వాడి దగ్గరనుండి రెండవసారి కూడా జవాబు రాకపోయేసరికి ఉగ్రుడౌతూ లేచివెళ్లి ఆచి ఒక్కటి చంపమీద చరిచారు.

కాళ్లలోపట్టు ఏనాడో తప్పిపోయిన చలపతి గూబలు గుయ్యిమంటుండగా తూలివెళ్లి గోడను చేరబడిపోయాడు.

తరువాత ఆ గొడవలో వాడి జేబులోనుండి సిగరెట్ కేస్ క్రిందపడిపోవటం తండ్రి దానిని తీసి తెరవటం. పిదప ఒకటి రెండు మాటలు ఏవో అనటం లీలగా జ్ఞాపకమున్నాయి. ఆ తరువాత తండ్రి వీపుమీద చరిచిన మొదటి దరువుతో వాడు క్రింద పడిపోయాడు.

అంతే ఆ తరువాత కొంతసేపటివరకూ జరిగిన దేమిటో వాడికి తెలియదు.

మళ్లా వాడికి స్పృహ కలుగ నారంభించేసరికి ముఖమంతా చెమటతో నిండి ఉన్నది. తాను మనిషంతా ఒక ముద్దలా లుమ్మచుట్టుకొని ఒక గోడచేరువను ఉన్నాడు. శరీరమంతా క్రమక్రమంగా మంటలు ఆరంభిస్తున్నాయి. తండ్రి ఏదో మాట్లాడుతున్నట్టుంది. ఆ క్షణకాలానికి వినబడి ఇంకోసారి వినపడకా క్రమక్రమంగా స్పష్టం స్పష్టతరం విస్పష్టంగా వినిపించసాగాయి. ఆయన మాటల్లో వాడికి జ్ఞాపకం ఉన్నవి చాలా కొద్ది. ఒకసారి అన్నారు.

"...నువ్వు ఈ మధ్యాహ్నమే అక్కడకుపో! మళ్లా ఈసారి పెద్దపరీక్షలు ఈలోగా తిరిగి ఇక్కడకు వచ్చావో... పాతేశానన్న మాటే! జాగ్రత్త!..."

ఇంకొకసారి—

...ఈ పరీక్షేగాని పోయిందో ఇంక చదువూ గిదువూ ఏమీ లేవు. గోచీ ఒకటి కట్టించి ఇంట్లోంచి తగిలేస్తాను. అంతే!"

చివరకు తండ్రిమాటలు ఆగిపోయాయి. అసరికి చలపతి చెవులు స్పష్టంగా వినగలుగుతున్నాయి.

ఈసారి కండ్లు విప్పసాగాడు. ఎప్పుడు తెరిచారో వీధి తలుపు తెరచారు. గదల్లా వెలుతురుతో నిండిఉన్నది. తండ్రిపాదాలు గది వంక పోతున్నాయి. ఆచిరకాలంలోనే చెల్లెళ్ల తడబడే పాదాలు గదిలోంచి పెరటిద్వారం వంక దూకుతూ పోవటం కానవచ్చింది.

తరవాత గదిలో ఏవో పెట్టెలు తెరిచిన శబ్దాలూ మరల వానిని మూయటం వినిపించింది. పిదప తండ్రితిరిగి వస్తున్నట్టు పాదాలచప్పుడు వినిపించగానే చటన కళ్లుమూసుకున్నాడు.

చివరకు కొంతసేపటి తరవాత వాడు రెండవసారి కళ్లుతెరిచేసరికి ఎదురుగా తండ్రిపాదాలు కాక ఇంకొకరి పాదాలు కానవస్తున్నాయి. ఆచిన్నపాదాలు మెల్లిమెల్లిగా తనను సమీపిస్తూ వచ్చి ఆగాయి. చలపతి కళ్లు అప్రయత్నంగానే గదల్లా ఒకసారి కలయజూచాయి. ఇంకెక్కడా ఎవరిపాదాలూ కానరాలే. చివరకా కండ్లు తనవుండున్న పాదాలను సమీపించి వానిపై నిలచి పోయాయి. ముట్టెలు పాంజేబులతో అలంకరింపబడ్డ ఆ పద్మినిపాదాలను చూస్తూ ఉంటే అంతవరకూ కంట ఒక్కనీటి చుక్కకూడా లేని చలపతి కండ్లు ఉండి ఉండి చటన అశ్రుపూర్ణములయ్యాయి. చూస్తూండగానే ధూళిగాలి వానతో

ఉప్పెనవచ్చినట్టు చలపతిగుండెలు క్రిందికీ మీదికీ పొంగుతూ క్రుంగుతూఉండగా ముక్కుతోటా కూడా ఉచ్ఛ్వాసనిశ్వాసాలు కానిస్తూ చివరకొకస్థితికి వచ్చాక చప్పన రోదన మారంభించాడు.

లక్ష్మమ్మగారు కూడా ముక్కుగ చీదుస్తూ రెక్కపుచ్చుక వాడిని లేవనెత్తి బొంగురుపోతున్న కంఠంతో "లే! లేచి అవతలకు పోయి ఏడువు" అంటూ వాడిని పెరటి వరండాలోకి తీసుకపోయి విడిచారు.

చలపతి అక్కుర్లు బుక్కుర్లు ఏడుస్తూ వెనుకటింటి సందులోకి వెళ్లాడు.

* * * * *

దుఃఖితుడూ దురదృష్టజీవీ అయిన చలపతి, తండ్రి ఆదేశాన్ననుసరించి ఆ మధ్యాహ్నమే పట్నం ప్రయాణమయ్యాడు. వాడు నిర్మానుష్యములైన పల్లెపట్టుల కాలిబాటవెంబడి ఒంటరిగా పయనిస్తూ తనలో తాను ఎంతగా ఏడ్చాడో వాడికి తెలియాలి. దానిని ఊహించడానికైనా అందరికీ సాధ్యం కాదు. పదకొండవయేటే తల్లిదండ్రులను విడిచి పరాయిచోట అందులో నరక సదృశమైన వాతావరణంలో కాలం గడుపుతూ నెత్తిన తలకు మించిన భారం ఉంచబడి దానిని వహింపలేకపోతే నిర్దాక్షిణ్యంగా శిక్షింపబడుతూ అల్లరీ, ఆటపాటలు చివరకు నిద్ర కూడా కరవు కాగా జీవితాన్ని నిలుపుకుంటూ వచ్చిన నిర్భాగ్యులు చలపతి కాక ఇంకెవరైనా ఉంటేవాళ్లుమాత్రం ఊహించగలరు.

వాడు వాడూ ఇంటికి రావటాన్ని గూర్చి నిండు ఇరవై ఎనిమిది రోజులు కలలు కన్నాడు. వాడు పండుగకు ఇక్కడనుండి తిరిగినప్పుడే లెఖ్ఖలు గణించాడు. ఈ ప్రయాణాన్ని కూడా వాడు వాడే నిర్ణయించుకున్నాడు. అప్పుడు తను విడిచిపెడుతున్న స్వగ్రామం, అడుగడుక్కీ దూరమౌతున్న స్వగ్రామం యిరవై ఎనిమిది రోజులు గడిచేసరికి అట్లానే క్షణక్షణం అడుగడుక్కీ దగ్గరౌతుంది.

ఇరవై ఎనిమిది రోజులంటే నిండు ఆరువందల డెబ్బదిరెండు గంటలు—నలభై వేల మూడువందల యిరవై నిమిషాలు—యిరవై నాలుగు లక్షల పందొమ్మిది వేల రెండువందల సెకనులు.

అయితే అందులో సగం నిద్రలోనే గడిచిపోతాయి. మిగిలిన వానిలో సగం స్కూల్లో గడిచిపోతాయి. మిగతా సగమే తాను గడపాలి. ఏముంది గంట గడిచిందంటె మూడువేల ఆరువందల సెకన్లు ఐపోతాయి. ఇప్పుడే లెఖ్ఖలు చేస్తుంటేనే ఒక రెండు మూడు వందలు గడిచిపోయిఉంటాయి. ఎట్లానో కళ్లు మూసుకోవాలి. అప్పుడు ఈ యిరవై ఎనిమిది రోజులూ గడిచిపోతాయి. ఆవాళ ఉదయం తెల్లవారకముందు మొట్టమొదటి బస్సులో తాను వచ్చేస్తాడు—'

చలపతికి జ్ఞాపకాలతో మరొకతెర దుఃఖం ముంచుక వచ్చింది 'ఆ దురదృష్టపు రోజు ఈ దినమే. ఏ దినంకోసరం—ఏ శుభగడియలకోసం తాను సెకనులు లెక్కపెడుతూ ఇరవై ఎనిమిది దినాలు గడిపాడో ఆ దినమిదే! దుర్దినం ?!'

చలపతి మరి ఒకసారి వెక్కి వెక్కి ఏడ్చాడు.

'ఈ వేళ ఉదయమే తను ఈ మార్గంగుండానే ఉరకలువేసి ఉత్సాహంతో ఇంటికి నడిచాడు! నిర్భాగ్యుడు!! తనకు తెలియదు అక్కడనుండి ఇట్లా ఈవాళే తిరిగిరావలసివస్తుందని!'

చలపతి దుఃఖం మరొక చిన్న అలగా లేవబోయింది. కాని వాడెట్లానో నిగ్రహించుకున్నాడు

'ఈ విశాల విశ్వంలో తనమీద జాలిచూపే వారెవరు! ఒక్క భాస్కరం చిన్నాన్న ఉన్నాడు. కాని లాభం లేదు. అతనికి నాన్నగారంటే భయమే. తనను అందరూ ఏడిపిస్తూనే ఉంటారు. అక్కడ స్నేహితులు పల్లెటూరి గబ్బిలాయనీ నిద్రభంగనీ ఏడిపిస్తూ ఉంటారు! తను ఏమీ చేయకపోయినా వాళ్లేమీ అనకపోయినా కొంతయినా జాలి ఉండదు వాళ్లకు! ఆ మేష్టరు ఎప్పుడు కొడుతూనే ఉంటారు. కళ్ళనిండా నిద్రఅయినా పోనివ్వడు! బడిలోనూ దెబ్బలే! పోనీ తనవాళ్లుగదా అని ఇంటికి పోతే ఇంటిదగ్గర కూడా కొట్టి తరిమేశారు పండుగనైనా చూడలేదు!

వానికి మనఃపథాన అకస్మాత్తుగా తల్లి ఎదురయ్యింది.

ఆమె తను బయలుదేరేటప్పుడు ఏడుస్తూఉంటే తను కూడా కళ్ళనీళ్లు త్రిప్పుకొని "నాయనా! ఏడవకు!! నాన్నగారి కోపం ఎంతోసేపు ఉండదులే! నేను తరువాత ఆయనతో చెపుతాను. నువ్వు బుద్ధిగా ఉండు! ఏం చెయ్యమన్నావు చెప్పు—ఆయన కొట్టారంటే నీ మంచికోసే !!!" ఇట్లా అంటూ చీరచెరగుతో తన కన్నీళ్లు తుడుస్తూ తన తలను దగ్గరకు తీసుకుంది.

చలపతికీసారి వచ్చిన దుఃఖంవెల్లువ తల మునకలయ్యింది. వాడు స్పష్టాస్పష్టపు నాదులతో "అమ్మా!...అమ్మా!!......అమ్మా!!!..." అంటూ పంచి క్రిందకు జారవిడుస్తూ వస్తున్న చోటే కూలబడిపోయాడు.

తరువాత హృదయభారం తీరేవరకూ అక్కడే కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చాడు. తననూ తన నిర్భాగ్య జీవితాన్నీ తల్లినీ తలచుకొని ఎన్నెన్ని విధాల ఏడ్వాలో అన్నివిధాలా ఏడ్చాడు.

కాకైనా కానరాని ఆ నిర్మానుష్యపథాన ఆకైనా అల్లాడని ఆ నిశ్శబ్దగంభీర వాతావరణంలో చలపతి రోదనధ్వనులు అలలుగా మారి విశ్వాంతరాళాలలో కలిసిపోతూ వచ్చాయి.

చాలాసేపయ్యాక ఆ దుఃఖితుడు తనను తానే సంబాళించుకొని లేచి పంచీ తీసుకొని రోడ్ వంక నడిచాడు. చలపతి రోడ్ చేరుకునేసరికి బస్ కదలటానికి సిద్ధంగా ఉన్నది. చలపతి పరుగెత్తివెళ్లి అందుకున్నాడు.

12

చలపతితండ్రిచేత తరుచుదెబ్బలుతినేవాడు కాకపోయినా పద్మనాభంగారు వాడినికొట్టటం ఇదేమొదటిసారికాదు.

ఆయన సాధారణంగా పిల్లలను కొట్టనేకొట్టరు. కొట్టారా చావదన్నిగాని విడువరు. అసలీపద్ధతివల్లే పిల్లలకు ఆయనంటే అంతిహడలు. పిల్లలేకాదు లక్ష్మమ్మగారూ చివరకు భాస్కరం

కూడా నిజానికి ఆయనగారి యీ ధోరణివల్లే ఎదురుగాఉంటాయి. అందులో లక్ష్మమ్మగారివిషయం చెప్పనేఅక్కరలేదు.

అయితే అట్టిలక్ష్మమ్మగారుకూడా యీసారి చలపతిదెబ్బలు తిన్నసందర్భం పురస్కరించుకొని చాలా గొడవచేశారు. ఉన్న పరిస్థితుల్లోచూస్తే దానిని ఒకవిధమైన తిరుగుబాటనికూడా అనవచ్చు—అంతగొడవచేశారు. అయితే అంతసాహసం ఆమెకు ఎట్లా చిక్కిందీ అని ఎవరైనాఅనవచ్చు. అది ప్రశ్నగాదు. ఒక్కొక్క పరిస్థితిలో స్త్రీకైతేముఖ్యంగా అది తనసంతానవిషయమైనప్పుడు అంతసాహసమేగాదు ఎంతసాహసమైనావస్తుంది. ఇక్కడకూడా లక్ష్మమ్మగారిసాహసం అవిధంగావచ్చినదే.

చలపతిని పద్మనాభంగారు తిరిమికొట్టినపిదప ఒకపగలూ ఒకరాత్రీ ఆమె ఏకధారగా ఏడ్చారు. ఆమె సాధారణంగా కన్నీటితో భర్తకంటపడి ఎరుగదు. ఈసారిమాత్రం భయపడలేదు. అంతేకాదు ఆ రాత్రిమరునాడూకూడా శారదే పద్మనాభంగారికి వడ్డించింది. అయితే మూడవనాడు లక్ష్మమ్మగారు వడ్డించవస్తే పద్మనాభంగారు విస్తరివద్దనుండి లేచిపోయారు.

దానితో ఒక వారంరోజులవరకూ లక్ష్మమ్మగారిపని వంటచేయటం శారదపని వడ్డించటంగా జరిగింది. ఈలోగా లక్ష్మమ్మగారు కొన్ని ఏకాదశులూ శనివారాలుకూడాచేశారు. ఇంక శివరాత్రినిజమైన శివరాత్రేఅయింది. ఇవన్నీ సూచాయగా పద్మనాభంగారికి తెలుస్తూనేవచ్చాయికూడా అయినా పరిస్థితులేమీ చక్కపడలేదు. అంతట లక్ష్మమ్మగారు ఒక శుభముహూర్తం చూసి ముఖాముఖిని పోట్లాటకుదిగి ఊరుకున్నారు.

ఆవాళ మామూలుగానే పద్మనాభంగారు పెరటివరండాలో భోజనానికి కూర్చున్నారు. శారద తొలివడ్డనపూర్తిగా వించింది. పద్మనాభంగారు పరిషేచనపట్టి ఏదో ఆలోచిస్తూ పప్పూఅన్నంకలపటం ఆరంభించారు. అయితే అట్లా ఎంతసేపు కలిపినా అందులో మామూలుగా కురిసే ఆజ్యధార కురియలేదు.

"నెయ్యేమ్మా?" అంటూ పద్మనాభంగారు తలపెత్తారు ఎదురుగా తడవిడపడేచేతులతో లక్ష్మమ్మగారు నేయి వడ్డిస్తున్నారు. ఆయన ఎడమచేయి అంత ఆకస్మికసంఘటనలోకూడా అప్రయత్నంగానే మంచినీటిగ్లాసు మీదికిపోయింది. కాని ఏడుపువల్ల గాదరించినముఖం—ఆ ముఖంలో ఇంకా అతిదట్టంగా కానవచ్చే దుఃఖమేఘాలూ చూచేసరికి చలనత్వరపడలేకపోయారు. కొంతసేపు ఆలోచనపిదప ఆయన నెమ్మదిగా ఎడంచేతగ్లాసు అందుకోగారు. లక్ష్మమ్మగారు చటనేగిన్నె క్రిందనుపెట్టి ఉచ్చస్వరంలో అరవసాగారు. కాని శోకార్ద్రమవటంవల్ల ఆ గొంతు బహువికృతంగా వినిపించసాగింది. ఆమెఅన్నారు.

"చూడండీ! చూడండీ! మీరు అన్నంవద్దనుంచి లేచారంటే నే నిప్పుల్లో నూతిలోదూకి చస్తాను. ఇవాళ నేను చెప్పేమాటొకటీ చేసేమాటొకటీకాదు. పైన మీఇష్టం!"

పద్మనాభంగారు తలఎత్తిచూశారు. ఎర్రని ఆమె నేత్రాల నుండినీళ్లు జలజలజల రాల్తున్నాయి. ఇంకా ఎడతెగని ప్రవాహంగా అవి సుడులు తిరుగుతున్నాయికూడా. దుఃఖభారంవల్ల ముఖంలోని కండరాలన్నీ వికృతరూపాలు పొందగా ముఖమల్లా కూడా వికృతంగా కనుపిస్తోంది. మొహంలో పద్మనాభంగారు గత పదిహేనేండ్లలోనూ చూడని అపూర్వమైన సాహసముద్రస్పష్టంగా కానవస్తోంది. ఆమె ముఖంచూస్తూఉంటే ఏభావం ప్రవేశించిందోకాని అతనికి నవ్వురాసాగింది. ఆయన దానిని నొక్కిపెడుతూ అన్నారు.

"ఎందుకైనామంచిది ఉత్తరంఒకటి వ్రాసిపెట్టి దూకు!" అన్నారు.

లక్ష్మమ్మగారు దీనికి జవాబివ్వలేదు. పద్మనాభంగారు కూడా తలవంచి నెమ్మదిగా భోజనం కానివ్వసాగారు. లక్ష్మమ్మగారట్లా అక్కడే నిలబడి దుఃఖం ఆగిందాకా ఏడుస్తూ మధ్యమధ్య పద్మనాభంగారికి కావలసినవాటిని చూసుకుంటూ వడ్డించసాగారు. చివరకు పద్మనాభంగారి భోజనంకాగా ఆయన లేచి వెళ్లిపోయారు.

తరువాత ఆ మధ్యాహ్నం ఆయనంతట ఆయనేకదలవేశారు. కొంత రాద్ధాంత సిద్ధాంతాలయ్యాక లక్ష్మమ్మగారన్నారు. "అది బాగుంది నేను ఏడవటానికికూడా నాకు హక్కులేదేమిటి?" దీనిపై పద్మనాభంగారు నవ్వుతూ అన్నారు.

"వెనకటికెవడో ఒక భావకవిఅన్నట్టన్నావ్! కాని పతివ్రతఐనస్త్రీకి భర్తఆజ్ఞ లేనిదే అందుకుకూడా హక్కు లేదు."

అంటూ మరికొంతచర్చ తరువాత ఇద్దరూవిషయానికి వచ్చారు. పద్మనాభంగారన్నారు.

"సరే నేను కొట్టడానికి కారణాలువిను. ఒకటి వాడిసిగరెట్లు. దానికి నువ్వేమీ జవాబివ్వలేవు. రెండు వాడు భాస్కరం దగ్గర డబ్బుపుచ్చుకోవటం— ఇవాళ వాడిదగ్గరయ్యింది రేపు ఇంకొకడిదగ్గర. కాగా, వాడికి వీడిని దగ్గరపెట్టుకొని బాగుచెయ్యడానికి అభిమానం లేకపోయిందిగాని, వీడికి ఐదులూ పదులూయిచ్చి చెరపటానికి ఎక్కడలేని అభిమానంపుట్టుక వచ్చింది—"

ఇక్కడ లక్ష్మమ్మగారేదో చెప్పబోయారుకాని పద్మనాభంగారు "ఉండుఉండు" అంటూ మళ్లా "తరువాత చెప్పుదువుగాని—అది వాడితప్పుకాదంటావుసరే మూడవది పరీక్షలు రెండునెల్లు పెట్టుకొని ఒకరోజు శెలవుకు నాలుగురోజులు ముందుగారావటం! వీడికి నే నెన్నిసార్లు మంచిగా బోధపరచానూ—అల్లా మూడు మూడురోజులకూ రావద్దనీ దానివల్ల చదువు పాడవుతుందనీ? ఆ పరీక్షల్లో చూడబోతే రెండింటతప్ప అన్నింట్లోనూ పేస్‌మార్కులకు తక్కువేవచ్చాయికదా? యీ యేడాదిపరీక్షపోతే?"

లక్ష్మమ్మగారు నిరుత్తరులైపోయారు. పద్మనాభంగారు అన్నారు.

"—ఏమైనాఅంటే చిన్నవాడు తల్లిదండ్రులనువదలి ఉండటం కష్టంకాదా. అంటావు. నిజమేకాని జాలిపడిచేయవలసిందేముంది చదువుమానిపించలేంకదా. చదివించేటప్పుడు వాడిని పరీక్షలో పాసయ్యేటట్టు చూడకవిధిలేదు. వాడికి చదువుమీద

శ్రద్ధా లేకపోతే మనం భయపెట్టో భంగపెట్టో ఆ శ్రద్ధను కలిగించకపోతే ఎలా?"

పద్మనాభంగారు ప్రశ్నించి ఆగగానే లక్ష్మమ్మగారినోట వచ్చి వెలక్కాయపడ్డట్టు కొసాగారు. ఆమెకు భాస్కరంచెప్పిన విషయాలు హృదయాన్ని కలుస్తున్నాయి. కాని వాటిని బయట పెట్టటమో మానటమో నిర్ణయించుకోలేకపోయారు చివరకొక చుట్టు దారిని విషయానికి వచ్చారు. కాని పద్మనాభంగారు ఆరాలుతీసి అంతా బయటకు లాగారు. అంతా విన్నాక ఆయన కాస్త ఆలోచించి అన్నారు. "సరే నాకు అన్నివిషయాలూ తెలియవనే అనుకుందా. మీ మరిదివాడు పడుతున్న కష్టాలగురించి చెప్పినదంతా కూడా నిజమనేఅనుకుందాం. అందులో అతిశయోక్తి కాస్తకూడా లేదనే ఒప్పుకుంటాను. అయితేమాత్రం చేయగలిగింది ఏమున్నదో చెప్పుమీ? వాడి మానాన్ని వాడిని ఒక్కడినీ ఏ లాడ్జిలోనో ఉండమనలేంకదా. భాస్కరం నాటిలా అక్కడ మనమట్టాలెవరూ ప్రస్తుతం లేరుకదా? మరి?"

పద్మనాభంగారు ప్రశ్నించి ఆగిపోయారు. ఎంతసేపైనా లక్ష్మమ్మగారుమాత్రం జవాబుచెప్పలేకపోయారు. చివరకు పద్మనాభంగారే అన్నారు. "సరే నీ మనసులో ఉద్దేశంప్రకారం వాడిని తీసుకువెళ్ళి ఎక్కడో ఎవరిదో మైళ్ళదూరానఉన్న మీ మరిదిదగ్గరచే పెట్టాననుకో — అప్పుడేమౌతుందో తెలుసా? ఇప్పుడు ఒకరిముఖాన్ని ఒకరు చూచుకొని ఏడ్చిన వదినామరుదులే అప్పుడు ఎడమొఖాలూ పెడమొఖాలూ పెట్టుకుంటారు!"

లక్ష్మమ్మగారు ఈ మాటలను వింతగా వినసాగారు. పద్మనాభంగారు కాస్త ఊరుకొని చెప్పనారంభించారు. "నీకింకా మీ తోటికోడలుగారిస్థితి పూర్తిగా అర్థమైనట్టులేదు. ఆమె నీలా పల్లెటూరిలో పుట్టలేదు. వాళ్ళకి పల్లెటూర్లన్నా పల్లెటూరి మనుష్యులన్నా ఎట్టి సదభిప్రాయంఉంటుందో ఊహించలేవు. జ్ఞాపకమున్నదా—వాళ్లు ఏనాళ్ళకు ఇక్కడకువచ్చారు! అప్పుడు వాళ్లెలామాటాడారో జ్ఞాపకంఉన్నదా! ఒకరికి ఈ బండి కుదుపులకు ఒళ్ళల్లా ముద్దఅయిపోయింది. యింకొకర కండ్లకు ఈ ఊరు చుట్టూఉన్న చెట్లు అడివిలా కనిపించాయి. బహుశః—దాని అర్థం ఇక్కడఉన్న వాళ్లు జంతువులని అన్నా అనవచ్చు. వాళ్ళవాళ్ళ ఉద్యోగాలగురించీ వాళ్ళగొప్పలగురించీ ఎట్లా డాబులుకొడ్తూ మాట్లాడారో మరిచిపోలేదనుకుంటాను. ఆ అమ్మాయివాళ్ళమధ్య పుట్టిపెరిగిన అమ్మాయేకద! మీ మతికి అపసంతి చలపతిని దగ్గర పెట్టుకొని చాకిరీచేస్తుందా?...ఐతే మన భాస్కరంలేడా అంటావు. ఉన్నాడు. ఉంటే రోజుకు ఎన్నిగంటలు ఇంటివద్ద ఉంటాడు. ఆ తరువాత!"

పద్మనాభంగారు ఆగిపోయారు. లక్ష్మమ్మగారు మరొకసారి విభ్రాంతులౌతూ మూగపోయి అట్లానే ఊరుకొన్నారు.

చాలాసేపటి తరువాత పద్మనాభంగారు ఒక నిట్టూర్పు విడుస్తూ అక్కడినుండిలేచి పోబోయి మళ్లా ఆగి అన్నారు.

"నీకు లోకంసంగతి తెలియదు. మనుష్యులు ఎంతమాటాడితే అంతా హృదయంలోంచే వచ్చిందనుకోకు. ఏదైనా ఒకవిషయం గూర్చి ఒకరు ఒకవిధంగాచెపితే అది అలా ఐఉండటం కారణం కాదు. దానివెనుక నిజమైనకారణం ఇంక ఎక్కడోఉంటుంది." ఇట్లా అంటూనే ఆయనలేచి బయటకెళ్ళిపోయారు.

13

జీవితంలో సాధారణంగా దగ్గర వారి నడుమ సంయోగ వియోగా లేర్పడేది శుభా శుభాల్లో. ఒక్కొక్కప్పుడు క్రమ గతినీ ఇంకొకప్పుడు విపర్యయాలు గానూ ఏర్పడేయీ సంయోగ వియోగాలు చిత్రమైన అనుభూతులు కలిగిస్తాయి. సుఖంలో సుఖం దుఃఖంలో దుఃఖం కలిగించే వాటి మాట అటుండగా సుఖంలో దుఃఖం దుఃఖంలో సుఖం కలిగించేవే చిత్రమైనవి.

పద్మనాభంగారి ఇంట్లోకూడా అట్టిదే ఒకటి జరగడంతో పరిస్థితంతా తారుమారయ్యింది.

అవి వేసవి ప్రవేశించిన తొలి రోజులు. చలపతిని శివరాత్రి ముందు తరిమివేసిన పిదప పద్మనాభంగారు ఉత్తరం వ్రాసినప్పటికీ వాడు సంవత్సరాదికి ఇంటికిరాలేదు. పద్మనాభంగారు నవ్వుకోగా లక్ష్మమ్మగారు ఏడిచారు. ఐతే పిదప పరీక్షలై వేసవి శెలవులు ఇచ్చిన తరువాత నాలుగు రోజులు గడిచినా వాడు రాకపోయేసరికి 'దొరగారిని పిలవాలి కాబోలు' అంటూ పద్మనాభంగారా ఉదయం శ్రీకాకుళం ప్రయాణమయ్యారు. అందుచేత లక్ష్మమ్మగారికి కావలసినంత తీరిక లభించింది. వెంటనే ఆమె ఆ సదవకాశాన్ని వృధా పోనివ్వకుండా సుమారు పదికుంచాల వరకూ కందులు వేయించటానికి పూనుకున్నారు.

శారద చిన్నదే ఐనా దానికి చాలా విషయాలు తెలుసు. తల్లి నెలలు నిండవచ్చిన చూలాలనీ అట్టి సమయాల్లో బరువు పనులు చేయరాదనీ ఆ పిల్లకెట్లా తెలుసో తెలుసు. అందుచేత అప్పే "పోనీ నేను వేయించటం నేర్చుకోనా అమ్మా?" అన్నది. కాని లక్ష్మమ్మగారు "నీ మొహం! కావలస్తే తిరగలి పాయం వసుదుగానిలే!" అనేశారు.

రెండు మూడు వాయలు వేగాయి. తరువాత వాయిదించి వాయి వేయబోతూ ఉంటే శారద వీధిఇంట్లోంచి పరుగెత్తుకి వచ్చి—

"అమ్మా అమ్మా నాన్నగారు వచ్చేశారే!" అన్నది ఆశ్చర్యంగా

నిండా చెమటలు పోసిన ముఖాన్ని శారదవంక త్రిప్పి ఆమెవంక అలానే చూస్తూ ఆలోచనలో పడ్డారు లక్ష్మమ్మగారు. శారద మళ్లా అన్నది.

"నాన్నగారు ఏమిటోగా ఉన్నారు! దస్తుపెట్టి తెమ్మన్నారు. తెచ్చి ముందుపెడితే ఒకసారి నాముఖం కేసీ ఒకసారి దస్తుపెట్టి కేసి అలా రెండుమూడుసార్లు చూచారు. తరువాత పెట్టి తెరిచారు. మొదట రెండువంద రూపాయనోట్లు తీశారు. మళ్లా పెట్టి మూసేశారు. మళ్లా తెరిచారు. మళ్లా కొంతడబ్బు తీశారు. మళ్లా..." శారద పూర్తి చేయనేలేదు లక్ష్మమ్మగారు కదిలి లేచి వీధిఇంట్లోకి నడిచారు. పద్మనాభంగారు నల్లగా

మాసి ఉన్న ముఖంతో చెమటకు తడిసిపోయిన లాల్చీతో చెప్పు లకోసరం వెతుక్కుంటున్నారు. లక్ష్మమ్మగారు వెళ్ళగానే ఎంతో మారిపోయిన గొంతుకతో

"నేను ఊరుకు వెళ్తున్నాను. ఒకటి రెండు రోజులు ఆలస్య మైనా గాభరా పడకు" అన్నారు.

లక్ష్మమ్మగారు చటన "ఏ వూరు?" అన్నారు. అన్నాక తను చేసిన తప్పు గ్రహించి భయపడ్డారు. కాని ఆయన మాత్రం అనుగ్రహించే స్థితిలో లేరు. ఇంచుమించు అప్రయత్నంగా "శ్రీకా కుళం" అన్నారు. ఈజవాబు చిన్న లక్ష్మమ్మగారిని ఇచ్చిన పద్మ నాభంగారినీ కూడా ఉత్తలపెట్టింది. పద్మనాభంగారు నిలువ గ్రొక్కుకుంటూ అన్నారు—

"నువ్వు అనవసరంగా గాభరాపడకు, చలపతికి ఒంట్లో బాగులేదని దారిలో తెలిసింది. అవసరం ఉంటుందేమోనని డబ్బు కోసరం ఇంటికి వచ్చాను.—"

అతను చెప్పేది పూర్తికానే లేదు లక్ష్మమ్మగారడిగారు

"ఏంజబ్బు!"

జరిగిన పొరపాటు గ్రహించి పద్మనాభంగారు అన్నారు.

"ఏమో జబ్బు తెలియదు. మామూలు జబ్బే అయివుంటుంది. ఊరికే నే ఎందుకైనా మంచిదని!"

కాని పద్మనాభంగారి వటవ నిష్ప్రయోజన మయ్యింది. లక్ష్మమ్మగారు క్రమ క్రమంగా క్షీణిస్తున్న గొంతుకతో అడి గారు

"ఎవరు చెప్పారూ!"

"శ్రీకాకుళం కబురంపారు"

"ఐతే వాడెక్కడున్నాడూ!"

"శ్రీకాకుళంలోనే"

అంతతో లక్ష్మమ్మగారి ప్రశ్నలైపోయినట్టగ పడ్డాయి. కాని ఇంకొక్కటి అడిగారు.

"ఏమని కబురంపారూ!"

"నన్ను మాత్రం రమ్మన్నారు గాబరా పడవద్దన్నారు"

తరువాత కొంతసేపటి వరకూ నిశ్శబ్దం.

"పోనీ నేనూ వస్తే" అన్నారు లక్ష్మమ్మగారు మళ్లా. ఇక్కడే పద్మనాభంగారు మరి ఒకతప్పు చేశారు. ఆయన ఆలోచిస్తూ,

"ఇవాళ కాదు... నేను వెళ్లివచ్చి రేపు తీసుకవెళ్తాను" అన్నారు. లక్ష్మమ్మగారు మరి మాటాడలేదు. కొంతసేపుపోయాక పద్మనాభంగారు ఆలోచనలు తెముల్చుకొని ఆమె కోసరం చూస్తే ఆమె అక్కడ లేరు. అంతట దగ్గరలోనున్న శారదతో "తను వెళ్తున్నానని" చెప్పమని ఆ మండుటెండలో గొడుగుకూడా మరిచి ప్రయాణం చేయసాగారు. అయితే కొంత దూరం పోయాక గొడుగు మాట జ్ఞాపకం వచ్చింది. 'కాని ఇప్పుడెలావస్తుంది?' అనుకుంటునే ఆయన వెనుదిరిగి చూశారు. ఆయన ఆశ్చర్యానికి ఒక మనిషి తన వెనకనే పరుగెత్తుకుంటూ వస్తున్నాడు. వాడు తనను చూచి చేయి కూడా ఊపాడు. ఐతే వాడి చేతిలో గొడుగు లేదు. ఏమై ఉంటుందా అని అతను ఆశ్చర్యపోతుండగానే వాడు సమీపించి ఆయాస్తూ

"మిమ్మల్ని వెనక్కి రమ్మన్నారు!" అన్నాడు.

పద్మనాభంగారికి మొదటి దరువు కొయ్యగట్టింనే అంత పని చేసింది. ఆయన ఎట్లానో నిగ్రహించుకొని "ఎందుకూ!" అన్నారు.

"లక్ష్మమ్మగారికి ఒంట్లో బాగులేదు."

ఇది రెండవ దెబ్బగా కాగా అక్కడికి అన్నారు.

"అంటే"

"నొప్పులు."

ఈ సారి మరి మాటాడలే. నెల్లాళ్ల తరువాతగాని రావను కొన్న యీ నొప్పులు ఆ వాళే వచ్చాయనగా నలుగురు బిడ్డల తండ్రైనా ఎందుచేతో ఆయన గుండెలు ఎండిపోయాయి.

14

ఆయన ఇంటికి వచ్చేసరికి ఇల్లంతా ఆడవాళ్లతో నిండి ఉన్నది. ఆప్తులైన నలుగురైదుగురు మగవారు కూడా వీధి వరం డాలో ఉన్నారు. పద్మనాభంగారు ఇంటికి రాగానే అంతా చుట్టు ముట్టేశారు.

ఒక పావు గంట కాలంలో వాళ్లంతా ఏమేమిమాటాడారో పద్మనాభంగారితో ఏం చెప్పడానికి ప్రయత్నించారో అంతా వ్రాయబోతే ఒక మహాగ్రంథ పరిమాణంకు తేలుతుంది. కాని దాని తాత్పర్యం మాత్రం చాలా చిక్కనే.

పద్మనాభంగారట్లా వెళ్లగా శారదలోనికి వెళ్లింది. తల్లి కోసరం వెతికితే ఎక్కడా కనపడలేదు. చివరకు వంటింట్లో కన పడ్డారు. ముఖం తిరిగి ఉన్నారు. నీళ్లు చల్లి తెలివి తెప్పించి తండ్రి కోసరం పరుగెత్తుతానంటే ఆపేశారు. అలా ఒక పావుగంట వరకూ అక్కడే ఉన్నారు. పిదప ఆకస్మికంగా అమ్మో అంటూ కిరకిర చుట్టుకోపొగారు. శారద బెగిలిపోయి జగన్నాధం భార్య వద్దకు పరుగెత్తింది. వెంటనే సూరమ్మ జగన్నాధం క్రమంగా ఊరూ వాడా కూడా వచ్చారు. నెలలు నిండవచ్చిన మాలాలు కాబట్టి భయోత్పాతం కలిగించే వార్త వినగానే ఇట్టి పరిస్థితు లేర్పడ్డాయి. ఎందుకైనా మంచిదనీ అక్కడ చలపతి దగ్గర ఎవరో ఒకరు ఉన్నారు కాబట్టే అతనిని వెనుకకు పిలిపించారు.

పద్మనాభంగారు అంతా వింటూ ఒక్క మాటైనా అడ కుండా అట్లా కూర్చున్నారు. కథకులు కథనం పూర్తయాక వైరాగ్యోపన్యాసాలు ఆరంభించారు దాని సారాంశం కూడా చాలా కొద్దే.

'కష్టాలు ఎప్పుడూ ఒంటరిగా రావు. వాటికై బెదిరి పోకుండా ధైర్యంగా ఎదుర్కొనటమే మనుష్యుడి కర్తవ్యం. పైన భగవచ్చిత్తం'

తరువాత ఎప్పుడెప్పుడు ఎవరెవరికెట్టి ఎట్టి కష్టాలు ఎలా ఎలా కట్టలుకట్టుకుని వచ్చాయో వానిని వారు వారు ఎలా ఎదుర్కొన్నారో స్వీయ చరిత్రలలోంచి ఇతరుల చరిత్రలలోంచీ చివరకు పురాణ పురుషుల చరిత్రలలోంచీ కూడా వినిపించబడ్డాయి.

పద్మనాభంగారన్నీ వింటూ కూర్చున్నారు.

క్రమంగా ప్రొద్దెక్కటంతో భోజనాల వేళ కాగా ఒక్కొక్కళ్లే తప్పుకున్నారు. ఒంటిగంటకు శారదవచ్చి భోజనానికి లెమ్మన్నది. ఎంగిలిపడి రమ్మని జగన్నాథం ఎన్ని విధాల చెప్పినా పంతులుగారు ఊకొడుతూ కదలలేదు. తరవాత కాఫీ కాచితే అది కాస్త త్రాగారు.

క్రమంగా మధ్యాహ్నం సాయంసంధ్య రాత్రిపూర్వార్ధం గడిచిపోయాయి. చివరకు పదకొండుగంటలయాక రెండు నిముషాలకు మగపిల్లడు పుట్టాడన్నారు.

ఈ పది పదిహేను గంటలూ నొప్పులలో హృదయాన్ని కలంచేదిశలలో స్త్రీయజీవన్మరణ సంఘర్షణవల్ల కలిగే బెంగతో ఆ ఆసన్నప్రసవ ప్రాణం ఎంత హైరాణాపడ్డదో, ఆమె మూర్ఛలలో గొంతులో బాధను చూస్తున్నందువల్ల కలిగే జాలీ సానుభూతులలో పడివారు ఎట్లా కాళ్లు విరుగ్గొట్టుకున్నారో, అన్నిటినీ మించి పద్మనాభంగారు ఎట్లాటి విషమసందేహాలతో భయాలతో ఊహలతో గుండెలుపట్టుకొని కూర్చున్నారో వర్ణించటానికి భాష చాలదు.

పంన్రెండు గంటలకు పురుడు వచ్చిందని తెలిశాక కొంత స్థిమితపడ్డారు. తల్లి చాలా రక్తాన్ని నష్టపోయిందనీ తెలివితప్పి పడిఉన్నదనీ అన్నారు. అయినా అతనిగుండె భారం కొంత తగ్గింది. చివరకు రెండుగంటలకు నిద్ర కూడా పోయారు.

అయితే ఆ నిద్ర ఎంతోసేపు సాగలేదు. నాలుగు గంటల వేళప్పుడు సూరమ్మ శారదచే పద్మనాభంగారిని నిద్రలేపించి అన్నది—

“మాట దక్కిందికాదయ్యా పెద్దబాబూ!”

మగత నిద్రలో ఉన్న పద్మనాభంగారికి అదికలో నిజమో తెలియడంలేదు. ఒకవంక శారద ఏడుస్తున్నట్లగపడ్డది. మంచే కళ్లను అల్లారుస్తూ.

“ఏమిటి?” అన్నారు. సూరమ్మ జవాబిచ్చింది.

“పిల్లడు పోయాడు”

నిద్రమత్తు సగం సగంవీడగా పద్మనాభంగారించుమించు అప్రయత్నంగా అడిగారు.

“ఏ పిల్లడు?”

జగన్నాథం భార్య పాప శాంతినికోరుతూ అన్నది.

“పురిటి పిల్లడయ్యా! పిబ్బ పండులాంటి పిల్లడు మనకు అదృష్టంలేదు” అంటూ నిట్టూర్చింది. పద్మనాభంగారు మాటాడలేదు. ఆమె పోతూపోతూ ఆగిచెప్పింది.

“ఆ పిల్లల అదృష్టం నీ అదృష్టం యింతవరకూ బాగానే ఉన్నది. ఇకముందైనా బాధలేకపోవచ్చు. ప్రస్తుతానికి మాత్రం ఒంటిమీద స్మారకంలేదు. పిల్లడు పోయాడని తెలిసి ఇప్పుడిప్పుడే స్మారకం తప్పిపోయారు”, అంటూ అక్కడనుండి వెళ్లిపోయింది. పద్మనాభంగారికి ఆ సరికి నిద్రమత్తు పూర్తిగా పోయింది.

అది తెల్లవారుజామేమో వాసంత ప్రభాతపవనాలు నెమ్మదినెమ్మదిగా వీచనారంభించాయి. నట్టింట బెడ్ లైటు అలసిపోయినట్టు మరీ మసకవెలుగుల్లు చిమ్ముతోంది. బయట వాకిట పున్నమరేయి వృద్ధచంద్రుని వెన్నెల కూడా అట్లానే బహు పేలవంగా ఉన్నది.

నీడలు బాగా పెరిగిపోవటంవల్ల చీకటికి స్థానం అధికంగా లభిస్తోంది. పురిటింట ఆడవాళ్లు ఉండీఉడిగీ మాట్లాడేటప్పటి స్పష్టాస్పష్టపు మందర ధ్వనులు తప్పిస్తే సమస్త వాతావరణం బహు ప్రశాంతంగా ఉన్నది.

చీకటిగా ఉన్న వరండాలో మంచంపై కప్పుకొని కూర్చుని ఉన్న పద్మనాభంగారు అట్లా గుండెలు పగలకేకే ఆ నిశాంత ప్రశాంతతను క్షణంక్షణం భరిస్తూ కాలం గడపసాగారు.

తూరుపు తెలుపెక్కింది. కాకులు కాకా శబ్దాలతో జగత్తుకు మేలుకొలుపులు పాడాయి. చివరకు బళ్లున తెల్లవారింది.

జగన్నాథం వచ్చి ఎట్లా ఉన్నదన్నాడు. పద్మనాభంగారు అంతలో కొంత చైతన్యాన్ని కోలుకున్నట్లు మాటాడసాగారు.

జగన్నాథం సలహాతో సూరమ్మ మొదలైన వారిచ్చిన హామీతో పద్మనాభంగారు—ఆ మధ్యాహ్నంవరకూ చూడటానికి అప్పుడు పట్నంపోవటానికి నిశ్చయించుకున్నారు. కాని పదిగంటలవేళ పట్నంనుండి టెలిగ్రాము వచ్చేసరికి ఏం మతి మార్చుకున్నారో ఆకస్మికంగా ప్రయాణమై పోయారు.

15

లోకంలో అనేక రకాల మనుష్యులుంటారు. అందులో ఒక రకం వారి స్వభావాలు అతి విచిత్రమైనవై ఉంటవి. వారు సాధారణసమయాల్లో అతి ధీరస్వభావులుగానూ మంచి ఆలోచనాపరులుగానూ కనుపిస్తారు. కాని తీరా ఒక ఆపద వచ్చేసరికి వాళ్ళంత పిరికివాళ్లూ ఆలోచనా శూన్యులూ ఇంకొకరు ఉండరని ఋజువుచేస్తారు. జరిగే చిత్రమేమంటే వారి అసాధారణ యోచనాశక్తి విషయాలను గూర్చి యోచించటంలో అతిగా యోచించి మోసం చేస్తుంది. దానితో లేని ఆపదలూ జరగబోని ప్రమాదాలూ కూడా వచ్చి నెత్తిన పడ్డట్టూ పొంచి సిద్ధంగా ఉన్నట్టూ ఊహించి అనవసరంగా పిరికిమందు మేస్తారు. అంతే. అంతటితో వారి వివేకజ్ఞానం మొక్కవోయి తోడుకుంటుంది.

పద్మనాభంగారు సరిగా ఈ తెగకు చెందిన మనిషి.

కాని ఒక దెబ్బ భరించి తన గుండె పగులకపోవటం చూచుకొగానే ఆయన కోల్పోయిన ధైర్యాన్ని చేకూర్చుకోసాగారు. కాగా అది ఎట్లా స్ఫురించిందో తెలియదు. ఆయన కొక చిత్ర

మైన భావం స్ఫురించింది. 'అదృష్టదేవత ఏ కారణానో అలిగి విసిరిన అమ్మ ఆయువుపట్టున తగులకుండా కొద్దికాలంలో మాని పోయేగాయం చేసి విడిచింది. అందుచేత బహుశః ఇంక పరవా ఉండరాదు'—ఈ భావం కూడా ఆయనకు చాలా ధైర్యం కలిగించింది. ఆయన పండ్రెండుగంటలకల్లా ఇంచు మించు శాంతించిన హృదయంతోనే శ్రీకాకుళం చేరుకున్నారు.

బస్సుదిగుతూనే ఆయన మేష్టరుగారి ఇంటికి వెళ్ళారు. కాని అక్కడ చలపతి ఉన్న జాడగాని, భాస్కరం వచ్చినజాడ గాని చివరకు మేష్టరుగారి జాడకూడా కనుపించలేదు. మొదట ఆయన చవ్న మళ్ళా వెంగటిల్లిపోయారు. పిదప మేష్టరుగారి భార్యవచ్చి విషయాన్ని వివరింపగా శాంతించారు.

అయితే పద్మనాభంగారికి భాస్కరం స్నేహితుని ఇంటి ఉనికి తెలియదు. కాగా సాయంత్రం మాష్టరుగారు వచ్చే వరకూ ఎదురుచూస్తూ కూర్చోవటమూ సాధ్యం కాదు.

ఆలోచిస్తూ ఆయన బస్సు స్టేండుప్రాంతాల తారట్లాడ సాగారు. చివరకు అనుకోకుండా భాస్కరం అగుపించాడు. అచిరకాలంలోనే వారు తమ బసను సమీపించారు.

అక్కడ చలపతి మంచం ప్రక్కను కూర్చొని ఒక ఇరవై యేండ్ల అరూఢయువ్వని వాడితో ఏమో మాటాడుతోంది. పద్మనాభంగారు ఆమెను ఆయింటివారికి సంబంధించిన స్త్రీగా అర్థంచేసుకొని ఆమెకు అక్కడనుండి పోవటానికి అవకాశమిస్తూ ద్వారంవద్దే నిలచిపోయారు. కాని ఆమె "అరుగో నాన్నగారు" అంటూ చలపతితో అనగానే ఆమెను రాఘవినిగా గుర్తించ గలిగారు.

చలపతికి తండ్రిముఖం చూస్తే చాలా ఆశ్చర్యం వేయసాగింది. అతని ముఖమంతా నల్లగా మాడిపోయి ఉన్నది. కళ్లు లోతుకుపోయాయి. వారంరోజులై నిద్రాహారాలులేని మనిషిలా ఉన్నారు. ఆయన వాడి మంచాన్ని సమీపించి వారగా కూర్చుంటూ "ఎలా ఉందిరా?" అన్నారు స్నేహాన్ని ధ్వనించే గొంతుతో—చలపతి ఈ ప్రశ్న కేమీ జవాబివ్వలేదు. పద్మనాభంగారు వాడికేసి ఒకసారి ఆపాదమస్తకం చూచి వాడివంటిమీద చేయివేసి కొస్త కొస్తగా తడివి చివరికొక నిట్టూర్పు విడిచారు.

అసలే ఆశ్చర్యపోతున్న చలపతికీ చర్య మరీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఐతే ఆయన స్నేహాన్నీ సానుభూతినీ పొందటానికి వాడి జీతంలో బహుశ ఇదే మొదటిసారి అంటే అందులో ఆశ్చర్యమేమీ ఉండదు.

తరువాత అన్నదమ్ములిద్దరూ కొంతసేపు చలపతికి వైద్యం చేస్తున్న డాక్టర్నుగురించీ తమకు నిలువనీడనిచ్చిన భాస్కరం స్నేహితునిగురించీ మాట్లాడుకున్నారు. పద్మనాభంగారు ఉండీ ఉడిగే ఒకటే అలా ప్రశ్నలువేస్తుంటే భాస్కరం క్లుప్తంగా సమాధానాలిస్తూవచ్చాడు. పిదప రాఘవి గుమ్మంవద్ద అగపడగా భాస్కరం లేచి లోనికి వెళ్ళాడు.

భాస్కరం కొద్ది సేపట్లోనే తిరిగివచ్చి "నువ్వు భోజనానికి లే" అన్నాడు అన్న నుద్దేశించి. కాని ఆయన అది పరధ్యానంవల్లో మరెందుచేతో ఎన్నడూచేయని పనిచేశారు. "నేను భోజనం చేశేశాను" అన్నారు నెమ్మదిగా. కాని ఇంకో క్షణం పోయాక రాఘవివచ్చి "వడ్డించేశాను" అని చెప్పేసరికి అయనే మారు మాటాడకుండా లేచి దుస్తులు మార్చసాగారు. భాస్కరం చాలా ఆశ్చర్యపోతూ నూతి దగ్గరకు తీసుకవెళ్ళాడు.

16

నిజానికి—ఇట్లా చెప్పి పెట్టకుండా చలపతి ఆకస్మికంగా జబ్బు పడటంగాని, ఆజబ్బు పడ్డవార్త పదిమైళ్ళదూరంలో ఉన్న తండ్రికన్నా ముందుగా ఎక్కడో ఎనభైమైళ్ళదూరాన ఉన్న పినతండ్రికి తెలియటంగాని, అన్నిటినీ మించి రాఘవి వచ్చి ఇక్కడ కాపురంకూడా పెట్టి భావగారికొడుకుకి సేవచేయ సిద్ధపడటంగాని—ఇందులో ఏ ఒక్కటి తీసుకున్నా మనిషిలో ఉండగల కుతూహలాన్నంతటినీ ఆకట్టుకోగల సమర్థములు. అట్టివి ఇన్నీ కలిసినాకూడా ఈనాడు పద్మనాభంగారి కుతూహలాన్ని కదిలించలేకపోయాయీ అంటే కారణమేమిటా అనిపిస్తుంది. కాని అది విస్పష్టం. గత ముప్పదిగంటలలో వరుసగా అతనుపొందిన అనుభవాలు అతని చైతన్యాన్ని అపహరించుకున్నాయి. అందు చేతే అతను ఇప్పుడు దేనినిగురించికూడా ఆశ్చర్యపోగల స్థితిలో లేరు—సరికదా ప్రశ్నించే స్థితిలో కూడా లేరు.

అతను భోజనం చేస్తున్నంత సేపూ ఆ విషయమే ఋజువయ్యింది. అతి నేమేనా భోగట్టా లడుగుతారేమోనని భాస్కరం వచ్చి ఎడంగా ఒక పీట వాల్చుకొని కూర్చున్నాడు. ఆయన ఇంచుమించు భోజనమంతా మౌనంగానే ముగించి లేచేముందు అడిగాడు.

"నువ్వు ఎన్ని రోజులు శెలవు పెట్టావ్?"

భాస్కర మీ ఆకస్మిక ప్రశ్నకు క్షణకాలం ఆగి జవాబిచ్చాడు.

"మొదట వాడి ఉత్తరం చూడగానే మూడు రోజులు శెలవు పెట్టివచ్చాను. ఇందాకనే ఇంకొక రెండు రోజులు శెలవుకోసరం టెలిగ్రాం పంపాను"

పద్మనాభంగారు కూడా క్షణంసేపు ఆలోచించి అన్నారు. "బహుశా నువ్వు ఆ తరువాత వెళ్ళిపోవా లనుకుంటాను!" అని. అతడి దగ్గరనుండి వెంటనే జవాబు రాకపోయేసరికి నెమ్మదిగా అక్కడి పరిస్థితివంతా వివరించి చెప్పారు. భాస్కరం అంతా వినివ పిదపకూడా ఏమీ పలకకుండా ఊరుకున్నాడు. అంతట పద్మనాభంగారు మళ్ళా అన్నారు.

"నా కంతా అయోమయంగా ఉంది. ఇక్కడినుంచి వీడిని అక్కడికు తీసుకపోలేం. అక్కడనుండి దానిని కదపటానికికూడా వీలున్నట్లు లేదు. ఒకవేళ కదప దలచుకొన్నా ఎక్కడకు? పాపం పిళ్ళ చెత్తిన ఎక్కాలి. కాగా దాని పరిస్థితి వీడికి తెలిసినా వీడి

పరిస్థితి దానికి తెలిసినా ఇద్దరికిద్దరూ ఒక్కలాంటి స్థితిలో ఉన్నారు—ఏం అఘాయిత్యం జరుగుతుందో చెప్పలేం."

అంటూ పద్మనాభంగారు ఒక నిట్టూర్పు విడిచి ఊరుకున్నారు.

అంతే, అతని భోజనం పూర్తయ్యేవరకూ ఎవరూ మాటాడలేదు. చివరి కతను విస్తరివద్దనుండి లేస్తూఉంటే భాస్కరమన్నాడు.

"అవసరాన్ని బట్టి శలవు పొడిగిస్తాం. మనుష్యులకన్నా ముఖ్యమేమిటి?"

దీనికి పద్మనాభంగారు వెంటనే జవాబిచ్చారు.

"ఏమో మీ యిష్టం! నాకీ పరిస్థితి అంతా అగమ్యగోచరంగా ఉన్నది. నేను డబ్బుకు వెనుకాడను. కాని ఇప్పుడు కావలసింది అది కాదు. నువ్వు ఇక్కడ ఈ యిద్దరిలో కనీసం ఒకరు తేరుకొనేవరకైనా ఉంటే........" తరువాత వాక్యం పద్మనాభంగారు వెంటనే పూర్తిచేయలేదు. కాని కాస్త వ్యవధితో ఎట్లానో పూర్తి చేశారు "...పైన భగవచ్చిత్తం."

భాస్కరం దీని కేమీ జవాబివ్వలేదు. అతడు మౌనంగా అన్న వెంట చలపతి గదిలోకి నడిచాడు. అక్కడ పద్మనాభంగారు చివరకు అడిగారు.

"ఇంతకూ వీడి పరిస్థితి ఏమిటి?"

భాస్కర మీ ప్రశ్నకయ్యే యెదురుచూస్తున్నాడు. అతడు చెప్పసాగాడు.

"ఏమీ లేదు. గుండె దడ. నీరసం. కాస్తదూరం నడుస్తే ఆయాసంవస్తుంది. భయం కలిగించే వార్త ఏమైనా వింటే చప్పన తెలివితప్పిపోతాడు. గుండెనొప్పి కూడా ఉన్నది"

అంతకి ఇద్దరూ ఒకరు పెట్టెమీదా ఒకరు బెడ్డింగ్ మీదా సుఖాసీనులయ్యారు. పద్మనాభంగారు అడిగారు.

"అలా ఎన్నాళ్ళయి ఉన్నదీ"

"చాలాకాలమై ఉన్నట్టే ఉన్నది. మొన్న పెద్ద పరీక్షలలో బయలుపడ్డది" అంటూ క్షణం ఆగి "అవాళ ఇంగ్లీషు పేపరు కాబోలు. పరీక్షకు మామూల్లుగానే వెళ్లాడు. పేపరు చూడగానే భయంవేసింది కాబోలు హాల్లోనే మొహం తిరిగి పడిపోయాడుట. నలుగురూ సేదతేర్చి హెడ్మాష్టరుగారివద్దకు తీసుకపోయారు. ఆయన ఏవేవో ప్రశ్నలువేసి అది ఒక జబ్బనీ డాక్టరు వద్దకు పొమ్మని సలహాయిస్తూ అప్పటికి వ్రాయగలిగితే పరీక్షకు వ్రాయమన్నారట. పేపరు వ్రాశాక వీడు గవర్నమెంటు హాస్పిటల్కు పోయాడు. ఆయన తణిఖీచేసి మీ పెద్దవాళ్ళను తోడుకు రమ్మన్నాడుట. పోయి జరిగిందంతా మేష్టరుతో చెప్తే ఆయన నమ్మకుండా—పేపరు వ్రాయడం చాతకాక వేషాలు వేశావు పొమ్మన్నాడట. అప్పుడు నాకు ఉత్తరం వ్రాశాడు."

భాస్కరం ఆగాడు. అతని ముఖంలోకి చూస్తున్న పద్మనాభంగారప్పుడు కొడుకువంక తిరిగి "మరి నాకు వ్రాయలేదేమిరా?" అన్నారు జాలిగా. కాని దానికి జవాబుగా చలపతి ముఖం ప్రక్కకు త్రిప్పేసుకున్నాడు. పద్మనాభంగారీ జవాబుకు ఒక నిట్టూర్పు విడిచి ఊరుకున్నారు.

కొంతసేపు పోయాక భాస్కరం మళ్లా చెప్పనారంభించాడు.

"డాక్టరు వాడికేమీ భయం కలిగించే వార్తలూ అవీ చెప్పకూడదనీ కొంతకాలంవరకూ వాడే విధమైన ఉద్రేకాలకూ లోను కాకూడదనీ చెప్పారు. ఒకవిధంగా అసలీ రోగం వాడికి అందువల్ల వచ్చినదే కూడా. అందుచేత ఎందుకైనా మంచిదని ఇక్కడ ఈ స్నేహితునితో మాటాడి ఆ మేష్టరుగారి ఇంట్లోంచి తీసుక వచ్చేశాను. తరువాత దీనికి ఉత్తరం వ్రాశాను—నాకు తెలుసు వదినకి ఇట్లా పురిటిరోజులని—ఉత్తరం సాయంకాలంకు అంది ఉంటుంది. రాత్రి రైలులో బయలుదేరి వచ్చేసింది." భాస్కరం చెప్పవలసినది పూర్తికాగా ఆగిపోయాడు. అతడు చాలా విషయాలు అన్నగారి ఊహకే విడిచిపెట్టాడు. ఆ అన్నగారు వాటిని ఊహించారో లేదోగాని చాలాసేపటివరకూ మౌనంగా గడిపాక చలపతినే వాడిస్థితిగురించి ఉండీ ఉడిగీ కొన్ని ప్రశ్నలు వేశారు. ఆ తరువాత మరికాస్త మౌనంతో "నే వెళ్ళివస్తాను." అంటూ లేచారు.

భాస్కరం చలపతీ కూడా ఈ ప్రయాణానికి ఆశ్చర్యపోయారు. భాస్కరంకు విషయం తెలిసినా అతను కనీసం ఆ రాత్రికైనా అక్కడ ఉంటారనుకున్నాడు. కాని పద్మనాభంగారన్నారు.

"నువ్వు యిక్కడ ఎలానూ ఉన్నావు! ఇంక నాకు నిశ్చింత. అక్కడి పరిస్థితే నాకు ఆందోళనకరంగా ఉంది" అంటూ మేకునున్న లాల్చీ అందుకొని అందులోంచి రెండువందల రూపాయల నోట్లు తీసి భాస్కరం చేతికిస్తూ" నేను మళ్లా రేపు వస్తాను" అన్నారు.

భాస్కరం అట్లానే ఆ నోట్లవంకా అన్నముఖంవంకా చూస్తూ ఊరుకున్నాడు.

పిదప పద్మనాభంగారు కొడుకు మంచాన్ని సమీపిస్తూ అన్నారు—

"నేను ఇంటికి వెళ్లి రేపు వస్తానురా చలపతీ! అక్కడ తహసీల్దారూ వాళ్లూ వచ్చి క్యాంప్ చేసి ఉన్నారు. మన పెసరచేను ఒకటి ఇంటికివచ్చి వాకిటపడి ఉన్నది. అందుచేతే మీ అమ్మ రాలేదు. ఇక్కడ పిన్ని ఉన్నదికదూ—మీ చిన్నాన్న కూడా వుంటాడు." అంటూ కాస్త వ్యవధితో "— మీ అమ్మనుకూడా తీసుక రమ్మన్నావేమిటి?" అన్నారు. వాడు వెంటనే జవాబివ్వలేదు. ఆయన మరల ప్రశ్నించగా ఈసారి కూడా తండ్రితో మాటాడవలసి వచ్చినపుడు చలపతి దృష్టిని ప్రక్కకు త్రిప్పుకుంటూ అన్నాడు.

"పోనీ ఇప్పుడు వద్దులెండి."

ఎక్కడ ఎట్లా తగిలిందో తెలియదు. లేక వాడు పెదవులతో వద్దంటున్నా గొంతుతో రావాలనటాన్ని గ్రహించారో ఈ జవాబుతో ఇంత పద్మనాభంగారూ కన్నీళ్ళపర్యంతమయ్యారు.

17

నెల్లాళ్లు గడిచాయి.

ఈ నెలనాళ్లూ విధివిరామం లేకుండా పద్మనాభంగారు ఇంటినుంచి చలపతివద్దకూ చలపతివద్దనుంచి ఇంటికీ ఎట్లా తిరిగారో సాధారణ సమయాల్లో దమ్మిడీలు లెఖ్ఖించే మనిషి డబ్బు ఎట్లా అతి నిర్లక్ష్యంగా ఖర్చుచేశారో చూస్తే చివరకు భాస్కరం కూడా ఆశ్చర్యపోయాడు. ఇంక చలపతికైతే చెప్పనే అక్కర లేదు. వాడు తనవంటి నిర్భాగ్యుడూ రోగిష్టీ అపసంతీ అయినవాడి ప్రాణంకు కూడా అంత విలువ ఉంటుందా అనుకోసాగాడు.

పద్మనాభంగారు ఆదిలో ప్రతిరోజూ ఉదయం వచ్చి సాయంకాలానికి తిరిగిపోతూండేవారు. క్రమంగా చలపతి ఆరోగ్యాన్ని కోలుకొన నారంభించాక రోజువిడిచి రోజు వస్తూండే వారు.

బోలెడేసి ధరలుపెట్టి మందులూ ఇంజక్షన్లే కాక డజన్లకొద్దీ బత్తాయిపళ్ళూ పౌన్లకొద్దీ ద్రాక్షపళ్ళూ ఒక్కొక్కటి రూపాయిరూపాయిన్నరా పోసి దానిమ్మపండ్లూ కొనిపెడుతూ ఉంటే చలపతి నిర్ఘరబోతూ "తన కవిపయించటం లేద"నీ అవసీ అనవసరమనీ చెప్పి ప్రయోజనం లేని మొఖమాటాన్ని వ్యక్తంచేసేవాడు. ఏమైతేనేం నెల్లాళ్ళలో పద్మనాభంగారి శ్రమా వ్యయం ఫలించాయి. చలపతి తేరుకున్నాడు. డాక్టరుగారు వాడి ఆరోగ్య స్నానానికి ఆ చిరకాలంలోనే వారానికి రెండు రోజులు రోగిని చూసే షరతుపై ఇంటికి తీసుకొనిపోవడానికీ— కూడా సమ్మతించారు.

ఆవాళ పద్మనాభంగారు ఇంటికి వస్తూనే రాఘవినుద్దేశించి "ఇంక మనం వెళ్ళిపోవచ్చు నమ్మా" అన్నారు.

అప్పటికప్పుడే సెలవు ఇంక పొడిగించటానికి సాధ్యంకాక వారంరోజుల క్రితమే భాస్కరం అనకాపల్లి వెళ్లిపోయి ఉన్నాడు. ఈవారం రోజులుకూడా కలుపుకొని రాఘవితో మాట్లాడటం ఆయనకు అదే మొదటిసారి.

ఇంతవరకూ అతను—వచ్చిన సమయంలో ఏదో కావాలా అక్కరలేదనే అనటం తప్ప ఎన్నడూ ఏ విషయమయ్యా ముఖస్తంగా మాటాడి ఎరుగరు. కాని ఇవాళతో అతని సమస్తమైన హృదయభారం పాదరబందీ మొదలైనవన్నీ సరి అనిపించటంచేత కాబోలు ఆయన వస్తూనే వంటగది వద్దకు వచ్చి చలపతికి పథ్యం పెడుతున్న రాఘవినుద్దేశించి పై మాటలన్నారు. ఐతే చిత్రంగా రాఘవిసిగ్గుపడ్డది.

రాఘవి నుద్దేశించి పద్మనాభంగారు ఆదిలో తమ మనః పథాన చిత్రించుకున్న వికృతమూర్తి అంతా ఈ నెల్లాళ్ళయీ చెరిపి చెరిపి దిద్దుకుంటునే ఉన్నారు. ఆ దిద్దుబాటుకూడా ఎంతవరకు వచ్చిందంటే ఇంక ఈ నూత్నసృష్టిలో ఏం చెరిపి మార్పవలసి వచ్చినా అదిముట్లా వికృతత్వానికే కారణ మౌతుందనుకునే స్థితికి వచ్చింది. కాని ఇప్పుడు రాఘవి చిత్రంగా సిగ్గుపడటంతో అతనికి తన నిర్ణయంలో లోపం తెలిసింది.

ఈసారి ఆయన చలపతి వంక చూస్తూ అన్నారు.

"రేపూ ఎల్లుండీ మంచిదికాదు. అవతెల్లుండి దశమినాడు బండి తీసుకవస్తాను సిద్ధంగా ఉండండి" అన్నారు.

ఆయన ఆమధ్యాహ్నమే ఇంటికి వెళ్లిపోయారు.

తరువాత సరిగా అనుకున్న నాటికి బండి వచ్చింది. ఆయన వస్తూనే తిన్నగా డాక్టరువద్దకు పోయి తుదిసారి అనుజ్ఞతీసుకొని పిదప బజారుకు వెళ్లి సామానులు కొనుక్కొని పదకొండింటికి తిరిగి వచ్చారు. కాని ఆయన ఆశ్చర్యానికి ఇంటివద్దసామానులు సర్దిన జాడ ఏమీ కానరాలేదు. వెంటనే ఆయన రాఘవి వద్దకుపోయి సూటిగా ప్రశ్నించారు. రాఘవి చలపతివంకా సాభిప్రాయంగా చూసినవ్వింది. అంతట చలపతి వివరించాడు.

"పిన్ని రాదటనాన్నగారూ !"

పద్మనాభంగారు ఇంచుమించు అప్రయత్నంగానే అడిగారు.

"ఎందుకు రాదూ ?"

చలపతి జేబులోంచి ఒక ఉత్తరాన్ని తీసి అందిస్తూ.

"చిన్నాన్న ఉత్తరం వ్రాశారు" అన్నాడు నెమ్మదిగా. కాని పద్మనాభంగారు ఉత్తరం అందుకోకుండానే అడిగారు.

"ఏమని"

"ఇంకోసారి వెళ్లవచ్చుననీ తనకు హోటలు భోజనం పడటం లేదనీ అందుచేత ఒంట్లో బాగు లేదనీ"

ఈసారి పద్మనాభంగారు ధోరణి మారుస్తూ అన్నారు.

"అదా! సరే నువ్వు వ్రాయి. 'చిన్నాన్నా! నీవుహోటల్లో పదేళ్లు భోజనాలు చేసి ఉన్నావుటా...అందుచేత నీకుహోటల్ భోజనం బాగానే పడుతుందీ. పోతే అజీర్ణమో భోజనంవల్ల కాక ఇంకొకదానివల్ల వచ్చిఉంటుందీ !'అని వ్రాయి"

పద్మనాభంగారిచ్చిన జవాబు చూసి చలపతి పిన్ని ముఖంలోకి చూశాడు. పిన్ని ముఖం మెల్లన చేసుకొంది.

పిదపకొంతసేపు ముగ్గురూ మౌనంగా నిలచిపోయాక పద్మనాభంగారడిగారు.

"ఏమమ్మా నీకింకా సందేహం పోలేదూ ?"

ప్రశ్న ఇట్లా సూటిగా వచ్చేసరికి రాఘవి తలవంచుకొని అన్నది.

"ఈసారికి పోనివ్వండి. ఇంకోసారి వస్తాను"

"అదిసరే ! ఇంకోసారి ఎల్లానూ వద్దువుగాని, ఇప్పుడు రావడానికేం ?"

రాఘవి నవ్వుతూ జవాబిచ్చింది. "ఆయన వద్దన్నట్టు వ్రాశాక వస్తే మనకు కష్టపెట్టుకుంటారని"

కాని పద్మనాభంగారా నాడెందుచేతో ఎవ్వరినీ ఎన్నడూ నిర్బంధించనంతగా నిర్బంధించసాగారు. ఆయనన్నారు.

"ఇంతకూ అసలు సంగతి వాడు వ్రాయలేదు కదూ!"

రాఘవి దీనికి జవాబుగా దలపతివంక చూసింది. దలపతి మళ్ళీ వెనకటి ఉత్తరాన్నే అందివ్వబోతూ

"వ్రాశారండీ ఇదుగో" అన్నాడు. కాని పద్మనాభంగారు ఈసారి కూడా ఆ ఉత్తరం అందుకోకుండానే జవాబిచ్చారు.

"అది మీ పిన్ని వ్రాయించింది! మీ పిన్ని ఇక్కడినుంచి వ్రాస్తేకదూ వాడు దానిపై అలా వ్రాశాడూ!"

ఈ అస్త్రం బాగానే పనిచేసింది. దెబ్బతో రాఘవి సామాను సర్దసాగింది.

* * * * *

ఆనాడు సాయంకాలానికి లక్ష్మమ్మగారు కొడుకు కంప్లె పడటంలోనే కంప్లెనీళ్లు త్రిప్పుకుంటూ వాడిని దగ్గరకు తీసుకున్నారు. తరువాత తమ కుడ్క హస్తాలను చాచి రాఘవి చేతిలో చిట్టిని నందుకున్నారు.

రాఘవితో ఆమె గద్గదకంఠంలోనుంచి ఒక్కమాట మాత్రం పలికిగారు—'ఏమమ్మా' అని. అంతే తరువాత కళ్ళనీళ్లు త్రుడ్చుకుంటూ నిలుచుండిపోయారు.

శారద వచ్చి పిన్నితో మాట్లాడకుండానే చిట్టిని మాత్రం పెద్ద దిష్టాలతో పలకరిస్తూ చేతుల్లోకి తీసుకొని 'అయ్' తీసుకపోయింది. దానికి పార్శ్వశులు అక్కడే నిలుచుని—ఒడ్డున పడిన చేప స్థితిలో కొట్టుకుంటున్న రాఘవివంకా పరిపుష్ట శరీరయై శోకం మూర్తీభవించినట్టున్న తల్లివంకా విడిచి విడిచి చూస్తున్నాడు.

తరువాత పద్మనాభంగారు వచ్చి "సంతోషించక ఏడుస్తావేం? మంచి తెలివే" అంటూ మందలింపు నటించాక గాని లక్ష్మమ్మగారు నిగ్రహంకోసరం ప్రయత్నం చేయలేదు. అప్పుడు కన్నీళ్లు తుడుచుకొని రాఘవిని వెంటబెట్టుకొని పెరటి వరండాలోకి వెళ్లిపోయారు.

రాఘవి పుట్టిన ఇంటివారి క్షేమ సమాచారాదులు విన వెనుక రాఘవీ భాస్కరాలు అక్కడకు వచ్చిన నైనాలూ దలపతి జబ్బునుగురించీ కారణాలగురించీ ప్రస్తావించారు. రాఘవి వివరాలు చెపుతూఉంటే మధ్యలో లక్ష్మమ్మగారు మళ్లా కంటనీరు పెట్టుకుంటూ ఆరంభించారు. ఆమె శోకార్ద్రకంఠంతో చెప్పసాగారు.

"అతను అప్పుడే చూచాయగా చెప్పాడు. కాని నేను గ్రహించలేకపోయాను...గ్రహించి మాత్రం చేయగలిగింది ఏమున్నదిలే! ఆయన కెంత తోస్తే అంత. ఒకరు చెపితే వింటారా ఏమైనా..."

—అంటూ చటన ఒక పెల్లువ దుఃఖం రాగా అందు మునిగి తేలుతూ స్పష్టాస్పష్టపు మాటలతో అన్నారు—

"ఈ యింటిపెద్దలు చేసిన ఏ పుణ్యఫలమో కొడుకులబట్టి వాడికి భగవంతుడా బుద్ధి పుట్టించాడు. లేక వాళ్ల చిన్నాన్న దగ్గర కూడా వాడికట్లాటి భయమే ఉంటే ఏనాడో ఒకనాడు చెప్పిపెట్టకుండా కళ్లు మూసేసేవాడు."

—అంటూ కంఠం పూడుకుపోగా క్షణమాగి నిగ్రహం చిక్కాక దీర్ఘ నిశ్వాసాలు విడుస్తూ అన్నారు—

"ఎందుకూ తల్లి తండ్రి—ఉన్నాం పేరుకి. వాడికి కష్టానికి కొగలిగామా. సుఖానికి కొగలిగి గామా! సుఖంలోనూ కష్టంలోనూ కూడా మీరే తల్లీ తండ్రీ అన్నాయను. అతను తండ్రి వాడి కష్టసుఖాలు కనుక్కుంటే నువ్వు తల్లివై వాడికి చాకిరీ చేశావు. పేరుకు మాత్రమే మేము తల్లీ తండ్రీ!" లక్ష్మమ్మగారాగారు.

గంభీరహృదయయైన ఆ మాతృమూర్తి అమేయమైన తన కృతజ్ఞతను వ్యక్తీకరించిన ఆ పద్ధతి ఎంత సహజంగానూ నిరాడంబరంగానూ ఉన్నదంటే వక్రదృష్టికలవారల కది ఈర్ష్య అనిపించేట్టుంది.

తరువాత ఆనాడూ—ఆనాడే కాదు ఆ వెనుక వారం పది రోజుల వరకూ కూడా తాము గడచిన సెలవులా పష్ట తపనలూ వేదనలూ ఒప్పించుకూ ఒకరికొకరు వర్ణించుకోవడంతోనే సరిపోయింది.

18

జీవితం బహు విచిత్రమైనది. కొన్ని నాళ్లు సుఖం కొన్ని నాళ్లు కష్టం కొన్ని నాళ్ళు ఆనందం మరి కొన్ని నాళ్ళు దుఃఖం. మళ్లా అందులో పర్యవిపర్యాలు. అందులో ఎప్పుడు ఎందుకు ఏది వస్తుందో తెలియదు. తెలుస్తుందనుకుంటాంగాని నిజంగా తెలియదు.

రాఘవి వచ్చి అప్పటికి సరిగా పదిహేను దినా లయ్యింది. ఈ పదిహేనురోజులలో ఆమె మూడుసారులు ప్రయాణమయ్యింది మూడుసార్లు పద్మనాభంగారే ఆపేశారు. మొదట సంవహించిన లక్ష్మమ్మగారితో ఆయన అనేవారు.

మొదట "వచ్చి నాలుగురోజులైనా కాలేదు అప్పుడేనా ?" అన్నారు. అట్టి నాలుగులు రెండు గడవగా రెండవసారి "వాడలిగాడేమో ఆ అలకతీరి వచ్చి తీసుక వెళ్ళనీ పోండపేల?" అన్నారు. మూడవసారి కూడా మళ్లా ప్రయాణం విషయం వచ్చేసరికి ఆయనా రాఘవినే ఎదుటికి రప్పించుకొని "ఏమమ్మా యిక్కడ నీకు మీ నాన్నగారి ఇంటిలోలా గడవటం లేదేమిటి? ఇంటికి ఇంటికి అంటావుట నీ ఇల్లెక్కడ ఉన్నదీ?" అంటూ ప్రశ్నించి ఊరుకున్నారు.

రాఘవికి చివరకు కోపం తెచ్చుకోవడానికైనా వీలులేకపోయేసరికి ఏడుపువచ్చి ఊరుకుంది. ఆమె ఎవ్వరూ చూడకుండా చూసి ఒకసారి ఏడ్చేసింది.

సరిగా ఆ మరునాడే శ్రీకాకుళం నుంచి ఒక ఉత్తరం వచ్చింది. కాని ఆ సరికి రాఘవి కుంపటి బరువు దించుకొని ఉంచటం చేత బాగానే ఉన్నది. లేకపోతే ఆ ఉత్తరమట్లా వచ్చినందుకు ఇంత మంచి రాఘవీ అకస్మాత్తుగా చెప్పెద్దె ఊరుకుందును. ఇప్పుడో మంచిది మరింత మంచిదయ్యింది.

ఉత్తరం వచ్చినది మధ్యాహ్నంవేళ అసరికి తోడికోడళ్లిద్దరూ పిల్లలూ ఆ ఇంటి పెరటివరండాలో కూర్చుని ఉన్నారు. పద్మనాభంగారు ఉత్తరాన్ని తీసుకవచ్చి భార్యకు చూపుతూ "ఏమా మరిది ఉత్తరం వ్రాశాడు" అన్నారు ఏదో అభిప్రాయం ధ్వనింపచేస్తూ. ఈ వార్త ఇద్దరు ఆడవాళ్ళకూ, పిల్లల్లో ఇద్దరి పెద్దవాళ్ళకూ [illegible] చేసింది. అయితే ఇందులో నిజమైన [illegible] ఎవరు చూపాలో వారిముఖానే అది తక్కువగా కానవస్తోంది.

లక్ష్మమ్మగారడిగారు.

"ఏమనీ?"

"ఏదో నువ్వే చదువుకో" అంటూ ఆ ఉత్తరం అక్కడ పడవేసి చిన్న పట్టెంట వాల్చిఉన్న మంచంమీద కూర్చున్నారు. అక్కడనుంచి వారికి ఒక్క లక్ష్మమ్మగారి ముఖమే అగపడుతుంది. తక్కినవారంతా గోడచాటున ఉన్నారు.

లక్ష్మమ్మగారు ఒక నిష్ఠురవాక్యంతో భర్తను నిందించి తరువాత రాఘవిని చదవమన్నారు. పద్మనాభంగారి ముఖాన హాసరేఖ వెలిసింది. కాని చివరికా ఉత్తరాన్ని చలపతే చదివాడు. ఆద్యంతాలు విడిస్తే ఉత్తర మిట్లా ఉన్నది.

"స్కూళ్లు తెరచి ఈసరికి అప్పుడే పదిహేను రోజులయ్యింది. వెనక చలపతి ఈ యాడాది పాసైనట్టు వ్రాసిన ఉత్తరం అందే ఉంటుంది. వాడి T. C. కూడా శ్రీకాకుళంనుంచి తెప్పించేశాను. మీరు వాడిని పంపడమే తరువాయి. ఇప్పటికే చాలా ఆలస్యమయింది. తక్షణం పంపవలెను..."

చలపతి ఆగిపోయాడు. లక్ష్మమ్మగారు "ఊఁ" అంటూ ఊఁ కొట్టారు. అయితే చిన్నప్పుడు విన్న నూది నూతిలోపడ్డ కథలా ఎన్నిసార్లు ఊకొడితే మాత్రం ఉత్తరంలోకి క్రొత్తగా అక్షరాలెలా వస్తాయీ. చలపతి అదే అన్నాడు.


"అంతే మరి లేదు"

కాని లక్ష్మమ్మగారు నమ్మలేదు. పైగా "తప్పు వెధవా! నువ్వు హాస్యాలాడ కూడదు" అంటూ మందలించ సాగారు. అయితే ఆ భ్రమ ఎంతోసేపు సాగలేదు. చలపతి శారదా ఒట్టువేసి చెప్పబోయేసరికి ఆమె నమ్మక తప్పిందికాదు. అంతట ఆమె క్షణకాలం ఆలోచించి "ఎట్లాగైనా మీ అన్నదమ్ములకు దాక్షిణ్యంగాని న్యాయంగాని లేవు" అన్నారు కటువుగా. పద్మనాభంగారు ఊరుకోలేదు. కవ్వించి విడిచారు. ఆమె అన్నారు "కాదూ—ఆ అమ్మాయి మన్ని యేం చేస్తుంది? మీరేమో బలవంతంచేసి తీసుక వచ్చేశారు. ఎన్నిసార్లు పోతానన్నా వెళ్లనివ్వ రాయెను. యింక ఆయనగారు అలిమీదకోపం రోలుమీద చూపాడన్నట్టు మీమీదకోపం చూపటం చేత కాక ఆవిడమీద చూపటమేమిటీ?"

పద్మనాభంగారు ఆమె అమాయకతకు నవ్వుకుంటూ మరి కాస్త సేపుకూడా ఆడించాక అన్నారు.

"నీకేం పిచ్చా! ఆ ఉత్తరం అట్లా వ్రాయటంలో అర్థం నీకు తెలియకపోతే మీ చెల్లెల్ని అడుగు చెప్తుంది." అంటూ క్షణ మాగి "వీడిలా బిర్రబిగిసినందుకు తమాషాచేసి ఉంచేవాడిని. అయితే పరిస్థితులు అంగీకరించకుండా ఉన్నాయి. లేకపోతే వాడన్నట్టు చలపతిని ఒక్కడినే పంపితే వాడికియింకొక చక్కటి పాఠమయ్యుండేది" అంటూ ముఖాన అటు అభిమానం యిటు శాంతం అటు ఆలోచనా ఇటు తర్కం ఇంకా అనేక భావాలూ సంకులంగా ప్రతిఫలిస్తుండగా అక్కడినుండి లేచివెళ్లి పోయారు.

ఆమరునాడు ఉదయాన్నే ఒక రెండెద్దులబండీలో రాఘవీ చిట్టి చలపతీ రైలుస్టేషనుకు ప్రయాణమయ్యారు. శకునాన్ని గమనించటానికై వీధివాకిట వచ్చి నిలచి, ఉన్న లక్ష్మమ్మగారు, దురగయ్యగారి చిన్నకోడలు మంచినీళ్ల బిందెతో ఎదురురావటం చూసి తృప్తిచెందిన ఆత్మతో లోనికి వెళ్లిపోయారు.



దివ్యదీక్ష



శ్రీ సామవేదం జానకిరామశర్మ

తడబడెడు గుండె, అడుగులు, నడికిరేయి
మూసికొనిపోయి చెన్నని మోల నిలువ
కటిక చీకటి హయశాలకడకు వచ్చి
శాక్యకులమణి మెల మెల్ల సంచరించె!

తన హృదయమ్ములోఁ గలుఁగు తాపము నిచ్చలు ప్రాణికోటిలోఁ
దనరెడు బాధనై, అసలు తాన తదీయము ప్రాణికోటినై
మనెడు మహాతపస్వియువమండనుఁ డిద్దమరేయి వేదనా
జనితభరమ్ము తోడుఁగొనిసాగ విచిత్ర పదక్రమంబునన్!

వెనుకను ముందుఁ బార్శ్వముల విస్తృతమైకడుఁ జుట్టునాంధ్యమున్
గని తొలగించుకోనయిన కార్యము నెంచుచు, లోని మోనలన్
గునుకుచు నున్న చెన్నని యకుంఠిత శీలుని దివ్యదాపునం
గని వెనుకాడి, ముందుఁజని, క్రమమ్మృదూక్తులఁ బెల్చె నాతఁడున్

"ఓయిప్రభూ! ఇదేమియిది యూహకురానిది? చిత్ర చిత్రమై
నాయనుభూతి సర్వమొక నాటకమయ్యెను! నేటిరేయి యే
దోయొక యద్భుతమ్ము మదితోఁచెడు, దివ్య పదమ్ములాదృతిన్
ఈయెడ కిట్లు సాగుటకు హేతువులన్ సెలవీయవే ప్రభూ!

ప్రభు వెంతధీరుఁడో పఱతెంచె నీరేయి
వెలుఁగులు జిమ్ము నీవీధి యేల?
స్వామి కారుణ్యమ్ము సాగివచ్చెను నేఁడు
శాంతమ్ము నాట్యముల్ సలుపునేల?
శాక్యసంతతి దృష్టిసారించె జగమెల్ల
నిశ్శబ్దతలు దెసల్ నిండునేల?
యువరాజు మనసులో యోచించె నేదియో
ఆనందవాయువు లీను నేఁ?
అన్నియనుకూలతలు రాశియైనయట్లు
కానిపించెడు; నేఁడుగాఁ బూనునవ్య
నవ్యరీతుల రాజ్యమ్ము దివ్యశోభ!
డెందమున కిది యెంత యానందరేఖ!

కనుల నేవోవింత కాంతులు పొడసూపె
విద్యుత్తు శోభల వీడనేమొ!
మేనిపై ధగధగల్ మిఱుమిట్లు గొలిపెడు
తరణి ప్రకాశమ్ము తరిగెనేమొ
ఆననమ్మున శోభలందగించెను క్రొత్త
లిందుబింబము కాంతి డిందెనేమొ!
తనుయష్టి పరివేషమును దాల్చెనవ్యమై
అగ్నికీలలు లుప్తమయ్యెనేమొ!
ఏమొ ప్రభువిప్పుడీ రేయి నిన్నినాళ్ల
విధముతోఁ జక క్రొంగ్రొత్త పథము నడచు
దివ్య తేజోవిలాసమ్ము దిద్దుకొనెను
అనుపమాద్భుత రమ్య మియ్యది తలంప!

చిఱునవ్వుల్ వెదజల్లుసామి! దయతోఁ జెప్పంగదే నీవమై
యరుదేరన్ గతమేమి? చూపులివి నాకాశ్చర్య సందేహముల్
కలవా కన్నులనన్న మాత్రముననే కార్యమ్ము సాధించు కిం
కరు లీరాకకు హేతు వేమియగు లోకమ్మెల్ల మేల్కాల్పుటల్!

పరమాద్భుత మియ్యది సుం
దర వదనంబెత్తి పలుకఁ దలఁచి యుడుఁగుటల్!
పరమాశ్చర్యం బియ్యది
శిరమెత్తియుఁ జూపు నిలుపఁ జేయకుడుగుటల్!

చాలు మౌనమ్ము చాలు నీవరికి మనసు
విప్పి చెప్పంగదే! నన్ను వేఱురీతి
దలఁతువో! ప్రేమసింధు లుదారగుణులు
శాక్యకులులన్న నుడికి సంశయము కలదె?

అదిగదిగో మహాప్రభువు లాస్యము విప్పిరి రాజసేవలో
ముదిమిఁగడించు నాదుతలపుల్ ఫలియించెను! ముత్తెపుంఝురుల్
కదలగసాగె! స్వామి కనుకంప జనించెను! సావధానతన్
మది పదిలించు కొందు" ననుమాటలు గౌతమ చక్రవర్తిలో

కదిలి, చెన్నని కండ్లలో మెదలిచూపు
లిట్టులుగనాదె గాంభీర్య ముట్టిపడగ
"శాక్యవంశమ్ము నీ ఋణ సాగరమ్ము
నధిగమించునో ఎన్నటికైనఁ జెన్న!

నీవాత్సల్యము నాయెడన్ అవధి లేనేలేనిదయ్యెంగదా!
సేవాధర్మము నీవ రూపము, త్వదాశీః ప్రాభవానన్యత్వముల్
గావన్ రాజ్యము నాఁడు నాఁటికి జగత్కల్యాణ సంపాదియై
తీగల్ సాగుచు నెల్ల రాజ్యముల నందీపించు నైజప్రభన్!

నామనసు రాచకార్యమ్ములందుకన్న
నన్యమునఁ బోదు. తండ్రి యాన్నారలనుము
పెద్దతనమాట నూహింప రద్దికాక
మెల్లి యో నేఁడొ భార మదెట్లొవడును!

ఈభారమ్మును మోవజాలనని యెంతే దూరముం బోదునో!
ఈభారమ్మును నేనమోతునని యెంతే దాపుగా నుందునో!
నాభావమ్మున రూపమేర్పడక చెన్నా! చిత్తసంక్షోభమై
శోభాహీనుఁడ నైతి నిద్ది నను సంశోధింపఁగా నెంచుఁబో!

పాలబుగ్గల నవ్వు పంట పండించెడు
పసిపాప లాలికించు భాగ్యరేఖ!
అవధి లేక యెడంద హత్తు నాలుమగళ్ల
రమ్యమౌ ప్రణయ సామ్రాజ్యశోభ!
విజ్ఞాన బీజముల్ వెదజల్లు బుద్ధిమ
దగ్రేసరుల మనోహర మనీష
ఆనందసుధ పంచునట్టి యుత్తమకావ్య
కన్యల సృష్టించు కవుల ప్రతిభ
ఏమి చిత్రమ్ము మన కండ్లయెదుట మృత్యు
భీకరోన్నత దంష్ట్రావిభిన్నమగుచు
మాయుటలు డెందమునకు నుమ్మలికఁ గూర్చు
తలఁచుటయు నిద్ది యెంత బాధాకరమ్ము!

నడయాడు శవమయి ముడుతల మేనితో
భయముఁ గూర్చెడు జరాప్రాభవమ్ము!
పాన్పువీడని యస్థిపంజరమ్ముగఁ జేసి
బాధ పెట్టెడు రుజాబహుళశక్తి!
ఆకలి మంటలు సోక మిక్కుటముగ
వెతపెట్టు దారిద్ర్య విలసనమ్ము!
స్వార్థ పంకిలదృష్టి సంచరింప యథేచ్ఛఁ
గుత్తుక లొరసెడి కోపవహ్ని
ఎల్లెడలఁ దాండవింప నా యుల్లమందుఁ
దత్తదనుభావములు తోఁచి తాపశాంతి
కలుఁగఁగాఁ బోదు. లోకమ్ము తెలిసి యెన్నఁ
డేని సుఖయించునా ఒకయింత చెన్న?

ఈ సర్వాపదలేను కారణముగా నీరాజ్య సంవాసులన్
గాసిం బెట్టునటంచు లోఁ దలఁతుఁ జెన్నా! అట్లయా. రాజుతా
వీసంబేనియు వీనిఁ బాపుటకుఁ బ్రావీణ్యమ్ము నార్జింపఁడో
దోసంబందును. వాని యాప్రభుతతో దుఃఖమ్ము యావారికిన్!

నాదుప్రజ—కాదు. లోకమ్మునందునున్న
యెల్లరును శాంతి సౌఖ్యాల నుల్లసిల్ల
చిన్నమెత్తైన త్యాగమ్ము చేయవలయు.
వలదనఁగ నీవు మాత్రమ్ము దలఁతు వాక్కు—!

ఆ నిరీక్షణమేమి చెన్నా! మదీయ
వాక్యముల యంతరార్థ సంపద నెఱింగి
సావధానుఁడ వగుము నీసాయమేను
కోరివచ్చితి కాదనఁగూడ దిపుడు!

ఈనడిరేయి రాజ్యము న హీనసుఖమ్ములు తల్లిదండ్రులన్
సూనుని, ధర్మపత్నిని యశోధరనున్ విడనాడి తాపసుల్
పూనెడు ధర్మమార్గమునఁ బోయి వసింతు నరణ్యసీమ; లో
కానకు శాంతి సౌఖ్యములు గల్గెడు మార్గ మెఱింగి వచ్చెదన్!

ఈమహాదివ్య దీక్షలో నించుకంత
సాయపడు మీవు హయముల స్యందనమున
సజ్జితముచేసి వేవేగ సాగిరమ్ము.
అశ్రువు లివేల! యువరాజు నాజ్ఞయిద్ది!”

అని పలికిన నిముసములో
వినిపించె రథమ్మురవము వీథులతుదలన్;
కనిపించె దివ్య దీధితి
వినువీథిన్ సురలు మునులు వేడుకఁ జూడన్.



★

ముఖము

మీ

విలాస

చిహ్నము

★







FAS-766

రాజా

స్నో

★ ముఖమును కాపాడును

★ ముఖ విలాసమును పెంపొందించును

MANYAM & CO., BANGALORE, MADRAS, MADURAI, BOMBAY.

ఫోన్ { ఆఫీసు : 85273
{ బ్రిక్ ఫీల్డ్సు : 55080

Telegrams : "SRIUMA"

SRINIVAS BRICK WORKS

శ్రీనివాస్ బ్రిక్ వర్క్సు

(నుంబల్ - పూనమల్లి హై రోడ్డు మీద)

ఆఫీసు:

5, లజ్ చర్చి రోడ్డు, మైలాపూరు, మద్రాసు.



గొప్పరకం స్టాక్ యిటుకలు
ప్లాట్‌ఫారం పోత యిటుకలు
తత్సంబంధమైన ఇతర పరికరములు

తయారు చేయువారు

ఆర్డర్లు వెంటనే గమనింపబడును. డెలివరీ శీఘ్రంగా చేయబడును.



బిల్డింగుల నిర్మాణపు పని తీసికొనబడును




మాతో సంప్రతించండి లేదా వ్రాయండి:

C. SRINIVASAN,

సి. శ్రీనివాసన్

ఇంజనీరింగ్ కంట్రాక్టరు

5, లజ్ చర్చి రోడ్డు, మైలాపూర్.



"నేను ప్రెసిడెంట్ వెజిటబుల్ హెయిరాయిల్‌ను ఉపయోగించి యున్నాను. అది కేశపోషణకు ఉత్తమమైనది, జుట్టును ఒత్తుగా పెంచుటయేగాక మెదడుకు చల్లదనము నిచ్చును."

PRESIDENT VEGETABLE HAIR OIL

RATHOD TRADING Co
SOWCARPET - MADRAS.1

ఆయిలు ఇంజన్లు - పంపుసెట్లు-
ఎలెక్ట్రిక్ మోటార్లు -
అన్ని ఇతర మెషినరీ సామాన్లు

ఎల్లప్పుడూ రెడీస్టాకునుండి ఇవ్వగలము.

★

నాణ్యతకు - మన్నికకు



"క్రిసాన్"

పంపులు • రహాట్లు
పుగాకు బ్యారన్ పొయ్యిలు

మాన్యుఫాక్చరర్స్:

అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ వర్క్స్

ప్రొ॥ పి. శివరామయ్య

కాన్వెంటు వీధి : : విజయవాడ.

ఫెర్గుసన్ సిద్ధాంతపు విశిష్టత

ఫెర్గుసన్ ట్రాక్టర్లు

కొని. వ్యవసాయంలో విప్లవం సాగిస్తున్న వేలాది రైతు సోదరులు నిరూపించగలరు!

★ ఎటువంటి పనికైనా ఫెర్గుసన్‌లో యంత్ర పరికరాలు కలవు.

★ ట్రాక్టరు ధర సామాన్యరైతుకు అనువైనది.

★ ట్రాక్టరుకు కావలసిన సర్వీసింగు రైతు ఇంటి దగ్గరనే చేసి ఇవ్వగలము.


గుంటూరు - ప. కృష్ణ - ఉ. గోదావరి జిల్లాలకు

స్టాకిస్టులు - సర్వీసింగు ఏజంట్లు:

ఫార్మింగ్ మెషినరీ & సర్వీసెస్

హెడ్డాఫీసు: జవహర్‌లాల్ రోడ్డు - విజయవాడ

బ్రాంచిలు: ఏలూరు-గుంటూరు-ఒంగోలు.



పండిత డి.గోపాలాచార్యులవారి

జీవామృతం



కన్నుల పండువైన సూర్యాస్తమయం, చల్లని సముద్రపుగాలి, వచ్చిపోయే నౌకలతో గూడిన ఆకర్షణీయమగు చక్కని సముద్రతీరం, ప్రక్కన ప్రేయసి! ఇవి ఎంత ఆనందాన్ని కల్గిస్తాయి! ఈ ఆనందానుభవానికి అత్యావశ్యకమైన దేహారోగ్యమును, ఉత్సాహమును ప్రసాదించగల "జీవామృతం" సాటిలేని అద్భుత బలవర్ధక ఔషధం.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్

మద్రాసు 17.

సాలార్ జంగ్ పురావస్తుప్రదర్శనశాల




'బెంజోనీ'—అనే శిల్పి చెక్కిన "రాఛెల్ (మేలిముసుగులో)" విగ్రహం.

హైదరాబాద్ సంస్థానంలో, నవాబ్ సాలార్ జంగ్ బహదూర్ గారికి కళాప్రియులని, పురావస్తు సేకరణ దక్షులనీ మంచి పేరుప్రతిష్ఠలున్నవి. వీరి పేరు మీర్ యూసుఫ్ అలీఖాన్. ఎచ్చటెచ్చటి, పూర్వ నవీన, ప్రశస్త వస్తు సేకరణంలో తమ జీవితమంతా గడిపారు. 1949 లో వారు మృతిపొందగా సంతు లేని కారణాన వారి జాగీరు ప్రభుత్వానికి వచ్చింది. ఆ కళా స్వరూపాలనన్నిటినీ, క్రమబద్ధంగా విభజించి, వేటికి వాటికి ప్రత్యేకస్థానాలు ఏర్పరిచి, రెండువందలఏండ్ల క్రింద మొగలయి శిల్పవిన్నాణంతో కట్టబడిన "దివాన్ దేవిడీ" అన్న ఒక మహాభవనాన్ని వాటికి నెలవు చేసి, సాలార్ జంగ్ మ్యూజియం అన్న పేరిట, కళామయమయిన పురావస్తు ప్రదర్శనశాలనుగా చేసి హైదరాబాద్ ప్రభుత్వం సాలార్ జంగ్ గారి కళాప్రియత్వానికి మెరుగు తెచ్చి, ఆ కళాపిపాసువుయెడ తమ శ్రద్ధాభక్తులను వెల్లడించారు. సాలార్ జంగ్ ఎస్టేటు కమిటీ అధ్యక్షులు శ్రీ పి వి. సుబ్బారావు గారు ప్రభుత్వం తరఫున, సాలార్ జంగ్ మ్యూజియమ్‌కు ఆర్ట్ ఎడ్వైజర్ గా శ్రీ వి. వెంకటాచలంగారిని ఆహ్వానించారు. ఈ ప్రదర్శనశాలలోని వస్తుప్రాశస్త్యాన్ని శ్రీ వెంకటాచలంగారు 'సాలార్ జంగ్ మ్యూజియమ్ సావనీరు' అన్న సంచికలో విపులపరిచారు. ఆ విగ్రహాలలో చిత్రాలలో ప్రశస్తవస్తువులలో కొన్నిటి ఛాయాచిత్రాల నిట ప్రదర్శిస్తున్నాము.

సాలార్ జంగ్ గారు, ఇటలీ, చైనా, ఫ్రాంసు, జపాన్, మొదలైన సర్వదేశాల పురాతన వస్తువులనే కాక, భారతీయ, పారసీక, మొగలాయి, పూర్వచిత్రాలను, శిల్పాలను, ఆధునికులైన చాగతాయి, దేవీ ప్రసాద్ రాయచౌదురి మొదలైన ప్రసిద్ధ భారతీయుల చిత్రాలనుకూడా తమ మ్యూజియంలోకి సేకరించారు.

పురావస్తుసేకరణలో, మంచిచెడ్డలను నిర్ణయించటం, రత్నపరీక్షవంటి బహుకుశాగ్రమైన జ్ఞాన విశేషం. సాలార్ జంగ్ గారు స్వతహాగా ఇట్టి జ్ఞాన సంపన్నులని, వీరి మ్యూజియమ్ వేయివిధాల వెలువరుస్తుంది.

ఇక్కడ ప్రచురించిన చిత్రాలలో భారత చక్రవర్తుల ఖడ్గాలు, వస్తువిశిష్టత గలవి. ఇటాలియన్ శిల్పాలు, ఐరోపీయ, పింగాణీవస్తువులు, కళాప్రాశస్త్యం కలవి. మింగ్ సామ్రాజ్యంనాటి చైనీయ విగ్రహం, కాన్ యుస్ విగ్రహం. దాక్షిణాత్య, కంచు విగ్రహాలు, మొగల పారసీకచిత్రాలు, భారతీయకళా ప్రశస్తికి ప్రత్యక్షచిహ్నాలు.




మధుర శిల్పులు చెక్కిన దారు చెక్కడములు—19 వ శతాబ్దమునాటిది.



'సోమస్కందుడు'—దాక్షిణాత్య కంచువిగ్రహము 18 వ శతాబ్దమునిది.



విరాజ్ వద్ద కృష్ణుడు (కాంగ్రే చిత్రము)



"దీపావళి"— షాజహాన్ కొలువునాటి మొగలాయీ చిత్రములనుంచి సేకరింపబడినది.




డ్రెస్డెన్ పింగాణీ బొమ్మలు—లూయీ XV (ఫ్రాంసురాజు) నాటివి.




మెఫిస్టోఫిలీస్ - మార్గరీటా - ఇటాలియన్ దారు విగ్రహములు.



క్వాన్ యిన్ (చైనా కంచువిగ్రహము)
(మింగ్ సామ్రాజ్యమునాటిది)



ప్రముఖఖడ్గాలు—చరిత్రప్రసిద్ధులు ధరించిన ఖడ్గాలు. ఈ మ్యూజియంలో సేకరించబడ్డవి. ఎడమనుంచి వరుసగా—1. తానాషా, 2. బహదూర్ షా, 3. టిప్పు సుల్తాన్, 4. ఔరంగజేబ్, 5. ఆసఫ్‌ఝూల ఖడ్గాలు.




భారతీయ దంతపు నగిషీ చెక్కడపు బొమ్మలు

నవనాగరిక భవనములకు **బీహైవ్‌వారి ఉక్కు గడపలు, గేట్లు**

ఫెన్సింగు నిర్మించి అందము చేకూర్చండి. అవి ఆకర్షణీయమైనవి. శ్రేష్ఠమైనవి.





వివరములకు:

బీ హైవ్ ఫౌండ్రీ ఇంజనీరింగ్ వర్క్సు,

స్ట్రక్చరల్ సివిల్, మెకానికల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు,

ఉక్కు కట్టడములు, ఉక్కు మొదలగు లోహపుపోతలు
మెషినరీ రిపేర్లు, చెరకు, నూనె, బట్టల మిల్లుల సామానులు.



ప్రొప్రయిటర్లు:

ఇండియన్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్.

"బీ హైవ్ బిల్డింగ్సు"

95, బ్రాడ్వే, మదరాసు.

ఫోన్: **2020**



Grams: "LUCKY"

బ్రాంచి: "కౌతా బిల్డింగ్సు"
గవర్నరుపేట, విజయవాడ.
ఫోన్: 327

ఆయిల్ మిల్సు: **ఎక్సెల్సియర్ ఆయిల్ మిల్సు.**
హనుమాన్లుపేట, విజయవాడ.

హైదరాబాద్ సంస్థానము ఆంధ్ర దేశముల ప్రజావసరములను ఇంకను ఎక్కువ సమర్థముగా తీర్చుటకు

వర్క్సు ఎక్స్టెన్షన్: **కౌతా స్టీల్ ప్రాడక్ట్సు**

రామవరప్పాడు, కృష్ణాజిల్లా.


త్వరలో విడుదల!
రాగిణీ వారి
ధర్మదేవత
శాంతకుమారి.. లలిత... గిరిజ... లక్ష్మీప్రభ..
లింగమూర్తి.. ముక్కామల... రేలంగి..
రామ్మూర్తి... మాస్టర్ మోహన్
స్టూడియో వాహిని
డైరెక్టర్ పి.పుల్లయ్య

రేచెర్ల వెలమ ప్రభువులు - వారి సాహిత్య సేవ



శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ

రాజగిరి, దేవగిరి అనునవి హైదరాబాదు రాజ్యమునందలి తెలంగాణాలోని సుప్రసిద్ధ గిరి దుర్గములు. అవి నేడు రాచకొండ (రాజుకొండ) అని, దేవరకొండ అని వ్యవహృతము లగుచున్నవి. వీటిని క్రీ. శ. పదునాలుగవ, పదునైదవ శతాబ్దులలో రేచెర్ల వంశజులైన వెలమ ప్రభువులు పరిపాలించిరి. పదునాలుగవ శతాబ్దికి పూర్వము కూడ ఈ రేచెర్ల కులజులున్నట్టు తెలియుచున్నను వారు ఓరుగంటి కాకతీయ మహీపతుల సైన్యాధిపతులుగ నుండినట్లు తెలియును కాని రాజ్యము లేలినట్లు తోచదు.

రేచెర్ల వంశజుల చరిత్రమును తెలిసికొనుటకుగల పరికరములు చాల తక్కువ. వీటిలో ముఖ్యమయినవి శాసనములు. ఇవి యన్నియు తెలంగాణాలోనే యున్నవి. ఇవి ఇంకను పూర్తిగ బయలుపడలేదు; వీటి సంపాదనమునిమిత్తము తగిన కృషియు జరుగలేదు. ప్రకటితములయిన శాసనములైనను సుపరిష్కృతములు కాక దోషభూయిష్ఠములుగ నున్నవి. అయినప్పటికి ఈ శాసనములవలనను, ఏతద్వంశజులమీద కవులు, భట్రాజులు చెప్పిన చాటువులను సేకరించి కూర్చిన సంకలనగ్రంథము 'వెలుగోటివారి వంశావళి'వలనను, ఈ రెంటిని పురస్కరించుకొని నవీనముగ విరచింపబడిన 'వెలుగోటివారి వంశచరిత్రము'వలనను ఈ వెలమ ప్రభువులనుగురించి మనకు కొంత తెలియవచ్చుచున్నది.

శాసనములీవంశమును ఎఱదాచ నామాంతరముగల దాచానాయనినుండియే యభివర్ణించినను 'వెలుగోటివారి వంశావళి' అంతకు పూర్వము మూడు తరములను గూడ తెలిపి, చెవిరెడ్డి యను నామాంతరముగల భేతిరెడ్డి యను భేతాళరెడ్డిని ఈ వంశమునకు మూలపురుషుని జేయుచున్నది. కాని రాచకొండ నేలిన వెలమ రాజన్యుల కెవరికిని రెడ్డియను నుపపదము లేదు. వారు పద్మనాయకులు కాని రెడ్లు కారు. ఇది 'వంశావళి'ని కూర్చునాటికి రేచెర్లవారి పుట్టుపూర్వోత్తరములు మఱచిపోవుటవలన జరిగిన పొరపాటుగ గాన్పించును. చెవిరెడ్డి యను భేతాళరెడ్డి కాలము నాటికి అనుమనగల్లు, పిల్లలమఱ్ఱి ప్రాంతములను పాలించుచుండిన రెడ్డిమన్నీలు రేచెర్ల గోత్రులే కలరు. వారిలో నాడు భేతిరెడ్డి సుప్రఖ్యాతుడు. ఈ వెలమ ప్రభువుల జన్మస్థలము కూడ మొదట అనుమనగల్లు (ఆమనగల్లు) ప్రాంతమే. ఈ కారణమున 'వంశావళి'ని కూర్చినవారు రేచెర్ల గోత్రులు, అనుమనగల్లు పురవరాధీశ్వరులు రెడ్డిమన్నీలు కలరని తెలియక వారిలోని భేతిరెడ్డిని దీసికొనివచ్చి యొక గాథ కల్పించినట్లు తోచుచున్నది. ఈ కారణమున గావచ్చును రేచెర్లకుల సంభూతులైన పద్మనాయక భూవరుల ప్రాథమిక కారణ వివరణములు తబ్బిబ్బుగ నున్నవి. ఈ విషయమునుగురించి యిచట నింతకంటె చర్చించుట అనావశ్యకము.

మూలపురుషుని విషయమును వదలివేసినచో ఈ వంశమున మొదటివారుగ తెలియవచ్చు వెలమప్రభువులు దామ, ప్రసాదిత్య, రుద్రనాయకులు. వీరందరును ఓరుగల్లు రాజధానిగా ఆంధ్రదేశమును బరిపాలించిన కాకతి గణపతిదేవచక్రవర్తి కొలువు కొలిచినవారు. గణపతి దేవుని మరణానంతరమున కొందరు కాకతీయ సేనానులును, సామంతులును అతని కూతురైన రుద్రమదేవి రాజ్యమునకు రాకుండ జేయుటకు ప్రయత్నించినపుడు ప్రసాదిత్య నాయకుడు ఆమెకు కుడిభుజమై నిలిచి ఎదిరి పక్షము వారి నోడించి ఆమెను సింహాసన మెక్కించె ననియు, ఈ కారణమున నాతడు మహారాజ్ఞి యైన రుద్రమదేవివలననుండి 'కాకతి రాజ్యస్థాపనాచార్య', 'రాయపితామహాంక' బిరుదములను బడసె ననియు చెప్పుదురు. ప్రసాదిత్యుని సోదరులైన దామానాయక, రుద్రనాయకులనుగురించి కాని, దామానాయని కుమారులైన వెన్నమనాయక, సబ్బినాయకులనుగురించి కాని మన కేమియు దెలియదు. వెన్నమనాయని కుమారుడు ఎఱదాచనామాంతరముగల దాచానాయడు. ఈ తండ్రికొడుకు లిరువురును మహారాజ్ఞి రుద్రమదేవి యనంతరమున ఓరుగంటి సింహాసనమునధిష్ఠించిన కాకతి ప్రతాపరుద్రదేవ చక్రవర్తి సేనానులు. దాచానేడు కాకతీయులకును పంచపాండ్య భూవరులకును క్రీ. శ. 1316 లో కాంచీపురమున జరిగిన మహాసంగ్రామములో తన శౌర్య ప్రతాపములను జూపి పాండ్య దళములను పాఱద్రోలి విజయము చేకొన్నందుకు ప్రమోదభరితాంతరంగుడై ప్రతాపరుద్రావనిపుడు అతనికి పంచపాండ్యదళవిభాళ బిరుదము నొసంగి యాతనిని సత్కరించెను. దాచానేని కుమారులలో సింగమనేడు ప్రసిద్ధుడు. ఇతడు అశితి వరాల సింగమనేడని ఖ్యాతి వహించెను. ఈతని కాలములోనే ఓరుగల్లు ముసల్మానుల వశమై తెలుగుదేశమంతయు క్రీ. శ. 1323 లో ఢిల్లీ పాదుషా యధికారముక్రిందికి వచ్చినది. కాని

యది ముస్లిం పరిపాలనలో అట్టికాల ముండలేదు. పది పదునైదు సంవత్సరములలో మరల ఆంధ్రులు ముస్లిం పరిపాలకులను జయించి తెలుగు దేశము నంతను తమ స్వతంత్రపరిపాలనక్రిందికి తెచ్చుకొనిరి. ఆంధ్రులు స్వాతంత్ర్యమును సంపాదించుకొన్న పిదప తెలుగుదేశములో వెలసిన చిన్న రాజ్యములలో రాచకొండ రాజ్య మొకటి. సింగమనేడీ రాజ్యమునకు పునాదులు వేసెనుగాని యతడు క్రీ. శ. 1361 లో రాజ్యవిస్తరప్రయత్నముననే హతు డయ్యెను.

రాచకొండ రాజ్య సంస్థాపి సింగమనేని కుమారుడు అనపోతానేడు. ఇతడు తన తండ్రి సంపాదించిన రాజ్యమున కొక రూప మిచ్చి ఆమనగంటినుండి రాచకొండకు రాజధానిని మార్చి దానిని దుష్ప్రాపమైన మహాదుర్గము గావించెను. ఇతడు తన సోదరుడు మాదానేని దేవరకొండదుర్గమున కధిపతిని చేసెను. నాటినుండి అనపోతానేని సంతతివారు రాచకొండప్రాంతమును, అతని సోదరుడు మాదానేని సంతతివారు దేవరకొండ ప్రాంతమును పరిపాలించిరి. క్రీ. శ. 1369 నాటికి ఓరుగల్లు, త్రిభువనగిరి (భోనగిరి) మొదలైన దుర్గము లన్నియు అనపోతానేని యధికారము క్రిందికి వచ్చినవి. అంతటినుండి తెలంగాణా యంతటకును రేచెర్ల పద్మ వెలమ ప్రభువులు అధిపతులైరి. ఈ రేచెర్లవంశజులు అనపోతానేని నుండి—అనపోతానేని తనయుడు కుమార సింగమనేడు ఇమ్మడి సింగమనేడు, ఇతని కుమారుడు ఇమ్మడి అనపోతానేడు కుమారాన్నపోత నవీనబాణుడు, ఇతని పుత్రుడు వసంతభూపాలక శేఖరు సోదరుడగు ముమ్మడి సింగపపాలుడు అను—నాలుగు తరములవారు మాత్రమే రాచకొండను పరిపాలించిరి. కొండవీడు, రాజమహేంద్రవర రాజ్యములను పాలించిన రెడ్డి నృపతులును, కర్ణాట సామ్రాజ్యాధిపతులైన విజయనగరాధీశ్వరులును ఈ రేచెర్ల వెలమ భూభుజులకు సమకాలికులు. వీరిలో రాజగిరిదుర్గాధిపతులును కొండవీటి రెడ్డిమన్నీలును అసామాన్యమైకతో సాహిత్య సేవ చేసినవారు.

రాచకొండ, దేవరకొండ జననాథులు గొప్ప కవులను, పండితులను పోషించుటయే కాక వారిలో కొందరు స్వయముగా కవులై గ్రంథములను రచించిరి. ఈ రాజన్యుల కాలమున సంస్కృతాంధ్ర సాహిత్యములు రెండును పరిపూర్ణముగ వర్ధిల్లినవి.

రాచకొండప్రభువరులలో ప్రప్రథమమున పేర్కొనదగినవాడు అనపోతానేని కుమారుడైన కుమారసింగభూపాలుడు. ఇతడు పండితాఖండలుడు, 'లలితకవితావిలాస చతురాసను'డు, అలంకారశాస్త్ర పారంగతుడు. ఇతడు 'రసార్ణవ సుధాకర' మను పేర నొక యలంకార గ్రంథమును, 'సంగీత సుధాకర' మను పేర శార్ఙ్గదేవ విరచితమైన సంగీత రత్నాకరమునకు వ్యాఖ్యయును, కువలయావళీ నాటకాంతరమునం బరగు రత్నపాంచాలిక యను నాటకము సంస్కృతమున రచియించి తన వైదుష్యమును కవితాప్రాగల్భ్యమును వెల్లడించి గొప్ప యశస్సు నార్జించెను. ఈ మహీపతి రచియించిన గ్రంథములు నష్టమైపోయినవి పోగా ఇప్పటికి మిగిలియున్నవి యీమూడే. సర్వశాస్త్రములయందును, సర్వకళలయందును ఈ మహారాజునకుగల ప్రజ్ఞాపాండిత్యములవలన గావచ్చును ఇతనికి సర్వజ్ఞుడని సర్వజ్ఞచూడామణి యని బిరుదములు కలవు. ఈ కవిచంద్రుని యాస్థానము నలంకరించిన కవివతంసులును పండితులును అగు విశ్వేశ్వర, అప్పయార్యులు తమ గ్రంథములయం దీ ప్రభువును సర్వజ్ఞుడని, సర్వజ్ఞచూడామణి యని సంబోధించియున్నారు. కాని యీ ప్రభువరేణ్యుడు మాత్రము తాను రచించిన గ్రంథములలో ఈ సర్వజ్ఞ బిరుదమును వాడుకొనియుండ లేదు. వాటిలో ఇతని ఆంధ్రమండలాధీశ్వర, ప్రతిగండ భైరవాది బిరుదములే కానవచ్చును.

కుమారసింగ భూపతి కృతులు మూటిలో రసార్ణవసుధాకరము అలంకార శాస్త్రము ప్రసిద్ధమయినది. సింగభూపాల విరచితమగుటవలన సింగభూపాలీయమనియు దీనికి పేరు. మూడు విలాసములుగల ఈ గ్రంథమున గ్రంథకర్త నాట్యవేదోత్పత్తి కథనము, నాట్యరస లక్షణములు, నాయకానాయక లక్షణములు, శృంగారరస విభావానుభావాదులు, రీతివృత్తి ప్రవృత్తిగుణాది విషయములు, దశరూపకములు మొదలైనవానిని నిరూపించియున్నాడు. తన గ్రంథములలోనుండి కంటె లక్ష్యములకు ఇతర కవి విరచితములైన కావ్యములనుండియే యితడు శ్లోకముల నధికముగ నుదాహరించెను. మఱియొక విశేషమేమన, ఇతడు అంధప్రాయముగ ప్రాచీనుల మతము నవలంబింపక కొన్ని కొన్ని విషయములలో క్రొత్తదారి త్రొక్కెను. ఈ గ్రంథము వచ్చునాటికి పండితులలో బహుళ ప్రచారమున నుండిన గ్రంథము భోజమహారాజ విరచితమయిన సరస్వతీకంఠాభరణము. సింగమనేడు కొన్ని కొన్ని విషయముల భోజమతమును ఖండించుచువచ్చెను. ఇది యీ గ్రంథము నందలి నవ్యత. సింగమనేడు రసాలంకారాదులనుగూర్చి ప్రాచీన మతమునకు భిన్నముగ స్వీయాభిప్రాయములను సహేతుకముగ చర్చించి వెల్లడించుచు వచ్చెను. ఈయుక్త విషయములవలన నీ సాహిత్య రంగమునందలి యీతని సర్వతంత్రస్వతంత్రత, ప్రజ్ఞాపాటవము, ధీవిశేషము వ్యక్తమగుచున్నవి. వ్యాఖ్యాతృశిఖామణియైన కోలాచలము మల్లినాథసూరి ఆయాయి సంస్కృత కావ్యములకు తాను రచించిన వ్యాఖ్యలయందు ఈ రసార్ణవసుధాకరము లోని శ్లోకముల నుదాహరించి ఈ గ్రంథమునకు ప్రామాణికతాముద్ర వేసినాడు. ఈ రసార్ణవసుధాకరము ప్రాతప్రతి తొలుదొల్త తిరువాన్కూరు సంస్థానమున లభించినది. చక్కగ పరిష్కృతమై ముద్రితమైన ఈ గ్రంథము[1] ప్రతు లిప్పుడు సులభములే. సింగభూపాలు డీ గ్రంథమును ప్రాయికముగా క్రీస్తుశకము పదునాలుగవ శతాబ్ది యుత్తరార్ధమున విరచించెననుటకు కారణము కలదు. ఈతని యాశ్రితుడయిన విశ్వేశ్వరకవి తాను రచించిన చమత్కారచంద్రిక యను నలంకార గ్రంథమున రసార్ణవసుధాకరమును తఱచుగా నుదాహరించును. ఇందువలన చమత్కారచంద్రికకు పూర్వమే రసార్ణవ సుధాకరము విరచింపబడెననుట నిక్కము. విజయనగర రాజ

1. ఇటీవలనే శ్రీ శ్రీ శ్రీ పిఠాపురాధీశ్వరులు ఈ గ్రంథమును మూలానువాదములతో తెలుగున ముద్రించి ప్రకటించియున్నారు.

కుమారుడయిన రెండవ సంగమదేవరాయల నర్మసచివుడును, అతని బిట్రగుంట శాసన కావ్యకర్తయు నయిన భోగనాథుడు తాను రచించిన అలంకార సుధానిధి యను గ్రంథములో చక్రబంధమున కుదాహరణములుగ మాఘమునుండియు, చమత్కారచంద్రిక నుండియు కొన్ని శ్లోకముల నుదాహరించెను. దీని ననుసరించి చూడగా చమత్కార చంద్రిక తరువాతనే అలంకార సుధానిధి పుట్టినట్లు విస్పష్టముగా నుడువవచ్చును. బిట్రగుంట తామ్రశాసన కాలము శాలివాహనశకము 1278 (క్రీ. శ. 1356). అందువలన అలంకారసుధానిధి శాలివాహన శకము 1280, 1300 ల ప్రాంతాన, అనగా క్రీ. శ. 1358, 1378 లలో పుట్టియుండునని నిశ్చయింపవచ్చును. చమత్కారచంద్రిక అలంకారసుధానిధి కంటె పూర్వపుది. రసార్ణవసుధాకరము చమత్కారచంద్రిక కంటెను పూర్వపుది. ఇట్లగుటవలన నేవిధమున జూచినను రసార్ణవ సుధాకరము క్రీస్తుశకము పదునాలుగవ శతాబ్ది మధ్యభాగమునో లేదా యుత్తరార్ధము ప్రారంభమునందో రచింపబడియుండు నని తోచుచున్నది.

కుమార సింగనృపతి రెండవ కృతియైన సంగీత సుధాకర వ్యాఖ్యానము మిటీవలనే కొద్ది సంవత్సరముల క్రితము లభించినది. దీని వ్రాత ప్రతులు బరోడా, టికనీగు సంస్థానములందు లభించినవి. కాశ్మీర రాజ్యమునగూడ నొక ప్రతి యున్నట్టు వినుకలి. ఇట్టి సుప్రసిద్ధ గ్రంథరాజము లుత్తర హిందూస్థానమున గాని దక్షిణ హిందూదేశమున గాని ఎప్పుడెవ్వరు రచించినను అవి భారతీయ సంస్కృతి కలంకార ప్రాయములై భారత వర్షమునందలి వివిధ ప్రాంతములకు ప్రత్యంతర రూపమున యాత్రలు సేయుచుండెడివి. ప్రాచీన భారతీయులకు విద్యా విజ్ఞానములపై గల యాసక్తి యెట్టిదో తెలిసికొనుట కీగ్రంథ వృత్తాంతము చాలును.

సంగీత సుధాకరము క్రీస్తుశకము పదుమూడవ శతాబ్ది మధ్య ప్రాంతమునందుండిన శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరమను గ్రంథమునకు వ్యాఖ్య. శార్ఙ్గదేవుడు యాదవ వంశజుడైన సింగణుని (క్రీ. శ. 1209—1247) యాస్థానిక రత్న విభూషణమయిన సంగీత శాస్త్ర విశారదుడు. సంగీత సుధాకరము నందలి స్వరలక్షణము మాత్రము కలకత్తా నగరమున 1880 లో ముద్రితమయినది. ఈ ముద్రిత గ్రంథమునందలి ప్రకరణాంతగద్యము 'సింహ భూపాల విరచితాయాం...సంగీత సుధాకరాఖ్యాయాం' అని యున్నది. కాని యిటీవల లభించిన ఈ గ్రంథము ప్రత్యంతరములలో అధ్యాయాంత గద్య మొక యధ్యాయమున నొక రీతిగను, మఱియొక యధ్యాయమున మఱియొకరీతిగను ఉండి గ్రంథము భిన్నకర్తృకముగ గన్పట్టుచుండినను మొత్తముమీద దీనిని రచియించిన యతడు రేచెర్ల కులజుడు కుమారసింగ భూపాలుడనియే విద్వాంసులు నిర్ణయించియున్నారు. ప్రథమాధ్యాయము చివరనున్న గద్య మిది. 'ఇతి శ్రీ కర్ణాటాధీశ్వర మహారాజాధిరాజ శ్రీ గోపీనాథ ధర్మాధికార భట్ట శ్రీ నాగనాథ సుత శ్రీ గంగాధర విరచితాయాం సంగీత రత్నాకర టీకాయాం సంగీత సుధాకరాఖ్యాయాం స్వరగతాధ్యాయః ప్రథమః'. ఇట్లే తృతీయ, పంచమాధ్యాయముల చివర నుండు గద్యములవలన గూడ నీ టీకాగ్రంథము గంగాధరకృతముగనే తోచవచ్చును. కాని రాగవివేకము ద్వితీయాధ్యాయము చివర 'ఇతి శ్రీమదంధ్రమండలాధీశ్వర ప్రతిగండ భైరవ శ్రీ యనపోత నరేంద్రనందన భుజబలభీమ శ్రీ సింగ భూపాల విరచితాయాం సంగీత సుధాకరాఖ్యాయాం రాగవివేకాధ్యాయో ద్వితీయః' అని యున్నది. ఈ గద్యమే చతుర్థ, షష్ఠాధ్యాయముల చివరను గానవచ్చుచున్నది. అధ్యాయాంత గద్యము విషయ మటుండ వ్యాఖ్యానారంభమున అవతారికా శ్లోకములలో నైనను దేవతాదికస్తుతి తక్క రసార్ణవసుధాకరమునవలె గ్రంథకర్తృ వంశావతారక్రమవర్ణనము కానరాదు. ఈ క్రింది శ్లోక మొకటి మాత్రము కలదు.

అతిగంభీరే విషయే కతిపయ వేద్యేత్విహ గ్రంథే
సమ్యగ్వ్యాఖ్యా కుశలః సర్వజ్ఞః సింగభూప ఏవైకః ॥

ఈ వ్యాఖ్యయందలి యధ్యాయాంత గద్యములయందు పైని తెలిపిన విభేదము లేల కలిగినవో, గంగాధర గోపీనాథాదులెవ్వరో ఈ విషయము లింకను పరిశోధనవలన తేలవలసిన యంశములు. ఈ విభేదము లున్నప్పటికి చాలమంది చరిత్రకారు లిది కుమార సింగ భూపాల విరచితమనియే నిర్ధరించియున్నారు. ఇటీవలనే యిది అడయారు సంస్కృతి గ్రంథమాలలో ప్రకటితమయినది.

కుమార సింగభూపాల విరచితమైన తృతీయ గ్రంథము కువలయావలి యను రత్నపాంచాలిక. ఇది యొక నాటిక. రసార్ణవ సుధాకరమువలెనే యిదియును కొద్ది సంవత్సరముల క్రిందట తిరువాన్కూరులో దొరికినది. విజయనగరాధిపతుల కాలమున తెలుగు నాయకులు, రాచకొలుకులు దుర్గాధిపతులుగను సైన్యాధిపతులుగను, తదితర నియోగాధిపతులుగను దక్షిణదేశమున కరిగినపుడు వారి నాశ్రయించుకొనియుండిన సంస్కృతాంధ్రకవి పండిత కుటుంబములు కూడ అనేకములు వారితో 'దక్షిణాది'కి తరలిపోయినవి. ఈ కవి పండిత కుటుంబములతో గూడ నీ గ్రంథములును ఆ దేశముల కరిగియుండును; లేదా వీటి ప్రశస్తి ననుసరించి యా గ్రంథములకు ప్రత్యంతరములు వ్రాయించి మహారాజ పుస్తకాగారములయందు భద్రపఱుచుటయైన ఎక్కడనో మూరుమూలనున్న తిరువనంతపురమువంటిచోట నిట్టి గ్రంథములు దొరకుటకు కారణము కావచ్చును. ఈ నాటిక రాచకొండయందలి ప్రసన్న గోపాలదేవుని వసంతయాత్రామహోత్సవ సందర్భమున ప్రదర్శితమైనట్లు

'అనంగ పురవరుజ్జ్వల ప్రసంగ మంగలాయతనారంభ విరచిత కువలయతోరణ శ్రీ వితంబితరలతరాపాంగ నారవిలాసినీజన విరాజమానాం రాజశైలాభిధానాం రాజధానీ మధివసతిః ప్రసన్న గోపాలదేవస్య వసంతయాత్రా మహోత్సవే సముపస్థిత చేతసా సకలదిగంత సమాగతేన నాగరిక రాజసభాజనేన సభాజిత పురస్సర మిద మాదిష్టోస్మి..."

అను సూత్రధారాభిభాషణయు వలన వ్యక్తమగుచున్నది. సింగ ధరావరుని ప్రతిగండభైరవ భుజ్గనారాయణ బిరుదము లిందునుదాహృతములైనవి1.

ఈ గ్రంథములను రచించిన కుమారసింగ భూపతుడు సంగీత సాహిత్యములు రెండిటను అపార ప్రజ్ఞగల శేముషీ ధురంధరుడనియు, కవివరేణ్యుడనియు వచియింపకతీరదు. ఈ రాజ చంద్రుని యాస్థాని నలంకరించిన బొమ్మకంటి అప్పయాచార్యుడు ఒక గ్రంథమును లక్ష్య లక్షణవేదియైన కుమార సింగ భూపతి శోధించినచో దాని నిక ఇతరులు శోధించుటెందుకు? ఆగ్రంథము నితరులు శోధించినప్పటికి కుమారసింగ నృపాలుడు శోధింపని యెడల నేమి ప్రయోజనము, పండితులు దాని నాదరింపరని యర్థమిచ్చు నీ క్రింది

కుమారసింగ భూపేన లక్ష్య లక్షణవేదినా
శోధితశ్చేదయం గ్రంథః కిం శోధ్య శ్శేషకాంతరైః
కుమారసింగభూపేన యః కదాపి న శోధితః
స గ్రంథః శోధితోప్యన్యైః కిం వ్యవహ్రియతే బుధైః ॥

అను శ్లోకమున దన ప్రభువు గొప్పదనమును వ్యక్తీకరించెను; అంతియే కాదు,

కావ్యాలంకార నానార్థ తత్త్వ భావిత మానసః
కుమారసింగ భూపాల ఏక ఏవాస్తి నాపరః
కుమారసింగ భూపాల కృతయ స్తస్య నిత్యశః
వినయంతి ముదం దృష్ట్వా వృష్టాంతాః కృతినః పరమ్॥

అని కావ్యాలంకార నానార్థ తత్త్వ భావిత మనస్కుడు సింగ భూపాలుడొక్కడే, రెండవవాడు లేడని ఢంకామీద దెబ్బ కొట్టి చాటి చెప్పినాడు.

బొమ్మకంటి అప్పయాచార్యుడు అమరకోశమునకు వ్యాఖ్య వ్రాసెను. శిష్యహితార్థము అమర సింహనాథ విరచితమైన నిఘంటువునకు తాను వ్యాఖ్యానము చేయుచుంటినని ఇతడు గ్రంథారంభముననే వచించియున్నాడు. అప్పయాచార్యునికి మారపోత నామాంతరము కలదు. చూడు డీ క్రింది శ్లోకము.

వ్యాచష్టామరసింహనాథ రచితం గ్రంథం నిఘంటూత్తమమ్
ఖ్యాతం శిష్యహితార్థ మప్పయసుధీః శ్రీమారపోతాభిధః॥

అప్పయాచార్యుని శిష్యుడును, భారద్వాజుడైన నృసింహాచార్యుని నందనుడును అయిన హరిహర నామాంచితుడు అనర్ఘరాఘవ నాటకమునకును, తార్కిక రక్షాసార సంగ్రహమునకును వ్యాఖ్యలు రచించెను. ఇతడు పూర్వోత్తర మీమాంసలయందును, శబ్ద శాస్త్రమునందును గాఢ పరిశ్రమ చేసినవాడు. ఇతడు కూడ తెలంగాణా నివాసియే యగునేమో.

అప్పయసుధివలెనే రేచెర్ల సింగభూపాలుని యాస్థానము నలంకరించిన మఱియొక విద్వద్వరేణ్యుడు ఇదివఱలో చెప్పిన విశ్వేశ్వర కవి చంద్రుడు. ఇతడు సింగప్రభు కీర్తికాముదిగ చమత్కార చంద్రిక యను నలంకార గ్రంథమును రచియించెను. రేచెర్ల వంశాబ్ధి చంద్రుడైన సింగ నృపాలుని గుణోదాహరణముగా తానీ లక్షణకృతి రత్నము రచియించుచుంటినని గ్రంథకర్తయే చెప్పియున్నాడు. ఉదాహరణ శ్లోకము లన్నియు నీ కవి చంద్రుని కాశ్రయమిచ్చిన సింగమనేని గుణముల నభివర్ణించునవే. ఈ విధమున నిది ఏకావళి, ప్రతాపరుద్రీయములవంటి ఎనిమిది విలాసముల గ్రంథము. ప్రథమ విలాసమున వర్ణ, పద, పదదోషములును, ద్వితీయ విలాసమున వాక్య, వాక్య దోషములును, తృతీయమున అర్థ, అర్థ దోషములును, కావ్యభేదములును, చతుర్థమున గుణ, రీతి, వృత్తి, పాక, శయ్యా విశేషములును, పంచమమున రసమును, షష్ఠమున శబ్ద, సప్తమమున అర్థ, అష్టమమున ఉభయ అలంకారములను గూర్చిన చర్చ కలదు. ఇందలి విలాసాంత గద్య మిట్లున్నది.

"ఇతి సరససాహిత్య చాతురీధురీణ శ్రీవిశ్వేశ్వర
కవి చంద్రప్రణీతాయాం శ్రీసింగభూపాలకీర్తి
సుధాసారశీతలాయాం చమత్కారచంద్రికాయాం
వర్ణపదవివేకో నామ ప్రథమోవిలాసః"

భోజుని మతము ననుసరించి వచ్చిన కొద్ది యలంకార గ్రంథములలో నిది యొకటి. తన సరస్వతీ కంఠాభరణమున భోజుడు చెప్పిన గుణదోషాలంకారముల నన్నిటిని మొత్తము మీద విశ్వేశ్వరకవి యంగీకరించెను. అట్లని ఆ రెండు మతములకు నాతని మతమునకు వచ్చుటవట భేదములు లేకపోలేదు. కాని ఉభయులకు గల గొప్ప భేదము రస విచారమున గలదు. విశ్వేశ్వరకవి శాంతమును పరిహరించి రసము లెనిమిదింటినిమాత్ర మంగీకరించెను. రస విచారము నితడు భోజ ననుసరింపక స్వతంత్ర వృత్తిని జేసినాడు. రస విషయమున సింగభూపాల విశ్వేశ్వర కవులిద్దఱిది ఒకటే మతముగ గాన్పించును. ఏలన, రసములను గురించి సింగ భూపాలుడు తన రసార్ణవ సుధాకరమున పూర్తిగ చర్చించియుండుటచేత ఆ చర్చను తన గ్రంథమున విపులముగ జేయలేదని విశ్వేశ్వరకవి తెలుపుచున్నాడు. కావ్యపఠనానంతరము కలుగు సహృదయ హృదయానందమే చమత్కారమని చెప్పి, రమణీయార్థ ప్రతిపాదకమైన శబ్దము కావ్యమను జగన్నాథ పండితుని మతమునకు దారి చక్కజేసిన యలంకారగ్రంథ మిది2.

విశ్వేశ్వరకవి చంద్రుని గురువు కాశీశ్వరమిశ్రులు. ఈయన రసమీమాంస యను గ్రంథమును రచించినట్లు చమత్కార చంద్రికవలననే తెలియుచున్నది. ఈ రస మీమాంస యింతవఱకు దొరకలేదు.

1. ఇటీవలనే ఆంధ్రలిపిలో ఈ నాటికను శ్రీ శీతికా పురాధీశ్వరులు ప్రకటించియున్నారు. శ్రీ మథునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారును, శ్రీ వారిచే ననుజ్ఞాతులై డాక్టరు గిడుగు వెంకట సీతాపతిగారును ఈ నాటికను చక్కగ నాంధ్రీకరించిరి. ఇదియు ప్రకటితమైనది.

2. ఈగ్రంథము ప్రతియొకటి శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయమున నున్నది. ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు కాని, భాషాభిమానులైన శ్రీమంతు లితరులు కాని ఈ గ్రంథమును ముద్రించి ప్రకటించుట అవసరము.

కుమారసింగ భూపాలునికివలె సాహితీసంపన్నులై అఖండ యశస్సు నార్జించిన రాజాచలాధీశ్వరు లెవ్వరును లేరు. కానైతే సింగభూపాలుని కుమారుడు రావు మాధవనాయకుడు కూడ గొప్ప విద్వాంసుడే. (రాజాచలమున కుత్తరమున నున్న నాగారము గ్రామములో నాతని భార్య నాగాంబిక వేయించిన శిలాశాసనము [illegible]) నితడు శాలివాహనశకము 1349కి సరియైన ప్లవంగ నామ సంవత్సరమున శ్రీమద్రామాయణమునకు రాఘవీయమను పేర నొక వ్యాఖ్య రచించి రఘూద్వహుని పదపంకజములకు సమర్పించినట్లు ~~[illegible]~~ ఈ క్రింది శ్లోకము వలన దెలియుచున్నది.

శాకాబ్దే విధి వార్ధి రామ శశిసేప్యతే ప్లవంగే శుభే
మాసే హ్యాశ్వయుజే రఘూద్వహపదే న్యో రాఘవీయాహ్వయామ్
టీకామర్థపటుప్రబోధ ఘటనా మాణిక్య పుష్పాంజలిమ్
కృత్వా రాజతి రావు మాధవన్నృపో రామాయణస్య శ్రియమ్॥

రావు మాధవ నృపాల విరచితమైన యీ రాఘవీయ వ్యాఖ్య యింత వఱకు దొరకలేదు.

కుమార సింగభూపాలునివలెనే యాతని పౌత్రుడును, కుమారాన్నపోతానేని తనయుడును అయిన ముమ్మడి సింగ భూపాలుడును సర్వజ్ఞ బిరుదాంచితుడే. ఈ బిరుద మీతనికి వంశ పరంపరాగతముగ వచ్చినదో, సకల కళాశాస్త్రపరిజ్ఞానమున లభించినదో మనకు దెలియదు. శ్రీనాథకవిసార్వభౌముడు సందర్శించినది ఈ మూడవ సర్వజ్ఞ సింగభూపతినే. ఈతని దర్శనమునకు పోవుచు శ్రీనాథ మహాకవి ఈ క్రింద పద్యమును జెప్పినట్లు ప్రతీతి.

దీనారటంకాల తీర్థమాడించితి
దక్షిణాధీశు ముత్యాలశాల
పలుకుతోడై తాంధ్ర భాషా మహాకావ్య
నైషధగ్రంథ సందర్భమునకు
పగులగొట్టించి యుద్భట వివాదప్రౌఢి
గౌడడిండిమభట్టు కంచుఢక్క
చంద్రభూష క్రియాశక్తి రాయలయొద్ద
పాదుకొల్పితి సార్వభౌమ బిరుద
మెటులు మెప్పించెదో నన్ను నింకమీద
రావు సింగ మహీపాలు ధీవిశాలు
నిండు కొలువున నెలకొని యుండి నీవు
సరస సద్గుణ నికురుంబ శారదాంబ.

వివాదములో గౌడడిండిమ భట్టును జయించి యాతని కంచుఢక్కను పగుల గొట్టించి విజయనగరాధీశ్వరుని ముత్యాలశాలలో కనకాభిషేకమును గాంచి, సార్వభౌమ బిరుదమును బడసిన శ్రీనాథ కవివరేణ్యుడే రావు సింగ మహీపాలుని సభకు వెళ్లుచు జంకి సరస్వతి నీరీతి ప్రార్థించెనన్న సింగభూపాలుడు సకల కలాపారంగతుడే కాని సామాన్యుడు కాడని తోచును. అందు వలన నతనికి సర్వజ్ఞబిరుదము విద్యావిశారదత్వమువలన లభించినదనియే తలంపవలసియుండును. కాని యీ రాజేంద్రుడు రచించిన గ్రంథము లేవియు నింతవఱకు కానరాలేదు.

రేచెర్ల వెలమ ప్రభువుల యాస్థానములో నుండిన కవులు మఱికొందఱు కలరు. వారిలో ప్రప్రథమమున పేర్కొనవలసిన వాడు శాకల్య మల్లుభట్టు. ఈతడు కాకతి ప్రతాప రుద్రదేవుని రాజ్యకాలమున నాతని యాస్థానములో నుండినట్లు ప్రతాపచరిత్రమువలన దెలియుచున్నది. ఆ గ్రంథమున "శ్రీమత్ప్రతాప వీర రుద్రుండు మజ్జన భోజనాదులు తీర్చి కూర్చున్నయెడ ఏకశిలానగరంబు ప్రజలు రాజసముఖంబునకు వచ్చినవారలు కరదీపికలు వెయ్యి నేనూరు ఛత్రచామరంబులవారు వెయ్యి నేనూరు పరిహాసకులు ఎనుబండ్రును, శాకవల్లి మల్లికార్జునుండును మొదలుకొని బ్రహ్మవిద్వాంసులు నూరుగురు, సుండెంభట్లు బ్రహ్మంభట్లు మొదలుకొని పురోహితులు ఇన్నూరుగురును..." అని కలదు. ఈ వాక్యములోని శాకవల్లి మల్లికార్జునుడు అను బ్రహ్మవిద్వాంసుడే శాకల్యమల్లుభట్టు అని తోచుచున్నది. ప్రతాపచరిత్రము కాకతీయ చారిత్రమును దెలుపు చరిత్ర గ్రంథమేయైనను ఇందులో చరిత్రము తక్కువ, పుక్కిటిపురాణ మెక్కువ. గ్రంథ మంతయు దిరుగవేసినను పట్టుమని పది చరిత్రాంశములు సత్యమైన విందు దొరకవు. అయినను ఇందు నాటి కవుల పండితుల ఇతర నియోగాధిపతుల పేర్లు కాకతాళీయముగనైన నేమి పడినవి. అట్టి వానిలో నీశాకవల్లి మల్లికార్జునుని పేరొకటి. శాకవల్లి మల్లికార్జును డన్నదే శాకల్యమల్లుభట్టుగా మారినదని తోచుచున్నది. ఇదియే సత్యమైనచో శాకల్య మల్లుభట్టు కాకతి ప్రతాపరుద్రదేవుని కాలమున గూడ నుండిన ట్లూహింపవచ్చును. రాచకొండ రాజ్య మేర్పడు నాటికి—కాకతి ప్రతాపరుద్రుని కడపటి సంవత్సరములలో నున్నవాడనుకొన్నను—ఇతడు వయోవృద్ధుడు. ఇతడు కాకతి ప్రతాపరుద్రుని కాలములో నుండినను లేకపోయినను కర్ణాటరాజ్య సంస్థాపకుడైన హరిహరదేవరాయల యాస్థానమున నుండినట్లు పదునాలుగవ శతాబ్ది యుత్తరార్ధములోనిదైన 'ప్రసంగరత్నావళి' యను గ్రంథమువలన దెలియుచున్నది. ఇందు పలువురు భూపతులను స్తుతించుచు పలువురు కవులు చెప్పిన చాటుశ్లోకములు కొన్ని కలవు. వాటిలో శాకల్య మల్లుభట్టు విరచితమని చెప్పబడిన ఈ క్రింది శ్లోక మొకటి:

ఆహో వారద (అహింసావద?) శక్రకిం
కృను గతో భూలోక మాలోకితుమ్
కో రాజా భువి విక్రమీ హరిహరో
ధత్తే శియన్మండలమ్
అపూర్వార్థవ మాపరార్థవ మసావ......
పూర్ణ స్తత్కృపయా గజేంద్ర విజయా శాకల్ల(ల్య)మల్లః కవిః,

ఈ మల్లుభట్టు హరిహరరాయల యాస్థానమునం దుండినప్పుడు ఆతని మీద నీ శ్లోకమును జెప్పియుండును. ఈ విద్వత్కవి రేచెర్ల వెలమ ప్రభువుల యాస్థానమునం దుండినట్లు మనకు వైష్ణవ గ్రంథమైన 'గురుపరంపరా ప్రభావము' వలన దెలియుచున్నది. అందు పండితులతో వాదించి వాదమున వారి నోడించి

తన వైష్ణవ మతమును వ్యాపింపజేయునిమిత్తము దేశ దేశములు తిరుగుచు శ్రీ వేదాంతదేశికులవారి కుమారుడును శిష్యుడును అయిన వరదాచార్య నామాంతరమునం బరగు నైనారాచార్యుల వారు మాధవనాయని కుమారుడైన సర్వజ్ఞ సింగమనాయని యాస్థానమున కేతెంచి యచటి పండితుడైన శాకల్య మల్లుభట్టుతో శాస్త్రార్థము సలిపి పరస్పరము విరోధులుగ వర్తించిరని కలదు. ఈ శాస్త్రార్థమయిన వెనుక వరదదేశికులవారు వైష్ణవ మతమును స్థాపించి సర్వజ్ఞ సింగ భూపాలునికి వైష్ణవ మిచ్చిరి. ఈ కారణమున శాకల్య మల్లుభట్టు రేచెర్లవారి యాస్థానమున సర్వజ్ఞ సింగ భూపాలుని కాలమున నుండిన ట్లూహింపవలసివచ్చుచున్నది. వైష్ణవము పుచ్చుకొనిన పిదప సర్వజ్ఞ సింగ భూపాలుడు నైనారాచార్యుల వారి శిష్యుడై వారి ననేక విధముల సత్కరించెనట. వేదాంత దేశికుల వారీ ప్రభువు నిమిత్తము సుభాషితనీవి, తత్త్వ సందేశము, రహస్య సందేశము అను మూడు గ్రంథములను రచియించి పంపినట్లు కూడ చెప్పుదురు. అయితే రేచెర్ల ప్రభువులలో సర్వజ్ఞ సింగభూపాలు రొకరికంటె నధికముగనే యున్నప్పటికి నైనారాచార్యులవారి శిష్యుడైన ఈ సింగభూపాలు డెవరో సరిగా దెలియవచ్చుటలేదు. ఇప్పటివరకు దెలిసిన రేచెర్ల నృపతుల వంశవృక్షమును బరిశీలింపగా నందు మాధవనాయకుని కుమారుడైన సర్వజ్ఞ సింగ భూపతి యెవ్వరును గానరారు. ఈ వంశవృక్షము నందలి సర్వజ్ఞ సింగభూపతు లందఱు రాచకొండశాఖలోనివారే; ఒకరు అనపోతా నాయని తనయులు, మఱియొకరు కుమారాన్నపోతా నేని తనూభవులు. మాధవ నాయని (మాదా నేని) పుత్రులు సింగ భూపాలు రెవ్వరును గానరారు. ఇప్పటికి నిది చిక్కువిడని చారిత్రక సమస్యయే; భావిపరిశోధన వలనగాని పరిష్కారము కాదు. ఎట్లయినను గురు పరంపరాప్రభావము వలన శాకల్య మల్లుభట్టు—సర్వజ్ఞ సింగ భూపతులు రేచెర్ల కులజులలోనే యున్నం గున—రేచెర్ల వెలమ ప్రభువుల యాస్థానమునం దుండెననుటకు సంశయము లేదు. అయితే ఇతడు ముందు కర్ణాటాధీశ్వరుడైన మొదటి హరిహర దేవరాయలవద్ద నుండెనా సర్వజ్ఞ సింగ భూపాలుని యొద్ద నుండెనా యన్నది విచారణీయము. నాకు జూడగా నితడు మొదట హరిహర దేవరాయల యాస్థానమున నుండి తరువాతనే సర్వజ్ఞ సింగ భూపాలుని యాస్థానమునకు వచ్చినట్లు తోచుచున్నది.

శాకల్య మల్లుభట్టు శాకల్య మాధవసుధి కుమారుడు. ఈతడు సంస్కృతభాషావ్యాకరణము, నిరోష్ఠ్యరామాయణము ఉదార రాఘవము అను రెండు కావ్యములు, అవ్యయ సంగ్రహ నిఘంటువు అను గ్రంథములను రచియించెను. కాని వీనిలో సంస్కృత వ్యాకరణ, నిరోష్ఠ్య రామాయణములు నష్టమైనవి; ఇంతవఱకు దొరకలేదు. ఇప్పుడున్న వెల్ల నీతని యుదార రాఘవ అవ్యయ సంగ్రహ నిఘంటువులే. శాకల్య మల్లుభట్టు సంస్కృత వ్యాకరణ ని ష్ఠ్య రామాయణములు రచించినట్లు కాకునూరి అప్పకవి, మరింగంటి సింగరాచార్యుల గ్రంథములయందలి ఈ క్రింది పద్యములవలన దెలియుచున్నది.

సంస్కృతమునకు నాంధ్ర భాషకును దొల్లి
లక్షణములు శాకల్య మల్లన సుధీంద్ర
చిన్నకోట పెద్దన సుకవి ప్రముఖులు
క్షితి నొనర్చిరి లోకోపకృతికిఁ జెప్పు. —అప్పకవీయము.

మును రామాయణముఁ నిరోష్ఠ్యముగ విం
పుల్ మీఱ శాకల్య మ
ల్లన తా సంస్కృతభాషఁ జేసె నవ శా
లాగుఁ జెవుల్ నిండగా
వినుటే కాని ధరిత్రిపై నిజముగా
వీక్షింపలే దట్టి దేఁ
దనుసుం జేసెద దెల్గెడం గవులకుఁ
దృష్టాంతమై యేర్పడఁ.
—దశరథ రాజనందన చరిత్ర.

ఈతడు నిరోష్ఠ్య రామాయణము రచియించినట్లు పై నుడివిన యిరువురి గ్రంథములవలననే కాక ప్రతాప చరిత్రమువలన గూడ దెలియును. అందు 'ఆ వార్త విని శాకవల్లి మల్లికార్జునభట్టు నిరోష్ఠ్య రామాయణంబు రచించుటయు...' అని కలదు. పోయినవి పోను ఉన్న గ్రంథములైనను పూర్తిగా దొరకిన వేమోయన్న నదియును లేదు. ఉదారరాఘవము ఇప్పుడున్నది సంపూర్ణ గ్రంథము కాదు. అందు తొమ్మిది సర్గలు మాత్రమే యున్నవి. తొమ్మిదవ సర్గములోని కథ శూర్పణఖ నాసికాచ్ఛేదముతో నాగిపోవును. ఈ కావ్యములోని సర్గాంత గద్య మిట్లున్నది.

"ఇతి శ్రీమత్సుఖ స్వప్నాకలిత రఘునాథ దత్త వరప్రసాద సహజ సారస్వత శ్రీ శాకల్య పదాంకిత మాధవ సుధీ తనయ కవి మల్లాచార్య విరచితే ఉదారరాఘవే మహాకావ్యే..."

ఈ గద్యము వలననే మల్లుభట్టు మాధవ సుధీ తనూజుడని తెలియ వచ్చినది. ఇప్పుడున్న యీతని గ్రంథములలో రెండవది అవ్యయ సంగ్రహ నిఘంటువు. ఈ నిఘంటువు కడపటనున్న ఈ క్రింది గద్యమునుబట్టి చూడగా ఈ మల్లుభట్టు చతుర్భాషాకవితాపితామహాంక బిరుదాంచితుడు.

"ఇతి చతుర్భాషా కవితాపితామహాంక శాకల్య మల్లుభట్టవిరచితావ్యయ సంగ్రహ నిఘంటుః సమాప్తః".

మల్లుభట్టు నాలుగుభాషలలో కవిత్వము చెప్పగల నేర్పరి. ఈతని కీచతుర్భాషాకవితాపితామహాంకబిరుదము ప్రాయికముగ—ఏ సింగ భూపాలుడైన నేమి—సర్వజ్ఞ సింగభూపాలుడే యిచ్చిన దేమో. ఇట్లయిన కవితాపితామహ బిరుదము మొదట రేచెర్ల వెలమ ప్రభువుల యాస్థానములోనే పుట్టినదని చెప్పవలెను. ఈ రాచకొండ రాజ్యమున రేచెర్లవెలమ ప్రభువుల కాలముననే యుండిన సత్యవారన యను కవికి అంధ్రకవిపితామహుడను బిరుదము కలుగుట గూడ ఈ కవి పితామహబిరుదము మొదట తెలంగాణాలోనే పుట్టిన దనుటకు తార్కాణము. అంధ్రకవిపితామహునిగురించి తరువాత మఱల ముచ్చటింతును.

రేచెర్ల కులజుడును, రాజాచల రాజ్య సంస్థాపకుడును అయిన మొదటి అనపోతానాయని యాస్థానమున వర్ధిల్లిన మఱి యొక కవి పశుపతిపండిత తనూజాతుడైయున నాగనాథ కవి. ఇతడు అనపోతానాయని అయినవోలు శాసనకృతికి కర్త. ఈ శాసనము శాకాబ్దము 1291, అనగా క్రీ. శ. 1369 నాటి దగుటచే పశుపతి నాగనాథకవి యాకాలమున నుండెనని నిశ్చయింప వచ్చును. ఇతడు చమత్కార చంద్రికా కర్తయైన విశ్వేశ్వర కవిచంద్రుని ప్రియ శిష్యుడు; మదనవిలాసమను భాణమును రచించెను. భాణమన్నది దశరూపకములలో నొక రూపక భేదము. ఇది రాచకొండలోని కల్యాణ నారాయణుని వసంతోత్సవావసరమున ప్రదర్శితమైనదని విషయము

“శ్రీ సింగభూపాల పార్శ్వాదల ప్రకారేణ(?) సకల గుణ రత్నాకరేణ రేచమాంబికా కల్పప్రసూనవసుచ్ఛేన సురభి కీర్తిస్వచ్ఛేన కల్యాణ కీర్తేన శ్రీ అనపోతభూపాలేన సతత సన్నిధీకృతస్య కల్యాణ నారాయణస్య వసంతోత్సవ సముత్సుకతయోత్తరంగితస్వాంతేన నిఖిల దిగంత సమాగతేన విద్వజ్జన సంతానేన భూషితా సభా. మమాపి పద్యానవద్య నాట్యవిద్యాకౌశలం ప్రకాశయితు మయమేవావసరః తదత్ర గచ్ఛామి. (పరిక్రమ్య ప్రతి మధినీయ) నన్వమీ నిఖిల కలాకలాప వేదినో రసిక శిఖామణయః సామాజికాః నాట్యవిద్యాసందర్శన కుతూహలాస్సబహుమానం మా మిత ఆగత్య నిక్షిప్తే త్యాదిశంతి కిం నామ రూపక మభినయామి (స్మృతి మ, నీయ)...” అను సూత్రధార ప్రసంగమువలన విదితమగుచున్నది. ఈ మదనవిలాస భాణము వలెనే సర్వజ్ఞ సింగ భూపాలవిరచితమైన కువలయావళి యను రత్నపాంచాలికకూడ రాచకొండ ప్రసన్న గోపాలదేవుని వసంతయాత్రా మహోత్సవ సమయమున ప్రదర్శితమైనదే. రాజాస్థానముల నాకాలములో దేవుని వసంతయాత్రామహోత్సవముల, కల్యాణోత్సవముల సందర్భమున నూతన కవి విరచితములైన నాటికలు తాత్కాలికముగా నిర్మితమైన నాట్యరంగమున బుధజన పరితోషమునకై ప్రదర్శించుచుండుట యాచారముగ నుండినట్లు కాన్పించును. ఆ నాటికలు కూడ సంస్కృతమున నున్నవే కాని తెలుగు నాటికలు కావు. సంస్కృత నాటికల కంతటి బుధాదర మున్నప్పుడు తెలుగు నాటికల కెందుకు లేకపోయెనో, తెలుగు నాట సంస్కృత నాటిక లన్ని విరచితములగుచుండిన కాలమున తెలుగు నాటిక లెందువలన రాకపోయెనో యూహించుటకు సాధ్యమగుట లేదు. ప్రధానముగ ఛందః కావ్య లక్షణాలంకారాదుల విషయమున తెలుగు వాఙ్మయము సంస్కృత వాఙ్మయమునకు ప్రతిరూపమైనది. అట్టిచో సంస్కృత దృశ్యకావ్యముల కనురూపముగ తెలుగు కవులు తెలుగున దృశ్యకావ్యముల నెందువలన రచియింపలేదో తెలియరాదు.

సర్వజ్ఞ సింగభూపాలుని తండ్రియైన మొదటి అనపోతానేని సోదరుడు మొదటి మాదానాయని (మాధవేంద్రుని) కాశ్రయుడైన మఱియొక కవి పెద్దనమంత్రి తనూభవుడైన పోతరాజు. మాదానాయని ఉమామహేశ్వరము శాసన శిలమీద చివరనున్న ఈ క్రింది శ్లోకముల వలన ఈ పెద్దన పోతరాజు మాదానాయని యమాత్యుడని, రాజ్యాంగైక ధురంధరుడని తెలియుచున్నది.

శ్రీమతో మాధవేంద్రస్య రాజ్యాంగైక ధురంధరః
మంత్రీ పోతననామాసీత్ సర్వశాస్త్ర విశారదః,
యస్యామాత్య శిఖామణేః కవివరస్తోత్రైకపాత్రీకృతాం
మత్వా వాక్పతి రిద్ధనీతి సుధియాం వాగ్వైఖరీం లజ్జతే
సోయం పెద్దనమంత్రివర్య తనయః శ్రీపోతరాజోన్వహం
దేవస్యాస్య మహోపకార రచనాం సమ్యఙ్ముదాటీకరత్.

ఈ పెద్దన పోతరాజు మాత్రమే కాక పదవాక్యప్రమాణజ్ఞుడైన మాయభట్టోపాధ్యాయులు, రాఘవనప్తయు మాధవ సూరి పుత్రుడును సోమార్య పౌత్రుడును అగు శంభునాథకవి మొదలైనవారు శాసనకావ్యకర్తలు పెక్కుమంది కలరు. వీ రందఱు సంస్కృత కవితా చాతురీ ధురీణులే. కాని వీరు రచియించిన కావ్యము లేవియు దెలియరావు.

రాజగిరి భూనాథులు సంస్కృత కవులవలెనే తెలుగు కవులను గూడ ఆదరించి తెలుగుకవితను సైతము చేయూత నిచ్చియున్నారు. పశుపతి పండితుని పుత్రుడైయున నాగనాథుడు సంస్కృతమునందే కాక తెలుగున గూడ చక్కని కవనము చెప్పటలో చతురుడు. నాగనాథకవి తెలుగున విష్ణు పురాణము రచియించినట్లు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే ప్రకటితమైన ‘ప్రబంధ రత్నావళి’ యను పద్య సంకలనగ్రంథమువలన దెలియుచున్నది. ప్రబంధరత్నావళిలో పశుపతి నాగనాథకవి విరచితమైన విష్ణు పురాణములోనిదని ఈ క్రింది పద్య ముదాహృతమయినది.

మాసరమయ్యె వంత మధుమాసము పాంథవిలాసినీజన
త్రాసము పుష్పబాణ నవరాజ్యవిలాసము వల్లరీవధూ
హాసము మత్తకోకిల సముంచిత పంచమనాద మంజిమ
వ్యాసము జీవలోకహృదయంగమ సౌఖ్యవికాసమెంతయున్.

ఈ యొక్క పద్యమువలననే నాగనాథుని కవిత్వమెంత మధురమయినదో తెలియగలదు. ఆంధ్రుల దురదృష్టమువలన నీ విష్ణుపురాణ మింతవఱకు దొరకలేదు.

దేవరకొండ రాజ్యాధిపతియు, మొదటి అనపోతానేని సోదరుడగు మాదానాయని కుమారుడు పెదవేదగిరి నాయని కాలమున వర్ధిల్లిన మఱొక తెలుగు కవి అయ్యలార్యుడు. ఈతడు పెదవేదగిరినాయనింగారి నియోగమున భాస్కరరామాయణము నందలి యుద్ధకాండ శేషమును పూర్తి కావించెను. అయ్యలు భల్లను నీయయ్యలార్యుడు శాకల్య మల్లుభట్టుకు దగ్గఱ బంధువని యా కాండము చివరనున్న యీ క్రింది గద్యమును బట్టి తెలియ వగును.

“ఇది శ్రీశాకల్య మల్లకవి వీరనరసింహావర జాప్పలార్య నందనోభయభాషా కవితావిశారద శారదాచరణకమల పరిచరణ పరిపఠమాన అయ్యలార్యవిరచితంబయిన శ్రీరామాయణ మహాకావ్యంబునందు యుద్ధకాండశేషంబు సర్వంబు నేకాశ్వాసము”.

ఈ గద్యము కొంచెము తికమకలుగ నున్నది. దీనినిబట్టి శాకల్య మల్లకవికి అయ్యలార్యునకు గల సంబంధము తెలిసికొనుట ఇంచుక కష్టమనిపించును. అయినను నీయయ్యలార్యుడు శాకల్య మల్లుభట్టు తనయుడైన వీరనరసింహుని యవరజుడగు అప్పలార్యుని నందనుడని చెప్పవచ్చునని తోచుచున్నది. సింహాద్రి నరసింహనాథునికి శక వర్షము 1329 లో చైత్ర బహుళ తృతీయ శుక్రవారమునాడు దేవరకొండ వేదగిరి నాయునివారి ప్రధాని అఖండ దీపమునకు టంకములు దానముచేసి వ్రాయించిన దాన శాసనము కలదు. ఇందుదాహృతులైన వేదగిరి నాయనివారు మాదానాయని కుమారుడయిన పెద వేదగిరి నేతే కాదగును. అట్లయినచో నీ పెదవేదగిరి నాయనివారి కాశ్రితుడయిన అయ్యలార్యుడు క్రీ. శ. పదునాలుగవ శతాబ్ది ప్రథమ పాదమునందుండెనని నిశ్చయింపవచ్చును.

రాచకొండ రాజ్యమున వర్ధిల్లిన మఱియొక తెలుగుకవి కొఱవి గోపరాజు. ఈతని పెదతండ్రులు రామరాజు, కేసన, బాచిరాజు అనువారలు రాజగిరి దుర్గాధినాథుడయిన సర్వజ్ఞ సింగమనాయని మంత్రులగుటవలన ఈ గోపరాజు కుమారాన్నపోతానాయునికి సమకాలీనుడై యుండవచ్చును. గోపరాజు పూర్వులు రాచకొండ రాజ్యాధిపతుల యాశ్రయ పోషణముల వర్ధిల్లినవారు. గోపరాజు పినతాత సత్తెనారన రామాయణకృతికర్తయట. ఈ తెలుగు కృతిని రచియించిన కారణముననేమో యీ సత్తెనారనకు ఆంధ్రకవిపితామహుడను బిరుదము గల్గెను. ఈ పద్యమును గనుడు:

రామాయణ కృతికృతియై
తా మెఱయుచు నంధ్రకవిపితామహుడన గా
భూమిని మించిన ఖిమన
నామంబున బరగె సత్యనారన ఘనుడై.

ఇంతవఱకు ఆంధ్రకవితాపితామహ బిరుద మొక్క మనుచరిత్రకర్త పెద్దనకే కలదనుకొనుచుంటిమి. ఈ పై పద్యమువలన నంతకు పూర్వమే తెలంగాణాయందలి కవిచంద్రునకు గలదనువిషయము తేటపడుచున్నది. ప్రాయికముగ నీ సత్యనారనకే బిరుదము నొసంగినవారు రాచకొండ వెలమ ప్రభువులే కాదగుదురు; ఏలన ఏ కవియు దనకు దానై యంధ్రకవితాపితామహ బిరుదమును ధరించియుండడుకదా! ఈ సత్యనారన రచియించిన రామాయణముకూడ నిపుడు గానవచ్చుటలేదు. అనేక ప్రశస్తాంధ్రకృతులవలెనే యిదియు నేడంతరించిపోయినది. ఆంధ్రకవిపితామహ బిరుదము మొదటి తెలంగాణాలో ఈ రాచకొండ రాజ్యముననే పుట్టినది.

కొఱవి గోపరాజు రచియించిన తెలుగుకృతి సింహాసన ద్వాత్రింశిక. విక్రమార్క భూపతి సింహాసనము నెక్కుటకై భోజ మహారాజు వచ్చినపుడు ఆ సింహాసనమున చెక్కిన ముప్పదిరెండు సాలభంజికలు విక్రమార్కుని సాహసౌదార్య విశేషములను గురించి చెప్పిన ముప్పదిరెండుకథల సంపుటి యిది. ఇది స్వతంత్ర కావ్యము కాదనియు, ఆంధ్రీకరణమనియు కవి యవతారికయందు చెప్పెనుగాని దీనికి మూల మింతవఱకు దొరకలేదు. ఈ మూలగ్రంథముకూడ తెలంగాణాలోనే పుట్టియుండవచ్చునని ఈ క్రింది పద్యములవలన దోచుచున్నది:

ఆకడ నీతిశాస్త్రవిదుడై గురు వీడ్కొని యేగ వేడ్కతో
నాకితమూలకర్తకు గనిగా నొనరించిన పైడిచెట్టినా
నేకశిలాభిధానమున నెన్నిక కెక్కె ధరిత్రిలోన నే
పోకల బోనియట్టి సిరిపట్టనయింటికి నోరుగంటికిన్.

* * *

చందనగంధులు న్విటులు జాణలు దానవినోదులుం బ్రభా
సుందరమూర్తులుం గవులు శూరులు పెద్దలు నుల్లసిల్ల సం
క్రందనవైభవాఢ్యుడగు కాకతి భూపతి రాజ్యలక్ష్మి చెం
పొందెడు నప్పురంబున మహోత్సవలీలల నుండ నేర్పునన్.

ప్రాయికముగా నీ గ్రంథమువూలము కాకతి గణపతి దేవ చక్రవర్తికాలములోనో రుద్రమదేవి కాలములోనో రచియింపబడి యుండవచ్చును. ఈ క్రింది పద్యమును గమనింపుడు:

గద్యము పద్యముం దెనుప
నైకొనుచుండె, గ్రుహాప్రబంధసం
పద్యపు జాటు యొండె, మృదు
భావల బ్రౌఢులు మెచ్చుటొండె యో
జోద్యమలక్షణం బెలుగు
టొండె, గడు న్వచియింపు గాక యే
విద్యలు నేరఁడేని బృథి
విం బసు వాతఁడె గా గణింపగన్.

ఈ పద్యమున మొదటి మూడుపాదములలోను దెలిపినది ప్రాయికముగా మూలగ్రంథము విరచించినవాని నాగరికవృత్తిముగా గన్పించుచున్నది. ఇందలి కథలు కొన్ని కథాసరిత్సాగరమునుండి, మఱికొన్ని యితరగ్రంథములనుండి సేకరింపబడినవి. ముప్పదియవబొమ్మ చెప్పినకథ ఒక మహావీరుడు విక్రమార్క మహారాజసందర్శనముచేసి తన యింద్రజాల మహేంద్రజాల విద్యలు చూపి యా మహారాజును విభ్రమపఱచిన గాథ. ఈ గాథను కవి—మూలగ్రంథకారుడే కావచ్చును—త్రిషష్టిశలాకాపురుషలక్షణమను జైనగ్రంథమునందుండి తీసికొనెను. ఆ గ్రంథమున నీ కథకు అజితస్వామి, సగరభూధవవృత్తాంత మని పేరు. కవి చివర చిన్నమార్పుచేసి ఈ కథను విక్రమార్కుని కంటగట్టెను. మొత్తముమీద నిది చాల గొప్పగ్రంథము. ఆయాయి కథాప్రసంగముల సందర్భమున కవి తనకు సంప్రదాయకముగ వచ్చు దేశీయవిద్యలలో గల వైదుష్యమును వెల్లడించినాడు; ఇది తెలియును ఇది తెలియదు అనిలేదు, అతనికి సమస్తవిద్యలు తెలియును. ఇంతే కాదు, ఆ కాలమునాటి విద్యలనేకాక మర్యాదలను ఆచారములను వినోదములను వేడుకలను—ఇంతెందుకు, ఆనాటి మన జీవితమును దెలిసికొనుటకిది యొకదర్పణమువంటిది. సింహాసనద్వాత్రింశిక అనేక విధముల ప్రశంసనీయమైన యొక ప్రశస్తాంధ్రమహాకావ్యము. రసవంతమైన చక్కని కవిత్వ మిందలిది.

ఈ రాజాధిరాజేశ్వరుల యాశ్రయమున గాకపోయినను ఈ రాచకొండ రాజ్యమున వర్ధిల్లిన కవులు పెక్కండ్రు కలరు. వారిలో ముఖ్యులు గౌరన, భైరవ, పోతనలు.

గౌరన పెద్దన పోతరాజు సోదరుడైన అయ్యలార్యుని తనయుడు; గౌతమగోత్రుడు; పరమ శైవాచారసంపన్నుడుగ దోచును. ఇతడు హరిశ్చంద్ర, నవనాథ చరిత్రములను ద్విపదకావ్యములను, సంస్కృతమున లక్షణదీపిక యను ఛందోగ్రంథమును రచియించెను. ద్విపదకావ్యములు రెంటిలో నవనాథచరిత్రము నితడు శివాచార్యుడయిన ముక్తికాంతభిక్షావృత్తిరాయని యాదేశమున రచించెను. అంతకు పూర్వ మీ చరిత్రమును శ్రీగిరియను కవి పద్యప్రబంధముగ రచియించియుండ భిక్షావృత్తి మఠాధీశ్వరుడైన ముక్తికాంతరాయడు దానిని ద్విపదకావ్యముగ రచియింపవలసినదని యాతనిని ప్రోత్సాహపరిచెనట. ఈ ప్రోత్సాహమునకు ఫలితమే యీ ద్విపద నవనాథచరిత్రము. ఈ నవనాథచరిత్రమున ఆదినాథ, మీననాథ, గోరక్ష, చౌరంగి (సారంగనాథ), మేఘనాథ, విరూపాక్షనాథ, నాగార్జున, ఖణిక, వ్యాళి నామంబులం బరగు శైవసిద్ధుల కథలు వర్ణితములైనవి. వీరు హఠయోగులు. వీరిలోని నాగార్జునునికే సిద్ధనాగార్జునుడని పేరు; రసవాదపాటవమున బంగారము కావించు ప్రఖ్యాతి గాంచినవాడితడు. రసయోగశాస్త్రనిర్మాత యీ త్రిరహెంమాస్థానమున నవనాథసిద్ధసంప్రదాయమునకు నాథపంథ యనియు, ఈ మతము నవలంబించినవారికి నాథపంథయోగు లనియు వ్యవహారము. ఆంధ్రదేశమున నీ సంప్రదాయము క్రీస్తుశకము పదునాల్గవ, పదునైదవ శతాబ్దములలో వ్యాప్తిలో నుండినట్లు కనబడును. తెలుగునేల నల్లుకొన్న ఈ సంప్రదాయకల్పవల్లరి పూచిన పూవే నాథయోగి వేమన.

రాచకొండ రాజ్యమున ఈ రేచెర్ల వెలమప్రభువుల కాలమున వర్ధిల్లిన మఱొక తెలుగుకవి భైరవార్యుడు. ఇతడు గౌతమగోత్రుడు, గౌరనామాత్య తనూభవుడు. హరిశ్చంద్ర, నవనాథ చరిత్ర కృతికర్త గౌతమగోత్రుడును గౌరనామాంకితుడును అగుటచేత భైరవు డతని కుమారుడని తోచుచున్నది. కాని తన తండ్రి యంతటి గొప్ప కవీశ్వరుడైనప్పుడు తన గ్రంథములయం దతనిని ప్రస్తుతింపకుండునా యని సందియము తోచును. ఎట్లయినను ఇప్పటిమట్టుకు ఈ భైరవకవి హరిశ్చంద్ర, నవనాథకృతికర్తయగు గౌరన తనయుడనియే భావింతము. అందు నీతని కాలము కూడ సరిపోవుచున్నది. ఎట్లన,

భైరవకవి రచితములైన గ్రంథములు మూడు: శ్రీరంగమాహాత్మ్యము; రత్నపరీక్ష; కవిరాజగజాంకుశము. ఈ మూడును పద్యకృతులే; కాని వీటిలో శ్రీరంగమాహాత్మ్యమొక్కటే గొప్ప కావ్యము. రత్నపరీక్ష యనునది రత్నశాస్త్రమునకు సంబంధించిన చిన్న గ్రంథము. కవిరాజగజాంకుశము లక్షణగ్రంథము. సమగ్రగ్రంథ మింకను దొరకవలసియే యున్నది. ఈ మూడు కృతులలో భైరవకవి తన శ్రీరంగమాహాత్మ్యమును చాగయ రాఘవామాత్యుని కంకిత మిచ్చెను.

ఈ రాఘవామాత్యుని కగ్రసోదరుడైన విట్టలమంత్రిని కవి ఈ క్రింది విధమున నభివర్ణించి యున్నాడు:

చండదిగ్వేదండకాండ ధూర్వహమహీ
మండలోద్ధరణ సమర్థమగుచు
దుర్వార పరిపంథి సర్వసంపద్గర్వ
నిర్వాపణక్రియా నిపుణమగుచు
వేదాది విద్యావినోద విద్వజ్జనా
మోదాతిశయసముత్పాది యగుచు
జంభజిన్మదకుంభి కుంభీనసాధీశ
శంభుభూభృద్ద్యుతిస్వచ్ఛమగుచుఁ
బరగు నే మంత్రి భుజబల ప్రకటశౌర్య
దాన సత్కీర్తులప్రతిమానమహిమ
నాత డిమ్మడి సైపఖానాధిరాజ్య
భారధుర్యుడు విట్టల ప్రభువరుండు.

ఈ పద్యమువలన విట్టలమంత్రి ఇమ్మడి సైపఖాను రాజ్యభారధురంధరుడని తెలియుచున్నది. ఈ కవి తెలంగాణాకు చెందినవాడగుటచే నీతని కాశ్రయదాతలది కూడ తెలంగాణాయే కావగును. అట్లయిన విట్టలమంత్రి ప్రభువైన ఇమ్మడి సైపఖాను బహ్మనీసుల్తానుల కొలువులోనివాడని నిశ్చయించుట దోషము కానేరదు. విట్టలమంత్రి "ప్రశోషిత మహాకర్ణాట సేనాసముద్భట పాథోనిధి" యని ప్రస్తుతుడగుట పైనిచేసిన యూహ కుపబలకము. బహ్మనీ సుల్తానులకును కర్ణాటాధీశ్వరులకును తఱచుగా పోరాటము జరుగుచుండెడిది. ఈ కారణమున సైపఖాను బహ్మనీ సుల్తానుల పక్షమునుటకు సంశయింప బనిలేదు. కృతిభర్తయైన చాగయ రాఘవామాత్యుడుకూడ 'ఉపసంహృత కర్ణాటకటక జననాథ చమూరంహు'డని యుగ్గడింపబడినాడు. అందువలన ఈ సైపఖాను క్రీ. శ. 1397 లో విజయనగర దళవాయియైన గుండ దండాధినాథుని చేత సంగ్రామమున నోడింపబడిన సైప నామాంకితుడను తురుష్కవీరుడేయని తోచుచున్నది. గుండదండ్రాయుడను నామాంతరముగల ఈ గుండ దండనాథుడు మొదటి మాదానాయని కొమారుడు పెదవేదగిరి నాయనికి సమకాలికుడు. ఈ గుండ దండాధినాథుని వేదగిరి నేడొక సంగ్రామమున జయించినట్లు 'వెలుగోటివారి వంశావళి' యను గ్రంథమువలన దెలియుచున్నది. అందువలన భైరవకవి పదునైదవ శతాబ్ది పూర్వార్ధమున నుండినట్లు నిశ్చయింపవచ్చును. ఈతడు రచియించిన శ్రీరంగమాహాత్మ్యము ప్రౌఢమైన రసవత్కావ్యము.

భైరవకవి విరచించిన రత్నపరీక్షలో నవరత్నముల లక్షణములు, వాటి మంచి చెడ్డలు, పరీక్షా పద్ధతి మొదలైనవి వర్ణితమయినవి. నిజముగా నీ భైరవకవి గౌరన తనయుడే యగుచో తండ్రి లక్షణదీపిక రచియించినప్పుడు మరల నితడు కవిరాజగజాంకుశమెందుకు రచించెనో తెలియదు. అయిన నొక్క విషయము. గౌరన లక్షణదీపిక సంస్కృతమున నుండుటచేత నీ భైరవకవి యట్టి గ్రంథము తెలుగున నుండుట యుక్తమని తెలుగున రచియించె ననవలెను.

ఆంధ్ర మహా భాగవతమును రచియించిన పోతన ఈ రేచెర్ల వంశ్యుల రాజ్యకాలమున నున్నవాఁడే. కుమారాన్నపోతా నాయని కుమారుడు సర్వజ్ఞసింగమనాయనికి సమకాలికుడు. భోగినీ దండకములో నుటంకితుడయిన సర్వజ్ఞ సింగభూపాలుఁ డితఁడే; వసంతావనీనాథ సోదరుడు. భోగినీ దండకమును పోతన రచియించెననియే నా నమ్మకము. భాగవత పురాణమును వ్రాసిన పోతన భోగినీదండకమును వ్రాసియుండ డని యనుకొననక్కఱలేదు. అతడును మానవుడే; చిన్న వయసున దీనిని రచియించి యుండవచ్చును. వసంతావనీనాథ సంసేవితాంచత్పదాంభోజుడును, కుమారాన్నపోతావనీనాథ సూనుండును అయిన యీ సుమ్మడి సింగమనాయఁడు క్రీ. శ. 1420, 1440 ప్రాంతమునం గుండుటచేత ఆ మహారాజు కోరికమీద భోగినీదండకమును రచియించిన పోతనమహాకవికూడ ఆకాలముననే క్రీస్తుశకము పదునైదవ శతాబ్దిమధ్యభాగముననో, ఉత్తరార్ధముననో ఉండియుండవలెను.

పోతన భోగినీదండకమును గాక వీరభద్రవిజయము, భాగవతము అను మఱి రెండు కృతులను రచియించెను. వీటిలో భాగవతమే యుద్గ్రంథము. పోతన భాగవతమును దనకు కృతియియ్యలేదన్న కారణమున సింగభూపాలుడు దానిని పాతిపెట్టించె నన్నది ముక్కుమూలలు లేని యసంబద్ధగాథ; విశ్వసనీయమయినది కాదు.

పోతన భాగవతరచనమునకు బూనుకొనునాటికి తెలంగాణాలో వైష్ణవము బాగుగా వ్యాపించినది. తత్కాలానుగుణముగా వచ్చినదే భాగవతపురాణము. పోతన కవిత్వమునుగుఱించికాని భాగవతమునుగుఱించికాని యిట విస్తరించి వ్రాయుట యప్రస్తుతము.

రాచకొండ దుర్గాధ్యక్షులు, దేవరకొండ రాజ్యాధీశ్వరులు, అయిన రేచర్లవంశ్యులు తాము స్వయముగా కవులై పండితులై సంస్కృతాంధ్ర కవి పండితులను పోషించి సాహిత్యలతను సంవర్ధన మొనరించినారు. రేచెర్లవంశీయ రాజ్యాస్తమయముతో తెలంగాణాలో కవిపండితపోషణము మఱల రమారమి రెండు శతాబ్దుల వఱకు మృగ్యమైనది. రాజనగ, దేవనగ పతనముతో సాహిత్య కల్పలత నిరాలంబ మైనది. సంస్కృతాంధ్ర సాహిత్యచరిత్రలో రాచకొండ, దేవరకొండ రేచెర్ల వంశ్యుల కాలపు సాహిత్య వ్యవసాయోదంతము ఒక విశిష్టమైన ప్రకరణము. తెలంగాణా సాహిత్య చరిత్రములో నిది సువర్ణాక్షరములతో లిఖింపదగినది.

చాటువులు



శ్రీ కవికొండల వెంకటరావు

ప్రకృతిలో

నీవు తడియుంగ నెండంగ లేవుగాని,
ప్రకృతి జీవకళాంశలోఁ బఱగ నొక్క
టౌదుఁ బెంపొందు లే మొక్క నరసి, కనుము!
ఎండకెండు, వానఁదడియు నింపు విడదు!

ప్రవాసి!

తల్లిన్ దండ్రిని దోడబుట్టులను, గాంతన్ బిడ్డలన్ బాసి, లో
నుల్లంబందున వారి నెంచుకొనియో, యుండే పటంబందుఁ జూ
పెల్లన్ దార్చియొ, స్వప్నమందు గనియో, ప్రేమంబు నాయింటిపైఁ
జెల్లా! తొల్లిటికంటె నెక్కుడు ప్రవాసీ! నీవు చూపింతు వే!

ఒకరేయి సముద్రమునకు

అలల కల్లోలమైన నీ తలమునందుఁ
బండువెన్నెల కాసెదు పగిదిచూడ;
వనట వికలితమగుచుండు మనమునందు
దొడ్డ విజ్ఞాన మొనగుట తోఁచుచుండు!

పుణ్యాత్ములు



శ్రీ క్రొవ్విడి లక్ష్మన్న

పొద్దు గుంకిపోయింది. చీకటిమాత్రం పడలేదు. శివరాత్రి ముందురోజులేమో, చిన్న చలి వేస్తూనేఉంది. గుర్రాల పాలల్లాగ వరసగాఉన్న కూలీలయిళ్లు—రాతిని బొగ్గు రాశేసిరు కొబోలు—రెయిలుయింజన్లకిమల్లే గుప్పుగుప్పున పొగలు జిమ్ముతున్నాయి. పైనుంచిపడ్డ మంచుతెరా, క్రిందనుంచిలేచిన పొగ మేఘాలూ, యిళ్లకి రెండుతాళ్లయెత్తున స్తంభించిపోయాయి. అంతా మసకమసకగా ఉంది. ఆ వాటునుంచి వీధుల్లో దీపాలు, నల్లచీర మీద పగడాల పేరులాగ, మందంగా యెర్రగా కనిపిస్తున్నాయి.

అప్పుడే వొచ్చిన పాపకి అదంతా ఓ మాలోకం. ఇన్నాళ్లూ గురువులూ, వాడిపట్నం, ఆ "దూటి"లూ అవీ వాళ్లూవీళ్లూ చెప్పుకుంటూఉంటెగా వినడంవేగాని, ఏనాడూ చూసేభాగ్యం పట్టలేదు యింతవరకూను. అసలు పెద్ద పండుగకే తీసుకువెళతానన్నాడు వాళ్లఅయ్య. అయితే, కమతిగాళ్లని కూడగట్టుకోవడంతోనూ, కళ్లంలో నూర్పులూ నాటితోనూ మరి తీరుబాటుకాలేదు అతనికి. కనుమూ, ముక్కనుమూ కూడా దాటిపోయినాయి. అప్పటికి వెళదాం అనే అయ్య తీరా బయలుదేరదాం అనుకున్నానాడే యెల్లావు యీనింది. పోనీ జున్నుఅయినా తీసుకువెళదాం అనుకుంది పాప.

"మా కరణం బాబున్నాడుగాదూ. యెల్లావు కోడెనా డ్నేపింపని సెప్పిట్టి అయ్య. ఆయమ్మ జున్ను పాలంటూ పళ్లిగిలించింది. ఆయమ్మ నీళ్లోసుకుందినే. కావాయినా, చెమ్మర్లే వొండాల జున్ను" అంది పాప, గురువులు తల్లితో పిచ్చాపాటి మాట్లాడుతూను.

"పోనేటిపోయింది సెత్తూ, పున్నెం వే" అంది ముసలిది బోసి నవ్వు నవ్వుతూను. ఆ ముఖంలో మాతృత్వం వెల్లివిరిసింది.

"ఆయమ్మ మా మంచోరత్తా మొన్న పెండిలికేమో—ఇయ్యాల పయనం అయివాం అనుకో, విన్నన్నమాట—ఆయమ్మ నీలుతోదుత్తోంది. నూతికాడ కూకోని, నీసంట్లుతోంవుతున్నాను. 'పట్నం ఎలుతున్నాను కొతమ్మగోరూ' అన్నాను. ఏహో అడిగి లేని..." అంటూ రాజుకుంటూన్న కుంపటిలోనించి అగ్గితీసిచుట్ట ముట్టించింది పాప, 'అబ్బోసి, అలాగంటే. ఈ పాలి యెల్లినానివి యెల్లినట్టొత్తే వొప్పుకోను తెలిసిందా? అడితో కలిసిరావాల. ఇదుగో పాపా, పొద్దెలగట్టరా' అని పిలిచి ఊరగాయెట్టిందాయమ్మ. మా మంచోదనే యత్తా. ఆ యమ్మకి కొడుకుట్టిన్నా—వవనతనవ నాడిపోతూ ఎంత బాగుంటాడనుకున్నవత్తా..." వోరగా అంటుకున్నచుట్ట ఉప్పుఉప్పుని ఉబటించి కాలుస్తూనే అంది పాప.

"నీకూ ఉడతాళ్ళే. గురువులకి మనసే నీమీద." ముసలిది మురిసిపోయింది.

"పల్లకో, అత్తా" సిగ్గుతో జేవురించిన మొహం గుండెల్లోకి దించేసుకుంది పాప. ఒక్కనిముషం యెవ్వరూ మాట్లాడలేదు. ఆ త్రుటికాలంలోనూ పాప, గురువుల సుఖపరిష్వంగంలో ఒళ్లు మైమరచిపోయింది. ప్రాప్తికంగా నయితేనేం గాక, ముసలిదానికయితే అరిచేతుల్లో మనవడు ఆడుకుంటూన్నట్టె కనిపించేడు.

"అక్కడింకా రాలేం? పొద్దుగూకిపోనాది" పాప ప్రారంభించింది.

"యేలే యిది. వొత్తానే ఉంటాడు. ఇయాలే యినాగ యిందికాని, రోజూ పెందలికడే "దూటి". రేపటికొత్తాంచి అల బొద్దులేల కొచ్చేప్తాడ్నే—మాపిటిదాకా రేసులాడుతూకూకుందువుకాని."

"లేయమ్మ. బియ్యంఅయినా కడుక్కొత్తాను. పొయ్యి ఊరికే మండిపోతాఉంది. అబ్బ. ఈ బొగ్గులేల్లో మరీ యేడి!!"

"రాచ్చసి బొగ్గమ్మ. నా కొడుకది పనిసేత్తాడు. ఫునాది గోతున్నాగంతనోతు ఉంటాయనుకున్నా! ఓ పాలి తీసుకెల్లి చూపిన్ను. ఆటి కేదో పేరు సెప్పినాడమ్మ—సిత్తరం. నాను అప్పుడే మరిచిపోనాను."

"గన్లు" అపూర్వ మధురంగా స్మృతిలోఉంచుకున్న ఆ ముక్క ఛట్టున చెప్పుకుంది పాప, పాడ్యమి చంద్రవంకలాగ చిన్న నవ్వు నవ్వుతూను.

"ఆఁ. గన్లు. ఆటినోకల్లి బొగ్గు తవ్వుతారీల్లు."

"అంత నోతు కెలా గెడతారో?" పాప ఆశ్చర్యపడింది.

"పరంజాన్నాటి వుంటాయినే. ఆటిమీద దీల్లు కూకుంటారు. ఆటికి తాల్లుకట్టి ఎల్లిగా దింపుతారీల్లని."

"ఓలమ్మో!" ఎంతో ప్రమాదంఅన్నట్టు లోగొంతుకలోంచే అరిచింది పాప.

"మనంచేటి సెయ్యగలం వే. కూలి బతుకంటే యేటి? ఉఁహూ సెగు. అన్నింటికీ ఆ భగమంతుడే వున్నాడు. ఆడే రచ్చిత్తాడ్నే. ఏటి, కూలికల్లివాల్లంతా సచ్చేపోతున్నారేటి?"

౨

పాపకి ఆర్థాల్తో మనుసులతీకే అక్కేవిటోలాగ తోచింది. గుమ్మంలో పేడనీళ్ల చల్లడం, సియ్యిల్లు అలుక్కోవడం, పిడకలు కొట్టుకోవడం—చివరికి ఓపెయ్యని విప్పడం కూడా—యేమీ లేవు. ఎవడో తెల్లవారకుండా వొచ్చి పాలుపోసి పోతాడు. గుమ్మంలోకొస్తే ముసలిది ఓఅణావి చిలగపెరుంపలూ, అర్ధణా పచ్చిమిరపకాయలూ, డేడపెట్టి ఎండుపరిగెలూ కొంటుంది. "పేంట్లో గుమ్మంలో పచ్చా వేరు; దొడ్లో ముక్కా లేదు. ఎలా గుంటున్నారివాళ్ళ! పెబ్బుకి పెబ్బిచ్చి కాపేత్తారు పెతీదీని" అనుకుంది పాప. పిడాకు పొద్దున్నే లేచి, గురువులుకోసం చలిదికూడు ఎల్యూమినం గిన్నెలో పట్టుకూను. గురువులు పీధిలో పాడా విసిగా తిరూడయిపోతున్నాడు.

"పలకర్ర సేసినావేటి? యిదపసిక" పాప వసారాలోంచే పలకరించింది.

"ఇంకా పలకర్రేటి? దూటికెళ్లిపోతూంటేని! గురువులంటే యేటో తెలుసా? పదోల్లందర్నోకీ ఫట్టుపరవాన్నం... అహాహ్హా..." వ్యాపయం విప్పారేటట్టు నవ్వేడు.

"మానెక్కి సేసినావ్. సాల్లే. ఊ, యిరగబడి పోతున్న పిల్లోడు!"

"ఆహా అంటే నోటలనుకున్నావేటి? ఇదో పాపా, యీదీపం మూసి నానాక నోరనోకు కనిపెట్టేడు. ఇదొట్టు కాలిపాతే, అనాగలిపాపవే అనుక్కోనీ."

"మూతులో దిగినట్టుంటాడేట్రా, అదీ?" పాప యెంతో కౌతుక్యంతో అడిగింది.

"ఒకనుయ్యా? పాతాళంవే. జై పాతాళభైరవి" అంటూ పాప బుగ్గమీద చిటికవేసి చలిదిమూట అందుకున్నాడు గురువులు.

"అల్లకీ యీల్లకీ ఎట్టెయ్యాక, సలిదకూంత తిను. ఊరగాయ బద్దెట్టేను, నూనుకో. ఊరగాయంటే ఏటి అనుకున్నావో, తేమన్న గూరగాయబద్ది. పోర్రగుండాది." వాడి మొహంమీద మొహం పెట్టి ఊరించింది పాప.

"అఁ అఁ. మరిసిపోనాను. అయినాక అల్లా రాంవులికి కూంత కూడెట్టెండిమీ, పాపం. ఆడికి కింపటి వోరంఅల్లా వానెక్క జరం కాసేసింది. కూలికెల్లేసేపోనాడు."

"రేపనుగింజలు వాలవు గావాలరా" పాప అనుమానంగా అంది.

"ఎక్కడికేటి సాలడానికి! ఏటి? నాయొంటు అలబోర్లు ఆడికి పంపేయ్. రెండు పరిగెలుకూడా యెట్టు, మీ యూరగాయి బద్దాను. పోర్రగుంటే ఆడికి జిమ్మ నాగిపోత్తాది."

"మరి నీమాటరా?"

"నాకేటే. ఉండిపోతాకేటి పొట్టకోకూడు. ఏటి?... కాఫీ కాగేత్తాన్నే పోటల్లోను."

"అయితే నానూ తిన్ను."

"అదేటే? నువ్ తిను. మాయమ్మకీ నీకూ కాకుంటే యెందుకేటి కూలికెయ్యడం?"

"ఒద్దు సేరా. నాను తిన్ను." పాప గుండె లోతుల్లోంచి మాట్లాడింది. "ఈ పొద్దు నీయలబోద్దు. మాపిటికి నాయొంటు కూడున్నా. ఆడికిమాత్రం యెలాగొత్తాదేటి? కూలికెల్లనేదంటున్నావ్. పున్నెంవే నే... సచ్చిపోం వేటి ఓపూట కూడు నేకపోతేని."

"నీ యిట్టం. సేత్తాను మరి. తలుపేసుకో" అంటూ వీధిముఖం పట్టేడు గురువులు. గడపదాకా సాగనంపడానికి వెళ్లింది పాప.

"మరి నా మాటేటి సెప్పినావే?" గురువులు రహస్యంగా అడిగేడు.

"ఏంమాట?" ఏమీ తెలియనట్టు అంది పాప. కొంటెతనంగా.

"ఇదుగో పిల్లా—" మరీ దగ్గరకి రాబోయేడు గురువులు.

"ఎల్లా, నీ వోలకం నువ్వూను. ఏంటోలమ్మ, పిల్లోడి పరాచకాలు" చేపలాగ జారిపోయినపాప, మళ్లీ అక్కడే నుంచుంది, నవ్వుతో విసుక్కొని.

"కాదే మరీ. మీ యయ్యతో సెప్పొద్దుటే—"

"పల్లోరా. అఁ. ఇదేటోలమ్మ అదేమాట." ఈసారి పాప కోపం నటించింది.

"సరె లేయే. నీమాటే దీపెట్టుకోని ఎప్పుడో ఆ గనిలోనె సచ్చిపోతాను" బరువుగా అన్నాడు గురువులు.

"సచ్చిపోతావట్రా?" పాప కళ్లు చెమగిల్లిపోయేయి.

అంతలో సైరనుమోగింది. గురువులు చకచకా వెళ్లిపోయేడు.

3

వీధి నులుపుకేరేసి పాప యిలా లోగుమ్మంలోకి తిరిగిందో లేదో, ముసలిది దగ్గుతో రొప్పుకుంటూ వచ్చింది, అదుర్దాగాను.

"నువ్వెందుకు సేచిపోనావత్తా? డాక్టేరు బాబు కూకలేత్తాట్ట, మందుకెడితేని. ఆను మరీ మరీ సెప్పదొల్లేదు... ఇక పలకర్ర."

"ఎల్లిపోనాడూ?" ఏంటో విస్సృహో, విచారమునూ ముసలిదానికి.

"యేంకి కోజా యెల్లేయతే. పొద్దు బోసి తియాల. ఆడు సెప్పినట్టు ఇయ్యాలా అదే పట్టుపరమాన్నం."

"అదే కాదే." ముసలిది నీళ్లు పుక్కిలించి ఉమ్మింది; గొంతుతో మొహం తుడుచుకుని పాపకి దగ్గిరగా వచ్చి గోడకి జేరబడింది.

"ఇద కాఫీనీల్లు. నీ కొడుకే సేసిపెట్టిన్డు."

"ఏం కాఫీనీల్లో. నా కొద్దే." ముసలిదాని గొంతులో కంపం. ఎందుకో కళ్ళంబ నీళ్లు!"

"అదేటత్తా. ఏడుత్తా వుంటవూ? తాగు, తాగు. కాఫీ నీళ్లయినా తాక్కపోతే బొత్తిగా యీరవలాట్టి పోగలవ్."

"ఇయ్యే, ఇయ్యి. ఇంకేటుంటదేటి. ఆ బగమంతు డలా రాసిన్దో అలా జరుగుద్ది."

ముసలిది ముక్కు ఎగబీల్చి కళ్లు కొంగుతో వొత్తుకుంది.

"ఏటత్తా, ఎందుకలా ఏడుత్తావు పొద్దుటేన్నిని?"

"ఏటి సెప్పమంటావమ్మా. సెప్తే కలొచ్చింది పెందలేని. తెలివేసే వున్నానమ్మా లేతిరెల్లాను. బూతుసు బండొచ్చి కాదూ? ఇంజారం కూసిందీ? అప్పటికి తెలివేసే వున్నాను. అవాలాగే కునుకొచ్చిసిందోలమ్మ! మన శింగుపురం సేదూ? ఏగుదాటి సాలా లెమ్మలతో ఎల్తన్నాం అమ్మా, మీ మావా, నానూను. ఆ రేవూ యీ రేవూ పచ్చంగ సేలాలు. రేవుగా ఎదిగి మొక్క నీ రాత్తుందనుకోయమ్మా. అదేటిపో. నాను సెప్పలేను. సిత్తరమే నే. ఏమ సాసివా నూపారినంత సేగ పాలదే. ఇంకో సిత్తరమమ్మ. ఇలా గపుతున్నావా? ఈ రేవల్లా పైగు, ఆ రేవల్లా గూవులూను. తెల్లంగ విరగపూచినాకున్నాయే ఆ గూవులు. మా లచ్చిమే. మీ మావయితే వొల్లు మరిసిపోయి "గోంగూర పదం" పాడుతున్నాడు. ఆడిగో అనికా లాడుకుంటూ యెంబటే ఎల్తన్నానేను. నాలు గడుగులు అలాగేసేనోలమ్మ—"

ముసలిదాని గొంతుక అకస్మాత్తుగా మారిపోయింది. శూన్యం లోకి సూస్తా, నిజంగా తన కళ్ల యెదుట—అప్పుడు—ఏదో ఘోరం జరిగిపోతున్నట్టు కంపించి పోయింది. గద్గదికతో మళ్లీ అందుకుంది—

"అలాగ అనికొలాడుకుంటూ యెల్తానే వున్నానే—అంతలోకి పెద్దగాలీ పరగడా లేగిసింది. అకాసివల్లా ఎర్రబడి పోనాది, సిటంలోని! అయిపోయా, వొరసం వొచ్చింది. వొరసంలంటే ఏటనుకున్నావో. రత్తం కురిసిందమ్మ! రత్తమే నే. ఓ ఓ! గూలాలూ గట్లూ మరి నేవు. అంతా ఒకటే నెత్తురు. బూవం తానెత్తురుమయిం అయిపోనాది. తనువులో తైనే వొల్లు గజగజ లాడిపోతాదో లమ్మ! ఏలో ఉక్కిరిబిక్కిరయిపోయిన్నాను. తెలివేసి సూతునుగందా, ఏటీ లేదు. ఎర్రగా పొద్దెక్కిపోనాది. అనాడి నాకనమ్మ, నాన్నగిసేసరికి మీ మావదూటే కళ్లపోనాడు, పలిదికూడా అదే ఎట్టుకోని. అదే ఆకరి సూపయిపోనాది తల్లో గనిలో కెల్లినోడు మరి రానేదు. ఆయాల అలాగయిపోనాది. ఇయాలమల్లీ అదేకల. దెప్పకల. ఏం రాతో—బగమంతుడే రచ్చించాల" ముసలిదానికి ఆపినా ఆగకుండా వెల్లుబికివచ్చేయి, కన్నీళ్లు.

పాపకి, సగం తెలిసీ సగం తెలియకా, మొత్తానికి మతిపోయింది. అయినా అశాత్తుగా చచ్చిపోవడం అంటే ఏవిటో ఊహించుకోలేని మనిషి గనక సాఫుగా అనుకంపతో అంది—

"ఏటి సేత్తాం అత్తా. దెబ్బ్యదవుడిరాత అలాగుందిగా మలప."

కానయితే దానిమాట పూర్తికాలేదు. ఆ వేళగాని వేళప్పుడు గనిలోంచి సైరను మోగింది. పాపకి చెవులు గింగిరు మన్నాయి. బుద్ధికి జడత్వం ఆపాదించుకుపోయింది. సిలసినిమి పాలపాటు అలాగ చిత్తరువులో బొమ్మలాగ, ఉండిపోయింది. మరికాస్సేపటికి—"ఏటత్తా" అని ఆక్రోశించింది.

ముసలిది మరిమాటాడలేదు. అసలు అది దుఃఖం దిగమింగుకుంటూన్నట్టు తెలియనివ్వలేదు. అంతలో ధైర్యం తెచ్చుకుంది. "నువ్వుకూడొండమ్మా, నానిప్పుడే వొత్తానుగానీ" అంటూ అక్కణ్ణుంచి లేచి వీధివేపు వెళ్లిపోయింది. తలుపుతీసేసరికి వాడవాడంతా ఒకటే గగ్గోలు, "గని పడిపోయిందంటే, గని పడిపోయిం"దని. ముసలిదానికి యిదంతా చాలా అనవసరపు గొడవలాగ తోచింది. అడిగిన ఒకరిద్దరూ, "గనిలో ప్రమాదం" అనో, "పునాదులు పళ్లిపోయేయి" అనో అన్నారే గాని పని కొచ్చే ముక్క ఒక్కరూ చెప్పలేదు.

"ఏలో, ఈపులూ యే మాటా తిన్నగా సెప్పరూ" అని విసుక్కుంది ముసలిది.

"ఏటి చిన్నమ్మా. యిన్నావా పెమాదం?" అంటూ అప్పలమ్మ పలకరించింది అంతల్లోకేను. దాన్ని చూసేసరికి ముసలి దానికి జవసత్తులు వొచ్చేయి. అప్పలమ్మ తనలాగ, గనులలో ధక్కా ముక్కలు తిన్నదే.

"ఏటయింది అప్పలమ్మా? ఏటా గొల్లు?"

"గని తవ్వకూంటేని పునాదులడిపోయాయంట" అప్పలమ్మ తీరాగ అయిన భోగట్టా చెప్పింది.

"యే లంబరే?"

"నోరీ లంబరేట్ట చిన్నమ్మా" అప్పలమ్మ మాటల్లో వివరాలు తెలుస్తున్నాయి.

"నీ కొడుకు కెల్లినాడేటి?" ముసలిది మళ్లీ అడిగింది.

"అడూ? ఆడు మరీ పోకిరి అయిపోతున్నడు. నిన్న రేతిరి తప్ప తాగొచ్చిన్డు యింటికి. బాగొచ్చి పొద్దెక్కినా నిద్దర లేసెను ఇయాల. మరాడికి డూటీ యేటి, నా మొకం......నీ కొడుకో?"

"ఆడెల్లినాడప్పలమ్మ. పెందలే ఎల్లినాడు, ఎప్పటి నాక."

"అడిక్కేటి వూరా. ఆ దెప్పుడూ సిరీ సుక్కను... నాకు తెలీక అడుగుతానా—"

"స్సు. పిల్లగా మాట్లాడే నీ జిమ్మడ."

"జౌనట్టు. మరిసేపోనాను. ఏటిసేత్తోంది పాప?"

"ఏటసేత్తాది? దేవాలన్నీ అడిమీదే యెట్టుకుందారుంట."

"నిజవే చిన్నమ్మా. అది యిలాంటిగోరాలు సూసెరగదు. దాన్ని మాత్రం యీది కోకొగ్గేవుగనక! సుండి పేలి సచ్చిపోతాది సుమీ, అక్కడేటి అనుకున్నావో!"

"తెల్లేటి, అప్పలమ్మా, ఎరగనాసేటి? అమ్మోర్రాత. సుంటేలూ మొంటేలూ, దుమ్ములూ సెత్తుమూను. ఏవులెరగనేటి? రత్తప్రభావం అయిపోద్ది."

"బాగా చెప్పినావ్...రొల్లమ్మా, రాలిపో వోసలీ. ఆ గుంటని సూసుకో." ఆర్తిగా వస్తున్న పాప కంటకు సేవరికి అప్పలమ్మ ధోవతీ కట్టి పెట్టి తలదారిని పోయింది. చివరి ఒకటి రెండుముక్కలూ చెవినిపడ్డాయేమో, పాపగుండెల్లో ఒకటే తుపాను. ఇంకా మరి పట్టలేక ముసలిదాన్ని అడిగింది—

"ఓపాలి గవిరాడి కెల్లొస్తావత్తా."

"నీకేటి మరిగానీ పోసాదేటి?" ముసలిది మందలించింది, "అదంతా యేటిదో తెలుసా! అమ్మోరి సంబరంత్రా, పోలిబిల్లి జాతరా అనుకున్నా వేటి నీ మనసున్నోలికి? ఎలాగున్నాడో, ఎలాగొస్తాడో! నా మాటినీ, అదిగో నులకమంచం వాలేసి పక్కెయ్యి. సూడరా. నా జాంతా అది జాంతా తోడించి ఎయ్యి; పెత్తరమంతాడి." ముందిధైర్యం తెచ్చుకుని ముసలిది అలా పనులు పురమాయిస్తూనే ఉంది.

పాప ఆరాటానికి అంతులేదు. పక్కవేస్తూ ఓ. లకుసొత్తు అనుకుంది "ఏం పెమాదమో యేటో. దెబ్బమండని అం మరీ మరీ అడిగితేని ఏ కబురూ చెప్పకుండా ఏడిపించుకు తిన్నాడు. అదు అన్నట్టు నాయిదే దీపెట్టుకు వచ్చిపోతాడో యేటో?"

పాపకి అనేకంఅయిన ఆలోచనలు ఒకేత్తి కుదిపి స్థిరంగా నిలవకుండా మనస్సుని కలిచి వేసేసియి. ముసలిది పురమాయించిన పనులు అలాగ యాంత్రికంగా చేసుకుపోతోంది. అంతలో గొధి తలుపు దబదబా బాదిన చప్పుడు! అక్కడే ఉన్న ముసలిది గడియ తీసింది. పాప ఉన్నచోటనుంచి కదలకుండానే వెనక్కి తిరిగి చూసింది. ఓ నలుగురు మనుషులు గురివుల్ని మ్రొయ్యామీద తెచ్చేరు. పాప దవ్వున మువ్వటి పరిచి గోడవారకి తిన్నకుంది. వాళ్లు తిన్నగా వచ్చి గురువుల్ని మంచంమీద పడుకోబెట్టేరు. గురువుల వొంటినిండా దూది అంటింపులూ, ఆ వడోభాసం వాసనానూ. పాపకి గుండె ఆగిపోయింది! కాని, ముసలిదానికి ఎవిటో ఆ ధైర్యం! వాడి మొహంమీద మొహం పెట్టి విద్దరోతూన్న వాడితో అన్నట్టు అంది—"అబ్బీ, గురువులూ. నా[illegible] ముసిలి దాన్ని"

గురువులు స్పృహగానే ఉన్నాడు—"తాతులు! మాడంపి నారే?"

"అంత మరీ మరీ చెప్పితాల్లినావుగదా, వంపేనా?" అంది ముసలిది.

గురువులు బాధ అపనయించుకుంటూన్నట్టు బరువుగా మూలిగేడు. ముసలిదాని గుండెల్లో ఘోషాగం యాడ్పినట్టయింది.

"ఎట్టాగ? పెయ్యాకొలూ...పెమాదం వేటి?"


"ఏటి చెదమ్మా. కొంచెం చెక్కుకుపోనాదంతే. మా జట్టు జట్టంతటినోకి నా నొక్కగ్గే మిగిలిపోనాను." అంటూ కళ్ళంట నీళ్లు పెట్టుకున్నాడు.

"ఏటో మొండితనం. ఏకుత్తా పెంచుకురా, అయ్యా...... వల్లకో, వల్లకో. ఏటి సేత్తాం. ఆ బగమంతుడే వున్నాడన్నంటి కిని" గురువులు వొళ్లు నిమురుతూ సముదాయించింది, ముసలిది.

"అది కాదే. నాను సచ్చినా తీరిపోను. బగవంతుడే రచ్చిం చేత్తే. పాపకోసంవే, దానికోసంవే మిగల్చినట్టు వున్నా. అదటిదో కాని దానిమీదే దీలి ఉండిపోనాద."

మంచం తలాపు దిక్కున నిలుచుని యిదంతా వింటూన్న పాపకి యీ చివరిమాటలు తెలిని పద్దంలో పాటు మరీ దుఃఖం ముంచుకు వొచ్చింది. నూతులో జలపడినట్టు, ఎక్కడో వెమ్మదిగా పుట్టి, కళ్లువిం పేపి చెక్కిలిపైనుంచి జారిన అశ్రుకణం ఒక్కటి టక్కున గురువులు నుదుటిమీద పడింది. వాడు ఉలిక్కిపడి, కన్ను పైకెత్తిచూసేడు—"ఎక్కడా అలికిడి లేకపోతే నాబొట్లేవో అనుకున్నాను. ఈడనే వున్నా?" అని అడుగుతూనే దబ్బలు తగిలిన మనిసెయ్యి బరువుగా పైకి లాగేడు గురువులు. వెంబడే జాలిగా దీనంగా అడిగేడు "నామాట ఏటి చెప్పినావే?"

పదిలంగా వాడి చెయ్యి తనచేతుల్లోకి తీసుకుని, చెక్కిలిని నొక్కి వొత్తుకుంటూ అంది పాప: "నీమాట నీమాట అంటా వేటిరా అత్తమ్మా, నీమాట యేరూ, నామాట యేరునా యేటి?"



ప్రోషితుడు



శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి

తామరకన్నుదోయి దిగద్రావిన బాష్పము మద్వియోగబా
ధామిత వహ్నితప్త హృదయమ్మును రాగిలినావ, ఝాంకృతుల్
ప్రామగ బాటి, రూపడగ, వాకిట నిల్చడి నాదుత్రోవలన్
వేమఱు జూచుచుండు నతి విహ్వలతన్ ప్రియురాలు సోలుచున్

*　　　　*　　　　*

తలపులలోన గానబడు త్వన్ముఖ శీతమరీచి బింబ ని
ర్మల రస దర్శనాశల ఖరప్రతిరుద్ధముగా, బాసంగు పు
ల్కల మధురమ్ములౌ కలలు గాంచుచు, దేఱని జీవితమ్ములో
గలుగుచు నెంతకాల మిటుగా గడపన్ వలెనే తలోదరీ!

*　　　　*　　　　*

కరుణ రసస్వరూపమున గన్నుకొలంకులయందు గిఱ్ఱు నం
దిరిగి, కపోలపాలికల నిల్వన నీరయి పాఱు బాష్ప ని
ర్ఝరి దిగమ్రింగుచున్, బతలి రాకదు సెల్లున గూనరాగముం
దెరువరి! తీయుచుంటి; విటు నీతల నీవెత లేల కూలెరా?

*　　　　*　　　　*

విన్నప మాలకించి, విరివిల్తుడ! కోర్కెల కేమిగాని, ఆ
సన్నతగాత్రి సంకటము జయ్యన దోడ్కొనిరమ్ము; నేరవో,
ఇన్ని దినమ్ము లింతగ శ్రమింపగ నక్కఱ లేదు నీవు, నా
బన్నము నేన తీర్చుకొని ప్రాణసఖిం దఱియంగబోదులే!

*　　　　*　　　　*

వలపుం బ్రేయసి జూతునన్న, గనులన్ బాష్పంబులన్ నింతు; సృ
గ్మలితో బల్కెదనన్న, గద్గదికతో గంఠంబు బంధింతు; నా
కలికిం గౌగిట గూర్తునన్న, గరయుగ్మమ్మందు లావూడ్తు; నా
యలరుంబోడిని పొందనీవా, విధి! నన్ ధ్యానంబునం దేనియున్?

*　　　　*　　　　*

విపరీతం బన నిట్టిదే గదా తపస్వీ! జీవితాధార సా
రసరాక్షవు నీవు దూరమయిపో, ప్రాణంబులం బాసి రా
లి పడం బోవక నిల్చియున్న యది యూరీలన్ శరీరం; బిఁ కే
యుపమానంబుల బ్రుగ్గ నున్న దిదియో! శూన్యంబయ్యె సర్వంబునన్.

*　　　　*　　　　*

ఆమడలేసిదూరమున నాలని యార్తి గ్రసించిపోయి, నా
ప్రేమనిధాన మొంటి బలవించుచు నుండును ఇంట నిప్డు, సౌ
దామని! వేగ మీవట కుదారత బోయి, మదీయవార్తలా
కోమలి కందజేసి, కడు గూరిమి నా చెలి నూరడింపుమా!

*　　　*　　　*

స్వీకని యేరి యేరి కడు నెయ్యమునం గొనితెచ్చి, భద్ర మెం
తో కలితమ్ముగా దలియ నుంచిన మంచి గులాబిపూలు, ని
రాకకు వేచివేచి, అనరాని నిరాశ గ్రసించి వాడి వ
గ్గై కళదప్పి రాలి పొడులైనవి, త్వద్గతమైన భావనన్.

*　　　*　　　*

తోడరి ప్రియావియోగభర దుఃఖ భృశార్దితులైన వారికిన్
తుడుచుకుపోయి కల్మి, పడి దుర్గతి, దైన్యము నొందువారికిన్
కుడిచి మహావమానమును కూళలచే గ్రసియించువారికిన్,
అడవి వినా మఱొక్క శరణాలయమే కనిపింప దేమొకన్

*　　　*　　　*

అంయ వియోగమందు విషమట్టులుగా విషమస్వభావమై
యురువడి నార్తి ద్రోయు; సహయోగమునందమృత స్వరూపసుం
దరయయి తేర్చు సౌఖ్యముల; ధాత, విషమ్మమృతమ్ము రెంటినుం
బెరిమ గ్రహించి నేరుపున బ్రేయసినిన్ సృజియించినాడొకో!

*　　　*　　　*

ఉలుకున దిక్కులం గనుచు, తూర్పులు పుచ్చుచు, నావులించుచున్
తెలియని కూనరాగమును దీయుచు, గూలుచు, నిస్స్పృహుండవై
కలగుచు, దొట్రుపాటున గకావికలై వగ మ్రగ్గుచుంటివీ
బలితపు విప్రవాస మిటు పాంథుడ! నీ కెటనుండి వచ్చెరా?

*　　　*　　　*

అర్ధమరేయి భీమభయదాంబుద గర్జల నాలకించి, తా
దద్ద కలంగి, యూర్చుచు, నెదం దలపోసి యనుంగుముద్దియన్,
పెద్దగ గంతమెత్తి విలపించెను పాంథుడు వేగుదాక; నా
ప్రొద్దున వానినిన్ వెడల ద్రొబ్బిరి గ్రామమునుండి, తత్ప్రజల్.

*　　　*　　　*

విని గంభీరము వారిదారవము, నుద్విగ్నుండు పాంథుండు బా
ష్ప నిరుద్ధేక్షణుడై, నిసిన్ వనరె, దుష్ట ప్రవాసార్తి జా
ల్గినగా; జీవితహారి ఘోరవిరహాలాపంబు లట్లుండ, న
ర్థి నెదం గిన్కకునుం జలాంజలులు గూర్చెన్ లోక మప్పట్టునన్.

*　　　*　　　*

కవగా బాంధవ కాశ్రయంబాసగ రీ గ్రామంబునం బాంథ! పూ
ని నిసిం దొ్త్ర వివాహమంటపమునఁ నిద్రించి పాంథుండు, నూ
తన జీమూతరవ శ్రుతిం గలగి, కాంతంజేరి, బిట్టడ్చె బె
ల్చెన; భీతిల్లు గరంకదండ పతనాశంకఁ జనం బాసుతఁ.

తనరం గన్గొని బాటసారి యొక డంతస్సార నీలంబు నూ
తనముఁ మేఘము, నాత్మమందిరము ప్రాంతం బందు, సొందంబునఁ
మునుకో గొందలపాటు, చేడ్పడియొ, అన్గుంబాత్రి తాచేర్చి
కూర్చిన దుర్దాంత చితానలమ్ము పొగయఁ చింతఁ సమాక్రాంతుడై.

మంచి గంధము దావాగ్ని. మధుర మధుర
నంబు కాలకూటంబు, విశ్రాంతి మరణ
మనగ దోచును దుర్గత జనున కెందు;
లేదు వానిపై నభిమాన లేశలవము.

సంతతము విషాదినయి భైక్షమ్ముగుడుచు
చుంటి, శూలినై క్రుమ్మరుచుంటి దెసల,
వ్రతము నేలుచు నుంటిని వివిధగతుల,
ఈశునకు నాకు భేద మింతేని లేదు.

అనుగు ప్రియురాలు స్నేహితు
డన నిరువురె ప్రాణబంధు లవనిస్థలి మ
ర్త్యునకు; కారెంటికి నెడసిన
జను దూర్పుల నుసురు దాల్చు శవమన జనదే?





తల్లి - పిల్ల

(రేఖాచిత్రము - శ్రీ హెచ్. వి. రామగోపాల్)

ఉదాహరణ వాఙ్మయము

[పరిశిష్టము]



శ్రీ నిడుదవోలు వెంకటరావు

నే నీ నడుమ ప్రకటించిన "ఉదాహరణ వాఙ్మయ చరిత్రము" అను గ్రంథము 72—c పుటలలో సంస్కృతోదాహరణములను గూర్చి వ్రాయుచు నం దిట్లు తెలిపితిని. "5. ఉదాహరణ రచనము. కాలము. క్రీ. శ. 1800 సిద్ధరాముడు. ఈ యుదాహరణరచనము లభ్యము కాలేదు." కాని నా పరిశోధనఫలితముగ నీ యుదాహరణము నేడు లభ్యమై యమందానందము నొడగూర్చినది. మఱియు నీ రచనము, విద్యాదాత, దేశోద్ధారక కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులవారి కైదవపురుషుడును, ప్రఖ్యాత కవియు, పరమ మాహేశ్వరుడునునగు శ్రీ కాశీనాథుని వీరనారాధ్యులవారి శిష్యుడగు కాళీపట్టణపు సిద్ధరామకవి రచితమగుటయు నందు వీరారాధ్యులవారి ప్రశస్తి వర్ణితమగుటయు నా యానంద మినుమడించినది. భద్రాయుశ్చరిత్రము ధర్మగుప్తాభ్యుదయము రచించిన యా వీరనారాధ్యులవారే, అనంత శిష్యప్రశిష్యకుల కల్పమహీరుహములై యఖండ శివపూజాధురంధరులై, కృష్ణామండలము లోని గుడివాడ తాలూకాలోని 'ఎలకుఱ్ఱు' అను నగ్రహారము నందలి సగము భాగమును బడసిన మహనీయులు. వారు సప్తసంతానముల నొనర్చిరి. వారి వంశీయులు నూటయేబదివఱకు నున్నారు. శ్రీ నాగేశ్వరరావు పంతులవారి వంశీయులగు నీ యారాధ్యవర్యునికి నంకితమగు నీ కృతిని సంవత్సరాది సంచికా మూలమున వెలువరించుచున్నాను.

ఈ యుదాహరణము, పాల్కురికి సోమనారాధ్య వంశీయులును, పరమ మాహేశ్వరులును, బళ్ళారి జిల్లా కోశగ్రాము వాస్తవ్యులు నగు శ్రీ యిరటూరి పాపయ్యశాస్త్రిగారి మూలమున లభ్యమైనది. దీనిలో 'గురుమణిమాల' యను శివగురుస్తవము గలదు. ఇది ప్రత్యేక గ్రంథముగ ప్రకటిత మగునప్పు డదియును ప్రకటితమగును. యథామాతృకముగ నక్షర స్ఖాలిత్యముల దొలగించి యిందు ప్రకటించుచున్నాను. ఈ గ్రంథము నొసగుటయే గాక, దీనినిగూర్చి విశేషము తెలియించిన శ్రీ పాపయ్యశాస్త్రిగారికి నే నెంతయు కృతజ్ఞుడను.

శ్రీ శివ

మల్లికార్జున దేవస్తవోదాహరణము:

సంస్కృతము :

శ్రీ లోకారాధ్యులగు కాశీనాథుని వీరనారాధ్యులవారి శిష్యుడగు కాళీపట్టణపు సిద్ధరామ కవిచే రచియింపబడినది :

ప్రథమావిభక్తిః

"జయతి చలదపాఙ్గ శోభిత స్వాత్మకందు
ప్రథిత దివితి మాయామాత్ర విశ్వప్రపఞ్చః
అగణిత గుణశ్రీసంసృష్టియాలాత్మ భక్తిః
ప్రకటిత విజటిత్త్వః శ్రీగిరీశః పరేశః"

కళిక

"అపిచ శిలాదమహర్షితనూజ కృపానుజ పర్వతయూర్ధ్వనివేశః
త్రిపుటవాహ శివాద్వయ సంవిత్తిప్త కరణ జనిత సుసంకోశః
కరణరసాల మహీరుహరూఢ విమయకిసలయ ఘుక్కులపికవర్యః
చరగురులింగ త్రితయ నిజాకృతి సరస సమర్యాగ్రగాహకధుర్యః
దశవిధపార వివేక మహోవాక్తత్త్వవిదూర విశ్రామదనీమా
పసుపాశవిభిత్ పరగురు పదరస పావనగణోడు ప్రజనితధామా
స్ఫార మనోజ్ఞనూత్నదక్ష్వ నిరామయధామా.
....

ఉత్కలిక

"పరశివ దేశిక భావాకర్షిత
చరమ స్థానగ శబ్ద సమాగత
వరభక్తమనః ప్రాణసమన్వయ
కరణవిషయ ధాతుకపక శేంద్రియ.
విలసిత షట్కమలాంత ర్వ్యక్తక
సలలిత నాడీమండల దీపక
ధరిత షడక్షరమను తత్పాత్రః
కరతల సందర్శిత చిన్మాత్రః"

ద్వితీయావిభక్తిః

"బ్రహ్మాండావళిత రత్న కందుక బృహత్ ఖేలా కలితైన్నిభా
నాదారావమయీ శివాత్మకకళా యా భ్రామరీ చిత్ప్రభా
యం భాంతం సహజైక్యతా మనుగమత్తం చెన్నమల్లేశ్వరం
వందే శ్రీ గురులింగ జంగమతనుం భక్తాంగ భోగాంగకమ్"

కళిక

అపిచమాయా తమిస్రాతీత చిద్రవిం
కపటభేదవచో౽ద్రిఖండన నిశితపవిం
కమలజాండ ప్రజాక్రమ హైక నిజపదం
అమృతాత్మికాభోగ్యతయా త్రిపాత్సంపదం
కామయమదద్వేష వికారోర్మినాశకం
వ్యామోహదళన సంవిత్తత్త్వదేశికం
ఘోరమండలమధ్య జాంబూనదాకృతిం
చారుదీప శిఖాభ చరమపాదస్థితిమ్.

ఉత్కళిక

హరిధాత్రి ప్రకృతిపరం, హరవరుణ రాక్షసాం
బరచరం నైరృతికి, న్నరశీతకిరణ ధన
జయవిబుధ యక్షసం, చయదైత్య నిధివశం
కరశేషపరివృతం, కరుణాకరసామృతం.

తృతీయా విభక్తిః

"వక్షుస్త్రాగ్ని రవి క్షపాకరతటిన్మఖ్యప్రభా హేతునా
నానాతీత చిదంబరేణ పరమానందస్వరూపాత్మనా
ఓతప్రోతయుతం శివాది ధరణీపర్యంత తత్త్వాత్మకం
వ్యాప్తం శ్రీగిరిమల్లికార్జున మహాదేవేన సర్వం జగత్"

కళికా

అపిచ భక్తదృక్చకోరాంతరాంబర చిద్దినకరేణ
తపన బింబమధ్య పురుషదహన కుహరభాస్వరేణ
ప్రమథరుద్ర జననమూల భక్తియోగగురుపదేన
శమితబిందు చలనభక్తి సమరసప్రమోదదేన
విద్వదిష్ట కాశినాథ వీరభద్రగురువరేణ
విద్యదీడితోద్భటార్యవీరవర మహేశ్వరేణ
అమలపరమనాదరవ సుధావగాహలోపగేన
కమలజాండ నికర నాశకరణ మృత్యుభీవగేన

ఉత్కళికా

శ్వేతర దృక్ప్రక్లుప్త - నేతివాక్య మోఘ శిష్ట
సకలకరణ విషయదూర - వికృతినామ రూపపార
వేదవాక్యసోతిరిక్త - భేదవాద తర్కముక్త
పరమకారణేశ్వరేణ - పరమపదవిభాస్వరేణ.

చతుర్థీవిభక్తిః

"వ్యక్తాష్టావరణాష్టకీల దృఢపంచాచారసంయోజితమ్
షోఢాశైవమను ప్రియాశ్రితను కోణాద్రిత్రిదీప్యావృతమ్
లింగం దాస్యతి చిత్కళామయమసౌ శిష్యాయ యద్దేశికః
తల్లింగాత్మక మల్లికార్జున మహాదేవాయతస్మైనమః

కళికా

అపిచ చిత్స్వరూప విలయదబ్జజాండశీకరాయ
సుపథపథిక భక్తహృద్విశుద్ధ పద్మదినకరాయ
క్లేశపంచకాను బంధకృతికభవ వినాశనాయ
కోశపంచకాతిరిక్త కృతిహృదయ నివేశనాయ
అమలవిద్వదేక వేద్య హంసతత్త్వమాత్రకాయ
వితతకృత్య పంచకాఖ్య విలయమూలసూత్రకాయ
అన్వితప్రపంచ దర్శనాత్మజనవిధేయకాయ
బంధమోక్షహార నిశ్చైక్య భక్తియోగదాయకాయ.

ఉత్కళికా

అక్షరషట్సరోజపార - విబుధదేశి మార్గదూర
మస్తకాగ్ర కలితకమల - శక్తిరంధ్ర చంద్రవిమల
తరసుధార్ద్ర గగనరూఢ - పరనిజైక్య భావగూఢ
తత్త్వవిదవి ఖండితాయ - తత్త్వమాత్ర ఖండితాయ

పంచమీ విభక్తిః

"బాలబ్రహ్మమహేశ సిద్ధపుర చిద్భృంగాగ్ర పంచస్థలో
త్రిశ్రోద్దిష్ట సువర్ణశృంగ వసతే శ్చాష్టాంగ విద్యుగ్రహాత్
షడ్లింగాగ విలాసినీ భ్రమరికాజ్యోత్స్నా సుధాదీధితేః
శ్రీచెన్న ప్రభుమల్లికార్జున వినోదన్యన్న జానీమహే."

కళికా:

"అపిచ దుర్గ్రహమాయికాన్వయ విదాహకాత్
కృపణ దనుజావేశ కీలిజనమోహకాత్
పరమ నిర్వృతి మద్విపశ్చిద్విభావితాత్
స్థిరతర నిజానంద సిద్ధజన సేవితాత్
ఏకాంగలింగ సాహిత్య చిద్భావనాత్
శోకమోహ విదూర సుజనహృజ్జాగరాత్
తరళితైలోత్తర శతస్థల వ్యాపకాత్
చరమోపనిషదర్థ సంవిదధ్యాపకాత్

ఉత్కళికా

"పశిభవన గాంగవన - కణసుధాశరధి ఘన
శృంగముఖ సంచకా - భంగ నిజమంచకో
త్సంగతల విహరణ - స్వాంగగ భ్రమరిణీ
వాగాస్తరాశయా ద్యోగీశ్రుహాశయాత్."

షష్ఠీ విభక్తిః

"జ్ఞానేందు ప్రభవాం విముక్త రజనీ విస్ఫారిణీం చిన్మయా
కాశోత్ఫుల్ల నిజప్రభాం పరమహానందోల్లసచ్చంద్రికామ్
యన్నిత్యాద్వయ భక్తియోగరసికాః పశ్యన్తి ముక్తశ్రియః
తస్య శ్రీగిరిమల్లికార్జున మహాదేవస్య దాసో౽స్మ్యహమ్."

కళికా

"అపిచ మోహమోహలయ విపశ్చిదేకతానతస్య
పరనిజత్వతావిబోధ పండితాప్త కామితస్య
అంగలింగవిలయ నిష్కలాహ్వయ స్థలాత్మకస్య
శృంగదర్శన ప్రబుద్ధసిద్ధి ముక్తిదాయకస్య."

ఉత్కళికా

నాగవమః పదేరితాంగ - భరిత శివపదోక్తలింగ
మహాదయేతి కవితివాక్య - మహితిజీవ పరశివైక్య
భోగమంత్రి లక్షితార్థ - సాధుకామితి ప్రబుద్ధ
గమ్యమానహారపదస్య - సామ్యరహితి నిజపదస్య."

సప్తమీవిభక్తిః

"స్వాంశాన్వితే షడంగయోజిత కళాసాదాఖ్యసంగావ తం
స్వాచారాది మహాశివాంత వరషట్ లింగవ్రజం లీయతే
యస్మిన్నోత్త పత్యచిద్ఘన మహానందస్వశీలస్థితే
తస్మిన్ శ్రీగిరి మల్లికార్జున మహాదేవే విలీనోఽస్మ్యహమ్."

కళికా

"అపినస్వాంగక భక్త మనఃప్రాశైకోద్భవ చిల్లింగజ్వాలనే
నిపుణస్వాంశే నకుగ్యగమాగుగా నిర్లిప్తోత్తి శివోజ్వాలనే
తిష్ఠాయః పింపిసాన్యఽద్వయా విలయాకృతి భవతోయాస్తే
నప్తదళ గ్రంథీకృత నూత్నత్రినా స్వాంసవకర భక్తగాః
ఉగుపత్రింశద్వికచోత్తర షోడశ నిజమిశ్రముఖే
స్థిర కాయకరణభావార్పణ వివిధగ్రాసోత్థ సుఖే

కళికా - సప్తమీ

స్ఫారతురీయాతీతనిజాత్తః ప్రవిలీకృత విస్మృతి జాడంతే
దారు ప్రథదీపావృత చిత్పిండే

ఉత్కళిక

శ్వసను శివోఽహం భావగ చిన్మయ
పరవిశ్వ స్ఫురణాత్మఘనం జయ
హృద్యకరణ సమిశ్రదనవద్య జ
గద్వివిధానవహాస ప్రశిత
వాన్వయ నిష్కలమహాన్వరకథితే
వంతా హేమమహాభవదీక్ష
దీక్షవిపశ్చిత్తిను తావాసే
వీక్షణ జాఖిల భువనగ్రాసే

సంబోధన విభక్తిః

"వజ్జాతం భవదన్యమీపదపి విజ్ఞాతం త్వివం తన్మయం
సుజ్జాతం గురులింగజంగమ మహారూపం త్వదా విష్కృతం
త్వంచే స్వాత్మ జగద్భ్రిమం పరిజహీత్వద్దీప కర్పూరతామ్
యాచే శ్రీ గిరి మల్లికార్జున విభో జేవో మమామం వరమ్."

కళికా

"అపిచ స్వస్థాఘ్యస్వాంశాంస్య తృప్త జగత్త్రియ
విపుల నిరహస్తా ప్రవిష్ట కింకర గోత్ర
గగ నేంద్ర చాపసంకాశ చరణస్వైక్య
నిగమ విద్గురురూప నిగదిత మహావాక్య
మూలమను కార్ముక విముక్తాత్మ శర లక్ష్య
కీలితా నిమిషదృక్కంకణ వ్రజదీక్ష
జ్ఞాన సూర్యోదయ విషయసుప్త నిజభక్త
గానసంచర దాత్మగాయక సునవ్యక."

ఉత్కళిక

యమనియమవసుజయ - శమముఖ గుణప్రచయ
కరణ విషయాత్మ శివ - కరణకరణ ప్రథిత
నిశ్చలసమాధిగవి - పశ్చిగురుభావగవి
భోగయోగ విమ్యగ్య - సాధుసన్నుతయోగ్య

సార్వవిభక్తికము


"లింగం యే ప్రణమన్తి యం గురువరం యేనావృతం జంగమం
యస్మై క్రమశ్శుకృతిర్యత స్తదిహ వజ్జాతం జగత్ప్రీకృతమ్
యస్యాంశే మహతీంద్రియే పరశివే యస్మిన్ జగల్లీయతే
తద్య శ్రీపతి మల్లికార్జున విభో మాం మోచయాజ్ఞానతః"


అంకితాంక శ్లోకము

"శ్రీమచ్ఛ్రీపతి పండితప్రభువరః శ్రీకాశీనాథాన్వయః
శ్రీవీరేశ్వరవాస్తజాత శరణోఽసౌసిద్ధరామాహ్వయః
శ్రీమచ్ఛ్రీగిరి మల్లికార్జున విభోసంతర్పతే దర్శయేత్
శ్లాఘోదాహరణం శివాద్వయవిదాం హృద్యంచిదానందదమ్."
"సింధావబ్బుద్బుదవత్ జలేలవణవత్ కర్పూరవత్పావకే
భక్తోఽసావిలయంగతో గురుపదేయ స్సిద్ధరామాహ్వయః
కృత్వోదాహరణం సమర్పయదిహ శ్రీ పర్వతేశస్వయం
శ్రోతారస్త్విదమాప్నువంతి శివతాం తీర్త్వాభవాంభోనిధిమ్.
"అవాచాత్మ స్వరూపాయ - శివభావ ప్రదాయినే
నమః సద్గురునాథాయ - షట్థ్సల బ్రహ్మమూర్తయే."
"జయతి పరమ శైవాద్వైతతత్త్వ ప్రబోధః
ద్యుమణి విరహితాత్మ ధ్వాంతమాయాంధకారః
స్వహిమకర విజృంభో దేశికేంద్రోద్భటార్యః
ప్రవితకుల సముద్రో వీరభద్ర కృపార్ద్రః."

కాశీనాథునివారి వంశమునకు మూలపురుషుడు శ్రీపతి పండితుడు. ఈతడు శ్రీకర భాష్యమును రచించి యత్యద్భుతమహిమల జూపి, పండితత్రయములో తొలివాడై విజయవాడ నివాసముగా నెలకొన్న మహనీయుడు.

శ్రీపతి పండితునివద్దనుండి వీరనారాధ్యునివద్దనుండి శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులవారివఱకుగల వంశవృక్షము.


శ్రీపతి పండితుఁడు
గోకర్ణుఁడు-(పంచముని ద్విజునిగాఁజేసెను)
మల్లికార్జునుఁడు-(శిష్యార్థమై కృష్ణాజలము నింకించెను)
చినమల్లికార్జునుఁడు-(ఎనుబదేండ్ల సువాసినికిఁ బుత్రునిఁ బుట్టించెను)
పండితుఁడు
గోకర్ణుఁడు
మల్లికార్జునుఁడు-(తత్పరంపరలో)
లింగన
అనంతన
కాశీనాథుఁడు
పెదసోమేశ
చినసోమేశ
లింగయ్య
బసవన
కోటిపల్లీశ్వరుఁడు
కాశీనాథ
తిమ్మన
పండితుఁడు
అనంతుఁడు
గౌతముఁడు
మల్లికార్జునుఁడు
లింగన
కాశీనాథుఁడు
అనంతుఁడు
గౌతముఁడు
గౌతముఁడు
శరభ
అయ్యన
నాగ
శరభ
కాశీనాథ
అయ్యన్న
వీరభద్ర



పై యుదాహరణమునకు నాయకుడగు కాశీనాథుని వీరనారాధ్యుడు రచియించినవి రెండు తెనుగుకావ్యములు గలవు. ఒకటి భద్రాయుశ్చరిత్ర‡‡. ఇది 'భద్రాయువు' అను శివభక్తుని చరిత్ర. రెండవది ధర్మగుప్తాభ్యుదయము. ఇదియును ధర్మగుప్తుడను నొక శివభక్తుని కథ తెలుపును. ఈ కృతినుండియే పైని వివరించిన వంశవృక్షమును గ్రహించితిని. ఈ గ్రంథమునగల యాశ్వాసాంత గద్య యిది.

ఇది శ్రీ మచ్ఛ్రీపతి పండితేంద్రాన్వయ పయఃపారావార రాకాసుధాకర శ్రీ గిరి భ్రమరాంబా మల్లికార్జున కృపాలబ్ధకవితా ప్రబుద్ధ శ్రీ కాశీనాథ వీరనారాధ్యపుత్ర సుకవిమిత్ర వీరదేశిక ప్రణీతంబైన ధర్మగుప్తాభ్యుదయంబను మహాప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.

ఈ వీరనారాధ్యుడు తన పూర్వులలో కాశీనాథుని యింటి పేరు వచ్చుటకు కారణభూతుడైన కాశీనాథ దేశికుని, యాతని తరువాతివారి నిట్లు వర్ణించియున్నాడు.

"గరిమతోడ త వారిలో గాశినాథ
దేశికాగ్రణి చిద్రూపదివ్యమూర్తి
షట్స్థల బ్రహ్మవిద్యా విశారదుండు
సర్వతంత్ర స్వతంత్రధీశక్తియుతుడు."

"కాశీనాథ కటాక్ష సంభవలసత్కల్యాణ చారిత్రులా
శేశానూన చిదర్క మగ్న తర దృగ్విభ్రాంతి సంధానులా
కాశోద్భాసి శిరీరులంచిత శుభాగారుల్ సదాప్రాప్తయో
గాశాకీర్తులనంతగౌతమగురుల్ హంసాత్మకుల్ పావనుల్."

తన్ను గూర్చి యిట్లు చెప్పుకొని యున్నాడు.

"ఏవం విధ శివసద్భ
క్తావళి బుధముఖ్యజాల దానామృత శి
క్షావన ధౌరంధర్య ను
భావాఖ్యతగల్గు వీరభద్రేశునకున్."

"ప్రణవ సురశాఖిశిని సాల్గుఫలము లౌదవు
సరణి వీరేశగౌతమ చంద్రశేఖ
రులును శ్రీ కాళహస్తీశ్వరుండు ననగ
వెలసితిమి మేము బుధజనుల్ వినుతిసేయ."

"అం దే నగ్రజ వీరభద్రుడను నిత్యానంద బృందాత్ముడన్
కందర్పారి పదారవిందయుగళ చిదాక్రాంతాంతరంగుండ నన
స్పంద శ్రీగిరి మల్లికార్జున కృతిస్వామి ప్రయుక్తోక్తి లిం
పందం గూర్చుచు ధర్మగుప్త చరితం బాద్యంత వర్ణించెదన్."

"ఆత్రేయస గోత్రద్విజ
పాత్రాంబరసూత్ర పటుయాజుష శా

* ఈతడే కాశీనాథుని వీరనారాధ్యుడు. పై యుదాహరణ స్తవమునకు నాయకు డితడే.

† వీరశైవ దేశోద్ధారకులు, యశశ్శరీరులు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు.

‡‡ ఈ కావ్యములో కొంతభాగము ప్రారంభమునుండి క్రీ. శ. 1899లో బందరున మల్లంపల్లి భైరవమూర్తిగారిచే ప్రకటిత మగుచుండిన 'రత్నాకరము' అను పత్రికలో వచ్చియున్నది.

ఖాత్రేయాన్వయమున న
ద్వాత్రేతాఖ్యాపకుడై వీరవైదకుండున్."

పై వానినిబట్టి కాశీనాథుని వీరనారాయణుడు వేదవేదాంగములు నేర్చినవాడనియు, సగుణదాసోహముడనియు, రసవత్కవితా విశారదుడనియు తెలియుచున్నది. ఇందలి కవితాశైలి తెలియుటకు రెండు పద్యము లుదాహరించుచున్నాను.

"సతి వా బుట్టిన యింటనుండి విధిగా దన్వామ్నుచో గట్టు మం
చిత కీలంగొనివచ్చు రీతి దటినుల్ శ్రీ మీఱ పూజావళీ
సతతానంద ఫలప్రసూనలతికాసంతోషముం దెచ్చి భూ
ర్యతులోత్తుంగతరంగ భంగకలనన్ హర్షంబుతో వార్ధికిన్."

"సరసీ! నీ కన్నృతింబు గావలయు సంతిన్ బట్టు మంచాపయో
ధరనోరత్నము పల్కు చిక్కులికి సాంద్రంబంచు భూతార్యపై
ఖరిగానిండి తటాకదీర్ఘికల వేగన్ మించి పాటెన్ పరి
స్ఫురణన్ వారిదవారి వారినిధికై పుంఖానుపుంఖక్రియన్."

ఈ యుదాహరణరచయితయగు సిద్ధరామయ్యగారిని గూర్చి తెలియుటలేదు. వీరి గృహనామము కాశీపట్టణమువారని తెలియుచున్నది. షట్ప్రలదర్పణము రచించిన సిద్ధరాము డీతడగునో కాదో ప్రస్తుతము నిర్ణయింపజాలను. ఈతడు గూడ వీరనారాయణునితో సమకాలికుడుగాన క్రీ. శ. 1800 ప్రాంతమువాడగును. ఇందలి సంస్కృతి కవితారచనము చక్కగా నున్నది. ఉదాహరణకావ్యమునందలి లక్షణము లన్నింటిని సరిగా పాటించి యున్నాడు. ఈ యుదాహరణమున ధారాశుద్ధి ప్రశంసనీయము. కాశీనాథుని వంశమువారికి గృతిగా వలసి, వారి యుత్కర్షను దెలుపు నీ లఘుకృతి నాంధ్రమహాజను లాదరింతురుగాక!



పర్యవసానం



శ్రీపంతుల శ్రీరామశాస్త్రి

'రేపు ఉదయం సాయంకాలం రేడియోలో పాడవలసి ఉంది; ఇప్పుడు సినీమాకి వెళ్తే మామూలు నిద్రవేళ దాటిపోతుంది, తరవాత సరిగా నిద్రపట్టకపోవచ్చును, రేపు ఉదయానికి గొంతు ఉండవలసినంత చక్కగా ఉండకపోవచ్చును ఇవేవీ అంత కోరుకోవలసినవి కావు. కాక తానీరోజు ప్రయాణపు బడలిక మీద ఉన్నాడు; అందుచేత ఇప్పుడు చక్కగా భోంచేసి ఏదో చదువుకొంటూ పడుక్కోడం ఉత్తమం; రేపు సాయంకాలం పాట అయిపోయాక ఎలాగూ రాత్రి రెండవ ఆట సినీమా చూడవలసి ఉంది' అని మనస్సున బోధ చేసుకుని శంకరశాస్త్రి నాటి సాయంకాలం మొదటిఆటసినీమాకి వెళ్ళే ఉద్దేశాన్ని ఉపసంహరించుకొన్నాడు.

సినీమా చూడకుండా కూడా ఆలస్యమెందుకని ఏడుగంటలకే భోజనం చేసి, రెండు కిళ్లీలు, రెండు దినపత్రికలు (ఒకటి తెలుగుది, ఒకటి ఇంగ్లీషుది) తీసుకొని మేడమీద తన గదిలోకి వెళ్లి కూర్చున్నాడు.

పడక కుర్చీలో కూర్చుని పత్రిక చదివినంతసేపూ బాగానే గడిచిపోయింది కాలం; కొంచెం నిద్రవచ్చేట్లు కూడా అనిపించింది. టైము పదినిమిషాలు తక్కువ ఎనిమిది; మామూలుగా పడుక్కునే కంటె ఒక గంట ముందే. 'అయినా ఇవాళ ప్రయాణపు బడలిక పోవాలంటే వేగం నిద్రపోవడంకంటె మంచి సాధనం లేదు' అనుకుంటూ కుర్చీలోంచి లేచి, కూజాలోని కొన్ని మంచినీళ్లు త్రాగి, తలుపు వేసుకొని, ఎలక్ట్రిక్ లైటు ఆర్పి, ప్రక్కమీద పడుక్కొన్నాడు, భక్త చింతామణిలోనివి తన అలవాటుగా చదివే రెండు పద్యాలు చదువుకొంటూ.

పద్యాలు పూర్తి అయిపోయేయి; ఒక పదినిమిషాలు అటూ ఇటూ ప్రక్కమీద దొర్లేడు. కాని నిద్రవచ్చే సావకాశం క్రమక్రమంగా తగ్గిపోతున్నదే తప్ప ఎక్కువ కావడం లేదు. ఇప్పుడు ఏమీ అవసరమూ సందర్భమూ లేని ఆలోచనలెందుకిలా వస్తాయో! అయినా ఒక్క తన మనస్సుదే తప్పు కాదు; ఈ గదిలోనే ఉంది సగం పొరపాటు; కుడితట్టుగదిలో ఎవరో వర్తకులు; వాళ్ళ లెక్కలూ గొడవలూ; ఇద్దరు మాత్రమే ఉండేది; అయినా ఎందరు ఉన్నారో ఏమిటో గాని పదిమంది చేరి గొడవపెట్టినంత బాధగా ఉంది. ఎడమతట్టు గదినుంచి వచ్చే ధ్వని అంత అధికంగా లేకపోయినా, తన నిద్ర చెడగొట్టడానికి అవతలి వర్తకుల వ్యాపారసరళి కబుర్లకంటె ఎక్కువగానే పనిచేస్తున్నది. ఏవేవో గుసగుసలుగా మాటలు; ఉండుండి నవ్వులు, గాజుల కదలిక — మళ్లీ కొంచెంసేపు విరామం, మళ్లీ ఏవో వినబడని కబుర్లు, నవ్వులు, గాజుల గలగల, ఒకటే గ్రామఫోను రికార్డును మళ్లీ మళ్లీ వేసినట్టుంది.

ఊం. మాటలు తిన్నగా వినబడడం కాదు, వినబడకపోవడమూ కాదు. శంకరశాస్త్రికి ఒకవంకనుంచి మాటలు తప్పించుకోబడనంత స్పష్టంగా వినిపిస్తున్నాయని కోపము; ఇంకొకవంకనుంచి గాజుల గలగలతో కలిసివచ్చే మెత్తటి మాటలు స్పష్టంగా వినిపించలేదని కోపము. అసలీ తప్పంతా ఎవరిది? హోటలు మేనేజరుది. ఇదివరకు మూడు నాలుగుమార్లు తనకు మామూలుగా ఇచ్చే, ఆ చివరిగది ఇచ్చి ఉంటే, ఈవిధంగా రెండు వంకలనుంచి వచ్చి పడే సంభాషణ పరంపరకి తట్టుకోవలసిన అవసరం లేకపోయి ఉండును. కిటికీలోనుండి, ఊరు చాలా దూరంవరకు చక్కగా కనబడుతూ ఉండేది. ఈ గదికి ఉన్నది ఒక్కటే కిటికీ. అదయినా హోటలు లోపలిభాగంవంకకు తెరుచుకొని ఉన్నది. అందులోనుండి హోటలు పనిమనుష్యుల అలికిడి తప్ప మరేమీ కనబడదు; పైగా, ఆగదికంటె రోజుకు అద్దె ఒక అర్ధరూపాయి ఎక్కువ కూడా! ఏమయినా ఈమారు వచ్చినప్పుడు మరి ఈ హోటలులో బస చేయకూడదు.

సుమారు తొమ్మిది అయిపోతున్నాది. ఇంకా తాను నిద్రపోలేదు. ఈ యిరుప్రక్కలనుండి వచ్చే ధ్వనితరంగాలమూలంగా మరి ఇంత వేగంలో నిద్రవచ్చే సావకాశంకూడా గోచరించడం లేదు.

తాను వేగంగా నిద్రపోవాలనుకొన్నాడుగాని, మామూలు వేళే అయింది. కేవలం స్థలం మారడంవల్లనే కాదు, ఈ గదికి ఉన్న ప్రత్యేకమయిన అసదుపాయాల మూలంగానే తాను నిద్రపోలేకపోతున్నాడు. ముందు ఈ యిరుప్రక్కల మనుష్యులూ నిద్రపోతేనేగాని, తనకు నిద్రపట్టే యోగ్యత మరి లేనట్టే. కాక, వీళ్ళ వైఖరీ చూస్తే, మరి ఈ రాత్రి నిద్రపోయే ఉద్దేశంలో ఉన్నట్టు కనబడదు. ఇందాకా తను భోంచేస్తున్నప్పుడు రెండు టేబిళ్ళ అవతల కూర్చుని భోంచేస్తున్నారు, వీళ్ళే కాబోలు; అక్కడా ఇంతే. ప్రక్కవాడికయినా వినబడకుండా ఏవో మాటలూ కిలకిల నవ్వులూ. అంతగా తమ మాటలు ఒకరికి వినబడకూడదన్న ఉద్దేశం ఉన్న వాళ్ళకి తమ నవ్వులు ఇతరులకి అనవసరమయిన అసదుపాయాన్ని కలిగిస్తాయేమోనన్న అనుమానమయినా ఉండవద్దా. అసలు వీళ్ళు ఇప్పుడు ఎందుకు నవ్వుతున్నట్టో! ఇటువంటి వాళ్ళను చూసే కాబోలు నవ్వు నాలుగు విధాల చేటు అన్నారు.

అంతవరకూ తొందరగా వెళ్ళి హఠాత్తుగా స్తంభానికి డీకొన్నట్లుగా ఒక్కమారు నిలబడి ఎదురు తిరిగింది అతనిమనస్సు. తా నీరోజున వేగం నిద్రపోవాలనుకొని, పోలేకపోయినంతలో ఇతరుల నెందుకు కనుకోవాలి? ఇప్పుడు సరిగా వేళకు ఊళ్ళో లేకపోవడంవల్లగాని. తన స్నేహితులు సుబ్రహ్మణ్యమో కరోమ్మగాని ఉండి ఉంటే తన గదినుండి అన్ని గదులనుండి కంటె ఎక్కువ ధ్వని పుట్టి ఉండును. అప్పుడు వాళ్ళేమనుకొని ఉందురో?

ఇంతకీ తాను అనవసరంగా చికాకుపడ్డాడుగాని, వర్తకులు భోజనానికి వెళ్ళిపోయినట్టున్నారు. ఇవతలి తట్టునుండి వచ్చే అస్పష్టమయిన ధ్వనిమూలంగానే నిద్రపోలేక పోయానంటే, అందుకు బాధ్యత తన మనస్సుదేనని ఒప్పుకోక తప్పదు. అంతే కాక, వాళ్ళు కూడా, ఇవతలివాళ్ళకు ఎక్కడ ఇబ్బందిగా ఉంటుందో అనేకాబోలు అంత నెమ్మదిగా మాట్లాడుకొంటున్నారు. అయినా కొంచెం వినిపిస్తున్నాయంటే అది హోటలు గోడల తప్పు. ఇక మాటలకంటె నవ్వులూ గాజుల గలగలలూ ఎక్కువగా ఉన్నాయంటే మాత్రం కేవలం వాటి మూలంగానే తాను నిద్రపోలేక పోయేననటం సమంజసంగా ఉందా? క్రింద రోడ్డుమీద పరుగెత్తే బహువిధాల వాహనాల కోలాహలమూ, హోటలు పనివాళ్ళ మాటలు, దగ్గరలోని పాపే కిళ్లీదుకాణాల మీద సోడా బుడ్లు కొద్ది కొద్ది దూరంలో కంయి కుంయిమని కొట్టినప్పుడు, ఇన్నిటితో కలిసి కూడా తన ప్రత్యేకతను చూపుకోటం మానలేని రెండు మేడల అవతలినుండి వచ్చే రేడియోసంగీతమూ—మొదలయిన అనేకధ్వనుల వేర్వేరు ప్రభావాలలో దేనితోనూ పోల్చడానికి వీల్లేని చిన్న సవ్వడిమూలంగా తాను నిద్రపోలేకపోయేననడం నమ్మదగిన మాటకాదు.

అయితే కొన్ని కొన్ని నిజమయిన మాటలు ఏమాత్రమూ నమ్మదగినవిగా ఉండవు లే, అనుకొంటూ, మంచంమీదనుండి లేచి, పడక కుర్చీ ఉన్న ఒక్క కిటికీ వద్దకూ లాగి, మంచంమీది తలగడ ఒకటి తీసుకొని కిటికీ అంచుమీద కాళ్ళు పెట్టి, కుర్చీలో వెనక్కు చేరగిలబడి కూర్చున్నాడు. ఈ దృశ్యం బాగానే ఉంది. కిటికీలోనుండి ఆకాశం తప్ప మరేమీ కనబడదు. ఇందాక తాను నిలబడి క్రిందకు తిరిగి చూడడంవల్ల హోటలుఅంతర్భాగము మాత్రమే కనబడి అసహ్యం కలిగిందిగాని, ఇలా పడుకొని చూస్తే ఆకాశపు నీలి చీరమీది తెల్లటి చుక్కలు ఎంతో ఆత్మీయంగా కనిపిస్తున్నాయి. వాటిని చూస్తూ ఉంటే, తను ఊళ్ళో తన గదిలో కూర్చొని ఆకాశంవంక చూస్తున్నట్టే భావించుకోవచ్చును. ఇంటిదగ్గర అన్నయ్య ఇప్పుడిప్పుడే ప్రైవేటు ట్యూషన్ల కుర్ర వాళ్ళను పంపించి పడుకొని ఉంటాడు. వదినకి మాత్రం అంత ఓపిక ఎక్కడనుండి వస్తుందో, పగలంతా ఇంటిపని చేసినా, రాత్రి మాత్రం పదిగంటలవరకూ ఏదో చదువుతూనే ఉంటుంది.

మళ్ళీ ప్రక్క గదిలోనుండి నవ్వులు వినబడ్డంతో అతని కొక కొత్త ఆలోచన పుట్టింది. వీళ్ళెవరూ? భార్యాభర్తలనే ఊహించక తప్పదు. అయితే మాత్రం అంతగా ఏకాంతాలు చెప్పుకొని అత్తమానం నవ్వుకోవలసిన అవసరం ఎలా కలుగుతుందో? అన్నయ్యా, వదినా ఇద్దరూ వ్యక్తిగతంగా సరదా అయిన మనుష్యులే, అయినా తమలో తాము అధికంగా మాట్లాడుకోరు. మాట్లాడినప్పుడయినా ఏవో సాంసారికపు ఖర్చు వెచ్చాల గురించీ లేక మరేవో వాద ప్రతివాదాలలో తప్ప ఇద్దరూ కలిసి ఐకమత్యంగా ఉన్నట్టు కనిపించరు. మొట్టమొదట చూసిన వాళ్ళకి. అయితే ఇద్దరికీ ఒకరిని విడిచి ఒకరు ఒకరోజయినా ఉండలేనంతటి అభిమానం. అప్పుడు పిల్లల వేసవికెలవులు రెండు నెలలు ఆవిడను పుట్టింట్లోనే ఉండనియ్యాలనుకొన్న అన్నయ్య పదిరోజుల్లో బెంగపెట్టుకొని, జ్వరం తెచ్చేసుకొన్నాడు; ఆవిడ వచ్చి రావడంతోనే ఆ జ్వరమూ పోయింది. ఇక ఆవిడ ఎప్పుడూ వాడు ఇంట్లో ఉన్న సంగతే అక్కర్లేనట్టుంటుంది. కాని, వాడొక నాలుగు రోజులుపై ఊరికి వెళ్ళేసరికల్లా బైటికి చెప్పకపోతేనేం ఎంతో బెంగపెట్టేసుకొంటుంది. అంతటి అనుబంధం ఉన్న వాళ్ళు ఎప్పుడూ ఈ విధంగా గుసగుసలాడుకోడం నవ్వుకోడం అంటూ లేదు. వీళ్ళ ప్రేమబంధం అంతకంటే ఎక్కువనా? లేక?

బహుశః నూత్నదంపతులయి ఉంటారు. అయితే మాత్రం వాళ్ళకు నిదానంగా ఆలోచించదగిన విషయాలూ, స్పష్టంగా మాట్లాడుకోవలసిన మాటలూ, భవిష్యత్తునిగురించి పడవలసిన ప్రయత్నము ఇవేవీ ఉండవా? ఊహూ! వీళ్ళకి అటువంటి గొడవలేమీ పట్టినట్టులేదు. భూత భవిష్యత్తులతో లేశమాత్రమూ సంబంధములేని కేవల వర్తమాన వాదుల్లాగున్నారు.

వీళ్ళ వ్యవహారం చూస్తూ ఉంటే నారాయణశర్మ జ్ఞాపకం వస్తాడు. వాడికి ఏదయినా ఒకపని చేస్తున్నప్పుడు ఎలా ఉన్నా తరవాత దాని గురించి గొప్పగా చెప్పుకోడం మహా ఆనందం. ఆ మధ్యను రోడ్డుమీద కనబడి అడగకుండానే తన రేడియో ప్రోగ్రాముసంగతీ, అందుకోసమని తన ప్రయాణం ఎలాగూ ఉందని, తన శ్రీమతిని కూడా తీసుకొనివెళ్ళి పనిలో పని మద్రాసు, తిరుపతి వగైరా పర్యటించి వచ్చినవైనం అంతా ఒక గంటన్నర రికార్డు వేస్తేనేగాని విడిచిపెట్టేడు కాడు. వాడి మూలంగా ఆ రోజు డాక్టరు సుందరంగారు పాఠం మానివేయవలసి వచ్చింది. చేతనయితే తాను పని బాగా చెయ్యడంవల్ల కీర్తి ప్రతిష్ఠలు వస్తాయిగాని, వట్టి కబుర్లవల్ల వస్తాయా? వాళ్ళిచ్చిన అరవైకితోడు మనకి మరొక నూరు మొత్తం నూటరవై ఖర్చయిందన్నది వాడి పాటకి పల్లవి. ఎంత మంది ఎంతెంతలేసి మొత్తాలు ఖర్చుపెట్టలేదు; డబ్బు ఉంటే ఖర్చు పెడతాము, లేకపోతే లేదు అందులో విశేషం ఏముంది?

అదికాదు వాడి బాధ, తాను మా అందరికన్నా ముందునుండి పాఠాలు చెప్తున్నాడు; ఆ పనిలో తనకు పాతవాడన్న కీర్తితప్ప మరొకటి ఏదీ మిగలలేదు ఇప్పటికి. అయితే కొన్నాళ్ళపాటు తక్కినవాళ్ళంతా కేవలం సంగీతం ట్యూషన్ల మాష్టర్లు మాత్రమే అయి ఊరుకొంటే, తాను రేడియో గాయకుడుగా గొప్పవాణ్ణనుకొందికి వీలుండేది, ఇప్పుడు ఆ వ్యత్యాసమూ పోయింది, మరి వాడి గొప్పదనాన్ని ఎలా ప్రదర్శించుకోడం? దంపతులం కలిసి పర్యటించి వచ్చేమనడం, ఎదుటివాడు బ్రహ్మచారికదా; కాస్త

లోపల బాధపడడా అనేకమూ. వాళ్ళు గృహస్థులుగా గడుపుతున్న జీవితం ఎటువంటిదో తెలియకపోతే ఇంకా బడాయి చెప్పి ఉండురు కాబోలు. అన్నయ్య అవతల స్కూల్లో తెలుగు పండితుడుగా జీతం తెస్తున్నాడు; ఇంటివద్ద తెలుగు హిందీ ట్యూషన్లు చెప్తున్నాడు. అయితే కూడా అతికష్టంగా ఉంది ఇల్లు గడవటం. తాను సంగీతపు ట్యూషన్లు చెప్పి తెచ్చే సుమారు వంద రూపాయాలు కూడా ఉండబట్టి ఏదో ఇలాగ గడిచిపోతున్నది. అటువంటిది బద్ధకస్తులైన నాగాయణశర్మలాటివాళ్ళు, ఉన్న నాలుగు పాఠాలయినా శ్రద్ధతో చెప్పలేకపోతూ కూడా వైభవం వెలిగిస్తున్నట్లు కబుర్లు చెప్తే ఎలాగుంటుంది?

అయినా చెప్పడం మానరు. తాను ఇంతవరకూ వస్తున్న పెళ్ళి సంబంధాలను ఇష్టం లేక కాదంటున్నా, తనకు పెళ్ళి ఇంకా కాలేదు కాబట్టి ఆ విషయంలో తనను చూసి జాలిపడితేనేగాని ఊరుకోలేదు లోకం. సాంసారిక జీవితంలోని ఇబ్బందులు తెలిసి తెలిసి కూడా పెళ్ళిచేసుకోందికి సిద్ధపడడం అంటే కావాలని చిక్కులు తెచ్చిపెట్టుకోడమన్న మాటే. ఇప్పుడు తనకు ఏంలోటు వచ్చింది, తన స్వేచ్ఛకి భంగకరమయిన ఇంగ్లీషు కాలేజీచదువు విడిచిపెట్టాడు. ఎంద రెంత వెనక్కి తీసినా నిస్పృహపడకుండా కృషిచేసి సంగీతంలో గవర్నమెంటు సర్టిఫికేట్లు సంపాదించేడు. ఇక యూనివర్సిటీ డిప్లమా పొందే రోజు కూడా అట్టే దూరంలో లేదు. వీటన్నిటికీ తోడు జనసామాన్యానికి కావలసిన అర్హత, రేడియో గాయకత్వం కూడా ఉంది. ఆర్జన కూడా ఒక మాదిరిగా తృప్తికరంగానే ఉంది. అయితే తాను ఇంకా తాపత్రయపడుతూ వస్తుందని ఆశ ఉన్నచోట మరి కొంచెం బిగిస్తూ ఉంటే ఇంకా మరికొంత రాకపోదు. కాని, అంతకంటే ఇదే బాగుంది; తనస్వేచ్ఛకి అడ్డులేదు. తనచేత పాఠం చెప్పించుకొనేవాళ్ళు కేవలం తనకు ఏదో నెల జీతం ముట్టచెప్పి ఉద్ధరిస్తున్నామనుకో నక్కరలేదు. ఒకటి రెండు చోట్ల సంగీతం మరి వచ్చే ఆస్కారం లేదన్న మాట తాను స్పష్టంగా చెప్పివేసేడు కూడా. తరవాత "ఎలారాదో, నేను చూస్తాను, మూడేళ్ళలో కచేరీలు చేయించి రేడియోలో పాడించడానికి నాచెవి కదపా" అన్న పండితప్రవరులు లేకపోలేదు. వరే బాగుపడనీ తనకు మాత్రం అటువంటి అన్యాయవిత్తం అక్కర్లేదు. ఇంతకీ తనకేం పెద్ద కుటుంబమూ బాదరబందీ ఏమీ లేదు. ఇప్పుడు వంద రూపాయలు తెచ్చినప్పుడు ఎలా ఉంటున్నారో, రెండేళ్ళ క్రితం పాతికా ముప్పై తెచ్చినప్పుడు అలాగే ఉన్నారు అన్నయ్య వదినాను; ఇంటర్మీడియేటు చదవమాని సంగీతం ప్రారంభించినప్పుడూ అలాగే ఉన్నారు. అప్పుడు లోపల్లోపల ఎక్కువభయపడ్డారంటే, ఇటు మామూలు ఉద్యోగమూ, అటు సంగీతమూ కూడా కాకుండా పోతుందేమో, కుఱ్ఱవాడి భవిష్యత్తు ఏమవుతుందో అని తప్ప ఏదో పెద్ద చదువు చదివి గొప్ప ఉద్యోగం చేసి, తమకు ఆర్జించి పెట్టాలని కాదు. ఇప్పుడయినా తను ఆర్జించిన డబ్బు వేరేపెట్టి కాబోయే తన భార్యకు ఏదో నగ చేయించి పెట్టాలనే అన్నయ్య అభిప్రాయం. అమన్యను వదిన కూడా అన్నయ్యతో అలాగే అనడం తనకు వినబడకపోలేదు, "మతి తప్పనిసరి ఖర్చులు వచ్చి పడుతూ ఉంటే ఏంచేస్తాం, ఇప్పుడు డబ్బు మిగిల్చి బంగారం కొనడం అంటే సర్వాబద్ధం. అయితే పిల్లకి బంగారం పెట్టాలంటే నా గొలుసు పెట్టేస్తాం" అని—వాళ్ళు సజ్జనాగ్రగులు గనక, తన యీస్వల్పమయిన ఆర్జనకూ కుటుంబఖర్చు నిమిత్తం వాడుకున్నందుకు ఇంతలా అనుకొంటున్నారు గాని మరోకళ్ళయితేనా? అయితే వాళ్ళు మంచితనం కొద్దీ ఇవ్వాలనుకోవచ్చునుగాని, తనుమాత్రం పుచ్చుకుంటాడా? అసలు వాళ్ళు తనను అంత ఆదరంతో పెంచి పెద్ద చేసినందుకు తాను ఏంచేసినా తగిన ప్రత్యుపకృతి కాదు. స్కూలుఫైనలు పాసయి, పైచదువు చదవకుండా, ఉద్యోగం చెయ్యకుండా సంగీతం పేరుతో ఆరేళ్ళపాటు హాయిగా తిని తిరిగేమనిషిని, కుటుంబ కాలక్షేపం నిమిత్తం తాను స్వయంగా అహర్నిశలు పరిశ్రమిస్తున్న ఏ అన్నదమ్ముడు భరిస్తాడు. అన్నదమ్ముడు కాదు, ఎందరు తల్లిదండ్రులకు మాత్రం అటువంటి సహనం ఉంటుంది, ఆర్జన లేని, అధమం తత్ప్రయత్నమయినా కనబడని యుక్తవయస్కులయిన కొడుకులంటే—అన్నయ్యకి "ఒక్కగా నొక్క తమ్ముడు; చిన్నప్పుడే తల్లిదండ్రుల అభిమానానికి నోచుకోలేదు." అన్న ప్రేమ ఉండొచ్చు. కాని, వదినగారుకూడా ఈవిషయంలో అన్నయ్యకి తీసిపోయేదికాదు; స్వంతపిల్లలకంటె ముందుగా వాళ్ళకు కుట్టించేకంటె మంచిబట్టలు కుట్టించేది; అన్నయ్య ఏమలాగంటే, వాళ్ళు చిన్నపిల్లలు, ఇంకా బట్టల పొదుపు తెలియదు; శంకరం అయితేనో, బట్టల విలువ తెలుసును; వాటిని జాగ్రత్తగా ఉంచుకోగలడనేది. అసలు ఆ జాగ్రత్త మప్పినది ఆవిడే—వాళ్ళు ఇంత మంచివాళ్ళు కాకపోతే, తాను మధ్యలో తన సంగీతశాస్త్రాభ్యాసము విడిచిపెట్టి తనకు ఎంత మాత్రమూ ఇష్టంలేని ఏ గుమాస్తాపనో చేస్తూఉండును. తనకి జీవితంలో ఒక కళని సాధించేనన్న ఆనందమూ, తృప్తిమాత్రమే కాక ఆత్మగౌరవానికి లోటులేకుండా బ్రతికగలిగే సావకాశం కలిగిందంటే, ఇదంతా అన్నయ్యా వదినా వాళ్ళిద్దరి ఆదరణే కారణము. తాను ఆ జన్మాంతం పెళ్ళిమానేసి వాళ్ళ సేవచేసినా వాళ్ళ ఋణం తీరదు. అయితే తాను పెళ్ళిమానేస్తే మానెయ్యవచ్చునుగాని, వాళ్ళకి చేసేసేవంటూ ఏమీలేదు.

అన్నయ్య ఎప్పటిలాగే కష్టపడుతున్నాడు; ఇంకా మరి నలుగురు ట్యూషన్లకి రావాలిగాని వస్తే మరోకటి రెండు గంటలు కష్టపడడానికి సిద్ధమే. ఇక వదినగారి ఇంటిపని క్రమంగా హెచ్చేదేగాని తగ్గేదికాదు; అయితే తాను ప్రస్తుతం చేయగలుగుతున్నదల్లా ఏదో కొంత తన పైఖర్చులకు పోను ఇంటికి ఇవ్వడం—ఇంతే తాను వాళ్ళకు చెయ్యగల సదుపాయము.

అయితే ఇందువల్లనే వాళ్ళకు మరింత గాభరాగా ఉంది. వీలయినంత వేగంలో తనకూ పెళ్ళిచేసి తనను ఒక గృహస్థును చెయ్యాలని. తీరా అయినతరవాత ఇప్పుడు అన్నయ్యకు చాలీ చాలడంగా ఉన్నట్టే అప్పుడు తన. ఆర్జన తనకు కూడాచాలకపోవచ్చును. అంతేకాదు, అన్నయ్యకు చిన్నతనంనుండి కష్టపడి, ఓపికగా పనిచెయ్యడం అలవాటు. తనకు చదివినప్పుడు అట్టే

కష్టపడవక్కరలేకుండానే పరీక్షలు పాసయేడు; సంగీతంగురించి పరిశ్రమించినా అనేక కష్టంగా తోచేదికాదు; అయితే తన ఆనందంకోసం పాడుకోడం వేరు. ఏదో విధిగా పాఠం చెప్పడం వేరు. ఏదియినా పెళ్ళిచేసుకొంటే తనకు ఇప్పటి ఈ స్వేచ్ఛ, సంతృప్తి ఈ రూపంలో ఉండవు; వీటిలోని లోటును కప్ప కలగవచ్చు లేకపోవచ్చు; ఎలా ఉంటుందో సాంసారిక జీవితం ఏదియినా దిగితేగాని లోతు తెలియదు.

పెళ్ళికొడుక్కి అర్హతఉన్నా ఉద్యోగం లేదు; పెళ్ళికొడుకు అన్న వితంతు వివాహం, చేసుకున్నాడు; ఇవి చాలామందికి ఉండే అభ్యంతరాలు. అవి కాదని వచ్చిన సంబంధాలు అన్నయ్యకి నచ్చవు; అన్నయ్య ఎలాగో సమాధానపడదామన్నా అన్నీ సవ్యంగా లేకుంటే వదిన యిష్టపడదు. ఇన్నీ కుదిరినమీదట ఇంకా ముఖ్యమైనది పెళ్ళికొడుక్కి ఇష్టం కావడం కాకపోవడం ఒకటి ఉంది. అయితే యీ ఆలస్యంమూలంగా అన్నయ్యకూ వదినకూ మరింత ఆందోళనకలుగుతున్నదితప్ప మరొకటి లేదు.

“నీ పెళ్ళిమూలంగా మీ ఇద్దరూ సుఖంగానే ఉన్నారు కదా; నేనూ నీలాగే వితంతువివాహం చేసుకొంటా నన్నయ్యా” అంటేమాత్రం అన్నయ్యకు ఇష్టంలేదు. అప్పుడు తన పరిస్థితిలో అనేక తప్పని సరి అయింపనీ, ఎంచేతంటే, తనకు మొగంమీద వ్యోతుకం ముచ్చలుండడమూ ఆర్థికస్థితి ఏమీ తృప్తికరంగా లేకపోవడమూనూ—కాని, ఇప్పుడు పరిస్థితులు కొంత మారాయి; పెళ్ళికొడుకుల విలువ పెరుగుతున్నది. పైగా చాలామంది సత్సంప్రదాయకులయినా వాళ్ళే పిల్లనిస్తామంటూ వచ్చేరు. అయితే వాళ్ళ సంబంధాలు మరేవో కారణాలవల్ల యిష్టపడలేదు. అంచేత కొంచెం ఒకెకపట్టి సరైన సంబంధం చేసుకోవాలిగాని, అన్నతమ్ములిద్దరూ పెళ్ళికాక వితంతు వివాహం చేసుకున్నారని లోకం అంటూ ఉండగా, రేపు పొద్దున్న తమ పిల్లల పెళ్ళిళ్ళకు కూడా చాలా యిబ్బంది పడవలసివస్తుంది. మరి గత్యంతరం లేనప్పుడు ఎలాగూ తప్పది కాదుగానీ, కావాలని ఇబ్బందులు తెచ్చుకోడం ఏమి ప్రయోజకత్వం? అని అన్నయ్య ఉద్దేశం. ఏది ఎలాగయినా, తన చిన్నతనంనుండి అన్నయ్యకు తనమూలంగా ఏవో ఇబ్బందులూ ఆందోళనే తప్ప మనస్సుకు శాంతిలేదు. అయితే తాను చెయ్యగలిగిన పని ఏదీ అన్నయ్యకు తృప్తిపరచడం నిమిత్తం చెయ్యకుండా ఉండలేదు......

అలా ఆలోచిస్తూ ఎప్పుడు నిద్రపోయేడో తెలియకుండానే నిద్రపోయేడు. మెలకువవచ్చి చూసేసరికి వాచీ రేడియమ్ డయలు అస్పష్టంగా ఒంటిగంటన్నరను చూపుతూంది. లేచి వెళ్ళిమంచంమీద పడుకొన్నాడు ఉదయం అయిదుగంటలకల్లా లేచిపోవాలని జ్ఞాపకం చేసుకొంటూను.

రాత్రి ప్రక్కగదులనుండి వినిపిస్తున్నమాటలు తన నిద్రకు భంగకరంగా ఉన్నాయని విసుక్కున్న శంకరశాస్త్రి, తానేమిటి చేస్తున్నాడో తెలియకుండానే, ఉదయం నిద్రలేవగానే కృష్ణకర్ణామృతంలోని శ్లోకాలు చదవడం ఆరంభించాడు; చాలకాలమయి అయిన అలవాటు మరి. అయితే మొదటిశ్లోకం పూర్తి అయేవేళకు హోటలు వాతావరణాన్ని గూర్చిన ఆలోచన స్పష్టంగా మనస్సులో మెదిలింది. రెండుమూడు శ్లోకాలు మనసులోనే అనుకొని, సంచీలోని పలుతోము పుడక తీసి పిట్టగోడ దగ్గరకు వెళ్ళి పళ్ళుతోముకోడం ప్రారంభించాడు.

ఇరుగుపొరుగుల గదులలోని వారెవరూ ఇంకా లేచిన అలికిడి లేదు; కాగా, పోగా తాను శ్లోకం బిగ్గరగా చదవడం పొరపాటే అయినా అందువల్ల ఇతరులకు ఇబ్బంది కలక్కపోడంవల్ల కొంత తృప్తిపడవచ్చునుగదా! కూజాలోని నీళ్ళతో మొగం కడుక్కొని, మరికొంచెంసేపు ఆగితే వేణ్ణీళ్ళు దొరకగల సావకాశాన్ని కాదని, అప్పుడే చలినీళ్లు స్నానం చెయ్యదల్చుకున్నాడు.

తువ్వాలు పై మీద వేసుకొని స్నానానికి బయలుదేరేడు, మెల్లగా పాడుకొంటూ. సరిగ్గా పక్క గదిలోనుండి ఆవిడ అదే సమయంలో కూజా చేతితోపట్టుకొని వస్తూంది. ఇద్దరూ ఉలిక్కిపడి గతుక్కున ఆగారు. లేకుంటే ఒకరి నొకరు ఢీకొనవలసిందే. తొందరలో తప్పుపనిచేసినట్లనిపించింది శంకరశాస్త్రికి. తాను వెళ్ళిపోతేనేగాని, ఆవిడ గుమ్మందాటి ఇవతలికి రాదని, తానే సాగిపోయేడు, స్నానాలగది వంకకు, పాడుకొంటూ కాదు, ఆలోచిస్తూనూ. స్నానంచేసి తిరిగివచ్చేసరికి, ఆమె పిట్టగోడ దగ్గర నిలబడి మొగం తుడుచుకొంటున్నది. అనుకోకుండానే ఆమె వంక చూసి, ఆమె కూడా తనను పరికిస్తున్నదని గుర్తించేడు శంకరశాస్త్రి.

మొగంలో గతరాత్రి నల్లవిరిసిన నవ్వుకూ కుశాలకు ఎక్కడా పోలిక కనబడలేదు. చాలా గంభీరంగా ఉన్నట్టనిపించింది. కాబట్టే ఆకృతినిబట్టి మనఃప్రకృతిని నిర్ణయించడం తెలివితక్కువనుకొంటూనే బట్టలు కట్టుకోసాగాడు.

తన శ్లోకపఠనంవల్లనే ఆమె నిద్రాభంగమయిఉంటుందా? అలా అయిఉంటే మాత్రం, ఇంత వేగంగా ఎందుకు మొగం కడుక్కొంటుంది? నిద్ర చెడిపోయినందుకు మనసులో తిట్టుకొంటూ పక్కమీదనే పడుకొని ఉండును. ఆమెకి కూడా తనలాగే తెల్లవారగానే లేచిపోవడం అలవాటేమో? అంతే అయిఉంటుంది. చొక్కా పంచీ బాగానే ఉన్నాయి. పైమీద జరీ వేసుకోవడమా మానడమా అన్న అనుమానం వచ్చింది. ఆలోచించి ఇప్పుడిలా కిందికి టిఫినుకు మాత్రమే. తరవాత అక్కడికి రేడియోస్టేషనుకి బయలుదేరేటప్పుడు ఎలాగూ తప్పదు అనుకొని తీసిన వాణీ వంకకు తగిలించి గది తాళం వేసుకొని బయలుదేరేడు.

ఆవిడ గది గుమ్మంలోనే నిలబడి ఉంది. ఈసారి పరధ్యానంగా కాకుండా గుమ్మానికి బాగా ఎడంగానించి నడుస్తున్న అతణ్ణి ఆమె గొంతు నిలవరించింది. ఎవరో ఏమిటో తెలియని తనతో ఆమె మాట్లాడుతుందని ఊహించలేక పోడంచేత వింతగా తోచిందిగాని, ఆమె అడిగినమాట చాలా సామాన్యమయినదే.

"మీరు కిందికి వెళ్తున్నారు కాబోలు, హోటలు కుఱ్ఱవాడిని ఇటు ఒక్కమారు పంపించండి, కాఫీ తెచ్చిపెట్టడానికి." అంది.

అతను "అలాగే పంపిస్తాను", అన్నమాటకి ఎక్కువ తడబాటు పడకపోయినా, ధ్వనిమాత్రం మామూలుగా లేదు—ఆమాత్రం గాభరా అయినా తానెందుకు పడాలి? తను పాఠం చెప్పే పిల్లలలోగాని (వాళ్లలో కొందరికి ఈమె వయస్సుకి తక్కువ ఉండదు) వాళ్ల తల్లులతో గాని, ఆడవాళ్లతో మాట్లాడ్డానికి తానేమీ గాభరాపడడం లేదే. ఇప్పుడుమాత్రం, తాను పెద్ద గాభరా పడినట్టు ఏమిటి నిదర్శనం? ఏదైనా ఆలోచిస్తున్నప్పుడు, హఠాత్తుగా ఎవరయినా పిలిచినా, ఏదైనా కొత్తధ్వని వినిపించినా త్రుళ్లిపడినట్లుగానే; తనతో సంబంధంలేని వ్యక్తి మాట్లాడ్డం కొంచెం తనలో మార్పును తెచ్చిఉంటుంది.

క్రిందికి వెళ్తూనే హోటలు కుఱ్ఱవాణ్ణి మీదికి పంపించేసి, తన ఫలహారమూ కాఫీ ముగించుకొని, కిల్లీ వేసుకొని, ఇంకా బాగా గంటన్నర టైముఉన్నా అప్పటికప్పుడు ఆదరాబాదరాగా వెళ్లేకంటె కాస్త ముందు వెళ్లడమే మేలని దగ్గరలో ఉన్న రిక్షావాణ్ణి పిలిచేడు.

వాడు వచ్చిన తరవాత రిక్షా ఎక్కబోతూ ఉండగా ఏదో లోటయినట్టు కనిపించింది... పై మీద వాణీ లేదు; అదీ కాక, రెండు గొంతునొప్పి బిళ్ళలుకూడా జేబులో వేసుకోడం మంచిది అనుకొని మళ్ళీ మేడమీదకు వెళ్లేడు. ఈసారి ఆవిడ ఏమయినా మాట్లాడితే చాలా సహజంగా ప్రత్యుత్తరం చెప్పాలని కృతనిశ్చయుడై ఉన్నాడు. అయితే ఆవిడ హోటలుకుఱ్ఱవాడికి ఏదో అర్డరు చేస్తూఉంది గదిలోకి వెళ్తూ ఉండగా. తిరిగి వస్తూన్నప్పుడు తనవంక చూడకపోలేదు. కాని, ఏమీ మాట్లాడలేదు—

నిన్నరాత్రి వాళ్ళనవ్వులమూలంగా నిద్ర పాడయిందనుకొన్నట్టే రిక్షాలో కూర్చున్నంతసేపూ, వాళ్లగురించినవే ఏవేవో ఆలోచనలు. వీళ్లు ఎవళ్లు; ఎందు కిక్కడికి వచ్చినట్టు? ఎన్నాళ్లిక్కడ ఉంటారు? వాళ్ల దృష్టిలో తానెలా కనిపించి ఉంటాడు? ఆవిడ మొగంలో తన శిష్యురాలు రాజ్యలక్ష్మి కళ కొంతఉంది. కాని అంతకంటె పొడుగు తెలుపు; పేరేమిటో?

ఏ పేరయితే ఏమి, ఏ ఊరయితే నేమి, తాను రేపు మధ్యాహ్నంతో రైలెక్కిపోవలసినవాడు. వాళ్లు మాత్రం, శాశ్వతంగా హోటలులో ఉండిపోరు కదా! రైలులో ఎక్కిన ప్రతివాళ్లు ఎక్కడో ఒకచోట దిగిపోవలసినవాళ్లే. వీళ్లూ, కొంచెం ముందు వెనక అన్నమాటగాని, హోటలు విడిచి వెళ్లిపోవలసినవాళ్లే...నూత్నదంపతులేమో? పాశ్చాత్య సంప్రదాయ ప్రకారం వివాహానంతరం ప్రణయసంచారం చేసిరావడానికి బయలుదేరేరేమో! నిర్విచారంగా ఖర్చుపెట్టడానికి తగిన స్థితి ఉంది కాబోలు. ఈనాడు తను డబ్బుకోసం నానా తాపత్రయపడి ఇంతమేరవచ్చినట్టే, డబ్బున్నవాళ్లకి దాన్ని ఖర్చుపెట్టడానికికూడా ఇంత పరిశ్రమ చేయవలసిఉందన్నమాట! తనకే నిర్విచారంగా జీవిక గడిచిపోయేపాటి ఉపాధి ఉంటేనా? పేరు ప్రతిష్ఠలు, ధనార్జన అన్న ప్రసక్తి లేకుండా హాయిగా ఒక కుటీరం వేసుకొని, పాడుకొంటూ, నిజంగా సంగీతం అంటే భక్తిశ్రద్ధలుగల ఏకొద్దిమందికో పాఠాలు చెప్పుకొంటూ కాలక్షేపం చెయ్యగలిగితే కంటే ఆనందం ఇంకేముంది. అనుకొంటున్నాడేగాని, తీరా డబ్బుంటేసరికి తనకూ మామూలుగా డబ్బున్నవాళ్లకి పుట్టే సరదాలే పుడతాయేమో! అప్పుడు తానూ ఇలాగే భార్యతో సహా దేశయాత్రలకి బయలుదేరి, హోటలు జీవితంలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఉండునేమో? అప్పుడు తమ దంపతులను చూసి, ప్రక్కగదిలో బస చేసిన బ్రహ్మచారి గాయకుడికి ఈర్ష్యగా ఉండునేమో? ఛఁ! ఛఁ! అదేమిటామాట—తానిప్పుడు వాళ్లనుచూసి ఈర్ష్యపడవలసిన అవసరం ఏమీ లేదే. తనకు వివాహం కావడం తాను ఒప్పుకొంటే, అతి సామాన్యమయిన విషయమే; తరువాత, దంపతులు కలిసి ఈవిధంగా పర్యటించడమూ ఏమీ విశేషమయిన సంగతి కాదు. కాబట్టి వాళ్లని గూర్చి తనలో లేశమాత్రమయినా ఈర్ష్య లేదు. నిన్నరాత్రి వాళ్లగుసగుసలూ నవ్వులూ గాజుల గలగలలూ కొంతవరకు తన నిద్రను పాడుచేసినట్టే, నేటి ఉదయం ఆమె చాలా సామాన్యమయిన సంగతి అయినప్పటికీ, ఏమీ పరిచయంలేని తనతో మాట్లాడ్డం అన్నది కొంచెం వింతగా తోచి వాళ్లగురించి ఈ మాత్రం ఆలోచించడం జరుగుతోందిగాని లేకపోతే వాళ్లను గురించిన తలపే తనమనసులోకి రాకుండా ఉండును.

రేడియో స్టేషనులో పాట ఎనిమిదిన్నరకే అయిపోయి అక్కడి పాతస్నేహితాలను బలపరచుకోవడం, కొత్తవాటిని విత్తులునాటడం మొదలయినపనిలో పదకొండుగంటల దాకా గడిచిపోయింది.

త్వరగా హోటలుకువెళ్లి భోంచేసి తన గదిలోకి వెళ్తూ ఉండగా అప్రయత్నంగా ప్రక్కగది తాళంవేసి ఉండడాన్ని గుర్తించేడు. ఏకంగా వెళ్ళిపోయేరో, లేక ఊళ్ళోకి ఎక్కడికయినా వెళ్ళేరో? ఇంకా ఫిబ్రవరి పూర్తి కానేలేదు. అప్పుడే ఎంత ఎండగా ఉందో, అనుకొంటూ తన గదిలో ప్రవేశించి, బనియను లుంగీ కట్టుకొని, పక్కమీద పడుకొన్నాడు. ఒక గంటేఅయినా నిబ్బరంగా నిద్రపట్టింది. ఎన్నోగంటలు నిద్రపోయినంత హాయి అనిపించింది. ఇప్పటనుండీ చేసేపని ఏమీ లేదు, మరొక్కగంట ఇలాగే నిద్రపోగలిగితే రాత్రి రెండవఆట సినీమాకు వెళ్ళినా చిరాకు ఉండదనుకొంటూ మళ్ళీ కళ్లుమూసుకొన్నాడు.

ప్రక్కగది తెరుచుకొన్న చప్పుడయింది. ఇందాకా వాళ్లు వెళ్ళిపోయిఉంటే మరెవళ్ళో కొత్తవాళ్ళు ప్రవేశిస్తూ ఉండి ఉండాలి. ఉహుఁ కాదు వాళ్ళే. ఆ గొంతు తనకు బాగా తెలిసినదే. అదివరకు ఎన్నాళ్ళనుండో వింటున్న గొంతులకంటె బాగా పరిచయమయినట్టుంది ఆ గొంతు. ఇంత చక్కటి గొంతున్న తరవాత కొంచెమయినా సంగీతం రాకపోయి ఉంటుందా,? లేక వీళ్లుగాని, కొంపతీసి రేడియోఆడిషను నిమిత్తం రాలేదుకదా! వస్తే

మాత్రం తనకేం, తనపని తనది, వాళ్ళపని వాళ్ళది......ఏమిటి చెప్మా ఆవిడ అంటున్నది. మాటలు గతరాత్రిలాగ ఏకాంతంగా లేవు. స్పష్టంగా వినిపిస్తున్నాయి. "నేను కూడా ఎందుకు అక్కడికి? నే నిక్కడే ఉంటాను" ఇది ఆమె గొంతు. రెండవ గొంతు కొంచెం కీచుగా ఉందిగాని మగగొంతుకే. "ఇక్కడ ఈ పూట ల్లోనా? అంతకంటె..."—మళ్ళీ ఆమె గొంతు "మరేం భయం లేదు, నా కిక్కడే బాగుంది; ఇదేం ఊరుగాని అడివి కాదుకదా! ఇంతకీ ఇవాళకీ రేపురాత్రికీ ఏమి భయం? రేపురాత్రి దయ్యాలుకేమా రావడం?" "వెళ్ళినపని ఈ రాత్రే అయిపోతే, రేపు మధ్యాహ్నం మూడుగంటలకే వచ్చేస్తాను; లేకపోతే రాత్రికి; మరి నాకు టైము అయింది; నేను వెళ్తున్నాను. నీ ఒక్కతెవ్వూ ఇక్కడ ఉండేకంటె నాతో వస్తే వచ్చిన ప్రమాద మేమిటి?"..."మరి మళ్ళీ మొదలయితే నేను చెప్పలేను. నేను రావడంవల్ల మనకీ వాళ్ళకీ కూడా సుఖం ఉండదు. అందేత నేను ఇక్కడే ఉంటాను. నా గురించి మరేమీ గాభరాపడక్కర్లేదు. రేపురాత్రి రావడంతో ఎల్లుండి ఉదయమే మన ప్రయాణం అన్నమాట"—"అందుకు అనుమాన మేముంది; మరి నాకు టయిమయింది. వస్తాను"...తలుపు దడాలున తీసుకొని మళ్ళీ దగ్గరగా వేసి వెళ్లిపోయిన సవ్వడి అణగిపోగానే గతరాత్రి నవ్వులలోగాని నాటి ఉదయం వినిపించిన మాటలధోరణికిగాని ఏమీ సంబంధం లేని ఇంకొకరకం ధ్వని స్వల్పంగా వినిపించింది శంకరశాస్త్రికి. ఆమె ఏడుస్తూందా? మాటలోగాని, పలికిన ధోరణిలోగాని ఎక్కడా విచారచిహ్నం లేదే. ఇప్పటి కిప్పుడు ఇంత ఏడుపు ఎందుకు వచ్చిందో? అంత ధైర్యంగా తన కేమీ భయంలేదని నచ్చచెప్పింది. కేవలం ఒంటరిగా ఉండడానికి కలిగిన భయం అయేమాటైతే, మాటవరసకయినా తానూ వస్తాననో, లేక అతనిని వెళ్ళవద్దనో అని ఉండేదా? 'కుణకుణముల్ జలరాంద్ర చిత్తముల్' అన్నకవి చాలా గొప్ప అనుభవజ్ఞుడయి ఉండాలి! ఉన్నట్టుండి ఏడవాలంటే తనవంటివాడికి ప్రయత్నించినా సాధ్యంకాని పని.

మూడు గంటలకు కాఫీకి క్రిందకు దిగివస్తున్నప్పుడు, తర వాత నాలుగున్నర ప్రాంతంలో వీధిలోకి వెళ్తున్నప్పుడు ఆమె గది తలుపు లోపల వేసిఉంది. సాయంకాలం అంతా అలాగే ఉంది కాబోలు. తాను రాత్రి కెడిమోపాట పూర్తయాక, వచ్చి, భోజనం చేసి తన గదిలోకి వెళ్లేటప్పుడూ తలుపు లోపల వేసేవుంది. తాను బట్టలు మార్చుకొని పేపరు చదువుకొందా మనుకొంటూ ఉండగా మాటలు వినిపించేయి.

"అమ్మా, అయితే మరి భోజనం ఇక్కడికే తీసుకొని రమ్మన్నారా?"

"ఓహో, ఇక భోజనాలు సరి కాబోలు. సరే, తీసుకొనిరా". అంటే ఇంతసేపూ ఇక్కడే ఉండికూడా భోజనం చెయ్యలేదన్నమాట. అంటే, ఏదో విచారంతో బాధపడుతూ ఉండిఉండాలి. ఏమిటో కారణం? తెలిసినా తాను చేయగల సహాయం ఏమిటి? రేపు మధ్యాహ్నం తన చెక్కు మారిపోతే సాయంకాలం రయిలుకి బయలుదేరిపోవలసినవాడు తాను. కారణం తెలుసుకొని తానూ విచారించడం తప్ప మరే ప్రయోజనం ఏముంటుంది? ఇంతకీ గోడలు దళసరిగా లేకపోవడం మూలాన కొన్ని ధ్వనులు వినిపిస్తాయి తప్ప ఆవిడ విచారిస్తున్నట్టు తన కేమిటి నిదర్శనం?

ఇదేసామీప్యములో ఉండే మాహాత్మ్యం కాబోలు. ఈ మనిషితో తన కెటువంటి సంబంధమూ లేదు, ఇకముందు ఉండబోదు కూడాను. అయినా, ఈమె స్పష్టాస్పష్టంగా పడుతున్న బాధ తన మనసును ఎంతో కలవరపరుస్తున్నది. దూరంగా ఉన్నవాళ్లు, తనకెంతో తెలిసినవాళ్లు కావలసినవాళ్లు ఎన్నో బాధలు పడుతున్నారన్న విషయం స్పష్టంగా తెలిసీగా మనస్సుకి అట్టే పట్టినట్టు ఉండదు.

తొమ్మిదవడంతో సినిమాకి బయలుదేరాలని కుర్చీలోంచి లేచాడు. కాని అప్పటి కింకా ఏ సినిమాకి వెళ్లడమో నిశ్చయం కాలేదు. మంచి సినిమాలన్నీ తా నిదివరకు చూసినవే. తక్కినవి ఎలా ఉంటాయో? తీరా వెళ్ళి నిద్ర దంపుకొందమనే మాటైతే అంతకంటె, చూసినదే అయినా బాగున్నదే మళ్ళీ చూస్తే? ఏదీ కాదు, రిక్షావాడిని వాడికి నచ్చిన సినిమాకి తీసుకొనివెళ్లిపొమ్మంటే తీరిపోతుంది. అయినా ఈ మధ్యను కొన్నాళ్లుగా తనకు ఒంటరిగా సినిమా చూసే అలవాటు పోయింది. తోడుగా ఎవళ్లయినా మిత్రులుంటే, చూసే సినిమా ఏదయినా ఆనందంగానే ఉంటుంది—ఇవాళ కింతే—అయితే ఇదీ ఒక అనుభవమే—ఒంటరిగా చూస్తున్నప్పుడు తన మనస్సు ఏ విధంగా ప్రవర్తిస్తుంది? సినిమాలోని భాగోగులను గురించిన విమర్శన ఏ విధంగా ఉంటుంది?

డబ్బూ చెక్కూ ఉన్న పర్సు పెట్టెలో పెట్టి, జేబులో కొంత చిల్లరా ఒక రెండు రెండు రూపాయిల నోట్లూ పెట్టుకొని బయలుదేరేడు. ఆమె తన రాకకి ఎదురుచూస్తున్నదేమో అన్నట్టుగా గదిగుమ్మంలోనే నిలబడిఉంది. మళ్ళీ ఉదయంలాగు ఏదైనా చిన్నపని చేసిపెట్టమంటుంది కాబోలు అన్న ఊహ అతని మనస్సులో మెదుల్తూ ఉండగానే ఆమె బాగా పరిచయం ఉన్నట్లుగానే "సినిమాకి కాబోలు బయలుదేరేరు" అంది.

నడుస్తున్నవాడల్లా ఆగి "అవునండి; ఏమీ ఊసుపోవడం లేదు" అన్నాడు. అవడమేమిటి తన పని పూర్తిఅయిపోయింది కాబోలు, ఇక వెళ్లిపోదా మనుకొంటూ ఉండగా ఆమె అడిగింది. "నేనూ మీతోకూడా వస్తే మీ కేం అభ్యంతరం లేదుకదా?" అంది. ఇటువంటి ప్రశ్నకు మామూలుగా అయితే, చాలా ఆలోచించవలసిన అవసరం ఉండేదే శంకరశాస్త్రికి. కాని, ప్రస్తుతం మరి ఆలోచించడానికి వ్యవధి లేదు. "నా కేమిటి అభ్యంతరం మీరు సినిమా చూడదలచుకొంటే" అన్నాడు అటూ ఇటూ కాకుండా. ఆమెకు అదే చాలనిపించింది కాబోలు, "అయితే ఉండండి ఒక్కనిమిషంలో వస్తున్నాను" అంది. నిజంగా రెండు నిమిషాల్లోనే తాళం వేసుకొని బయలుదేరింది.

వీధిలోవాళ్ళకి తమ నడుమ ఎటువంటి సంబంధమూ లేదన్న విషయం తెలియదు, అందువల్ల తమను భార్యాభర్తలనుకొన్నా, మరోకలా గనుకొన్నా ఏమీ బాధలేదుగాని హోటలువాళ్ళకి ఎటువంటి అనుమానమూ లేకుండా తెలుసును. వాళ్లు వచ్చిన కొన్నా

క్లబు తాను వచ్చాడనీ, వేరేగదిలో ఉంటున్నాడనీ, కలిసి తిర గడంగాని మాట్లాడ్డంగాని ఇంతవరకు లేదనీను. అటువంటి సంద ర్భంలో, రాత్రి రెండవఆట సినిమాకి కలిసివెళ్లడం అన్నది అందు లోనూ సరిగా అతడు లేనిరాత్రి చూసుకొని వెళ్లడం, ఇదేమీ మంచి సూచనగా లేదు. ఇది తాను ఎటువంటి దురు ద్దేశం లేకుండా కేవలం ఆమె అడిగింది, అది తన కేమీ కష్టంలేని పనికదా అని అంగీకరించినప్పటికీ మున్ముందు ఎటువంటివిపరిణామానికి దారితీస్తుందో! అయినా ఒకటి, తనకి ఏదో కొత్తగా ఉన్నట్టుంది, కాని, ఆమె ఇది తానన కొంటున్న ట్టుగా అనుకోడం లేదేమో ?

హోటలువాళ్ళతో సినిమాకి వెళ్ళివస్తాము అప్పుడు తలుపు తీయడానికి ఎవరయినా ఉండాలని చెప్పడం మెట్లు దిగి.జట్కా ఏదయినా ఉందేమోనని ఎదురుచూడడమూ యూయూలుగానే జరిగి పోతున్నాయి. లోపల ఆలోచన మాత్రం అలాగే సాగుతూంది.

ఆమె "ఏమిటి చూస్తున్నా"రంది ?

"ఏమీ లేదు, జట్కా ఏదైనా కనిపిస్తుందేమోనని ?"

"జట్కా ఎందుకు నడిచి వెళ్లిపోలేమూ ? అట్టే దూరం లేదుకదా !"

"వెళ్ళిపోవచ్చునుగాని, అంతకంటె పోనీ, ఆ జట్కా అడ్డాకి రెండు రిక్షాలు వస్తాయి. ఏయ్‌రిక్షా !"

"సైకిలురిక్షాలో ఇద్దరు కూర్చోవడం ఆచారం ఉందికదూ రెండెందుకు."

"ఒకటి చాలోయ్"

"ఎక్కడికి కళ్యాణమ్మా"

సినిమా గురించి తానెలాగయితే అనిశ్చయంగా ఉన్నాడో ఆమె కూడా అలాగే అనిశ్చయంగానున్న సంగతి అప్పుడు తేలింది. ఇద్దరికీ ఏదైనా బాగలేదు, అలాగని, ఫలానాఇది కావా లనిలేదు; ఎలాగయితేనేం చివరికి రిక్షావాడి కాస్టింగు ఓటుతో నిర్ధారణ అయింది.

రిక్షా నడవడం ప్రారంభించాక ఆమె అతని మనస్సులోని అనుమానాన్ని తొలగించడాని కన్నట్టుగా అంది. "నాకు ఇవాళ ఏమీ తోసుకుపోడంలేదు. అందులోనూ సాయంకాలం ఒక రెండు గంటలు నిద్రపోయేను. మరి ఇప్పుడు నిద్రపట్టే సూచన కూడాలేదు. అలా పడుకొని, నిద్రరాకుండా ఏవేవో పిచ్చిపిచ్చి ఆలో చనలు చేసేకంటె, సినిమాచూస్తే అప్పటికుటుకు మనని మరిచిపో డమే కాకుండా, సినిమా చూసిన పరిశ్రమవల్ల కళ్ళకి నిద్ర వేగం వస్తుంది. అంచేత ఏదో సినిమాకు వెళ్లదలచుకొన్నాను. అయితే తోడెవ్వరూ లేకపోడంచేత, ఇటువంటి వెళ్లడానికి బాధలేదు గాని అటునుంచి తిరిగి రావడానికి తోడుండాలని, హోటలు కుఱ్ఱ వాణ్ణికూడా తీసుకొని వెళ్లాలనుకుంటున్నాను. నాకేం తెలు సును మీరు బయలుదేరుతారని! అసలు ఇక్కడ హోటలువాళ్ళకు మీ గురించి కొత్తగా చూడవలసిన స్థితి దాటిపోయింది, ఒకదానికి కాకపోతే ఇంకొకదానికయినా మేము కట్టుబడి ఉన్నట్టు కనిపిస్తేకదూ!"

శంకరశాస్త్రి కేమో తాను ఆమె మాటకు ఏదో సమాధానం చెప్పాలనీ, అనవసరంగా మొగమాటం పడటం తెలివి తక్కువనీ తెలుసును. అయినా, మాటలే స్ఫురించకుండా ఉన్నాయి. స్ఫురిం చినవయినా ఏమిటో అసందర్భంగా తోచసాగాయి. అతడు నిర్ణ యించుకొని సమాధానం చెప్పేలోపున ఆమె ప్రసంగం మార్చింది.

"సాయంకాలం మీ పాట ఉందికదా వాళ్లే వేస్తారనుకు న్నాను. కాని హోటలువాళ్లు, ఏవో సినిమారికార్డులకోసం స్టేషన్ మార్చి స్టేషన్ తిప్పుతూఉంటే నేను కబురుచేసేను; మీ పాట ఉందనీ, ఈ అరగంటా విజయవాడస్టేషన్ ఉంచమనీను. మన వాళ్లకి కూడా మన సంగీతం అంటే అభిరుచి లేదు"

"హోటలువాళ్లకి మన, పర అన్న భేదం ఏముంది? వాళ్లకి అన్ని సంగీతాలు ఒక్కటే. జనియూలంగానయితే మరి పదిమంది హోటలుకి ఆకర్షించబడి, తమ సామాను త్వరగా చెల్లిపోడానికి వీలుంటే అదే మంచి సంగీతం. తక్కిన అడ్వర్టయిజ్‌మెంటులాగే రేడియో కూడాను. అయితే వేసేడా?"

"ఆఁ ఎందుకు నయ్యాడు; వేసేడు. అయితే మీరన్నట్టు వాళ్లనని లాభంలేదు. వాళ్ల బేరానికి బాగా ప్రోత్సాదం చేసేదే వాళ్ల దృష్టిలో ఉత్తమ సంగీతం."

"వాళ్ళ దృష్టిలోనే కాదు, సుమారు చాలామంది దృష్టిలో అంతే. సినిమాల్లోనూ, పుస్తకాల్లోనూ, అన్నిటిలోనూ, ఏది ఎక్కువమందిచేత ఆమోదించబడింది? అఁ. అదే ఉత్తమతత్వానికి గీటురాయి. సరేకాని. మీకు"

"ఏమిటి నాకు మీరు రేడియోలో పాడతారనీ, ఈ రాత్రి మీ ప్రోగ్రాం ఉందనీ ఎలా తెలిసెననా? ఉదయం మీరు వీధి లోకి వెళ్ళిపోయిన తరవాత కొంతసేపు ఆలోచించాను. తప్ప కుండా రేడియో పాటకే వచ్చిఉంటారనుకున్నాను. అయితే నాలోనే అనుకుంటే ఏమిటి నిర్ధారణ అని హోటలు కుఱ్ఱవాణ్ణి అడిగేను. వాడు నిజమే అన్నాడు. ఇవాళ తప్పకుండా మీ ప్రోగ్రాము ఉంటుందన్నాడు. ఇదివరకు మీరు మూడు నాలుగుమార్లు వచ్చి ఇక్కడే బసచేశారటకదూ !"

"అవునుగాని, అసలు మీరు మొదట నన్ను మనిషిని చూసి పాటకుణ్ణని ఎలా ఊహించారో ఆశ్చర్యంగా ఉంద."

"ఆశ్చర్యాని కేముంది, గుడ్డివాడి చేతి రాయి. అది అను కొన్నకంటె బాగా తగిలింది."

సినిమా చూస్తున్నంతసేపూ ఏవో మాటలాడుకొన్నారు గాని శంకరశాస్త్రి కవేవీ సరిగా జ్ఞాపకంలేవు. ఉన్నా తిరుగు ప్రయాణంలో ఆమె అడిగిన ప్రశ్న తన జవాబు వీటిముందు తక్కినవేవీ స్పష్టంగా గోచరించడంలేదు.

ఆమె అడిగింది. "శంకరశాస్త్రిగారికదూ మీ పేరు, శాస్త్రి గారూ, మీ భార్య ఇలా మీరు లేనప్పుడు, ఒంటరిగా మరెవరో

ముక్కూ మొగం తెలియని పరాయి మగవాడితో కలిసి సినిమాకి వెళ్ళిందంటే, మీ కెలాగుంటుందండీ?"

"ఎలాగుండడానికి అటువంటి పరిస్థితే తటస్థించదు."

"ఏం చేత?"

"ఏంచేతంటే, నాకు పెళ్ళికాలేదు, భార్యంటూ లేదు గనుక" అన్నది నోటి చివరివరకూ వచ్చిన సమాధానం. కాని, అంతమాత్రం ఆమె ప్రశ్నకు సమాధానం చెప్పినట్టు కాదే. ఏమంటే తాను వివాహితుడే అయి ఉండవచ్చును; కాకపోవచ్చును అటువంటి పరిస్థితిలో ఏమనుకొని ఉందువు అన్నదికదా ఆవిడ ప్రశ్న...

"ఏమిటి తీవ్రంగా ఆలోచిస్తున్నారు; నా ప్రశ్న అసందర్భంగా అసభ్యంగా ఉందనా?"

ఇప్పటి కప్పుడే నవ్వుకొన్నాడు శాస్త్రి. "అసభ్యానికీ అసందర్భానికీ ఇందులో ఏముంది. నేను లేకపోయినా మీరు సినిమా చూడలేకపోరు. ఇందుమూలంగా మిమ్మల్ని ఎవరయినా ఏమయినా అనుకొంటే వాళ్ళ అవివేకమూ తొందరపాటే నిందించవలసినవి. కాని"

"చెప్పండి, అనుమానం ఎందుకు?"

"ఏమీ లేదు, నావంటివాణ్ణి అన్ని విషయాలలోనూ కొంచెం ముందే జాగ్రత్త పడతాను. నేను లేకుండా నా భార్య ఒంటరిగా ఇటువంటి పదిమంది వచ్చిపోయే హోటలులో ఉండడం తటస్థించదు. నేను ఒప్పుకున్నా మా ఆవిడ (అతని మనసులో తన వదినవంటి పూర్వాచారపరాయణురాలు మెరిసింది) అసలు ఇటువంటి స్థలాల్లో బసచేయడానికి ఒప్పుకోదు. ఒకవేళ బలవంతంవల్ల ఒప్పుకొన్నా పీక పోయినా తాను ఒంటరిగా ఉండడానికి అంగీకరించదు."

"అదృష్టవంతులు. ఉభయులూ ఒకే రకం దృక్పథాలు కలిగి ఉండడం ఎంతో విశేషమే. సరేకాని, మీరు నా ప్రశ్నకి మాత్రం పూర్తిగా సమాధానం చెప్పేరు కారు. మీ నిజమైన ఆవిడతో నా ప్రశ్నకేమీ సంబంధం లేదు. ఊహించి చెప్పండి; అటువంటి పరిస్థితిలో ఏమి చేసేవారు; ఏమనుకొనేవారు?"

"అదా? నా భార్యను లోకులకంటె బాగానే తెలిసినా, లోకుల మాటలబలంవల్ల కొంత విసుగుదల కలగకపోదు; ఎందుకిటువంటి మాటలనుకొనే నావకాశం ఇవ్వాలి అని. అంతే కాదు, ఊహలోని ఆ భార్య ఎటువంటిదో? ఆమె అంటే నాకు ఎంత అభిమానం ఉందో, ఎంత అనుమానం ఉందో అవన్నీ ముందుగా నిర్ణయించుకోండే, ఫలానా పనికి ఫలితంగా నేను ఏమిటి చేసి ఉండేవాణ్ణి అంటే ఏమిటి చెప్పగలను?"

"ఏమయినా అసలు మీకు అటువంటి పరిస్థితిని తలచుకోడానికికూడా భయంగా ఉంది. అలా ఉండాలి అనుకూల దాంపత్యం అంటే. పోనీ, మరొక్క సంగతి అడుగుతాను కోపం లేదంటే?"

"కోప మెందుకు? అడగండి."

"మీ భార్య మరొకరితో కలిసి సినిమాకి వెళ్ళడం అన్నది మీ ఊహకి కూడా సరిగా అందని సంగతి. సరేగాని, మరి మీరు నాతో కలిసి ఈవిధంగా రావడం యథార్థమే కదా! ఈ సంగతి తెలిస్తే ఆవిడ ఏమనుకొంటారు? అని."

"ఏమనుకొంటుంది, ఏమీ అనుకోదు; అసలు నేనే చెప్తాను"

"బాగానే ఉంది. ఆవిడ విషయంలో మీరు ఊహించ నయినా లేరు. కాని, మీరు మాత్రం ఇంకొకరితో కలిసి తిరిగి వచ్చేనని చెప్తే, ఆవిడ విని సహించి ఊరుకోవాలా? లేక ఆనందించినట్టు నటించాలి కూడానా? ఏమి న్యాయం?"

"మీ రలాగ తర్కిస్తే నా మాట అసందర్భంగా ఉండవచ్చును గాని, దాంట్లో అనుభవసత్యం మాత్రం లేకపోలేదు. నేను, రేడియోకోసమే కాదు, కచేరీలకని ఎప్పుడయినా తిరుగుతూ ఉంటాను. అటువంటి సందర్భాలలో నాకు దురుద్దేశాలు పుట్టకపోవాలి గాని, పుట్టినా ఆపేది లేదు. నా ప్రవర్తనలో ఇప్పుడుగాని, వెనుక పెళ్ళికాని రోజుల్లో గాని, ఏవైనా లోటుపాట్లు ఉన్న సంగతి ఎంత స్పష్టంగా తెలిసినా ఆవిడ నన్ను విడిచిపెట్టలేదు. ఇక, వివాహిత జీవితంలోనే కాదు, అంతకుముందు ఎప్పుడయినాసరే, భార్య ప్రవర్తనలో ఏ కొంచెమో శంకించదగిన అంశం ఉన్నదంటే చాలును విడిచిపెట్టే భర్తలు చాలామంది ఉన్నారు. అందుచేత నా విషయమై ఆవిడ సాధ్యమయినంతవరకూ ఎటువంటి అనుమానాలు పెట్టుకోకుండా ఉండడానికే ప్రయత్నిస్తుంది. అందులోనూ ముఖ్యంగా మా సంగీత పాటకుల వృత్తిలో, ప్రైవేటుట్యూషన్లు అన్నవి చెప్పుకొనేది ఎక్కువభాగం ఆడపిల్లలే. మరీ చిన్నపిల్లలు కాదుకూడాను. అందుచేత అవిధంగా నా గురించి అనుమానం పెట్టుకొంటే, దినం గడవదు."

"అయితే మీరు మీ శిష్యురాండ్రను సినిమాలకు కూడా తీసుకొని వెళ్తారన్నమాట?"

"ఇప్పటికి మీ దయవల్ల అటువంటి అలవాటు లేదు, అసలు ఈ రావడమయినా పరాయి ఊరుగనక మీతో వచ్చేనుగాని, ఇదే మా ఊళ్ళోఅయితే చాలా తటపటాయించి ఉండేవాణ్ణి. ఒక నిశ్చయమయిన ఉద్దేశమో లక్ష్యమో పెట్టుకొని, ఒక సాహస కార్యం చేసినా, పదిమంది తనను అపార్థం చేసుకొన్నందుకు మాటపడినా అర్థం ఉంది; కాని, అనవసరంగా నలుగురూ తన గురించి అనుకొనేలా చేసుకోడం ఉందే, పేరు తెచ్చుకోలేం గనక అపకీర్తయినా తెచ్చుకోలేకపోతే ఎలాగన్న ట్టనిపిస్తుంది. అమ్మయ్యా వచ్చేశాం. ఇప్పుడిలా మీతో మాట్లాడుతూ ఉంటే మామూలుగానే ఉందిగాని, సినిమాలో ఉన్నంతసేపూ ఒకటే కునుకుపాట్లు. మధ్యమధ్యను మీ రాడిన మాటలకు కూడా ఏమిటి సమాధానం చెప్పేనో నాకు తెలియదు. ఇక ఈ హోటలువాడరికి ఎంతసేపు మేలుకొలుపులు పాడాలో?"

"అక్కర్లేదులెండి, పిలవగానే లేస్తాడు. వాడికిదొక అలవాటయిపోయింది."




ఒకరి అనుభవం మరొకరికి విశ్వాసం యిస్తుంది. సుఖజీవనానికి పూలబాట వేస్తుంది. భరింపరాని గర్భవేదనతో, దిగజారిన మనస్సుతో జీవితాన్ని యీడ్వవలసిన మహిళలకు "లోధ్ర", విశ్వసనీయమైన శరణ్యం.

"లోధ్ర" అన్నిచోట్లా లభ్యమవుతుంది.

కేసరి కుటీరం లిమిటెడ్ - రాయపేట - మద్రాసు.

మీరు క్షవరము చేసికొన్నప్పుడు ఏమౌను?



కేరళ సబ్బు మరుగుతో వెంట్రుకలు మెత్తపడి త్వరగా తెగుటకు అనువగును.

సాధారణముగా గడ్డపువెంట్రుకలు కత్తి వాటునుంచి తప్పిపోవును. కనుక వాటిని నిబ్బరముగానిలిపి తెగునట్లు చేయుటకు చిక్కనైన మరుగు అవసరము. కేరళ క్షురసబ్బు సమృద్ధిగా, మంచి మరుగునిచ్చుటయేగాక దీని రసాయనిక మిశ్రము ప్రతి వెంట్రుకను మెత్తపరచి సులభముగా తెగనిచ్చును. ఇది కత్తిని గడ్డముపై జారుచేసి, ముఖమునకు బాధలేకుండా చేయును.

మీ ముఖవర్చస్సును కాపాడుకోండి!

కేరళ

క్షురసబ్బు ఉపయోగించండి



- ప్లాస్టిక్ గొట్టములో
- తయారు. వెల.. అణా 11½
- సబ్బుమాత్రమే

[illegible]

పారిశ్రామిక వాణిజ్యశాఖ

[illegible]

SISTA'S-KS-4-Telugu.



జగద్విఖ్యాతి గాంచిన జాండ్రపేట చూర్ణము

(రిజిష్టర్డు ట్రేడ్ మార్కు)

గ్యారంటీ!

వాడిచూడండి !!

సంజా, పాండువ, గుల్మ, హృద్రోగములు, ఉన్మాదిములు, రక్త ప్రదరము, శ్వేతప్రదరములు, మొదలగు సర్వ వ్యాధులను నివారించుటలో పాశుపతాస్త్రము వంటిది.

వైద్యశేఖర, గుత్తి నాగయ్య

రిజిష్టర్డు ప్రాక్టిషనర్

1 పొట్లము వాడిన 15 రోజులకే గుణమిచ్చును.

15 రోజులకు సరిపడే పొట్లము 1-కి రు 5-0-0.

శ్రీ వెంకటేశ్వరాయుర్వేదాలయము,

జాండ్రపేట. (వయా) చీరాల, గుంటూరు జిల్లా.

వివాహ సంబంధముల కొరకు

హిందూ వివాహ 'ఇన్ఫర్మేషన్' బ్యూరో



ఆఫీసు; కాకినాడ, రామారావుపేట.

(రిజిష్టర్డు నెం. 171)

ప్రథమ, వితంతు, ప్రేమ, వివాహములకు, రిజిష్టర్డు వివాహములకు కంట్రాక్టు రిజిష్టర్డు వివాహములకు, విడాకుల చట్ట నిబంధనలు, తెలుసుకొను స్త్రీ, పురుషులందరు, పై బ్యూరోవారిని సంప్రతింపుడు.

వివరములకు మీ అడ్రసుగల పోస్టు కవర్లు పంపుడు. అట్లు పంపనియెడల జవాబులు యివ్వబడవు.


ప్రొప్రయిటరు:

టి. జ్వాలా నరసింహ్వాం.


టౌను రైల్వే స్టేషను వద్ద.

నరా:— బీదకుటుంబీకులు ఆడపిల్లలకు మాత్రమే ఉచితముగా వివాహము చేయబడును. స్త్రీలకు ప్రత్యేకవసతులుకలవు

తాజ్ మహల్



మా కాతాదార్లకు
అభిమానులకు
నూతన
సంవత్సర
అభినంద
నములు.





బీడీలు

ఆరమ్ స్ట్రాంగ్ సిడ్లీ
డీజెల్ ఇంజన్లు
6/8 & 12/20 హెచ్. పి



"షివ్‌జీ" పంపు
సెంట్రిఫ్యూగల్
అన్ని సైజులలో లభించును





సోల్ ఏజంట్లు:
వ్యవసాయమునకు, పరిశ్రమలకు
ఉత్తమమైనవి.
అసలైన విడిభాగములు
పూచీ ఇవ్వబడినవి.
సర్వీసింగ్ సౌకర్యములు
ఎల్లప్పుడూ లభించును.

పుల్సోమీటర్ అసలు ఇంగ్లీషు పంపులు, ఫుట్‌వాల్వులు, ఎలెక్ట్రిక్ మోటార్లు, మోటారు పంపు సెట్లు వగైరా వగైరా
కూడ లభించును.

కె. యస్. షివ్‌జీ అండ్ కో.,
178/179, బ్రాడ్వే, మద్రాసు-1.
ఫోను: నం. 331.
టెలిగ్రాంలు "LAMP"

హిందుస్తాన్ కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్,
హెడ్డాఫీసు: కలకత్తా

ఫలితములే తెలుపగలవు



1950 డిశెంబరు 31 తో అంతమైన నాలుగు సంవత్సరములకు
హిందూస్తాన్ 1950 వాల్యుయేషను
రు. 1 కోటి 25 లక్షల పైబడి మిగులు (సర్‌ప్లసు) నిచ్చినది.
తత్ఫలితముగ లాభసహితమగు పట్టా లన్నిటిమీదను భీమా మొత్తము రు. 1000/- కి సాలుకు
ఎండోమెంటు భీమా }
యావజ్జీవిత భీమా } రు 8 లు.
బోనసు ప్రకటింపబడినది.

ఈ ఫలితములు వడ్డీ ప్రమాణమున $\frac{1}{8}$% తగ్గించుటచే రిజర్వులను బలపరచిన పిమ్మటను, తరుగుదలకును అన్ని చిల్లర చెల్లుబకాలకును ఏర్పాటు చేసిన పిమ్మటను పొందబడినవి.

తక్కువ వడ్డీ సంపాదన, హెచ్చుఖర్చులు, తరుగుదల మొదలగు అనేక ప్రతికూల పరిస్థితులలో పని చేయవలసివచ్చినను ఫలితములు హిందుస్తాన్ వారి పొదుపైన మానేజిమెంటును, నిరాక్షేపణీయమైన భద్రతను, సర్వవిధముల సౌష్టవమైన ఆర్థిక స్థితిని మరొకమారు ఋజువు చేయుచున్నవి.

అమలులోనున్న పట్టాలు	...	రు. 73 కోట్ల 16 లక్షలపైన
జీవిత నిధి	... ...	రు. 15 కోట్ల 97 లక్షలపైన

ఆంధ్రదేశమునకు బ్రాంచి ఆఫీసు:
"హిందుస్తాన్ బిల్డింగ్సు," గవర్నరుపేట, విజయవాడ.

ఏమీ మాట్లాడుకోకుండానే ఎవరి గదుల్లోవారు ప్రవేశించి నిద్రపోయే ప్రయత్నం సాగించారు.

మర్నాడు బ్యాంకికి సెలవు కావడం మూలాన అతని చెక్కు మారలేదు. ఆ మర్నాడు చెక్కు మారిపోయిందిగాని ప్రయాణం మాత్రం కాలేదు. తరవాత మూడు నాలుగు రోజులు ప్రయాణం ప్రసక్తేరాలేదు. అసలు, వెళ్ళిన మరునాటి రాత్రికేవస్తానన్న భావనారాయణ అప్పటికీ రాలేదు. అతను మరి వచ్చేదేమిటి లెండి అంటుంది శశికళ. కాని, శంకరశాస్త్రి మాత్రం, "ఆఁ ఏమో ఏదో పెద్ద అవాంతరంవల్ల రాలేకపోయిఉంటాడు గాని, అసలే రాక పోతాడా, ఇటువంటి చోటు వదిలేసి" అంటాడు. ఆమె తనలో తాను నవ్వుకొంటుంది శాస్త్రి అమాయకత్వానికి. నిజమే శాస్త్రి వంటి మనిషి ఎన్నడూ అలా చెయ్యలేడు. ముందు తీసుకొనిరావడానికే అనుమానించి ఉండేవాడు. కాని, ఒకమారు వచ్చిన తరవాత మాత్రం, ప్రాణంపోయినా విడిచిపెట్టి ఉండేవాడు కాడు. అటువంటివాడికి భావనారాయణలాటి మనిషి తత్వం ఏం తెలుస్తుంది? తానే భ్రమపడ్డాది కదా, తక్కిన విషయాల్లో ఎటువంటి వాడైనా తన విషయంలో స్థిరంగా ఉంటాడని.

ప్రత్యేకించి ఇద్దరికీ ఒక కార్యక్రమమంటూ లేదు. కలిసే భోజనం, ఫలహారం చేస్తున్నారు. ఉదయం ఒకమారు శంకరశాస్త్రి తిరిగి వస్తాడు. మధ్యాహ్నం భోజనానంతరం కొంతసేపు విశ్రమించడం, తరవాత మూడుగంటలప్రాంతంలో లేచి కాఫీలు ఫలహారాలు పూర్తిచేసుకొని, కొంతసేపు ఏవో కబుర్లు చెప్పుకోవడం; సాయంకాలం వీధిలోకి బయలుదేరడం, ఏదో ఒక సినీమా చూసి రాత్రి తొమ్మిదిన్నరప్రాంతంలో చేరుకొని, హోటలు తొమ్మిదికే కట్టేసేవాడు, తమ గదులవద్ద కేరియరులలో పెట్టబడి ఉండేది భోంచేసి పడుక్కొనేవారు.

నాలుగవనాడు శంకరశాస్త్రి ఒంటరిగా ఉన్నప్పుడు హోటలు మేనేజరు అడిగాడు. "సార్, మీరు మరి రెండురోజులు ఉంటారా? మొదట్లో రెండురోజులే ఉంటామన్నారు. మరేం లేదు. మీ గది మరెవరికయినా కావాలంటే బుక్ చెయ్యడానికి"

శంకరశాస్త్రికి అతడి ప్రశ్న అంతరార్థం తెలియకపోలేదు. "నేను రెండురోజులే ఉండాలనుకున్నాను. కాని, ఇక్కడికి వచ్చేక మరి కొన్నిపనులు కూడా తగిలేయి. ముఖ్యంగా మా ప్రక్క గదిలో ఉన్నారు వాళ్లు మా వాళ్ళే; అతను భావనారాయణ భూముల శిస్తుల వసూళ్ళకని వెళ్ళేడు. ఒకటి రెండురోజుల్లో రావలసినవాడే. అక్కడ ఏమి తప్పనిసరి పనులు ఉన్నాయోగాని, ఆవిడకు అక్కడ వాళ్ళవాళ్ళతో పడదు. అందుచేత ఇక్కడే ఉంటున్నాది. అతను వచ్చేవరకూ ఇక్కడ తోడుగా ఉండమన్నది నన్ను. అందుచేత నేనింకా మరి కొన్నాళ్లపాటు ఉంటాను. అంటే చెప్పలేను. అతను వస్తే వాళ్లు మద్రాసు వెళ్లిపోతారు. నేను మావూరు వెళ్లిపోతాను. అంతవరకూ ఉంటాము. మీకు కావాలంటే మరికొంత అడ్వాన్సు ఇస్తాను, మా రెండు గదులకీనూ."

"అడ్వాన్సుకి బాధలేదండి; వెళ్ళిపోయేటప్పుడు సెటిల్ చేస్తాను నే నడగడం ఎందుకంటే, మీరు మొదట రెండురోజులే ఉంటామన్నారు. మీరు ఇప్పుడుంటే బాధలేదుగాని, రేపు ఖాళీ చేసేసి, ఈలోపుని నేను, మరెవరయినా కావాలంటే లేదని పంపించేస్తే అనవసరంగా గది ఖాళీగా ఉండిపోతుంది చూడండి."

"నిజమేలెండి"... మేడమీదికి వెళ్లి శశికళతో అంతా చెప్పేడు. ఆమె ఎందుకో నవ్వింది; అతనికీ నవ్వు వచ్చింది. అతని నవ్వు చూస్తే ఆమెకు మళ్లా నవ్వు వచ్చింది. ఆ నవ్వుల తోక అంతు కనబడలేదు.

హోటలు మేనేజరు అడిగిన మాటల్లోగాని, తన సమాధానంలోగాని, ఎక్కడా నవ్వు రావలసినమాటలు లేవు. ఆ సంగతి తనకు తెలియదా అంటే తెలుసును. అయినా ఎందుకో ఆమెతోపాటు తానూ నవ్వుతున్నాడు, ఆ నవ్వులో ఉండే ప్రభావం కాబోలు. లేకపోతే తానెందుకింత అకారణంగా నవ్వుతాడు.

హోటలు మేనేజరుతోనయితే అంత స్పష్టంగా చెప్పగలిగేడు గాని, వాస్తవానికి పరిస్థితి అంత సంతృప్తికరంగా లేదు. ఆ భావనారాయణవచ్చే ఆశ మరిలేదట. ఆ వేళ మొట్టమొదటిమారు సినీమాకి కలిసివెళ్ళిననాటిరాత్రి, అతను తాను తమ ఊరికి వెళ్లిపోయేలోపుని రాకుండా ఉంటే బాగుండు ననుకొన్నాడు. కాని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా అతడు వస్తేనే నయమనిపిస్తున్నది. అక్కడితో తన బాధ్యత వదిలిపోతుంది. తాను ఏమీ పూచీలేనట్లుగా వెళ్లిపోతే ఎవళ్ళూ ఏమీ అనలేరు. ఆమెతో తన కిదివరకు ఏమీ సంబంధంలేదు; ఇకముందు ఉండబోదు. అటువంటి సందర్భంలో తనకేమీ బాధ్యత లేనట్టే. అయినా ఒక స్త్రీని నిరాధారంగా ఏమయితే కానీ అన్నట్టు, విడిచిపెట్టి వెళ్ళిపోగలడా? ఆమె ఏమిటి చెయ్యదలచుకొన్నదీ నిశ్చయంగా తెలియదు. ఒకప్పుడు తన కేమీ భయమూ బాధా లేనట్టూ, తిరిగి యింటికి వెళ్ళిపోతానంటుంది; మరొకప్పుడు మాట్లాడితే అసలు ఎక్కడికి వెళ్లిపోతుందో తనకే తెలియనట్టుంటాయి మాటలు; చూడగా చూడగా అన్నిటికీ తెగించి ఆత్మహత్యా ప్రయత్నంలో ఉన్నట్టు కూడా కనిపిస్తుంది. ఇంతటి సౌందర్యవతి, వివేకవతి జీవితం మొగ్గలోనే వాడిపోవడమా? ఎంత చక్కటి గొంతు, నేర్చుకోకపోయినా సినీమా పాటలు చక్కగా పాడుతుంది; కొంచెం సాధకంతో, ఎంతగానయినా అభివృద్ధి కావచ్చును. అందుకే, ఆ భావనారాయణ వచ్చి తీసుకొనిపోతే, తనకు మరి ఏ విచారమూ ఉండదు. అయితే అతగాడి తత్వమేమిటో. ఇంటిలోనుండి లేవదీసుకొని వచ్చి, కొన్నాళ్ళపాటు సరదాగా గడిపి, ఇప్పుడిలా మాయమై పోవడం. మనిషిబుద్ధిని స్వార్థం అన్నది ఇంత దట్టంగా అలుముకో గలదన్నమాట!

అటువంటి మనిషిని ఎలా నమ్ముకొని బయలుదేరగలిగిందో? "మరేమిటి చెయ్యడం, గత్యంతరం లేకపోబట్టేక నాకూ కొంత తెలుసును; అయితే ఇంత త్వరలో ఇలా తయారవుతా ననుకోలేదు;" అంటుంది.

"సరే వాళ్లు ఎటువంటి వాళ్ళయినా, ఏ ఉద్దేశాలతో బయలుదేరినా తన కదంతా అప్రస్తుతం. ప్రస్తుతం వాడు వస్తే వాళ్ళిష్టం. భావికార్యక్రమం ఏ విధంగా నిర్ణయించుకొన్నా తనకు బాధ లేదు; లేనప్పుడు ఆమెను తీసుకొనివెళ్ళి, ఆ సవతితల్లి దగ్గరే నయినా విడిచిపెట్టెయ్యాలి; అంతేకాని, ఇక్కడ ఇలా హోటలులో విడిచిపెట్టి వెళ్ళిపోడం నట్టేటను విడిచిపోవడంతో సమానం కాదూ!"

ఇక్కడి తన బాధ్యతను గురించి ఆలోచించినప్పుడు తాను చేస్తున్న పనిలో ఏమీ పొరపాటు లేదనిపిస్తుంది. కాని, పర్సు చూసినప్పుడుమాత్రం చెప్పలేని గాభరా కలుగుతుంది. తన ప్రయాణపు ఖర్చులకని తెచ్చినదేకాదు, చెక్కు మార్చిన అరవై రూపాయిలలోనూ చాలాభాగం కరిగిపోయింది. ఇంకా హోటలువాడి బిల్లు ఎంతకి వస్తుందో! అతడువస్తే తనకు పూచీలేదుగాని, లేకపోతే వాళ్ళబిల్లుకూడా చెల్లించాలి అంటే తన దగ్గరున్న డబ్బు చాలదు; అక్కడి అన్నయ్య వదినా ఏమనుకొంటూ ఉంటారో! తాను డబ్బుపట్టుకొని రాగానే అన్నయ్య బయలుదేరాలనుకొంటున్నాడు పెళ్లి సంబంధం నిశ్చయం చేసుకోడానికి. తీరా తను వట్టి చేతు లూపుకొని వెళ్ళితే ఏమనుకొంటారు? అసలు ఇంత డబ్బు ఎలా ఖర్చుపెట్టేవని చెప్పడం. పోయిందని అబద్ధం చెప్పడమా? అంతకంటె యథార్థమే చెప్పేస్తే నమ్ముతారా? వాళ్ళకి నమ్మాలనే ఉంటుందిగాని, లోపల చిన్న అనుమానం ఉండిపోతుంది, వీడు కేవలం సహాయం చెయ్యడానికే ఖర్చుపెట్టి ఉంటాడా? ఇంకా ఏమో? తానయినా ఇంకొకళ్ళగురించి ఆవిధంగా అనుమానించి ఉండేవాడే...

ఆమె రావడంతో అతని ఆలోచనకి అంతరాయం కలిగింది. "ఇవాళ మధ్యాహ్నం నిద్రపోకుండా ఏదో ఆలోచిస్తున్నట్టున్నారు."

"ఆలోచనేంలేదు. నిద్రపట్టకపోయినా, అందుకోసమని ఎందుకు తాపత్రయపడడమని ఇలా కూర్చున్నాను ఏదో చదువుదామని. అప్పుడే ఎండాకాలం వచ్చేసినట్టే ఉంది. చదువూ కాలేదు, నిద్రా కాలేదు. మీరు బాగా నిద్రపోయేరా?"

"నాకు మరి ఉన్న పనేమిటి, పగలూ రాత్రి కూడా నిద్రపోవడమే."

"ప్రస్తుతం నా పనీ అంతేలెండి."

"మీకు ఇంటికి వెళ్ళేక కావలసినంత పనుంది. నాపని ఎప్పుడు ఇంతే. అయితే ఏమిటి ఎప్పుడు బయలుదేరుతున్నారు? అసలు మీ మొగం చూస్తే ఇంటిమీద ధ్యానం పుట్టినట్టుంది."

"అద్దంలో చూసుకొంటే నా మొగంలో నాకేం కనబడడం లేదు. సరే మీ కేదో దివ్యదృష్టిఉంది కాబోలు."

"ఉందోలేదో మీరే నిర్ణయించాలి. మీరు ఇంటినిగూర్చి మీ శ్రీమతిని గూర్చి, మీ అబ్బాయినిగూర్చి ఆలోచిస్తున్నారా లేదా? ఆవిడ ఈపాటికి ఏంచేస్తూ ఉండిఉంటారు? ఏమో, పాపం మాకయినా ఏం తెలుస్తుంది; మీ రున్నప్పటి కార్యక్రమానికి ఇప్పటికి ఏమి మార్పు ఉందో! ఏమయినా మేఘసందేశంలో యక్షుడు మేఘుడికి చెప్పిన గుర్తుల్లాగు మీరు ఫలానా. ఫలానా రకంగా ఉంటారని ఊహించడం లేదూ! అయితే యక్షిత ఒక స్త్రీ; కొడుకు లేడు. మీరు మాత్రం ఆలోచనలో ఇద్దరూ ఒక్కమాటే మెరుస్తూ ఉంటారు కాబోలు. మీ అబ్బాయి పేరు చెప్పారు (శంకరశాస్త్రి! భయం వేసింది ఏ పేరు చెప్పాను చెప్పా అని) కాని, మీ శ్రీమతి పేరు మాత్రం చెప్పారు కారు. మరి ఇవాళ చెప్పితీరవలసిందే. లేకపోతే సాయంత్రం షికారుకి రాను. రాత్రి సినిమాకి రాను. అసలు పెళ్ళికోనయినా చెప్పారా లేదా?"

"వాళ్లి చెయ్యవలసిన బలవంతం ఏదో చెయ్యకపోలేదు గాని, కొసకి చెప్పించలేకపోయేరు."

"బలే మొండిపట్టుదలన్న మాటే, నేనూ చూస్తాను కదా! ఇవాళ చెప్పకపోగే వీల్లేదు. అంతగా నోటితో చెప్పడానికి మొగమాటం అయితే, కాగితంమీద రాయండి, అంతే లేకపోతే అంతవరకూ నేను సత్యాగ్రహం చేస్తాను. భోజనం, కాఫీ ఫలహారమూ అన్నీ ముట్టుకోను"

"మంచి సత్యాగ్రహమే. ఇది పూర్వం పెత్తోతలవాళ్ళ పద్ధతే. అడిగింది ఇచ్చేవరకూ ఏదో ఒకరకంగా శరీరానికి బాధ కలిగించుకొని, అవతలవాణ్ణి భయపెట్టడమన్నమాట?"

"మాకిప్పుడింకులో వచ్చిన మహాకష్టమేమిటి కదా! అయినా మీ కెందుకింత మొగమాటమో నాకర్థంకాకుండా ఉంది. అయితే మరి చెప్పరన్నమాట!"

"ఎందుకు చెప్పను? అయినా నాచేత చెప్పించాలని మీ కెందు కింత పట్టుదలగా ఉందో నాకర్థంకాకుండా ఉంది. ఒక నాలుగక్షరాలమాట విన్నందువల్ల మీకు కలిగే ఆనందం ఏమిటి?"

"మీరు చెప్పకపోవాలని ఎలా పట్టుదలగా ఉందో, మీచేత చెప్పించాలని నాకూ అలాగే పట్టుదలగా ఉంది. అయితే నాలుగక్షరాల పేరన్నమాట! ఏమిటి చెప్మా; నాదీ నాలుగక్షరాల పేరే. ఏమిటయి ఉంటుంది, జయలక్ష్మి, శశిరేఖ, మనోరమ, రాజ్యలక్ష్మి, ఇందుమతి, భానుమతి, జానకమ్మ, సుందరమ్మ, సరస్వతి..."

"అలాగే ఆ వరస మరికొన్ని పేర్లు చెప్పండి."

"మీ గమ్మత్తు నాకు తెలిసింది. చివరికి నాచేతే చెప్పించి అదే అదే అని తప్పుకొందామనా? అలా వీల్లేదు. మీరు స్వయంగా చెప్పితీరాలి."

అంతసేపూ శంకరశాస్త్రి ఏ పేరు చెప్పడమా అనే ఆలోచిస్తున్నాడు. ఏదో పేరు చెప్పేసి, తరవాత మరిచిపోకూడదు. నాలుగక్షరాల పేరని నిర్ధారణ అయిపోయిందికదా! నాలుగక్షరాల పేర్లలో తన శిష్యురాళ్ళ పేరేమయినా ఉన్నాయా? ఆ హేమలత! హేమలత? సన్నగా పొడుగ్గా బంగారపు తీగలాగే. పాపం, అంత పొడవుగా ఉండడమే ఒక అవలక్షణమయింది పెళ్లికూతుళ్ల మార్కెట్లో. ఆమె ఎలా ఉంటేనేం, ఇప్పుడు తనకు

ఊగపడుతున్నది. ఎక్కడ రాయమంటారు ? ఈ పేపరుమీద రాద్దునా ?"

"ఊహూ ఈ పుస్తకంమీద రాసి నాకు బహుమతి చెయ్యండి జ్ఞాపక చిహ్నంగా ఉంటుంది"

"మంచిదే, నన్ను మరిచిపోయినా, నాఆవిడ పేరయినా కనిపిస్తూ ఉంటుంది."

రాసిన తరవాత ఇంకా ఈ విషయంలో చాలా ప్రసంగం వస్తుందనుకున్నాడు శంకరశాస్త్రి. కాని, వెంటనే "అమ్మయ్య, ఇప్పటికి మీచేత చెప్పించ గలిగాను" అని పుస్తకం పట్టుకొని తన గదిలోనికి వెళ్ళిపోయింది శశికళ.

ఆ సాయంత్రం మామూలుగానే పికారుకెళ్ళేరు. రాత్రి సినీమా చాలాయతుకూడా తీర్చుకున్నారు—మర్నాడు ఉదయం అతను వీధిలోనికి వెళ్ళిరావడం మామూలుకంటె ఒక గంట ఆలస్యం అయింది. క్రిందను అడిగితే తాను వచ్చేవరకూ భోజనం పంపవద్దని ఆమె చెప్పిందని తెలిసింది. సరే, వెంటనే రెండు భోజనాలూ మీదకి పంపమని చెప్పి, వస్తూనే అడిగాను. "నాగురించి మీకెందుకు ఉక్రోషం, నాకు దార్లో మళ్ళీ టిఫిను తగిలింది; అందుకు తోడు ఒక తెగని బాతాఖానీ పట్టుకొంది. రోడ్డుమధ్యను నిలబడి గంటల తరబడి అలా ఏదో ఉపన్యాసం చెప్పకుపోవడమే. ఈ మధ్యనల్లా హైదరాబాదులో ఉంటున్న మా స్నేహితుడొకడు కనిపించేడు. వాణ్ణి ఒదుల్చుకుని వచ్చేసరికి ఇంత సేపయింది.

"వానీకూడా తీసుకు రాలేకపోయేరా ? ఇక్కడే భోంచేద్దురుకదా! లేక నేనున్నానని తీసుకురావడం మానీసేరా ?"

"లేదు—వాణ్ణి పిలవక్కర్లేదు; పిలవని తను ఆహ్వానించుకుని వచ్చే రకమే. అయితే, ఇప్పుడు వాళ్ళత్తవారి ఊరు గుంటూరు వెళ్తున్నాడట—ఒక అయిదు రూపాయలు బదులడిగి వెళ్ళిపోయేడు; అందుకు ఉపోద్ఘాతం ఆ ఉపన్యాసం అంతా !"

"ఒక్క అయిదు రూపాయలతో విడిచిపెట్టేసేరు. ఎంతయినా యీ ఆడస్నేహితులకంటె మగస్నేహితులే వెయ్యిరెట్లు నయంకదూ! సముద్రం తప్పినస్తే, నిర్మొగమాటంగా చెప్పవచ్చును కూడా డబ్బు లేదని. అంతే కాని, అదే ఒక స్త్రీ స్నేహితురాలయితే అంత కలుకుదనం వస్తుందా ? అందులోనూ ముఖ్యంగా మీవంటి సహృదయులకు ?"

"నిజమే అది నాలోని లోపమే కావచ్చును"

"లోపం మాటకేమిగాని ముందు మీకు వల్లమాలిన కోపం వచ్చింది నామీద ఇలా అన్నందుకు. సరే, నామీద కోపం తరవాత తీర్చుకోవచ్చును గాని ఇందాకా మీకేదో ఉత్తరం వచ్చినట్టుంది"

"ఉత్తరమా ? అన్నయ్య రాసిఉంటాడు, కార్డాకవరా ?"

"ఏమో నాకేం తెలుసును పోస్టుమేనవచ్చి అడిగితే మీ ప్రక్కగదే అని చెప్పాను. అతను తలుపుసందులోనుండి పడేసి వెళ్ళిపోయాడు."

"సరే—"

అతను ఉత్తరం చదివి అలాగే కుర్చీలో కూర్చుండిపోయాడు. ఆమె ఒక అరగంటపైగా చూసి, వచ్చి, "ఏమిటంత తీక్షణంగా ఆలోచిస్తున్నారు ? మా అక్కయ్య పెట్టిన మొత్తటి చివాట్లు చాలా గట్టిగా తగిలేయి కాబోలు; తరవాత ఆలోచిద్దురుగాని లెండి ఎలా శాంతింపజెయ్యడమా అని. నేనూ నాచేతనయిన సహాయం చేస్తాను లెండి. అక్కడ టేబిలుమీద భోజనం పెట్టేసి వచ్చేను."

ఆమె చెయ్యి పట్టుకొని తీసుకొని వెళ్ళలేదుగాని, అంత పనీ చేసింది. అతను ఏమీ మాట్లాడకుండా ఎలాగో భోజనం ముగించేడు. వెంటనే చొక్కా తొడుక్కొని బయలుదేరుతూ ఉంటే "ఇంకా చేతితడి అయినా ఆరలేదు; ఇంత ఎండలో ఎక్కడికి వెళ్తారు ?" అంది శశికళ...

"అలా బజారుపని కొంచెం ఉంది. పిల్లలకు ఏవో ఆటవస్తువులూ అవీ కొనాలి; మా వదినకి ఒక మంచి చీర తేస్తానన్నాను. అసలు మరిచిపోయేను, ఇంతసేపూ నాలోనే ననుకుని, మీతో చెప్పేసి ననుకున్నాను. ఈ సాయంకాలమే మన ప్రయాణం. మీరు మరేమీ అడ్డు చెప్పడానికి వీల్లేదు. అంతగా అతను వస్తే, ఇక్కడకు వచ్చినవాడు అక్కడకు మీయింటికి రాలేడా ? అందుచేత మనం ఈ సాయంత్రం బయలుదేరిపోతే, మిమ్మల్ని రాజమండ్రీలో మీయింటిదగ్గర దిగబెట్టి, నేను, రేపుదయం మాఊరు వెళ్ళిపోతాను. ఏమంటారు ?"

"ఏమంటాను, మీరంత నిశ్చయంగా మాట్లాడుతున్నప్పుడు, సరే, మీయిష్టమే. కాని, మీరు తొందరగా బయలుదేరుతున్నట్లున్నారు. నావల్ల ఒకపూట మాత్రం ఎందుకు ఆలస్యంకావడం? అంతే కాక, మాయింటికి మీరు రావడం ఎందుకు; నేను ఎవరితో బయలుదేరినో అందరికీ తెలుసును; నాతోపాటు మీకుకూడా అపకీర్తి ఎందుకు? ఊహూ మరేమీ అనకండి, పోనీ, నాకోసమే, నన్ను రాజమండ్రీ స్టేషనులో దింపెయ్యండి. అక్కడ బండి చాలాసేపు ఆగుతుంది. మాయిల్లు స్టేషనుకి అట్టే దూరంలేదు. మా వీధిదాకా కూడా రండి కావాలంటే. అంతేకాని, మాయింటికి రావడం ఎందుకు. ఇందుకు ఒప్పుకొంటేనే నా ప్రయాణం."

"అలాగే. మరి నేను బజారుకి వెళ్ళాలి;"

"ఇంకా చాలా టైముందికదా: మరోగంటపోయి వెళ్ళకూడదూ ?"

"ఇంకా అటునించి వచ్చి హోల్డాలు సర్దుకోవాలి. మరి మీరు అన్నీ సర్దుకుని ఉండండి."

క్రిందకు వెళ్ళి హోటలు మేనేజరుతో తామిద్దరూ నాటి సాయంత్రమే వెళ్ళిపోనున్నారనీ, బిల్లు అంతా ఎంతయిందో చూడమనీ, సాయంకాలం పాసెంజరుకి వెళ్ళడానికి వీలుగా కాస్త భోజనం తయారు చేయించే ఏర్పాటు చేయించమనీ, మెట్లు దిగి రిక్షాలో కూర్చుని, పెద్ద బజారుకి తీసుకొని వెళ్ళిపొమ్మని చెప్పి, మళ్ళీ జేబులోని ఉత్తరం తీసుకుని చదువుకొన్నాడు. 'చిరంజీవి

తమ్ముడు శంకరశాస్త్రికి అనేక ఆశీర్వచనములు చేసి కామేశ్వర శర్మ వ్రాయునది. నీవు వెళ్లి యిన్ని దినములైనను రాకపోవటాన ఇచ్చట నాకును మీ వదినకును మిక్కిలి ఆందోళనగా నున్నది. నీ శరీరములో ఏమయినా అస్వస్థతగా నున్నచో వెంటనే టెలిగ్రామియ్యవలెను; మేము ఉభయులమూ వచ్చెదము. అక్కడ నీ వింకను ఉండుట అవసరమయినచో, తక్షణమే టెలిగ్రామిచ్చుటగాని, లేనిచో నీవు బయలుదేరి వచ్చుటగాని చేయవలెను. నీదగ్గరనుండి ఏవార్తయూ లేకపోవుటవలన మనస్సు పరిపరి విధముల పోవుచున్నది. సాధ్యమయినంత త్వరలో బయలుదేరి రాగోర్తాను. ఇచ్చటకు, నీవు విజయవాడ బయలుదేరిన మరునాడే ఒక పెండ్లి సంబంధమువారు వచ్చినారు. అన్ని విధములా నాకును మీ వదినకును నచ్చినది. నీకును నచ్చగలదనే అనుకొనుచున్నాము. నీవువచ్చి ఇష్టపడినచో ఈ మాఘాంతములోననే వివాహము జరిగించుటకు వారు సిద్ధముగా నున్నారు. ఇంతే సంగతులు గ్రహించవలెను.—

క. కామేశ్వరశర్మ

ఈ ఉత్తరం శశికళ చూసిఉంటే—తనను అబద్ధీకుడనుకుంటుంది. అంతకంటె పెద్ద నష్టం ఏమీ లేదుగాని, తాను ఎందుకో తనకే తెలియకుండా ఒక అబద్ధంచెప్పేడు. దానిని మధ్యలో ఎందుకు తెంపివేయాలి. అలాగే కొనసాగిస్తేనే మేలు— ఇంకెంత, మరి కొద్ది గంటలు. అంతే ఆమె ఎవరో తానెవరో? అయినా ఇప్పటిమట్టుకు తన జీవితంలోని ముఖ్యమయిన సమస్య ఆమెకు సంబంధించినదే. ఆమె క్షేమంగా ఇంటికి చేరుకొంటే, తరవాత సంగతికి తాను కర్తకాడు. అసమం తన పరిస్థితుల్లో చేయగలిగిన పని, చేసినట్టే అనుకోవచ్చును—

చేతి ఉంగరం అమ్మగా వచ్చినడబ్బు తనదగ్గర మిగిలిన డబ్బూ కలిపితే హోటలు బిల్లు చెల్లిపోగా ఇంకా సుమారు పాతిక రూపాయిలు మిగిలేయి. ఓ, ప్రయాణానికి మరేం లోటు లేదు; తరవాత సంగతిక అటునించి నరుక్కు రమ్మన్నాడు.

తాను బజారునుండి వచ్చేక సర్దుకోవలసి ఉంటుందనుకున్నాడు. కాని, వచ్చేసరికల్లా అన్నీ ప్రయాణానికి సిద్ధంగా అమర్చిఉన్నాయి.

ప్రయాణం చాలా సదుపాయంగానే నడిచింది. శాస్త్రికి మొదట్లో ఉన్నంత తృప్తిగా లేదు. రాజమండ్రి దగ్గరపడుతున్న కొద్దీ రైలు మరికొంత నెమ్మదిగా నడుస్తే బాగుండు ననిపించసాగింది. ఒకవేళ ఏకారణంవల్లనయినా రయిలు ఆగిపోవడం సంభవిస్తే? అతను విన్న రైలుప్రమాదాల వృత్తాంతాలన్నీ ఒక్కసారి మనసులో మెరిసేయి. అప్పుడేమిటి కావలసి ఉంటుంది. తాను ఆమెను విడిచిపెట్టి వెళ్లిపోగలడా? విడిచిపెట్టక ఏమి ఫలితం? ఎన్నాళ్ళు కలిసిఉన్నా ఇంతే. తానేమో వివాహితుడు; ఆమె ప్రస్తుతానికి ఎవరికీ చెందినది కాకపోయినా తనయెడలమాత్రం ప్రేమ ఉండవలెనెందుకు? ఏమీ సావకాశం లేదుకదా! అసలు ఉండడానికి వీలేదీ తాను వివాహితుడుకదా! వివాహితులయినంత మాత్రంతో వాళ్ళ మనస్సు చలించదనీ, వాళ్ళమీద ఇతరులకు మనస్సు కలగరాదనీ ప్రకృతి సహజమయిన నియమం ఏమీ లేదుకదా! అలాగే ఉంటేమాటైతే, ప్రపంచంలో ఇన్నిరకాల రహస్య బహిరంగ ప్రణయవ్యవహారాలు సందర్భించడానికి వీలెలాగుంటుంది?

"ఏమిటి చాలా తీక్షణంగా ఆలోచిస్తున్నారు?"

"ఏమీలేదు, ఇంకెన్ని స్టేషన్లుంది మన సంయుక్తప్రయాణం అని?"

"మీ కంత త్వరగా నా నుండి తప్పించుకోవాలని తహతహగా ఉందన్నమాట?"

"నా కెలా గుంటుందనుకొంటే మీకు తృప్తిగా ఉంటే అలాగే అనుకోండి."

గోదావరి బ్రిడ్జిమీద రయిలు నడుస్తున్నప్పుడామె అంది "ఎన్నోమార్లనుకొనేదాన్ని, ఈ రైలు మీంచి కిందకు దూకేస్తే, అని కాని, అదిసంగా పదిమంది దృష్టిని ఆకర్షించడం నాకు అసహ్యం. లేకపోతే, ఎప్పుడో మూడునాలుగేళ్ళ క్రితమే ఆ పని చేసిఉండేదాన్ని. అసలు మనిషికి దేనికయినా స్వతంత్రం ఉంది గాని చావడానికి మాత్రం లేదు."

తన మామూలు ధోరణిని "ఎందుకు లేదు; ప్రతిదినమూ ఎన్నో ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి" అన్నమాట స్ఫురించినా, అందులోని అసందర్భమయిన వాదనను గుర్తించి, "ఆత్మహత్యకు ఉపయోగించేదీ, ఒకమూలకు కూర్చొని విచారించడానికి ఉపయోగించేదీ అదీ స్వాతంత్ర్యమేనా? అనవసరపు ఉద్రేకం లేకుండా, ఇంత వివేకంగా మీరు మాట్లాడడం నాకు ఆనందంగా ఉంది."

ఆమె చేతిరుమాలుతో కట్టబడిన చిన్న పెట్టె ఒకటి అతని చేతిలో ఉంచి," ఇది మీ ఆవిడకు. మీకు ఆవిడదగ్గర ఎలాగూ భయం లేదు కదా. నేనిచ్చేనని చెప్పండి. అసలిది తిన్నగా ఆవిడకుపోస్టులో పంపాలనుకున్నాను. అయినా మీ చేతితో మీరు స్వయంగా ఇవ్వడం మరీ బాగుంటుంది. ఏముంటుందో ఆవిడే స్వయంగా చూసుకోవాలి; అంతవరకు మీరు చూడకూడదు సుమండీ" అంది.

"నాకు మా ఆవిడదగ్గర ఎంత భయం ఉందో పరీక్షిస్తున్నట్టున్నారు?" అంటూ కోటు లోపలిజేబులో పెట్టుకొన్నాడు. చేతిరుమాలుమీద చాలా చక్కని నగిషీపని ఉంది; కమ్మటివాసన కూడా వస్తోంది. ఏ సెంటో, సరిగా పోల్చబడకుండా ఉంది.

ఆమెను జట్కాలో ఎక్కించి తిరిగివచ్చాడు శంకరశాస్త్రి. కొంతసేపటివరకూ చివరి రెండునిమిషాల్లో జరిగిన సంగతులే మనస్సులో మెదలసాగాయి.

"మా వీధివరకూ రారూ?"

"ఎందుకూ, మీమీద నాకు అపనమ్మకం లేదు. నేను అక్కడ రేడియోస్టేషనువాళ్ళతో మరోకమారు కూడా చెప్పేను. తప్పకుండా మీకు ప్రోగ్రామిస్తామన్నారు; అసలు అనకేం చేస్తారులెండి. వస్తేమాత్రం తప్పకుండా వెళ్ళండి."

"ఎందుకు వెళ్లనూ, అందులోనూ మిమ్మల్ని ఇంత శ్రమ పెట్టినందుకయినా వెళ్తాను. మీరు తొందరగా బయలుదేరేరు. అక్కడ క్షేమంగా ప్రవేశించాక వీలుచూసుకొని ఒక ఉత్తరం రాస్తారుకదూ, ఎందుచేతంటే మిమ్మల్ని ఇంతవేగంలో మరిచిపోగల ననుకోను" అంటూ ఆమె జట్కా ఎక్కి కూర్చుంది.

అతడు మామూలు అలవాటు చొప్పున, 'నమస్కారం సెలవు' అన్నాడు.

ఆమె మొగం తిప్పి, "నమస్కారం" అని మళ్ళీ మొగం అటు తిప్పేసుకొంది. జట్కా నడిచిపోయింది. ఆ మాట మాటలాగ లేకపోడమే కాదు, కళ్ళలో నీళ్లు నిండిఉన్నాయి. అంతే కాదు, తనకు తెలియకుండానే శాస్త్రికళ్ళలోనూ నీళ్లు కమ్మాయి. జట్కా మలుపు తిరిగే సమయంలో తప్ప ఆమె వెనక్కి తిరిగి చూడలేదు. అప్పుడు చూసినా, మరి బాధలేదు, కళ్ళలోని నీళ్లు కనబడనంత ఎడం ఉంది తమ మధ్యను—

రైలు ద్వారపూడి దాటేవరకూ అతని మనస్సు ఒక తిన్నగా ఆలోచించే స్థితికి రాలేకపోయింది. ఆమె ఎదురుగా జట్కాలో కూర్చున్నట్టుగానే, రైలుతోపాటు జట్కా సమాంతరంగా పరుగెడుతున్నట్లుగానే గోచరించ సాగింది.

ప్రక్కనుండి ఎవరో "అగ్గిపెట్టుంటే ఒకసారి ఇప్పిస్తారా?" అనడంతో అతను మామూలు ధోరణిలో పడ్డాడు. లేదంటూనే జేబు తడిమి చూసుకున్నాడు రైలుటిక్కెట్టు భద్రంగా ఉందాలేదా అని.

ఆమె యిచ్చిన పెట్టె తగిలింది. తీసి వాసన చూసేడు. ఆమె తన భార్య కిమ్మంది. ఆమె స్వయంగా విప్పి చూడవలసిందేకాని, తాను ముట్టుకోనైనా కూడదట—అనుకొంటూ చేతిరుమాలు మెల్లిగా విప్పేడు. ఇదేదో కొత్తరకం సెంటుపెట్టె; తానిదివరకు చూసినదికాదు; అయితే లోపల సీసాలేదు. ఏమిటి చెప్మా ఇది ఉత్తరమా? అరె, తన భార్యకని చెప్పి, తనకే రాసిఉంది.

మిత్రులు శ్రీ శంకరశాస్త్రిగారికి: ఈ ఉత్తరం మీరే చదువుతారని నాకు తెలుసును. మీరేకాక, మీ కాబోయే భార్య చదివినా ఇందుమూలంగా మీ గురించి చెడుగా ఊహించవలసిన పరిస్థితి కలగదనే నా నమ్మకం.

మీ మాటలనుబట్టే మీరు అవివాహితులని నేను తెలుసుకొన్నాను అయినా మీరు అవినంగా చెప్పడంలోని మీ సదుద్దేశాన్ని నేను అర్థం చేసుకోగలిగే ననుకొంటున్నాను.

మీవంటి నిగ్రహమూ, పరోపకారబుద్ధీ కలిగినవారు, అందులో ముఖ్యంగా నావంటి మనిషిని, ముందు వెనకలతో నిమిత్తంలేకుండా మీ శక్తి ఉన్నంతవరకూ సాయం చేసినందుకు, మీరు అన్నివిధాలా అభివృద్ధిచెందాలని భగవంతుణ్ణి ప్రార్థించడం కంటె నేనేమీ చెయ్యలేను.

మొట్టమొదట తెలుసుకోలేకపోయినా భావనారాయణ స్వభావం నాకు తరవాత బాగానే తెలిసివచ్చింది. అతను వెళ్లిపోతున్నాడంటే, మరి తిరిగి రాడనీ, ఏదో నా తంటాలు నేనుపడి ఇల్లుచేరుకొంటాననీ పూరుకొంటాడనీ తెలుసును. అయితే మా యిల్లూ పరిసరాలు వీటి గురించి మీకు కొంత చెప్పేనుకదూ, ఎక్కువ రాయడం అనవసరం. నేను ఆరోజే ఇంటికి వెళ్ళినా ఈ రోజున వెళ్ళినా పడవలసిన అపనింద ఒకటే. భవిష్యత్తులో ఏ ఆశానక్షత్రమూ కనబడని దైనికయాత్రాక్రమమూ ఒక్కటే. అందువల్లమరొక నాలుగయిదు రోజులు ఉండిపోతే నేమిటను కున్నాను—అసలు ముఖ్యకారణం మీవంటి మిత్రులు దొరకడం. అయిదారు రోజులే ఆయేను; అటువంటివి మళ్లీ ఎన్నడయినా వస్తాయా నా జీవితంలో.

నేను ఎక్కువ రాయడం అనవసరం. మీ అన్నయ్యగారి ఉత్తరం తెచ్చి పోస్టుమేన్ నాదగ్గర పడేసేడు. కిందవాళ్లు చెప్పిన గదినంబరు తప్పగా వినిఉంటాడు. నేను నా ఉత్తరమే మోనని చూసేను. కార్డు వెనకపక్క ఈ మాఘాంతములోనే వారు వివాహము జరిపించుటకు సిద్ధముగానున్నారు అన్న మాట కనబడింది. అసలది కనబడకపోయినా నాకు తెలిసింది మీమాటల ధోరణిబట్టి. మీకు ఎంతసేపూ మీ అన్నయ్య, వదినగారు, పిల్లలు వీళ్ళగురించిన మాటలేతప్ప, మీ కుటుంబానికి సంబంధించి వచ్చేవికావు. కాక, నేను వేసే ప్రశ్నలకు మీరు ఆలోచించి ఆలోచించి చెప్పే సమాధానాలు వీటిమూలంగా నాకు అనుమానం లేదు. అయితే మీరాడిననాటకమే చివరివరకు నేనాడేను.

నేనేమో యిది బహుమతి అని యిస్తున్నానుగాని, నిజంగా నాఖర్చులు నేను భరించుకోడమే; ఈ వారంరోజులు అయినదీ, ఇదివరకు దీ హోటలు బిల్లు మీరునన్ను తీర్చనివ్వరు; నాకు తెలుసును. ఈ పెట్టెలో అడుగున (సిల్కుగుడ్డకింద) ఒకనూరు రూపాయిల నోటూ ఒక చిన్న ఉంగరమూ ఉంటాయి. ఆ ఉంగరము మీరు చేసుకోబోయే అమ్మాయి వేలుకి తప్పక సరిపోతుంది; మీ డబ్బు నామూలంగా చాలా ఖర్చయి పోయిందిగనక, ఇది మీకు అవసరం అయితే ఉపయోగిస్తారు. కాని, ఏమాత్రం వీలున్నా ఒక సిల్కు చీర కొనిఇవ్వండి మీ నవవధువుకు—ఈ రెంటి మూలంగానయినా మీవంటి మంచివారు నన్ను జ్ఞాపకం చేసుకుంటూ ఉంటారంటే నాకదొక తృప్తి. మిమ్మల్ని చెడపకుండా ఇలా విడిచిపెట్టగలుగుతున్నందుకు నన్ను నేను అభినందించుకొంటున్నాను.

నా గురించి మీరు మరేమీ గాభరా పడనక్కరలేదు. ఒకమారు మసూచికం పడిన వ్యక్తికి అందం ఎలాగయితే తిరిగి రాదో అలాగే నేను మరి తెలివితక్కువ సాహస కృత్యాలేవీ చెయ్యనని మీకు హామీ యిస్తున్నాను. ఎటూ దారి చూపలేని సాహస కృత్యాలకంటె, ఎందుకూ పనికిరానిదయినా సామాన్య దినచర్య మేలని గ్రహించుకొంటున్నాను. ఏమంటే, అందువల్ల వ్యక్తికి ఏ ప్రయోజనం లేకపోయినా, సాంఘికమయిన అపనింద మాత్రం పడనక్కరలేదు—

ఒక్కొక్కప్పుడు ఎందుకో మనస్సు రొంతో భారంగా ఉంటుంది. పరిస్థితుల్లో ఎటువంటి మార్పులేకపోయినాను. అటువంటప్పుడు కూడా ఎదురుగా ఉన్నవాళ్ళతో చెప్పుకోవాలని

ఉండదు. అందుచేత ఎప్పుడయినా ఆకుపచ్చ సిరాతో, సంతకం లేకుండా ఉత్తరాలు వస్తే నేను రాసినవే అనుకోండి. నా ఉత్తరాలన్నిటికీ మీరు జవాబు వ్రాయనక్కరలేదు. నా మనసులో మాటలు సహృదయులూ సమర్థులూ అయినవారికి చెప్పుకోగలిగేనన్న సంతృప్తి నాకూ చాలును.

ఈ ఉత్తరం రాయడం పూర్తి అయిపోయేక ఇంకా మనం కొన్ని గంటలు కలిసివుంటాం. అప్పుడే మీదగ్గర శెలవు పుచ్చుకొంటాను.

శ్రీకాకుళం:—ఈ రెండూ ఎప్పుడో మా మేనత్త నాకు ఇచ్చినవి. ఇన్నాళ్ళకు వాటిని ఈ విధంగా సార్థకంగా వాడే అవకాశం వచ్చింది.

* * * *

ఉత్తరం చదవడం పూర్తికాగానే అతను అప్రయత్నంగా పెట్టె అడుగునున్న వస్తువులు రెండూ తీసి చూసేడు. అవి మళ్ళీ పెట్లో పెట్టి చేతిగుడ్డలు భద్రంగా చుట్టి లోపల జేబులో పెట్టుకొని, పక్కనే చేరగిలబడి కళ్లు మూసుకొని, ఆలోచించసాగాడు తాను ఏ స్టేషనులో దిగి వెనక్కి వెళ్ళడమూ అని. చివరికి ఒకలాగ సమాధానపడ్డాడు ఇక్కడెక్కడ దిగినా వెంటనే బండి ఉండదు. అంతకంటే సామర్లకోటవరకూ ప్రయాణం చేస్తే, తనకు కాలక్షేపంగా ఉంటుంది. అటునుండి బండి రావడానికి కూడా అట్టే వ్యవధి ఉండదు అనుకొన్నాడు. కాని, తీరా అక్కడికి వెళ్ళేక ఇంకొక బుద్ధి పుట్టింది.

ఇంట్లో, మొదట్లో తన ఈ క్రొత్త ప్రస్తావన అన్నయ్యకూ వదినకూ ఏమీ నచ్చలేదు; ఎవరో కలిసిమాట్లాడమనుకని వచ్చిన మనిషిని తిక్కన సంగతి సందర్భాలేమీ చూసుకోకుండా చేసుకోవడమేమిటి? కాని, మరి తాను నిశ్చయించుకొని, ఉన్నాడన్న సంగతి గుర్తించి "సరే, నీ యిష్టమే, ఏదో ఒకటి వేగం కానిమ్మనే మా కోరిక" అన్నాడు—

"నువ్వు వెళ్లి చూసిరాకూడదా అన్నయ్యా!" అన్నాడు శంకరం.

"ఎందుకురా, నీకు నచ్చిన తరవాత మాకు మరి నచ్చకపోడమేమిటి? అయితే ఈ మాఘంలో నీ ముహూర్తం పెట్టించేస్తే—"

"అదంతా నీ యిష్టం అన్నయ్యా! వాళ్ళెవరో పెళ్ళిచేసే స్థితిలో లేరనుకొంటాను. మనింట్లోనే, వీలయినంత సూక్ష్మంగా ఒక పండుగలాగే జరిపించేస్తే మేలనుకొంటాను. అయితే మరి ముందు నువ్వు వెళ్లి చూడనక్కర్లేదంటావా?"

"నాకేం నీమీద కోపంవచ్చి వెళ్ళనంటున్నాననుకొంటున్నావేమిటి? నువ్వు సుఖపడడమే మా యిష్టం. మీ వదినను పెళ్లి ఏర్పాట్లన్నీ చెయ్యమను."

పెళ్ళి యింకా పదిరోజులుందనగా శంకరశాస్త్రికి ఉత్తరం వచ్చింది. ఆనవాలుగా ఆకుపచ్చ సిరాతో రాయబడి ఉంది.

మిత్రులు శ్రీ శంకరశాస్త్రిగారికి!

నేను నాకేవో యిబ్బందులు వస్తే మీకు చెప్పుకొందామనుకొంటే మీరే నన్ను చిక్కులలో పెట్టేసేటట్లున్నారు. గోతిలోపడ్డ ఆవును జాలిదలిచి బైటికి తీయదలచినట్టుగానే మీరు నన్ను చేసుకోబోతున్నారేమో ననిపిస్తోంది. నామీది జాలికొద్దీ మీరు మీ జీవితాన్ని పాడుచేసుకోవడం నా కెంతమాత్రం యిష్టం లేదు. మీరు నాకు విజయవాడలో సహాయంచెయ్యడం సంగతి వేరు. ఆ ఘట్టం అక్కడితో సరి. కాని, ఇప్పుడు మీరు చేయబోతున్న ఆపని తరవాత వెనక్కి తీసుకోవాలంటే, మన ఉభయులకూ యిష్టమున్నా చాలా కష్టమౌతుంది. అందుచేత బాగా ఆలోచించండి. అసలు మీ కిటువంటి బుద్ధి ఎలా పుట్టింది? మీరు మనసా నన్ను భార్యగా స్వీకరించగలరా? నావలన సుఖపడగలరని నమ్మకం ఉందా? నానుంచి మీరు కోరుతున్నదేమిటి? ఎదురుగా ఉన్నప్పుడు మీరు వివాహితులైపోయేరు; తరవాత యీనాడు ఉత్తరం రాయకుండా, నా యిష్టం కనుక్కోకుండా, పెద్దవాళ్ళ మధ్యన పెళ్ళిమాటలు నడిపించేరు. గడుసువారే. లిఖితపూర్వకంగా మీదగ్గరనుంచి ఈ ఉత్తరానికి తృప్తికరమయిన జవాబు రానిపక్షంలో, నేను నా స్వేచ్ఛను కాపాడుకొందికిగాను తిరిగీ ఇల్లు విడిచిపెట్టవలసివుంటుంది. నే నింత నిర్మొగమాటంగా రాశానని కోపం తెచ్చుకోక, మీరూ నిదానంగా ఆలోచించి జవాబు రాయండి; ఇప్పటికయినా ఏమీ మించిపోలేదు. మీకు సుఖపడగలనన్న విశ్వాసం ఉంటే తప్ప నన్నే కాదు, ఎవర్నీ చేసుకోవద్దు.

* * * *

ఇద్దరూ పడకగదిలో కొంతసేపు ఏమీ మాట్లాడలేదు. చివరికి ఆమె అంది. "పోనీ నేను అంతగా రాయమన్నాననయినా నాలుగు మాటలు రాస్తే, ఉహూ అదీ కష్టమయిపోయింది. కాగితానికి అచ్చుగా చిన్నపిల్లలకి కాపీ పెట్టినట్టు రాసేరు. మీరే తీసుకోండి, మీ వెయ్యిముద్దులకీ ముందు నేను పది చేర్చి పదివేల ముద్దులు చేసేను" అంటూ అతని ఉత్తరంకాగితాన్ని మీద పడేసింది.

"పదివేలే! అయితే ఈ రాత్రి చాలుతుందో చాలదో మరెందుకు కాలస్యం, ఒకటి రెండు మూడూ" అంటూ కాగితాన్ని ముద్దు పెట్టుకోసాగాడు.

"అయ్యోపాపం, కాగితంప్రేయసి బుగ్గలు కన్నాలు పడిపోతున్నాయి. అంత మోటుతనమా" అంటూ చేతిలోని కాగితం లాగి క్రిందపడేసి, కుర్చీలో కూర్చున్న అతని తల వెనక్కి వచ్చి ముద్దుపెట్టుకుంది.

వసంతశ్రీ



శ్రీ యామిజాల పద్మనాభస్వామి

మధుర మధుమాస యామినీ మందహాస
వీచికలలోన నూగాడు విభవ మెల్ల
నీమనోహర గానమై నెగడుటకును
ఎంత తప మొనరించితివే పికంబ!

తేనెల సోనలూరు విరితీయని చూపుల తళ్కు బెళ్కులో
మానిత శాఖశారమణి మాధురులన్ కురియించు సత్ఫలా
స్థాన యశోవిభాసుర సుధామయమూర్తి చెలంగ భవ్యసం
తాన విశిష్టమై యెసఁగ ధన్యతఁ గాంచె రసాల మొక్కటే

కాకలికా రసస్ఫురిత గాన విమోహిత సత్ప్రపంచ సా
ఖ్యాకలనమ్ముతో నెసఁగునట్టి పికంబని నిన్ను లోకముల్
ప్రాకట గౌరవస్ఫురణ వర్ధిలఁ జేయుచునుండెఁ గాన శో
భాకరమైన నీకృతిని పాడవె అచ్చటఁ జేరి; కోకిలా!

చల్లని నీడలన్ సుధలు చల్లెడి పూవుల తావులన్ యశో
మల్లిక కోరకించు కులమంజుల సంపదలన్ ఫలప్రసూ
సల్లలితాత్మ తేజమున చారుసుపర్ణ కిసాలయప్రభా
వల్లరిలోన ఆడుచును పాడుము రాజరసాల సత్కృతుల్.

అందము చందమున్ గల ఒయారపు క్రొందళుకుల్ వయస్సులో
పొందయి జాళువా ఒరపు పొత్తుల లేఁత చిగుళ్ల జంటలన్
సుందర మూర్తిమై సుకవి శోభలు రాజరసాల మొక్కటే
ఎందును పెంచి పేరుగొను నద్ది యెఱుంగవె నీవు కోకిలా!

అలరుల పాన్పులో చిగురుటాకుల ఓగిర మారగించుచున్
చెలిమియు, బల్మి, పల్కుబడి చెల్లఁగ నల్లన లేఁత కొమ్మపై
సలలిత పంచమస్వర రసస్ఫుర దార్ద్రమనోజ్ఞ కాకలీ
విలసితగాన మాధురుల విశ్వమునన్ విరజిమ్ము కోకిలా!

గున్నల వన్నెలన్ కొనరు కోర్కులుకూడ ఫలింప మాధవీ
సన్నుత మూర్తియౌచు సరసత్వ మెఱుంగు రసాల రాజు నిన్

మన్నన మీరఁజేరి యసమాన గతిఁ జగివారిలోఁ బల్కఁ
మిన్నగఁజూచి కోరికల మీరి ఫలంబు లొసంగు కోకిలా!

తోరపు రూపుతో కోదమ తుమ్మెద ఝూంకృతి తోడుగాగ బం
గారు మెఱుంగు లేఁజిగురు కన్నెరికంబు రసాకరంబుగా
సారరసాలరాజ సుయశఃస్థిర మోహన కాకలీకుహూ
కార నినాద మాధురుల గాయనరత్నము కమ్మ కోకిలా!

అలరు జొంపాల యుయ్యెలలో లతా భామ
పాల పాపకు జోల పాడువేళ,
పూదోఁట పడఁతి సొంపుగ బాటసారిపై
కుసుమాక్షతావళుల్ కురియువేళ,
కోరకించిన మల్లికారామ ప్రకృతి జే
వనలక్ష్మి గీతాలు పలుకువేళ,
కుసుమించి మందార కుసుమాంగి ప్రణయ గీ
తికలతో తుమ్మెదఁ ద్రిప్పువేళ
తరిఁ వెన్నెల నెఱజాణ సరసమధుర
హావభావ విలాస నృత్యంబులోన
విశ్వ విబుధుని సంతోష పెట్టువేళ
ఈవసంతపు సిరి నిన్ను నేలుఁగాక

గలగల ధ్వనులతో సెలయేరు కెరటాల
చిఱుతగాలికి పాట చెప్పువేళ,
పసిఁడి కాంతుల బాల భాను మూర్తిని జూచి
మురిసి జక్కవ కేలుమోడ్చు వేళ
తొలుసంజ మల్లెతావులతో సమీర నా
ర్భకుఁడు మేల్కొల్పులఁ బాడువేళ,
లేఁత వెన్నెల వెండిపూతతో శశిరేఖ
వినువీధి వాహ్యాళి వెడలు వేళ
ప్రకృతిభామిని సహజ శోభా విలాస
ముగ్ధ భావామృతానంద మూర్తియౌచు
వరలుచున్న వసంత సౌభాగ్య సీమ
విజయగీతాలు పాడుమా పేర్మి పికమ!

అస్తితావాదము

(Existentialism)



శ్రీ పి. గణపతిశాస్త్రి

కొత్తకొత్తరకాల దుస్తుల తయారీలలోను, అలంకరణాలలోను ప్రపంచంలో ఫ్రాన్సుదే అగ్రస్థానమని అంటారు. కొత్త వాఙ్మయోద్యమాలు, తాత్త్వికసిద్ధాంతాలు బయలుదేరదీయడంలో కూడా అగ్రతాంబూలం ఫ్రాన్సుదే. నిజానికి అస్తితావాదం (*Existentialism*) ఫ్రాన్సులో బయలుదేరిన నూతన సిద్ధాంతం కానేకాదు. కాని ఫ్రాన్సులో ఈ వాదం ఒక పెద్ద గాలిదుమారం లేవదీసింది. ఫ్రెంచి మేధావులనేకులీ వాదానికి బాగా చేయూత ఇచ్చి, తమదేశంలో దీన్నిగురించి విరివిగా ప్రచారం చేశారు. నేటికాలపు ఫ్రెంచి వాఙ్మయంలో అస్తిత్వవాదం ఆధారంగా తీసుకున్న రచనలెన్నో బయలుదేరాయి. క్రమక్రమంగా ఈ వాదం మిగిలిన పాశ్చాత్యదేశాల్లోకి కూడా వ్యాపించింది. ఇటీవల ఈ వాదచ్ఛాయలు మన తెలుగువాఙ్మయంమీద కూడా కొంచెం కొంచెంగా ప్రసరిస్తున్నాయి.

అసలు మొట్టమొదట ఫ్రాన్సులో ఈ సిద్ధాంతం బయలుదేరినపుడు పత్రికాప్రపంచంలో బాగా వాదఘూర్ణి రేగినా, ఆ దేశంలోని పెద్ద పెద్ద తాత్త్వికులు, వారికి సంబంధించిన పత్రికలు దీని గోజే తలపెట్టలేదట! కొందరు ఇది బుద్బుదంలో పుట్టి ముఖంలో మాడిపోయే వాదమనీ, ఇందులో అంత లోతుగా తరిచి చూడవలసినంత విశేషం ఏమీ లేదనీ అధిక్షేపించారట.

కాని అస్తితావాదం అంత తేలికగా కొట్టివేయవలసిన వాదం కాదు. ఇది, ఇంతకుపూర్వం అమలులో ఉన్న పాశ్చాత్య తాత్త్విక సిద్ధాంతాలన్నింటినీ పూర్వపక్షంచేసి ఒక వినూతన జీవనదృక్పథం సృష్టించిన సిద్ధాంతము. ప్రాచీన పాశ్చాత్యతాత్త్వికుల దృక్పథాలు కొన్ని కొన్ని ఈ వాదోత్పత్తికి ప్రోద్బలం కలిగిస్తే కలిగించి ఉండవచ్చును. కాని ఇది ఒక నూతనస్వరూపంతో అవతరించి, పూర్వ సిద్ధాంతాలన్నిటికన్నా భిన్నమైన కొత్త తాత్త్వికసిద్ధాంతమనే గౌరవం పొందింది.

అస్తితావాదము

అస్తితావాదం అన్న పేరులోనే ఈవాదస్వభావం ధ్వనిస్తున్నది. అస్తిత అంటే ఉనికి అన్నమాట. (*Existence*) ఎగ్జిస్టెన్స్ అన్నమాటకు కూడా ఇదే అర్థం. *Existentialism* అంటే ఉనికికి సంబంధించినవాదం అని అర్థము. ఈ అస్తిత మానవునికి సంబంధించినది. అంటే మానవుని అస్తితకు ప్రాధాన్యమిచ్చే వాదమని తాత్పర్యము.

అయితే ఇంతకుపూర్వం ఉన్న పాశ్చాత్యతత్త్వశాస్త్రజ్ఞులు మానవాస్తితకు ప్రాధాన్యం ఇవ్వలేదా ? ఇస్తే ఈవాదంలో మానవునికి కొత్తగావచ్చిన ప్రాధాన్యం ఏమి ఉన్నదని ఎవరికైనా సందేహం కలగవచ్చును. కాని అస్తితావాదంలో ఉన్నంత మానవవ్యక్తి ప్రాముఖ్యము ఇతఃపూర్వం అమలులో ఉన్న పాశ్చాత్యతత్త్వశాస్త్రాలలో లేనేలేదని అస్తితావాదులంటారు. ఈ విషయం పరిశీలించడానికి అస్తితావాదానికి పూర్వం అమలులో ఉన్న పాశ్చాత్యతాత్త్విక సిద్ధాంతాల ప్రధాన దృక్పథాలిక్కడ సంగ్రహంగా పరిశీలిద్దాము.

అస్తితావాదానికి పూర్వం ఉదయించిన తాత్త్వికసిద్ధాంతాలు రెండు విధాలుగా విభజించవచ్చును. వీనిలో మొదటిది ఆదర్శవాదము, (*Idealim*) రెండవది, భౌతికవాదము (*Materialism*)

పాశ్చాత్యాదర్శవాదం ప్లేటోతో ప్రారంభించి హెగల్‌తో ఒక అవధికి వచ్చిందని అనవచ్చును. ప్లేటో మన విజ్ఞానం రెండు విధాలుగా విభజించాడు. మొదటిది దైనందినానుభవ జన్యమైన విజ్ఞానము, రెండవది ఆదర్శ విజ్ఞానము. సౌందర్యము, ధర్మము, మొదలైన ఆదర్శభావాలన్నీ ఈ ఆదర్శవిజ్ఞానానికి సంబంధించినవి.

అయితే మొట్టమొదటి దైనందినానుభూతికి సంబంధించిన విజ్ఞానమంతా భ్రమప్రమాదభూయిష్ఠమనీ, ఆదర్శవిజ్ఞానం మాత్రమే సత్యమైనదనీ ఇతను నిర్వచించాడు. ఈతని నిర్వచనం ప్రకారం ఆదర్శవిజ్ఞానాన్ని అనుసరించి మానవప్రవృత్తిలో ధర్మాధర్మనిర్ణయం చెయ్యవలసిఉంటుంది.

ఇల్లాగే వేర్వేరు పాశ్చాత్యాదర్శవాదులు వేర్వేరు ప్రధానాదర్శాలు ప్రతిపాదించారు. వీరికి ఈ ఆదర్శభావాలే సత్యమైనవి. ఈ ఆదర్శాలను అనుసరించి, మానవప్రవృత్తిలో యుక్తాయుక్తనిర్ణయము, సత్యాసత్య నిర్ణయము జరుగుతూంటాయి.

ఇక భౌతికవాదం (*Materialism*) దగ్గిరికి వద్దాము. ఆదర్శవాదంలో మనస్సుకు, మనోతీతములైన భావాలకు వచ్చిన ప్రాధాన్యం ఇక్కడ (*Matter*) పదార్థానికి వస్తుంది. మార్క్సు నిర్వచించిన గతి తార్కిక భౌతికవాదంలో కూడా వస్తూత్పత్తి విధానము, వర్గకలహము మొదలైనవి ప్రధానవిషయాలు. ఈ విషయాల ననుసరించి చరిత్ర ధనస్వామ్య (*Capilalist*)

సంఘంలో ఉండిన పరస్పర వర్గవైరుధ్యాల ద్వారా క్రామికవర్గ నియంతృత్వంపైపు పురోగమిస్తున్నదని మార్క్స్ ప్రతిపాదించాడు. ఆయాకాలాలలో ఏర్పడిన సాంఘిక దర్శనాలు, మతవిశ్వాలు మొదలైనవి ఆయాకాలాలలో అమలులోఉన్న భౌతిక పరిస్థితుల మూలంగా ఏర్పడినవేననీ, అంతకంటె వాటిలో పరమార్థం ఏమీ లేదనీ, ఆ పరిస్థితులు మారిపోయిన పిమ్మట అవే పట్టుకుని వేళ్లాడటం విప్లవ వ్యతిరేకపంథా అవుతుందనీ మార్క్స్ గతితార్కిక భౌతికవాదం ప్రతిపాదిస్తుంది. నిజానికి మార్క్సిస్టు దృక్పథం ప్రకారం పరమ సత్యస్వరూపం (*Absolute Truth*) అనే దేదీ లేనేలేదు. అందుచేతనే మార్క్సిస్టుల దృక్పథంలో దైనందినాచరణం ఒక పారమార్థిక నైతిక దృక్పథాన్ని అనుసరించకుండా కేవలం, తాత్కాలికగతితార్కికభౌతిక పరిస్థితులనుబట్టి మారిపోతూంటుంది.

ఇలాగ నేటిప్రపంచంలో మానవుని కర్తవ్యనిర్ణయంలో అనేక భిన్న భిన్నములైన నైతికదృక్పథాలు ఏర్పడుతున్నాయి. ప్రపంచంలోని ఆయామతాలుపరిశీలించినా అవి మానవుని కర్తవ్యనిర్ణయంలో వేర్వేరు మార్గాలు చూపిస్తున్నాయి. మతదృక్పథంలో ఈశ్వరుని కొక పారమార్థికసత్త ఉన్నది. ఈ ఈశ్వరుని ఉనికి తాత్త్వికంగా నిర్ణయించినా, లేక కేవలం విశ్వాసాన్నిబట్టి నిర్ణయించినా మానవుని నైతికాచరణం ఆయావిధములైన దృక్పథములనుబట్టి పరిమితమైన పంథాలో సాగిపోతూంటుంది.

ఈవిధంగా ఆదర్శవాదాన్నిబట్టి చూసినా, భౌతికవాదాన్ని బట్టి చూసినా, లేక మతదృష్ట్యా చూసినా సామాన్యవ్యక్తిజీవితం అస్వతంత్రమై ఆయాదృక్పథాల ఆదర్శప్రాప్తికి అనుకూలమయిన ఆచరణద్వారానే పూర్ణత్వం పొందగలుగుతున్నది.

అస్తితావాదం ఈ క్రమాన్ని తల్లకిందులుచేసి మానవాస్తితకే ఎక్కువ ప్రాధాన్యము, స్వాతంత్ర్యము ఇస్తున్నది. జాపోల్ సార్త్రి '*Existensialism and Humanism*' అనే గ్రంథంలో '*Man is nothing but that which he makes of himself*' అనే వాక్యం అస్తితావాద ప్రధానసూత్రమని నిర్వచించాడు. మానవేచ్ఛానుసారంగా మానవజీవితం పరిణమిస్తుందని పై ఆంగ్లవాక్యాభిప్రాయము. ఈ సూత్రం అస్తితావాదులు ఈక్రింది విధంగా వ్యాఖ్యానిస్తారు. మానవునికి స్వీయసత్తమాత్రమే స్పష్టంగా తెలిసిన విషయం. ఇదిగాక మానవమేధస్సునుండి ఉద్భవించిన సిద్ధాంతాలన్నీ పారమార్థిక సత్యాలు కాజాలవు. ఆదర్శవాదమైనా, భౌతికవాదమైనా ఒకవిధమైన సంభావ్యతం (*Possibility*) మాత్రమేగాని అంతకంటె అధికమైన పారమార్థికత ఈ సిద్ధాంతాలలో లేనేలేదు. మతవిశ్వాసాలు, శాస్త్రీయవిజ్ఞానము (*Scientific knowledge*) ఇల్లాంటి సంభావ్య సిద్ధాంతాలేగాని అంతకంటె అధికమైనవని చెప్పడానికి వీలులేదు. అందుచేత మానవుడు తన జీవితం ఏవిధంగా మలుచుకోవాలంటే ఆవిధంగా మలుచుకోగలడు. అవిధమైన పరిపూర్ణ స్వాతంత్ర్యం మానవుని కున్నది. ఈ నిరంతర స్వాతంత్ర్యాను సరణమే మానవ జీవితలక్ష్యము. సంగ్రహంగా చెప్పుతలసితే ఇదే అస్తితావాదంలో సారాంశము.

అయితే దీనినిబట్టి ఏ వ్యక్తి అయినా తన ఇష్టం వచ్చినట్లు సంచరించవచ్చునని భావించకూడదు. ఇక్కడ మానవుడంటే ఒక ప్రత్యేక మానవవ్యక్తి కాదు. అందుచేత ఏ వ్యక్తి అయినా ఒక నిశ్చయానికి వచ్చి కార్యాచరణలోకి దిగేటప్పుడు తాను మానవజాతిలో నివసిస్తున్న వ్యక్తిలా ప్రవర్తిస్తున్నానని భావించి ఆ విధంగా ప్రవర్తించాలి. అంటే సర్వమానవసంఘానికి శ్రేయస్కరమైన మార్గంలో ప్రవర్తించాలన్నమాట.

అయితే ఆ శ్రేయోమార్గం మాత్రం అస్తితావాదం నిర్వచించదు. అది ఆ మార్గనిర్వచన స్వాతంత్ర్యము, ఆచరణ స్వాతంత్ర్యము మానవునికే వదిలివేస్తుంది. ఏదేనా ఒక కార్యాచరణలో యోగ్యాయోగ్యతలను గురించిన సందేహం వచ్చినప్పుడు మానవాంతరాళంలో కలిగే సంకోచమే కర్తవ్యాకర్తవ్య నిర్ణయానికి తోడ్పడగలదనీ, సంకోచభావం కలిగినప్పుడది అయోగ్యతయని మానవునికి స్ఫురించగలదనీ అస్తితావాదుల అభిప్రాయము. పైదానినిబట్టి అస్తిత్వవాదం ప్రకారం మనుష్యుల దైనందినాచరణలలో తోడ్పడే నిత్యనిర్వ్యసూత్రా లేవీ లేవనీ, మానవుడే ఏ క్షణానికా క్షణం తన ధర్మం నిర్ణయించుకుని ప్రవర్తించాలనీ తేలుతుంది.

ఈ విషయానికి ఇక్కడ సార్త్రె వ్రాసిన ఒక ఉదాహరణ ఇస్తున్నాను. 1940 లో జర్మనీ ఫ్రాన్సుదేశం ఆక్రమించిన రోజుల్లో ఒక ఫ్రెంచి పౌరుడు జర్మనీ అధికారులతో చేతులుకలిపి వారికి సహాయం చేశాడు. కాని ఈ విషయంలో అతనికీ అతని భార్యకు మధ్య పెద్దతగాదా వచ్చింది. వీరి కిద్దరు కుమారులున్నారు. వీరిలో పెద్దఅతన్ని జర్మనీ అధికారులు చంపివేశారు. రెండవ కుమారుడు తన సోదరుని ఈ విధంగా వధించిన జర్మనీఅధికారులపై పగ తీర్చుకోవాలనీ, ఫ్రెంచి స్వాతంత్ర్యంకోసం ఇంగ్లండులో ఉండి ఉద్యమం సాగిస్తున్న సైన్యాలలో చేరాలనీ అనుకున్నాడు. కాని తల్లి కింక మిగిలినవా డితడొకడే. పెద్దకుమారు డా విధంగా మరణించడంవల్ల ఆమె తన ప్రాణాలన్నీ ఇతనిమీద నే పెట్టుకున్నది. ఆ సమయంలో ఆమెను విడిచిపెట్టి వెళ్లడంవల్ల చివరి కామె ప్రాణాలకే అపాయం కలిగేటట్లుంది.

ఈసందర్భంలో రెండవకుమారుడు ఏమిచెయ్యాలి? నానా ఇబ్బందులు పడి ఎల్లాగో అల్లాగ అతికష్టంమీద ఇంగ్లండు చేరుకోవాలా? లేక ఫ్రాన్సులోనే ఉండి తల్లికి ఆసరాగా ఉండాలా? ఫ్రెంచి స్వాతంత్ర్యసైన్యంలో చేరడంకూడా అంత తేలికైన పనికాదు. తీరా తల్లిని విడిచిపోతే అతని ప్రయత్నా లెంతవరకు సఫలం అవుతాయో నిశ్చయించడం చాలా కష్టం. ఈ విషయంలో ఈయువకు డేవిధంగా నిశ్చయించుకోవాలి? ఒక వేళ ఈ యువకు డీ విషయంలో ఒక నిశ్చయానికి రాలేక ఎవరినైనా ఒకర్ని సలహా అడిగి ఆవిధంగా నడుచుకోవాలని నిశ్చయించాడనుకుందాము. అప్పుడుకూడా ఆ సలహా చెప్పేవారిని ఎన్నుకోవడంలోనే అత డొక విధమైన నిశ్చయానికి వచ్చినట్లవుతుంది. ఇల్లాంటి పరిస్థితుల్లో స్వేచ్ఛానిర్ణయం తప్ప తాత్త్వికసిద్ధాంతాలుగాని, మతవిశ్వాసాలుగాని, తోడ్ప

డాలనీ స్వతంత్రంగా చేసేవ్యక్తి నిశ్చయం ఒక్కటే కరణ్యమనీ అస్తితా వాదులంటారు.

అస్తిత్వ వాదంలో వ్యక్తి స్వాతంత్ర్యం అతిముఖ్యమైన సిద్ధాంతం. అలాగే ఇది వ్యక్తికి కూడా ఎక్కువప్రాధాన్యం ఇస్తుంది. అయితే ఇది ప్రత్యేక వ్యక్తిప్రాధాన్యంగల వాదమని మాత్రం భావించకూడదు. అస్తిత్వవాదం మానవవ్యక్తిలో మానవజాతిఅంతా అంతర్వ్యాప్తమైనదని వ్రాశాను. కమ్యూనిజము మొదలైన సిద్ధాంతాలు కేవలం సమాజ ప్రధానమైనవి. వీటిలో వ్యక్తిప్రాధాన్యంఉన్నా అది సమాజాంతర్వ్యాప్తంగానే ఉంటుంది. అంతే. ఇంతకంటె అధికమైన వ్యక్తిస్వాతంత్ర్యం ఇంతకుపూర్వం వచ్చిన తాత్త్వికసిద్ధాంతాలలో కూడా రాలేదనే చెప్పాలి.

మానవవాదము (*Humanism*) కూడా మానవవ్యక్తికి ప్రాధాన్యం ఇచ్చే సిద్ధాంతమే. అయితే అస్తితావాదానికి పూర్వం బయలుదేరిన మానవవాదము, మానవవ్యక్తి హేతుప్రధానమైన వ్యక్తి (*Rational Being*) అని నిర్వచిస్తుంది. అస్తితావాదం మానవ వ్యక్తిని ఒక ప్రత్యేక నిర్వచనంతో నిరూపించదు. పైగా హేతుదృక్పథం అసలే అంగీకరించదు. సామాన్య దృష్టితో మాస్తే ఈ రెండువాదాలకు గల భేదం ఇది.

అస్తిత్వవాద చరిత్ర

అస్తితావాదులు తమవాద బీజాలుసోక్రటీస్ (*469-B.C*) పాస్కల్ (*1623 A. D.*) నీచే (*1844 A. D*) మొదలైన పాశ్చాత్యతత్త్వశాస్త్రజ్ఞులలో నేప్రారంభమైనాయని భావిస్తారు.

అయితే సోరెన్ కీర్క్ గార్డ్ అనే డెన్మార్క్ తత్త్వశాస్త్రజ్ఞునితో అస్తితావాదం ఒక ప్రత్యేక సిద్ధాంతంగా నిలబడినదని చెప్పవచ్చును.

ఇతడు 1813 లో కోపెన్ హేగన్‌లో జన్మించాడు. కోపున హేగన్ విశ్వవిద్యాలయంలోనే తత్త్వశాస్త్రం అధ్యసించాడు. ఆపిమ్మట జర్మనీ దేశం అంతా తిరిగి, చివరికి కోపెన్ హేగన్‌లో కుదురుకున్నాడు. ఇతడు తన జీవితకాలంలో ప్రభుత్వానికీ, మతానికీ ఏవిధమైన సంబంధము ఉండకూడదనీ, మతము లేది కేవలం వ్యక్తికి సంబంధించినదనీ వాదిస్తూ ఒక పెద్ద ఉద్యమం నడిపించాడు. విశ్వాసము, (*Faith*) విజ్ఞానము (*Knowledege*) కేవలం పరస్పర విభిన్నమైన ప్రత్యేకవిషయాలని ఇతని సిద్ధాంతము. ఇతడురచించిన గ్రంథాలలో అస్తితావాదానికి ప్రప్రథమంగా గట్టి పునాదులు పడ్డాయి.

ఈ తరవాత పేర్కొనదగినవాడు మార్టిన్ హేడెగ్గర్. ఇతడు జర్మనీ దేశస్థుడు. 1889 లో జన్మించాడు.

కారల్ జాస్పర్స్ అనే అస్తిత్వతత్త్వజ్ఞుడు గూడా జర్మనీదేశీయుడే. ఇతడు 1883 లో జన్మించాడు. వీరిద్దరి సిద్ధాంతాలు ప్రథమప్రపంచయుద్ధానంతరం జర్మనీలో బాగా ప్రచారం పొందాయి.

ఆటుపిమ్మట ఈ క్రమంలో పేర్కొనదగినవాడు సుప్రసిద్ధ ఫ్రెంచి రచయిత జా పోల్ సార్త్రె (*Jean Paul Sartre*) ఇతడు 1905 లో జన్మించాడు. ప్రస్తుతం సజీవులయిన ఫ్రెంచి అస్తితావాదులలో అగ్రగణ్యుడు. ఇతడు నవలలు, నాటకాలు మొదలైన వన్నో రచించాడు; పారిసు విశ్వవిద్యాలయంలో తత్త్వశాస్త్రాచార్యుడుగా ఉండేవాడు. కాని ఆ రోజుల్లో కొలరు, కోటు వేసుకోడానికి ఇష్టపడకపోవడంవల్ల కళాశాలాధికార వర్గం వారి కోపానికి గురిఅయినాడట! అస్తితావాదాన్ని గురించి ఇతడు వ్రాసిన 'లేత్ ఏ నియాం' (భావము—అభావము) అనే తాత్త్విక గ్రంథంవల్ల ఇతడు బాగా విఖ్యాతుడైనాడు.

20 శతాబ్ది ప్రారంభంనించీ అస్తితావాదం ఫ్రాన్సులో బాగా స్థిరపడినట్లు కనబడుతుంది. ఈ సందర్భంలో గేబ్రియల్ మార్సెల్, లూయీ లావెల్ అనే ఇద్దరు ప్రఖ్యాత ఫ్రెంచి తత్త్వజ్ఞులనుగూడా ఇక్కడ ముఖ్యంగా పేర్కొనాలి. వీరిద్దరు 20 వ శతాబ్దిప్రారంభంలో ఉన్నవారే.

వీరందరు కాక అస్తితావాదానికి ఆధారభూతుడైన ఇంకొక తత్త్వవేత్త ఉన్నాడు. ఇతని పేరు ఎడ్మండ్ హుస్సేరల్. ఇతని పరిశోధన లెక్కువగా అస్తితావాదానికి ప్రోద్బలం ఇచ్చాయి. ఇతడు 1938 లో మరణించాడు. ఇతఃపూర్వం జర్మనీదేశంలో ఫ్రేబర్గ్ విశ్వవిద్యాలయంలో తత్త్వశాస్త్రాధ్యాపకుడుగా ఉండే ఇతడు (*Phenomenology*) ఫినోమినాలజీ అనే నూతన తాత్త్విక సిద్ధాంతం ప్రతిపాదించాడు. ఫినోమినాలజీ అంటే ఇంద్రియగోచర వస్తుతత్త్వశాస్త్రమని అర్థము. ఈ శాస్త్రాన్ని గురించి వివరించే ముందు దీని పూర్వరంగాన్ని గురించి కొంత చర్చించవలసి ఉన్నది.

తత్త్వశాస్త్రంలో ఒక ప్రధానసమస్య ప్రపంచ తాత్త్వికులకు అందరికీ గడ్డుసమస్యగా పరిణమించింది. ఈ సమస్యనుగురించి నేటివరకు ఇంకా వాదోపవాదాలు సాగుతూనే ఉన్నవి. ఆ సమస్య ఇది.

తాత్త్వికులలో ఆదర్శవాదులు మనస్సొకటే ప్రధాన వస్తువనీ, పరిదృశ్యమానమయిన వాస్తవిక ప్రపంచం అంతా దీనికి ప్రతిబింబంవంటిదే ననీ అంటారు. వీరిలో కొంతమంది మన విజ్ఞానం అంతా మానసికమే కాబట్టి మనోతీతమైన స్థితి ఉన్నా అది దుర్జ్ఞేయమే అని అంటారు. వీరిలో కొందరు (*Matter*) పదార్థమనేది వేరే ఏమీ లేదనీ ఇంద్రియసంయుక్తమయిన మనస్సే పదార్థరూపంలో భాసిస్తున్నదని నిర్వచిస్తారు.


దీనికి వ్యతిరేకంగా భౌతికవాదులు పదార్థం (*Matter*) ఒక్కటే ప్రధాన వస్తువనీ,మనస్సు దానిలోనుంచి పరిణమించినదనీ అంటారు. గత శతాబ్ది భౌతికవాది అయిన మార్క్సు అభిప్రాయం కూడా ఇదే అవుతుంది.

అయితే హుస్సేరల్ మనస్సు (*Mind*) ప్రధానమా? లేక పదార్థం (*Matter*) ప్రధానమా? అనే ప్రాథమిక విషయాల

సమాధానాలకోసం ప్రయత్నించడం మానివేసి అసలు చైతన్యాన్ని గురించి (*Consciousness*) గూర్చి పరిశోధనలు సాగించారు. ఈ అంతర చైతన్య పరిశోధనల ఫలితంగా ఇతడు చైతన్యం ఎల్లప్పుడూ ప్రయోజనాత్మకంగా (*Purposive*) గానే ఉంటుందని కనుగొన్నాడు. ఈ ప్రయోజనం రకరకాలుగా మారిపోవచ్చును. అంటే చైతన్యం ఎల్లప్పుడు వస్త్వాత్మకం (*Directed towards objects*) గానే ఉంటుందన్నమాట. అయితే ఈ వస్తు (*Object*) రహితమయినప్పుడు చైతన్యం శూన్యం (*Nothingness*)గానే ఉంటున్నదని హుస్సారల్ స్థిరీకరించాడు.

ఈ సిద్ధాంతాలనుబట్టి చైతన్యస్వరూపము శూన్యమే అనీ, అయితే ఇది స్వయంగా ఏదో ఒక ప్రయోజన (*Purpose*) లక్ష్యంతో ప్రవర్తిస్తూ ఉంటుందనీ తేలింది. ఇంతేకాక ఈ సిద్ధాంతంప్రకారం చైతన్యం బాహ్యవస్తు ప్రతిబింబం కాదనీ, ఇది బాహ్యవస్తుసంసర్గం లేకుండానే సహజంగానే ప్రయోజనాత్మకంగా (*Purposive*) ఉండగలదనీ కూడా తేలిపోయింది.

ఈ క్రింద ఇచ్చిన చిత్రాన్ని బట్టి కూడా మన మీ విషయం అనుభూతిపూర్వకంగా నిశ్చయించవచ్చును.



ఇది మాల్టాదేశీయుల శిలువ.

ఈ చిత్రంకేసి చూసినప్పుడు మనకు శిలువ కాని, లేక నాలుగురేకులు గల పువ్వు గాని కనబడుతుంది. శిలువ ఆకారం నల్లగాను, పుష్పాకారం తెల్లగాను కనిపిస్తుంది. దీనికేసి చూసినప్పుడుమనకు ఈ రెండిటిలోను ఏదో ఒకటి మాత్రమే కనిపిస్తుందిగాని, రెండూ మాత్రం ఒక్కసారిగా ఎప్పుడూ కనబడవు. ఒకతోటమాలికి దీనిలోని పుష్పాకారమే కనబడవచ్చును. ఒక సైనికునికిగాని ఈశ్వరవిశ్వాసికిగాని ఈ చిత్రంలో శిలువ ఒక్కటే కనబడవచ్చును. ఇలా కనబడడంచేత ద్రష్టలో వస్తుదర్శనానికి పూర్వం ఉండిన స్వభావాన్ని బట్టి వస్తుజ్ఞానం కలుగుతున్నదనీ, అంతేగాని వస్తువును (*object*) బట్టి ద్రష్టలో జ్ఞానోత్పత్తి కలగడంలేదనీ ఇంద్రియగోచరవస్తుతత్త్వజ్ఞులు (*Phenomenlegists*) సిద్ధాంతీకరించారు.

పై ఉదాహరణ దిఙ్మాత్రంగా జ్ఞానోత్పత్తి ప్రకారం నిరూపిస్తుంది.

ఈ శాస్త్రజ్ఞులు ఈ విధమైన పరిశోధనల ద్వారా వాస్తవికతత్త్వస్వరూపం (*Objective Reality*) అనేది ఏదీ లేదనీ, ఏదైనా ఉన్నా అది ద్రష్టదృక్పథాన్ని బట్టి ఏర్పడినదే అనీన్నీ ఈవిధంగా ఈ దృక్పథాన్ని బట్టి వేర్వేరు తాత్త్వికసిద్ధాంతాలు ఏర్పడుతున్నవనీ నిరూపిస్తారు.

హుస్సారల్ తరవాత ఈ శాస్త్రంలో మరి ఇద్దరు పరిశోధనలు సాగించారు. వీరిలో మొదటివాడు, మాక్స్ షెల్లర్. ఇతడు మానవునికి (*Intuitive*) సహజంగానే నైతికమూల్యాలు (***Ethical Values***) అవగాహన చేసుకునే శక్తి ఉన్నదనీ, ఇది సహజంగా ఈశ్వరునివల్లనే మానవునికి లభిస్తున్నదనీ అభిప్రాయపడ్డాడు.

రెండవవాడు నికోలాయ్ హార్ట్‌మాన్. ఇతడు మానవునిలో సహజంగానే నైతికాదిమూల్యాలు తెలుసుకునే శక్తి ఉన్నదనీ, దీనికోసం ఈశ్వరుణ్ణి ఒక ప్రత్యేక కారణంగా నిరూపించవలసిన అవసరం లేదనీ ప్రతిపాదించాడు.

ఈ పైన వివరించిన సిద్ధాంతాలనుబట్టి హుస్సారల్ అనుయాయులు వస్తువును (*Object*) గాని, లేక ద్రష్టను (*Subject*)గురించి గాని సమగ్రంగా అవగాహనచేసుకునే అవకాశం లేదనీ మానవుడీ ప్రపంచంలో అనిశ్చితమైన పరిస్థితిలో ఒంటరిగా నిలబడి తన కర్తవ్యము, తన విలువలు, తనంతట తానే నిర్ణయించుకోవలసి వస్తున్నదనీ అన్నారు.

కీర్క్‌గార్డ్ మొదలుకొని హుస్సారల్, సార్త్రే, లావెల్ మొదలైన అస్తితావాదు లందరి సిద్ధాంతాలలోను ఒక ప్రధాన దృక్పథం కనబడుతుంది. క్రొత్తగా మన తత్త్వశాస్త్రంలో కలిగిన పరిశోధనలవల్లనైతేనేమి తాత్త్వికచర్చలవల్లనైతే నేమి, వీరందరు వాస్తవికత (*Objectively*) అనేది లేదనీ, ఉన్నా అది మానవ వ్యక్తిగతమైన ప్రయోజనపరత్వం (*Purposiveness*) మీదనే ఆధారపడిందనీ విశ్వసిస్తారు. ఈ ప్రధానసిద్ధాంతం మీదనే అస్తితావాద సిద్ధాంతం అంతా ఆధారపడి ఉన్నది.

అయితే ఇప్పటివరకు అస్తితావాదోత్పత్తికి పూర్వరంగము, అస్తితావాదస్వరూపము, ఈ వాదాని కంతటికీ అన్వయించే సామాన్యసిద్ధాంతాలు, పరిశోధనలు, ప్రారంభకులు మొదలయిన విషయాలను గురించి సంగ్రహంగా వ్రాశాను.

అయితే అస్తితావాదం అంతా ఒకే వర్గీకరణం కింద వివరించడం అంతగా సముచితం కాదు.

ఫ్రాన్సులో 20 శతాబ్ది పూర్వార్ధంలో ఈవాదానికి అనేకమైన శాఖోపశాఖలు బయలుదేరాయి. వీటి కన్నింటికీ కొన్ని సామాన్య ధర్మాలుండడంవల్లనే అన్నింటినీ అస్తిత్వవాద శీర్షిక కింద జమకట్టవచ్చును.

ఈ అస్తిత్వవాదంలో బయలుదేరిన శాఖోపశాఖలన్నీ విడిచిపెట్టి ప్రధానశాఖలు రెండిటిని గురించి మాత్రమే ఇక్కడ వ్రాస్తున్నాను.

ఈరెండిటిలోను మొదటిది నిరీశ్వరాస్తిత్వవాదము, (***Atheistic Existentiutism***) రెండవది క్రైస్తవాస్తిత్వవాదము (***Christian Existenliatism***)

నిరీశ్వరాస్తిత్వ వాదము

హేడెగ్గర్, కారల్ జాస్పర్స్, జాపోల్ సార్త్రే అనే ఈ ముగ్గురు నిరీశ్వరాస్తిత్వవాద శాఖకు సంబంధించినవారు. వీరిలో సార్త్రే 'లేత్ ఏ నియాం (భావము—అభావము)'అనే గ్రంథంలో నిరీశ్వరాస్తిత్వవాదం దృక్పథం సమగ్రంగా వివరించాడు. ఇది అస్తిత్వవాద సిద్ధాంతం పూర్తిగా ప్రతిపాదించిన గ్రంథము.

ఇంత సమగ్రంగా క్రైస్తవాస్తిత్వవాదదృక్పథం అంతా క్రోడీకరించిన గ్రంథం ఏదీ బయలుదేరలేదని తెలుస్తున్నది.

సార్త్రే అస్తితావాదముకూడా వ్యక్తికి సంపూర్ణస్వాతంత్ర్యం ప్రతిపాదిస్తుంది. ప్రతివ్యక్తికీ తన ప్రవృత్తిని నిర్ణయించుకోడానికి సంపూర్ణస్వేచ్ఛ ఉన్నది. అయితే ఈమానవప్రవృత్తికి నియతములైన ధర్మసూత్రాలేవీ లేవు. ఎప్పటికప్పుడు వ్యక్తే తన ఆచరణద్వారా తాత్కాలికంగా ఒక ధర్మసూత్రం నిర్ణయించుకుంటున్నాడు. అసలు అస్తితావాదానికి ప్రధానసూత్రం (*Irrationality*) కార్యకారణభావశూన్యత—లేక అసంబద్ధత. సత్తావాదులందరు హేతునిర్మితములైన సిద్ధాంతాలేవైనా భావ్య (*Possible*) ములే గాని పరమార్థాలు కావని నిర్ణయించారని ఇది వరకే వ్రాశాను. అందులోను సార్త్రే ఈ విషయం ఒక కొసకు తీసుకుపోయాడు. కనకనే ఇతని దృష్ట్యా జీవితం అంతా అసంబద్ధమే (*Absurd*). కనకనే ప్రతివ్యక్తికీ కార్యాచరణలో (*Anguish*) ఒక విధమైన ఆవేదన అనుస్యూతంగా, ఉంటాయని సార్త్రే అంటాడు. ఇలాగే (*Abandonment*) 'నిస్సహాయతా భావం' తోకూడా వ్యక్తి ప్రవర్తించవలసి ఉన్నదనీ, అయితే ఈరెండు భావాలతోపాటు వ్యక్తి అనుక్షణము జవాబుదారీ (*Responsibility*) కూడా వహించవలసి ఉంటుందనీ సార్త్రే చెబుతాడు. నిరీశ్వరాస్తిత్వవాదం అంటే విధిగా ఈశ్వరుడు లేడని భావించాలని అనుకోకూడదు. ఈ వాదంలో ఈశ్వరుని అస్తిత్వం ప్రతిపాదించవలసిన అవసరం లేదనీ, మానవ వ్యక్తే సంపూర్ణస్వాతంత్ర్యం వహించవలసిఉంటుందనీ అర్థంచేసుకోవాలి.

మానవవ్యక్తిచైతన్యం వస్త్వాత్మకమై (*Directed towards object*) ఉండినప్పుడు, దీని స్వస్వరూపం అభావమే (*Nothingness*) నని సార్త్రే కూడా నిర్వచిస్తాడు. సార్త్రే అభిప్రాయంలో అభావం అంటే అనిర్వచనీయత అని అర్థం చెప్పవచ్చునని తోస్తుంది.

ఇంచుమించుగా అస్తితావాదు లందరు మానవ వ్యక్తిని గూర్చి ఈవిధంగానే నిర్వచిస్తారు. అయితే ఈ అభావ స్వభావమేమిటని ఎవరైనా ప్రశ్నించవచ్చును. జీవితం అంతా అసంబద్ధమే అయినప్పుడు—తార్కిక దృక్పథంతో ఈ ప్రశ్నే అసంబద్ధమని సార్త్రే సమాధానం చెబుతాడు.

ఈ సమాధానం మనకు పట్టి అసంబద్ధంగా ఉన్నట్లే కనబడుతుంది! కాని ఏతాత్త్విక సిద్ధాంతంలోనైనా ప్రధాన సత్యాలను గూర్చి ప్రశ్నించినపుడు ఇంచుమించుగా ఇల్లాంటి సమాధానమే వస్తుంది. ఉదాహరణకు ఆదర్శవాద భౌతికవాదాలు తీసుకుందాము. ఈ రెండువాదాలలోను, మనస్సులోనుండి పదార్థంగాని పదార్థంలోనుండి మనస్సుగాని. ఎందుకు పరిణామం చెందింది? అలాగ పరిణామం చెందడానికి ప్రయోజనమేమిటి? అసలు మనస్సుగాని పదార్థంగాని ఎలాగ వచ్చింది? అని ఎవరైనా ప్రశ్నిస్తే సమాధానాలు రావు. ఒకవేళ వచ్చినా ఇంచుమించుగా సార్త్రే చెప్పిన ధోరణిలోనే వస్తాయి. అందుచేత సార్త్రే చెప్పిన సమాధానానికి మనం అంతగా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదనుకుంటాను.

క్రైస్తవాస్తిత్వవాదము

క్రైస్తవాస్తిత్వవాదంలో కూడా అస్తితావాదసామాన్యలక్షణాలన్నీ కనిపిస్తాయి. అయితే ఈశ్వరాస్తిత్వవాదులు ఈ వ్యక్తి అస్తితతోపాటు ఈశ్వరాస్తిత్వం కూడా ప్రతిపాదిస్తారు. ఇక్కడ ప్రాచీనతాత్త్విక దృక్పథాలు నిర్వచించే ఈశ్వరుని సత్తకు అస్తితావాదులు ప్రతిపాదించే ఈశ్వరసత్తకు చాలా తేడా ఉంది.

ప్రాచీన తాత్త్వికసిద్ధాంతాలు హేతువాదంద్వారా ఈశ్వర సత్త నిర్ణయిస్తాయి. అస్తితావాదుల ఈశ్వరసత్త హేతువాదంమీద ఆధారపడినది కాదు. ఇది సహజజ్ఞానం (*Intuintion*) మీద ఆధారపడింది. అందుచేత క్రైస్తవాస్తిత్వవాది సహజస్వాతంత్ర్యంతో తన దైనందినాచరణ ద్వారా పరిపూర్ణమైన ఈశ్వరసత్త అధిగమించడానికి ప్రయత్నిస్తాడు. నిరీశ్వరాస్తిత్వవాది దృక్పథంలో నిత్య స్వాతంత్ర్యమే పరమలక్ష్యం అవుతుంది. ఈ స్వాతంత్ర్యం ఈశ్వరాస్తిత్వవాదిని ఉన్నతోన్నతమైన ఈశ్వరాస్తితి దగ్గరకు తీసుకుపోతుంది. ఒక సూత్రబద్ధమైన ఆచరణ ఈశ్వర నిరీశ్వరాస్తితావాదుల్లో ఇద్దరిలోను లేదు. అందుచేత అన్ని విషయాలలోను అందరు సమానంగానే ప్రవర్తిస్తారు. అందుచేత నిరీశ్వరవాదుల్లో వచ్చే ఆవేదనాదులన్నీ ఈశ్వరవాదులకు వస్తాయి. ఒక్క లక్ష్య నిర్వచనంలోనే వీరిద్దరికీ కొంచెం తేడా ఉన్నట్టు కనబడుతుంది.

వినక పేర్కొన్న సోరన్ కిర్క్ గార్డ్, గేబ్రియల్ మార్సెల్, అనే ఈ ఇద్దరు క్రైస్తవాస్తిత్వవాదవర్గీకరణంలోకి వస్తారు.

వీరిలో సోరన్ కిర్క్ గార్డ్ ప్రొటెస్టాంట్ క్రైస్తవుడు. గేబ్రియల్ మార్సెల్ కొంతకాలానికి రోమన్ కథలిక్ మతం స్వీకరించాడు.

ఇక మిగిలినవాడు లూయీ లావెల్. ఇతడు పారిస్ తత్త్వకళాశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసేవాడు. లావెల్ ప్రాచీనతత్త్వ సిద్ధాంతాలకు అస్తితావాదానికీ చక్కని సమన్వయం కుదిర్చినట్టు కనబడుతుంది. అస్తితావాదులందరు ప్రాచీన తాత్త్వికులు ప్రతిపాదించిన, ఆత్మ, భావము (*Idea*) మొదలయిన విషయాలన్నీ తత్త్వాలు (*Essences*) అంటారు. అస్తితావాదులీ తత్త్వాలలోనించి అస్తిత పరిణమించినదన్నమాట యథార్థంకాదనీ, అస్తితలోనించే ఈ తత్త్వనిర్వచనం జరిగిందనీ, అందుచేత అస్తితకే ప్రాధాన్యం ఉందనీ అంటారు. లూయీ లావెల్ కూడా ఈ వర్గానికి చెందినవాడే. అయితే ఇతడు వర్తమాన వ్యక్తి (*Existent*) సర్వస్వతంత్రతతో తన తత్త్వం (*Essence*) నిర్వచించుకొని ఆ లక్ష్యసాధనకై ప్రయత్నించాలని అంటాడు. ఇతనివాదంలో ఇక మిగిలినవిషయాలన్నీ ఇతరాస్తిత్వవాదులలో ఉన్నవే. ఇతన్ని నిరీశ్వరాస్తితావాదుల్లోగాని, క్రైస్తవవాదుల్లోగాని చేర్చడానికి వీలులేదనుకుంటాను.

అస్తిత్వవాదరచనలు

అస్తిత్వవాదులందరికీ హేతువాదనిర్మితమైన సిద్ధాంతాలంటే ఏమాత్రము నమ్మకము లేదని ఇదివరకే వ్రాశాను. అస్తిత్వవాదం సహజజ్ఞాన (*Intuition*) ప్రధానమైనది. అందుచేత వీరెవ్వరు తమ సిద్ధాంతాలు కార్యకారణ భావపూర్వకమైన ఒక క్రమపద్ధతిలో ప్రతిపాదించాలని తలపెట్టలేదు. ఈ సత్తావాద ప్రవర్తకులలో చాలామంది ఫ్రాన్సులోను, తదితర దేశాలలోను బాగా పేరుపొందిన రచయితలు. సోరెన్ కీర్క్ గార్డ్ మొదలుకొని లూయీ లావెల్ వరకు—అందరు, సత్తావాదానికి సంబంధించిన తాత్త్విక గ్రంథాలే గాక, నవలలు నాటకాలు మొదలైనవన్నీ రచించారు. సత్తావాదులకు మానవ హేతుశక్తిమీద నమ్మకం లేకపోవడంచేత, కళాత్మకంగానే అస్తిత్వవాదాభిప్రాయాలు తేలికగా ధ్వనించవచ్చునని భావిస్తారు. అందుచేత ఒక సిద్ధాంతం (*Theory*) రూపంలో వీరి వాదం వివరించడం చాలా కష్టం. ఎవరైనా ఈ వాదాన్నిగురించి దిఙ్మాత్రంగానే సూచించవచ్చును గాని అంతకంటె చెయ్యగలిగిం దేమీ లేదు.

ఇందుచేత సత్తావాదం అవలంబించిన కొందరు రచయితల రచనలనుగురించి కొంచెం సంగ్రహంగా వ్రాస్తాను.

జాఁ పాల్ సార్త్ర్ రచించిన ఏజ్ ఆఫ్ రీజన్ (*Age of Reason*) ఈ సందర్భంలో కొంతవరకు ఉపయోగిస్తుంది.

కేవల సాహిత్యదృక్పథంతో చదువుదామంటే ఈ రచయిత చాలా సమర్థుడని ఎవరికైనా స్ఫురిస్తుంది. నవల రచనాపద్ధతి, పాత్రశిల్పము మొదలయినవన్నీ ప్రశస్తంగానే కనిపిస్తాయి. కాని దీనిలో కథ మాత్రం చాలా విచిత్రంగా ఉంటుంది.

మాథ్యూఅనే తత్త్వశాస్త్రోపాధ్యాయునికి మార్సెల్ అనే యువతితో సంబంధం ఏర్పడుతుంది. కొంతకాలానికి ఆమె గర్భవతి అవుతుంది. చివరికి అతని కామెను వివాహం చేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. కాని ఈ విధంగా తన స్వాతంత్ర్యం హరించిపోగలదేమోనని అతనికి భయం కలుగుతుంది. అందుచేత అతడామె గర్భవిచ్ఛిత్తికి ప్రయత్నిస్తాడు. దీనికి సమర్థులైన వైద్యుల సహాయం కావాలి. అది బాగా డబ్బుతో కూడిన వ్యవహారం. అతనికి ఎంత ప్రయత్నించినా డబ్బు దొరకదు. ఈ విషయంలో తన సోదరుడు డేనియల్‌ను అడుగుతాడు. అతను బాగా డబ్బున్నవాడు. లాయరు. కాని ధన సహాయం చెయ్యడు.

చివరికి ఒక స్త్రీ అధీనంలో ఉన్న ధనం రహస్యంగా అపహరించి మళ్ళీ ఆమెకు తెలియకుండానే ఆ డబ్బు అక్కడ పెట్టవచ్చుననీ ఈ లోగా తన అవసరం తీర్చుకోవచ్చుననీ నిశ్చయించి మాథ్యూ ఆ ప్రయత్నంలో ఉంటాడు.

కాని ఇంతకుపూర్వమే డేనియల్‌కు, మార్సెల్‌కు కొంత పరిచయం ఏర్పడిఉంటుంది. ధనసంపాదనప్రయత్నం బాగా ఆలస్యం కావడంతో ఆమె బాగా విసిగిఉంటుంది. ఈ లోగా డేనియల్‌తో ఆమెపరిచయం ఎక్కువౌతుంది. ఒకనాడు డేనియల్ మాథ్యూను హఠాత్తుగా ఫోనులో పిలిచి, మార్సెలు, తాను వివాహం చేసుకోవాలని నిశ్చయించామనీ, శిశువు పుట్టాక దాని సంరక్షణభారం తాను వహిస్తున్నాననీ చెబుతాడు. మాథ్యూ చెక్కుచెదరకుండా యథాప్రకారంగా తన జీవితపంథాలో నడిచిపోతూంటాడు.

సంగ్రహంగా ఇదీ ఈ నవలలో కథ. దీనిలో మాథ్యూ స్వాతంత్ర్య లక్ష్యం అడుగడుగునా వ్యంగ్యంగా ధ్వనిస్తూంటుంది. సామాన్యంగా నవలలు చదివేవారికి కథ. అంతా చాలా విచిత్రంగా ఉంటుంది. అస్తిత్వవాదం అవగాహన చేసుకున్నవారికిమాత్రం దీనిలో అంతగా వైచిత్రి కనబడకపోవచ్చును.

మానవ చైతన్యం ద్వారానే పరిసర పదార్థాలకు అస్తిత్వం ఆపాదింపబడుతున్నదని పైన వ్రాసిన సత్తావాదవివరణనుబట్టి గ్రహింపవచ్చును. సీమాన్ డొ బూల్వార్ అనే అస్తిత్వవాద రచయిత 'లాఇవితేయ్' అనే నవలలో ఈ అభిప్రాయం ఈ క్రింది భాగంలో ధ్వనింపచేశాడు. అది ఇక్కడ అనువదిస్తున్నాను. ఫ్రాన్ స్వ్యాజ్ అనే యువతి ఒకనాటిరాత్రి ఆలస్యంగా సినిమాస్టుడియోలో ప్రవేశిస్తుంది. ఈ క్రిందిది ఆ ఘట్టంలో ఉన్న పరిసర వర్ణన.

"ఆమె అక్కడికి రాక పూర్వం ఆవస్తువులన్నీ అక్కడ లేనేలేవు. కాని ఆమె అక్కడికి వచ్చేసరికి నేలపై పరిచిన రత్నకంబళీ కావిరంగులన్నీ ఒదుగుతూ ఒదుగుతూ పైకి వచ్చే కెరటాలుగ్గా మందమందంగా మెరిశాయి. ఈ అద్భుతశక్తి ఆమెకు సంబంధించినదే. చైతన్యరహితంగా పడి ఉన్న వస్తువులన్నీ ఆమె సన్నిధిలో చైతన్యంతోను, చిత్ర విచిత్రమైన వర్ణాలతోను సువాసనలతోను కల్లివిరిశాయి. ఆమె కిందికి దిగి వెళ్లి మెల్లిగా రంగస్థలంతలుపులు తెరిచింది. అంతకుపూర్వం అది అంతా గాఢాంధకార బంధురంగా ఉంది. ఇప్పుడామె అక్కడికి వెళ్లి ఆ ప్రదేశానికి అస్తిత్వం ప్రసాదించింది. బహుశః అది ఆమె కర్తవ్యమేమో అన్నట్లు కనబడింది.. ఆమె ఆ లోపలికి వెళ్లేసరికి అంతవరకు స్తబ్ధంగా పడిఉన్న కుర్చీలన్నీ ఆమెకోసం నిరీక్షిస్తున్నాయి. ఇంతకుపూర్వం అవి అలాగ నిరీక్షించడం లేదు. కాని ఆమె అక్కడ ప్రవేశించగానే అవన్నీ ఆమెను చేతులెత్తి పిలుస్తూన్నట్లు కనిపించాయి." అని ఈ వర్ణన ఇలాగ సాగిపోతూంటుంది.

భారతీయ తాత్త్వికసిద్ధాంతాలు—సత్తావాదము

సత్తావాదానికి భారతీయతాత్త్విక సిద్ధాంతాలలో కొన్నింటికి చాలా దగ్గరపోలిక ఉన్నట్లు కనబడుతుంది. ముఖ్యంగా బౌద్ధవేదాంతులలో కొంతమంది అస్తిత్వవాదానికి చాలా దగ్గరగా వస్తారు. వీరు బౌద్ధమాధ్యమికవాదులు. వీరి ప్రధానాచార్యుడు నాగార్జునుడు. ఇతను అంతకుపూర్వం అమలులోవున్న ఒక బౌద్ధ సిద్ధాంతం పూర్వపక్షంచేసి శూన్యతావాదం ప్రతిపాదించాడు. ఇతను పరిదృశ్యమాన జగత్తుకు అంతర్లీనంగా ఉన్నది అభావమేనని అంటాడు. అయితే అస్తిత్వవాదులకు, నాగార్జునునికి ప్రధాన సిద్ధాంతాలలో విభేదం ఉంటే ఉండవచ్చును.

ఇతని అనుయాయులయిన ఆర్యదేవుడు మొదలయినవారంతా ఈ వాదానికి చెందినవారే.

ఒక ప్రత్యేక దృక్పథాన్ని బట్టి చూస్తే అద్వైత వేదాంతులు కూడా జగత్తు—జీవుడు పారమార్థిక సత్యాలు కావనీ, ఈ రెంటికీ అతీతమయిన పారమార్థిక సత్యం ఉన్నదనీ ప్రతిపాదిస్తారు. వీరి దృష్టిలో జగజ్జీవు లిద్దరు మాయ — లేక మిథ్యాస్వరూపాలు. అయితే అస్తితావాదుల అభావము, అద్వైతవాదుల మాయ ఒకటే అని చెప్పడానికి వీలులేదు. అద్వైతుల మాయ అనిర్వచనీయము. అస్తితావాదుల అభావానికీ, వీరి మాయకు కొంత సాజాత్యం ఉన్నదని చెప్పవచ్చును.

అస్తితావాదం చాలాకాలంనించి యూరప్‌లో తలకెత్తిన కేవలంభౌతికవాదాలపై తిరుగుబాటుగా బయలుదేరిన సిద్ధాంతము. ఇది వ్యక్తికి, జవాబు దారీ, స్వాతంత్ర్యము ప్రతిపాదించే వాదము. కేవలం(*Object*) పదార్థము మాత్రమే ప్రధానంగా తీసుకున్న గతి తార్కిక భౌతికాదివాదాలన్నీ మానవుణ్ణి కేవలం పరిసర దాసుణ్ణిగా తయారుచేస్తాయి. ఈ విధమయిన కేవల భౌతికవాదాలు చాలా కాలంనించి పాశ్చాత్య తత్వశాస్త్రంలో బాగా పాతుకుపోయాయి. అందుచేత అస్తితావాదప్రారంభంతో పాశ్చాత్యతాత్త్విక దృష్టిలో ఒక విప్లవం బయలుదేరినదని అనవచ్చును. పాశ్చాత్య మనస్తత్త్వశాస్త్రం కూడా వ్యక్తిని ఒక వస్తువు (*Object*)గానే పరిశీలించిందగాని అంతకంటె ఎక్కువదూరం పోలేదు.

హుస్సేరల్ చేసిన పరిశోధనలు ఆదర్శభౌతికవాదాలు రెండిటినీ అతిక్రమించి, ఈ రెంటికీ ప్రధానమైన వ్యక్తి అనుభూతుల లోలోపలికి వెళ్లి కొన్ని నూతన విషయాలు బయలుపెట్టింది. ఇది మనస్తత్త్వశాస్త్రంలో బయలుదేరిన ఒక కొత్త పంథా. బహుశః ఈ పంథాలో ఇంకా కొన్ని కొత్త పరిశోధనలు జరిగిన కొన్ని నూతన విషయాలు బయటపడితే పడవచ్చును.

సార్త్ర ప్రతిపాదించిన నిరీశ్వరాస్తిత్వవాదంలో మానవునికి స్వాతంత్ర్యం ఒకటే నిరంతరలక్ష్యంగా కనిపిస్తుంది. ఏ విధమైన విలువలు లేనప్పుడు ఈ స్వాతంత్ర్యం అనే విలువకుమాత్రం ప్రయోజనం ఏమి ఉన్నది? సార్త్ర ఇచ్చే 'అసంబద్ధత' (***Absurdity***) అనే సమాధానం సామాన్యదృష్టికి చాలా హాస్యాస్పదంగా కనిపించవచ్చును.

అందుచేత నిరీశ్వరాస్తిత్వవాదం కంటె క్రైస్తవవాదం—లేక సేశ్వరాస్తిత్వవాదం మానవాళిని ప్రేరేపించగల ఒక వినూతనమైన సమున్నతాదర్శం ప్రతిపాదిస్తున్నట్లు కనబడుతుంది.

అయితే ఏ వాదమైనా చివరికి ప్రపంచంలో ఎలాంటి పరిణ మార్పులు తేగలదో ఎవరూ చెప్పలేరు.

సామాన్యదృష్టికి కనబడినట్లు అస్తితావాదం గాలికి ధూళికి తేలిపోయే తాత్కాలికమైన తళుకు బెళుకుమాటల గారడీ కాదనీ, దీనిలో ప్రపంచ తాత్త్వికపంథాలో తీవ్రసంచలనం తీసుకువచ్చే సూచనలున్నాయనీ నిశ్చయంగా చెప్పవచ్చును.



పి. శి. ఏ. అండు కంపెనీ, ఆయుర్వేద సమాజం

పెరిదేపి-నెల్లూరు జిల్లా


శ్రేష్ఠమయిన మా ఔషధములు వేలకొలది మందిచే వాడబడుచున్నవి-

అనేక యోగ్యతాపత్రములు గలవు. వెలస్వల్పము, ఫలమధికము,

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది, మేహములు, నిక్కాక - నిస్సత్తువ శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును వీర్యవృద్ధిని, సంభోగశక్తిని, రక్తవృద్ధిని, కలిగించుటలో అమోఘమయినది.

20 తులముల డబ్బి రు. **3-4-0**.



మదన కామేశ్వరి లేహ్యము

మేహములు, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగు వాటిని హరించి వీర్యవృద్ధిని బలమును కలిగించును, దీనియందు బంగారు చేరదుగాని, నారసింహ లేహ్యము వలెనే పనిచేయును.

20 తులముల డబ్బి రు. **2-0-0**

పాలసుగంధి లేహ్యం

సవామేహములు, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు, మలబద్ధము - మొదలగు వాటిని హరించుటలో శ్రేష్ఠమయినది.

20 తులముల డబ్బి రు. **2-0-0**

రోజాపుష్ప లేహ్యం

మలబద్ధమును ఖండించుటలో శ్రేష్ఠమయినది. అజీర్ణము, వాతము, మూలవ్యాధి మొదలగు వాటిని హరించికాల విరోచనమును చక్కగా కలిగించును.

15 తులముల డబ్బి రు. **1-0-0**

చ్యవనప్రాస లేహ్యం

క్షయ - దగ్గు - ఉబ్బసము - మొదలగు వాటికి మంచిది.

20 తులముల డబ్బి రు. **1-12-0**

మహా ఖండార్ద్రక లేహ్యం

పైత్యములు, అజీర్ణము, వాంతులు ఎక్కిళ్లు-మొదలగు వాటిని హరించి ఆకలిని జీర్ణశక్తిని కలిగించును.

15 తులముల డబ్బి రు. **1-4-0**

ఘనసార చందిని

ఇది - ఎరుపు, తెలుపు, పసిమి, మొదలగు అంటు (గనేరియా) సంబంధమగు వ్యాధులను, స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా రు. **2-4-0.**

అనుపానము చందిని అత్తరు సీసా రు. 1-0-0.

గంధక రసాయనము

రక్తశుద్ధికి శ్రేష్ఠమయినది—సవామేహములు, మేహపొడలు, మచ్చలు, కుష్ఠవు, చర్మరోగములు, క్రిమిరోగము - అంటువాయువు మొదలగు వ్యాధులను ఖండించి, బలమును కలిగించును. 10 తులముల డబ్బి రు. **2-8-0**

ప్రమద

స్త్రీల పాలిటి వరప్రసాదము. ప్రదరము - బహిష్టు చక్కగా కాకుండుట, దురుకూల - మొదలగు గర్భకోశ సంబంధమగు వ్యాధులను హరించి సంతానమును కలిగించు దేవామృతము. 8 ఔన్సుల సీసా రు. **2-4-0**

సంజీవన కల్పము

ప్రతి యింట నుండదగినది. జ్వరములు, ఉష్ణవాత సంబంధమగు వ్యాధులు, వళ్లు నొప్పులు, మూత్ర వ్యాధులు, మొదలగు వాటికి అమృత తుల్యము—

5 తులముల డబ్బి రు. **1-8-0**

చందనాది తైలము

సువాసన, మెదడుకు చల్లదనము, శిరోవేదిమి మొదలగు వాటిని హరించి వెంట్రుకలను వృద్ధిచేయును—

4 ఔన్సుల సీసా రు. **1-2-0**

ఇంకా అనేక ఔషధములు గలవు.

అన్నిటికి పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

మా వద్ద శ్రేష్ఠమయిన 300 రకముల ఔషధములు గలవు. కోరిన వారికి క్యాటలాగు ఉచితము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం - పెరిదేపి, నెల్లూరు జిల్లా.

P. C. A. & Company, Ayurvedic Samaj, PERIDEPI, Nellore District

John Dickinson & Co., Ltd.

(INCORPORATED IN ENGLAND)

కాగితము, స్టేషనరీ తయారు చేయువారు

గ్రాఫిక్ ఆర్ట్సుకు, తత్సంబంధపు పరిశ్రమలకు

లెటర్ ప్రెస ; ఆఫ్‌సెట్-లిథో ; ఫొటోగ్రేవర్ ; ఎనిలైన్ ;

డై-స్టాంపింగ్ ; కాపర్ ప్లేట్ మరియు టిన్-ప్రింటింగ్ ప్రెస్‌లు

ప్రాసెస్ ఎన్‌గ్రేవింగ్ ; ఫొటో-లిథో మరియు

ఫొటోగ్రేవర్-ఎక్విప్‌మెంటు

స్టీరియో టైపింగ్ ; ఎలెక్ట్రోప్లేటింగ్ ; నికెల్లింగ్ ;

బుక్ బైండింగ్ మరియు టైప్-కాస్టింగ్ ప్లాంటు

కాగితపు సంచులు ; కాగితపు అట్ట-పెట్టెలు ; కవర్లు చేయు మెషినులు

ఇంటర్ టైప్ లైన్-కంపోజింగ్ మెషినులు

హాడెగో ఫొటో-మెకానికల్ టైప్ సెట్టింగ్ మెషినులు

హుగ్లీ అచ్చుసిరాలు   విల్సన్ సూపర్ టైపులు

పూర్తి భోగట్టా, సాంకేతిక సలహా, నిపుణతతో కూడిన మెకానికల్ సర్వీసు

మా దిగువ ఆఫీసులలో లభించును.

జాన్ డికిన్సన్ & కో., లిమిటెడ్,

(ఇంగ్లండులో స్థాపింపబడినది)


ఇండియా — పాకిస్తాన్ — సిలోన్ — బర్మా — మలయా


BOMBAY	CALCUTTA	MADRAS	KARACHI	COLOMBO	RANGOON	SINGAPORE
P. O. Box [illegible]	P. O. Box 45	P. O. Box 77	P. O. Box 761	P. O. Box 29[illegible]	P. O. Box 418	P. O. Box 160


The Craftsmanship

THAT IS TRULY INDIAN

పూర్వకాలపు శిల్ప సాంప్రదాయాల నుంచీ పారిశ్రామిక బహుళోత్పత్తికి అనువైన ఆధునిక డిజైన్ల వరకూ భారతదేశపు పనితనం విశిష్టమైన తన ఉత్తమ ప్రమాణాలను నిలువబెట్టుకొనుచున్నది. క్రృష్ణా షర్టింగుల సూటింగుల ప్రతిగజంలోను ప్రస్ఫుటించే ఉత్తమమైన నాణ్యత, కళా నైపుణిలోకూడ ఇదే ద్యోతకమగుచున్నది.







Krishna

SHIRTINGS-SUITINGS



FAS-767

SRI KRISHNA SPINNING & WEAVING MILLS. LTD.

SUBRAMANYAPURA. BANGALORE CITY

తోడునీడ



శ్రీ వెంపటి సచ్చిదానందశర్మ

ఇది నిజమైన సత్యం; నమ్ము—ఉట్టి తెల్లకాగితాన్ని చదవటానికి ప్రయత్నిస్తున్నావు నువ్వు.

కళ్ళముందుకి పత్రికని ఇంకా జరిపినందువల్ల ప్రయోజనం లేదు; కళ్లు పత్తికాయలల్లే చేసి మరింత తేరిపార జూచినందువల్ల కూడా ప్రయోజనం లేదు.

పోనీలే, ఇప్పుడు గాకపోతే తరవాతనైనా ఒప్పుకుంటావు—నేను చదవబోయింది తెల్లకాగితాన్ని—అని.

—ఈ మాటలకి నేనూ పదింతలు విభ్రాంతిపడ్డాను. కథ ఉండక ఏమైపోతుంది? ఫలానా పేజీలో బావగారు అఘోరించిన కథ ఉంటుందని విషయసూచికలో చూచానాయె—లైట్ల వెలుగులో...

'కాదు. చీకట్లో'

'అబద్ధం! కళ్లు మిరుమిట్లుగొలిపే విద్యుద్దీప కాంతిలో...' గట్టించాను ఆవేశంతో, ఈ మాటలు ఎవరితో అంటున్నానో విచారించే సావకాశం కూడా లేకుండా.

'నిజం...కటిక చీకట్లో...'

నేను నమ్మలేదు.

'ఔను. ఆ కథ నేను వ్రాసి ఉండవలసింది; కాని, వ్రాయటం పడక నేపోయింది...'

'ఎందుకని?' అన్నాను బావవైపు చూస్తూ.

'ఈ లోపలే చనిపోయాను'

అంత మనిషి ఎదురుగా కనిపిస్తూ నమ్మమని ఈమాట లనేసరికి బావని చూచి పక్కున నవ్వ బుద్ధిపుట్టింది. కాని, మళ్లా ఒక అనుమానం వచ్చింది—ఈ మాట లన్నది బావేనా—అని.

బావ పెదవులు కదిలినట్లు లేవు.

'నిజం. ఆత్మహత్య... నేనే చంపాను.' ఈ మాట లంటున్న ఇవరని ఒక్కసారి వెనక్కి తిరిగాను. ఎవరూ లేరు.

'మరి నువ్వెవరు?' అన్నాను కూన్యంతో.

'నేనా?...వాడి ఆత్మని...'

ఇంకా అనుమానం తీరక బావదేహాన్ని గట్టిగా కుదిపాను. నేను పట్టు వదిలేసరికి బావదేహం లుంగగా కింద కూలిపోయింది.

'అనుమానం తీరిందా? నిజం...చచ్చి సాధించదల్చుకున్నాను...'

అప్రయత్నంగా ఇటు తిరిగాను. గదిలో మరెవరి అలికిడి లేదు. నేనేమి చూస్తున్నానో నాకే తెలీదు. గదితలుపులు గాలికి రెపరెప లాడినై. ఒక స్త్రీ మూర్తి గాలిలో కొట్టుకొచ్చింది.

అక్కయ్య!—

'నిజంరా తమ్ముడూ! బావ సాధించటానికే చనిపోయాడు—జీవితంలో నా సహచర్యం లభ్యం కాకపోతే చచ్చి దయ్యమై పొందుతాననేవాడు ఎప్పుడూ నాతో...' అక్క ఆత్మ మాట్లాడుతోంది అల్లంత దూరాన్నుంచి.

'పోనీ, దయ్యమైపడితే పట్టేవాడేమో...అన్నంత మాత్రానికే నువ్వు కూడా చచ్చిపోవట మెందుకే?' అన్నాను బిక్కగా.

'ఎన్నాళ్ళని ఈ ఆత్మవంచన? అందుకే చేశాను—ఆత్మహత్య...' అంది తీవ్రంగా.

'అసలు, ఆత్మవంచ నెందుకు చేసుకోవలసి వచ్చింది?'

'చేసుకోరాదు; కాని, చేసుకునేదాన్ని. ఎందుకు చేసుకునేదాన్నో నాకే తెలీదు' అంది పొరపడి విచారించటం తప్పితే తను చేయగలిగిందేమీ లేనట్లు.

ఏదో తెలీని సంతృప్తి పొందాను ఈ మాటలవల్ల. పదిమంది ముద్దాయీలలో కూర్చున్నప్పుడు నేరస్థుడు పొందే సంతృప్తి ఇటువంటిదే కావచ్చు. నిజానికి, ప్రాపంచిక దృష్ట్యా నా ప్రవర్తన నిరాక్షేపణీయం.

కాని, నన్ను కూడా చంపెయ్య మంటున్నా రెవరో...

'అన్నయ్యా! బావని కూడా చంపెయ్యరా...ఇన్నాళ్లూ కబుర్లతో కడుపునింపి, అన్నీ మరిచిపోయినట్లు ప్రవర్తిస్తున్నాడీ మధ్య...'

మాటలు వినిపించిన మరుక్షణానికి మరో స్త్రీ దేహం కూడా కొట్టుకొచ్చింది గదిలోకి.

"చెల్లాయ్! నువ్వు కూడా చనిపోయావుటే!' అంది బావ ఆత్మ.

'ఔనురా అన్నయ్యా! బావ చేస్తున్న మోసాన్ని తెలుసుకోటానికి చనిపోయాను...బావనికూడా చంపెయ్యరా...'

అన్నాచెల్లెళ్ళిద్దరూ నన్ను చంపి తీరుతారని భయపడ్డాను.

'నేనేమీ మోసంచెయ్యలేదు' అన్నాను, ఎన్నడూ తొందరపడి నోరుజారి ఉండనందుకు సంతోషిస్తూ.

---

* 'నీ', 'నా' ఉనికి *Existentialism* దృష్ట్యా ఇది. 'మన' బింబాలు, ప్రతిబింబాలు 'వీళ్లు', 'వాళ్లూ'...

'అబద్ధం......నిన్న నువ్వు మోసంచేసుకుంటున్నావు. మొన్న మనం పార్కునుంచి తిరిగొచ్చాక పుస్తకం పుచ్చుకుని చదువు నటిస్తూ ఏమాలోచించావో చెప్పు!'

'నేనే మాలోచించానో నీకెలా తెలుసు?' అన్నాను.

'తెలుసుకోటానికి వీలవుతుంది గనకనే చనిపోయాను. ఇక్కడ అనుకోవటానికీ అనటానికీ తేడా లేదు.'

'లాభం లేదురా తమ్ముడూ! ఇక్కడ రహస్యాలంటూ లేవుగా. నా మాట విని నువ్వుకూడా చనిపో' అంది అక్క.

'వదినా! పోనీ, నువ్వే చెప్పు, మొన్న నే మాలోచించాడో బావ!'

'నిజమే. అసలు వాడి కెప్పుడూ నీధ్యాసే! మొన్న కాఫీ హోటల్లో, నిన్న సినిమాహాల్లో, ఇందాక ఇంటికి వస్తూ......' అక్కయ్య ఏదో పుస్తకంలోనుంచి చదువుతున్నట్లు ఏకరువు పెడుతోంది.

'అన్నయ్యా! మరి, బావని కూడా మనలోకి రప్పించెయ్యరా...చంపెయ్యరా'

బావ అమాంతం నా పీక నులిమేస్తాడేమో ననుకున్నాను. మాటలైతే వినగలను గాని, ఆకారంలేని ఆ వ్యక్తి తీరా పీక పిసికేదాకా తెలియదాయె...

'ఒకళ్లు చంప నవసరంలేదు వాణ్ణి...ఆత్మవంచన చేసుకున్నాడుగా. ఆత్మహత్యకూడా చేసుకు తీరుతా డన్నమాటే...' బ్రహ్మ వాక్యంలాగా పలికింది బావ ఆత్మ.

బావ ఈ మాట లంటుండగానే 'మాకావుట్రా తమ్ముడూ! ఇక్కడి మనస్సులో అనుకునే విషయాలకి తిప్పితే, నోటి మాటలకి విలువలేదు. నిజానికి, ఇక్కడే చాలా బాగుందికదూ?' అంది అక్క పశ్చాత్తాపపడుతున్నట్లు.

'నిజమే...ఏమో అనుకున్నాను గాని, ఇక్కడే చాలా హాయిగా ఉంది...' నేను గూడా కాదనలేకండా ఉన్నాను. ఒక్కసారిగా నా మాటలు ఆగిపోయినై.

నా శరీరం కూడా అల్లంత దూరాన పడిఉంది.

నే నెప్పుడు ఆత్మహత్య చేసుకున్నానో నాకే తెలీదు.

దూరంగా—రెండురెళ్లు నాలుగు శరీరాలు!

'తమ్ముడూ! ఇప్పుడు నువ్వేమాలోచిస్తున్నావో చెప్పనా? ఆ శరీరాల్లో బంధింపబడి ఉన్నంతకాలం, నమ్మి నమ్మించి బ్రతికింది క్షణంసేపు కూడా లేదు; ఇప్పటికైనా బైటపడ్డాం. చాలు- అని సంతోషిస్తున్నావు. నిజంగా కూడా అంతేరా. పాడు బతుకులు......' అంది అక్క.

మనసుకి దాపరికం కూడా లేకపోవటం విడ్డూరంగానే ఉంది.

'నువ్వు మాత్రం? నువ్వేమాలోచిస్తున్నావో చెప్పనా?— బావని గురించి!' అన్నాను.

'ఓస్! ఇంతేకదా! అది బావకే తెలుసు! మరి—నువ్వెవరిని గురించి ఆలోచిస్తున్నావో...' అక్క వాక్యం పూర్తిచెయ్యలేదు.

'వదినా! బావ ఎవరిని గురించి ఆలోచిస్తున్నాడో నాకు తెలుసు!'

నలుగురమూ పగలబడి నవ్వాం; ఒకళ్ళ నవ్వు నందుకుని మరొకళ్ళం దిక్కులు పిక్కటిల్లేటట్లు నవ్వుతున్నామింకా...

అప్రయత్నంగా మా అందరి నవ్వులూ ఒక్కసారిగా కట్టుబడ్డై—దూరాన్నుంచి ఇంతకింతలుగా నవ్వులు వినవస్తున్నై.

ఒక్క క్షణంపాటు అంతా నిశ్శబ్దంగా గడిపాము.

'ప్రతిధ్వని లేమో!' అన్నాను.

'కాదు బావా! ఎవరో ఇటే వస్తున్నట్లు ఆ నవ్వు లింక దగ్గరౌతున్నై.'

'ఎవరో నాకు పరిచయస్థుల గొంతులే......ఎవరబ్బా?' అన్నాడు బావ.

'పరిచయస్థులే కదా......బతుకుజీవుడా!...సగం భయం తీరింది' అంది అక్క.

ఎవరో వస్తున్న సవ్వడి మరింత దగ్గర పడుతోంది. కులాసాగా కబుర్లాడుకుంటూ, కేరింతలు కొడుతూ వస్తున్నారు.

'అబ్బ! జరికి పరికి ప్రాణం విసిగింది. ఇదుగో వదినా! వీళ్లంతా ఇక్కడున్నారు!' అంది ఒక స్త్రీ గొంతు.

మేము నలుగురం నిశ్శబ్దంగా ఉన్నాం.

'ఉస్! వాళ్లింకా మన్ని గుర్తుపట్టినట్లు లేరు. దగ్గరగా మాట్లాడకు.' మరొక స్త్రీ కంఠం మందలిస్తోంది.

మే మెవరం మాట్లాడలేదు

'అలా విస్తుపోతావేరా? మరిచిపోయావా మమ్మల్ని?' బావని ఎవరో నిగ్గదీస్తున్నారు.

'ఏదో లీలగా ఉంది తప్పితే పూర్తిగా గుర్తు రావటం లేదు' అన్నాడు బావ మందంగా.

'మాడరా బావా! అప్పుడే మరిచిపోయావట్ట! రోజుల తరబడి వీడి ధ్యాసంతా మనపైనే ఉండేదుకదా...' అంటున్నాడు మరొకడు రెండవవాడితో.

'నాధ్యాస మీపైనా! అసలు మీరెవరు?' అన్నాడు బావ ఆయోమయంగా.

'ఎవరని చెప్పమంటావు? అంతా ఆలోచించి, తీరా, నామమూపాలివ్వకండానే మమ్మల్ని వదిలేస్తివాయే...' అంటున్నాడు మొదటివాడు.

ఇంతలో, అక్కయ్య దేహం నిద్ర లేస్తున్నట్లు లేస్తోంది.

'అక్కా!' కేక వేశాను.

అక్కయ్య కవ్వమంది నా పక్కనుంచి.

'నువ్విక్కడే ఉన్నావే' అన్నాను.

'ఔనురా! నా శరీరంలో మరొక స్త్రీవరో ప్రవేశించి ఉంటారు.' అంది కళవళపడుతూ.

క్రమంగా మా శరీరాలన్నీ లేస్తున్నై.

నా ఒళ్లుకూడా విరుపులు ప్రారంభించింది.

'ఏయ్! ఎవరునువ్వు? అది నా శరీరం... ముట్టుకున్నా వంటేనా!' గదమాయించాను నా దేహాన్ని, అందులో ప్రవేశించిన వాడి నుద్దేశించి.

'నీదేమిటోయ్! నీదేమీ లేదిక్కడ...' నా శరీరం నన్ను ధిక్కరిస్తోంది.

'ఎవరు నువ్వు?' అన్నాను.

'నేనా? శివుణ్ణి!'

'అది నా పేరు...' అన్నాను ఆశ్చర్యపోతూ.

'నీపేరు పెరిగిపోయింది. ఆపేరు వాది; సుఖంగా బ్రతకాలని తాపత్రయ పడుతున్న వాణ్ణి నేను. సత్యంగా బ్రతకలేక చని పోయిన వాడివి నువ్వు. నీకిప్పుడు నామరూపాలు రెండూ లేవు. మీ అందరికీ కూడా అంతే! ఇప్పుడైనా గుర్తించు మేమెవరో, మీరెవరో—ఇదుగో వీడు మాబావ శేఖరం, ఇది మా అక్క—దుర్గ; ఇది నా భార్య—సీత, సరే, నేనెవరో చెప్పనే చెప్పాను గదా!' అన్నాడు శివుడు.

మా శరీరాల్లో ప్రవేశించి, మా పేర్లు పెట్టుకుని మమ్మల్ని వాళ్లెదిరిస్తుంటే మేము నలుగురం చూస్తూ ఉండిపోయాం.

నిజమే మాకిప్పుడు నామరూపాలు రెండూ కరువైనై—

'ఇప్పుడు మేము సజీవులం! నీ మనస్సులో నీడలులాగా మెదిలి, నువ్వు మామీద దయదల్చి మా కథ వ్రాస్తే..., ఏ కొద్ది మందో మామీద దయతల్చి రవ్వంత మా కథ చదివే శ్రమ తీసుకుంటే వాళ్ల మనస్సుల్లో తిరిగి నీడలులాగా మెదలకలనిన తెలివి మా కిప్పుడు లేదు. నువ్వు మాకథ వ్రాయనందుకు మా అందరి ధన్య వాదాలు. ఇప్పుడు మేము నీ పాత్రలంకాదు; మనుష్యులం...' అన్నాడు బావ శరీరంలో ప్రవేశించిన వ్యక్తి బావతో.

వాళ్లు నలుగురూ ఒక్కసారి అతి వినయంగా తలలు వంచారు.

నామరూపాలు లేకపోవటంవల్ల వాళ్లు ఎంత బాధ అనుభవించారో, ఇప్పుడు మేము ఎంత అనుభవించాలో విప్పిచెప్పి నట్లయింది.

అంతా కవ్వమన్నాం.

మాకు నామరూపాలు లేవు; కావాలి—

'పోనీ మమ్మల్ని నీకథలో పాత్రల్ని చేసి రవ్వంత శీతం పోయ్యి' బావ శేఖరాన్ని దీనంగా వేడుకుంటున్నాడు.

'తీరిక లేదు. కథ వ్రాయటానికయే కాలాన్ని కూడా మేమంతా కలిసి గడుపుతాం, కులాసాగా' అన్నాడు శేఖరం.

వాళ్లు నలుగురూ నవ్వారొకసారి.

'పోనీ, శివుడూ! నువ్వన్నా చెప్పరా మీ బావతో, మా కథ వ్రాయమని' అన్నాను.

'నేను చెప్పను. ఏం? నువ్వు చెప్పావేం, మీ బావతో... మా కథ వ్రాయమని!' వాడు నా మాట అసలు వినేట్టు లేదు.

మేమంతా బ్రతిమాలాము—దుర్గ, సీత కూడా శేఖరానికి చెప్పేట్టు లేరు, వాళ్ళ సంతోషమే వాళ్ళకి తప్పితే.

దులపరించుకుని మా దగ్గరనుంచి వెళ్ళిపోవటానికి లేచారు వాళ్లు నలుగురూ. మేమూ వెంటపడ్డాం. వేడుకుంటూ.

పండగ రద్దీతో బజారంతా కళకళ్లాడుతోంది. వాళ్లు నలుగురూ శేరింతాలు కొడుతూ బజారులో కొట్లన్నీ గాలిస్తున్నారు'

'వదినా! ఈ చీర చాలా బాగుందికదూ?' అంది సీత ఉత్సాహంగా, నల్లజరీచీర తీసి చూస్తూ.

'చాలా బాగుంది. నల్లజరీచీరంటే నా కెంతో ఇష్టం!. తన కెంత ఇష్టమో దుర్గ కళ్లు పెద్దవి చెయ్యటంలో తెలియజేసింది.

—వీళ్ళ ధ్యాసమాపైనే లేదసలు.

'చూడు వదినా! ఆ చీరలు వాళ్ళు కొనేసుకుంటారల్లే వుంది.'

'ఏమో! మనం కొనుక్కోవాలని ఎంతో అనుకున్నాం' అక్కయ్య సమాధానం చెప్పింది దిగులుగా.

ఇంతలో శివుడి దృష్టి నాకు నచ్చిన సూటుమీద పడ్డది. ఒక్కసారి నా గుండె దిగజారినట్లనిపించింది. సూటు చాలా బాగున్నదంటూ ముద్దతిస్తున్నాడు శేఖరం శివుడికి.

'అది కొళ్లు కొనేసుకుపెట్టున్నారు' అన్నాను బావ దిక్కుగా.

నాకూ అనుమానంగానే ఉంది.

కొట్లోనుంచి అంతా బైటికొచ్చాం.

వాళ్ళకి వచ్చిన గుడ్డల్నిగురించి అదే పనిగా మాట్లాడు కోవటం మొదలు పెట్టారు వాళ్లు.

మా ఆలోచనలన్నీ కూడా ఆ బట్టలపైనే ఉన్నై. కాని రూపురేఖలేలేని మాకు బట్టల మోజేమిటి? మాట, పలుకులేకండా వాళ్ళ ననుసరించాం.

శేఖరం మమ్మల్ని పూర్తిగా మరిచిపోయాడు—

—వాడి మనస్సంతా కొట్లో చూచి వచ్చిన బట్టలమీద ఉంది. పండగపూట కొత్తబట్టలు కొనుక్కోటంలో ఎంత ఆనందం ఉందో కొనకుండా కూర్చుని తెలుసుకోగలుగుతున్నాడు. షాపులో బట్టలు మరొకసారి శేఖరం కళ్ళలో మెదిలినై. కొట్లో ఎవరైనా అడుగుపెట్టగానే వాళ్ల దృష్టిని అవ్వే ఆకర్షించి తీరుతా యనుకున్నాడు. తమకోసం వాటిని వేరె దాచిఉంచమని చెప్ప వల్సింది, చెప్పాను గా దనిపించింది.

కాని, తన దగ్గరున్నది అంతా లెక్కస్తే యాభైమూడో యాలు!—కట్టిగా ఒకరికి బట్టలుకొనటానికి సరిపోవచ్చునేమో...

కుర్చీలో పడుకుని ఇంటికప్పువైపు మాస్తున్నవాడల్లా తల తిప్పాడు.

దుర్గ కిటికీముందు నిలబడి బైటికిచూస్తూ ఉంది. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లుంది. ఆ ఆలోచనలని భగ్నం చేయరా దనుకున్నాడు శేఖరం.

తను దుర్గవైపే చూస్తూ కూర్చున్నాడు. తను కొనాలను కున్న చీరకట్టుకుని దుర్గ కిటికీముందు నిలబడ్డట్టు, భ్రమించాడు శేఖరం. ఎంత బాగుంటుందో—అనుకున్నాడు. మళ్లా, శేఖరందృష్టి చెదిరిపోయింది. నల్లజరీచీర షాపులో బీరువామడతల్లో కనిపించింది.

శేఖరం దుర్గదగ్గరకు నడిచాడు. దుర్గ గమనించలేదు.

'ఏమిటి ఆలోచిస్తున్నావు?' అన్నాడు శేఖరం.

దుర్గ తడబడి, అర్థరహితంగా 'ఏమీ లేదు' అని, తనింతవరకూ ఏమి ఆలోచిస్తున్నదో అప్పుడు ఆలోచించి చెప్పబోయింది. 'మీకా నోటు వచ్చిందికదూ' అంది చివరికి.

'ఔను' అన్నాడు శేఖరం చిరునవ్వు నవ్వి దుర్గ కళ్ళలోకి చూస్తూ.

'నిజం. చాలా బాగుంది. ఇవ్వాళే తప్పకండా కొంటానని మాటివ్వండి...' కొంటే ఉండే సంతృప్తి, కొనకపోతే ఉండే అసంతృప్తి ఇంతింతలై బ్రహ్మాండగా వినిపిస్తున్నై ఆ గొంతులో.

'అలాగే' అని మాత్రం అని అక్కడినుంచి నడిచాడు శేఖరం.

'అలాగే. అంటే కాదు. మీ దగ్గిరున్న డబ్బు పెట్టి కొనెయ్యాలి. లేకపోతే ఒట్టు!' అంది దుర్గ, వెళ్ళిపోతున్న శేఖరంతో.

దుర్గ తన చీర మాట ఎత్తదేం!—శేఖరం నడుస్తూ ఇదే ఆలోచించాడు. తన బట్టలవిషయం దుర్గ మాట్లాడి, దుర్గ చీరవిషయమై పెదదగ్గ విచారమంతా తనకు వదిలివేసిం దనిపించింది శేఖరానికి.

ప్రాణాలసైనా ఫణంపెట్టి దుర్గకి ఆ చీర కొనాలనుకున్నాడు శేఖరం.

పర్సులో చూస్తే, ఉన్నాయని తనింతవరకూ సంతృప్తిపడుతున్న యాభై రూపాయలు లేవు. నిలువునా నీరైపోయాడు శేఖరం. తన పెట్టె పుస్తకాలు అన్నీ గాలించాడు పిచ్చిగా. లాభం లేకపోయింది. తను తిరిగిన తిరుగుడికి డబ్బు ఎక్కడ పోగొట్టుకున్నాడో తెలుసుకోవటం దుస్సాధ్యం.

శేఖరానికి మతిపోయినట్లయింది. ఎక్కడని వెతకటం? కాలు గాలిన పిల్లిలాగా ఇల్లంతా తిరిగాడు. పైగా, తను పడుతున్న కలవరం దుర్గకి తెలియరాదు. కొత్త చీర తనెప్పుడు కట్టబోతాడో తెలీనంతగా దుర్గని ఆశ్చర్యపర్చాలని శేఖరం ఉబలాటం.

శేఖరం కుర్చీలో కూలబడ్డాడు. గదిలో తను వెళ్ళగించని చోటు అంగుళం మేరకూడా లేదు. ఎదురుగా ఉన్న దుర్గ బట్టల పెట్టె పైకి పోయింది శేఖరం దృష్టి. ఆ పెట్టె ఒక్కటి మాత్రం తను వెతకలేదు.

పూర్వం ఎన్నడూ తనా పెట్టె తెరిచి ఎరగడు; అవసరం లేదు కూడాను. పెట్టె తాళం లేకుండానే ఉంటేది—తాళం వెయ్యవలసినంత భయం దుర్గకి కాని, తాళంతీసి చూడవలసినంత అనుమానం శేఖరానికి గాని లేవు.

ఇప్పు డా పెట్టె తెరిచి చూడాలనే ఆలోచన రాగానే భయంతో వెన్నులో చిన్నచలి ప్రారంభించింది.

ఇంతలో, గదిలోకి దుర్గ ప్రవేశించింది. శేఖరం దృష్టి మరల్చాడు కళవిళపడుతూ. దగ్గరకు వచ్చి నిలబడి చెయ్యి చాచి 'మిమ్మల్ని నమ్మం దేవరు...ఆ డబ్బిలా ఇచ్చేయండి. నేనూ సీతా బజారు వెడతాము అనక' అంది.

'అచ్చే...ఎందుకు.....నేనే తెచ్చుకుంటాను' పదే పదే అన్నాడు శేఖరం, ఇవ్వటానికి గాని, తెచ్చుకోవటానికి గాని తన దగ్గిర డబ్బు మాయమైందని లోలోపల విచారిస్తూ.

'సరే, మీ యిష్టం. మీరే తెచ్చుకోండి. పోనీ, తెచ్చుకున్నాకనైనా చూపిస్తారా? లేకపోతే, తొడుక్కున్నాకనైనా చూడకపోము!' అని వెళ్లిపోయింది దుర్గ, అట్టే బలవంతం చెయ్యటం తన కిష్టంలేనట్లు.

దుర్గ చాలా ఉత్సాహంగా ఉంది. తను బట్ట కొనుక్కోదల్చుకోలేదని దుర్గ పసికట్టెయ్యటమే ఈ ఉత్సాహానికి కారణమేమో ననుకున్నాడు. తనమీది ఈ అనుమానంకొద్దీ డబ్బు దుర్గే దాచిఉంటుందనికూడా అనుకున్నాడు శేఖరం.

శేఖరం దృష్టి మళ్ళీ ఒకసారి దుర్గ బట్టలపెట్టెపైకి మళ్లింది. ఎన్నడూ లేనిది ఇవ్వాళ భద్రంగా పెట్టెకు తాళంవేసింది! ఎంత అమాయకంగా పట్టుబడిపోయిందో—అని నవ్వుకున్నాడు శేఖరం. తాళంచెవి ఎక్కడ దాస్తుందో తనకు తెలుసు—టాయ్‌లెట్ బాక్సులో!

పెట్టె తెరిచి నూటిగానే పసికట్టాడు కావలసిన వస్తు వెక్కడుంటుందో— పెట్టె ఎడమవైపు అట్టడుగు చీర మడతలో. అనుకోని విధంగా ప్రవర్తించి ఎదటివాళ్ళని మభ్యపెట్టానవే లౌక్యం తెలియని అమాయకురాలు దుర్గ అనుకున్నాడు శేఖరం.

ఐను పది రూపాయిలనోట్ల జొత్తి!

దుర్గ పెట్టెలో డబ్బు మాయమైన సంగతి గ్రహించేలోపలే తను పోయి చీర కొనుక్కురావా లనుకున్నాడు శేఖరం.

దుర్గ మరింత ఆశ్చర్యపడకమానదు!

శేఖరం హుటాహుటిగా బజారు చేరుకున్నాడు. దారి పొడుగునా తను కొనబోయే చీర సింగారించుకుని నవ్వే చిన్నెలతో దుర్గ శేఖరం కళ్ళలో మెదులుతోంది. క్షణంసేపట్లో తను చీర ఎలాగూ కొంటాడు. ఆ చీర కట్టుకుని, ఇంతకు పదింతలు మురిసిపోతూ దుర్గ తనముందు ఎలాగూ నిలబడుతుంది.

'ఒరే! బావా!!'- శివుడి రెండోపిలుపు కాని శేఖరం చెవి కెక్కలేదు.

శేఖరం తృళ్లిపడ్డాడు.

'ఏమిట్రా అంత పరాకు? ఎక్కడికి ఇంత విసురుగా వెడుతున్నావు'

శివుడి రెండో ప్రశ్నతో శేఖరం పగటికలలన్నీ పటాపంచలైనై.

'ఇక్కడికే గాని, నువ్వెక్కడికి?' ఎదురు ప్రశ్నించాడు శేఖరం, తనింతవరకూ ఊహాప్రపంచంలో విహరించి పొందిన ఆనందాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ.

శివుడు కూడా ఉత్సాహంగా ఉన్నాడు.

'ఇక్కడికేకద... సరే, ఐతే హోటల్లోకి నడు. నీతో చాలా కథ చెప్పాలి' అన్నాడు శివుడు.

శివుడు గుక్క తిప్పుకోకుండా మట్లాడేస్తున్నాడు. మధ్య మధ్య తను చెప్పబోయే విషయాన్ని తల్చుకుని తనే పగలబడి నవ్వుతూ ఒక విధమైన తన్మయతలో ఉన్నాడు.

శేఖరం విస్తుపోయి వింటున్నాడు. శివుడు చెపుతున్న విషయాలన్నీ తు. చ. తప్పకుండా ఇంతవరకూ తనకు, దుర్గకు మధ్య నడిచినవే!

శేఖరానికి నమ్మశక్యం గాకుండా వుంది—

మళ్ళీ ఒక అనుమాన మొచ్చింది—దుర్గ, సీత, కూడబలుక్కుని ఇద్దరూ ఒకేవిధంగా ఇలా ప్రవర్తిస్తున్నారేమో నని. కాని, ఒకవేళ వాళ్లిలా నాటకం ఆడుతున్నా, శివుడు, తను మాత్రం అనుకోకుండా ఇలా ఒకేవిధంగా ప్రవర్తించటం విచిత్రాతి విచిత్రమైన విషయం అనుకున్నాడు.

'దీన్ని కథ అంటే ఎవరూ నమ్మరు... వాస్తవికమంత ఆశ్చర్యకరంగా ఉంది!' శివుణ్ణి సరిదిద్దాడు శేఖరం, అంతా విని.

నిన్నగాక మొన్నటిదాకా తనతో గిల్లికజ్జాలాడిన సీత అప్పుడే ఎంత జిత్తులమారిగా మారిందో!—అనుకున్నాడు శేఖరం తన చెల్లెల్ని గురించి.

శేఖరాన్ని మరొక సమస్య బాధించిం దిప్పుడు—తనొక చీరకొంటే ఏమి సరిపోతుంది? మరి సీతకో! ఒక చీర పట్టుకెడితే దుర్గ కట్టుకోక పోవచ్చు—సీతకి పెడతానని తప్పకుండా అంటుంది.

తనిప్పుడు రెండుచీరలు ఎలా కొనగలడు? అంతా అయోమయంగా ఉంది శేఖరానికి.

శివుడు వేడివేడి కాఫీ సాసర్లో పోసుకుని ఊదుకుంటూ ఆదరాబాదరా తాగుతున్నాడు. వాడి ఉత్సాహాన్ని బట్టి చూస్తే వాడి దగ్గిర డబ్బు ఉండి ఉంటుందనుకున్నాడు శేఖరం.

ఇంతలో శివుడే, 'నీదగ్గరేమైనా డబ్బుంటే సర్దుతావుట్రా బావా! పండగ వెళ్లగానే ఇచ్చేస్తాను.' అన్నాడు. తన మనసులో మాటలు గ్రహించినట్లు. శివుడు ఈ ఎదురు అప్పడిగేసరికి శేఖరం తృళ్లిపడ్డాడు.

తను అప్పు అడిగి పోకుండా వాడు వేసిన ముందరికాళ్ళ బంధం ఇది అనుకున్నాడు శేఖరం. శేఖరం దృష్టి శివుడిలాల్చీ జేబు పైకి మళ్లింది. ఎంత ఎత్తుగా ఉందో—అనుకున్నాడు.

శివుడు ఇంకా సాసర్లో కాఫీ ఊదుకుంటూనే ఉన్నాడు.

అతి నైపుణ్యంతో శివుడి జేబులోకి చెయ్యి పోనిచ్చాడు, శేఖరం. పర్సు బైటికి లాగటం కూడా పూర్తయింది లిప్తపాటులో. చల్లగా బల్లకిందనించి తన లాల్చీ జేబులోకి చేర్చాడు పర్సుని తన హస్తలాఘవాన్ని తనే మెచ్చుకుంటూ.

ఇద్దరూ కుర్చీల్లోనుంచి లేచారు. బిల్లు చెల్లించటానికి శివుడు పర్సు తీయవలసిన అవసరం రాకుండా శేఖరమే చెల్లించాడు.

శివుణ్ణి వదుల్చుకుని తొందరగా అవతల పడాలను కున్నాడు. శివుడుకూడా శేఖరాన్ని వదిలి హడావిడిగా వెళ్లిపోయాడు.

శివుడు కనుమరుగవగానే శేఖరం పర్సుతీసి చూచాడు. యాభై రూపాయలతో పాటు కొంత చిల్లరకూడా ఉంది!—

పండగ పబ్బం గడుస్తుందిగదా, అని సంతోషించాడు శేఖరం. కాని, తను చాలా దారుణమైన పనిచేశాననుకున్నాడు, మళ్ళీ.

పండగ వెళ్లగానే అప్పు తీర్చినట్లు వాళ్ల యాభైరూపాయలూ శివుడికిచ్చేదామ లెమ్మనుకుని సంతృప్తి పొందాడు. తనైనా ఇప్పుడా చీర కొనబోతున్నది తన చెల్లెలు సీతకోసమే నాయె! శివుడైనా భార్యకి చీర కొందామనే తెచ్చిఉంటాడు కూడాను.

వాళ్లు డబ్బుపోయిందని నొచ్చుకుంటుండగా తను చీర పెడితే వాళ్ళంతా మరింత ఆశ్చర్యపడుతారను కున్నాడు శేఖరం.

కొట్లోకి వెళ్ళటమే తడవుగా రెండు చీరలు కాగితంలో కట్టించి జేబుల్లోకి చేతులు పోనిచ్చాడు శేఖరం.

తన మనీపర్సు లేదు!

బుఱ్ఱ ఖాళీ అయిపోయినట్లని పించింది.

చివరికి ఒక్క చీరమాత్రమే కొని, బజారంతా పర్సుకోసం మరొకసారి గాలించి ఇల్లుచేరాడు శేఖరం. మరొక చీర కొనదగ్గ డబ్బు తను వృధాగా పోగొట్టానని మనసు కలకించ పడుతోంది. గదిలో ప్రవేశించి చీరను బీరువాలో పెడదామని బీరువా తెరిచాడు—

తను బాగుం దనుకున్న నోటు అందులో ఉంది!

అనుకున్నంతా చేసితీరిందన్న మాట దుర్గ. కాని ఎలా కొనగలిగిందో—పెట్టెలో డబ్బు తను తీసేశాడాయె. శేఖరాని కేమీ పాలుపోలేదు.

ఏమీ ఎరగనట్టు బీరువాతలుపులు మూసి, తను తెచ్చిన చీర మంచంపైన పడేసి కుర్చీలో పడుకున్నాడు.

దుర్గ చరచరా గదిలో ప్రవేశించింది. 'నేను బట్టలు కొనుక్కోవాలి, డబ్బుంటే ఇమ్మని దొరలాగా అడిగి పుచ్చుకోతగ్గ వాళ్ళకి పెట్టెలు పగలగొట్టే దొంగ బుద్ధేమిటి?' తన కోపమంతా అభినయంలో చూపించింది.

తనకి బట్టలుకొని, తను చీరే కొనిఉంటాడన్న నమ్మకం కూడా ఉండి దుర్గ ఇలా అలుసుతుంటే శేఖరానికి పెద్దగా నవ్వ బుద్ధయింది.

తను పారేసుకున్నా ననుకుంటున్న యాభైరూపాయల విచారం ఇట్టే మరచిపోయాడు. 'నేను చీర కొనుక్కోవాలి డబ్బుంటే ఇవ్వండని దొంగసానిలాగా అడిగి పుచ్చుకోతగ్గ దానికి జేబు దొంగతనాలు చేసేబుద్ధేమిటో!' శేఖరం మళ్లీ వాయనం తప్పజెప్పాడు.

అనవసరంగా తనకి స్వార్థం అంటగడుతున్నట్లు కోపం ముక్కుపైకి తెచ్చుకుంటూ 'అనండి—మీ ఇష్టమొచ్చినట్లు. నేను చీర కొనుక్కోటానికి డబ్బు దాచుకుంటే ఆ పాపమంతా నాది... మహా నరకాన పడతాను' అంది దుర్గ.

'నేను కూడా అంతేనా?' అన్నాడు శేఖరం.

ఈ ప్రశ్నకి అంతేనని సమాధాన మివ్వటానికి ఎందుకో భయపడింది దుర్గ.

'అంతే నన్నమాట!' రెట్టించాడు శేఖరం.

'ఆ మాట నే నన్నానా?' అంది దుర్గ కళవళపడుతూ.

దుర్గ అమాయకత్వానికి శేఖరం ఒక్క పెట్టున నవ్వాడు. 'సరే, నాకు బట్టలుకొందామనే నువ్వు డబ్బు దాచిఉన్నట్లయితే నీకు పుణ్యముండి, స్వర్గానికి వెడతావన్నమాటేగా?' అన్నాడు శేఖరం.

'ఏమో, నాకు తెలీదు' అంది దుర్గ ముభావంగా.

'ఇది, ఇందాక నువ్వన్నమాటేగా!' అన్నాడు శేఖరం.

తర్కంతో సంభాషణని విపరీతమైనదారులు తొక్కించగలడు తన భర్త అనుకుంది దుర్గ. 'స్వర్గానికి అక్కర్లేదు. మరెక్కడికీ అక్కర్లేదు ఉన్నట్లుండ నివ్వండి' అంది భర్త తెచ్చిన పొట్లం విప్పుతూ.

తన చీర!—

'ఇదా రహస్యం!—మీరు స్వర్గానికి టిక్కట్టు తెచ్చుకున్నారేం!—అప్పుడు కూడా మాబోటి పాపుల్ని కనికరించండి' అంది సానునయంగా.

'అంత విచారం అనవసరం...సహగమనం చేదాం—నీ టిక్కట్టు కూడా పైకి తియ్యి—బీరువాలో ఉంచి మరిచి పోయినట్టున్నావ్.'

బీరువా తెరిచి తన నోటుతీసి మంచంపైన పడేశాడు.

ఇద్దరూ మాటా పలుకూ లేకుండా క్షణంపాటు గడిపారు. దుర్గ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోంది.

'ఏమిటి ఆలోచిస్తున్నావ్?' అన్నాడు శేఖరం.

'పండగపూట చాలా సంతోషంగా ఉందికదూ?' మెల్లగా అంది దుర్గ శేఖరం కళ్ళలోకి చూస్తూ.

దుర్గ పెదవులుకావు, హృదయం అంటోంది ఈ మాటలు అనుకున్నాడు శేఖరం.

'నీకు మాత్రం అనిపించటంలేదూ?' అన్నాడు సానునయంగా.

'ఔను, అనిపిస్తోంది' అంది దుర్గ తలవంచి.

దుర్గ మళ్లీ మౌనముద్ర పట్టింది. దుర్గ ఇంకా అలా మాట్లాడితే బాగుండు ననుకున్నాడు శేఖరం.

'ఏమిటాలోచిస్తున్నావు? మాట్లాడు దుర్గా!' అన్నాడు దుర్గ తలపైకెత్తి కళ్ళలోకి చూస్తూ.

దుర్గని ఎక్కడలేని సిగ్గూ ఆవహించింది. ఇంతకుపూర్వం తను ఆవేశంలో ఏమేమో మాట్లాడేశానని, అది ఆవేశమన్న విషయం భర్తకు తెలిసిపోయిందనీ లజ్జపడ్డది.

'సీతావాళ్ళూ ఏం చేస్తున్నారో! తను కూడా చీర కొనుక్కుందేమో?' అంది విషయం మార్చి.

'కొనుక్కునే ఉంటుంది. ఇందాక మీ తమ్ముడు బజార్లో కనిపించాడు చీర కొనటానికివచ్చి' అన్నాడు శేఖరం.

శివుడి జేబులో డబ్బు తను కాజేస్తే, వాడు సీతకి చీ రెలా కొనిఉంటాడని శేఖరాన్ని అంతరాత్మ చెంపదెబ్బ కొట్టింది. ఇంతకింత, వాళ్ళని సంతోషపెట్టబోయి, వాళ్ళ సంతోషాన్ని తను పూర్తిగా పాడుచేశానని బాధపడ్డాడు శేఖరం.

'వాళ్లు కూడా బట్టలు కొనుక్కొని ఉంటే కొనుక్కొని ఉంటారు. ఇద్దరూ మన తోబుట్టినవాళ్లు. వాళ్లకి పండక్కి మనం బట్టలు పెట్టి సంతోషపెట్టాలికదూ?'

ప్రశ్నలోనే తను చెప్పవలసిన సమాధానమేదో ఇమిడ్చి దుర్గ ఇలా అనేసరికి, 'ఔను. పెట్టవలసిందే.' అనటం తప్పితే మరేమీ చేయలేకపోయాడు శేఖరం.

వాళ్లు బట్టలు కొనుక్కున్నారన్నా తను బట్టలు పెట్టి వాళ్ళని సంతోషపెట్టా లనుకుంటున్న దుర్గకీ, వాళ్లు బట్టలు కొనుక్కోగల అవకాశం చెడగొట్టి కేవలం సమాధానంగా మాత్రం—బట్టలు పెడదాము—అంటున్న తనకీ మధ్యనున్న అంతరువు గ్రహించి కలవరపడ్డాడు శేఖరం.

శివుడి జేబులో పర్సు కొట్టేసి, తను మంచి ఉద్దేశించి అనుకోకుండా వాళ్ళకి చెడుగు ఎలాచేశాడో దుర్గముందు వెళ్లబోశాడు శేఖరం.

'సాధారణంగానే, మనం వాళ్లని సంతోషపెట్టాలి. అలాటిది, ఇంత జరిగినప్పుడు తప్పకుండా ఈ బట్టలు వాళ్ళకే పెట్టాలి.'

ఈ విషయంలో తుదినిర్ణయమిచ్చే అధికారం తనకు వదలలేదు దుర్గ అనుకున్నాడు శేఖరం.

ఈ తర్జనభర్జనలో...సీత, శివుడు గదిలో ప్రవేశించి ఎదట నిలబడ్డ క్షణానికి కాని ఇద్దరూ గమనించలేదు.

'వెయ్యేళ్లాయుస్సట్టా! ఇప్పుడే మీమాట అనుకుంటున్నాం' అన్నాడు శేఖరం.

దుర్గ బట్టలు తెచ్చి టీపాయిమీద పెట్టి, 'ఇవ్వి పట్టుకొద్దా మని ఇప్పుడే అనుకుంటున్నాం' అంది నవ్వుతూ.

'సరిపోయింది! మీరు పట్టుకొద్దా మనుకుంటున్నారు; మేము

తట్టుకురానే వచ్చాం!' అన్నాడు శివుడు చేతులో పొట్లం వాటి ప్రక్కన పెడుతూ.

శివుడి మాటల నందుకుని సీత కళ్లు పెద్దవిచేసి ఎక్సైవాగా 'ఎలాగైతేనేం, తెచ్చారురా అన్నయ్యా! ఇంతలావు బహుమతి... నీ డబ్బెట్టి!' అని దుర్గతో, 'చూసు వదినా! మీ తమ్ముడి బుద్ధి మంతనం...జేబు దొంగతనాలు మొదలెట్టారు!' అంటూ చేతిలో పర్సు ముందుంచింది.

శేఖరం మనీపర్సు!

'వాన్లే అనవలసిన పనిలేదు. మీ అన్నయ్య బుద్ధిమంతనం కూడా అంతంత మాత్రంగానే వుంది. చూపిస్తానుండు...' అంది దుర్గ సీతని మించి అభినయిస్తూ.

'ఐతే, నా పర్సు నువ్వు కాజేశావు(టా!' అన్నాడు శేఖరం తబ్బిబ్బౌతూ.

'ఏం? నా పర్సు నువ్వు కాజెయ్యలా!' తప్పజెప్పాడు శివుడు.

'ఇంతకీ నా పర్సు నువ్వు కాజేశావని నీ పర్సు నేను కాజేశానా, లేక, నీ పర్సు నేను కాజేశానని నా పర్సు నువ్వు కాజేశావా?' అన్నాడు శేఖరం తెప్పరిల్లుతూ.

'ఎలా అయితేనేం. ఇద్దరి పర్సులూ ఇదరమూ కాజేశాం. మొన్న చెప్పింది సశేషం. ఇప్పుడు ముగిస్తా విను......'

శివుడు కులాసాగా ఉపక్రమించాడు—నలుగురూ కబుర్లలో పడ్డారు.

ఇక్కడ జరిగిన విషయాలన్నీ శివుడు దివ్యదృష్టితో చూచి అవే తిరిగి తనకు చెప్తున్నాడేమో ననుకున్నాడు శేఖరం.

అక్కడిక్కడి సంఘటనలకి గల సామ్యం గ్రహించి నలుగురూ విస్తుపోయారు.

'ఇంతకీ, అబ్బాయిలు పండగంతా దొంగతనాలతో గడిపారు!' అంది సీత నవ్వుతూ.

'మీరో!' ఒకళ్ళని మించిన ఆత్రంతో ఒకళ్లు అన్నారు శివుడు, శేఖరం.

'మేము బహుమతు లిచ్చుకోవాలని దాచుకున్న డబ్బు మీరెలాగో కాజెయ్యకపోరనే మేము దొంగతనాలు చేశాం. మే మనుకున్నట్లుగానే మీరు పెట్టెలు పగలగొట్టారు. చివరికి, మీలో మీరే దొంగతనాలు చేసుకున్నారు!' అంది సీత.

నిన్న మొన్నటి సీత ఎంత సునిశితంగా మాట్లాడేస్తోందో—అనుకున్నాడు శేఖరం.

'మేము దొంగలమే! ఒప్పుకుంటున్నాం......దండించవచ్చు!,' అన్నాడు శేఖరం ముద్దాయిలాగా.

'ఐతే, మేమూ ఒప్పుకుంటున్నాం—మేము తోడుదొంగలమనీ, దండించబోమనీ!...'

నలుగురూ గలగలా నవ్వేస్తున్నారు.

—మమ్మల్ని పూర్తిగా మరిచిపోయారు.

ఔను. వ్యక్తిత్వాల కోసమై మేము పెరిబుచ్చే ఆవేదన వాళ్ల నవ్వుల గలగలలో కరిగిపోకుండా ఎలా ఉండగలదు?

ఈ సంతోష సమయంలోనే రవ్వంత మమ్మల్ని కథ కెక్కించమని శేఖరాన్ని వేడుకుంటే ఒప్పుకోక పోడేమోనని పించింది నాకు. విపరీత మేమిటంటే—బావకూడా తన విషయం, మా విషయం పూర్తిగా మరిచిపోయి నట్లున్నాడు. వాళ్ల సంతోషంలో లీనమై అదేపనిగా నవ్వుతున్నాడు.

'వదినా! మన కథ శేఖరాన్ని వ్రాయమని అడగమను అన్నయ్యని...'

అక్కకికూడా చాలా కోపంగా ఉంది. 'బావకూడా మన్ని మరిచిపోతున్నాడు. తన కెందుకింత సంతోషం ' దబ్బ పొడిచింది.

ఇక నేను ఉండపట్టలేక పోయాను. 'బావా! మనకి పాత్రలగౌరవం ఇప్పించమని శేఖరాన్ని అడగరా!' అన్నాను.

బావ నామాటలు ఖాతరు చేసినట్లు లేదు.

వాళ్లు నలుగురూ ఏదో పరిహాస మాడుకుని పగలబడి నవ్వారు.

బావకూడా వాళ్ళనుమించి నవ్వుతున్నాడు.

'బావా!' అరిచాను కోపమంతా కంఠంలోకి తెచ్చుకుని.

'ఉండరా!' అన్నాడు బావ చికాకుగా.

'మనమున్న పరిస్థితులు తెలిసుండికూడా అంత నవ్వెలా వస్తోందిరా నీకు?' అన్నాను.

'నవ్వేలా రావటమేమిటిరా! ప్రాణం ఉక్కిరి బిక్కిరౌతోంది—చూడరా! ఇదంతా నేను కథ వ్రాద్దామనుకున్నాను. కాని, ఇదంతా వీళ్ళ జీవితంలో నిజంగానే జరిగిపోతోంది! నమ్మశక్యం గాకండా ఉంది!' వెల్లువలాంటి మరోక నవ్వు నవ్వాడు బావ, వాళ్ళతో బాటు.

శేఖరం—దుర్గ, శివుడు—సీత... వీళ్ళ నలుగురి జీవితాలు కట్టుకథలంత ఆశ్చర్య జనకంగా, స్వప్నాలంత మనోహరంగా గడిచిపోతున్నాయన్న మాట!

మాస్థితి తల్చుకుని విచారించకండా ఉండలేకపోయాను.

నిజంరా బావా! ఇదంతా నేను కథ వ్రాద్దామనుకున్నాను. కాని, ఆ కథే వాస్తవమై కూర్చుంది. పోనీలే, నేను కథ వ్రాయలేక పోయానన్న విచారంలేదు నాకిప్పుడు' అన్నాడు బావ.

'ఏం?' అన్నాను బావ పడుతున్న సంతృప్తికి ఆశ్చర్యపడుతూ.

'నేను కథ వ్రాయాలనుకున్నదంతా యదార్థమై కూర్చుంది! కట్టుకథ లక్షణాలు దానికి నశించిపై!' అన్నాడు, ఈ మాటలన్నా కాస్సేపూకూడ వాళ్ళతో కలిసి ఆనందించనీయకండా నేను అడ్డు ప్రశ్నలు వేసినందుకు చికాకుపడుతూ.

'ఇలా సమాధానం చెప్పుకుని, నీ కథలు వ్రాయలేని తనాన్ని కప్పి పుచ్చుకోవాలని చూస్తున్నావు' అన్నాను.

‘అలా అనుకోవటంలో నీకు సంతృప్తి ఉంటే, సరే, అలాగే అనుకో. నాకేమీ అభ్యంతరం లేదు’ అన్నాడు బావ, సీతతో వాదించటానికి నాకు తీరిక లేదన్నట్లు.

‘చాలించండి. వాదనలలో నిజమెప్పుడూ బైటపడదు! నిజం చెప్పు బావా!—ఒకవేళ నువ్విప్పుడు కథ వ్రాయాలనుకుంటే వ్రాయగలవా?’ సూటిగా ప్రశ్నించింది అక్క.

బావ మౌనం వహించాడు.

‘తెలిసింది. వదినా! అన్నయ్య కథ వ్రాయాలనుకున్నా వ్రాయలేడు. పైగా, అన్నయ్య కథ వ్రాయకపోయినా ఇప్పుడు వాళ్ళకు చింత లేదు!’

‘కాని, మనకుందిగా—చింత! మన మెవరమిప్పుడు? వ్యక్తిత్వం లేకపోయినా, కథలో పాత్రలమన్నా గాదో!’

అక్క ఈ మాటలు వినేసరికి మేమంతా ఏదో అగాధంలో పడ్డట్లు, ప్రపంచానికి ఇంకా దూరమై పోతున్నట్లు—అనిపించింది.

వాళ్ళతో బాటు బావ మరొకసారి పెద్దగా నవ్వాడు—ఇది మరీ దుస్సహంగా ఉంది.

‘బావా! నువ్వు కథలు వ్రాయవలసిన అవసరం, నీ కథలు వ్రాయలేనితనంతో బాటు తీరితే తీరి ఉండవచ్చును గాని, మనం కథలో పాత్రలుగానైనా ఉండవలసిన అవసరం ఉంది మన కిప్పుడు. ఈ సంతోషసమయంలో నువ్వు శేఖరానికి మన కథ వ్రాయమని చెప్పవింటాడు. నువ్వు చెప్పక తప్పదు’ అన్నాను ఒక్క పెట్టున.

బావ మాట్లాడలేదు—నా మాటలు కొంతవరకు పట్టించుకున్నా డనుకున్నాను.

మేమంతా కూడా పదేపదే అడిగాం.

‘సరే, అడుగుతాను’ అన్నాడు చివరికి.

ఈ మాటలకే, శేఖరం మా కథ వ్రాస్తానన్నంత సంతృప్తి పొందాం.

పండగపూట కొత్తబట్టలతో...ఆత్మసంతృప్తితో వాళ్ళ సంతోషం చెప్పశక్యం గాకుండా ఉంది.

‘శేఖరం!’ బావ పిలిచాడు ఎట్టకేలకు!

‘ఊఁ...’

‘ఈ సంతోషంలో ఎలాగో వీలుచూసుకుని మాకు కూడా పాత్రల గౌరవమిస్తావన్న ఆత్మసంతృప్తి రవ్వంతి మా కివ్వరా!’ బావ వేడుకుంటున్నాడు.

‘శివుడూ! మీ బావకి చెప్పవా?’

దుర్గా! నువ్వు చెపుదూ...’

‘సీతా! నువ్వు కూడా చెప్పవా?’

—మేమంతా కూడా అడిగాం ఒక్క పెట్టున.

వాళ్ళ తరహా చాలా సానుభూతి సూచకంగా ఉంది.

‘తప్పకుండా అలాగే ప్రయత్నిస్తాను—ఆత్మసంతృప్తి నివ్వటానికి’ అన్నాడు శేఖరం అభయమిస్తున్నట్లు.

—మేము, నలుగురం ఆత్మసంతృప్తి పొందినంత ఆత్మసంతృప్తి పొందాం ఈ మాటలకి.

‘ఇప్పుడు మీరు సంతోషంగా లేరా?’ అన్నాడు శేఖరం.

ఈ ప్రశ్నకు సమాధానం చెప్పటం కష్టమనిపించింది.

ఆత్మవంచనలతో బ్రతుకు భారమై, ఆత్మహత్య ఆనందానికి మార్గమనుకుని, చనిపోయి సుఖమనుభవిస్తున్నామని మనఃపూర్వకంగా ఇంతవరకు నమ్మిన మేము సంతోషంగా లేమని ఎలా చెప్పటం?

‘సంతోషంగానే ఉన్నాం’ అన్నాడు బావ.

‘ఐతే, మాతో పాటు నవ్వండి’ అన్నాడు శేఖరం.

వాళ్ళ నలుగురితో బాటు మేమూ నవ్వాం—వాళ్లనిమించి మేము, మమ్మల్నిమించి వాళ్లు, దిక్కులు పిక్కటిల్లేటట్లు—ధ్వనులు, ప్రతిధ్వనులవలె.

నిజంగా, మేము చాలా సంతోషంగా ఉన్నాం. ఆనందించటంలో ఉన్న ఆనందం అప్పుడే అర్థమౌతోం దనిపించింది.

కాని ఎందుకీ నవ్వు? అనిపించింది మళ్లీ—

వాళ్లు నలుగురూ విశాలప్రపంచంలో భాగస్వాములై, అనుభవించి ఆనందిస్తున్నారు. కాని, మేమో! ఏదో అఖాతానికి బైట ఉండి వాళ్లు నవ్వుతుంటే, మేము అఖాతంలో ఉండి వాళ్ళతో బాటు నవ్వుతున్నట్లనిపించింది.

‘నామరూపాలు రెండూ లేని మేము నవ్వితే సార్థకమేమిటి?’ అన్నాను. నా గొంతు అఖాతంలోనుంచి వినబడుతున్నట్లుగానే ఉంది.

శేఖరం చాలా క్లిష్టమైన విషయాన్ని వివరించదల్చుకున్నట్లు ముఖం పెట్టాడు—‘ఒక్క విషయం—నువ్వు నేవాడివి ఉన్నానని ఒప్పుకుంటావా, లేదా?’

మా విషయమల్లా, వేదాంతగోష్ఠిగా మారుతోం దనుకున్నాను. సమాధానం చెప్పటం ఇష్టం లేక మెదలకుండా ఊరుకున్నాను.

శేఖరం మళ్లీ ప్రారంభించాడు: ‘ఉన్నానని ఒప్పుకోవాలి. లేకపోతే ఆత్మవంచన అవుతుంది—నీకు సంబంధించిన నిజాన్ని నీనుంచి కప్పిపుచ్చుకోవాలనుకోవటమే ఆత్మవంచన. వంచింపబడ్డ ఆత్మ పగ సాధించి తీరుతుంది. అదే ఆత్మహత్య’

ఈ మాటలు చాలా భయంకరంగా వినిపించినై.

ఇంతకూ నేనున్నానా, లేనా? అన్నాను నక్షీగా.

‘తప్పకుండా ఉన్నావు. హత్యచేసి వంచనమంచి తప్పించుకున్నావు. నువ్వుండగా నీపైన కథేమిటి? నువ్వు యదార్థం. యదార్థ విషయాలెప్పుడూ కథలు గాలేవు. సంతోషంగా కాలం వెళ్లబుచ్చక, కథ లేమిటి? హాయిగా నవ్వు మాతోపాటు. మీరంతా కూడా...’

ఒక్క గుక్కలో నేనిదంతా అర్థం చేసుకోలేక పోతున్నాను.

వాళ్లు నలుగురూ పకపక లాడుతున్నారు.

ఎప్పుడు మొదలెట్టామో మేమూ నవ్వుతున్నాం మరింతగా. ఇంతకు మరింతగా వాళ్లు నవ్వుతున్నారు.

నాలుగురెళ్లు ఎనిమిది గొంతులు నవ్వుతున్నై, దిక్కులు బ్రద్దలయ్యేటట్లు. ఇందులో ధ్వనులేవో; ప్రతిధ్వనులేవో!

—ఇక్కడ మేమంతా కులాసా.

ఈ సమాచారం తెలియజెయ్యటానికే వీలు గాకుండా ఉంది.

శేఖరం వ్రాయడు—

బావ వ్రాయలేడు—

రెండు ఆధునిక సామ్రాజ్యాలు

విధాన, తారతమ్యపరిశీలన



శ్రీ సీతంరాజు సుబ్రహ్మణ్యశర్మ

[యుద్ధకాలపు స్వప్నపు 'ఏకప్రపంచం', ఈ విధంగా రెండుకూటములుగా చీలిపోయి, అంతకంతకూ దూరమైపోయి, ఒక కూటమిలోని ప్రజలు, రెండవకూటమిలోని రాజ్యాలు ప్రజలు, ఇంకొక గోళంలో వున్నట్లుగా భావించవలసివస్తున్నది. ఇతర గోళములవలెగాక, ఈ రెండుగోళములు పరస్పర వైరుధ్యంతో వ్యవహరించుచుండుటచే, ఈ రెంటికీ మధ్య సంఘర్షణ ఎప్పటికప్పుడు అనివార్యముగానే కనిపించుచున్నది. ఈసంఘర్షణ జరుగునా, జరిగినచో ఎవరు విజయమందెదరు, సంఘర్షణ జరగనిచో, భవిష్యత్తులో ఈ రెండుగోళముల ప్రజలు తిరిగి, మానవ మాత్రులవలె సన్నిహితులయ్యెదరా, అది ఏవిధముగా పొసగును, లేనిచో ఈ రెండుమానవ కోటులమధ్య సంబంధములు ఏవిధముగా రూపొందును, ప్రపంచముయొక్కయు, పారిశ్రామికనాగరికత యొక్కయు భవిష్యత్తు ఏమిటి, అసలు ప్రపంచమునకు పాశ్చాత్య పారిశ్రామిక నాగరికత సరిపడినదేనా—ఇటువంటి ముఖ్యప్రశ్నలు ఎన్నియో ఉత్పన్నమగుచున్నవి.]

ద్వితీయ ప్రపంచసంగ్రామ కాలమున, ఏక, ఐక్య ప్రపంచ స్థాపనే మిత్రరాజ్యముల లక్ష్యముగ నుండెను. ఫాసిస్టు శక్తుల నిర్మూలన మొనర్చినపిదప, ప్రపంచ మానవ కోటికి మహాదభ్యుదయము లభింపజేయుటకు అనువుగ 'చతుఃస్వాతంత్ర్యములను, మిత్రరాజ్య అగ్రనాయకులు నిర్వచించి, ప్రచార మొనర్చిరి. ఈ లక్ష్యముల సాధనకుగాను ఐకరాజ్యసమితి, దాని ఉపాంగములు ఏర్పరుచబడినవి. యుద్ధము సమాప్తమై ఆరు సంవత్సరములు గతించినవి; ప్రపంచమున శాంతి నామ మాత్రావశిష్టముగనున్నది; ప్రపంచము 'యుద్ధభయ'మున విహ్వలముగనున్నది. యుద్ధకాలమున ఆశించిన ఏక, ఐక్య ప్రపంచమునకు బదులు, నిరాశావాదులుకూడ ఊహింపలేనంత విస్పష్టముగ, ద్వేషపూరితములగు రెండుకూటములుగ నిర్ద్వంద్వముగ 'ఉక్కుతెర' మూలమున ప్రపంచము విభజితమై పోయినది. చరిత్రలో ఇదివరకెన్నడును ప్రపంచము ఇంత విస్పష్టముగ, రెండుకూటములుగ, యుద్ధకాలమునగాని, శాంతికాలమునగాని, చీలియుండలేదు.

ద్వితీయప్రపంచ సంగ్రామము యూరప్‌రాజ్యముల మనుష్యసంపదను, వస్తుసంపదను కుడిచిపెట్టినది. యుద్ధజ్వాలలచే ఆవరింపబడక, సమస్తవస్తు సంపదలయందు సమృద్ధమై, పారిశ్రామికముగ ముందంజవేసిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాయున్నూ, ప్రపంచమందన్ని రాజ్యములకన్న ఎక్కుడుభూభాగమును, వస్తుసంపదను గల్గియుండి, లక్ష్యసాధనకు ఎటువంటి త్యాగమునకైన చేయుటకు వెనుదీయని సోవియట్ రష్యారాజ్యమున్నూ కాలూని నిలువగలిగినవి. పారిశ్రామికసంపద, వస్తుసంపద, మనుష్యసంపద—ఇవే నేటి ప్రపంచమున రాజకీయ నాయకత్వమును నిర్ణయించు కొలబద్దలు. యుద్ధకాలమున అగ్రరాజ్యములు సామరస్యముతో వ్యవహరించినవిగాని ఆ సామరస్యము తాత్కాలికముగనే ఇరుపక్షములు భావించెను. అనేకసమస్యలపై ఎప్పటికప్పుడు అభిప్రాయభేదము లుండినను, యుద్ధపుటొత్తిడి మూలమున దాని నేదో ఒక విధముగ, పరిష్కరించుకొనుచు, శత్రువును జయించువరకు తమ అభిప్రాయ భేదములను సర్దుకొనుచుండిరి. జర్మనీ పతనానంతరము జర్మన్ భూభాగమును ఆక్రమించుటయందునూ, జపాను ఓటమి యనంతరము కొరియా, సాఖలిన్, రిక్యూ మొదలగు భూభాగముల ఆక్రమణయందునూ, ఐక్యరాజ్యసమితి సంస్థ నేర్పాటుచేయుటయందునూ అగ్రరాజ్యముల సామరస్యము తాత్కాలికమని గోచరమైనది.

యునైటెడ్ స్టేట్స్, సోవియట్ రష్యాలుమాత్రమే బలవత్తర రాజ్యములనియూ, వాని మధ్య సామరస్యము ఎన్నటికి ఏర్పడదనియు యుద్ధానంతరమునకే విశదమైనది. 'ఒకే దేశమున కమ్యూనిజం' నిలద్రొక్కుకొనగలదని నిరూపించుట స్టాలినిజం ముఖ్యోద్దేశ్యమైనప్పటికీ, కమ్యూనిజం అంతర్జాతీయవ్యాప్తిని రష్యాపాలకులు విస్మరింపలేదు. ఇతర మిత్రరాజ్యములను అనునయించుటకు 'కామింటర్న్'ను రద్దుచేసినను, రష్యాకు విస్తరణాభిలాష లేదని ఎవ్వరూ భావించలేదు; సామ్రాజ్యవాద కేపిటలిస్ట్ రాజ్యముల సరసన సోవియట్ ప్రజాస్వామ్యరాజ్యము చిరకాలము వర్ధిల్లగల్గుట అసంభవము. వీనిరెంటిలో ఏదో ఒకటి చివరకు జయించితీరవలెను. ఆ జయము లభించుటకు పూర్వము సామ్రాజ్యవాద రాజ్యములకు, సోవియట్ రాజ్యమునకు తీవ్రసంఘర్షణలు జరు

గుట లక్ష్యము" అని లెనిన్ 1919 లో బోధించిన సూత్రమే సోవియట్ రష్యాపాలకులు ఈనాటికిని అనుసరించుచున్నారు.

జర్మన్ సైన్యములు వెనుకంజవేసిన కొలది లాట్వియా, లిథూనియా మొదలగు బాల్టిక్ రాజ్యములనూ, రుమేనియా, హంగరీ, పోలెండ్, యుగోస్లేవియా, చెకోస్లవేకియా మొదలగు తూర్పు యూరప్ రాజ్యాలనూ రష్యన్ సైనికులు ఆక్రమించిరి; రష్యన్ సైన్యమాక్రమించిన ప్రతిరాజ్యమునందును అప్పటికప్పుడే బలిష్ఠములగు కమ్యూనిస్టుపార్టీలు ఏర్పడి, పరిపాలనాయంత్రమును వశమొనర్చుకొన్నవి

ద్వితీయప్రపంచ సంగ్రామముతో ప్రపంచములోని పాలిత రాజ్యముల ప్రజల మనఃప్రవృత్తి సంపూర్ణముగ మారిపోయినది. శతాబ్దముల తరబడిగా తిమ్మ్యపాలించుచూ, దుర్భేద్యములని తాము భావించుచుండిన పాలకవర్గము కూలిపోవుటను వారు తిలకించిరి. దానితో ఆరాజ్యములందు వారికి గల గౌరవప్రపత్తులు, వాని సుస్థిరతయందుగల విశ్వాసము సడలిపోయి, వారిలో ఒక వినూత్న స్వాతంత్ర్యాభిలాష జనించెను. ఆసియా, ఆఫ్రికాల యందన్ని దేశములందును ప్రస్ఫుటమైన ఈ నూతన పరిణామము వలన యుద్ధానంతరము ప్రపంచపరిస్థితులు యుద్ధాత్పూర్వపు యథాతథపు స్థితికి వచ్చుటకు అవకాశము లేకపోయినది; అంతే గాక, అట్లు యుద్ధాత్పూర్వపు స్థితికి వచ్చుటకు ప్రయత్నించెడి వారిని పాలిత ప్రజాశత్రువులుగా నిరూపించుటకు అవకాశమేర్పడినది. యుద్ధానంతరపు అంతర్జాతీయ రాజకీయములను అవగాహన చేసికొనుటకు ఈ సత్యము గమనార్హము.

యునైటెడ్ స్టేట్స్, సోవియట్ రష్యాల విభేదములకు పరస్పర ద్వేషముకన్న పరస్పరభయము, అనుమానము ముఖ్యకారణమని చెప్పవలెను. ఈ రెండురాజ్యములును, రాజ్యాంగవ్యవహారనిర్వాహణకు సంబంధించిన అన్ని విషయములందును పరస్పరవిరుద్ధ విధానములనే అవలంబించెననుట సువిదితము. అందువలననే రెండుకూటములకు అవి నాయకత్వము వహించుట సంభవించినది. కాని యుద్ధకాలమున మాత్రము, వాని పరస్పరవిరుద్ధవిధానములు తాత్కాలికసామరస్యమునకే మాత్రము అడ్డురాలేదు; అప్పుడు శత్రువును జయించుట ఒక్కటే లక్ష్యముగా నుండెను. జయము కనుచూపు మేరలో కనిపించినంతనే, పరస్పర వైరుధ్యము జ్ఞప్తికి వచ్చి, ఒకరిని మించి మరొకరు బలవత్తరము కావలెనను అభిలాషతో, ఎవరికి వారు తమ తమ విధానములనే అనుసరింపజొచ్చి, తాము కేవలము స్వీయరక్షణార్థము మాత్రమే పాటుపడుచుంటిమని, ఎదిటి పక్షము వారు దురాక్రమణ కొరకు ప్రయత్నించుచుండిరని, భావించి, ప్రచారము చేయజొచ్చిరి. ఎదుటివారు తమ కేదో చేయ ప్రయత్నించుచున్నారను అనుమానము, భయము ఇరుపక్షములను ఆవహించి, వారి మధ్యగల తాత్కాలిక సామరస్యమును తుడిచివైచెను. యుద్ధానంతరపు అంతర్జాతీయ రాజకీయములందలి ముఖ్య సంఘటనలన్నియు, కమ్యూనిస్టురాజ్యకూటమి, పశ్చిమరాజ్యకూటమి, ఒకరిపై నొకరు వైచుకొనిన ఎత్తులు, పై ఎత్తులు మాత్రమే యనియు, కేవలము భయము, అనుమానములవల్లనే ఈకూటములమధ్య అగాధము ఏర్పడి, దినదినము విస్తారమగుచున్నదనియు కొంచెము నిదానముగ పరిశీలించిన విశదమగును.

కమ్యూనిస్టు రాజ్యకూటమికి సోవియట్ రష్యా నాయకత్వము స్వాభావికము, వాస్తవమునకు, ఇప్పుడు కమ్యూనిస్టు రాజ్యములుగానున్న తూర్పు యూరపియన్ రాజ్యములు—ఒక్క యుగోస్లోవియాతప్ప—సోవియట్ సైనిక ఆక్రమణ క్రిందకు రాబట్టియే కమ్యూనిస్టు రాజ్యములైనవని చెప్పవలెను. కమ్యూనిస్టు కూటమినుండి చీలిపోయిన యుగోస్లేవియా తప్ప తక్కిన కమ్యూనిస్టు రాజ్యముల పాలకులందరు తమ పదవులకు రష్యాపై ఆధారపడినవారే; ఈ రాజ్యములు మిక్కిలి చిన్నవగుటవలననూ, యుద్ధమువలన వాని పారిశ్రామిక, వ్యావసాయిక శక్తులు నశించి పోవుటవలననూ ఈ రాజ్యములు సర్వవిధముల సోవియట్ రష్యాపైననే ఆధారపడవలసియున్నది; ఈ రాజ్యములపాలనాయంత్రమును సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఏ విధముగా అజమాయిషీ చేసి, అదుపులో నుంచుకొనునో ముందు ముందు పరిశీలింతము.

సోవియట్ రష్యాసైన్యముల ఆక్రమణ క్రిందకు రాని యూరపియన్ రాజ్యములన్నియు పశ్చిమరాజ్యకూటమి అని చెప్పవచ్చును; ఈ కూటమి కమ్యూనిస్టురాజ్యకూటమివలె సుసంఘటితమైనది కాదు. దీని నాయకత్వము యునైటెడ్ స్టేట్స్‌కు లభించినది. ఈ నాయకత్వము కమ్యూనిస్టు కూటమికి రష్యానాయకత్వమువలెనంత స్వాభావికమైనది గాని, కట్టుదిట్టమైనది గాని, ఆమోదము బడసినది గాని గాక, విధాననిర్వహణ అడుగడుగునా కష్టతరమై యున్నది. యుద్ధకాలమున దాదాపు పశ్చిమరాజ్యములన్నియు జర్మనీ ఆక్రమణలో నుండుటవలన, అవి యుద్ధరంగములై వ్యవసాయ క్షేత్రములు, పారిశ్రామిక కేంద్రములు నాశనములైపోయి, ఆర్థిక వ్యవస్థ వికలమైపోయెను. జర్మన్ సేనలు ఉపసంహరింపబడగానే అమెరికన్, బ్రిటిష్ సైన్యములు ఈ దేశములను ఆక్రమించి, ప్రజలకు ఆహారము, వస్త్రములు సరఫరాచేసి పోషింపవలసి వచ్చెను. ఆయా దేశములలో వెంటనే జాతీయ ప్రభుత్వములు ఏర్పడినను, అవి ఆర్థికముగను, నైతికముగను, రాజకీయముగానూ, సైనికముగానూ అమెరికన్, బ్రిటిష్‌పాలకులపైననే ఆధారపడవలసి వచ్చెను. ఈ దేశముల ప్రజలకు వెనువెంటనే అవసరమైన ఆర్థిక సహాయమునందజేయుటకు మిత్రరాజ్యములు UNRRA ప్రపంచ పునరుద్ధరణసంస్థను ఏర్పాటుచేసినవి; ఈసంస్థకు ఆర్థికముగా, ముఖ్యముగా, యునైటెడ్ స్టేట్స్, తదితర అమెరికన్ రాజ్యములే సహాయముచేయవలసివచ్చెను. బ్రిటన్ కేవలము యుద్ధరంగము గాకపోయినను, జర్మన్ విమానదాడులవలన బాగుగా నష్టపడుటవలననూ, యుద్ధావసరములకే బ్రిటిష్‌నిధులు చాల ఎక్కువగ ఉపయోగింపబడుటవలననూ ఈసంస్థకు బ్రిటన్ ఎక్కువగా సహాయముచేయునవకాశము లేక, నాయకత్వము, బాధ్యత యునైటెడ్ స్టేట్స్‌పై బడెను. ఈ పునరుద్ధరణ కార్యక్రమము పూర్తియై, పశ్చిమరాజ్యములు తమ కాళ్ళపై తాము నిలబడగలవను సమయము రాకముందే రెండు విషయములు ద్యోతకములయ్యెను. ఒకటి: సోవియట్ రష్యాతో తదితర మిత్రరాజ్యములకు కుదిరిన తాత్కా

తీక సామరస్యము దిన దినము క్షీణించి, అభిప్రాయభేదములు తీవ్రమై, యుద్ధకాలమున మిత్రరాజ్యములుగానుండిన రాజ్యములు రెండుకూటములుగా విడిపోయి, దినదినము దూరస్థమైపోవుచుండుట; రెండు: పశ్చిమ యూరప్ రాజ్యముల పారిశ్రామిక, వ్యావసాయికసంపద యుద్ధాపూర్వపు ఉత్పత్తిస్థాయికి వచ్చుటకు, వానిని పునర్నిర్మించుటకు ఆయాదేశములకు ఎక్కుడుగ ఆర్థిక సహాయము కావలెను. ఈ సహాయములభింపనిచో ఆ రాజ్యముల ప్రజలకు పునరావాసములభింపక, దేశమున అలజడి, అల్లకల్లోలము వ్యాపించి, విప్లవము సంభవించి, తద్వారా కమ్యూనిజం వ్యాప్తి కెంపవచ్చును. కాబట్టి కమ్యూనిజం వ్యాప్తి నరికట్టుటకు ఈ సహాయము అందజేసి తీరవలయును; పశ్చిమరాజ్యములలో ఈసహాయముచేయగల స్థితిలోనున్నది ఒక్క యునైటెడ్ స్టేట్స్ మాత్రమే. అందువలననే పశ్చిమరాజ్యముల నాయకత్వము యునైటెడ్ స్టేట్స్‌కు లభించినది. కాని పశ్చిమ రాజ్యములకు సహాయముచేయుటకు యునైటెడ్ స్టేట్స్ పారమార్థిక చింతతో అంగీకరించినదని భావించరాదు. పశ్చిమరాజ్యము లెట్లునూ బలహీనములై, కేపిటలిస్ట్ ప్రజాస్వామ్యవిధానమును రక్షించుకొనవశక్తములై వున్నవి; అవి కమ్యూనిస్టురాజ్యములైపోయినచో, కమ్యూనిస్టురాజ్యకూటమి బలపడుటయే గాక, కేపిటలిస్ట్ ప్రజాస్వామ్యరాజ్యకూటమి మిక్కిలి బలహీనమగును; వానిలో మిగిలి ఉండునది ఒక్క యునైటెడ్ స్టేట్స్‌మాత్రమే నని చెప్పవలసివచ్చును; అప్పుడు ప్రపంచములోని ఇతర రాజ్యములుకూడ తేలికగా, త్వరత్వరగా కమ్యూనిస్టురాజ్యములైపోయి, యునైటెడ్ స్టేట్స్ ఏకాకిగా నిలబడవలసివచ్చును; అట్లు ఏరాజ్యమును ఏకాకిగా ఎంతోకాలము నిలబడజాలదు. సుసంఘటితమై, నియంతృత్వ పరిపాలనలో నుండిన సోవియట్ రష్యాయే ద్వితీయ ప్రపంచ సంగ్రామమునకు పూర్వము ఏకాకిగా నిలబడి, ఇతరరాజ్యముల ఒత్తిడికి తట్టుకొనుటకు చాలా కష్టపడినది. అయిన, ప్రజాస్వామ్యమైన రాజ్యము నిలబడగలదా? మరియును, కేపిటలిస్టు రాజ్యములలో మిక్కిలి బలిష్ఠమైన యునైటెడ్ స్టేట్స్‌తో సంఘర్షణ వచ్చితీరునని సోవియట్ రష్యానాయకులు ఆదినుంచి భావించుచునేయున్నారు; అందుకు వారు సన్నాహములు చేసి కొనక మానరు కదా! అట్టిసమయమున, యునైటెడ్ స్టేట్స్ ఎంతటి బలవత్తరమైన రాజ్యమైనను ఏకాకిగా నిలబడి, జయించగలదా? కాబట్టి అమెరికా స్వీయరక్షణార్థమైనను ఇతర రాజ్యములకు సహాయముచేసి వాటిని తనపక్షమునకు త్రిప్పుకొనుట అవసరము. ఇట్టిరాజ్యములు యూరప్‌లో, అందునా రష్యా, దాని ఉపగ్రహ రాజ్యముల చుట్టునూ ఉన్నచో మరింత మంచిది; ఒకవేళ సోవియట్ రష్యా దండయాత్ర ప్రారంభించినచో ముందు దెబ్బ ఈ దేశములకు తగులును; ఈ దేశములలోని స్థావరములనుండి సోవియట్‌రష్యాపై దెబ్బతీయుటకు అమెరికనులకు వీలగును; లేనిచో వారు వేలకొలది మైళ్లదూరము విమానములపై వచ్చి దాడిచేయవలసియుండును. పైగా, యుద్ధకాలమున యునైటెడ్ స్టేట్స్‌పారిశ్రామిక ఉత్పత్తి శక్తి చాల ఎక్కువగా వృద్ధిపొందెను; తన్మూలమున నిరుద్యోగసమస్య దాదాపు పూర్తిగా పరిష్కరింపబడుటయేగాక, ప్రజల జీవన ప్రమాణము కూడ వృద్ధియైనది; ఆ ప్రమాణము అవిచ్ఛిన్నముగా నుండవలెనన్న పారిశ్రామిక, వ్యవసాయిక వస్తూత్పత్తి స్థాయి తగ్గకూడదు, కాని ఉత్పత్తి చేసినవస్తువులన్నియు స్వదేశములో అమ్ముడుపోవు; విదేశస్థులు కొనగలరుగాని, డబ్బుయిచ్చుకొనలేరు. ఇట్టి పరిస్థితులలో దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నము కాకుండ కాపాడవలెనన్న విదేశస్థులకు ఋణములిచ్చి, వారు యునైటెడ్ సేట్స్‌నుండి సరుకులు కొనుటను ప్రోత్సహించవలెను. కాబట్టి ఇతరదేశములకు ఆర్థిక సహాయము చేయుట యునైటెడ్ స్టేట్స్ ఆర్థిక భద్రతరీత్యాకూడ అవసరమైనది. అన్నిటినిమించి, సోవియట్ రష్యా సైనికశక్తి కెనవచ్చుటకు ఇతరదేశముల మనుష్యసంపదకూడ యునైటెడ్ స్టేట్స్‌కు అవసరము. ఇన్ని కారణములవలన పశ్చిమరాజ్యకూటమికి యునైటెడ్ స్టేట్స్ నాయకత్వము అనివార్యమైనది.

ప్రపంచరాజ్యములు రెండుకూటములుగా ఏర్పడు అవకాశము లీలగా కనిపించినప్పటినుండియు అగ్రరాజ్యములమధ్య అనుమానములు మరింత తీవ్రమై రాజ్యకూటములు స్పష్టముగ రూపొందుటకు దోహదముచేసెను; రాజ్యకూటములు స్పష్టముగ రూపొందినకొలదీ అనుమానములు తీవ్రతరమైనవి. ఈ విధముగా, ప్రపంచ సంగ్రామము ముగిసిన ఏడుసంవత్సరములలోనే, శత్రురాజ్యములతో శాంతి సంధులు కుదుర్చుకొనక పూర్వమే, ఇదివరకటిమిత్రరాజ్యముల మధ్య సంగ్రామము ఎప్పటికప్పుడు అనివార్యముగా కనిపించునట్టి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినది.

ఈనాడు ప్రపంచమంతయు రెండు రాజ్యకూటములుగా, రెండుసామ్రాజ్యములుగా విడిపోయినది; చరిత్రలో ఇదివరకెన్నడు ఎరుగనంతటి పెద్దసామ్రాజ్యములు, విచిత్రకారణములవలన, వినూత్నమార్గములలో వ్యాపించి, సుసంఘటితమగుచున్నవి. ఈరెండు సామ్రాజ్యకూటములకు కాదని, స్వతంత్రముగా మనగలుగుట దాదాపు అసంభవమై పోయినదని చెప్పవలెను. ఈరెండు సామ్రాజ్యకూటములకు వాస్తవముగా సంఘర్షణ సంభవించునా, సంభవించినచో ఎవరు జయింతురను ప్రశ్నలటుంచి, ఇవి విస్తరించిన విధము, వాని విధానముల తారతమ్యములు ఇచ్చట స్థూలముగ పరిశీలింతము.

కమ్యూనిజం అంతర్జాతీయ ఉద్యమం. కనపటికి, ప్రపంచమంతయు కమ్యూనిస్టువిధానమునే అనుసరించునని కమ్యూనిస్టుల దృఢనమ్మకము. ప్రపంచమందలి ప్రతిరాజ్యమందును నీ కమ్యూనిస్టుపక్షములున్నవి; అవి అన్నియు ఒకే లక్ష్యముతో, ఒకే విధానముతో, ఒకే నాయకత్వముక్రింద పనిచేయుచున్నవి. ఆ నాయకత్వము మొన్నటివరకు ఏకైక కమ్యూనిస్టు రాజ్యమగు సోవియట్ రష్యాకు లభించుట స్వాభావికము. ప్రతిరాజ్యములోను పేరువడిసిన కమ్యూనిస్టు నాయకులు పార్టీ పంథానుగురించి, వ్యవహార నిర్వహణనుగురించి, ప్రచారమునుగురించి, విస్తరణనుగురించి మాస్కోలో తరిఫీదు పొందినవారే; మాస్కోలోని నాయకుల ఆదేశానుసారము, చిత్తవృత్తిప్రకారమే నడచువారే. అందువలననే ప్రపంచమందలి కమ్యూనిస్టుపార్టీలన్నియు ఏకైక

విధానము ననుసరింప గల్గుచున్నవి. ప్రతిదేశమందును కమ్యూనిస్టు పార్టీ అతి సుసంఘటితమై, క్రమశిక్షణాబద్ధమై, నియంతృత్వవిధానములో నడిపించబడుచూ, కార్యదీక్షతో, ఉత్సాహ, ఉద్రేకపూరితులగు యువకుల నాకర్షించి, ముఖ్యముగా చాకచక్యమగు ప్రచారముచే అమాయిక ప్రజలలో మిక్కిలి పలుకుబడి సంపాదింపగల్గుచున్నది. జాతీయ రాజకీయములలోగాని, ప్రాంతీయ రాజకీయములలోగాని ఎట్టి సమస్యయందైనను, తాము ప్రజాపక్షమే అవలంబించుచున్నట్లు కమ్యూనిస్టులు పైకి నటించగలరు; వారి విధానములు ఎప్పటికెట్లు అవసరమైన అప్పటికట్లు తేలికగా మారిపోవును. ప్రస్తుత పాలకవర్గముపట్ల ప్రజలకు ఏవిధమైన అసంతృప్తి కలిగినను, దానిని దోహదముచేసి, ప్రస్తుతపాలకవర్గము ప్రజాభ్యుదయ నిరోధకమని, తామే ప్రజాపక్షమని వారు తెలివితేటలతో ప్రచారముచేయుదురు; తమవిధానములు, రెండు ప్రాంతములందుగాని, రెండు సమయములందుగాని అసంబద్ధముగా నుండినను, వానిని చాకచక్యముతో ముడిపెట్టగలరు. ఈ కుశాగ్రబుద్ధి ఎదుటిపక్షమునకు దాదాపు శూన్యము. పశ్చిమరాజ్యకూటమిలోని రాజ్యములలో పరస్పర భేదాభిప్రాయములేగాక, ప్రతి రాజ్యమందును విభిన్నదృక్పథముగల వివిధవర్గములు పార్టీలు ఉండి, రాజ్యకూటమియందేగాక ప్రత్యేకరాజ్యములయందుకూడ ఏకోన్ముఖ రాజకీయవిధానము, లక్ష్యము, వాతావరణము కనపడుటలేదు. పశ్చిమరాజ్యకూటమికి ఇది పెద్దలోపమేగాని ఇట్టి స్వేచ్ఛాపూరిత జీవిత విధానమును రక్షించుటకు, కమ్యూనిస్టునియంతృత్వ శాసిత జీవితవిధానమునుండి ప్రపంచ ప్రజాకోటిని తప్పించుటకు తాము పాటుపడుచుంటిమని, కాబట్టి ఆ విధానమును వదలుకొనలేమని వారు భావింతురు.

ప్రపంచమందలి ప్రతిరాజకీయ సంఘటనను తమకు అనుకూలముగ వర్తింపజేసుకొనగల నేర్పు కమ్యూనిస్టులసొత్తు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామముతో పాలిత రాజ్యప్రజల మనః ప్రవృత్తియందుగల్గిన ముఖ్యపరిణామమును ముందు గమనించితిమి.

తత్ఫలితముగ ఆసియా, ఆఫ్రికాలలోని పాలితరాజ్యముల ప్రజలయందు స్వాతంత్ర్యవాంఛ ప్రబలినది. కమ్యూనిస్టులు వెంటనే ఈ వాంఛను బలపరచి, ప్రజల సానుభూతిని పొందగలిగిరి. కాని పశ్చిమరాజ్యకూటమి ఈ విషయమున తప్పటడుగు వేసి, యునైటెడ్ స్టేట్స్ పాలితప్రజల అనుమానములకు గురియైనది. వ్యక్తిగతముగా యునైటెడ్ స్టేట్స్‌పాలకులకు ఈ ప్రజల స్వాతంత్ర్యాభిలాష సమంజసమని, సమర్థనీయమని తోచినప్పటికి, బ్రిటన్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ మొదలైన సామ్రాజ్యదేశములను, తమ తమ సామ్రాజ్యములను వదలుకొమ్మని వారెట్లు కోరగలరు? తాము యుద్ధమునకు పూర్వము అనుభవించిన సామ్రాజ్యములను యుద్ధానంతరముకూడ అనుభవించవలెనను ఆశ ఈ సామ్రాజ్యదేశములకు కూడనిదైయైనను, వర్తమానావసరములను బట్టి, సమయస్ఫూర్తితో వ్యవహరింపలేక ఈ సామ్రాజ్యదేశములు పాలితప్రజలతో విరోధము తెచ్చుకొని, తద్వారా ఆసియా, ఆఫ్రికాలలో కమ్యూనిజం వ్యాప్తికి తామే పాటుబడినవి. మిత్రరాజ్యముల అంతరంగిక విధానములలో తాను జోక్యము చేసికొనినట్లు ఏమాత్రము అనుమానము గల్గినను ఆయా దేశములు తనతో కలిసిరావని తెలియుటచే యునైటెడ్ స్టేట్స్ తటస్థభావమువహించి, సామ్రాజ్యదేశములనే బలపరచినట్లు నిందపాలైనది.

యుద్ధానంతరము అన్నిరాజ్యములలోను యునైటెడ్ స్టేట్స్ సైనికముగ మిక్కిలి బలవత్తరమైన దగుటకు ముఖ్యకారణము 'ఏటంబాంబు'! అణుశక్తిరహస్యములు ఒక్క యునైటెడ్ స్టేట్స్‌కు మాత్రమే తెలియునుకాబట్టి సోవియట్‌రష్యా, ఆ భయమువల్లనైనా దురాక్రమణకు పూనుకొనదని పశ్చిమరాజ్యముల రాజకీయవేత్తలు భావించిరి. కాని సోవియట్ రష్యా దాని నింకొకవిధముగ ఉపయోగించుకొన్నది. ఏటంబాంబు ఎంతటి వినాశకారియో, దానివలన ప్రపంచమున కెంత ప్రమాదమురాగలదో గమనించిన వారందరూ, దానిని గర్హించిరి; దాని ఉపయోగమును నిరసించిరి. ఏటంబాంబును నిషేధించవలెనని భావించినవారు ప్రతిదేశమందును ఉండిరి. అట్టివారినందరిని సంఘటితపరచి ఒక ఉద్యమమును కమ్యూనిస్టులు లేవదీసి, దానికి 'శాంతిఉద్యమ'మని పేరుపెట్టి, కమ్యూనిస్టులు కానిపెద్దలచే ఏటంబాంబును, తద్వారా అణుశక్తిరహస్యములు తెలిసిన యునైటెడ్ స్టేట్స్‌ను విమర్శింపజేసి, ప్రపంచములో సోవియట్ రష్యాయే శాంతి వాంఛించుచున్న దేశమని, యునైటెడ్ స్టేట్స్ తన ఏటంబాంబుతో ప్రపంచమును నాశనముచేయ ప్రయత్నించుచున్న దురాక్రమణ రాజ్యమని చక్కగా, నచ్చునట్లు ప్రచారముచేసిరి. అసలే యుద్ధమువలన విసిగి, వేసారియున్న పశ్చిమరాజ్యముల ప్రజలకు ఈశాంతి నినాదము సమంజసముగా కనిపించినది; అమెరికా దానధర్మమిచ్చిన దుస్తులు ధరించి, అమెరికన్ మిత్రులు పంపిన రొట్టెచేతిలోనుంచుకుని, అమెరికన్లనే వారు విమర్శింప మొదలిడిరి. అణుశక్తి రహస్యము ముందుగా తెలియుటవల్ల యునైటెడ్ స్టేట్స్‌కు సోవియట్ రష్యాపై ఎట్టి ఆధిక్యత లభింపలేదుగాని, రష్యామాత్రము ప్రపంచప్రజల దృష్టిలో యునైటెడ్ స్టేట్స్‌ను న్యూనతపరచగలిగెను.

చైనాలో ఆదినుండియు యునైటెడ్ స్టేట్స్ మార్షల్ చియాంగ్—కై—షేక్ ప్రభుత్వమునకు సహాయము చేయుచునేయుండెను. కాని ఆయన తాబేదారుల అవినీతి, దుష్పరిపాలనల వలన యునైటెడ్ స్టేట్స్ చేసిన సహాయమంతయు బూడిదలో పోసిన పన్నీరయ్యెను. కొమింగ్‌టాంగ్ పక్షమును, కమ్యూనిస్టు పక్షమును జతపరచి, చైనాలో సర్వప్రజా సమ్మత ప్రభుత్వమేర్పరచవలెనని యునైటెడ్ స్టేట్స్ ప్రయత్నించెనుగాని ఇరుపక్షముల మూర్ఖపుపట్టుదలలవలన అది ఫలించలేదు. కాగా కొమింటాంగ్ పక్షపు దుష్పరిపాలనవలన ప్రజలకు ప్రభుత్వముపై విసుగుపుట్టి, కమ్యూనిస్టులు తేలికగా జయించుటకు వీలయ్యెను. మార్షల్ చియాంగ్‌తో తాముచేసికొన్న సంధిని, విస్మరించి, సోవియట్ రష్యాపాలకులు రహస్యముగా మంచూరియాలోని కమ్యూనిస్టులకు పెద్దపెట్టున సహాయముచేసి, వారు విజృంభించుటకు

అవకాశమేర్పరచిరి. చివరకు, చియాంగ్ దుష్పరిపాలనకు ద్రోహము చేసినదనియు, అతనిని సాకుగా చూపించి, ఫార్మోజాను ఆక్రమించుటకని చైనా భూభాగముపై దురాక్రమణ జరుపుచున్నదనియు యునైటెడ్ స్టేట్సు పట్ల చైనా ప్రజలకు అసహ్యము పుట్టించుట సోవియట్ రష్యా ప్రచార చాకచక్యము. ఐక్యరాజ్య సమితిలో నవ చైనాకు స్థానమిప్పించుటకు రష్యాచేసిన ప్రయత్నము కూడ దాదాపు ఇట్టి ధోరణిలోనే యున్నది. చైనాలో కమ్యూనిస్టులు జయించిన ప్రాంతములలో, మొదటినుండియు విదేశస్థులపై, ముఖ్యముగా అమెరికనులపై ఎక్కువ నిర్బంధములు విధించిరి. హాస్యాస్పదమైన కారణములను సాకుగాచూపి, అమెరికన్ పౌరులను, ఉద్యోగులను తీవ్రముగ శిక్షించుట, దీర్ఘకాలము కారాగారమునందుంచుట జరిగెను. తద్వారా, అసలే కమ్యూనిస్టులకు వ్యతిరేకమైన అమెరికన్ ప్రజాప్రభుత్వ అభిప్రాయములు మరింత విమర్శనాత్మకమై, కూలిపోతున్న మార్షల్ చియాంగ్‌కు మరింత సానుభూతి లభించి, నవచైనాను యునైటెడ్ స్టేట్సు గుర్తించుటకు అవకాశములేక పోయినది. చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వము సుస్థిరముగ నుండగలదని విశ్వసించిన ఆసియా రాజ్యములు, బ్రిటన్ మొదలైన ఇతరరాజ్యములు నవచైనా కమ్యూనిస్టు రాజ్యమును గుర్తించినవి. వెంటనే, కమ్యూనిస్టు చైనాను ఐక్యరాజ్యసమితిలో చేర్చవలెనని, కొమింటాంగ్‌ను బహిష్కరించవలెనని సోవియట్ రష్యా ప్రతిపాదించుటతో ఈ రాజ్యములు ఆ ప్రతిపాదనను అంగీకరింపక తప్పినదిగాదు. అందువలన నవ చైనాను ఐక్యరాజ్యసమితిలోనికి రాకుండ ఒక్క యునైటెడ్ స్టేట్సుమాత్రమే నిరోధకముగానున్నదని, ఇతరరాజ్యములు దాని చెప్పుచేతలలోనున్నవని, ఐక్యరాజ్యసమితికూడ అమెరికనుల చేతిలోని కీలుబొమ్మయేనని ప్రచారము చేయుటకు సోవియట్ రష్యాకు మంచి అదను లభించెను. నవ చైనాను ఐక్యరాజ్య సమితిలో చేర్పించుటకు సోవియట్ రష్యాచేసిన ఆర్భాటమును పరిశీలించినచో, బహుశః ఎదుటివర్గమును రెచ్చగొట్టి, కమ్యూనిస్టు చైనా ఐక్యరాజ్యసమితిలోనికి వచ్చు నవకాశమును రూపుమాపి, మావ్—సే—టుంగ్ టిటోవలె తమ చేయిజారిపోకుండ చూచుటకు, కమ్యూనిస్టు వర్గమునకు ఏకైక ప్రతినిధిగా ఐక్యరాజ్య సమితిలో వ్యవహరించుటకు, సోవియట్ రష్యా ఇట్టి తీవ్రవైఖరిని ప్రదర్శించుచున్నదేమో నని అనుమానము కలుగకపోదు.

జపాన్ పతనానంతరము కొరియా ఆక్రమణకు ఒక వైపు నుండి సోవియట్ రష్యాసైన్యము మరొకవైపునుండి యునైటెడ్ స్టేట్సు సైన్యము పరుగులెత్తినవి. చివరకు, అప్పటి తాత్కాలిక సామరస్యమువలన, 38 వ అక్షాంశరేఖను ఇరుపక్షములకు సరిహద్దుగా నిర్ణయించుకొనిరి. దీనివలన కొరియాదేశము అస్వాభావికముగ రెండురాజ్యములుగా చీలిపోయెను. ఎవరు ఆక్రమించిన ప్రాంతములలో వారి విధానములు, దృక్పథము వ్యాప్తిచెంది, ఉత్తర కొరియా కమ్యూనిస్టు రాజ్యముగను, దక్షిణ కొరియా కేపిటలిస్టు ప్రజాస్వామ్యరాజ్యముగను రూపొందినవి. ఉత్తరకొరియాను కూడ తమలో లీనము చేసుకొని పశ్చిమ ప్రజాస్వామ్య రాజ్యముగా ఐక్య కొరియాను రూపొందించవలెనని దక్షిణకొరియనులు, దక్షిణకొరియాను తమలో లీనము చేసుకొని, కొరియానంతను కమ్యూనిస్టు రాజ్యముగ రూపొందించవలెనని ఉత్తరకొరియనులు ప్రయత్నించుచుండిరి. ఉత్తరకొరియన్ రాజ్యము కమ్యూనిస్టు ఒరవడిలో సుసంఘటితమై, క్రమశిక్షణాయుతమైన నియంతృత్వరాజ్యముగా ఏర్పడి, సైనికశక్తిని వృద్ధిజేసికొన్నది; దక్షిణ కొరియాపాలకులు, అమెరికనుల అండజూచుకొని దేశమును సక్రమముగా పాలింపక, రాజ్యమును బలహీనముజేసిరి. ఉత్తర, దక్షిణ కొరియన్ రాజ్యముల విభేదములు సోవియట్ రష్యా, యునైటెడ్ స్టేట్సుల విభేదములకు ప్రతిబింబములు మాత్రమే కాని యునైటెడ్ స్టేట్సును ప్రపంచప్రజలదృష్టిలో యుద్ధోన్మాదదేశముగా నిరూపించుటకు సోవియట్ రష్యాకు ఇక్కడ మంచి అవకాశము దొరికినది. ఉత్తర దక్షిణ కొరియా సైన్యములలో ఏది ముందుగా ఎదుటిపక్షముపై తుపాకి కాల్చెనో సత్యము భగవంతునికే తెలియవలెనుగాని, సుశిక్షితమైన ఉత్తరకొరియన్ సైన్యపు ధాటికి దక్షిణకొరియన్ సైన్యములు తట్టుకొనలేవని, తాను ఇన్నాళ్ళుగా పోషించిన రాజ్యమును రక్షించవలెనన్న యునైటెడ్ స్టేట్సు తన సైన్యమును రంగములోనికి దింపక తప్పదనీ వెంటనే స్పష్టపడెను. కొరియాలో ఐక్యరాజ్యసమితి సేనలపేరున పోరాడుచున్న యునైటెడ్ స్టేట్సు సైన్యముతో పోరాడుచున్న ఉత్తరకొరియా సైన్యములకు సోవియట్ రష్యా ఆయుధములు, మందుగుండు సామగ్రి, ఇతర పరికరములు, సైనిక తర్ఫీదు లభించుటలేదని ఎవ్వరూ భావించుటలేదుకాని సోవియట్ రష్యా సైన్యములు యుద్ధములో పాల్గొనుచున్నవని ఎవ్వరూ అనలేరు; కాబట్టి కొరియాలో విదేశసైన్యము లుండరాదనీ, అమెరికన్ సైన్యములు కొరియాపై దురాక్రమణ జరిపినవనీ, యునైటెడ్ స్టేట్సు యుద్ధోన్మాదరాజ్యమనీ సోవియట్ రష్యా సోదాహరణముగా ప్రచారము చేయగల్గుచున్నది. ఇంతేగాక, యునైటెడ్ స్టేట్సు సైనికశక్తిని పరోక్షముగా కమ్యూనిస్టులు, తమ ముఖ్య సైన్యముల నుపయోగించకుండా, పరీక్షింపగల్గుచున్నారు; పశ్చిమరాజ్యకూటమిలోని రాజ్యముల ఏకమత్యము ఏపాటిదో, తమ తమ దేశములుగాక ఇతరప్రాంతములకు ముప్పువాటిల్లినప్పుడు వారెంతగా ఆ ప్రాంతములకు సహాయపడెదరో కమ్యూనిస్టులు పరీక్షింపగల్గుచున్నారు. కమ్యూనిస్టురాజ్యకూటమి పాలకవర్గము విధాన నిర్వచనయందును, నిర్వహణయందును, ప్రచారమునందును పశ్చిమరాజ్యములకన్న ఎంత తెలివితేటలతో, ఎంత చాకచక్యముతో వ్యవహరించుచున్నదో కొరియా సంఘటనవలన పూర్తిగా రుజువగుచున్నది. ఎదుటిపక్షపు లోపములను, అవకతవకలను, తమకు అత్యంత సహాయభూతములుగా నొనర్చుకొనుటలో సోవియట్ యూనియన్ శక్తి గణుతింపదగినది.

ఇండోనీషియా, ఇండో చైనా మొదలగు ఆగ్నేయ ఆసియారాజ్యాలు జపాన్ ఆక్రమణనుంచి విముక్తము చేయబడగనే, పూర్వపాలకులకు వప్పజెప్పవలెనని యునైటెడ్ స్టేట్సు ప్రయత్నించెను ఇది వివేకవంతమైన పని కాదని గ్రహించుట కష్టముకాదు. కాని ఫ్రాన్సు, నెదర్లాండ్సు మొదలగు సామ్రాజ్య

దేశముల ప్రభుత్వములను, ప్రజలను తృప్తిపరచుటకు, యునైటెడ్‌స్టేట్స్ తనవిధానాలను తమ తలపై రుద్దుటకు ప్రయత్నించదని వారికి రుజువుచేయుటకు, బహుశః యునైటెడ్ స్టేట్స్ ఇట్టి విధానమును అనుసరించి యుండవచ్చును. తమకు కలసిన తిండి బట్టలేక యునైటెడ్‌స్టేట్స్‌పై ఆధారపడియుండిన ఆరాజ్యములు తమకు సామ్రాజ్యములు కావలెనని, ఆ పాలితప్రజలను తాము కొల్లగొట్టవలెనని ఆశించుట; ఆ విధానమును ప్రజాస్వామ్యరాజ్యములకు నాయకత్వము వహించి, ప్రపంచమున కమ్యూనిస్టు నియంతృత్వపు టీక వ్యాపింపజేయ ప్రయత్నించుచు, ప్రపంచ ప్రజల సానుభూతి, సహాయము లపేక్షించుచున్న యునైటెడ్ స్టేట్స్ బలపరచుట, కేవలము అవివేకమైన విధానము. ఈ అవివేకవిధానము నుపయోగించుకుని సోవియట్ రష్యా ఆగ్నేయ ఆసియా ప్రజల సానుభూతి, మన్ననను పొందగల్గుటలో ఆశ్చర్యమేమున్నది? ఇండియా, సింహళము, బర్మా మొదలైన పాలిత రాజ్యములపట్ల బ్రిటన్ వైఖరి చాలవరకు కాలానుగుణముగా నుండినను ప్రచారముకొరకు ఉపయోగించుకొనుటకు స్థానికలోటుపాట్లు, మలయాలో బ్రిటిష్‌ప్రభుత్వ విధానము సోవియట్‌రష్యా ప్రచారమునకు అవకాశమివ్వక పోలేదు.

ఆసియా, ఆఫ్రికా రాజ్యములలో బలవత్తరమైన కమ్యూనిస్టు పార్టీలు లేవు; సోవియట్ రష్యానుండి తేలికగా ఈ రాజ్యములకు సహాయము అందజేయగలుగుట కష్టము; అందువలన ఆ రాజ్యములలోని కమ్యూనిస్టుపార్టీలు సోవియట్ రష్యా ప్రచార కార్యస్థానములుగా మాత్రమే పనిచేయగలవుగాని ఆ రాజ్యములను కమ్యూనిస్టులు ఆక్రమించి, కమ్యూనిస్టురాజ్యకూటమిని బల పరచుటకు ఇంకను అదను రాలేదు. యూరప్ రాజ్యముల విషయమట్లు కాదు. యూరప్‌రాజ్యములలో సుసంఘటితమై, బలిష్ఠమైన కమ్యూనిస్టుపార్టీలు, యుద్ధకాలములో విప్లవచర్యలలో పాల్గొని, అనుభవము సంపాదించియున్నవి. హిట్లర్ పతనమునకు సోవియట్ సైన్యముచేసిన నిరుపమాన త్యాగమువలన సోవియట్ రష్యాపట్ల యూరప్‌రాజ్యముల ప్రజలకు సానుభూతి, గౌరవము లభించెను. దీని నుపయోగించుకొని యుద్ధానంతర కష్టకాలమున తత్కాల ప్రభుత్వమును విమర్శించుచు, కమ్యూనిస్టులు పరిపాలనాయంత్రమును, ప్రభుత్వమును వశపరచుకొనుటకు మంచి అవకాశమున్నది. సోవియట్ రష్యా సైన్యము ఆక్రమించిన ప్రాంతములలో, విధిగా కమ్యూనిస్టులు అధికారమును వశపరచుకొనిరి కాని ఇతర రాజ్యములలో ఎక్కడ కూడ కమ్యూనిస్టులు అత్యధిక సంఖ్యాబలమును పొందలేకపోయిరి. రష్యా ఆక్రమించిన ప్రాంతములలో జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టులకు అత్యధిక సంఖ్యాబలము లభింపకపోయిన, సంకీర్ణమంత్రివర్గము లేర్పడి, తర్వాత క్రమేణా, ఇతరపక్షములు ఏదో ఒక సాకుపై రూపుమాపబడి, కమ్యూనిస్టులు సంపూర్ణాధికారమును వశపరచుకొనిరి. ఈ విధానమును తదుపరి పరిశీలింతము. సోవియట్ సైన్యపు ఆక్రమణలోనికి రాని ప్రాంతములలో కమ్యూనిస్టులు ప్రభుత్వములలో చేరలేకపోయిరి. యుద్ధానంతర కష్టసమయములోనున్న ప్రభుత్వముల లోటుపాట్లను వినియోగించుకొని, పార్టీని వృద్ధిచేసికొని తర్వాతనైన, అవసరమైనచో బలప్రయోగము ద్వారానైనా ప్రభుత్వమును వశపరచుకొనవచ్చునని వారాలోచించిరి. ఇంతలోనే, అగ్రరాజ్యముల సామరస్యం అంతమై విభేదములు హెచ్చుపెరుగుటవలన, యూరప్‌లోని రాజ్యములు ఏవియు కమ్యూనిస్టుల అదుపులోనికి రాకుండ కాపాడుకొనవలెనని యునైటెడ్‌స్టేట్స్ గుర్తించినది; తూర్పు యూరప్ రాజ్యములలో, కమ్యూనిస్టులతో చేతులు కలిపిన ఇతర పార్టీల గతి ఏమైనదో పరిశీలించిన పశ్చిమరాజ్యముల నాయకులు కూడ, తమ విభేదములను విస్మరించి అయినా కమ్యూనిస్టు ఉపద్రవమునుండి తమ్ము తాము కాపాడుకొనవలసిన ఆవశ్యకతను కొంతవరకైనా గుర్తించి యునైటెడ్ స్టేట్స్‌కు సహాయముచేయ ప్రారంభించిరి. అయితే, ఈ దేశములలోని వివిధపార్టీలకు గల భేదాభిప్రాయములుగాని, ఆయారాజ్యప్రభుత్వములకు యునైటెడ్‌స్టేట్స్‌పట్లగల అనుమానములుగాని అంతటితో సమసిపోలేదు; అందువలననే, పశ్చిమరాజ్యముల కార్యక్రమము అడుగడుగున ఆలోచనలతోను, మార్పులతోను, ఒకవిధముగా ప్రారంభమై ఇంకొక విధముగా రూపొందుచు అవకతవకగా, అలస్యముగా జరుగుచున్నది. తాము యునైటెడ్ స్టేట్స్ పక్షమవలంబించిన, అగ్రరాజ్యముల మధ్య యుద్ధము ప్రారంభమైన వెంటనే సోవియట్ రష్యా తమపై దండయాత్ర జరుపునని, యునైటెడ్ స్టేట్స్ సహాయమున్ననూ ఎక్కువ నష్టము తామే భరింపవలెననీ, యునైటెడ్ స్టేట్స్ తమకు సహాయముచేయుట ఆ రాజ్యపు 'రాజకీయ చతురత'లో ఒక భాగము మాత్రమేననీ శాంతికి అర్రులు జాచుచున్న ఈరాజ్యములకు ఒక శంకభయము పీడించుచునే యున్నది; అయిన, ఆయారాజ్యములలోని కమ్యూనిస్టేతర పక్షములన్నియు కలసికట్టుగా వ్యవహరించి, ఇటు యునైటెడ్ స్టేట్స్‌తోగాని, అటురష్యాతోగాని సంబంధములేకుండా, స్వతంత్రముగా తమకాళ్లపై తాము నిలబడి, తమ దేశముల ఆర్థికవ్యవస్థను చక్కబరచుకొనవలెనను ప్రయత్నముగాని, ఆకాంక్షగాని ఈ రాజ్యములలో కానవచ్చుటలేదు; ఎప్పటికప్పుడు ఏవో అభ్యంతరములు, అనుమానములు వెలిబుచ్చి యునైటెడ్ స్టేట్స్‌నుండి వీలైనంత ఎక్కువ ఆర్థిక సహాయము పొందుటే కర్తవ్యమని ఈరాజ్యములు భావించునట్లు ఊహింపవచ్చును.

పునరుద్ధరణ సంస్థకార్యక్రమము ప్రకారం యూరప్‌రాజ్యములకు ఆర్థిక సహాయం చేయటం యునైటెడ్‌స్టేట్స్ మానివేసిన తర్వాత, ఆ రాజ్యముల ఆర్థికవ్యవస్థ తిరిగి కోలుకొనుటకు అమెరికా సహాయము అత్యవసరమని, లేనిచో, పరిశ్రమలు తిరిగి ప్రారంభముగాక కల్లోలము ప్రారంభము కాగలదని స్పష్టపడుటతో యునైటెడ్‌స్టేట్స్ 'మార్షల్ పథకము'ను సృష్టించియు, కొన్నివిధముల కెనడాకూడ కలుగజేసికొనియు వీనికి ఆర్థిక సహాయము అందజేయప్రారంభించినవి. మార్షల్ పథకము ప్రకారము లభించిన సహాయముతో దాదాపు అన్ని పశ్చిమరాజ్యములును తమ పారిశ్రామికసంపదను తిరిగి చేకూర్చుకొని, పారిశ్రామిక వస్తూత్పత్తిని యుద్ధపూర్వపు స్థాయికి తెచ్చుకొనగలిగినవి గాని, పాలిత రాజ్యములలో అనవసర యుద్ధములవలనా, అంతరంగికముగా

అవాంఛనీయమగు ఆర్థికవిధానములవలనా ఇన్‌ఫ్లేషన్ వృద్ధిచెంది, అమెరికన్ ఆర్థికసహాయము ఇంకనూ కావలసి వచ్చుచు నేయున్నది; దీనికి తోడు ఈరాజ్యములన్నియు తిరిగి ఆయుధధారణకు పూనుకొనవలసివచ్చి అందుకు మరింత సొమ్ము వ్యయము కాజొచ్చెను. పశ్చిమరాజ్యములు తాము కలిసిమెలసి, కూటమిగా పనిచేయవలసిన అగత్యమునే పదే పదే విస్మరించుచుండును; వాని ఆర్థిక, రాజకీయవిధానములు ఏకోన్ముఖముగా, సమన్వయపరచబడి, నిర్వహింపబడుటకై అమెరికన్ సహాయము దూబరాచేయబడి నిరుపయోగమైపోవుచుండెను; ఇట్లు కాకుండా, పశ్చిమరాజ్యము లన్నిటికి ఏకోన్ముఖమైన విధానము లుండవలెనని గుర్తించబడి చాల కాలమైననూ, ఇంతవరకు కూడ అది ఆలోచనారంగములోనే యుండిపోయినది. పశ్చిమ యూరపు రాజ్యముల పారిశ్రామిక సంపదను కేంద్రీకృతమొనర్చి, వాని సమష్టి అవసరములకు అనుగుణముగా, ఏకోన్ముఖముగా నడిపించుటకు ఉద్దేశించిన షూమన్‌పథకము ఏండ్లతరబడిగా ఆలోచనలోనే యున్నది. వీనిలో మొన్నటివరకు సోషలిస్టురాజ్యముగా నుండిన బ్రిటన్ తన పారిశ్రామిక సంపదను ఇతరరాజ్యముల దానితో కేంద్రీకృత మొనర్చుటకు ఒప్పుకొనదు; పశ్చిమ జర్మనీకి తనతోపాటు స్థానమిచ్చుటకు ఫ్రాన్సు ఒప్పుకొనదు; స్పెయిన్‌ను ఈకూటమిలో చేర్చుకొనుటకు ఫ్రాన్సు, బ్రిటన్‌లు ఒప్పుకొనవు; ఈ విధముగా పరిస్థితి చాల అగమ్యగోచరముగా నుండును.

యుద్ధానంతరము ప్రపంచములో సైనికశక్తి—సంఖ్యలో—సోవియట్ రష్యాకే అధికముగా నుండెను; అటుతర్వాత రష్యా సైన్యమును తగ్గించుకొన్నట్లు తెలియదు కాని పశ్చిమరాజ్యములు మాత్రము చాలవరకు తగ్గించుకొన్నవి; చివరకు పశ్చిమరాజ్యములు తమ సైనికశక్తిని తిరిగివృద్ధి చేసికొనక పోయినచో, ఒకవేళ యుద్ధమే సంభవించిన, ఏటంబాంబు తమ్ముకాపాడలేదని గ్రహించుకొని, సైన్యమును వృద్ధిచేయుట, ఆయుధధారణము ప్రారంభించినవి. పశ్చిమరాజ్యముల సైనికశక్తి కమ్యూనిస్టురాజ్యముల సైనికశక్తికి మించివున్నచో, అందువల్లనైనను కమ్యూనిస్టులు బెదిరి యుద్ధముప్రారంభించరనీ, ఒకవేళ ప్రారంభించినా తాము సంసిద్ధముగా నున్నచో వెంటనే తట్టుకోవచ్చుననీ వీని ఉద్దేశ్యము. తత్ఫలితముగ, ముందు బెనిలక్స్‌కూటమి, తదుపరి పశ్చిమరాజ్యములకూటమి, చివరకు అట్లాంటిక్ రక్షణ ఒడంబడిక జరిగి, పశ్చిమ యూరపు రాజ్యములు, యునైటెడ్ స్టేట్స్ కెనడాలు పరస్పరము సంయుక్తముగా రక్షించుకొనుటకు అంగీకరించుకొని, తమ సైనికవ్యవహారములను ఏకోన్ముఖముగా నడిపించుటకు ప్రయత్నించుచున్నవి. గ్రీస్, టర్కీలుకూడ ఈకూటమిలో చేర్చుకొనబడినవి. మధ్య ప్రాచ్యరాజ్యములతో కూడ ఇటువంటి రక్షణ సంధి చేసుకొనవలనని బ్రిటన్, యునైటెడ్ స్టేట్స్‌లు ప్రయత్నించుచున్నవి. పసిఫిక్ రాజ్యముల కూటమిని గురించి కూడ ప్రస్తావనలు వినబడుచున్నవి. అట్లాంటిక్ రక్షణ ఒడంబడిక కార్యక్రమం అమలుజరిగినచో, దాదాపు ఇంకొక సంవత్సరములో పశ్చిమరాజ్యముల సైనికశక్తి, కమ్యూనిస్టు రాజ్యముల సైనికశక్తికి మించియుండును. రెండువర్గములకు సమానమైన సైనిక బలమున్నది కాబట్టి యుద్ధము రాకపోవచ్చుననువారికి అప్పటితో తృప్తి ప్రశాంతత లభించును. పశ్చిమరాజ్యములు తాము చెప్పుచున్నట్లుగా 60 డివిజన్ల సైన్యమును ఒక సంవత్సరకాలములో చేర్చి, తర్ఫీదుచేసి, ఆయుధములు సమకూర్చగలరని, వారిప్రస్తుతవిధానములు, కార్యదీక్ష, కార్యదక్షత పరిశీలించిన భావించుట సాహసమే కాగలదు.

పశ్చిమ జర్మనీ విషయమున పశ్చిమరాజ్యము లనుసరించుచున్న విధానము, సోవియట్ రష్యావిధానమునకు దీటుగా నున్నది. హిట్లర్ పతనానంతరము జర్మనీని అగ్రరాజ్యములగు ఫ్రాన్సు, బ్రిటన్, సోవియట్ రష్యా, యునైటెడ్ స్టేట్స్‌లు ముక్కలుగా విభజించి, ఆక్రమించుకొన్నవి; సోవియట్ రష్యాకు, పశ్చిమ రాజ్యములకు ఈ ఆక్రమణలో సరిసమాన హోదావుండుటకుగాను బెర్లిన్ నగరమును కూడ నాల్గుభాగములుగా విభజించి ఆక్రమించుకొనిరి. క్రమేణా, పశ్చిమరాజ్యములకు సోవియట్ రష్యాకు కలిగిన అభిప్రాయభేదములు జర్మనీలోని ఆ క్రమితప్రాంతములలో కూడ ప్రతిఫలించి, పశ్చిమజర్మనీ, తూర్పు జర్మనీలు ప్రత్యేక రాజ్యములుగా ఏర్పరచబడి, నామమాత్రపు స్వాతంత్ర్య మొసంగబడినవి. బెర్లిన్ నగరపు చుట్టుప్రక్కల ప్రాంతమును ఆక్రమించిన రష్యా, బెర్లిన్ నగరమునుండి పశ్చిమ రాజ్యముల మూడింటిని ఖాళీచేయించుటకుగాను రవాణాదిగ్బంధమును అమలు జరిపి, చిక్కులు పెట్టినదిగాని, పశ్చిమరాజ్యములు మొండిగా, విమానములద్వారా సరఫరాలు తెచ్చుకుని ఆదిగ్బంధమును నిరుపయోగ మొనర్చగల్గిరి; ఇది నిజముగ, పశ్చిమరాజ్యములశక్తి సామర్థ్యములకు సూచిక. చివరకు బెర్లిన్ దిగ్బంధమును, అంత పరువు నష్టము లేకుండా, రష్యాతొలగించినది. జర్మనీ ఏకీకరణకు రెండు పక్షములును తమ స్వప్రయోజనముల కనుగుణముగ, ఎదుటి పక్షమునకు నింద వచ్చునట్లు ప్రచారము చేయుచున్నవి. తూర్పు జర్మనీ కేవలము సోవియట్ రష్యా అనుబంధరాజ్యమైనది. పశ్చిమ జర్మనీ, పశ్చిమరాజ్యముల అవసరములను సాకుగాజేసుకుని, వీలైనంత స్వతంత్రప్రతిపత్తి సంపాదింప జూచుచున్నది. యూరపు ఆర్థిక సమన్వయసంఘములోను, అట్లాంటిక్ రక్షణ ఒడంబడికలోను సమాన భాగస్వామిగా పశ్చిమ జర్మనీని, దాని పారిశ్రామికసంపద, మనుష్యసంపదల నాశించిన పశ్చిమరాజ్యములు, ఇష్టములేకున్నను చేర్చుకొన్నవి. శత్రువును జయించిన మిత్రరాజ్యములు తమలోతాము కలహించుకుని, తమ పూర్వ శత్రువుతో నూతన మిత్రత్వమును యాచించుకొనుచుండుట ఎంత ఆశ్చర్యకరము!

కమ్యూనిస్టు రాజ్యకూటమిలోని రాజ్యములు ఒకదాని ప్రక్క నొకటియుండి యూరేషియాలో ఎక్కుడు భూభాగమును ఆక్రమించినవి; వీని చుట్టునూగల రాజ్యము లన్నిటిని ఒక కూటమిగా తన నాయకత్వము క్రింద సంఘటితపరచి, కమ్యూనిస్టు కూటమికి చుట్టూ వలయముగా తన సైనిక కేంద్రము లేర్పరచుకొనుటయే యునైటెడ్ స్టేట్స్ ఆశయము—అదే యునైటెడ్ సామ్రాజ్యస్వరూపము, విధానము. పశ్చిమయూరపు రాజ్యములు, ఇటలీ, గ్రీస్, టర్కీ, మధ్యప్రాచ్య రాజ్యములు, ఇండియా,

పాకిస్థాన్, బర్మా, సయాం, ఇండోచైనా, మలయా, ఫిలిప్పీన్, జపాన్ దేశములు ఈ సామ్రాజ్యములో ముఖ్యభాగములుగా నుండి తీరవలెను; తక్కిన రాజ్యములు సామంతభూతిపరులుగ నున్నను ఫరవాలేదు. ఈ రాజ్యముల ప్రభుత్వములను బలవంతముగాను, కుట్రలోను లోబరుచుకోవలెనని యునైటెడ్ స్టేట్స్ ఆలోచన కాదు; వాని ఆంతరంగిక వ్యవహారములలోను భిన్నభిన్న పక్షముల విభేదములలోను జోక్యము చేసికొని పరోక్షవిధానముల ద్వారా ప్రాబల్యము సంపాదించవలెననికూడ దాని ఆశయము కాదు; ఆయా దేశములకు ఆర్థికముగా సైనికముగా సహాయముచేసి, ప్రభుత్వమును, ప్రజలను మంచిచేసుకుని మెల్లిదిగా, ఓర్పుతో పరోక్షముగా వారికి నచ్చజెప్పి తన విధానములువారిచే ఆమోదింపజేయుటయే దాని ఆశయము; తన ప్రాబల్యములోనున్న రాజ్యము లన్నియు అన్నివిధముల తనకు విధేయములై ఉండవలెననిగాని, తాను నిర్వచించిన ప్రతి విధానమును అవి యన్నియు విధిగా అంగీకరించవలెననిగాని అన్ని విషయము లందున తన సలహా ప్రకారమే అవి వ్యవహరింపవలెననిగాని, యునైటెడ్ స్టేట్స్ ప్రయోజనములకు వ్యతిరిక్తముగా అవి వ్యవహరింపరాదనిగాని, ఉద్దేశ్యము కాదు; కనీసపు ముఖ్యవిషయములోనైనా, యుద్ధప్రమాదము వాటిల్లినప్పుడైనా ఈ రాజ్యము లన్నిటిని ఒక త్రాటిపై నడుచునట్లు చేయుటకు, ఇప్పటినుండి పునాదులువేసి, మార్గములు నిర్వచించి ఆయా రాజ్యముల సానుభూతిపొంది, సముఖులజేసికొనుటయే ఈ సామ్రాజ్య విస్తరణ విధానలక్ష్యముగా కనపడుచున్నది; బహుశః ఇరువదియవ శతాబ్దములో సామ్రాజ్య వ్యాప్తి విధాన మిదియని భవిష్యత్తులో చరిత్రకారులు నిర్ణయించవచ్చును.

యునైటెడ్ స్టేట్స్ విస్తరణ విధానములో రెండు లోపములు వెంటనే గోచరమగుచున్నవి. ఒకటి యునైటెడ్ స్టేట్స్ ఆర్థిక సహాయము; తమకు నిష్కామముతో యునైటెడ్ స్టేట్స్‌నుండి ఆర్థిక సహాయము లభించుచున్నదని ఏ రాజ్యమూ భావించుట లేదు; ఈ ఆర్థిక సహాయమునకు చివరకు ఎట్టి ఫలితములు కలుగునో సహాయమునకు ఎంతటి మూల్యము చెల్లింపవలసివచ్చునో అని ప్రతిరాజ్యము లోపల భయపడుచునే యున్నది; యునైటెడ్ స్టేట్స్ ఆశయములను, విధానములను ప్రతిరాజ్యము సంశయాస్పదములుగనే చూచుచున్నవి; కాని ఆ సహాయము వద్దనగల తాహతు వానికి లేదు. రెండు: ఇప్పుడు ప్రపంచ సమస్యలన్నియు మానసిక ప్రవృత్తికి సంబంధించినవిగాని ఆర్థిక విధానములకు సంబంధించినవి గావు. స్టాలినిజం ఎంతటి నిరంకుశత్వమైనా అది ప్రపంచంలోని బీద, పీడిత ప్రజలను ఇంకనూ ఆకర్షించుచునే యున్నది. అందుకు కారణము కేపిటలిస్ట్ ప్రజాస్వామ్య విధానములోని లోపములుగాని దాని గుణగణములుగాదు. కాబట్టి ప్రపంచప్రజలలో కమ్యూనిజంపట్ల వ్యామోహము తగ్గించవలెనన్న కేపిటలిస్ట్ ప్రజాస్వామ్య విధానమును సరిదిద్ది, దానియందు ప్రజలకు నమ్మకము, విశ్వాసము పుట్టించవలెనుగాని, డాలర్లు వెదజల్లుట అనవసరము. పీడిత ప్రజల మనస్సులలో ఈమార్పు కాకపోయిన, ఏనాటికైనను కమ్యూనిజం వ్యాపించుట తథ్యము.

ఇక సోవియట్‌రష్యా విస్తరణ విధానమును గమనింతము. యుద్ధకాలమున సోవియట్ సైన్యము ఆక్రమించిన రాజ్యములు, సోవియట్ రష్యానుండి అపార సహాయము పొందిన చైనా, ఇవి మాత్రమే ఈ రాజ్య కూటమిలోని ఇతర అంగములు. తూర్పు యూరప్‌లోని అన్ని రాజ్యములలోను యుద్ధానంతరము మిత్ర రాజ్యముల పర్యవేక్షణక్రింద ఎన్నికలు జరిగినవి. కమ్యూనిస్టులు అత్యధిక సంఖ్యాకులుగా—యుగోస్లేవియాలో తప్ప—ఎక్కడనూ రాలేదు కాని ప్రతి ప్రభుత్వములోను కమ్యూనిస్టులతో కూడి సంకీర్ణ మంత్రివర్గము ఏర్పడినది. ప్రతి ప్రభుత్వములోను పోలీసు శాఖ, న్యాయశాఖల మంత్రిగాని, ఉపమంత్రిగాని, ఇతర కీలక శాఖలలో మంత్రిగాగాని ఉపమంత్రిగాగాని కమ్యూనిస్టులు నియమింపబడిరి. ప్రభుత్వోద్యోగముల నిచ్చుట ఉపమంత్రి కార్యముగా నిర్ణయింపబడి, కీలక మంత్రిత్వ శాఖలలో ఉద్యోగులు ఎక్కువ మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు నియమింపబడిరి. ప్రతి మంత్రిత్వశాఖ ఉద్యోగులలోను రష్యన్ కమ్యూనిస్టు పార్టీ తరపున గూఢచారి ఒకరు ఉండి తీరును; అతడెవ్వరో ఆ మంత్రిగాని, ఉపమంత్రికిగాని—వారు కమ్యూనిస్టులైనను—తెలియదు. తన మంత్రిత్వశాఖలోని వ్యవహారములనే గాక, ఉద్యోగుల, మంత్రుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు మాస్కోలోని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయమునకు నివేదించుచుండుటయే అతని పని. రష్యన్ కమ్యూనిస్టు పార్టీ—సోవియట్‌రష్యా ప్రభుత్వపు ఆదేశములు ప్రతి రాజ్యములోని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయమునకు వచ్చి, అక్కడనుండి ఆయా మంత్రులకు, సంబంధించిన ఉద్యోగులకు అందజేయబడుచుండెను. ఈ విధముగ సోవియట్ ప్రభుత్వమునకు, ఆయా రాజ్యముల ప్రభుత్వములకు ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు, ఆదేశములు లేకుండగనే. ఒక్కొక్కప్పుడు మంత్రులకు తెలియకుండగనే రష్యా ఆదేశములు సులువుగా ఆచరణలోనికి వచ్చును. ఇది ఇట్లుండగా తమతో సహకరించిన ఇతర పార్టీలను ప్రజల దృష్టిలో న్యూనత పరచుటకు, వానిని నిర్మూలించుటకు కమ్యూనిస్టు పార్టీలు ప్రయత్నించును. ఇతర పార్టీల నాయకులపై దేశద్రోహ, ప్రజాద్రోహ నేరములు, కమ్యూనిస్టుగూఢచారుల తప్పుడు సాక్ష్యముల సహాయముతో, బనాయించబడి, వారు నాయకత్వమును, మంత్రిత్వమును పోగొట్టుకుందురు; ఆ పార్టీలలోని నాయకులు కొందరు కాలానుగుణముగ మారి చివరకు రాజకీయములనుండి విరమించుకొనుటయో, కమ్యూనిస్టులగుటయో జరుగును. ఈ విధముగా, కేవలము సంఘటనాశక్తి, దూరాలోచన, కుట్ర, ప్రచారముల ద్వారా, మొదట మంత్రివర్గములో అనాముకస్థాన మాక్రమించిన కమ్యూనిస్టు పార్టీ, ఒకటి రెండు సంవత్సరములలో అతి ప్రముఖ స్థానమునుగాని, సంపూర్ణముగా గ[illegible] ఆక్రమించును. ఇక పార్టీ సభ్యుల ప్రవర్తనపైనకూడ—వారి హోదా ఎట్టిదైనను—దక్కని గూఢ చారిత్వముండును. పార్టీ నాయకుల, మంత్రుల ఆలోచనా ధోరణి, మాస్కోపట్ల వారి వినయ విధేయతలు, అతి జాగ్రత్తగా, అతని ఆంతరంగిక ఉద్యోగులలో ఒకడుగా మెలగుచున్న గూఢచారిచే గమనింపబడి, ఏనాటి కానాడు మాస్కోకు నివేదింప బడు



“[illegible] రిలీజ్”

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.



స్థాపితము 1907.

హెడ్డాఫీసు: మద్రాసు -1.

మూలధనము

* అధికారము పొందినది	రు.	1,00,00,000
* చందా వేసినది	,,	72,00,000
* చెల్లించినది	,,	53,00,000
* రిజర్వు నిధి	,,	62,00,000

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

యన్. గోపాల అయ్యర్,
సెక్రటరీ.

భారత ప్రజల

★ జీవిత ★ మోటారు ★ అగ్ని భీమాలకు

"ఇండియన్ మ్యూచువల్"

ఉత్తమమైనది. ఏమన

1. ఇది ఒక మ్యూచువల్ అస్సోసియేషను, గనుక ఎట్టి లాభాపేక్షయును లేనిది. ఏటేటా తృప్తికరముగ అభివృద్ధిచెందుచున్నది.
2. 26 సం. ల వయసుకలిగిన ఈ సంస్థ కోటిరూపాయిలపైన (జీవితభీమా) నిధిని, దాదాపు రు. 4 కోట్ల అమలులోనున్న వ్యాపారమును నిర్మించుకొన్నది.
3. యుద్ధానంతరం ఇండియాలో "ఇండియన్ మ్యూచువల్" మిక్కిలి హెచ్చుబోనసు చెల్లించుచున్నది. ఈ రీత్యా ఈ సంస్థ ప్రీమియము రేట్లు మిక్కిలి సరసమైనవి.
4. ఈ సంస్థ చాల పొదుపుగ నిర్వహింపబడుచున్నది. దీని పెట్టుబడులు, ట్రస్టుయాక్టు ననుసరించి, నిరాక్షేపణీయమైనవి.
5. ఈ సంస్థతోటిదైన "ఇండియన్ మ్యూచువల్ జనరల్" మోటారు, అగ్ని భీమాలకు ఆదర్శప్రాయమైనది. ఇండియాలో జనరల్ భీమా వ్యాపారముచేయు మ్యూచువల్ సంస్థ "ఇండియన్ మ్యూచువల్ జనరల్ ఇన్సూ్యరెన్సు సొసైటి లిమిటెడ్" ఒక్కటే ఒకటి.

భీమాచేయుటకు గాని ప్రాతినిధ్యము వహించుటకు గాని ఉత్తమ భీమాసంస్థ

వివరాలకు

ఇండియన్ మ్యూచువల్ లైఫ్ అస్సోసియేషన్ లిమిటెడ్,

నం. 10, మౌంటు రోడ్డు, మద్రాసు.

చుండును. అందువలననే తూర్పు యూరప్ రాజ్యములలో కమ్యూనిస్టు పార్టీల అగ్రనాయకులు, ఉపప్రధాని, 'కీలక' శాఖల మంత్రులు కూడ, బర్తరఫు చేయబడి, దేశద్రోహ నేరమునకు విచారింపబడి శిక్షలు విధింపబడుట మామూలుగా జరుగుచున్నవి. తూర్పు యూరప్ రాజ్యములకు ఇతర దేశములలో గల రాయబారులుకూడ ఇట్లే కమ్యూనిస్టు పార్టీకి లోబడి మాస్కోలోని కమ్యూనిస్టు కేంద్ర కార్యాలయమునకు నేరుగా నివేదికలు పంపించు గూఢచారిచే పరిశీలింపబడుచుందురు. గూఢచారి రాయబార కార్యాలయములలో ఒక చిన్న గుమాస్తాగనో, ప్యూన్‌గనో రాయబారితో అంతరంగికముగ మెలగుచుండును. గాని అతడు గూఢచారియని రాయబారికి తెలియదు గాబట్టి అతని కార్యము నిర్విఘ్నముగ సాగుచూ, రాయబారులను గురించిన విశేషములు సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి ఎప్పటి కప్పుడు అందుచుండును. అక్కడనుండి అవసరమైన ఆదేశములు, ఆయా రాజ్యముల కమ్యూనిస్టు పార్టీలకు, తద్వారా ప్రభుత్వములకు అందజేయబడునేగాని, నేరుగా సోవియట్ ప్రభుత్వము ఆయా రాజ్యముల ప్రభుత్వములకు ఎట్టి ఆదేశములు ఇవ్వదు, వారి వ్యవహారములలో జోక్యము కలిగించుకొననట్లే నటించును. యుద్ధకాలము నుండియూ ఎక్కువగా స్వశక్తిపైననే ఆధారపడిన ఒక్క యుగోస్లేవియా తప్ప తక్కిన తూర్పు యూరప్ రాజ్యములన్నియు ఈ [illegible] యంత్రాంగముద్వారా ప్రతి స్వల్ప విషయమునకూడ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ఆదేశముల అనుసారము నడచుకొనుటకు అలవడినవి. మాస్కో విధానమునకు ఎదురు తిరిగినవారు, ఎదురు తిరిగెదరని అనుమానము పుట్టినవారు, ఏదో ఒక సాకుపై వెంటనే బర్తరఫు చేయబడి, పార్టీ నాయకులలో ఒక విధమైన భయము పుట్టి, రష్యా ఆజ్ఞలను పాలించి తీరుదురు. ఈ రాజ్యముల సైనిక సంపద, పారిశ్రామిక సంపద కమ్యూనిస్టు రాజ్యముల అవసరములకు వీలగునట్లు సమన్వయ పరచి ఉపయోగించుట సోవియట్ ప్రభుత్వపు కర్తవ్యము, దీనికి అభ్యంతరము చెప్పుటకు గాని, ఆటంకములు కలిగించుటకు గాని, మార్పులు సూచించుటకు గాని, సంప్రదింపులు జరపవలెనని కోరుటకుగాని ఆ రాజ్యముల నాయకులకు ధైర్యము చాలదు. అదేవిధముగ సైనిక విషయములందును, వివిధ జాతీయ, అంతర్జాతీయ రాజకీయ విషయములందును సోవియట్ రష్యా ఆదేశించిన విధానమే తుచ తప్పకుండ ఆమోదింపబడి, అనుసరింపబడును. కమ్యూనిస్టు రాజ్యములలోని రహస్య పోలీసు శాఖలు, కమ్యూనిస్టు పార్టీల గూఢచారులు, స్థానిక ఉద్యోగస్థులను, నాయకులను ఈ విధముగనే పరిశీలించి, సోవియట్ రష్యా విధానములకు ఎదురు తిరగవచ్చునను సంశయము కలిగిన వారి నందరినీ, ఏదో ఒక నెపమున అరెస్టు చేయుట, హింసించుట ప్రారంభించి, ప్రజలలో భయము వ్యాపింపజేసి, కమ్యూనిస్టు విధానములకు దాసులను జేయుదురు; వార్తా పత్రికలు, రేడియోలు మొదలైన ప్రచార సాధనములు ముందుగనే, ప్రభుత్వ శాఖలవశనే, కమ్యూనిస్టుల వశముగను కాబట్టి, వారు ప్రచార యంత్రమును చక్కగా, తెలివితేటలతో ఉపయోగించి ప్రజలను మధ్య పెట్టుచుందురు, ఈ విధముగా రూపొందిన కమ్యూనిస్టు రాజ్యకూటమి—రష్యా సామ్రాజ్యము—లో ఒక్కమారు చేరిన, 'ప్రజాస్వామ్యము' దేశ స్వాతంత్ర్యము పూర్తిగా కోల్పోయినట్లే భావించవచ్చును. కమ్యూనిస్టు సామ్రాజ్యము సుసంఘటితము. క్రమశిక్షణా యుతము, కేంద్రీకృత అధికారమువలన ఏకోన్ముఖముగా చురుకుగా, కార్యదీక్షతో, ప్రతిఅంగపు కార్యక్రమము సమన్వయ పరచి, నిర్దుష్టముగ, చాకచక్యముగ వ్యవహరించుచు సత్ఫలితములను పొందగల్గుచున్నది. ఈ క్రమశిక్షణ, నియంతృత్వ విధానములే సోవియట్ రష్యా బలమునకు మూలకందములు. సామ దాన భేద దండోపాయములతో ఏ విధముగనైనా కమ్యూనిస్టు సిద్ధాంతమును వ్యాపింప జేయుటయే, సోవియట్ రష్యా అధికారమును విస్తరింప జేయుటయే, ఈ సామ్రాజ్య ముఖ్యాశయము. ప్రచార సాధనము లన్నియు సోవియట్ రష్యా కమ్యూనిస్టుపార్టీ చెప్పు చేతలలోనుండుటచే ఆయా రాజ్యముల భావములు, అచ్చట జరుగుతున్న వ్యవహారముల ధోరణి, ప్రజల అభిప్రాయములు ఇతరులకు తెలియుటకు అవకాశమే లేదు; ప్రజలు స్వేచ్ఛలేక ఒక నిర్ణీత పద్ధతి ప్రకారము బానిస జీవితము గడిపవలసి వచ్చును; ఆ రాజ్యములు ఇతర ప్రపంచమునుండి శాశ్వతముగా, సంపూర్ణముగా వేరుచేయబడి, 'ఉక్కు తెర' వెనుక 'నిర్బంధింప' బడును. సాధారణముగా [illegible]

ఇటువంటి సంపూర్ణ నియంతృత్వము ఒకటి రెండు తరములలో ప్రజల మానసిక వికాసమునే అదుపులో పెట్టి, ఇతర ప్రపంచపు సంగతులు వారికి తెలియనివ్వక, ప్రజలందరును తన విధానములను భయముతో గాక, గ్రుడ్డిభక్తితో, మూఢవిశ్వాసముతో అనుసరించునట్లుచేసి, ప్రపంచమందలి మానవులను ఒకరినొకరు గుర్తించుకొనలేని, అర్థము చేసికొనలేని విధముగా రెండు జాతులుగా విభజించివేసి, ఈ ప్రపంచమును రెండు గోళములుగా విభజించివేయగల ప్రమాదము లేకపోలేదు. ఈ సామ్రాజ్యపు భవిష్యత్తు ప్రపంచపు ముఖ్య సమస్యగా పరిశీలింప దగినది.

యుద్ధానంతరము అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడుటకు యుద్ధకాలముననే ఐక్యరాజ్య సమితిని మిత్రరాజ్యములు స్థాపించినవి. ఈ సమితి కార్య కలాపములకు సంబంధించిన వివిధ అంగములపై నిబంధనలు, మిత్రరాజ్యముల అనుమానములు, భేదాభిప్రాయములు, తాత్కాలిక సామరస్యత ననుసరించి, అప్పటి పరిస్థితులకు అనుగుణముగా, అన్ని పక్షములకు అంగీకార యోగ్యముగా నుండునట్లు, ఏర్పాటుచేసిరి. ఈ నిబంధనావళి చాల లోపభూయిష్ఠమైనది, అగ్రరాజ్యముల మధ్య ఏకాభిప్రాయము లేకపోయినచో ఐక్యరాజ్య సమితి పనిచేయలేదనీ, అసలు ఆ పరిస్థితిలోనే ఐక్యరాజ్య సమితి ఫలవంతముగ పనిచేయవలసిన అగత్యమున్నదనీ, ఇతర రాజ్యముల ప్రతినిధులు ఎంత వాదించినను, అగ్రరాజ్యములు తమ కనీస అంగీకారము పొందిన నిబంధనావళి ఆమోదింపబడక పోయిన, అసలు ఐక్యరాజ్య సమితి ఏర్పడనే ఏర్పడక పోవచ్చునను సాకుజూపి, లోపభూయిష్ఠమైన నిబంధనావళి ఆమోదింప జేసిరి. కాని ఆ నిబంధనావళి ప్రకారము

ఐక్యరాజ్య సమితి, అందు ముఖ్యాంగమైన భద్రతామండలి పని చేయ లేకనే, అగ్రరాజ్యములలో ఏ ఒక్కరికి ఏ విషయమున, భద్రతామండలిలోని తదితర 11గురు సభ్యులతోను భేదాభిప్రాయము వచ్చినను భద్రతామండలి నిరుపయోగ మగునని అందరూ గుర్తించిరి; చివరకు అది జరగనే జరిగినది. ప్రపంచ శాంతి భద్రతలకు ముఖ్య బాధ్యత వహించవలసిన భద్రతామండలి 'వీటో' అధికారమువలన ఏ విషయములోను సంతృప్తికరముగా వ్యవహరించలేక పోయినది. క్రమేణా అగ్రరాజ్యముల విభేదములు, వారివారి రాజ్యకూటముల ప్రయోజనములు (ఐక్యరాజ్యసమితి కార్యకలాపములలో ప్రతి ఫలించి) ఎదుటి పక్షపు లోటుపాట్లను త్రవ్వులను ప్రపంచసభలలో ఎత్తిచూపించి, ప్రపంచ ప్రజాభిప్రాయమును తమ పక్షమునకు త్రిప్పికొనవలెనని రెండుపక్షములు ప్రయత్నించుటతో ఐక్యరాజ్య సమితి ఇరు పక్షములకు ప్రచార సాధనముగా మాత్రమే మిగిలిపోయినది. ఐక్యరాజ్య సమితి ఉపాంగములగు అంతర్జాతీయ సంస్కృతి సంస్థ, ఆహారసంస్థ, ఆర్థిక, సాంఘిక, సమితి, ఆరోగ్య సంస్థ మొదలగునవి సోవియట్ రష్యా ప్రమేయము లేకుండా, పశ్చిమ రాజ్య కూటమిలోని రాజ్యములకు సహాయము చేయుచున్నవి; ఇవి కేవలము పశ్చిమ రాజ్యకూటమికి సంబంధించిన సంస్థలుగా మాత్రమే వ్యవహరించుచున్నవి. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశములలో పశ్చిమ రాజ్యములకే ఎక్కువ సంఖ్యాబలము ఉన్నప్పటికి, నిబంధనావళి లోపములవలన, ఐక్యరాజ్యసమితి కార్యాచరణకు పూనుకొనలేక పోవుచున్నది. భద్రతామండలి, అణుశక్తి కంట్రోలు సంఘము, అంతర్జాతీయ సైనిక సమితి మొదలైన ముఖ్యాంగములు ఏమాత్రము సంతృప్తికరముగా పనిచేయుట లేదు. అందువలన ప్రపంచశాంతి భద్రతల రక్షణకు ఐక్యరాజ్య సమితి వాస్తవిక ప్రయోజనము దాదాపు శూన్యము. శత్రురాజ్యములైన జర్మనీ, జపాన్, ఆస్ట్రియాలతో శాంతి సంధిజరుపు విషయమున అధికారము ఐక్యరాజ్య సమితికి వుండరాదని ఆదిలోనే నిర్ణయించుకొనబడెను కాబట్టి ఆ విషయమున సమితి చేయగల్గినది ఏమీ లేదు. అగ్రరాజ్యముల విభేదములు పరిష్కరించుటకు అశక్తమై, పైగా ఆ విభేదములకు తానే ఆలవాలమై, ఐక్యరాజ్య సమితి నిరుపయోగమైనది.

ప్రపంచప్రఖ్యాత మద్రాసు నశ్యం

నాణ్యతయే దాని ఘనత



ఒకసారి కొంటే తిరిగివదలిపెట్టరు

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే. కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది అప్పాదురై నశ్యమే.

అ. అప్పాదురై ముదలియార్ & సన్

ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం. 189, మద్రాసు-1.

వీడ్కోలు

★

మూలం:

శ్రీ రవీంద్రనాథ ఠాకూర్

దేవతల అజ్ఞమేఱకు బృహస్పతికొడుకు కచుడు శుక్రాచార్యుని సన్నిధిని సంజీవని విద్య అభ్యసించేందుకు వెళ్లాడు.

అక్కడ వెయ్యేళ్లుండి, అనేక విధాలుగా ఆట పాటలతో శుక్రుని కూతురు దేవయాని హృదయాన్ని రంజింపజేసి, తద్వారా తన కార్యాన్ని సాధించుకొన్నాడు.

దేవలోకానికి ప్రయాణంకట్టి కచుడు దేవయానితో సెలవుతీసుకునేందుకు వచ్చాడు.

ఆసమయంలో వారిరువురిమధ్య నడిచిన సంభాషణ యీ క్రింద వివృతమైనది.

(కచుడు, దేవయాని)

కచుడు:

అనతిమ్మా దేవయాని దాసుండు
దేవలోకమునకు పోవనున్నాడు.
తీరెను గురుకులనీతి యీనాటి,
ఎంతో కాలమునుండి యే కోర్చినట్టి
చిదంతరమ్మున జాజ్వల్యమాన
మై, మేరుశిఖరాగ్రమందర్కకరణి
నుజ్వలరత్నమై యుండగా నన్ను
దీవించు—

దేవయాని:

వెళ్లిరా - తీరె నీ కోర్కె
ఆచార్యుసన్నిధి నందగారాని
విద్యలనందితి, వేయేండ్లు నేర్చి
నట్టి దుస్సాధ్య సాధన సిద్ధిపొందె.

అనువాదం:

శ్రీ విద్వాన్ విశ్వం

ఇంక యేయభిలాష హృదయాన లేదె?
కలయ గన్గొనుము సఖా! మనసెల్ల

కచుడు:

ఎట్టి కామన లేదు హృది గురుపుత్రి

దేవయాని:

ఎట్టి కోరిక లేదె? దృష్టి సారించి
యెడద అంచుల పరికించుము సరిగ.
కనిపించ వంత చిన్నని నలుసైన
కలికలు లాడు తీక్ష్ణకుశాగ్రమట్టి
కామన యేదేని కలదేమొ అచట?

కచుడు:

వాంఛావశేష మావంతయు లేదు
చరితార్థమైనది జన్మ యీ నాడు.

దేవయాని:

సుఖివి ముజ్జగముల సురలోక మింక
పొమ్మని పనివిూద; పొందుము బహుమ
తుల నుచ్చైరమున; సంతోష నాదాలు
పొలయు స్వర్గమ్మున; లలితస్వరాల
మొఱయు మంగళ శంఖములు; సురాంగనలు
నందన మందార మందప్వాదపుజ
కోసితెచ్చిన పూలగుత్తుల జల్లు
కురిపింపగలరు నిశిరమున; పక్షి
కల కంఠముల కిన్నరులు నచ్చరలు నొ
నర్తురి 'హాలూధ్వని'—అబ్బ
బ్రాహ్మణుడ!
నీవారులేని విదేశాన కఠిన
పఠనమ్మునగ కష్టపడుచు కాలమ్ము
గడపి నాడవు.
సుఖకరముగనే పొమ్ము

భావింపజేసి, ప్రవాస ఖేదమ్ము
వారింప నిచట నెవ్వారలు గలరు?
నిలుపేద గుడిసె నుండిన వానితోన
అతిథి నోపినయంత అర్చించినాము.
అగుగాని, స్వర్గ సౌఖ్య మ్మెట్లు వచ్చు?
నిర్మల సురకామినీ ముఖాలేవి
యిక్కడ?
అతిథి సత్కృతి సేయునెడల
దొసగు లేవైనను దొరలినవేమొ!
మరచి పొమ్మవియెల్ల సురలోకమునకు
చనిన తర్వాత, కచా—

కచుడు:

దేవయాని!
సెలవిమ్ము మిసిమి నవ్వొలుక దాసునకు

దేవయాని:

నవ్వ మాటేటికి నా చెలికాడ?
ఇది సురలోక మంచెంచితి వేమి?
హృదయాంతరమున గ్రుచ్చిన వాంఛయొకటి
పువ్వన పురువునా పొడుచుచు నుండ
ముడిగిన తామర కడ తమిగొన్న
తేటిసారెకు చుట్టు తిరుగుచున్నట్టు
వాంఛ వాంఛిత మంటి వందురు చూడ
సుఖమేగ నాస్మృతి శూన్య గేహమున
నొంటిగ నిట్టూర్పుచున్నది—ఇచట
నవ్వ సులువుగ వచ్చునది కాదు సఖుడ
వెళ్ళిరా నీకయి వేచియుందురు సు
రులు, కాలయాపనవలదు:—

అక్కైన
పోయెదవా సఖా? మూడు మాటలన
వెయ్యేళ్ళ నేస్త మీవిధముగ ముగిసి
పోయెనా త్రుటిలోన?

కచుడు:

నాయందు దోష
మేమున్న దిందులో

దేవయాని:

ఏమున్నదవుడు!—
యౌవన సుందరి యీవేయి యేండ్లు
చల్లని నీడల నమకూర్చె నీకు;
చివురుల రవళి పక్షిగణ కూజితము
వినిపించినది. నేడు వీని నన్నిటిని
విడనాడి చల్లగా వెడలి పోయెదవ?
వనమున తరులెల్ల వాడిపోయినవి.
వెతమున్గ నోయన విపినంపు నీడ
చిమ్మ చీకటి గ్రమ్మె—శీర్ణ పత్రములు
రాలుచున్నవి, గాలి గోలున యేడ్చె—
నీవేమొ చిరునవ్వు మోవిపై దొలుక
వెడలుచున్నాడవు, వేకువగన్న
సుఖమయ స్వప్నమ్ము చొప్పున—

కచుడు:

దేవి
యీవనభూమి భావింతు తల్లి నిగ
ఇట నూత్న జన్మ ప్రాప్తించెను నాకు.
శాశ్వత ప్రేమ సంస్మరియించువాడ—
నని ననాదరమెప్ప డొనరింపబోను

దేవయాని:

ఆలమేపుచు మఱ్ఱి యరుగున జేరి
మండు టెండల మట్ట మధ్యాహ్నవేళ
నిద్రించుచుంటివి, నెనరున మఱ్ఱి
తన నీడలం గప్పి తలిరు వీవనల
విసురుచు సుఖ సుప్తి యొసగుచు నుండె.
పోదువు లెమ్ము — ఈపాద పస్థలిని
కాసేపు కూర్చుండి నీసహచరుని
తో సంప్రతింపుము — తొందరపడకు
ఈయింత తడవు మీ యింద్రలోకమ్ము
నకు నష్టమేమి సంధానించ గలదు?

కచుడు:

చిరకాల పరిణత స్నేహమీ తరువు,
వీడ్కోను వేళ నవీన మూర్తులను
కన్నదు చున్నది. కమ్మనివలపు
బలిసిన స్మృతి పాశముల పారిపోవు
నేస్తుని గట్టిగా నిల వేయుచుండ —
అశ్రితమిత్ర వృక్షాధిపా! కచుని
వందన శతముల నందుకోవయ్యా —

నీ నీడ నలత చెందిన పాంథులెంద
రో విశ్రమింతు, రంతే వాసులెంద
రో నీ ప్రశాంత కారుణ్య సంఛాయ
దారల గూర్చుండి చదువుకో గలరు —
ప్రొద్దుట ముని కుమారులు నీటమున్గి
వచ్చి నీ కొమ్మల పయి తడి బట్ట
లార వేయుదురు, గోపాల బాలకులు
నీ నీడ నాటలెన్నో నాడు కొంద్రు —
ఈకొత్త నేస్తుల మాకసందడిని
మునిగి నీపాత మిత్రుని మఱవకుము

దేవయాని:

మన హోమధేనువు మరచి పోకయ్య
అమృతముం ద్రావి మదాంధత గొనకు —

కచుడు:

అమృతమ్ము కంటె యీ యావుపాలెంతో
మహితమైనది దీని మంగళవదన
మీక్షింపగా శమియించు పాపములు
చల్లని చూపుల జల్లు గోమాత
నలత యాకలి దప్పియను మాటమరచి
కనిపెట్టి యుంటి కీకారణ్య మందు ;
తృణయుత స్రోతస్వినీ తీరభూమి
మేపుచుంటిని దినమెల్ల ; గట్టులను
చిక్కని మెత్తని చివురు పచ్చికల
కడుపార మేసి పెక్కునవు టలంత
తరుతల మెల్లన దరిసి దూర్వాస
నమున విశ్రమియించి, నెమరు వేయుచును
శాంత దృష్టుల కృతజ్ఞత కూర్మికలిమి
పెనగొన నన్ను సంప్రీతి వీక్షించు.
కొన నాలుకను చేయిగొని నాకుచుండు
పట్టిగోమాత స్నిగ్ధాక్షి వీక్షణలు
చిందు కాయమ్ము రాణించు ముచ్చటల
కుచ్చుతోకను మనఃకుమార మందెపుడు
దాచియుంతును, సర్వదాస్మరియింతు.

దేవయాని:

పరిగాని, — కలరవముల ప్రవహించు
మన వేణుమతిని నెమ్మదినుంచుకొమ్ము.

కచుడు:

పూబాదలందూరిపోవుచు మధుర
మంజుల కల గానరంజితమ్మగుచు
పల్లెపడుచునువోలె పరువెత్తునీమె
సేవ జేసితి ; ప్రవాసావసరాన
చేదోడుగానున్న చెలి వేణుమతిని
మఱతునా ?

దేవయాని:

నేస్తుడా వరగృహావాస
ఖేదమ్ము మరపింప నీదండ నిలిచి
రేయింబవళ్లు, కూర్చిన చెల్మికత్తె
యెవరైన నున్నదా యీ ప్రవాసమున ?—
అయ్యో ! అడియాస !

కచుడు:

ఆయమ పేరునాడు
చిరజీవితమున మిశ్రితమయిపోయె.

దేవయాని:

అలనాడు నీవిట కరుదెంచినట్టి
వలనెల్ల తలపున పరువెత్తునిపుడు —
తరుణ వయస్సు, పాండుర తనుదీప్తి,
దివ్యతేజస్సు చిందెడు ముద్దుమోము,
నుదుట గంధపుపూత, యెదపూలమాల,
పట్టుపుట్టము, కను పంచలమోవి
ముంగల చిరునవ్వు మొలకలు — వెలుగ
విప్రకిశోర మీవీ పూలతోట
కేతెంచి నిల్చితివి—

కచుడు:

ఉషస్స్నాన
మపుడపుడే చేసి యార్ద్రకేశముల
వలి వలిపముగట్టి, మిలమిల మెఱయు
నుషవోలె పూబుట్ట నొకచేతబట్టి
ఒంటిగా విరుల కోయుచు నుంటివిచట
దేవార్చనముకై ; దేవి నమోస్తు
టంచని చెప్పితి ; అలతనీకేల
పూలగోయగ నాజ్ఞపుత్తెంచుమంటి

దేవయాని:

విస్మితురాలనై వింటి నీ తెరగు
వినయమ్ముతో నీ విట్లంటివపుడు:
'మీపితృపాద సమీపమ్మునందు
విద్యార్జనము సేయ వెడలివచ్చితిని
సురగురు పుత్రుడ కరుణించు దేవి'

కచుడు:

తటపటాయించితి దానవగురువు
వేల్పుల వాడనక వెడలించునేమొ!

దేవయాని:

అపుడె వెళ్ళితి తండ్రియంతికమునకు
'ఒక్కయర్థన' అని యొయ్యననంటి
నాతలనిమురుచు నయగార మొప్ప —
'చిట్టితల్లీ చెప్పవేమి నేదైన'
యని తండ్రి. 'సురగురు నందనుడిటకు
విద్యార్థియై వచ్చె విన్నప' మంటి —
అదియెంత కాలమో యయ్యెను, కాని
ఉదయాన జరిగినట్లున్నది చూడ.

కచుడు:

చలమున మూడుతూరులు దానవాళి
నన్ను చంపెను - నీవు నా ప్రాణములను
మరలించితివి దయాపరవశవగుచు —
ఆమాట మనసున నే మాటుకొంటి;
నే కృతజ్ఞుడ నౌదు నెల్లకాలమ్ము.

దేవయాని:

ఎవరికి కావలె నీకృతజ్ఞతలు!
మరచిపో! వగవ రెవ్వరు; నే నొసర్చి
నట్టి మేలెల్ల పాసయిపోవనిమ్ము.
ఇచ్చిపుచ్చుకొనంగ నే నిచ్చగింప.
ఆ కృతజ్ఞతమాట అట్లుంచి వినుము:
మనసున నే సుఖస్మరణయు లేద?
ఆనందగీతి యేదైన నీయంత
రమ్యదినమ్మున రంజించ లేద? —
సాయంతనమ్మోటి చాయల నున్న
తోటలో కూర్చుండి పాఠాలు చదువు
చుండ నేనో కైన నిండు టెకంద

పులకాంకురమ్ముల పొంగిపోలేద?
పూవులపొదలు సంధ్యావియత్తలము
వలపుటూర్పుల వలపులు చింద లేద?
ఇట్టి సుఖస్మృతు లేవైన నున్న
జ్ఞాపకముంచుకో! నాపట్లకృతము
దవ్వులనుంచుము. తరుణుడా! యిచట
నేపాటియేని నీయెడదకు హాయి
చేకూర్చెనా? కళ్లు చెమరుపనిండు
మనసున నీ లేమ కనిపించె నంద
చందాల రాశిగా చక్కని దంచు
నిట్టి వల్వనుగట్టి నట్టియే వనిత
నైన కనుంగొని యభినుతించితివ?
—ఇట్టి సుఖస్మృతు లేవైన నున్న
తలపోసుకొను తిరుబడి యున్నయపుడు
దివిజ లోకమ్మున దేవకుమార -
అంతరాళమ్మెల్ల నాషాఢ నీల
జటలు నాజలదముల్ జడివట్టి వాన
గురియ న నధ్యాయముల పనిలేక
కూరు చున్నప్పుడు కోడెతలంపు
బరువులు నీతపోవనసీమ నెన్ని
దినములు నీగుండె తిని వేసినవియొ?
ఈ విపినస్థలి నెన్నిదినాలు
వంత లేలేని వాసంత యౌవనము
మోదతరంగ సమ్ముగ్ధమై పొంగి
గానము సేయ నుత్కంఠ వాహినులు
తీవెల నాకుల పూవుల కనుల
పొంగిపోయి, ఒకొక్క పొరలిక నిన్ను
నానందమున తేలి యాడించ నవియొ?
ఉషసు, వెన్నెల, పూవు టూర్పుల క్రిక్కి-
రిసిన యమానిశారీతు లీవనుల
నీ జీవితమ్మున నెనసి పెనంగి
సుఖ దుఃఖములనెన్ని సాక్కిపోయినవో?
తలపున నొకసారి కలయ గన్గొనుము.
ఉషయొ? సంజయొ? ముగ్ధనిశయొ, సంతసమొ!
సుఖమొ? యెదో ఒక ముఖమొ?-అవ్వాని
లోనెదో నీలోన లీనమై శాశ్వ-
తమ్ముగా రాత్రిం దివమ్ములు చెదని

చిత్తరువేదైన సృష్టించ లేద?
ఉపకార మొక్కటేనా ఉన్నదింక ?
చెలువము లేద? ఏవలపును లేద ?
ఇం కేదియును లేద? ఏమాయె సఖుడ ?

కచుడు:

ఏదింక కలదో వచింపగా రాదు –
హృదయ రక్తమున సమ్మిశ్రితమైన
దెబ్బవలె వెలికి చూపింతును చెలియ ;

దేవయాని:

తెలిసికొంటిని సఖా! తేట తెల్లముగ –
కనురెప్ప పాటులు కంపించిపోయి
హృదయేక్షణమ్మున నెన్ని రూపాల్ల
కనుగొంటి నీమది; కనుకనే నేటి
యీ చెలి యలుక; వసించు మిచ్చటనె!
వెడలిపోకుము. కీర్తి వి భవమ్ము సందు
హాయిలే, దీయేటి చాయల జేరి
మన మిద్దఱమును నూతన దివమ్మొకటి
సృష్టించుకొని ఒరులెవ్వరు లేని
కాననచ్ఛాయల కరగి పోవుదము.
కలికితోచని కలంతలు లేని లేమె
డందలు రెండు కట్టాయితమ్ములయి
సర్వబాహ్య ప్రపంచము విస్మరించు
గావుత సఖుడ నే కనిపెట్టి నాను
నీగుట్టు –

కచుడు:

దేవయానీ కాదు, కాదు!

దేవయాని:

కాదు ? ఫో—వట్టిదగా! నీ మనసు
చూడలేదా నేను ? గూఢమైయున్న
నీ ప్రేమ తెలుగనా ? నేస్తుడా – వికసి
తమ్మైన కుసుమమే తలిరుజొంపముల
'దాచిన మాత్రనే దాగునా వలపు?
మొగమెత్తినపుడు, కందొగవిరిసినపుడు,
నాస్వరమ్మును విన్ననాడు – నీమొకద
ప్రతియంగకము కంపనమొందు లేద
పరికించితినిదాని, దొరికిపోయితివి
నాకుబందీవయినావు నిశ్చయము –
తప్పించుకోలేవు తన్వంగి నింక –
దొరయిక పై సురేంద్రుడుకాదు – నేను –

కచుడు:

తోయ్యలియిందుకా వెయ్యేండ్లుదైత్య
పరిసరమ్ములపడ్డ పాట్లెల్ల?

దేవయాని:

ఏల
కారాదు ? చదువునకై మాత్రమేన
జగమున జీవులు వగ చెందు టెల్ల?
వనితకై యెవరు తపము సేయలేద ?
పత్నీవరమును సంపాదింపదలచి
తపతికోసము ఖరధాముని సూర్య
గనుగొందు నా హోరమునుమాని ఘోర
సాధన సేయడో సంవరణుండు ?
చదువొక్కటే కష్టసాధ్యమా? ప్రేమ
ఊరకే దొరకునా? ఓపికపట్టి
వెయ్యేళ్లు దేనికై వెతజెందినావో
అదియెఱుంగవు నీవు – చదువొకప్రక్క
నే నొకప్రక్కగా నిలుచుంటిమోయి!
విద్యవైపే కపరి వెలది నన్నొక్క
పరి, పరికింపుచు సురసురపడితి
ఎన్నాళ్లుగా నటు నిటు కొట్టుకొనుచు
మమ్మిద్దఱను సమానమ్ముగ మదిని
ఆరాధనము సేసినాడవు ; నేడు
మే మొకపట్టున మెచ్చి వరించి
చేపట్టుమనివచ్చి చేరితిమింక
ఒకరిని వరియించి యొకరిని విడువ
సమయమ్ము వచ్చెను – సఖుడ! అధ్యయన
మున లేదు సుఖము, కీర్తిని లేదు హాయి
దేవయానీ నీవె దేహముంగొన్న
సిద్ధివి, 'నిన్ వరించితి' నంచు చిటుక
తెగువతో వచియించితేని, యేతుతియు
కలుగదు ; దీనసిగ్గిలపని లేదు.

ఎలనాగ యెడదవేయేడులపాటు
పని చేసి సాధించవలసినధనము.

కచుడు:

దేవసన్నిధిని ప్రతిజ్ఞ గైకొన్న
వాడ 'సంజీవనీప్రథిత విద్యను గ
డించి స్వర్గమునకే తెంచెద' నంచు.
అందుకై వచ్చితి, నంతరాంతరము
నందున్నదే అది—అబ్బ! యీనాడు
నెఱవేఱినది! యింక చరితార్థమయ్యె
నాజన్మ; యిప్పట్ల నాకయిదేని
గాని యపేక్షించు కామన లేదు -

దేవయాని:

ఛీ అబద్ధికుడా ఛీ! ఒక్కవిద్య
నే కోరినాడవా? ఈ గురుకులము
నందొక విద్యార్థివై యేకతమున
శాస్త్రమ్ములందె వీక్షణములనిల్పి
పవలురాతిరి చదువందెనిమగ్ను
డైతివా? మరియన్ని త్యజియించినావ?
పాఠశాలకుబోక పైపైనివనుల
వెంబడి దిరుగుచు విరులను గోసి
హారముల్ గూర్చి నిత్యము దరహాస
వికసితాస్యుడవయి విడుపిని కాని
నాకేల యొసగితి వోకామ కేత?
విద్యార్థియగు వానివృత్తి యిదేన?
దారుణమైన నీ తపమిదియేన?
ఉదయ మనధ్యాయముల పూలబుట్ట
గైకొని నేముందు గన్పడి వంత
పుస్తకమ్మావల పోద్రోసి వచ్చి
మంచు చిన్కుల తడియంచులనున్న
విరిసిన విరులను కురిపించి తేల?
సంజల పాదుల జలములు వోసి
బడలినయపుడు నావయి దయచూపి
చెట్లకు నీరేల చిలుక చిలికించితివి?
తనపాఠములను చింతన సేసికొనక
మేత నీర్వెట్టి నా మృగశాబకమ్ము
ప్రేమతో లాలించి పెంచితి వేల?
మునిమాపు చీకటి ముంచుకవచ్చు
పట్టున నిశ్శబ్ద వాహినీ తీర
మునగూరుచుండి నాకను లరమోడ్చి
మిసిమి చాయలదేలు పసియాకులట్టు
లవశమైయుండ నీ యమర గానమ్ము
వినిపించి వినిపించి తనియించి తేల?
విద్యకోసము వచ్చి విబుధ చాతుర్య
మెలయించి మనసు దొంగిలి నాడవేల?
నన్నులో జేసుక నాతండ్రి మనసు
నం జొచ్చి పనితీరి నంతనె యిపుడు
చేసిన మేలునే చింతింతు నంచు
నొక చిన్నమాట నా మొకమున విసిరి
పోవుచున్నాడవు - భూపతి జూచి
వాంఛ తీరినయర్థి, వాకిట నున్న
కావలివాని కో కాసిచ్చి నట్టు!

కచుడు:

అబ్బ మానినులెంత అభిమాన వతులు!
నిజము విన్నంతన నీకేటి హాయి?
సత్యమ్ము నేను వంచన సేయలేదు.
కల్ల కపటములేక యుల్లమ్ము విరియ
నీకు సమ్మోదమ్ము చేకూర్చినాడ
పనులొనర్చుట నెట్టి పాపమేయున్న
దానికి విధిశాస్తి దయసేసినాడు
ఆమాట లికనేల? అత్యంత మొక్క
నాకుమాత్రమె చెందినట్టి నాయెడద
తెలిసిన ముల్లోకముల నెవ్వరికిని
లాభము లేదు — ఏలా చెప్పమనెదు?
వలచితినో లేదా? వాదింపువల్ల
ఫలమేమి? ఇంతకు పనిపూర్తియయ్యె!
సురలోక మికమీద నరకమ్ము వోలె
కనిపింపనీ!— క్షతగాత్ర మైనట్టి

హృదయము నాలికమది వగగుంది చిక్క
యౌవనాంతర మందా పద్మసీ!-దగ్ధ
హృదయ మధ్యమున నాచిర కాంతుమెల్ల
వేళల రగులనీ!-వేసటమైన
నైమైనగాని పోమెద తప్పకుండ
సుఖశూన్యమైన యీసుర ధామమునకు!
దివిజులకెల్ల నీ దివ్యసంజీవి
నీ విద్యచే నవదేవత్వమొసగి
నపుడు నా జన్మము సార్థకమగును.
అంతటివరకు నా కోయినిగూర్చి
తలపోసుకొనజాల - తరుణీక్షమించు
క్షమియించు దోసగుల క్షమియించుమన్న -

దే వ యా ని :

నామది క్షమయేది నా క నివాసి ?
కఠిన వజ్రము చేసి కాల్చితివీసుద
తీ హృదయమ్మును దేవబ్రాహ్మణుడ!
వెళ్ళిపొమ్మిక దివో వేశ్మకు మహిత
గౌరవమ్మున ; నిజకార్యప్రకర్ష
పులకించి వగలెల్ల పొద్రోలుకొమ్ము.
నాకేమి కార్యమున్నది యింక నిచట!
విఫలమీ దగ్ధ జీవితమునందింక
నేమున్నది? - ఎవ్వరికిందు గౌరవము?
ఈ కాననమ్మున నేకాకినగుచు
నేమిటినెంచక, యేయాశలేక,
యెందుకో తెలియక, యే దలవంచు
కొని పడియుండెద ; నే ప్రక్క కనుల
మరలించినను వేయితలపులు మూడు
లట్టుగుచ్చుకొను ; గుండెలం జేరుకొన్న
సిగ్గుసారెకు విమసిక్తదంష్ట్రికల
కలుచుచునుండు—

ఛీకరుణావిహీన

పాంథుడా యిటకేలవచ్చితివీవు ?
నా జీవితోప వనచ్ఛాయగొంత
సేపు విశ్రమియించి, జీవనసౌఖ్య
సుమములు గిల్లి దామము నొక్కసూత్ర
మునగూర్చితివి. నీవు చనియెడివేళ
దాని నీగళమున ధరియించుకొనక
యే హృద్యభావమున నాయింతమాత్రమ్ము
రెండుగా పుటుకున త్రెంచివేసితివి.
ధూళిలో దొరలించి గాలికివదిలి
నీదారినీవు పోనేపోవుచుంటి
వీజీవితమహత్వ మెల్లనుమట్టి
పాలుసేసితివి.

శాపమిత్తునీకు.

ఎందుకై నన్నవహేళచేసితివో
ఆవిద్యనీకు సమగ్రమున్నటికి
కాకుండుగాత; నీకది భారమాత్ర
మైయుండు, నీకు భోగార్హము కాదు.
నేర్పుటకేకాని నీవు ప్రయోగ
మొనరింప నావిద్య యొనరదు పొమ్ము -

క చు డు :

నేవరమ్మిచ్చెద నీకు - "సుఖోస్తు
మహితగౌరవ భాజమానవై యెల్ల
యిడుముల విస్మరియింతువుగాక."

ఖర సాహిత్య సమీక్ష

"శ్రీ వాత్సవ"

ఖరనామసంవత్సరం కరువులకు ప్రసిద్ధి. ఆ ప్రసిద్ధికి లోటు రానీయకుండా ఈ సంవత్సరంకూడా ఎక్కడచూచినా కరువుపరిస్థితులే ఎదురయ్యాయి. ప్రపంచమంతటా యుద్ధభయం ఆవరించి ఎవరి మనస్సులోనూ శాంతి లేకుండా చేసింది. దానికి తోడు కృత్రిమవాతావరణం; జీవితావసర వస్తువులకు ధరలు పెరిగిపోయి జన సామాన్యం తమ కొలది రాబడితో సరిదిద్దుకోలేక ఉక్కిరి బిక్కిరవుతున్నారు. పెద్ద పెద్ద రాజ్యాలమధ్య పోటీలూ, ఆయుధ సమీకరణలూ, యుద్ధసన్నాహాలు ఒకరిమీద ఒకరి పోటీతో సాగుతూనే ఉన్నవి. ఈ సందర్భంలో చాల దేశాలలో ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వాలు మారిపోయాయి. కొత్త ఆర్థికవిధానాలు పేరు చెప్పి ఏమీ అమలుపరచలేని అభ్యుదయ పక్షాలకంటె, ఏదో మంచిదారిలో పెట్టి జీవనసమస్యలు కొంతవరకయినా తీర్చగలరనే విశ్వాసంగల పక్షాలవారినే ప్రజలు ఎన్నుకొన్నారు. బ్రిటనులో, ఆస్ట్రేలియాలో, న్యూజిలెండులో ప్రభుత్వాలు చేతులు మారాయి. తూర్పుదేశాలలో యుద్ధబాధలకు తోడు, తిండి బట్టల కరువు సాగుతూనే ఉంది. ప్రజలంతా అట్టుడికినట్టు ఉడికి పోతున్నారు. మధ్యప్రాచ్యంలో పర్షియా నూనెగనులలోంచి బయలుదేరిన బడబానలం చల్లారలేదు. ఈజిప్టులో సూయెజుకాలువగురించిన కలహంకూడా శాంతించలేదు. ఎక్కడచూచినా అశాంతి, అరాచకం నగ్నతాండవం కావిస్తూఉన్నాయి. ఈ సమయంలో బ్రిటిష సింహాసనాధిపతి పరమపదించాడు. ఒక స్త్రీకి ఆ పదవి సంక్రమించింది.

మన ప్రజలలో ఇటు అమెరికనుల పూంజీవాదమూ, రష్యావారి సామ్యవాదమూ కలవరం కలిగిస్తున్నాయి. ఈ వాదాలయొక్క ప్రాముఖ్యం మన ప్రజలకు తెలిసినా తెలియకపోయినా ఏదో ఒకవైపుకు బలంగా ఆకర్షణ పొందుతూనేఉన్నారు. ఈ సంగతి యీ సంవత్సరం జరిగిన యెన్నికల్లో స్పష్టమయింది. ఎన్ని పక్షాలవారు పోటీచేసినా—మొత్తంమీద ప్రజలయొక్క అవసరాలు తీర్చగలవారినే వోటర్లు ఎన్నుకున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఓటర్లు తాము పడుతూఉన్న నానాకష్టాలూ తీర్చగలరని చెప్పినవారినే ఎన్నుకొని పంపారు. సంవత్సరం పూర్తి అయ్యేటప్పటికి రాజకీయ సమస్యలలాగే ఆర్థిక సమస్యలు కూడా పరిష్కారంకాకుండాఉన్నవి, తిండి, బట్టతోపాటు నీటికి కూడా కరువు ఏర్పడి కటకటలాడిస్తోంది. రాయలసీమలోని భయంకరకాటకం పేదజనాన్ని బెంబేలుపెడుతూనే ఉంది. తెలంగాణాలో రాజకీయాలు ఎటు మారినా సామాన్యమానవుడి నిత్యకష్టాలు దూరమయ్యే శుభసమయం ఇంతట్లో వచ్చేటట్టుగా లేదు.

ఇంత దుస్థితిలో కూడా తెలుగువాడు నిరాశావాది కాడు. ముందు రానున్న భూలోకస్వర్గాన్ని ఊహించుకొని కలలు కంటూనే ఉంటాడు. ఆశాసౌధాలు నిర్మించుకొంటూనే ఉంటాడు. నిండుజీవితం జీవిస్తానే ఉంటాడు. వెలుపలి ప్రపంచంలో ఇంత భీభత్సమైన పరిస్థితులుంటే మన కవులు రామాయణం, మహాభారతం తిరుగ వ్రాస్తున్నారు. జరిగిపోయిన చారిత్రిక ఘనతలను ఉగ్గడించుకొని సంతసిస్తూఉన్నారు. వసంతాలను గ్రీష్మాలను వర్ణించి ఆనందిస్తున్నారు.

ప్రకృతిలో పరధ్యానం చేసే కవులు కొందరుంటే ప్రణయంలో నిమగ్నులయ్యేవారు కొందరు. ప్రేమ కవిత్వాలూ భావకవిత్వాలూ పాతబడిపోయాయని ఎంత ఘోషన చేస్తున్నా ఈ కాలంలో కూడా ప్రణయగీతాలు వ్రాసేవారు లేకపోలేదు. "పూలలో జ్వాలలు" తెరిచిచూడండి.

> నాకు నీ యింటి వెనుక పున్నాగ పూచె
> నేను నీ యింటిముందు కన్నెజాజి జేసె
> సారచారు శృంగార మందారకుసుమ
> అరుణ తరుణప్రభాత భాస్కరసమమ్ము
> అంత చల్లని నీ గుండె యందదేల
> కోప మగ్ని కీలామాలికోపమమ్ము
> ఇంత చల్లని ఈ పూలచెంత ఏల
> పెకలివచ్చు పతోజాల విచ్చుదనయు......దాశరథి.

ఇవిగాక పూర్వధోరణి కథాకావ్యాలు వ్రాసేవారున్నారు. ఈ కావ్యాలలో రీతి, శయ్యా పాకములను తాత్కాలికంగా ఆకర్షిస్తాయి తప్ప చెప్పదగిన విశేషం ఏమీ ఉండదు. కరుణశ్రీ రచించిన వనభారతంకృతిలో కర్ణుని గూర్చి కుంతి అంటున్నది. వినండి—

> "చిన్ని పెదవుల ముత్యాలు చిందిపడగ
> కలకలమటంచు నవ్వునే గాని కన్న
> అమ్మ కష్టము తన యదృష్టమ్ము గూడ
> నెరుగ డింతయు నా యమాయకపు బిడ్డ."

ఇదే పద్ధతి కథాఖండికల సంపుటిగా వెలువడిన మరొక మంచి కావ్యం ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి 'దక్షారామము'. ఇది కొడాలివారి హంపీక్షేత్రము విధాన చక్కని యితివృత్తాలతో చక్కని పద్యాలతో కూర్చబడింది.

దక్షారామంలో బ్రహ్మసూత్రాలు రచించిన వ్యాసుణ్ణి చూడండి—

> ముదిరిన గాంభీర్యముద్రలో ధర్మజు
> పౌరుష గర్వసత్త్వములు లోనను
> చూచిన చూపులో తెచ్చి పెట్టెడు వాసు
> దేవుని రాజనీతిజ్ఞ గరిమ
> వంచిన కనుబొమ్మవంపు పుక్కిట బట్టు
> పూరిత. గాండీవ ధన్వశోభ
> కలిగిన కడగంటి మలుపులో నిల్చెను పాం
> చాలి వెనుక పోకనీలిశోభ
> ఎత్తిన శిరమ్ము సొగసులో మాత్తుకొనెను
> [illegible] గుణరాజమణి యభిమాన కళిక

భావనాభార భరిత మహోన్నతం శిరము
వడచి వచ్చెడి భారతామ్నాయ సేమ !"

ఇంక అభ్యుదయ కవులమని, స్వేచ్ఛాఛందస్సులో వ్రాస్తూ ఉన్న కవులలో చాలమంది సినిమారంగంలోకి చేరుకున్నారు. వారు నిరసించిన 'వెన్నెల' 'వసంతం' 'ప్రేమ' ఇటువంటి పద సామగ్రితో అర్థంలేని పాటలు కూర్చక తప్పనిసరి అయింది. వీరిలో కృష్ణశాస్త్రి గారి కవిత సినిమాలో ఎలాగ రాణించిందీ తెలిసిందే. శ్రీ శ్రీ ని సినిమా మీ కవిత్వానికి చరమసంగీతం పాడినట్టేనా అని అడిగితే అలాగని ఎందుకనుకోవాలి, సినిమాలో కవితా వ్యాసంగానికి మరింత అవకాశం ఉందని చెప్పారు. తాను కవితా చమత్కృతి వదలిపెట్టనియ్యలేదని వ్రాయబోయే కొత్తకావ్యాల శీర్షికలు చెప్పి ఊటలూరిస్తున్నారు. శ్రీ శ్రీ ని అనుసరిస్తూ ఇంచుమించు అతనికి అపరావతారంగా బయలుదేరిన 'ఆరుద్ర' అడపాదడపా ఏవో వ్రాస్తూనే ఉన్నారు. 'జిగ్గ మంగేసు భాషితమ్' అని 'ఉద్గీథ' అని రెండు ఉత్తమకావ్యాలు రచించాడు. రెండవకావ్యంలో అయోమయంగా ఉన్న ప్రకృతిని చూచి పురుషుడు ప్రశ్నిస్తాడు. ప్రకృతివిలాసాలకు ముగ్ధుడైన పురుషుడికి ఆ లీలలు చిత్రవిచిత్రంగా పరిణమించి ఆశ్చర్యంతో విముగ్ధుణ్ణి చేస్తాయి. వేదంలోలాగ అతని హృదయంలో కోలాహలం బయలుదేరుతుంది. ఏవో అడుగుతాడు.

ఎడదలో మబ్బు క్రమ్మి
మెదడులో గాలి రేగి
వైశాల్య సీమలో
చెలరేగను ప్రశ్నలవాన
గాలివాన హోరులోన
కారణాల కలరుతాలు
చెవినిబడవు వినబడవు
జన్మించెను తొలినాడే
ప్రశ్నించెను నరుని మెదడు
నువ్వెవరవు ? నే నెవణ్ణి
ఎవరివల్ల సృష్టి పుట్టె

* * * *

గుచ్చిగుచ్చి అడిగే ప్రశ్నల తాకం తెవులకి
పరిపోయే కారణాలతాకం కప్పలు
ఎక్కడ ఉన్నవి
ఏ గహ్వరాలు దాచిపెట్టే
గోడవుల్లకు వేసుకున్నవి
కస్త్వం ? కోహం ? కుత ఆగాతా ఇయం సృష్టిః

పూర్వకవుల్ని కలవరపరచినట్టే ప్రకృతి యీనాటి కవుల్ని కూడా కలవరపెట్టింది. ఈ ప్రకృతి కలవరంలోంచి మానవుల బాధలూ ఆశలూ ఈ కవులు చదువుతారు. కె. వి. రమణారెడ్డి వ్రాసిన 'అడవి' అనే కావ్యంలో ఈ ప్రకృతే జీవితం.

బ్రతుకు అతుకుబొంత
జగము ఇరులకంత

అంటాడు. ఆగ్రహపడతాడు. సంఘాన్ని దుయ్యబట్టుతుంటాడు.

- పూదియలు కురిసిన కేసరాలకొప్పులను
  కనికారం లేక కోసిన మంగలికత్తిని
  తుడిచ వినుక కాపించే పురాణాన్ని
  పిడికిలలో కొల్పమని పిలుస్తున్నాను.

ముగ్గురునలుగురు యోగిణీతాల మధుకలశాలను
రోగాల మురికి కాలువలు చేసి
ద్రోహాన్ని నిందిస్తున్నాను నేను
మనుషులు మనుషులుగా బతికమంటాను
సమనీతిని బోధించేవాళ్ళను చిత్కరింతాను.

అని చెప్పి—

'అలకా పురానికీ
అగా జనానికీ
ఇది సమరసంపులం' అని చెప్పి
'వాదంలోనుంచి వాదిపుడుతుంది
వాదిలోనుంచి స్వేచ్ఛపుడుతుంది
స్వేచ్ఛలోనుంచి ఆత్మ్యపరుడు
పూర్ణమానవుడు పుడతాడు' అని ఆశిస్తాడు
పొలం చదును చేద్దాం, నేల పదునవుతుంది
వర్షం పడుతుంది : అదను దొరుకుతుంది
విత్తులు సిద్ధం చేద్దాం
నర రత్నకు డొకడొస్తాడు
అని రానున్నదానిని గూర్చి నమ్ముతాడు.

ఈ ధోరణికవులు అందరూ ఆశావాదులే. గతాన్ని విస్మరించినా భవిష్యత్తులో బంగారు నిర్మించమంటారు.

మంచువంటిది గతం
మళ్లా కనిపించదు
వెనక్కి చూడు మరి
వెళిపోయిందపుడో
నీలో కుసుమించిన పూలను చిదిమేసి
గతం వెళిపోయింది స్మృతిగర్భంలోనికి
చిరస్మృతుల ముట్టడి
చెరపెడుతోంది నిన్ను
మళ్లించు రథాన్ని
మనుషు లున్నచోటికి

"కాలం విలువైనది, విలువైనది బ్రతుకు"......నార్ల చిరంజీవి. కొత్తకవులలో బలమైన ఆలోచనలు లేపే కవిత్వం వ్రాస్తున్నవాడు. 'బైరాగి' ఈయన రచించిన "నూతిలో గొంతుకలు" "పలాయనం" పీడిత బాధితప్రజల ఆక్రందనాలకు స్వరపేటికలు. 'పలాయనం' గీతికాసంపుటిగా హిందీలో కూడా తనే స్వయంగా అనువదించి – సహృదయులందరిచేత మెప్పులు పొందారు. టి. యస్. ఇలియట్ వ్రాసిన అనేక గీతికలకు యీయన తేటతెలుగులో అనువాదాలు కూడా చేశారు. వీరిలాగే మరికొందరు యువకులు కొత్త ఛందస్సులతో, కొత్త భావాలతో ప్రయోగాలు చేస్తున్నారు. కాని ప్రస్తుతం వెలువడుతూవున్న నూతన కావ్యగీతికలు - ఒక్క తెలుగులోనే కాదు అన్ని భాషలలోనూ - అర్థరహితంగానూ అయోమయంగానూ ఉంటున్నవని పెద్దఆరోపణ. దీనినిగూర్చి ఒక ప్రసిద్ధ ఆంగ్లదినపత్రికలో వాగ్వాదాలు జరిగాయి. నేటి కవులు-తమ ఉపమానాలూ రూపకాలూ యథార్థంకానివి తీసుకొంటున్నారు. భాషలోగానీ ఛందస్సులో గానీ ఏ నియమాలూ పాటించకుండా కవి సమయాలూ రూఢ్యర్థాలూ ధిక్కరించి తోచిన మాటలు వాడుతున్నారు. కొత్తవి సృష్టిస్తున్నారు. పాఠకులలో భావవ్యాప్తికంటె ప్రశ్నపరంపర ప్రభవింప జేస్తున్నారు. ఇలాగ చేయడంవల్ల వారి ప్రయోజనం ఎంతవరకు నెరవేరుతుందో? వారు చెప్పదలచుకొన్న అంశాలు

స్థితం యీ విధానంలో చెప్పడంవల్ల మరుగుపడిపోవడంలేదా! అని విమర్శకుల ఫిర్యాదులు. కవి అంటాడూ, 'సంఘం ఈనాడు కల్లోలంలో ఉన్నట్టు ఉంది. ఆ సంఘానికి ప్రతినిధి కవి. ఆ సంఘంలోని అరాజకం, అశాంతి రూపం పొందించడానికి ఇలాంటి ఛందస్సులూ, భాష, రూపకాలూ వాడుతున్నాం. సంఘాన్ని తబ్బిబ్బుచేసే కార్చిచ్చులో ఏ కొంచెం వేడిమీ రచనలవల్ల మీకు కలిగినా మా కృషి ఫలించినట్టే' అని.

ప్రాత కొత్తల మధ్య బయలుదేరిన యీ సంఘర్షణలో తిరిగి గొప్ప కవులందరూ ప్రాతవిధానాలను ఆశ్రయిస్తున్నారు. ఈనాడు పాశ్చాత్య సభ్యజగత్తులో పేరుమోసిన కవులంతా పూర్వపు గ్రీకు రోమన్ పద్ధతులలో కావ్యరచన సాగిస్తున్నారు. బరువుగల పెద్ద ఛందస్సులలో గ్రీకు మహాకావ్యాలవంటివి వ్రాస్తున్నారు. అలా వ్రాసిన ఇలియట్ కవి పద్యనాటకం *Cocktail Party* గొప్ప పేరు సంపాదించింది. ఈ విధానంలోనే *Christoper Fry* అనే నాటకకర్త *Venus Observed* అనే పద్యనాటకం వ్రాసి గొప్ప ప్రఖ్యాతి సముపార్జించారు. నాటకరంగంలో కూడా కేవలం వచనంతోనే వ్రాసిన నాటకాలు పోయి పద్యాలతో కదను తొక్కించిన నాటకాలు మన్ననలందుకొంటున్నాయి. మిగతా అన్నిరంగాలలోలాగే సాహిత్యంలో కూడా ఒక చక్రం తిరిగి వచ్చింది. అరాజకం, అశాంతి ప్రబలి నీచాతినీచస్థితికి దిగిన భావవిధానంలోనుంచియే, తిరిగి దివ్యాతిదివ్యమైన ఉన్నతశిఖరాలను అందుకోగల ఉత్తమ ఆశయాలు ఉద్భవిల్లుతున్నాయి. పాశ్చాత్యప్రపంచంలో జరిగిన సరిస్థితులే మననాట కూడా తిరిగి పరిఢవిల్లగలవు అనడానికి సంశయం ఏమీ లేదు. తిరిగి కవిత్రయంవంటి కవిసత్తములు, పింగళి సూరనవంటి కల్పనానిపుణులు ప్రభవిస్తారు. కాని అది జరిగేవరకు కొంతకాలం నేడు మనం చూస్తూఉన్న స్తబ్ధతాంతరదశ అనుభవించక తప్పదు. పద్యకవితకే మూర్ధాభిషేకం చేసే కాలం పోయింది. నేడు ఎక్కడ చూచినా కవిత్వానికి ఆదరణే లేకుండా ఉంది. ఇది చూచి కవులు పద్యకవిత రచించడమే మానివేశారు. విదేశాలలో పద్యకావ్యాల ప్రకాశన బహు నష్టదాయకంగా పరిణమించింది. ఈ దుస్థితి భరింపలేక కొందరు సహృదయులు ఇంగ్లాండులో కవితోపాసకనిధి స్థాపించాలని సూచనచేశారు. అయితే ఆత్మాభిమానం కల కవులు అటువంటి సహాయక నిధివల్ల బ్రతికేకంటె అలాంటి కవితారచన చేయక పోతేనేం అని సహాయంవద్దని నిరాకరించారు. ఇటువంటి అనుభవమే మనదేశంలో కవులకు కూడా పద్యకావ్య ప్రచురణవల్ల కలుగుతుంది. మునపటివలె వారిని ఆదరించి సత్కరించే శ్రీమంతులూ లేరు; కవితాపోషకులూ లేరు. పద్యకవితే స్వాద్యవస్తువు అనే సంప్రదాయం పోయింది. నేటి ప్రజాయుగంలో చదువరులు ఎక్కువమందిని ఆకర్షించి వారి అభిమాన పాత్రులయిన వచనరచయితలకు కూడా సన్మానాదరాలు లభిస్తున్నవి.

ఈ ప్రజాయుగంలో, సంఖ్యాబలంచేత నిర్ణయాలు జరిపే సమయంలో వచనానికి గల పలుకుబడి పద్యరచనలకు లేదు. వచన రచనలో కూడా అందరికీ సులభంగా అర్థంకాగల శైలిలో ఉన్న రచనలు బహుళప్రచారం పొందుతున్నాయి. కేవలం వినోదంకోసం ఏది వ్రాసినా చెల్లుబడి అయినరోజులు కూడా గడచిపోయాయి. వస్తున్న రచనల్లో మంచిచెడ్డల వివేచన చేస్తున్నారు. ప్రయోజకత్వాన్ని అభిలషిస్తున్నారు. వినోదానికి తోడు విజ్ఞానభిక్ష అర్థిస్తున్నారు.

ఏ విషయం గురించి వ్రాసినా కూలంకషమైన పరిజ్ఞానం కోరుతున్నారు. అషామాషీ వ్రాతలు తృప్తి కలిగించడం లేదు. ఇది చూచే తెలుగుభాషాసమితి అనే సంస్థ ప్రభుత్వప్రోత్సాహంతో స్థాపించి ఒక విజ్ఞాన సర్వస్వం ప్రకటించాలని సంకల్పించారు. వెయ్యేసి పుటలు గల పన్నెండు సంపుటాలుగా ప్రచురించాలని వారి ఆశయం. ఇప్పటికి వారు ప్రచురించిన మచ్చుతునకలు చూస్తే జనసామాన్యానికి యీ భాష ధోరణి బహుదూరంలో ఉన్నట్టు తోస్తుంది. కొమర్రాజువారు ప్రారంభించి కీ. శే. జతోద్ధారకులు కొనసాగించి ప్రకటించిన సంపుటాలు వేయిరెట్లు మెరుగులుగా ఉన్నవి. ఆ విభాగంతో - ఆ శైలితో ఇదే సంస్థ ద్వారా మిగతా సంపుటాలు పూర్తిచేయడానికి ప్రజలు ప్రభుత్వం సహకరిస్తే ఒక మహత్కార్యం నెరవేరినట్లు చేయగలరు. కాని అటువంటి కలిసికట్టుతనం తెనుగువారిలో అరుదు. ప్రతి ఒక్కడూ ఒక ఉద్యమం — ప్రతిఒక్కడూ ఒక సంస్థ. ప్రతి ఒక్కడూ ఒక మహానాయకుడు.

ప్రజోపయుక్తమైన విజ్ఞానం అందజేయడానికి తెలంగాణాలో వర్ధిల్లుతూ ఉన్న ఆంధ్రసారస్వత పరిషత్తు అమూల్యమైన కృషిచేస్తూ ఉంది. వారు సైన్సుకథ అని చక్కని పుస్తకంలో సామాన్య విజ్ఞానం సరళశైలిలో అరటిపండు ఒలిచి పెట్టినట్టు వ్రాయించి ప్రకటించారు. ఆంధ్రుల సాంఘికచరిత్రగూర్చి ఇదివరలో హైదరాబాదు వాస్తవ్యులే సురవరం ప్రతాపరెడ్డిగారు ఒక అమూల్యగ్రంథం ప్రకటించారు. అదే పద్ధతిలో హైదరాబాదు వారే శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు ఆంధ్రులసంస్కృతి చరిత్ర అని ఆంధ్రులగూర్చి అనేక వివరాలతో కూడిన మహాగ్రంథాన్ని ప్రకటించారు. ఇలాంటి గ్రంధాలు, అన్ని దేశాలలోనూ, అన్ని జాతులగురించీ వెలువడ్డాయి. స్కాట్లండు అనే పేరుతో స్కాట్లండుదేశం, నైసర్గికం భూగోళం— ఖనిజాలు, జనం, కళలు, సాహిత్యం, సంస్కృతి, పరిశ్రమలు మొదలయిన అంశాలమీద ఆయావిషయాలలో ఆరితేరిన నిపుణులచేత వ్యాసములు వ్రాయించి ఒక సమగ్రగ్రంథం ప్రకటించారు. దానికి చక్కని బొమ్మలు, ఉదాహరణ పటాలు చక్కని అలంకారాలుగా ఉన్నవి. ఇటువంటివే కెనడా గురించీ, అమెరికాగురించీ ముచ్చటయిన పుస్తకాలు వెలువడ్డాయి. తెనుగు సంస్కృతిగురించి సర్వంకషపరిజ్ఞానంతో కూడిన ఒక సంపుటం అట్టిది తెనుగులో వెలువడితే చక్కగా ఉంటుంది.

ఈనాడు తెనుగులో పుస్తకప్రకాశనమే కష్టసాధ్యమై పోయింది. ఉత్తమగ్రంథాలు ప్రచురించే ప్రచురణసంస్థలు బహు స్వల్పం. అందుచేతనే ఉత్తమరచయితలు పేరుకట్టి మంచి గ్రంథాలు ప్రచురించలేకపోతున్నారు. తెనుగు భాషాసమితి వారు ఏటేట బహుమతుల ఎరచూపి ఆయాగ్రంథాలకు సహాయం చేసే ఏర్పాటు గావించామంటున్నారు. కాని ఈ బహుమతులను చూచి మంచి గ్రంథాలువ్రాసే ఉత్సాహం కవులకు లేకపోగా విషయనిర్ధారణ ముందే చేసినకారణంచేత వచ్చినవానిలో గ్రుడ్డిలో మెల్ల ఎన్నుకోవలసి వస్తుంది. అసలు సాహిత్యంలో ఏ అర్హత పొందజాలని అల్పగ్రంథాలకుసైతం బహుమతులు ఇయ్యక తప్పనిసరి అవుతుంది. దీనివలన బహుమతి ప్రయోజనమే ధ్వంసమై పోతున్నది. అలాగకాక సంవత్సరానికి వెలువడిన గ్రంథాలన్నింటిలోనూ సాహిత్యంలోను విజ్ఞానంలోనూ ఉత్తమోత్తమమన్పించిన మంచి రచనకే పురస్కారం యిస్తే సాహిత్యానికి నిజమైన ప్రోత్సాహం లభిస్తుంది. కాగా, ఉత్తమరచనలని తోచినవాటిని బహుమతి యిచ్చినా లేకపోయినా యిటువంటిసంస్థలు కొనబట్టి

ప్రచురిస్తే అదే పదివేలు. ఇతరత్ర కళ్ళు వెలుగు చూడలేని గ్రంథాలకు ప్రకాశనావకాశం కలిగించినవారవుతారు.

ఇటీవల మద్రాసు విశ్వవిద్యాలయం తరపున కొన్ని అముద్రిత గ్రంథాలు వెలుగులోకి వచ్చాయి. వీటిలో ముఖ్యమైనవి కట్టా వరదరాజు ద్విపద రామాయణం, రాజగోపాలవిలాసం అశ్వపరీక్ష (శాస్త్రం) మున్నగునవి. ఇవన్నీ శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు సంపాదించి ప్రకటించి ఆంధ్రపాఠకలోకం మన్నన లందుకున్నారు. ఇలాంటికృషి విశ్వవిద్యాలయంవంటి సంస్థల సహాయంచేత సాధ్యం కాని ఇతరత్ర కాదు.

ఇలాగే స్వకల్పిత రచనలను ప్రోత్సహించడానికి ప్రకాశన సంస్థలు అవసరం. అటువంటి సంస్థలు లేకపోగా—కనీసం రచయితలు తమంత తాము ప్రచురించిన కృతులకు కూడా విక్రయం చేసే సావకాశాలు లభించకుండా ఉన్నవి. నేడు పుస్తక విక్రయం చేసేవారు పత్రికల విక్రేతలు, లేక స్కూలు పుస్తకాలు అమ్మేవారున్నూ. అందుచేతనే ఏ పుస్తకాలకూ సరియైన అమ్మకాలు ఉండవు. మూడు రంగుల ముద్దులొలికే బొమ్మలతో ముచ్చటగా చిత్రించిన పత్రికలతో సమానంగా తక్కువ పేజీలు కలిగి ఎక్కువ ధరలు వేసిన పుస్తకాలు అమ్మకం చూపితే పత్రికల అంగళ్లలో కొనేవారెవరు? అదేవిధంగా గణితబోధినీలు, వాచకపుస్తకాలు అమ్మే దుకాణాల్లో సాహిత్యవిజ్ఞాన పుస్తకాలు అమ్మితే ఆదరించేవారెవ్వరు? అందుచేత ఇవేవీ కాక కేవలం సాహిత్యపుస్తకాలు మాత్రం విక్రయించే నిమిత్తం ప్రత్యేక బుక్ డిపోలు ముఖ్యనగరాలు అన్నింటిలోనూ బయలుదేరాలి. ఆ డిపోలు అన్ని పుస్తకాలూ తెప్పించి ఆధునిక పద్ధతుల్లో విరివిగా ప్రకటనచేసి ఆకర్షించాలి. మొదట్లో—ప్రజలలో పుస్తకాలు కొనే అలవాటు కలిగేవరకు రకరకాల పుస్తకాలు కొనడానికి బుక్ క్లబ్బు లేక గ్రంథమాలలు స్థాపించి చందాదారుల పద్ధతిని ప్రోత్సహించాలి. ఒక వెయ్యి పుస్తకాలయినా చెల్లగలవనే ధైర్యం ఉంటే తప్పక పుస్తకం ప్రకటించవచ్చు. అందుచేత ఏ వ్యాపారసంస్థ అయినా ఈ పనికి పూనుకొని ముందుకు వచ్చేవరకు రచయితలే ఒక సహకారసంఘంగా ఏర్పడి ఈ పని నిర్వహించవచ్చును. ముందుగా ఒక విక్రయశాల పెట్టి అందులో రచయితల అందరిగ్రంథాలూ దొరికేటట్టు చేయవచ్చు. పుస్తకాలు వచ్చినట్టు తెలిసినా అవి దొరికేచోటు తెలియక చాలమంది కొనడం లేదు. నేటి వ్యాపారప్రపంచంలో గ్రంథవిక్రయం సక్రమ మార్గంలో స్థాపిస్తే తప్ప సాహిత్యానికి త్వరగా అభివృద్ధిఅయ్యే మార్గాలు గోచరించడం లేదు. ఆర్థిక ప్రోత్సాహం లేక, జనాదరణ లేక దేనికోసం రచయిత సాహిత్యసేవ చేస్తూ కాలక్షేపం చేస్తాడు? ఎంతకాలమని నిష్కామకర్మ చేస్తాడు?

ఇదేమీ లేకపోయినా నేటి రచయితకు కల్పవృక్షాల వంటి పత్రికలు ఆదరణ చేస్తున్నవి. వాటి పుణ్యమాయని బహుళప్రచారంలో ఉన్న పత్రికలు యుద్ధవార్తలు, రాజకీయాలు, ఎన్నికల సంరంభం, మొదలయిన వానితోపాటు ఈ కాగితం కరువురోజులలో కూడా సారస్వత విషయాలకు ఎడతెగని ప్రోత్సాహం యిస్తున్నవి. దినపత్రికలతో బయలుదేరిన పఠనాదాహం, వార, మాసపత్రికలమీదికి ప్రసరించింది. కథలు, నవలలు చదవాలనే కుతూహలం పాఠకులలో పెరిగింది. పత్రిక చదివే పాఠకులసంఖ్య పెరుగుతూవున్నకొద్దీ, వారిలో మంచివి చదవాలనే కుతూహలం కూడా పెరుగుతూవున్నది. పాఠకులకు, పత్రికాసంపాదకులకూ రచయితలకు యీ కుతూహలం నిలవబెట్టుకోవడంలో ఒక పరుగు పందెం లాగ పరిణమించింది. ఇందుల నెగ్గుతారు?

ఈ పరుగుపందెములో మానవుడి మృగవాంఛల్ని, ఉద్రేకాలనూ రెచ్చగొట్టి వాటిని తృప్తిపరచాలనే ప్రయత్నం కొన్ని పత్రికలు చేశాయి. సెక్సుకథలు, యథార్థ నగ్నదృశ్యాలు ప్రకటించాయి. కొద్ది మాసాలలోనే అటువంటి ప్రయత్నం నెగ్గేది కాదని గ్రహించాయి. తెలుగుసాహిత్యం అదృష్టవశాన ఈ ఫలితం అతి త్వరితంగానే కొట్టవచ్చినట్టు కనిపించి ఈ సంవత్సరంలోనే తప్పుత్రోవ పట్టినవాళ్లు మంచి త్రోవకు రావడం శ్లాఘించవలసిన అంశం. రానురాను చదువరులు అభిరుచి అలవరచుకొంటూ ఉన్నారు. యుక్తాయుక్త విచక్షణజ్ఞానం తెలుసుకొంటూవున్నారు. ఆరోగ్యకరమైన వ్రాతలనే ఆదరిస్తున్నారు. అందుచేత రచయితలు, ప్రకాశకులు సైతం పాఠకలోకం అభిరుచి గమనించి మరీ వ్యవహరించవలసివస్తూ ఉంది. ఫలితం - కడచిన సంవత్సరం అంతా గోచరించింది. మసిపూసి మారేడుకాయ చేసే విధానం అంతరించిపోయింది. ఏది చూచినా దానిలో నిజాయితీ కనిపిస్తోంది. ఋజుత్వం, సూటితనం స్ఫురిస్తున్నాయి. రానున్న మంచి సాహిత్యానికి ఇది బీజక్షేత్రమేమో! ప్రసిద్ధ రచయితలే అని లేదు; కేవలం కొత్తవాళ్లు, యువకులు, విద్యార్థులు—ఇంగ్లీషు చదువు రానివాళ్లు అన్ని తరగతుల వారూ వ్రాస్తున్నారు. వీరందరి రచనలలోనూ, తెలుగువారి సాంఘికజీవనం అద్దంకట్టి చూపించినట్టు ఉంది. పరిశీలించాలీ అంటే, ఒక సంవత్సరం—ఆంధ్రసచిత్రవారపత్రిక తీసుకొని దానిలోని కథారచనలు పరిశీలిస్తే చాలు. ఈ కథలన్నీ—తెలుగువారి మధ్యమ తరగతి కుటుంబీకులు పడుతూ ఉన్న కష్టసుఖాలు చూపిస్తున్నవి. ఎక్కువ భాగం—నేటి ఆర్థికవిధానంవల్ల, కంట్రోల్సు, పెచ్చుధరలు వస్తులోపాలు వీనివల్ల ప్రజలు పడుతూఉంటే ఇబ్బందులు ఇతివృత్తాలుగా తీసికొన్నవి. ఈ ఆర్థికవిధానంలో చిక్కుపడిపోయిన మనిషిచేత మన రచయిత దానిని ఎదుర్కొనే మార్గం అన్వేషింపచెయ్యడు. కథ ప్రారంభం చేయడం అద్భుతంగా మంచి సన్నివేశంతో ఎత్తుకుంటాడు. దానికి మరికొన్ని అనుభవాలు జతపరుస్తాడు. చివరకు వచ్చేటప్పటికి ఏం చెయ్యాలో తోచదు. ఆవ్యక్తిని చంపివేస్తాడు. లేకపోతే పరారీ అయ్యేటట్టు చేస్తాడు. ఒకోసారి అతనికి సన్యాసం యిప్పిస్తాడు. నిజానికి ఇవేమీ చెయ్యనక్కరలేదు. నిత్యజీవితంలో ఏ సమస్యా పరిష్కారం అవుతుందనుకోవడం పొరపాటు. కథలోలాగ జీవితం ఒక మంచిచోట మొదలుపెట్టి మరో మంచిచోట నిలిచిపోదు. జీవితఅనుభవానికి మొదలు లేదు. చివర లేదు. బ్రతుకు పోరాటానికి తుదిమొదళ్లు ఉండవు. కథలు కూడా జీవితానికి ప్రతిబింబాలుగా అలాగే చూపించవచ్చు. ఈ సంవత్సరం మద్రాసులో చూపిన చలనచిత్రోత్సవానికి వచ్చిన ఉత్తమచిత్రం ఇటాలియన్ చిత్రం సైకిలుదొంగ ఉదాహరణగా తీసుకుంటే ఈ కథావిధానం నిరూపించవచ్చు. తనకు జీవనాధారంగా ఉన్న ఒక సైకిలు పోగొట్టుకున్న మనిషి—సైకిలుకోసం పట్టణమంతా వెదకుతాడు. అనుమానం ఉన్నవాడిని గద్దిస్తాడు; ఎన్ని శ్రమలో పడతాడు—దొరకదు. చివరకు దుఃఖంచేత—తిండికి గడిచే ఉపాయం మరొకటి కనిపించక ఎవరి సైకిలో తానే దొంగిలిస్తాడు. పాపం పట్టుబడిపోతాడు. అతన్ని పట్టుకున్నవాళ్లు పోలీసులకు అప్పగించడానికి బదులు జాలితో వదలివేస్తారు. పాపం అతను దుఃఖం దిగాలుగా వెనుకకొచ్చి ఆ జన సమూహంలో కలిసిపోతాడు. ఇలాంటివి మన నిత్యజీవితంలో

...న్న జరుగుతాయి. తరవాత ఏమవుతుంది అని ప్రశ్నించ నక్కరలేదు. అది రచయిత పనీ కాదు, పఠయితపనీ కాదు.

యువక రచయితలు ఎక్కువగా శృంగారం—అంటే ప్రేమకథలు వ్రాస్తున్నారు. వీటిలో ఎక్కువభాగం—ఆర్థిక విభేదాలనే చూపిస్తున్నాయి. పేదవాడు ధనికురాల్ని ప్రేమించడం లేక ధనికకుటుంబంలోవాళ్లు పేదవాళ్లమీదికి మొగ్గడం. కాని ఆర్థిక వ్యత్యాసంవల్ల వాళ్లు కలుసుకోలేకపోవడమున్నూ. మరొక రకం—యీ తరగతి ప్రేమ కథలలో పరస్పర సుఖం కోసం పరారీ అయిపోవడం. ఎక్కడో నిజానికి అలాగ జరిగినా కాని ఆ విధంగా యీ ప్రేమసమస్యా పరిష్కారం కాదు. మరొక రకం కథలలో ధనవంతులయిన యువతులు వరులకోసం వెదకుతారు. ఎవరిని చూస్తే వాళ్లను నిరాకరిస్తూ ఉంటారు. తుదకు అనుకూలుడైనవాడు కనిపిస్తే, వ్యర్థగర్వంతో వాళ్లను కాలదన్నడం. ఇవన్నీ యథార్థదృశ్యాలయినా కథారచనలో ఒకే ధోరణిలో ఉండి విసుగు కలిగిస్తాయి.

మరొక రకం కథలు—బంపెగా ఎట్టఎదుట కనిపించే నిత్యజీవిత దృశ్యాలను విస్మరించి ఊహాలోకంలో విహరించేవి. నిత్యానుభవంలో ఎన్నో అందనివాటికి ఆశించి అవి యథార్థ జీవితంలో అనుభవించే వీలు లేక స్వప్నలోకంలో కొందరు వాటిని పొందుతారు. ఒకవేళ స్వప్నంలో కూడా పొందలేక పోయినా పొందాలని అభిలషిస్తారు. అందుకే మన కథా నాయకులను పందాలలో గెలిచినట్టు, లాటరీలో ధనం సంపాదించినట్టు, అకారణంగా ధనం వచ్చినట్టు చూపిస్తారు. అయితే అణగిఉన్న ఊహలకు రెక్కలుకట్టి, ఆకాశవీధుల్లో విహరింపజేసినా తిరిగి బయలుదేరిన చోటికి వచ్చి దైనందిన జీవితంలో చూపిస్తారు. అందుకే ఇలాంటి కథలు అయథార్థంగా కనిపించవు.

ఒకకథలో 'బుచ్చిబాబు' వ్రాసినట్లు సామాన్యంగా మనలో చాలమంది ముఖ్యసమస్యలని స్వతంత్రించి ఎదుర్కోము. వాటి పరిష్కారం ఇతరులకు వదిలివేస్తాము. ఆ యితరులు చేసే పనే కొందరు రచయితలు చేస్తారు. కొందరు అసాధారణవ్యక్తుల్నీ అసాధారణపరిస్థితుల్నీ తీసుకొని ప్రసిద్ధకథారచయిత సోమర్ సెట్ మాఘమ్ కథలు కట్టాడు. ఒకగంట పరిచయం ఉన్న వ్యక్తిని చూస్తే నేను కథ వ్రాస్తాను అని మాఘమ్ ఒకసారి ఎక్కడో వ్రాశాడు—ఈ మాఘమ్ మాట తీసుకొని బుచ్చిబాబు, తనకు మూడేళ్లు పరిచయమున్న ఒక అసాధారణ వ్యక్తినిగురించి 'ఖూతూ నేనూ మాఘమ్' అనే కథ వ్రాశాను. ఇందులో పద్మావతి గొప్ప కుటుంబంలో పుట్టింది. తనతోడి అక్కచెల్లెళ్లు పెద్ద హోదాలో ఉన్నవాళ్లను పెళ్ళిచేసుకొని సుఖిస్తే తాను ఒక చాకలి భార్యగా ఉండి ఎదిగిన పిల్లలతో సంసారతాపత్రయంతో సంతృప్తిలేక జీవితం ధ్వంసం చేసుకొంటుంది. రోగిష్టి అయిన భర్తజీవితం భగ్నంచేస్తుంది. మానసికంగానే కాక శారీరకంగానే అతన్ని హత్యచేస్తుంది. అయితే యీ కథకు [illegible]విధానం, ప్రయోజనందగ్గరనించీ తీసుకొని మాఘమ్ అభిప్రాయంతోపాటు కళా విధానంగురించి కూడా రచయిత చర్చించాడు. కథా,విమర్శా, కలిసిన క్రొత్తరకం కథ. ఇలాంటికథ మన [illegible] నేటి కథాసాహిత్యంమీదను ప్రసరింపచేస్తూ ఉంది. [illegible] మీద మన కథాసాహిత్యం దిన దిన ప్రవర్ధమానమై అభ్యుదయపంథాలో ముందంజ వేస్తున్నదని మనం సగర్వంగా చెప్పొచ్చు. పత్రికలలో ప్రకటించే కథలే గాక ప్రచురణ సంస్థలనుంచి అనేక కథా ప్రచురణలు పుస్తకరూపంలో కూడా వెలువడ్డాయి. శ్రీ కవితాసుందరివారు గోపీచంద్ కథలు, 'మేడ మెట్లు' అనే బుచ్చిబాబుకథలు ప్రచురించారు. హైదరాబాదునించి వల్లంప ప్రభాకరరావుగారి కథలు వచ్చాయి. మొక్కపాటి నరసింహశాస్త్రిగారు, మునిమాణిక్యం నరసింహారావుగారలు తమ క్రొత్తకథల సంపుటాలు ప్రకటించారు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి షష్టిపూర్తిసందర్భంలో వారి రచనలన్నీ సంపుటాలుగా వెలువడ్డాయి.

ఈ సంవత్సరం మరొక విశేషం ఆంధ్రపత్రిక ఆధ్వర్యం క్రింద జరిపిన ప్రపంచ కథానికలపోటీ. ఆంధ్ర పత్రిక—తెలుగు కథలలో నాలుగింటిని ఎన్ని—భారతదేశపు కథల పోటీకి పంపగా దానిలో కూడా తెలుగు కథకు ద్వితీయ బహుమానం లభించింది. భారతదేశంనించి పంపిన రెండుకథలు న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ పత్రిక జరిపిన పోటీలో పాల్గొన్నాయి. తిరిగి యీ పోటీలో కూడ పాలగుమ్మి పద్మరాజుగారి గాలివాన అనే తెలుగు కథకు ద్వితీయబహుమానం లభించింది. ఈ సమ్మానం—తెలుగు కథకు కలిగినందుకు తెలుగువారందరూ గర్వించ తగినది. దీనినిబట్టి—తెలుగు కథలు - భారత సాహిత్యంలోనే గాక ప్రపంచసాహిత్యంలో నే ఒక ఉన్నతస్థాయి అందుకొన్నవి అని చూపడానికి తార్కాణం. పాలగుమ్మి పద్మరాజుగారు తెలుగుసాహిత్య నిష్ణాతుల్లో సమర్థులు. కవి; కథకుడు; నాటకకర్త, నవలా రచయిత. బహుముఖ ప్రజ్ఞాత. వీరు రచించిన యీ గాలివాన కథలో—యీనాడు బిహేవి యారిజమ్ అని పిలువబడు తత్వాన్ని ప్రస్ఫుటింప జేశారు. అంటే మానవుడు స్వతః కొన్ని గుణాలు, ఆదర్శాలు కలిగి వ్యవహరిస్తూ ఉన్నప్పటికీ పరిస్థితులు వాతావరణం మారినప్పుడు మరొక విభిన్న రీతిగా ప్రవర్తించవచ్చునని యీవాదం చాటుతుంది. 'గాలివాన'లో నాయకుడు 'రావు' కృత్రిమ వాతావరణంలో, ఏవో కల్పించుకున్న ఆదర్శాలతో చుట్టూపెట్టని గోడలు పెట్టుకుని ప్రత్యేక భావసౌధంలో నిర్మించే వింతమనిషి. ఆయన—గాలివాన జోరులో, భయంకర ఝంఝామారుతంలో ఉరుములు మెరుపులు కూడిన ప్రళయంలో మృత్యుదేవతకు ముఖాముఖిగా నిలిచినప్పుడు ఆ గోడలూ, మేడలూ కూలిపోయి నగ్నప్రకృతిగా మిగిలి—తన సహజప్రవర్తనతో ఇదివరకు ఎన్నడూ చెయ్యనివి చేస్తాడు. కథారచయిత యీ చిత్రణంలో అద్భుతశైలి చూపించాడు. అందుకే వీరికి బహుమతి దొరికింది. దానికి పద్మరాజు గారు అభినందనీయులు.

కథల కున్న ఆదరణ నవలలకు తగ్గుతుందని తోచినా, ఎక్కువ వ్యయప్రయాసలకోర్చి తమంతతాము క్రొత్త నవలలు ఎవరూ ప్రచురించలేక పోతున్నారు. అందుచేతనే మంచి నవలలు మన సారస్వతంలో రావడంలేదనే మాట అలాగే ఉండి పోయింది. ఉన్నంతలో—పత్రికలే నవలలు ప్రచురణ పొంద డానికి సీరియలు ద్వారా ధారావాహికంగా ఏర్పాటుచేస్తు న్నాయి. అలాగే ఇటీవల పది పదిహేను సంవత్సరాలనించి కొన్ని అయినా నవలలు వస్తున్నాయి.

ఈ సంవత్సరం వెలువడిన వానిలో చెప్పుకోతగిన నవల కొడవటిగంటి కుటుంబరావుగారి "చదువు." ఇది ఒక పిల్లవాడు, తం(డికరించిన(?)ప్పటినించీ తల్లి చాటుగా బడులలోనూ, కాలేజీ లలోనూ, జీవితంలోనూ చదివిన చదువు. అన్నిటికంటె గొప్ప [illegible] కాల జీవితరంగమే అని రచయిత నిరూపించి—మనదేశం [illegible] యువకుల [illegible] గొప్ప [illegible]

పొందిన పరివర్తనం ఒక కుటుంబంలోని వ్యక్తుల అనుభవాల ద్వారా మనకు పరిచయం చేశారు. ఈ నవల తెలుగు సారస్వతంలో వచ్చిన ఉత్తమ నవలలలో ఒకటిగా కలకాలం నిలిచిపోతుందని చెప్పవచ్చు. మరొక నవల 'కీలుబొమ్మలు' పత్రికలోనే ధారావాహికంగా వెలువడింది. పల్లెటూరులో ప్రజలు సామాన్య జనుల ఉద్రేకాలకు ఆవేశాలకు లోబడి ఎలాగ ప్రవర్తిస్తారో రచయిత జి. వి. కృష్ణారావుగారు చూపించారు. చక్కని సహజ శైలిలో తెలుగు జీవితంలోని యథార్థ దృశ్యాలు పొందుపరచారు. స్త్రీ హృదయాన్ని చక్కగా చిత్రిం

మరొక నవల శ్రీమతి వట్టికొండ విశాలాక్షిగారి "భారత నారి". ఇలాంటి రచనలు ఎన్ని అయినా మనభాషలో రావలసిందే. ప్రకాశకులు తగినవారు పూనుకొని ప్రోత్సహిస్తే నవలలు అనేకం రావచ్చు.

నవలకంటె ఒకఅడుగు ముందు వేసిన శాఖ నాటకం. ఈ సంవత్సరం ఎన్నో నాటకాలు—రంగస్థలంమీద జయప్రదమైన ప్రదర్శనలు పొంది సభాసదుల మన్ననలు అందుకొన్నవి. ఇవే గ్రంథరూపమున అందుబాటులోనికి వచ్చినవి. సినీమా ప్రభావం మన రంగస్థలాన్ని ఎంత వెనుకకు నెట్టివా గాని తిరిగి నటించే నటుల ఉత్సాహం వలన, కళాశాలలు, విద్యాసంస్థలు, యువజనసంఘాలు మొదలయిన వాటివల్ల ఏమెచ్యూర్ నాటకసమాజాలకు ప్రోత్సాహం కనిపిస్తోంది. సమాజాలు హెచ్చేకొద్దీ నాటకాల అవసరం హెచ్చుతోంది. వార్షికోత్సవాలు మొదలయినచోట్ల ప్రదర్శించే చిన్న నాటికలకు గిరాకీ పెరిగింది. పెద్ద నాటకాలకు పెరిగింది. ఈ సంవత్సరం ప్రదర్శించిన నాటికల్లో పేర్కొనతగినవి ఆత్రేయ 'ప్రగతి' సోమంచి యజ్ఞన్నశాస్త్రి 'రిహార్సల్సు', నరసరాజు 'అతిథిహత్య' అంతర్యామి గోకుల్‌చంద్ 'కరువుగోడలు' అనిసెట్టి 'శాంతి' ఆత్రేయ 'ఎవరు దొంగ?' వీటిలో చివరినాటకం ప్రదర్శింపకూడదనే నిషేధం కూడా వచ్చింది. అనిసెట్టి 'శాంతి' రష్యన్‌ఫిల్ము ప్రతినిధులు ఫిల్ము కూడా తీశారు. ఇంక పెద్దనాటకాలలో పినిశెట్టి 'పల్లెపడుచు' ఆంధ్రదేశమంతటా ఎన్నో ప్రదర్శనలు పొంది పేరు సంపాదించింది. డి. వి. నరసరాజు రచించిన 'నాటకం' క్రిందటి పరిషత్తు సభలో ఉత్తమనాటక బహుమతి అందుకొన్నది.

బుచ్చిబాబు రచన 'ఆత్మవంచన' గ్రంథరూపంలో వెలువడ్డది. ప్రదర్శన యోగ్యమైన కొత్తనాటకాలు అన్నింటినీ విజయవాడ దేశకవితా మండలివారు పుస్తకరూపంలో తీసుకొని వచ్చి, నాటకరంగానికీ, రచయితలకు సాహిత్యానికి కూడా అమూల్యసేవ చేస్తూఉన్నందుకు ఎంతో అభినందనీయులు.

ఈనాడు తెలుగునాటకాలు ప్రసారంచేసే రేడియోస్టేషన్లు మద్రాసు, హైదరాబాదు, విజయవాడ కేంద్రాలనించి వారానికి కనీసం అయిదునాటకాలకు తక్కువకాకుండా ప్రసారంచేస్తూ ఉన్నవి. ఇవన్నీ సాహిత్యంలోకి లెక్కకు రాకపోయినా కొన్ని అయినా ఉత్తమసాహిత్యం కావచ్చు. బి. బి. సి. గూర్చి క్రిందటి సంవత్సరం వ్యవస్థాపకుడు సమీతు వ్రాస్తూ—రేడియోస్టేషన్ చేసిన పని విలువకట్టే గీటురాయి ఒక సంవత్సరం అయిన తర్వాత శ్రావ్యకావ్యం అయిన అంశాలు ఎన్ని గ్రంథరూపం పొంది ఉత్తమ సాహిత్యంలోకి లెక్కకు వచ్చాయో అని విలువ కట్టవలసి ఉంటుంది అని చెప్పారు. అదే పరీక్ష మన రేడియో కేంద్రాలకు చేసి చూస్తే, రేడియోలో ప్రసారంపొందిన ఎన్నో రచనలు (కథలు, వ్యాసాలు నాటికలు) గ్రంథ రూపం దాల్చాయని చెప్పవచ్చు. ముఖ్యంగా నాలుగు సంపుటాలుగా రేడియో నాటికలు వెలువడటం ముదావహం. జి. వి. కృష్ణారావుగారు రచించిన తొమ్మిది నాటికలు 'తోలుబొమ్మలు' అనే పేరుతో ప్రజాసాహిత్యమండలి వారు తెనాలినించి ప్రకటించారు. విభిన్న పాత్రల గురించిన చిత్రణం భావస్ఫోరకంగా ఉంది. ముఖ్యంగా అవ్యంతాలలో ఉన్న నాటికలు 'సాదు సంఘం' 'ప్రతిక్రియ' అనేవి ప్రదర్శన యోగ్యంగా ఉన్నవి. 'రత్న మాణిక్యాలు' వి. డి. ప్రసాదరావుగారి మరో నాటికా సంపుటి. వీటిలో పాత్రలూ సన్నివేశాలు పొందికతో అమరినట్లు ఉంటాయి. కాని రేడియోలో విన్నపుడు కలిగే రసస్ఫూర్తి—పిల్లని ముద్రణలో వచ్చేటప్పటికి కొంచెం కొరవడినట్లు గోచరిస్తుంది. ఇదే బాట హితశ్రీ ప్రచురించిన రేడియో నాటికల సంపుటి 'ప్రాగ్జ్యోతి' గురించి కూడా చెప్పవచ్చు. రేడియోలో శ్రవ్యరూపకాలుగా ప్రసారం అయ్యేటప్పుడు కనిపించని కొన్ని అసందర్భాలూ అవకాశాలూ పుస్తక రూపంలో చతురతర సంయోగం అయినప్పుడు విప్పన కనిపిస్తాయి. రేడియోలో శ్రావ్యకావ్యం అయిన ప్రతికృతి ముద్రణార్హం అనుకోవడం పొరపాటు. అసలు ఉత్తమ శ్రవ్య నాటకం ముద్రణ యోగ్యతే పొందదు. ప్రసిద్ధ రచయిత లూయీ మెక్‌నీస్ అన్నట్లు (Louis Mcnice) రేడియోలో ప్రసారం చేసినవే కొన్ని పిల్లల నాటికలు కూడా పుస్తక రూపాన వెలువడ్డాయి. రంగస్థలం మీద పిల్లలచేత ప్రదర్శనా భాగ్యం పొందుతున్నాయి. పిల్లల పత్రికలవల్ల నేడు బాలబాలికల్లో ఎక్కడలేని సంచలనం బయలుదేరింది. మంచికథలు, రచనలు చదవాలనే దాహం వారిలో ఉద్భవించింది. ఈ దాహం తీర్చడానికి తగిన మంచి పుస్తకాలు పిల్లలకోసం రావడంలేదు. పిల్లల మెదడుకు పని కల్పించి ఆలోచన రేపే రచనలు రావడంలేదు. ఈలోపం తీర్చడానికి ఆంధ్రవారపత్రికలో చక్కని ఉపాయం పన్నారు. ప్రపంచ సాహిత్యంలో పేరుపొందిన పిల్లల పుస్తకాలు బొమ్మలతో సహా అనువాదాలుగా ప్రకటించారు. అవిరామంగా పిల్లలదాహాన్ని తీర్చి కొత్తరుచులు అందింపజేస్తున్నారు. టామ్‌సాయర్, ట్రెజర్ ఐలెండు, రాజా—పేద, హాకల్‌బెరీఫిన్ మొదలయిన మంచి పుస్తకాలు ప్రకటన అయ్యాయి. బాల సాహిత్యంలో చేసిన యీ ప్రయోగము—పెద్దలకు మేలు కూడా పనిచేసింది. ఆంధ్రవార పత్రిక కౌంట్ ఆఫ్ మాంటిక్రిస్టో ధారావాహికంగా ప్రకటిస్తూ ఉంటే ఎందరో పాఠకులు [illegible] చదివినంత ఉత్సాహంగా చదివి ఆనందించారు. ఉత్తమ సాహిత్యం భాషా పరిధులను దాటి అందరికీ అందుబాటులోనికి రావలసిందే. తెలుగుసాహిత్యం నిజానికి అన్ని భాషలనించీ అనువదించి నిధి నిక్షేపాలను సేకరించుకుంది. ఇంకా సేకరించుకొంటూ ఉంది. [illegible]ల అనువాద సాహిత్యం పెంపొందాలన్న ఆశయాలని 'ఇంటింటి విజ్ఞానమాల' అని కొందరు ఉత్సాహవంతులు స్థాపించారు.

ఇలాగే భారతీయభాషలనించి ఉత్తమగ్రంథాలు అనువాదాలుచేసి మనపాఠకులకు చక్కనిసంపుటాలలో పరిచయంచేశారు. పావని యువగ్రంథమాలవారు బాగాచేసి వదిలిపెట్టేశారు. బెజవాడ, దేశకవితామండలివారి పక్షాన శ్రీబొందలపాటి శివరామకృష్ణగారు శరత్ చంద్రుని రచనలన్నీ తెలుగులోకి అనువదించి అందమైన అచ్చు కూర్పులతో 12 సంపుటాలలో అందచేశారు. కల్ప

ఏపోవారు కొన్ని రాజకీయ చరిత్రగ్రంథాలను ప్రకను. దేశంలో కాగితం కరువువల్ల పుస్తకప్రకాశన బహుశ్రమ ప్రయాసలతో కూడిన ప్రయత్నమైనా గాని అభిమానులూ ఉత్సాహవంతులూ చక్కని పుస్తకాలు ప్రచురించి ఇతోధిక సాహిత్యసేవ చేస్తున్నారు. ఈ సంవత్సరంలో మరొక విశేషం. తెనుగులో ఛలోక్తిగా చెప్పుకొనే మాటలు గ్రంథరూపం ధరించడం. "నార్ల" వ్రాసిన వ్యాసాలు—మాటామంతి - పిచ్చాపాటి అని రెండు సంపుటాలుగా వెలువడ్డాయి. కథానికలు చరిత్ర, నవలలు చదివినట్లు ఇవి కూడా పాఠకులు చదివి ఆనందించడం గమనించవలసిన అంశం.

ఎన్ని పుస్తకాలు వెలువడినా, ఎలాంటి సాహిత్యం రూపు దిద్దుకొంటూ ఉన్నా యీ సాహిత్యంపై పు దృష్టిసరల్చి చక్కని అభినివేశం కలిగించడానికి కరదీపికలవంటి సమీక్షలు విమర్శలూ అవసరం. తెనుగుసాహిత్యంలో నాటికీ నేటికీ యీ విమర్శనా సాహిత్యం తీరని కొఱగానే ఉండిపోయింది.

ప్రసిద్ధవిమర్శకులు అని చెప్పుకోదగిన మరియిద్దరు మేధావులు ఈ సంవత్సరం చరిత్రలో దాగిపోయారు. వారు పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు, చిలుకూరి నారాయణరావుగారు. పంచాగ్నులవారు వేదం, తర్కం, మీమాంస మొదలయిన శాస్త్రాలలో కూలంకష పరిజ్ఞానం సంపాదించిన ఉద్దండ పండితులు. కాలవధిక్కారాన్ని కూడా లెక్కచేయక, అధికశ్రమ ప్రయాసల కోర్చి గౌతమధర్మ సూత్రాలు, వాత్స్యాయన కామసూత్రాలూ ప్రకటించిన ధైర్యశాలి. అసమాన వ్యాఖ్యాత. రసజ్ఞులు. బహుభాషాకోవిదులు. ఎంకిపాటల గాలిగుమారంలో సంగ్రహించిన సహృదయులు. ఎన్నో ఉద్గ్రంథాలకు తగిన సామగ్రి సేకరించినవారు. వారి కృషి సమగ్రంగా తెనుగుపాఠకులకు లభించే లోపునే మృత్యువు వాతపడ్డారు. తెనుగువారికి మరుగు పడిపోయారు.

ఇక చిలుకూరి నారాయణరావుగారు అనేక సాహిత్య క్షేత్రాలలో కృషిచేసి బంగారు పండించినవారు. భాషా చరిత్ర కోసం వాటిపడిన శ్రమ, సేకరించిన విషయ [illegible] వారికే తరగని సంపదలు. వారి గ్రంథాలు అసంఖ్యాకాలు. [illegible]తలు, పల్లెపాటలు వారు సేకరించినవి అమూల్యమైనవి. త్రిపిటకం, ధమ్మపదం, ఖురాన్‌షరీఫ్, అథర్వణవేదం మొదలైన మతగ్రంథాలు తెనుగుచేశారు. అచ్చి అశ్వత్థామ మొదలయిన నాటకాలూ వేలకొలది పద్యకృతులు రచించారు. సాహిత్య భాషాచరిత్రలు సమీక్షచేయడంలో కొత్త తెన్నులు తొక్కి ఇతరులకు [illegible]దర్శులయ్యారు. ఈ పండిత సత్తముల మృతి తెనుగుసాహిత్యానికి మరొక ప్రబలనష్టం.

తమిళ దేశంలో జన్మించి ఆదర్శవంతమైన ఉత్తమ రచనలు చేసిన మంచి రచయిత కె. యస్. వేంకటరమణి కూడా ఈ వత్సరమే కీర్తిశేషులయ్యారు. ఈతని నవల జీవనప్రభాతం అనే పేరుతో తెనుగులో ఆంధ్ర గ్రంథమాలవారు ప్రకటించారు. గ్రామాలకుపోయి పునరుజ్జీవనం చేసి, పల్లెపట్టుల్లో కొత్తవెలుగు తీసుకురావాలని కలలుగని యథార్థజీవితంలో ఆచరణలో పెట్టలేక ఆశాభంగంతో మరణించిన ఆదర్శవాదుల్లో వేంకటరమణి ఒకరు.

జీవితం నిరంతర స్రోతస్విని. ఆ జీవనది వడిలో వచ్చినప్పుడు ఎదురుగా కనిపించే పెనువృక్షాలు పెల్లగించుకొని పోతాయి; పర్వతాలు దిగజారిపోతాయి. కొత్త సుక్షేత్రాలు ఉత్పన్నమౌతాయి. చిత్రవిచిత్ర ప్రకృతిపరిసరాల్లోంచి ప్రవహించుకొనిపోతూ ఉంటుంది ఈ నదీప్రవాహం. ఈ ప్రవాహంవంటి జీవిత ప్రతిబింబమే సాహిత్యం—నిర్మల ప్రాణజాలాలతోపాటు కాలుష్యమూ, దుర్గంధమూ కూడా ధరిస్తుంది. సంవత్సరాలు గడిచేకొద్దీ ఇది తేరుకొని తేటనీరు అందించి ప్రాణంపోస్తుందని ఆశిద్దాం. కరువుతో కూడిన ఖర సంవత్సరం మళ్ళీ నందనలో ప్రవేశించే సమయంలో పాలపల్లివంటి నందన వనాలుకలిగి, కొత్త చిగుళ్లతో, రంగుపూలతో, కమ్మని తావులతో నిండిన ఆనంద నందనం కాగలదని ఆనందవనంలో మన సాహితీ స్రవంతి నిర్మల సలిలాలతో కలకల ధ్వనులతో సాగిపోగలదని ఆశిద్దాం.



చర్మ సౌందర్యమును చేకూర్చు సబ్బులు



చర్మసౌందర్యం అకస్మాత్తుగా సంభవించేది కాదు. కస్తురివంటి చర్మముగల సుందరాంగు లందరును చర్మపోషణ విషయమున అపారమైన శ్రద్ధ తీసికొనేవారే.

అందమైన చర్మాన్ని కోరేవారందరికీ "కామినియా సబ్బులు" అమూల్యమైనవి. అవి చర్మరంధ్రాలలో ఉండే మాలిన్యాలను కడిగివేయుటమే గాక చర్మాన్ని సున్నితంగా మృదువుగా చేస్తవి. శీతిమైన పరిమళము కలవి. వివిధ పరిమళములలో దొరకుతవి.

KAMINIA MRUG KASTURI SOAP. (Regd.)

★

"కామినియా" సబ్బులు

స్నానం చెయ్యటంలో నూతిజానందం కల్పిస్తవి. వైట్ రోజ్, దిల్బహార్, చందనం, లవెండరు మొదలైన వివిధ రకాలవి దొరకుతవి.

ప్రశస్తమైన ఈ టాయిలెట్ సబ్బులను నేడే వాడి చూడండి.

అందమైన వర్చస్సు

చర్మపోషణకు తగు శ్రద్ధతీసుకోవటంవల్ల వస్తుంది

★

కామినియా స్నో

(రిజిష్టర్డు)

తీక్ష్ణమైన ఎండ, దుమారంతో నిండిన వేడిగాడ్పులు, పొడిగాలి – వీటిబారిన పడ్డముఖం సాధారణంగా ఎండదెబ్బ తినకుండాగాని, కమిలిపోకుండాగాని, బొబ్బలు తేలకుండాగాని ఉండటం కష్టం. అయితే కామినియా స్నో ఉపయోగించండి. అది మీ వర్చస్సును పూర్తిగా కాపాడుతుంది.

లావణ్యమైన ఈ స్నోను నిత్యం వాడితే మీ చర్మం బిడ్డల చర్మంలాగు సున్నితంగా ఉంటుంది.

★

సోల్ ఏజంట్లు:

ఆంగ్లో – ఇండియన్ డ్రగ్ & కెమికల్ కం.,

380, జుమ్మామసీదు, బొంబాయి – 2.

వ్యవసాయపనులకు

* ఆయిల్ యింజన్లు & స్పేర్లు,

* ఎలెక్ట్రికల్ పంపుసెట్లు



మీ కేవి కావలసినా దయచేసి మాకు వ్రాయండి:

శంకర్ ట్రేడింగ్ కంపెనీ.,

ఎలెక్ట్రికల్, హార్డువేర్ & మెషినరీ మర్చంట్లు.



పెట్టర్, పెట్టర్ – ఫీల్డింగ్ ఇంజన్లు,
కిర్లోస్కర్ ఇంజన్లు మొదలగువాటికి



చెంగల్పట్టుజిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:

38, లింగిచెట్టి వీధి, మద్రాసు.

టెలిగ్రాంలు: "*Shankarko*" టెలిఫోన్: *4654.*

రుచికరమైనవి — ఓం — సువాసనగలవి

వేలూరు నేతాజీ బీడీలు

—— :ఎల్లప్పుడు వాడండి: ——

విజయవాడ. మధిర, ఖమ్మంమెట్టు, డోర్నకల్, కొత్తగూడెం, జగ్గయ్యపేట హైదరాబాద్ బొంబాయి — తదితర అన్నిచోట్ల ఈ నేతాజీ బీడీలు దొరకును.

డిస్ట్రిబ్యూటర్లు:

జగదీశస్టోర్, మొజాంజాహి మార్కెట్, హైదరాబాదు.
యస్. వి. అప్పు. ఓం బిల్డింగ్, ఫిలాయిల్ రోడ్, బొంబాయి 13.

యస్. వి. నర్సయ్య అండ్ సన్

విజయవాడ 1.

ప్రొప్రయిటర్:

యస్. యల్. రెడ్డి

బీడీ ఫ్యాక్టరీ – వేలూరు,

నిజామాబాద్, : : సెంట్రల్ రైల్వే.

ధర తక్కువ! **తాజా సరుకు!**

వివాహాది విశేషములకును,

రోజువారీ వాడకమునకును

కావలసిన రకరకాల వస్త్రములు

★

★ కొళ్లేగల్, కాంచీపురం, బెంగళూరు, ఆరణి పట్టు చీరెలు.

★ బెంగాల్ సిల్కు చీరెలు, మరియు పట్టుసంబంధమగు నూతన రకములు.

★ ఇండియాలో ప్రఖ్యాత మిల్లులలో తయారైన ధోవతులు, షర్టింగ్‌లు, కోటింగులు, చీటీలు, వాయిల్ రకములు.

★ చేతి మగ్గములమీద తయారైన మేలైన దుప్పటాలు, ధోవతులు, చీరెలు, తుండుగుడ్డలు.

★ ఉల్లన్ వగయిరాలు, స్వెట్టర్లు, కష్మీరు శాలువలు, బనియన్లు

ఇవి అన్నియు అపరిమితముగ స్టాకులో ఉన్నవి.

ఒకసారి మా మ్యూజియమునకు విజయము చేసి మీకు కావలసినవి మావద్దనుంచి పొందండి.

★

ది ఇండియన్ ఆర్ట్స్ & సిల్క్స్ మ్యూజియం

1 లజ్ - మైలాపూర్, : : మద్రాసు - 4.